ఉప వేదాంగాలు

సర్వసిద్ధాంత సౌరభవము-5



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ అనుభవానందకృత

సర్వసిద్ధాంత సారభము

5

శ్రీ శంకరాద్వైతము

సర్వ సిద్ధాంత సారభము

శ్రీ శంకరాద్వైతము

'సాధన రహస్యా' ది బహు గ్రంథకర్తలు

(శ్రీ రామకృష్ణ ఆశ్రమములు బొప్పట్ల & భీమునిపట్నము)

సంస్థాపకులు,

పరమహంస పరివ్రాజకాచార్య

శ్రీ అనుభవానంద స్వాములవారు

ద్వితీయ ముద్రణము

అనుభవముతోకూడిన వచన రచనములు, సాధనా పటిమచే ఏకాగ్రత వలన సాధ్యము. ఆ ఏకాగ్రతచే జ్ఞానమును, 'ఏక వి సర్వవిజ్ఞానం భవతి' ఆ జ్ఞానముచే సర్వవిజ్ఞానములు కలుగుచున్నవ శాస్త్రము. ఆదిగూడ పూర్వజన్మ సుకృత లభ్యమే ।

శ్రీ అనుభవానంద స్వాములవారు, సకల సమన్వయావతా శ్రీ రామకృష్ణదేవుని సర్వాదర్శమూర్తిగా ఆరాధించిన మహనీయుల నేమో వారి వచన రచనములందు ఆ సమత్వము వ్యక్తమగుచుం ఆ సమత్వధార వారి సకల గ్రంథములలో ప్రవహించుచుండును. గ్రంథమే 'సర్వ సిద్ధాంత సౌరభము'. ఆ పేరులోనే ఆ సమరస వ్యక్తము.

'సర్వ వేదాంత సిద్ధాంత సార సంగ్రహము' ను శ్రీ శంకరు 'సర్వ సిద్ధాంత లేశ సంగ్రహము' ను శ్రీ అప్పయ్య దీక్షితులును ట నట్లుగా 'సర్వ సిద్ధాంత సౌరభము'ను శ్రీ అనుభవానంద స్వాము రచించిరి. పుష్పముల నువాసన నాఘ్రాణించినవారు, ఆ తను ఎచ్చటనున్నదో అని అన్వేషించి, ఆ వృక్షమును కనుగొని సంతసిం సిద్ధాంతమను పుష్ప సౌరభమును గాంచినవారుకూడ గవేషణము ఆ సిద్ధాంత వృక్షరాజమును కనుగొని ఆనందించవలయునని శ్రీ స్వా వారి ఉద్దేశము. ఏ పూవు విలువ, సుగంధములు దానివే ; అట్లే ఏ సి విశిష్టత దానిదే ; ఆ సమత్వ గ్రహణమునకే, ఆచరణమునకే 'సౌరభ' రచనము. ఆ సామరస్యముచే సంకుచితత్వము బాసి, పర

దూషణముల మాని, విశాలమును, విశ్వతోముఖము నగు ఆనంద
పొందనగును,

ఇదియే శ్రీ రామకృష్ణదేవుని ప్రత్యేక సాధనా విధానము ।
ప్రత్యక్ష అనుభవ స్థితి । సాధనలనేకములు గాని అనుభవము ఒక్క
సిద్ధాంతములు బహుళములు గాని గమ్యమొక్కటే । సకలానుభవ స్వ
డైన శ్రీ రామకృష్ణుని సమస్త సాధనా విధానములను, సర్వ మత
రస్యమును, సకలానుభవ రహస్యములను వ్యక్తము చేయుటకే యి
అనుభవానంద గ్రథమాలను శ్రీ అనుభవానంద స్వాములవారు
పించిరి.

పాఠకులు దీనిని పఠించి, మన మహర్షుల భౌతికాభౌతిక
సంపదకు వారసులై, మన ప్రాచీన భారతీయాధ్యాత్మిక సంస్కృతీప్ర
మునసీధులాడి, యథార్థ భారతీయులై మనెదరుగాక ।

ఈ గ్రంథ ముద్రణకు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమ
రు. 7500-00 లు సహాయముచేసి, మా గ్రంథమాల కృషికి ప్రోత్స
నందులకు వారికి మా కృతజ్ఞతలు.

13-7-84

వ్యాసపౌర్ణమి

మాతాజి

ఆత్మగీతాన

సమర్పణము

(శ్రీ రామాది దశావతారములకున్, (శ్రీ లక్ష్మి వాణీ ఉమా
తారా శక్తులకున్, త్రిమూర్తులకు స్వస్థానంబుగా నొప్పు నా
పారావారము, రామకృష్ణగురు, సర్వాధ్యాత్మికస్థానమున్
ఆరాధించుచు గ్రంథమిచ్చెదను సర్వాధ్యాత్మికాన్వేషినై.

(శ్రీ విద్యా ప్రతిభాస్వరూపులు మహోత్కృష్టానుభూతస్థితుల్
భావాతీతులు, తత్త్వసిద్ధులును, సర్వాధ్యాత్మికాచార్యులై
భావిన్ భూతము వర్తమానములలో భాసిల్లు తత్త్వజ్ఞులన్
భావించే నిటువాడ గ్రంథమును సర్వాధ్యాత్మికాన్వేషినై.

శుభమై, సుందరమై, సుఖప్రదమునై శోభిల్లు తత్వార్థ సు
ప్రభకన్వేషకులౌ ముముక్షులకు సర్వాధ్యాత్మికోత్కృష్టతా
విభవార్థంబు ననుగ్రహింపగల దేవిన్ 'సర్వ సిద్ధాంత సౌ
రభమున్' నేను సమర్పణంబిడుదు సర్వాధ్యాత్మికాన్వేషినై.

విషయసూచిక

ముఖప్రబంధము I—X

పంచమ భాగము-I, భారతీయ సంస్కృతి-IV, మానవలక్ష్యము VII, అద్వైతము - XIV.

శ్రీ శంకరాద్వైతము

ఉపోద్ఘాతము 1 -

శ్రీ శంకరాచార్యులు. శ్రీ శంకర ప్రస్తుతి—1

కాలము 8 - 6

శ్రీ శంకర విజయ గ్రంథములు - 8, శ్రీమాధవాచార్యకృతము 12, శ్రీ వ్యాసాచలకవి కృతము - 15, శ్రీ ఆనందగిరి రచితము - 1 శ్రీ చిత్సుఖీయము - 27, శ్రీ చిద్విలాసీయాదులు - 29, విజయసమీక్ష 30, పురాణములు - 32, ఇతరములు-35, శంకరపీఠములు-38, పురు సంబంధము-42, ఆధునిక పండితాభిప్రాయములు-54,

శ్రీ శంకర జీవిత చరిత్ర 63 - 1

జన్మభూమి - 63, వంశము—67, జననము - 71, బాల్యము-7 పితృవియోగము - 73, ఆత్మ సన్న్యాసము - 75, సద్గురుసన్నిధి - 7 గోవిందయతి - 83, పారివ్రాజ్యము - 88, కాశీవాసము, రచనలు - 9 దిగ్విజయ యాత్ర - 96, శంకర మండన సంవాదము - 99, ఉభ భారతి—105, అమరుక కాయ ప్రవేశము - 107, దేశపర్యటనము - 11 శిష్యగణము - 117, మాతృవియోగము - 121, మఠ స్థాపనము - 12 బ్రహ్మైక్యము - 130,

శ్రీ శంకర ప్రసాదము 134 - 16

సన్న్యాస సంప్రదాయము – 134, సారస్వతము – 150, భాష గ్రంథములు - 153, ప్రకరణ గ్రంథములు - 165, స్తోత్ర గ్రంథములు 167,

సన్న్యాసము 170 - 22

ప్రాశస్త్యము - 170, నిర్వచనము - 175, ఆవశ్యకత - 176 ఫలము- 177, సన్న్యాస కాలము - 180, అధికారము - 183, స్త్రీ-సన్న్యా సాధికారము-185, విభాగములు:నియమములు-193, సన్న్యాస ప్రారంభము 200, సంప్రదాయములు:దత్తాత్రేయ – 202, వర్ధమాన మహావీర - 204 గౌతమ బుద్ధ 205, శంకరాచార్య - 207, శంకరానంతరము-209, దయా నంద - 215, రామకృష్ణ - 217, ప్రస్తుతకర్తవ్యము - 218,

శ్రీ శంకరాద్వైత సిద్ధాంతము

ఉపోద్ఘాతము 225 - 25

ప్రాశస్త్యము - 225, మాయ: ఆర్ధభేదములు - 230, మాయ సత్యత్వము - 234, మాయ : అసత్యత్వము - 240, ప్రచ్ఛన్నబౌద్ధమా 250,

అధ్యాస స్వరూపము : నిర్గుణబ్రహ్మము:ఈశ్వరుడు 255-29

అధ్యాస స్వరూపము-255, నిర్గుణ బ్రహ్మము - 260, మాయ-267 నిర్వచనము–268, ఈశ్వరుడు–272, ఈశ్వరగుణములు - 285,

జీవుడు 294 - 34

స్వరూపము - 294, జీవుడు : అవిద్య - 299, అధ్యాసరూపము-

305, రజ్జు సర్పాదులు - 310, జీవుకుఏకము-335, జీవబ్రహ్మైక్యము-
338,
ప్రపంచము 342 - 360
ప్రపంచము-342 మిథ్యాత్వము-348, సృష్టి విధానము-355, సర్వము
బ్రహ్మమే-359,
సాధన 361 - 40
సాధన - 361, కర్మమార్గము - 364, యోగమార్గము - 368
భక్తిమార్గము - 371, జ్ఞానమార్గము : సాధన చతుష్టయము - 375, శ్ర
ణాదులు - 381, పంచకోశ నిరాసము-389, సన్న్యాసము - 403,
అద్వైతసిద్ధి : సిద్ధుడు 409 - 4
అద్వైతసిద్ధి - 409, సమాధి స్వరూపము - 413, బ్రహ్మజ్ఞాని
417, జీవన్ముక్తుడు - 421, ప్రారబ్ధము - 424, ఉత్క్రమణము - 42
బ్రహ్మలయము-428, బ్రహ్మైక్యము - 429,
ముక్తి, పరమార్థము, సమాప్తి వచనము 430 - 4

సంకేతములు

అద్వై.అ : అద్వైతానుభూతి

అ.శ్రీ.ప్ర : అనాత్మ శ్రీ నిగర్హణ ప్రకరణము

అ.అ : అపరోక్షానుభూతి

ఆ.వి : ఆత్మానాత్మవివేకము

ఆ.పూ : ఆత్మపూజ.

ఆ.బో : ఆత్మబోధ

ఆ.ష : ఆత్మషట్కము.

ఈ.భా : ఈశోపనిషద్భాష్యము

ఉ.సా : ఉపదేశసాహస్రి

క.భా : కఠోపనిషద్భాష్యము

కే.భా : కేనోపనిషద్భాష్యము

కే.అ : కేవలోహం

గీ.భా : గీతాభాష్యము

చ.పం : చర్పటపంజరిక

ఛాం.భా : ఛాందోగ్యోపనిషద్భాష్యము

త.ఉ : తత్త్వోపదేశము

తై.భా : తైత్తిరీయోపనిషద్భాష్యము

ప్ర.భా : ప్రశ్నోపనిషద్భాష్యము

ప్రౌ.అ : ప్రౌఢానుభూతి.

బ్ర.అ : బ్రహ్మానుచింతనము

బ్ర.జ్ఞా.మా : బ్రహ్మజ్ఞానావళీమాల

బ్ర.సూ.భా: బ్రహ్మసూత్రభాష్యము

బృ.భా : బృహదారణ్యకోపనిషద్భాష్యము

భ.గో : భజగోవిందస్తోత్రము

మ.వా.ద : మహావాక్యదర్పణము

మా.పం : మాయాపంచకము

ముం.భా : ముండకోపనిషద్భాష్యము

యో.తా : యోగతారావళి

ల.వా.వృ : లఘువాక్యవృత్తి

వా.సు. : వాక్యసుధ

వి.చూ : వివేకచూడామణి

వి.స.భా : విష్ణు సహస్రనామభాష్యము

ద.శ్లో : దశశ్లోకి
ద్వా.పం : ద్వాదశపంజరిక
ధ.అ : ధన్యాష్టకము
ని.మా.పూ: నిర్గుణమానసపూజ
ని.మం : నిర్వాణమంజరి
ప్ర.సు : ప్రబోధ సుధాకరము
ప్ర.ఉ.ర : ప్రశ్నోత్తర రత్నమాలిక
ప్ర.మ.మా: ప్రశ్నోత్తర మణిరత్నమాల
వే.డిం : వేదాంతడిండి
శ.శ్లో : శతశ్లోకి
స అ : సదాచారము.
స.సు.భా : సనత్సుజాతీ
స.వే.సి.సా : సర్వ వేద సా
సౌం.ల : సౌందర్యలహ
స్వా.ని : స్వాత్మనిరూప
స్వా.ప్ర : స్వాత్మప్రకాశిక
హ.స్తో : హరిమిడే స్తోత్ర

శ్రీ శారదారామకృష్ణాభ్యాం నమః

సర్వ సిద్ధాంత సౌరభము

ముఖ ప్రబంధము - పంచము భాగము

ఓం నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సంప్రదాయ
కర్తృభ్యో వంశ ఋషిభ్యో నమో గురుభ్యః

బృ. భా. 1.1.1.

చతుర్ముఖ బ్రహ్మాది బ్రహ్మవిద్యా సంప్రదాయ కర్తలైన ఋషి పరంపరకును, గురుదేవునకు ప్రణామములు అను శ్రీ శంకర వాక్య సువిశాల తాత్పర్యమున 'శ్రీరామాది దశావతారములకున్' అను వచనము లతో ప్రారంభించి, సర్వ గురు లోకమునకు నమోవాకములర్పించి, సర్వ ముముక్షు సంచయ విజ్ఞానార్థమై, ఆదివిద్వాంసుడైన కపిలాచార్య స్మృతితో నాందిని బలించి, మన సర్వ సిద్ధాంత సౌరభ గ్రంథము స్వకీయ షోడశ భాగరూప షోడశ కళలలో నేటికి భాగచతుష్టయమున ప్రకాశించుచు, పంచమమున ప్రవేశించుట ఎంతయు ముదావహము. ప్రథమ భాగత్రయమున సాంఖ్య యోగ వైశేషిక, న్యాయ, మీమాంసా, వేదాంత ములతో నలరారి, దర్శనషట్క కుసుమ పరిమళమును ఆంధ్రావళి నల్దడల వెదజల్లి, 'భారతీయ దర్శన లఘువిజ్ఞాన సర్వస్వము'[1]; 'తెలుగులో

1. ఆంధ్రప్రభ : మద్రాసు, 22-7-1956.

ఒక మహా గ్రంథము'2 ; 'గొప్పపని'3 ; 'రసగుళిక'4 ; ఆను మొదలు గాగల అసంఖ్యాక పత్రికా సంస్తుతులచేతను 'బృహద్గ్రంథము. పరితుష్టి నోసగు పీ విపుల గ్రంథము'5 ; 'మహోన్నయత్నము ఫలించిన రచన'6 ; 'షడ్దర్శన ప్రామాణ్యముగనూ, స్వానుభవాధారముగనూ రచించుట, ఈ కాలమునకు తగురీతి అందరికి మనస్సుకు పట్టునట్లు వైజ్ఞానికుల వాక్య ములనుండియే విజ్ఞాన సిద్ధాంతముల అపూర్ణత్వమును చూపించి యుండు నది. ఎటువంటివారికికూడా భ్రాంతినివారకమై, ఆధ్యాత్మిక శాస్త్రములలో రుచి పుట్టించునదిగా ఉన్నది.'7 ; 'ఆస్తికత్వం ప్రతిష్ఠాప్య యుక్తి ప్రామాణ్య పూర్వకం ; జీయూవాచంద్ర తాత్పర్యం సర్వ సిద్ధాంత సౌరభం॥8 ; 'ఈ గ్రంథములలో మీ కృషి సఫలమైనది. విశేషించి యీ నాలుగవ కుసుమ సౌరభము హృదయ తర్పకముగా నున్నది. ఇందలి విషయములన్నియు అనేక సంప్రదాయముల తరాజులలో తూపబడి విలువ

---

2. కృష్ణాపత్రిక : బందరు, 30-4-1955.

3. ఆంధ్రపత్రిక : మద్రాసు, 12-8-1956.

4. ఆరాధన : బందరు, ఏప్రిల్, 1958.

5. మహోపాధ్యాయ శ్రీ శివశంకరస్వాములవారు : ఒంగోలు, 1957.

6. పండిత శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయము-తిరుపతి, 16-9-1956.

7. శ్రీ 1008 శ్రీమదభినవ విద్యాతీర్థపాదులు : శ్రీ శృంగేరీ శంకర పీఠాధిపతులు-శృంగేరి. 16-9-1957, 4-8-1959

8. పండిత శ్రీ వాసా సూర్యనారాయణశాస్త్రిగారు : నరసన్నపేట, 26-9-1956.

కట్టబడినది[9] ; అని పండితవర్యుల నన్నుతులచే నలంకృతమై సౌరభము దేశదేశముల బ్రస్తుతి గాంచియుండుటయు గడుంగడు ఆనందదాయకము. అటులే శ్రీ శంకర పూర్వాద్వైతమను చతుర్థ భాగముగూడ నత్యధిక ప్రశస్తి నార్జించినదై, 'పేరుకు తగినట్లు ఇది నిజంగా సర్వ సిద్ధాంత సౌరభం. శుష్క వేదాంత తిమిరాన్ని పటాపంచలు చేయగల రచన' అని పత్రికలచేతను, 'విశ్వకోశ' మని పండితులచేతను నుతింపబడుటయు నంతోషకరము. ఈ భాగ చతుష్టయమున గల ప్రాచీన భారతీయాధ్యాత్మిక విజ్ఞానవీచికా ప్రసారము, దానికాధారమూర్తులైన భారత ఋషివరేణ్యుల అకుంఠిత ప్రజ్ఞావైఖరీ, మాధుర్యములే సౌరభ ప్రశస్తికి కారణములు. అంచుల కనువుగ బ్రాక్ప్రతీచీ పండితవర్యుల అమోఘ కృషి ఫలిత వాక్యసంచయ ఉదాహరణములుగూడ మిగుల దోడ్పడి యున్నవి. భారతీయ అమూల్య సంస్కృతీ స్మరణ కార్యనిర్వహణమునకై సాంగ్రహపారీణులైన అసంఖ్యాక పండిత ప్రకాండులచే నాస్వాదింపబడి, భావికాల జిజ్ఞాసువులకొరకై పదిలపరుపబడిన అద్భుత భాపసంపదను సౌరభము బహుళవిధి గ్రహించి, ఆనందించి, నిరీక్షించు అసంఖ్యాక ముముక్షువులకై అభివ్యక్తమొనరించి, అవిచ్ఛిన్నలీల నీ బ్రహ్మవిద్యా ప్రవాహమును నేటిదనుక మానవకోటికందించియున్న సర్వ ఋషీశ్వరుల కును, గురువర్యులకును, తన ఋణము నిసుమంత దీర్చుకొనియున్న దనుటకెట్టి సంశయము లేదు. అటులనే తన వాధ్యతాయుత మహత్కార్య నిర్వహణమునకుపయుక్తమైన పండిత శ్రేష్ఠులకును సౌరభ గ్రంథము తన కృతజ్ఞతల హృదయపూర్వకముగ దెలుపుకొనుచున్నది అట్టి సౌరభ కార్య

---

9. పండిత శతావధాని శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు; చిరివాడ,
17-3-1958, 4-8-1959.

మునకు బలువిధముల సాదరాభిమానమున దోడ్పడుచున్న ఆంధ్రమహా జనులకును సౌరభము తన ఆనందము వ్యక్తపరచుచున్నది.

ముఖ్యముగ సౌరభముయొక్క దర్శనఖండ భాగత్రయమును దిల కించి, ఆనందించి, యీ యద్వైత ఖండ రచనమునకు విషయ సేకరణ మున అత్యంత ప్రేమవాత్సల్యములతో వలయు గ్రంథాదుల బంపి, ప్రోత్స హించి, రచనమునకు శక్తి నొసంగియున్న శ్రీ పరమహంస పరివ్రాజ కాచార్యవర్యులును, ఋష్యశృంగపురవరాధీశ్వరులునగు జగద్గురు పూజ్య శ్రీ దక్షిణామ్నాయ శృంగేరీ శ్రీ మదభినవవిద్యాతీర్థ శ్రీ పాదులకును, శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య జగద్గురు పూజ్య శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీ పాదులకును సౌరభము తన కృతజ్ఞతల నందజేయుచున్నది

భారతీయ సంస్కృతి

I would have you, day by day, fix your eyes upon the greatness of your country, until you become filled with the love of her, and when you are impressed by the spectacle of her glory, reflect that it has been acauire l by men, who knew their duty and had the courage to do it. సంపూర్తిగ దేశభక్తిలో మునుగునంతవరకు, నీ మాతృభూమియొక్క ఔన్నత్యముపై మీ దృష్టుల ననుదినము ప్రసరింపజేయుట నా యభీష్టము. అట్టి యుత్కృష్ట తేజోవంత దృశ్యము నీ హృదయమున నాటినప్పుడు, తమ విధ్యుక్తధర్మముల గ్రహించి, తన్నిర్వహణమునకై యుచిత ధైర్య స్థైర్యములు గల వ్యక్తులచే నది సంపాదితమని యోచింపుకొనుము అని

ప్రాచీన గ్రీసుదేశ సుప్రశస్త తత్వవేత్తయగు (Piracles) పిరకిల్స్ పలికిన వాక్యమును, India' I loved before I came away. Now he very dust of India has become holy to me, the very air is now to me holy, it is now the holy land, the place of pilgrimage,the Tirtha![10] నేనీ దేశమునకు రాకబూర్వము నేను భారత దేశమును ప్రేమించుచుంటిని. కాని యిప్పుడు భారత భూమి యొక్క ధూళియే నాకు పరమ పవిత్రము. దాని వాతావరణమే పావనము. అది నాకు యిప్పుడు ఒక యాత్రాస్థలము. ఒక తీర్థము అను వివేకానందుని ఉత్తేజకర వాక్యములును, ఎట్టి పాషాణహృదయునిలో ప్రవేశించినను నతని గదలించి, అతి సువిశాల దృష్టి గోచరించు భారతి సమగ్ర స్వరూపమును ముందుంచి, ఆనందాశ్రుసంచయము నుబికించి. ఆనందనృత్యము జేయింప శక్తియుక్తములు. అంత జిజ్ఞాసువు భారతి నన్వేషించి, గ్రహించి, ఆమె యొక్క సహజాధ్యాత్మిక సౌందర్య మాధుర్యముల గాంచి, లో నిముడ్చు కొనజాలక, Search for truth is the noblest occupation of mankind; its publication a duty. సత్యాన్వేషణము మానవకోటికి బరమ కర్తవ్యము. దాని ప్రచురణము ఒక విధి యను (Taylor) టేలర్ వాక్యముచందము ప్రస్ఫుటక్రియ దృక్పథమున దోచు భారతీయాధ్యాత్మిక పీయూష రసపానమున దా మాత్రముండనేరక, తత్సిద్ధికై సదా నిరీక్షించు చున్న యసంఖ్యాక ముముక్షులోకమునకై దాని విభజించి యిడ నత డుద్యుక్తుడగుటలో నాశ్చర్యమేమియు నుండదు. తరచి చూచిన గొలది, కాలావధుల నధిగమించి మానవ మేధావధుల నతీతించు వేదములనుండి

---

10. Swami Vivekananda:The Life of Swami Vivekananda Vol 3 p 69

నేటిదనుక గల సమగ్ర భారతీయ సంస్కృతీస్వరూపము, పూర్వభాగమున వర్ణింపబడియున్నటుల లౌకిక, ధార్మిక, పారమార్థికముగ ద్వివిధ స్వరూపమై సంపూర్ణాధ్యాత్మిక పరమావధినే దృష్టినుంచి, అయ్యును ఆద్యంతమును దృతీయమునకై అనగా లౌకిక ధార్మిక సంస్కృతుల పారమార్థికముననే యుపయుక్తముగ నన్వయించి, పరస్పర వైరుధ్యమును దొలగించి, వ్యావహారికముద్వార పారమార్థికమును అవలోకింపజేయుచు, చేబట్టి శిల్పమును నడిపించు మాతృదేవివోలె భారతీయ సంస్కృతీమతల్లి అనుపమ అద్భుత స్వరూపమున మూర్తీభవించినట్లు ప్రత్యక్షమగును. మానవకోటిపై నామెకుగల ప్రేమ అమానుషము అనంతము. కావుననే, సర్వాకర్షణీయ తత్త్వమై The greatness of Indian thought lies in the fact that her cultural conception is that Eternal, the Spirit encased in evolving matter, involved and immenent in it. Her religion is the aspiration to the spiritual consciousness. Her whole Dharma or Law is founded upon it. Her philosophy art and literature have the same up ward look. Her progress is spiritual progress.[11] పరిణమించుచున్న ప్రకృతితత్త్వమున, గప్పబడి యందిమిడియున్న నిత్యవస్తువునుగూర్చిన తన వైజ్ఞానిక భావయుతియందే హైందవ సంస్కృతియొక్క వైశిష్ట్యము గలదు. ఆధ్యాత్మిక చైతన్య స్ఫురణాకాంక్షయే ఆమెయొక్క మతము. ఆమె ధర్మమంతయు దానిపై నాధారపడును. ఆమెయొక్క తత్త్వ శాస్త్రమునకు, లలితకళలకు, సాహిత్యములకు నదే యూర్ధ్వదృష్టి రాజిల్లును. ఆధ్యాత్మికాభివృద్ధియే ఆమెయొక్క పురోగమనము.

11. Sir John Woodroffe : Vedanta Kesari 1930.

Hinduism has something to offer which is suited to all minds. Its very strength lies in its adaptability to the infinite diversity of human character and human tendencies.[12] అఖిల మనోప్రవృత్తులకనుగుణ విధానముల నొసంగ హిందూ ధర్మమునకు వస్తువు గలదు. వివిధములగు మానవ సంస్కార ప్రవృత్తులకు అనుగుణాన్వయ పద్ధతిలోనే దాని శక్తి గలదు. The highest and purest morality is the immediate consequence of the Vedanta.[13] ఉత్కృష్టమై, పరమ పావన నైతిక తత్త్వమే వేదాంత సద్యోఫలితార్థము. Vedanta is the goal of courage, it is the gospel of life.[14] వేదాంతము అభయావధియు, జీవనత్రాణము అనియు నసంఖ్యాక పండితవరేణ్యుల సంస్తుతుల కాకరమై, సర్వతో ముఖోదగ్రమున ఆమె విరాజిల్లుచుండుట విస్పష్టము. ఆ పరమ పావన ఆలోకికోత్తేజ విభూషితకు సహస్రాధిక జోహారులు.

—o0o—

మానవలక్ష్యము

ఎనుబది నాలుగు లక్షల జీవరాశులచే ప్రపంచము వ్యాప్తము. అందు ఒక్కొక్క జీవికి ఒక్కొక్క ఇంద్రియ ప్రవృత్తి ప్రధానమై ఆ యా యనుభవ సంపాదనానంతరము సోపాన గతి బూర్వ జీవత్వమును

12. Sir Monier Williams: Vedanta Kesari 1926 p 10.
13. prof. Paul Deussen.
14. Dr. Mahendra Nath Sirkar; Prabuddha Bharata, 1956 p 409.

బాసి, ఉత్తర జీవత్వమున కధిగమించుట భారతీయ పరిణామస్థితి. వృక్షాదులకు త్వగింద్రియము ముఖ్యముకాగ, కీటకాదులకు రసనేంద్రియము ప్రధానమై యుండును. పిపీలికాదులకు ఘ్రాణేంద్రియము ముఖ్యమై యుండ, భ్రమరాదులకు నేత్రము ప్రముఖమై యుండును. మృగాదులకు శ్రోత్రేంద్రియము ప్రధానమగుచుండ, ఒక్క మానవునకుమాత్రము వివేకముతోగూడిన మనస్సు వాక్కు, ప్రబల ప్రధానమగుచున్నవి. ఈ విధముగ పీ ఇంద్రియ షట్కము స్థూలముగ నా యా జీవులకు బరమ ప్రమాణముగ వెలుగొందుచు మొత్తమునకు ఎనుబదినాలుగులక్షల రూపాంతరముల నొంది, పర్యవసానమున సంపూర్ణ మానవత్వమును అభివ్యక్త మొనరించుచున్నది. కర్మేంద్రియ జ్ఞానేంద్రియ దశకమునకు మనోబుద్ధ్యాది అంతఃకరణ చతుష్టయమును జేర్చ చతుర్దశకమగుచున్నది. వాని కాధార ముగ త్రిగుణములు, ద్వంద్వములుండుటచే 14×3×2=84 గ మారి, ఆ ప్రవృత్తులు మరల నొక్కొక్కటి లక్ష రూపాంతరములొందుట గమనార్హము. అటుల జీవరాసులలో నొక్కొక్కటి విధమైన ఇంద్రియప్రవృత్తి ననుసరించి, ఒక్కొక్క ప్రత్యేకత నొసంగి, సర్వానుభవ పర్యవసానముగ జరమవృత్తి నాబడు 'అహం బ్రహ్మాస్మి'అను సర్వోత్కృష్టానుభూతిని మానవునకు ప్రాపింపజేయ సర్వోపకరణప్రదాతయైన పరమేశ్వరుడు మానవునకు **అత్యవసరమైన ఉచితానుచిత** పరిజ్ఞానవిధానమును, ఘటనాఘటన సమర్థయు, అజేయమును, అగు చిత్తమును ప్రసాదించియున్నాడు. అంతియగాక దానికి సహకారి కారణముగ వ్యష్టిత్వమునుండి సమిష్టికి గొంపోవ సాధనమగు వాగింద్రియమునుగూడ ధాత మానవునకొసంగి తన సింహాసనము నధిష్టింప మానవుడు సర్వ సమర్థుడగుటకు సర్వ సంభారముల జేర్చి, వాని సద్వినియోగమున తన స్థానము నాక్రమింప నవకాశమొసంగియున్నాడు.

అందుచేతనే శ్రుతియు 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః' (బృ. 2.4.5) ఆత్మ అనుభవవేద్యము, దాని గూర్చి శ్రవణము గావించి, యోచించి, మగ్నతనొందవలయునని యుపదేశించి యున్నది. అట్లు మానవునకు సర్వేంద్రియములలో వాక్ మనములు అతి ప్రధానములై, వానికి ముఖ్యమైన శ్రవణేంద్రియ సహాయమున జీవిత పరమావధియైన, జన్మసార్థకమైన 'సోహం' స్థితిని మానవుడధిష్ఠింప సమర్థునిగ జేయుచున్నవి. ఆ ఇంద్రియ ద్వయమును అట్లుపయోగింపనిచో నివి దురుపయోగమై, మానవత్వమునకే భంగము వాటిల్లి, మానవుడు పశుత్వ మున గ్రుంగి నశించును

అట్టి మానవుని అసమాన మానవతను దృక్పథమున నుంచి మేల్కొలుపుల పాడుచు, అద్భుతలీల ననాదికాలము నుండి మానవునకు ఆధ్యాత్మిక పథమున బాటయై నిలిచిన భారతీయాధ్యాత్మిక సంస్కృతి సర్వమానవకోటికి బ్రహ్మ ప్రాణమై, అభ్యుదయ కారణమై, అనుష్ఠానయోగ్యమై, విరాజిల్లుచుండుట సర్వ విజ్ఞ లోకమునకు విదితము. ప్రస్తుత కాలమున మానవతకే అగౌరవము గలుగజేయుచు, మనోవైకల్యమగు స్వాత్మహత్యారూప ప్రవృత్తినుండి మరలించి, ఉత్తేజకరమార్గ గామిగ మానవాళి నొనరింప భారతవాణియే సమర్థమై, శరణ్యమై యొప్పారుట పూర్వ గ్రంథమున ననేక పాశ్చాత్య పండిత ప్రకాండుల సహస్రాధిక వచనములద్వార గ్రహించియున్నారము విష్ణు సహస్రనామ స్తోత్రము 'వేదాంత గో బ్రాహ్మణ స్యాత్ క్షత్రియో విజయీ భవేత్ వైశ్యో ధన సమృద్ధ స్యాచ్ఛ్రిద్రః సుఖమాప్నుయాత్ (విష్ణు .స్తో.123) అను కీర్తి జతుర్విధ ప్రవృత్తులనున్న మానవకోటికి శుభ మేర్పడును గాక అను సర్వతోముఖత్వమును గలిగి సర్వశ్రేయోభివృద్ధి కాంక్షించి అందు స్థూలములైన ఉత్తరత్రయము లోకాధారమై, కృషిఫలిత

ములై యొప్పినను, చతుర్థమైన వేదాంతము మాత్రము అలౌకికమై సాధన జన్యముగాక అనగ అన్యాశ్ర యముగాక స్వాపేక్షికమై విరాజిల్లుటచే నది యీ బాహ్య ప్రపంచమున నలభ్యము. కాని 'పాషాణప్లవనం చాపి నద్యో త్కూలవిపర్యయేఽ న క్వచిచ్ఛ్రుతి వాక్యానామప్రామాణ్యంతు విద్యతే।' (మ. వా. ద. 15) కాలవై పరీత్యమున పాషాణ ముడుకమున నీదులాడ వగునుగాని ఏ కాలమున నైన శ్రుతివాక్యమునకప్రామాణ్యము సిద్ధింపదు అను శంకరు వచనచందము అజేయప్రమాణమై, 'అప్రాప్తే శాస్త్ర మర్థవత్' అలభ్య వస్తుసిద్ధిని సాధించి సార్థక్యము గాంచిన శాస్త్రము తత్సిద్ధి కాధారము 'తత్ప్రమాణ్యస్యాదృష్టవిషయత్వాత్' (గౌ. భా. 18.66) అదృష్టవిషయప్రా ప్తియందే నది ప్రమాణ మగుచు, అట్లు అవరకమైన అజ్ఞానఫలితముగ నదృశ్యమై యొప్పు అత్మ విషయమున 'జ్ఞాపకం హి శాస్త్రం న తు కారక మితి స్థితిః' (బ్ర. భా. 1. 4. 18) మాత్ర వస్తు కర్తగాక శాస్త్రము భ్రాంతి నివారణము గావించి, గుప్తమగు స్వాత్మ భావము గలిగించుననుచందము అద్వితీయ ప్రమాణమైన శ్రుతియే ప్రధా నము. కాన నట్టి అనాదికాల పరంపరాగత శ్రుతి తాత్పర్యమును కూలం కషముగ నెఱింగి, తదుపదిష్టిత బ్రహ్మానంద స్రవంతి నాస్వాదించి, శ్రోత్రియత్వ బ్రహ్మనిష్ఠత్వములు నా చక్షుద్వయ విభూషితులైన అభౌతిక ప్రజ్ఞాధురీణులైన మహాత్ముల పవిత్ర చరణ సన్నిధాన విశేషఫలితమే వేదాంతసిద్ధి. అదియే పూర్వోక్త విధాన భారతీయ సంస్కృతి నిలయము. అదియే సర్వమానవోద్ధరణ కార్యకేంద్రము. కాన నీ విజ్ఞాన మెంత ప్రపం చమున వ్యాప్తినొంది అనుష్ఠానమున నుండునో అంత వ్యక్తిగతాత్మశాంతి విశ్వమున నుస్థాపితమగును. వ్యష్టిసమష్టులకు సూక్ష్మదృష్టిబరిశీలించుచో,

చాలతమ్యమ అభావముగాన, వ్యష్టి తృప్తితో సమిష్టి తుష్టియు కార్యకారణ సంబంధమున నేర్పడును. తృష్ణాభావమైన అసంతృప్తియేగదా సర్వానర్థములకు మూలకారణము ; అట్లు వేదాంత విజ్ఞాన వ్యాప్తితో దానిపై నాధారపడియుండు స్థూలములగు అధికార సంపత్సుఖాదులును వెనువెంట నేర్పడి సంఘము సుభిక్షమై శాంతికాకరమై యొప్పారును.

ఈ రహస్యమును గ్రహించియే (Hegel) హెగెల్ పండితుడు The function of the mind, and task of philosophy is to discover the unity that lies potential in diversty.[15] మనో వ్యవస్థితియు, తత్త్వశాస్త్రముయొక్క కార్యము, నానాత్వమున నంతర్గతముగ నున్న నేకత్వమును నెరుంగుటయందే గలదని వచించియున్నాడు. అట్లు దర్శింపబడు ఏకత్వమున Behind everything the same divinity is exiting,[16] సర్వాధారముగనదే భగవత్తత్వముండుట గాంచి, దానినుండి Out of this comes the basis of morality [16] జనించు ధార్మిక సంస్థితిని గాంచి, o not injure another. Love everyone as your own self, because the whole universe is one,[16] ఇతరుల బాధింపకుము. ఎల్లర నిన్నువలె ప్రేమింపుము. విశ్వమంతయు నేకమేగదా అని గ్రహించి, In injuring an other, I am injuring myself in loving another, I am loving mys.lf [16] పర హింస యన స్వాత్మహింసయే యగును. ఇతరుల ప్రేమించుట నన్ను

15. Dr. George W. Friedrick Hegel : The Story of Philosophy of Will Durant, p 296

16. Swami Vivekananda: The Complete Works, Vol 1 p 363

ప్రేమించుకొనుటయే యగునను రహస్యమును వివేకానందుని విచారణా విధానమున గ్రహించి. The highest and the purest morality is the immediate consequence of the Vedanta. ఉత్కృష్టమై పరమ పవిత్ర నైతిక వ్యవస్థ వేదాంత సద్యోఫలితముగ నేర్పడుననియు జిజ్ఞాసువు గుర్తించును. అనగా శిశిరకుమారమిత్ర వచించియున్నటుల If the Indian sees God in him self, he sees Him also in others and even in the phenomenal universe around him[17] భారతీయుడు తనలో ఈశ్వరుని గాంచి, పరులలోను, పరివృత భౌతిక విశ్వమునందును ఆ పరమేశ్వరుని గాంచును. ఆయద్భుత రహస్యదర్శనమున It is only through the idea of the Impersonal God that you can have any system of ethics[18] అమూర్త బ్రహ్మ భావము నుండియే నైతిక విధానము జనితమగుచున్నది. నైతిక జీవిత పద్ధతిని శాస్త్రములెల్ల బోధించుచున్నను, But no reason was forthcoming, no one knew why it would be good to love other beings as ourselves. And the reason why is there, in the idaa of the Impe sonal God.[18] కారణము కనుపించుటలేదు. అన్యుల తమను ఎట్టి హేతువులకు ప్రేమింపవలెనో ఎవరికిని దెలియదు. కారణము నిర్గుణ బ్రహ్మ భావమున గలదు. The whole world is one the oneness of the universe-the solidarity of life.[18] సర్వ విశ్వము

---

17. Prof. Sisirkumar Mitra : The Vision of India. p 47
18. Swami Vivekananda: The Complete works, Vol 3 p 129

ఏకమే. జీవత్వము ఏకమే. కావున The infinite onene the Soul is the eternal sanction of all morality. th and I are not only brothers,-but that you and I are one. This oneness is the rationale of all ethics spirituality.[19] నీవు నేను సోదరులము మాత్రమేగాక ఒక అను నిత్య ధార్మికానుశాసనము అనంతాత్మైకత్వమున గల ఏకత్వము సర్వ ధర్మములకు, అఖిల తత్త్వార్థములకు This is the dictate of Indian Philosc ఇదియే భారతీయ తత్త్వశాస్త్ర విధానము అని వివేకానందుడు యున్నాడు. పాటివాని నెంయలకు బ్రేమింపవలె నను ప్రశ్నమునక ధానము ఏ శాస్త్రమునను గానరాదు. but it is in the Veda, is great formula "Tat tvam asi" which gives in three metaphysics and morals all together.[20] కాని వేదములో మూడు పదములతో తత్త్వార్థమును, ధర్మవిధానమును బ్ర 'తత్ త్వమసి' అను వాక్యమున నది గలదు అనియు పాశ్చాత్య తత్త పాల్ దేవ్‌సేన్ తెలిపియున్నాడు. ఆ కారణమున 'జన్మ ప్రవాహేషు పతితో నైవ శక్నుయాత్। ఇత ఉద్ధర్తుమాత్మానం జ్ఞా కేనచిత్॥' (ఉ. సా. 2, 5.62) జనన మరణ ప్రవాహ పతితు నెత్తుటకు జ్ఞానముకంటె నన్యసాధనములేదు. ముముక్షువు జ్ఞాన ఈ ప్రవాహమునుండి తరించును. జ్ఞానమన 'శ్రద్ధాభక్తి పుర హిత్వా సర్వమనార్జనంవేదాంతస్యైవ తత్త్వార్థే వ్యాసస్యాభిమతే (ఉ సా.2.16.67) శ్రుతివిశ్వాసమును, తదేకపరత్వమును గలి

19. Swami vivekananda: The comPlae works, vol.2
20. Prof. Paul Deussen : The Philosophy of Vedar

ఏహిత వేదాంత శాస్త్రమునందు భక్తిగలవాడు ముక్తిని పొందును అను శంకరుల భావము ననుసరించి వేదాంతశాస్త్రమే నర్వముక్తి కారకమని స్పష్టమగుచున్నది. అట్టి వేదాంత శాస్త్రానుష్ఠాన మహిమాతిశయమునసే పూర్వము వచింపబడిన ధార్మిక, లౌకిక, సంస్కృతులును సుస్థిరస్థాయి మనగలవని గ్రహించియున్నాము, కాన నీ శాస్త్రాధ్యయనము, ప్రచురణము అనుష్ఠానములు అత్యంతావశ్యకము లగుచున్నవని వేరుగ వచింప వనసరము లేదు.

—o,o—

అద్వైతము

'సదసత్సదసచ్చేతి వికల్పాత్సాగ్యదిష్యతే తదద్వైతం సమత్వాత్తు నిత్యం చాన్యద్వికల్పితాత్'. (ఉ.సా.2.1౯.33.) సత్తు అసత్తు సదసత్తు లనెడి వికల్పనములకు బూర్వముండినదే అద్వైతము. అది ఏకము నిత్యము. అన్యము వికల్పమే అనియు, 'వేదాంతసిద్ధాంత నిరుక్తిరేషా బ్రహ్మైవ జీవః సకలం జగచ్చ అఖండ రూపస్థితిరేవ మోక్షో బ్రహ్మా ద్వితీయే శ్రుతయః ప్రమాణం॥' (వి.చూ.4.8) బ్రహ్మమే జీవుడును, సకల విశ్వము నగుననుటయే వేదాంత సిద్ధాంతము. అఖండ స్థితియే మోక్షము. బ్రహ్మాద్వితీయత్వ నిరూపణమునకు శ్రుతులే ప్రమాణము అని శంకరులు అద్వైతమును దెల్పుచు, 'వక్తవ్యం కిము విద్యాక్షేత్ర బహుధా బ్రహ్మైవ జీవః స్వయం బ్రహ్మైతజ్జగదాపరాణు సకలం బ్రహ్మా

ద్వితీయం శ్రుతేః బ్రహ్మైవాహమితి ప్రబుద్ధమతయః నంత్యక్త బాహ్యా స్ఫుటం బ్రహ్మీభూయ వసంతి నంతత చిదానందాత్మనైవ ధ్రువం॥ (వి.చూ.396) వివరించి చెలుపదగినదేదిగలదు ? స్వయముగ జీవుడు బ్రహ్మమే. అణువునుండి జగమువర్యంత సకలము బ్రహ్మమే అను బ్రహ్మాద్వితీయత్వమును శ్రుతులు ఘోషించుచున్నవి. 'అహం బ్రహ్మస్మి' యని ప్రబుద్ధ మహాత్ములు బాహ్య విషయముల స్మరింపక బ్రహ్మీభూతులై సదా చిదానందాత్మరూపమున వర్తించెదరు. ఇది నిశ్చయము అనియు వివరించియున్నారు. 'బ్రహ్మాత్మనోరైక్యం శ్రుత్యుక్తం న విరుధ్యతే' (ను. వా. ద. 158) బ్రహ్మాత్మల ఏకత్వము శ్రుతి ప్రోక్తము అవిరుద్ధము అను అద్వైత శ్రేష్ఠత్వమునుగూర్చి పూర్వభాగమున సాకల్యముగ గాంచియున్నారము.

ఈ యద్వైత వేదాంతప్రవంతి అనాదిగత అవిస్పష్ట ప్రాదుర్భావ కేంద్రముగలిగి 'సహస్రశీర్షా పురుషః సహస్రాక్షః సహస్రపాత్' (ఋ. 10. 10. 1) పురుషుడు సహస్ర శిరస్సులు, సహస్ర నేత్రములు, సహస్ర పాదములు, అనగ అనంతత్వము గల వాడనియు 'ఏతావాన్ అస్య మహిమాఽతో జ్యాయాంశ్చ పురుషః పాదోఽస్య విశ్వాభూతాని త్రిపాదాస్యామృతం దివి' (ఋ. 10. 90. 3) అతని మహిమ దేశ కాల వ్యాప్తము. కాని ఆ పురుషుడు సర్వాతీతము. వీశ్వభూతములెల్ల అతనికొక పాదముకాగ మూడు పాదములు అమృతమగు ద్యులోకము అనియు, 'సుపర్ణం విప్రాః కవయో వచోభిరేకం సంతం బహూధా కల్పయంతి' (ఋ. 10. 114. 5) ఆనంద పర్ణములు గల ఆత్మ ఏకమైయుండ బుధులు తమ రచనలచే బహూధా కల్పించుకొనుచున్నారనియు, నటులే 'ఏకం సద్విప్రా బహూధా వదంతి' (ఋ.1. 64.46) 'యోన్యాం దేవతా ముపాసతే న స వేద'

(శతపథ.14.4) ఎవరు అన్యముగ దలంచి దేవత నుపాసించునో నతడజ్ఞాతు. 'సపర్యగాచ్ఛుక్రమకాయమవ్రణం అస్నావిరం శుద్ధమపాప విద్ధం' (య.వా.40.8) తేజోవంతమును, అశరీరమును, నిర్మలమును, అస్నావిరమును శుద్ధమును పాపరహితమును అగు బ్రహ్మమును బ్రహ్మ విదులు పొందును అను విధ మంత్రముఖమున వేదములనుండి ఆ స్రవంతి బహిర్గతమై. సాకవంతమగు ఉపనిషదారామ క్షేత్రముల బ్రవ హించి 'తద్వేద గుహ్యోపనిషత్సు గూఢం తద్బ్రహ్మ, (శ్వేతాశ్వ తర.5 6) వేదాంతాంతర్గతమైన ఉపనిషత్తుల నిగూఢమైన బ్రహ్మము' 'యేనాశ్రుతంశ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం' (ఛాందోగ్య.6 1.3)దేని చేతనశ్రుతములు శ్రుతములగునో, అదృశ్యంబులు దృశ్యములగును, అవిజ్ఞాత ములు విజ్ఞాతములగుచున్నవో అనియు, 'ఉపాసకః క్రమేణాద్వైతసంస్థా నం ప్రాప' (త్రి. మహానారాయణ.7) ఉపాసకుడు క్రమరీతి నద్వైతస్థాన మును బొందును; 'అస్తి బ్రహ్మేతి చేద్వేద పరోక్ష జ్ఞానమేవ తత్, అహం బ్రహ్మేతి చేద్వేద సాక్షాత్కారః స ఉచ్యతే॥ (వరాహ.2.41) బ్రహ్మముగలదని గ్రహించుట పరోక్షజ్ఞాననుబడును. 'అహం బ్రహ్మాస్మి అని గ్రహించుట అపరోక్షజ్ఞానమై సాక్షాత్కారమనబడును. 'అద్వైతం పరమానందం శివం యాతి తు కేవలం' (రుద్రహృదయ.47) ఆద్వైతము పరమానందము, శ్రేయస్కరము, కేవలము; 'అభేద దర్శనం జ్ఞానం (మైత్రేయ.2.3) 'మయి జీవత్వమీశత్వం కల్పితం వస్తుతో న హి' (సరస్వతీ రహస్య.3) నా జీవేశ్వరత్వములు కల్పితములు యదార్థములు గావు; జీవోదేవ స్సదా శివః' (స్కంద.10 అను అసంఖ్యాక ఉపనిష ద్వాక్యముల రూపమున విజృంభించి; 'తత్త్వమసి' 'అయమాత్మా బ్రహ్మ' 'అహం బ్రహ్మాస్మి' 'ప్రజ్ఞానం బ్రహ్మ' అను జీవేశ్వరైక్యమును రూఢ వరచు మహావాక్యములనెడు సత్ఫలముల ఛాందోగ్య, మాండూక్య,

బృహదారణ్యక, ప్రశ్నాది ఉపనిషత్తులలో జనింపజేసి, అసాధారణలీల ముముక్షులోకమునకు తారణో పాయముగ నుపయుక్తమై యుండుట చూచి యున్నారము. ఆటులనే యీ అద్వైతవాహిని ఉపనిషత్ క్షేత్రములనుండి ఉబికి, బాదరాయణ సూత్రాదుల ప్రవేశించి, పొంగి మన్వాది స్మృతుల ముంచి, భాగవతాది మహాపురాణముల ప్రవించి, రామాయణభారతాది ఇతిహాసముల శైవ శాక్తాది తంత్రములపై పొంగి ప్రవహించి, ఏకోన్ముఖముగ బౌద్ధ వాదనమున ప్రవేశించి, ఆర్యాసంగ నాగార్జునాదులచే పోషింపబడి, ఏకప్రవాహముగ గౌడపాదుని కారికల ద్వారా శంకరు జేరి యుండినట్లు పూర్వగ్రంథమున నీ యద్వైత భావప్రవాహమున బడి మనము ఒకించుక చూచియున్నారము అనగా నీ యద్వైత పీయూషపానము జేయని రచయితగాని, రచనముగాని పూర్వమభావమని గవేషకాశీలునకు దోచక మానదు. దాని పర్వతోముఖత్వముతోబాటు దాని అజేయత్వముగూడ గోచరింపకబోదు.

అద్వైతము పూర్వోక్తవిధాన 'న మతాభినివేశిత్వాత్ న భాషావేశ మాత్రతః ముక్తిర్వినాఽత్మవిజ్ఞానాత్' (వే.డిం.71) మతాభిమానము భాషావేశములగాక ఆత్మజ్ఞానముననే ముక్తి అను శంకరసూక్తిరీతి గేవలము అలౌకిక వృత్తినుండిననియు, 'సదిదం పరమాద్వైతం స్వస్మాదన్యస్య వస్తునోఽభావాత్' (వి. చూ.228) స్వాత్మేతర వస్తువు గోచరింపకుండుటయే పరమాద్వైతము అనురీతి గేవలము పారమార్థికము మాత్రముగాక నద్వైతము పరమాదర్శ ధార్మిక ప్రవృత్తుల గలుగజేయు ననియు వినియున్నారము. ఇది అత్యద్భుత చందము అత్యాధునిక భౌతికశాస్త్ర సూత్రయుక్తమై, వానియందలి యసంపూర్ణత్వముల బూరించు మహాసమన్వయ సమగ్రశక్తి యనియు గ్రహించియున్నారము. అనగా ఆధునిక భౌతిక

విజ్ఞానాఘాతముల నెదుర్కొని, సమన్వయించి, తన బిడ్డలనుగ జేరదీయ గల శక్తిసామర్థ్యములనొక అద్వైత విధానమే గలిగియున్నదనియు బూర్వ గ్రంథమున గాంచి యున్నారము. దానికి ఎప్పుడును, ఎట్లును దేనితోడనుగూడ భేదదృష్టి కలుగనేరదనుచు The main strength of Sankara's position is also that of Advaita generally that it seeks not to destroy but to fulfil. It has no quarrel with other systems : for, as has been said one does not quarrel with one's own hands or feet. 21 విధ్వంసమునకేగాక నిర్మాణమునకే యత్నించు నను ముఖ్య విషయము శంకర సిద్ధాంతమునకు సామాన్యముగ అద్వైతవాదమునకు ముఖ్యశక్తిని జేకూర్చియున్నది అని సూర్యనారాయణశాస్త్రి వచించియున్నాడు. is a superb system of logical idealism, and has termed 'systematized Upanishads'.22 అను(Prof. Earnest P.Horrwitz ఆచార్య ఎర్నస్ట్ హార్విట్ వాక్యమురీతి నది అద్భుత సయుక్తిక సిద్ధాంతమై క్రమబద్ధ ఉపనిషత్తులనియు చెప్పనొప్పును. మరియు పండిత రాధాకృష్ణ వచనములలో a system of great speculative daring and logical subtilety. Its austere intellectualism, its remorseless logic, which marches on, indifferent to the hopes and beliefs of man, its relative freedom from theological obsessions, make i a great example of a purely philosophical eschme.23

21. Prof. S.S Suryanarayana Sastry: Sankaracharya, p 71.
22. Prof. Earnest P. Horrwitz: Buddhists in Disguise, V.K. 1932, p 457.
23. Dr. S. Radhakrishnan ; Sankaracharya of S.S.S. Sastry p. iv

ఆది యొక అద్భుత యౌక్తిక సాహనముము' తార్కిక సూక్ష్మమునై యున్నది, మానవుని విశ్వాసాశయములపై నిర్లక్ష్యముగ బయనించు దాని కర్కశ మేధాశక్తి, నిర్దాక్షిణ్యతర్కము, వైదికావరోధములనుండి దాని స్వాతంత్ర్యముల, దాని శుద్ధతాత్విక విధానమున గొప్ప ఆదర్శముగ గావించెను. అందుచే పని a careful reasoned out system, the fruit of a vast learning and penetrating thought.[24] శ్రద్ధగా యుక్తిబద్ధ మొనర్పబడిన సిద్ధాంతము, విశాల పాండిత్యము కుశాగ్ర ధీకుశలతల ఫలమే యిది అని ఎఫ్. హెరాల్డ్ స్మిత్ వచించినట్లు చాల జటిలమై యొప్పారి. If Sankara's Advata seems to be abstract, it is because we are content to dwell on a level lower than the highest that is possible for us.[25] మనకు సాధ్యమైన ఔన్నత్యముకంటె దక్కువ స్థితిలో వసింప సంతృప్తులముగాన మనకు శంకరాద్వైతము జటిలమనిపించునను ఆచార్య రాధాకృష్ణ వాక్యసరణి సామాన్య ప్రజ్ఞావిదూరమై యొప్పారుచున్నది. అట్లగుట is only for the stronghearted.[26] దృఢ హృదయులకే యుపయుక్తమై యుండుటచే, శంకర పూర్వ స్థితి ఎట్లున్నను' అనంతరమున మాత్రము the majority of the best thinkers of India have been men belonging to this school.[27] భారతదేశమున ఉత్తమ

---

24. Prof. Harold Smith: Outline of Hinduism, p 76.
5. Dr. S. Radhakrishnan: Indian Philosophy, Vol 2p 655
26. Prof. Satischandra Chatarjee: An Introduction to Indian Philosophy, p 470.
27. Dr. George Thibaut: The Vedanta Sutras-Sankara Bhashys, p xv.

మేధావులలో నధిక సంఖ్యాకులు యీ వాదమునకే చెందియుండుటను (G. Thibaut) జి. తిబౌట్ మొదలగు తజ్ఞులు పలికియున్నారు. అందుచే Of hundred Vedantins, fifteen perhaps adhere to Ramanuja, five to Madhva, five to Vallabha and seventy five to Sankaracharya.[23] మారు వేదాంతులలో పదునై దుగురు రామానుజునకును, అయిదుగురు మధ్వ: అయిదుగురు వల్లభునకును జెంద, డెబ్బది అయిదుగురు శంకరాచార్యునకు జెంది యున్నారని డాక్టరు పాల్ దేవసేన్ తెలిపియున్నాడు. ఆ విధముగ అద్వైతవాద మాహాత్మ్యకి మున భారతావని ఆశేష శేముషీ దురంధరులెక్కుడుగ వఖివృద్ధిగాంచ, భారతీయ ప్రజ్ఞాకీర్తిని వెంతగనో వది పెంపొందించియున్నదనుటయు సువిదితము.

ఈ విధముగ నద్వైతము లౌకిక, ధార్మిక, పారమార్థిక రంగముల నశేషోపయుక్తమై, సర్వ విధముల నుత్కృష్టస్థానము నలంకరించి, సర్వతోముఖమై: అఖిలమానవాభ్యుదయ కారణ శక్తియై జెలరారుట గమ నార్హము, గర్వకారణము.

---

23. Prof. Paul Deussen : The Philosophy of Vedanta, p 2.

ఓం

శ్రీ శంకరాద్వైతమము

ఉపోద్ఘాతము

శ్రీ శంకరాచార్యులు

శ్రీ శంకర ప్రస్తుతి

కాషాయాంబరధారిణం గురువరం పీఠాసనాధ్యాసినం
ముద్రాం జ్ఞానమయీం దధానమపరే హస్తాంబుజే పుస్తకం।
శిష్యాన్ పార్శ్వగతాన్ సుపుస్తకధరాన్ తేజోఽధికాన్ నిర్మలాన్
పశ్యంతం కరుణాకరం గుణనిధిం శ్రీ శంకరార్యం భజే॥

కాషాయవస్త్రముల ధరించినవాని, గురువర్యుని, పీఠాసనోపవిష్టుని, జ్ఞానముద్రాంకితుని, పుస్తకహస్తుని, అధిక తేజోమూర్తులై, నిర్మలులై పుస్తకధరులైన శిష్యుల నిరుపార్శ్వములు గలవాని, కరుణాకరుని, గుణనిధిని, శ్రీ శంకరాచార్యుని భజించుచున్నాడను అని సంప్రార్థితుడైన శ్రీ శంకరుడు One of the greatest men who have appeared in India[1] భారతమున నవతరించిన సర్వశ్రేష్ఠులలో నొకడని కెటి.

---

1. Dr. Kailasanath Tryanbk Telang : Sankaracharyap, 1.

తెలుంగు: One of the greatest of the Indian thinkers,[2] భారతీయ ప్రజ్ఞానిధివర్యులలో నొకడని కె ఎం. పనిక్కర్, greatest mind that ever dwelt in mortal body.[3] మానవశరీరమున నపూర్వముగ వసించిన ఉత్కృష్ట ప్రజ్ఞామూర్తియని డగ్లస్: tremendous intellectual power, throwing the scorching light of reason upon everything.[4] సర్వమునై చన సుతీక్ష్ణ హేతువాదమును ప్రసరింపచేయు మహాద్భుత మేధాశక్తి యని వివేకానందుడు: primarily a seer of highest type, who realised the truth with his unerring intuitive vision.[5] తన అకుంఠితాంతర్దృష్టిచే సత్యమును గ్రహించిన సర్వోన్నత శ్రేణికి జెందిన మహాత్ముడనియు: The whole of the national genius awoke once more in Sankaracharya.[6] జాతీయప్రజ్ఞా సర్వము మరల శంకరాచార్యునిలో జాగృతి గాంచినది అని సోదరి నివేదిత: Sri Sankara was an avatar of Siva.[7] శ్రీ శంకరులు అపర శివావతారమనియు, 'వుంగవ కేతన,' 'భవ ఏవ భవాన్', 'అభినవశంకర', 'శంకరశ్శంకర స్సాక్షాత్' మొదలగు పదముల శిష్యులైన పద్మపాదునిచేతను శంకరుడు వేనోళ్ళ స్తుతింపబడియున్నాడు.

---

2. Dr. K.M. Panikkar: Religious Movements in Medeival India
3. Prof. Douglas Grant Duff Ainslie : The Sceince of Religion of Swami Yogananda.
4. Swami Vivekananda: The Complete Works, vol 2p 140
5. The Editor: Vedanta Kesari, 927
6. Sister Nivedita: Sankaracharya of S.S.S. Sastry, p1
7. MSS. of S.M.

అంతియగాక The rays of his genius have illumined the dark places of thought and soothed the sorrows of the most forlorn heart.[8] అతని ప్రజ్ఞా కిరణములు అనేక అంధ కారబంధుర భావస్థానములను ప్రకాశమొనరించి, గతిలేని హృదయగత దుఃఖముల దుడిచివేసెను అని రాధాకృష్ణుడు కొనియాడియున్నాడు. Never was any prophecy more conclusively vindicated than this, by the appearance of Sankaracharya.[9] శంకరావతరణమునకంటె నే జోస్యము విస్పష్టముగ స్థాపింపబడలేదని 'యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత। అభ్యుత్థానమధర్మస్య తదా త్మానం సృజామ్యహం॥' (గీ. 4.7) గీతా వాక్యమును ప్రమాణముగ గైకొని సోదరి నివేదిత విదితము జేసెను. ఆధ్యాత్మికదృష్ట్యా శంకరులు మానవజాతివాడు కాదనియు, He belongs to the humanity of Sukra[10] శుక్రగ్రహమునగల అమానుష పురుషుడనియు బ్లావట్స్కీ వాక్యమును అనిబిసెంటు పునశ్చరణము గావించెను. అతని సిద్ధాంతము నంగీకరింపనివారైనను will not be reluctent to allow him a place among immortals.[11] అతని అమరులలో నధిష్ఠింపజేయ వెను దీయరని రాధాకృష్ణ పండితుడు వాకొనును. The name of Sankara is a name to conjure with not only in India, but also

8. Dr. S. Radhakrishnan: Sankaracharya of S.S.S. Sastry, p iv

9. Sister Nivedita : Sankaracharya of S.S.S. Sastry, p i.

10 Dr. Annie Besant: Sankaracharya of K.T. Telang, Note.

11. Dr. S. Radhakrishnan: Iudian Philosophy, Vol 2 p 658

in other parts of world.[12] శంకరనామము భారతమునకేగాక ప్రపంచమున నితర స్థానములగూడ మంత్రముగ్ధుల గావించునని రాజేంద్ర ప్రసాద మహాశయుడు ప్రకటించెను. అందుచే కె టి. తెలాంగు అనునట్లు So enchanting, in fact, are all his surroundings, that it is no wonder tha the admiration of an astonished people should have eu emerized him into an incarnation of the Deity.[13] యదార్థముగ అతని పరిసరములు మిగుల ఆకర్షవంతముగ నుండి, ఆశ్చర్యచకిత ప్రజానీకముచే భగవదవతారముగ బరిగణింప బడుటలో నాశ్చర్యము లేదు. కావున (L.D. Barnett) యల్.డి. బార్నెట్ వాక్యములలో Sankara's title (Acharya) is well earned. శంకరుని ఆచార్య బిరుదము కష్టార్జితము, సముచితము.

ఇన్ని విషముల నగణిత సంస్తుతుఁడాకరమైన శ్రీ శంకర భగవత్పాదులు అమానుష శక్తిసామర్థ్యములకు నిలయమై. ప్రాచీనాధునిక ప్రాక్పశ్చిమపండితులచే గొనియాడబడియుండుటయందును ఆశ్చర్యములేదు. The life of Sankara makes a strong impression of contraries. He is a philosopher and a poet, a savant and a saint mystic and a religious reformer.[14] శంకర జీవిత చారిత్రము బలీయ వరస్పర పైరుధ్యముల గోచరింపజేయును. అతడు తాత్త్వికుడు, కవి, విద్వాంసుడు, మహాత్ముడు, అనుభవసంపన్నుడు, మతసంస్కర్త

12. MSS. of S.M.

13. Dr. K.T. Telang: Sankaracharya, p 2.

14. Dr.S. Radhakrishnan: Indian Philosophy, Vol 2 p 450.

అందుచే జూపరుల కొక్కొక్కవిధమున నవగాహనమై One sees him in youth on fire with intellectual ambition, and a stiff and intrepid debator, another regards him as a shrewd political genius, attempting to impress on the People a sense of unity: for a third, he is a calm philosopher engaged in a single effort to expose the contradictions of life and thought with an unmatched incisiveness fora forth. he is a mystic who declares that we are greater than we know .[14] యౌవనమున ప్రజ్ఞాతృష్ణదాహము గలిగి అచంచల నిర్భయవాదిగను, నొకనికి దోచును; ఏకత్వభావమును బ్రజానీకములో గలుగచేయయత్నించు సునిశిత రాజకీయవేత్తగ మరియొకడు అతని గ్రహించును; జీవనమున గల వైరుధ్యముల బహిర్గత మొనరించు కృషిలోనుండి అజేయమైనతీక్షణత గలిగియున్నను ప్రశాంత తత్త్వవేత్తగ దృతీయునకు గానుపించును. నాల్గవవానికి, మనమెరింగినదానికంటె మనము అధికమని ప్రకటించు అనుభవవేత్తగనుండును. ఆ విధముగThere have been few minds more universal than his [14]అతనికంటె సర్వతోముఖమైన చిత్తములు చాల అరుదు అనియు రాధాకృష్ణపండితుడు వివరించియున్నాడు. అటులే రాష్ట్రపతిగూడ తన యాశ్చర్యమును వెలిబుచ్చుచు, ముప్పదియొక్క సంవత్సరములలో to study almost all Philosophy. but also wrote a tremendous lot and tour all over the country from Cape Comorin right upto Himalayas. తత్త్వశాస్త్రము నంతటిని పఠించి బండ్లకుగ రచించి, కన్యకుమారినుండి హిమాలయములవరకు దేశము

14. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol 2p 450

వంటిని బర్ణించుట అసాధారణము అసమము అద్భుతము అనుటయు ముచితమే. జవహరిలాల్ నెహ్రూ పండితుడుగూడ He was a curious mixture of a philosopher and a scholar, an agnostic and a mystic, a poet and a saint. and in addition to all this, a practical reformer and an able organis r. 15 శంకరుడు తత్త్వవేత్తయు. బండితుడును, అనుభవవేత్తయు కవియు, మహాత్ముడును, వీనికన్నింటికి కనుగుణముగ నొక ఆచరణయోగ్యమైన సంస్కర్తయు, మరియు సమర్థుడైన నిర్మాతయునై యొప్పునుఅని ప్రశంసించియున్నాడు. పాశ్చాత్యులు శంకరు నవగాహనము జేసికొనజాలరనియు, జిరుప్రాయమునసే దశ నామి సంప్రదాయమును స్థాపించి, ప్రత్యేక మతసంస్థాపనమునకవసరమైన గాఢ సంస్కృత విజ్ఞానమును ఆర్జించి సంభ్రమాశ్చర్యముల గలుగజేయు గీతా వళిని రచించి, అయిసను అనుభవవేత్తలవలె నిశ్చింతగ దేజోమయ జీవి తము గడిపిన శంకరుని this greatness that we may appreciate but cannot understand. 16 యీ ఔన్నత్యము మనము స్తుతింపగల ముగాని, గ్రహింపజాలమని సోదరి నివేదిత స్తుతియించి యున్నది. ఆజ్ఞే యమైన తత్త్వవేత్తయై, తార్కికుడై, ప్రశాంతసువిశాల సమరసమూర్తియై Sankara taught us to love truth, respect reason and realise the purpose of life. Twelve centuries have passed and yet his influence is visible 17 శంకరుడు సత్యమును ప్రేమించుటకు, యుక్తిని గౌరవించుటకు, జీవితాదర్శమును గొందుటకు ఉద్బోధించి యున్నాడు. పండ్రెండు శతాబ్దములు గడచినను యింకను అతని ప్రభావము

---

15. Pandit Jawaharlal Nehru. The Diecovery of India
16. Sister Nivedita: Sankaracharya, of S.S.S. Sastry,p iii
17. Dr. S. Radhakrishnan: Indian Philosophy, Vol 2p 628

ప్రస్ఫుటము అని రాధాకృష్ణనుండితుని వచనము. ఆకాలమున దేశము నల్ల
దిశల బర్యటించి, తన ప్రబల ప్రభావమును నాటి సమకాలికులపై శంకరుడు
ప్రసరింపజేసె నందురుగాని Many of them flourish even today
shedding a kindly lustre that inspires the weak..... [18]
ఆ ప్రభావములనేకముతింకను నేటికిని దుర్బలులకు కరుణార్ద్ర ప్రకా
శముచే నుత్తేజము నొసంగుచునే యున్నవని సూర్యనారాయణ శాస్త్రీయు
వ్రాసియున్నాడు. అందుచే శంకర భగవత్పాదుల యసాధారణ ప్రజ్ఞయు,
నిర్మలమైన ఆత్మయు, గంభీరమగు హృదయమును, ప్రశాంతమగు చిత్త
మును, ఘనమైన మనోభావమును బడసిన మానవుడు మరియొకడు గనబడ
డనుట ప్రస్ఫుటము. [19] దీనికంతటికి గీలకముగ నున్నదేదిః అని విచా
రించినచో He spoke of things as he saw and not as he imag-
ined, [20] తా నూహించినట్లుగాక దా జూచినవిషయముల బ్రసంగించుట,
ముఖతఃగాక హృదయముతో బలుకుట, విశ్వహృదయుడై యలరారుటయే
శంకర ప్రఖ్యాతికి గొంత కారణమనియు జెప్పనొప్పును.

వేదములనుండి అనంభ్యాక తత్త్వవేత్తలుండి,మానవ మనోవృత్తుల
సంస్కరించి, చారిత్రకపురుషులై యొప్పినను, yet there are general
Synthesis, systematic conceptions put for ward by a Badara-
yana or a Sankara which will remain land-marks of human
genius. సర్వసామాన్య సమన్వయము బాదరాయణశంకరులచేత బ్రతి

18, Prof. SS.. Suryanarayana Sastry: Sankaracharya p 22.
19. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్యగారు: జగద్గురు శ్రీ శంకరాచార్య
చరిత్రము అ. పు. 1.

20. The Editor: Vedanta Kesari. 1927.

పాదింపబడు సక్రమ భావవిధానము మానవ ప్రజ్ఞాప్రతిభలోసుస్థిర చిహ
ముతై నిలిచిపోవునని విక్టర్ కసిన్స్ వచించువిధానమున, the mo
trust-worthy exponent of the Arya Dharama..... was th
great teacher Sankara. [21] ఆర్యధర్మమునకు నముచిత విశ్వసనీ
వ్యాఖ్యాత జగద్గురు శంకరాచార్యుడే యనియు, నతడు ఆర్యధర్మమున ని
లార మనియు, అట్టిధర్మగ్రహణమునకు we must look to Sankar
rather than to the legendary Vyasa, even though the latte
be the reputed author of the Vedanta Sutras. [21] వేదాం
సూత్రకర్త యని ప్రఖ్యాతి నొందిన పౌరాణికుడైన వ్యాసునికంటె శం
రునే మనము ప్రమాణముగ జూడవలయునని మోనియర్ విలియమ్స్
శంకరాధిక్యతను గొనియాడి యున్నాడు.

కాలపట్టిక

శ్రీ శంకర విజయ గ్రంథములు

If we want to judge of a religion, we must try to study it as much as possible in the mind of its founder.[22] ఒక మతమును మనము పరీక్షింప దలచినచో దాని నిర్మాతయొక్క

---

21. Sri Monter Williams : Religious Thought and Life in India, p 54.

22. Prof. F. Max Muller ; An Introduction to Scientific Religion. p 191.

చిత్తముద్వారా సాధ్యమైనంత వరకు గ్రహింప యత్నింపవలయునని మాక్కున్నమల్లరు హెచ్చరిక. ఈ విషయము యితర దేశముల నెట్లున్నను భారతావని మాత్రము చాల ముఖ్యము. వ్యక్తి భాషాజ్ఞానకుశలుడై ఎన్ని గ్రంథముల రచించినను, అఖండ ప్రవాహముచందము ప్రసంగించువాడైనను, భారత సంప్రదాయము నెరుగనరించి ఆతని పుట్టు పూర్వోత్తరములు, ప్రవర్తన మొదలగు ఆచరణ విషయముల మనము గ్రహించి, జీవితోష్ణ దేశములకన్యోన్యత యున్న యంతటనే మనము అతనిని, అతని బోధల ప్రమాణములుగ స్వీకరించెదముగాని, అవి పరస్పర విరుద్ధములై గ్రాలినచో గ్రహింపముగదా గౌరవింపము. అది శుద్ధ భారతీయ సంప్రదాయము.

ఈ విషయ సేకరణమునకు ఆ వ్యక్తియొక్క జనన నిర్యాణ కాలములు, మహాపురుష సన్నివేశములు; తత్సంబంధితములు, పర్యటన ప్రదేశములు మొదలగు విశేషములన్నియు నతి ప్రధానము. కాని యీ వివరములన్నియు గాలనిర్ణయముపై నాధారపడియుండుటచే నన్నింటికంటె మిన్నగా ప్రధానాంశమగుచున్నది. కాన శంకరు జననకాల విషయముల నొకించుక బరిశీలించి చూచెదముగాక :

భారత చారిత్రకాల నిర్ణయ విషయమున పాశ్చాత్య పండితులు కొన్ని అన్యాయముల గావించి యుండిరి. The tendency of the most European scholars and antiquarians is to modernise everything Hindu. హిందూ సంబంధ విషయముల నన్నింటి నాధునికముగజేయుటయే అధికసంఖ్యాకులైన పాశ్చాత్య పండితుల, పురాతత్త్వ పరిశీలకులయొక్క ప్రవృత్తిగ నున్నదని డాక్టరు భండార్కరు విచారించి

యున్నాడు. ఈ విషయమును ప్రస్తావించుచు న్యాయాధిపతి తెలాంగ కూడ It appears to me that in these days there has set in a powerfull tendency in Europe, to set down individual works and classes of works of our ancient Sanskrit to as late a date as possible.[23]మన ప్రాచీన సంస్కృత రచనలను, గ్రంథ ములను సాధ్యమైనంతవరకు అత్యాధునికము గావించు బలీయ ప్రవృత్తి నేటి ఐరోపా దేశమున గలదని వాకొనియున్నాడు. ఇట్టి పాశ్చాత్య పండితవర్గ బుద్ధియే తాత్కాలికముగనైన మన ప్రాచీనత్వమునకు హాని కలుగ జేయుచున్నదనియు నాతడు చింతించెను. వారి తీర్మానములలో ఇమిడియున్న అసూయా ద్వేషములు ప్రస్ఫుటక్రియ జరించి నట్లును ఆతని నమ్మకము. కాని యదార్థమున The discussions of several Orientalists, their new theories based on untrustworthy records, have only tended to make confusion worse confounded, and have resulted in this historical problem remaining as remote from solution as ever.[23] అనేక ప్రాగ్విషయ విద్యావేత్తల విమర్శనలు అప్రామాణిక ప్రమాణము లపై నాధారపడియున్న కలవరమును అధికముచేయుచు యీ చారిత్రక సమస్యను ఎప్పటికిని నిర్ణయింప సాధ్యముకాకుండా జేసియున్న వనియు భాషాచార్యులు శంకర కాలనిర్ణయ సందర్భమున పక్కాంచి యున్నాడు. ఇందులకు గారణమేమన Very often facts and dates are taken by these writers from the writings of their predecessors or contemporaries as the assumption that they are correct, without any further investigation by

23. Pandit N. Bhashyacharya: The age of Sankaracharya, p 1

themselves.[24] సామాన్యముగ తన పూర్వులో నమకాలికులో వ్రాసిన రచనలనుండి కాల విషయములు దా ప్రత్యేక కృషి గావింపకయే నిర్దోషములుగ గ్రహించుచుండుటయే అనియు నతని నిర్ణయము.

అంతియగాక అట్టి అసందర్భ నిర్ణయములకు హేతువు భారతీయ రచయితలుగూడ గారణము కాకపోలేదు. బాధ్యతా రహితముగ గవితా ధోరణి గ్రంథముల నల్లి, దాని ప్రమాణ యుక్తములుగ దేశముపై ద్రోసిన రచయితలుగూడ నీ సంక్షోభమునకు గారణము.

అనేక భాషలలో శ్రీ శంకరుల చరిత్రమును రచించిన పెక్కురు పండితులు వారి అవతార కాలమునుగూర్చి బహుళ వ్యత్యాసములతో వ్రాసియుండిరి. కొందరు క్రీస్తుకు పూర్వమైనవ శతాబ్దమనియు గొందరు క్రీస్తుకు బిమ్మట ఎనిమిదవ శతాబ్దమనియు, నింక గొందరు యీ యవధుల మధ్య ననేక కాలముల నిర్ణయింప జూచిరి. అట్లు శంకర కాల నిర్ణయ సమస్య సుమారు పదమూడువందల సంవత్సరముల తారతమ్యముతో భారత చారిత్ర కథనములో నొక క్లిష్ట అనివార్య సమస్యమై రూపొందియున్నది. అన్నానివిచారించి తీర్మానింపశాలక వారి రచనలే ముఖ్యములుగాని వారి జన్మాది వివరములు కాదనువారుందురు కాని పూర్వమే వచింపబడినట్లు విద్య కంటె వ్యక్తియే ప్రధానము. వేయి రచనల కంటె వ్యక్తి యొక్క అనుభవములే ముఖ్యము. అవియే గొర వార్హములనియు పూర్వము పేర్కొంటిమి.

---

24. Pandit N. Bhashyaehrya : The Age of Patanjali, p 35.

శ్రీ శంకర అవతార కాల నిర్ణయమునకు ముఖ్యముగ గొన్ని విధానములు గలవు. I బాహ్య ప్రమాణములు: ఇందు 1) శ్రీ శంకర జీవిత చరిత్రము. 2) పురాణాది యితర గ్రంథములు 3) శంకరు బ్రస్తావించు యితర రచనలు, 4) మఠములు. 5) అందు బ్రస్తావింపబడిన వ్యక్తులు, రాజులు, గురువులు. II. అంతర ప్రమాణములు. 1) శ్రీ శంకర రచనములలగల గురు, రాజ, పట్నాది ప్రస్తావములు. వీని క్రమ రీతి విచారించి చూచెదముగాక :

శ్రీ మాధవాచార్యకృతము

Perhaps the best known life of Sankara is the Digvijaya attributed to Madhava Vidyaranya.[25] మాధవ విద్యారణ్యునికి సంబంధింప జేసిన శంకర దిగ్విజయము బహుశ: సుప్రసిద్ధము. కాని ఆ గ్రంథకర్త ముగుల సాహసమున శంకరు కాలమునకు సంబంధింపని మహాపురుషులను శంకరునకు అనుసంధింప జేసెనని, నెల్లన ఆయ, ఏమి శతాబ్దములకు జెందిన కుమారిలుని, పదియవ శతాబ్దమున మన్న శ్రీ హర్ష, ఉదయనాచార్యులను పదునొకండవ శతాబ్దికి జెందిన శ్రీకంఠుని శంకరునితో గలిపి, శంకరునితో నోటమిపొందినట్లు సూచించియున్నాడని సూర్యనారాయణ శాస్త్రి వ్రాయుచు, ఇట్టి యనేక దోషములిందు గోచరము గాన దీని కర్తృకమున సందేహములు పొడమునని, నందుచే నీ గ్రంథము విస్మృతమై యున్నను, ప్రామాణికముగ

25. Prof. S.S. Suryanarayana Sastay : Sankaracharya, p 3.

గ్రహింపరాదనియు వచించియున్నాడు. అట్లే సి. ఎన్. కృష్ణస్వామి అయ్యరుగూడ నీ గ్రంథము విద్యారణ్య కర్తృకమా అని సంశయించి, రచనా విధానము లోపభూయిష్టమై యుండుటచే విద్యారణ్యకృతము కానేరదనియు, గాన నిద్యారణ్యుడు మాధవుడను వేరొకనిచే వ్రాయించియుండునేమో అనియు సందేహించెను: ప్రస్తుతము మాధవ, విద్యారణ్యులకు భాషాశైలులలో బహుళ వ్యత్యానము గోచరముగాన నీ మాధవాచార్యుడు శృంగేరికి జెందిన అర్వాచీనుడై యుండునని భాష్యాచార్యుడు స్పష్టపరచెను.[26] అదియునుగాక విద్యారణ్యుడే రచించియున్నచో దన ఆశ్రమ నామధేయము జేర్పక, పూర్వాశ్రమ నామధేయమునేల నుంచెనో అవ్యక్తము. మరియు దన గ్రంథముల నధ్యాయ ప్రారంభాంతములందు గురుస్తుతియు, స్వీయ నామమును దెలుపుకొను విధాయకమును విద్యారణ్యుడేల యిందు విరమించెనో సందేహాస్పదమని భాష్యాచార్యుడు సంశయించెను,[26] మరియు విద్యారణ్యునకు మాధవ సాయనులను సోదరులుండ, వారి ఆత్మశాంతికై వేదభాష్య శంకర విజయముల రచించి, సాయన, మాధవుల బేరుంచెననియు గొందరు వాకొనిరి. ఏదెట్లున్నను యిది విద్యారణ్య కృతముకాదని విద్యారణ్య కాలాంతర కృతమనియు బండితాభిప్రాయము.

ద్వైతవాదియైన నారాయణపండితుడు తన 'మణీమంజరి' లో శంకర నింద బహుళముగ గావించియుండుటచే రచనా విధానమునైనను మాధవుకు తత్సమాధానముగ శంకరుయందనేక మహిమాదుల జూపించి ఆధిక్యతను నిరూపింప నీ కృతిని రచించెనేమో యని కొందరు వాకొని

26. Pandit. N. Bhashyacharya : The Age of Sankaracharya p 18.

యున్నారు.[27] ఆకారణముననే Even the less spurious accounts are not free from the fabulous.[28] స్వల్పముగ గల్పితములైన ఘట్టములు గూడ కృత్రిమములే యని సూర్యనారాయణశాస్త్రియు వాకొనెను.

అయినను, మాధవుడు శంకర జననకాలమునుగూర్చి నిర్ధారణము గ వచింపక 'లగ్నే శుభే శుభయుతే సుఖవే కుమారం శ్రీ పార్వతీవ సుభసీ శుభవీక్షితేచ, జ్ఞాయా సతీశవగురోర్నిజతుంగసంస్థే సూర్యే కుజే రవిసుతేచ గురౌ చ కేంద్రే' (2.71.) శుభలగ్నమున, శుభవీక్షణమున, రవ్యాం గారక శనైశ్చరగ్రహములుచ్చస్థితినుండ, గురువు కేంద్రమును బొంది యుండ, శ్రీ పార్వతీదేవి కుమారస్వామిని ప్రసవించినట్లు శివగురుడీక్షి తుని ధర్మపత్ని ఆర్యాంబ మగశిశువును గనెనని తెలిపెను. ఇంత అవసర మివరము లెవ్వియు గానరావు. కాన దీని ననుసరించి కాల నిర్ణయము గావించుట దుస్తరము. అయినను కేరళ పండితుడైన పిచ్చయ్య మహాశ యుడు గుణించి, గణించి ఆగ్రహసంపత్తి క్రీ.శ.805లోదటస్థించియున్నదని నిర్ణయించెను.[29] కాని the horoscope given in the Madhava's book is a mere imition of Rama's and is therefore. worthless.[30] మాధవ గ్రంథస్థమైన జాతకచక్రము శ్రీ రాముని చక్రమున

---

27. C.N. Krishnaswami Aiyar: The Three Great Acharyas p 2.
28. prof.S. S. Suryanarayana Sastry: Sankaracharya, p 3.
29. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : బగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము అ.పు.1
30. C. N. Krishnaswami Aiyar : The Three GreatAcharyas, p 12.

కమకరణమే గావనిరుపయోగము అనికృష్ణస్వామి అయ్యరు త్రోసిపుచ్చెను.

అట్లయినను, మాధవీయము ననుసరించి చూచినచో వీ క్రింది విషయములు స్పష్టయులు. 'కేరశేషు' (2.1) 'అగ్రహారః కాలట్యభిధ్యోఽస్తి మహాన్మవోజ్జ్ఞ'. (2.3) అనుటచే గేరళదేశమునగల కాలటి నామక మహోజ్జ్ఞమగు అగ్రహారమున, 'శివగురుః' (2.5) 'ఆర్యాంబ' లకు శంకరుడు జనించెనని (2.11) తెలియుచున్నది'. ఈ కాలటి గ్రామము ఆల్వే నగరమునకు ఆరుమైళ్ల దూరమున. గలదనియు. శంకరుడు నంబూద్రి బ్రాహ్మణుడనియు సూర్యనారాయణ శాస్త్రి వాకొనెను.[31] కాని యీ నంబూద్రి శబ్దమందు గానరాదు. శంకర సంకల్ప మీడేరినపిమ్మట, నిజస్థానమును జేర దలంపు దోచ, 'ఇంద్రోపేంద్ర.... ధామ నైజం వ్రతస్థో' (16.107) ఇంద్రాదిదేవతలతో ఋషిపుంగవులతో బరివేష్టితుడై, శంకరుడు కేదార క్షేత్రమునుండి (16.100) నిజస్థానమైన కైలాసమును జేరినట్లు అనగా నిజశరీరమును త్యజించినట్లు మాధవుడు గ్రంథమును ముగించెను.

శ్రీ వ్యాసాచలకవి కృతము

వ్యాసాచలకవి రచించిన 'శంకరవిజయ' మొండు గలదు. కుంభకోణ పీఠమునకు 52 వ ఆచార్యుడైన మహా దేవేంద్రసరస్వతీ స్వామియే యితడని యందురు దరిదాపు 520 శ్లోకములు మాధవీయమున నున్నవి

31. Prof. S.S. Suryanarayana Sastry : Sankaracharya, p 2.

గనే యున్నటుల బంచితాభిప్రాయము. మాధవీయమునగల 'యత్రావిద్యా క్షతిరపిఫలం తస్య కావ్యస్య కర్తా ధన్యో వ్యాసాచల కవివరస్తత్కృతి జ్ఞాశ్చ ధన్యాః' (1.17) 'కవేః కర్మణః కర్తా వ్యాస ఇవాచలః స్థిరశ్చాసౌ కవి శ్రేష్ఠశ్చేతి వ్యాసాచల కవివరో మాధవో ధన్యః' వ్యాసునివలె సుస్థిరుడైన కవియగుటచే వ్యాసాచలకవి మాధవుడే యని తద్వ్యాఖ్యాత రామకుమార సూనుడైన ధనపతి తెలుపుచున్నాడు. ఇట వ్యాసాచలుడన 'కశ్చన మాధవాత్పూర్వీనః కవిః' అని భ్రాంతి నొందుట తగదనియు హెచ్చరించియున్నాడు. కాని ఆ నామమును వహించిన పూర్వ పీఠాధీశ్వరు డాగ్రంథమును రచించెనని కొందరి వాదము. అయినను యీ గ్రంథము శంకరావతరణమునుగూర్చి యిట్లు వచించినది. 'అబ్దే కలే రనలవర్ష శరాక్షిసంఖ్యే, శ్రీ నందనే దినమణావుదగద్వభాజి రాధేధి పంచమి తిథావసితేతరాయాం వారే రవే రదితిభే శుభయోగయుక్తే॥ లగ్నే శుభే శుభ యుతే సుఖవే కుమారం శ్రీ పార్వతీవ సుఖినీ శుభవీక్షితే చ। జాయా సతీ శివగురోర్నిజ తుంగ సంస్థే సూర్యేకుజే రవిసుతేచ గురౌచ కేంద్రే॥' (4,20,21) కలిలో 2593 వ సంవత్సరమునకు సరియగు నందన సంవత్స రమునందుత్తరాయణమున, వైశాఖమాస శుక్ల పక్ష పంచమీ భానువాసర, పునర్వసు నక్షత్రమందు శుభగ్రహయుక్త శుభలగ్నమున, సూర్యంగారక శనైశ్చర గ్రహములుచ్చస్థితిని, గురువు కేంద్రమును బొందియుండ, శివ గురు దీక్షితుని ధర్మపత్ని, పార్వతీదేవి కుమారస్వామినివలె, సుఖముగ బుత్రునిగాంచెను. వ్యాసాచల కవి నామకుడు సర్వజ్ఞవిష్ణువను నామధేయము గలిగిన విద్యాతీర్థుడే యనియు నితడు కామకోటి పీఠాధిపతియనియు, వ్యాసా చల క్షేత్రవాసియగు సారంగపాణుల తనయుడగుటచే నా యన్వర్థ నామధే యము గలిగెననియు, నీతనే విద్యారణ్యులకు బరమ గురువులనియు, నిది

ప్రాచీనశంకర విజయమగుట దానినుండి మాధవుడు కథావస్తువును, శ్లోక ముల గ్రహించెనని యు కృష్ణస్వామయ్య వక్కాణించియున్నాడు[32] కథావస్తు వులో దారతమ్యము లేకపెక్కు శ్లోకముల యథాతథముగాస్వీకరించి, సుమారు ఏబది వత్సరములలోనే విద్యారణ్యుడు తన పరమగురు రచిత గ్రంథమును మరల వ్రాయ నవసరమేమియై యుండునో। అటులేయైనను ప్రథమ శ్లోకమున 'ప్రణమ్యపరమాత్మానం శ్రీ విద్యాతీర్థరూపిణం' (1.1) అను చోటగాని, 'వ్యాసాచల కవివరః' (1.17) అను చోటగాని, విద్యాతీర్థ వ్యాసాచల నామముల ఏకత్వ సూచిక పదముల మాధవుడు ప్రయోగింప లేదు. మరియు 'ప్రణమ్య పరమాత్మానం శ్రీ విద్యాతీర్థరూపిణం। ప్రాచీన శంకరజయే సార సంగృహ్యతేస్ఫుటం ॥' (1.) అను శ్లోకమున ప్రాచీన శంకర విజయకర్త విద్యాతీర్థుడని స్ఫురింపదు. అటులే వ్యాసా చల కవియే యీ ప్రాచీన శంకరజయ కర్తయని మాధవ రచనమున సూచితము కాలేదు. కాన నీ సంశయము విచారణీయము.

మరియు, వ్యాసాచలకవికృత గ్రంథమున శ్రీ శంకర నిర్యాణ ప్రస్తావము గావించుచు, కలి 2825 వ సంవత్సరము రక్తాక్షి (క్రీ. పూ. 477) నామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశీ దినమున కాంచీ కామాక్షీ దేవి ఆలయమున నుండు కాలమున, స్వ శరీరత్యాగకాంక్ష జనించి, అష్ట వర్ష ప్రాయుడును, వర్ధమానపుత్రుడును అగు నొక బాలునికి దురీయాశ్ర మము నొసంగి, సర్వజ్ఞమని నామమొసంగి, కామకోటి పీఠాధ్యక్షునిగ నాతని గావించి, అతనికి సురేశ్వరాచార్యుని సంరక్షకునిగ నియమించె

32. శ్రీ శ్రేష్టలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.పు. 21.

నవియు, ఆట్లు తన కార్యముల ముగించి బ్రహ్మైక్యము నొందెననియు నటుల కామకోటి పీఠము సర్వకేంద్రమైవిరాజిల్లెననియు వ్రాయ బడెను.[32]

తన పరమగురు గ్రంథమునకు విరుద్ధముగ విద్యారణ్య తనబరగు మాధవుడు తన గ్రంథములో శంకరుని కాంచీపుర వాసమును బ్రస్తావింపక కామకోటిపీఠ స్థాపనాది విషయముల సూచింపక, బర్యవసానమున శంకరు నిర్యాణమునుగూడ తద్గ్రంథమునకు విరుద్ధముగ గేదారక్షేత్రమున జరిగి నట్లు రచించుట గమనార్హము. అందుచే విద్యాతీర్థునికిని, వ్యాసాచల కవి కృతమవబరగు శంకర విజయ కావ్యమునకు సంబంధము దూరమని తోచును.

గ్రంథ కర్తృత్వమెట్లున్నను, యీ గ్రంథమువలన శంకర జనన మరణ కాలములు స్పష్టమగుచున్నవి. కలి 2593 అనగా క్రీ.పూ. 609 లో శంకరుడు జనించి, కలి 2625 అనగా క్రీ. పూ. 477 లో సిద్ధిపొందినట్లు తెలియుచున్నది. ఈ కాలనిర్ణయము కామకోటిపీఠ సమ్మతము.

శ్రీ ఆనందగిరి రచితము

ఆనందగిరి లిఖిత శంకరవిజయముగూడ ప్రధానమైనదే. ఈ ఆనంద గిరి శంకరుని సాక్షాత్తు శిష్యునిగా జెప్పకొని జగద్గురు జీవిత విశేషముల

32. శ్రీ శ్రేష్టలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.పు. 21.

నుగ్గడించెను. కాని It is very much to be doubted whether this was written by Anandagiri, the famous disciple of Sri Sankaracharya, for the work is partly in poetry and partly in prose, and the nature of the style and many grammatical errors, show that the author must have been only a biginner.[33] ఈ రచనమున సంస్కృత విద్వాప్రారంభకుని సూచించు అనేక వ్యాకరణ దోషములును, శైలియు గోచరించుచు, కొంత గద్యము, కొంత పద్య రూపముగ నుండుటచే శంకరుల సుప్రఖ్యాతశిష్యుడైన ఆనందగిరి దీనికి కర్త యగుట మిగుల సందేహాస్పదమని భాష్యా చార్యులు వ్రాయుచు, 32, 33, 34, 44 అధ్యాయములలో ఇంద్ర, కుబేర, యమ, చంద్రాదిక సిద్ధాంతముల శంకరుడోడించినట్లు, ఇతర గ్రంథముల లేనివిషయముల నీతడు వ్రాసెననియు, నవి కేవలము కల్పితములనియు నతడు వచించెను. అంతియగాక శంకరునకు లక్ష్మణ హస్తామలకులను యిరువురు శిష్యులున్నట్లును, వారిలో లక్ష్మణుడు కాలాంతరమున విశిష్టాద్వైతవాదియైన రామానుజుడుగ నయ్యెననియు, హస్తామలకుడు ఉడిపి జేరి ద్వైతమును బోధించెననియు, క్రీ. శ. 1017 లోని రామానుజుని, క్రీ.శ. 1119లోని మధ్వాచార్యునీ శంకరునితో ముడివైచి, శిష్యులనుగ జేయుట కేవలము అసంభవమగుటయేగాక ఆనందగిరి శంకర శిష్యుడుకాక మధ్వానంతరకాల జన్ముడని బోధపడుచున్నదనియు భాష్యాచార్యుల వాదము.[33]

---

33. pandit V. Bhashyacharya: The Age of Sankaracharya p 15.

'పంచపాదిక కర్తారం పద్మపాదం సనందనం। వార్తికాది గ్రంథ కారం విశ్వరూపం సురేశ్వరం॥ పృథ్వీధరాఖ్యం శ్రీమద్ధస్తామలకయోగినం తోటకం ఆనందగిరిం ప్రణమామి జగద్గురుం॥' అను గోవర్ధనమఠ [illegible] శ్లోకములననుసరించి తోటకాచార్యునకు అనందగిరి యను [illegible] నా యానందగిరి తోటకాచార్య నామముననే వ్యవహరింపబడుచు ప్రశస్తి గాంచి యున్నను యీ గ్రంథకర్త తాను శంకర సాక్షాత్ శిష్యుడైన ఆ యానందగిరియే యని చెప్పికొనుటచే (Wilson) విల్సన్ మొదలైన కొందరు పండితులు విశ్వసించి, యీ గ్రంథమును ప్రాచీనమనియు విశ్వసనీయమనియు వాకొనియున్నను అది కేవలము [illegible]నమని కృష్ణస్వామి అయ్యరు తెలుప 34 This seems to be quite modern work written in the interests of the schismatic Mathas on the Coromondal Coast which have renounced obedience to the Sringeri Matha where Sankaracharya's legitimate successor resides. 35 శంకరాచార్యుని న్యాయబద్ధమైన ప్రతినిధియున్న శృంగేరిమఠ అనుశాసనమును త్యజించిన తూర్పుతీర మతభేద శాఖీయ మఠపక్షముగ రచింపబడిన ఆధునిక రచనమిది అని. తంజావూరు జిల్లా న్యాయాధిపతియు, పేరొందిన సంస్కృత విద్వాంసుడును అయిన Dr. Burnell డాక్టరు బర్నెల్ స్పష్టపరచెను.

---

34. C.N. Krishnaswami Aiyar : The Three Great Acharyas p 2.

35. Dr. Burnell : MSS. of S.M.

కాని ఆనందగిరి 14 వ శతాబ్దమునకు జెందినవాడై, చేర దేశమున సూర్యనారాయణ అను నాతని కుమారుడై, పూర్వాశ్రమమున జనార్దనుడని పేర్వడసియుండెను. ఇతడు శుద్ధానందునిదగ్గర ఆశ్రమ స్వీకారమొనర్చి ఆనందగిరి యనియు, ఆనందజ్ఞాన అనియు నామముల గలిగియుండెను. ఇతడు మహా ప్రజ్ఞానిధియై శంకరభాష్యములకనేక టీకలను విరచించెను. ఇతని రచనలు సుమారు 1500 గ్రంధములని ప్రతీతి అని పండితాభిప్రాయము.[36] ఇతడు జనార్దనుడేయనియు, నతనికి సర్వజ్ఞవిష్ణువను కుమారుడుండెననియు, గాన నితడు 14వ శతాబ్దము వాడనియు కుప్పు స్వామి శాస్త్రి గూడ వ్రాసియున్నాడు.[37] శుద్ధానందుడే తన గురువని అనందగిరి తన రచనలలో జెప్పుకొనియుండుటచే శంకర సమకాలీనుడు కానేరడనియు స్పష్టము. ఈ గ్రంధమును రచించిన 'ఆనందగిరి' యను వాడు శ్రీ మదాచార్యుల భాష్యములకును, సురేశ్వరాచార్యుల వార్తికములకును వ్యాఖ్యానము లం గావించినవాడును, శ్రీ కామకోటి పీఠమును 'ఆనందజ్ఞాను'లను నపరనామధేయముతో నలంకరించినవాడునైయున్నాడని కృష్ణస్వామయ్యయ్య వ్రాసెను.[37] కాని యితడు కామకోటిపీఠమున నాల్గవ వాడైన శుద్ధానందునిపిమ్మట ఐదవవాడుగ అధిపతి యగుటకు క్రీ. పూ. 55 వ సంవత్సరమువాడై యుండుట కష్టసాధ్యమగుటచే నితడే ఆ పీఠాధి

---

36. మహామహోపాధ్యాయ శ్రీ నాగపూడి కుప్పుస్వామయ్య శాస్త్రి : తర్క-సంగ్రహము.

37. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.వు.20

పతి యనుటయు వనుచితమని కొందరి వాదము.[38] ఇతడు 14వ శతాబ్ద పాదనిమే నిర్ధారణము. కాని ఇతడు శంకరవిజయ కర్త యనుటకు నాధారములు గానరావు. అట్లగుటచే గామకోటిమఠమునకు జెందిన అనంతానందగిరి యను మహాశయుడు దీని రచించియున్నట్లు వ్యక్తము. దీనిని గూర్చియే డాక్టరు బిష్నెల్ స్పష్టముగ వ్రాసియుండెను. ఈ అనంతానందగిరి రచనము ఇతర విజయములకంటె గొన్ని మాత్ర విషయములు దెలిపి యుండుటచే గమనార్హము. అందుచే తోటకాచార్యులనెడు నామధేయము గల ఆనందగిరి యొకరును, శుద్ధానంద శిష్యుడైన ఆనందగిరి యొకడును, అనంతానందగిరి అనువారొకరుగా ముగ్గురానందగిరులుండుటచే నింత కలవరమేర్పడియున్నది.

కాని కృష్ణస్వామయ్యర్ టీకాకారుడైన ఆనందగిరిగూడ ఒక ప్రాచీన శంకరవిజయమును రచించినట్లు తెలుపుచున్నాడు.[39] ఆ శంకర విజయమున శంకర జననమును గూర్చి యిట్లు లిఖింపబడియున్నది. 'శుక్లోఽస్యభూత్సమయ విద్యుపభేద్య సర్పః సర్పాహితఃండిత వి వర్గ సహస్రపవ్యైః విద్యాధిపపద్మవనాష్ట్కకరే శివాఖ్యాక్ ఆర్యాపతే రవిసహస్ర రుచిః కుమారః ॥ (3.85) 'తస్మై ప్రభూత్వసల కేవధి బాణవేత్రే, యో వందవే దినమణా పవగద్వఖాలః రాథేఽపితేపమాని నిగ్తమంగలజ్ఞే ఽస్యాపహాతవాన్ శివగురు స్స్వవ శంకరేతి॥' (3.86) ఏ కేరళ దేశమునందు సర్ప తుల్యులగు విద్వాంసులు ముఖ్యాంకారములనెడు విషమును నివారింప సమర్థులగు సహ

38. MSS. of S.M.

39. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్యర్ : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.వు. 23

ప్రాధికమగు పాములవాండ్రు నాబడు గొప్ప పండితులు గలరో అట్టి వారిచే పేవింపబడుచుండు విద్యాధిపుండనువాని వంశమున కలి ప్రారంభము పిమ్మట 2593 వ సంవత్సరమునకు సరియైన నందన వత్సరము నందుత్తరాయణమున, వైశాఖ శుద్ధ పంచమి పునర్వసు సక్షత్ర యుతంబగు కర్కాటక లగ్నమున శివగురు సతి ఆర్యాంబ గర్భమున మహేశ్వరుడు సహస్ర కిరణ తేజముగల సూర్యునివలె జనించెను. ఆ శిశువునకు శివగురు శంకరుడని పేరుంచెను అని గలదు. మరియు నిర్యాణప్రస్తావమున; కలిలో 2625 వ సంవత్సరమున: శ్రీ శంకరులు కాంచీ కామకోటి పీఠమునందు సర్వజ్ఞమునులను దన తర్వాత ఆచార్యునిగా నియమించి, అతని దక్షిణ కర్తగా సుదేశ్వరాచార్యుని నేర్పరచి, శ్రీ కామాక్షి ఆలయముం జేరి: ప్రాపంచిక మనోరథముల వీడి, మర్త్య శరీరమును డ్యజియించి, సామాన్యుల కలభ్యమైన బ్రహ్మైక్యము నొందెను అని ఆ గ్రంథము తెలిపి యున్నది.

ఆనందగిరి యను పరనామ ధారియైన అనంతానందగిరి రచనమును జూతము. 'ప్రాప్తే తు దశమే మాసి విశిష్టా గర్భగోళతః। ప్రాదురాసీన్మహాదేవః శంకరాచార్యనామతః॥ 'ఆసీత్తదా పుష్పవృష్టిః దేవసంఘైః ప్రచోదితా। నేదుర్దుందుభయోర్దివ్యాః స్వర్గలోకే చిరం సుఖం॥' (2 అ) విశ్వజిత్తను బ్రాహ్మణోత్తముని ధర్మపత్ని యగు విశిష్టా గర్భమున పది మాసములు నిండిన పిమ్మట మహాదేవుడు శంకరాచార్య నామమున ఉద్భవించెను. అప్పుడు దేవతలు పుష్పవృష్టి గురిపించిరి. స్వర్గలోకమున దివ్యములైన దుందుభులు మ్రోగెను. ఇందు ఇంతకంటె జననకాల వివరములు కానరావు. ఈ రచయిత పూర్వోక్తరీతి సాహసించి

రామానుజ మధ్వాచార్యుల శంకరానుయాయులుగ జిత్రించుట విచిత్రము. ఈ విజయమున సర్వజ్ఞుడను బ్రాహ్మణుడు చిదంబర క్షేత్రమున నుండెను. అతనికి విశిష్ట అను కుమార్తె యు నుండెను. ఆమెను విశ్వజిత్తు అను నతనికి వివాహము జేసెను కొంతకాలమునకు విశ్వజిత్తు తపమునకై భార్యను వీడిపోవ, విశిష్ట చిదంబరేశ్వరుపై భక్తి గలిగియుండి, అతని ననుగ్రహమున శంకరుని గనినట్లు యీ రచన. ఈ రచనమును ఆవ్యక్ ప్రసంగముగ ద్రోసిపుచ్చుచు కృష్ణస్వామయ్య యీ క్రిందివిధముగ దెలుపుచున్నాడు. కాంచీ కామకోటిపీఠము నలంకరించిన ఆచార్య స్వాముల పైకి ముప్పదియారవవాడగు అభినవ శంకరాచార్యస్వామి చిదంబర క్షేత్ర నివాసులగు విశ్వజిత్తు అను విప్రోత్తముని తనయుడు. విశ్వజిత్తు మర ణించు కాలమునకు అతని ధర్మపత్ని విశిష్టాదేవి గర్భముగనుండి, సహగ మనమునకై సంసిద్ధముకాగ బంధువులు నివారించిరి. కాలాంతరమున నామె మూడు వత్సరముల అనంతము కలియుగాబ్దములు 888, విభవ సంత్సర వైశాఖ శుద్ధ పుష్యమీయుక్త దశమీ దినమున, అనగా క్రీ.శ 788న మగశిశువును గాంచెను. కాని ఆమె లజ్జచే నతని అరణ్యముల ద్యజింప, వ్యాఘ్రపాదుడను ముసీంద్రదంపతులతని బెంచి, విద్యాబుద్ధుల గరపి ప్రవీణుని గావింప, జిదంబరక్షేత్రమునకేతెంచిన కామకోటి పీఠాధీశ్వరుడు యీ బాలకునిగూర్చి విని, ఆనందించి, తురీయాశ్రమము నొసంగి పీఠాధ్యక్షునిగ గావించెను. అతడును ఆదిశంకరువోలె దేశముల బర్యటించి, విద్యచే దిగ్విజయము గావించి, కాశ్మీరమున సర్వజ్ఞపీఠము నధిరోహించి, ఏబది వత్సరములు పీఠాధిపత్యమునందుండి, కలి 3941 సిద్ధార్థి సంవత్సర ఆషాఢ బహుళ అమావాస్య దినమున హిమాచలమందలి ఆత్రేయ పం

తమున దత్త్రాత్రేయ గుహయందు ప్రవేశించి బ్రహ్మైక్యము నొందెను.[39] అట్లు శంకరుబుట్టుపూర్వోత్తరముల నొసంగు అనంతానందగిరి కృత ఆచార్యవిజయము శ్రీ శంకరుల శిష్యుడైన తోటకాచార్యులనెడు ఆనందగిరి పలసగాని, శంకరుని భాష్యత్రయ వ్యాఖ్యాతయైన ఆనందజ్ఞానులచే గాని వ్రాయబడక, ఆనందగిరి నామధేయముతో మరియొకరు వ్రాసినటుల దోచుచున్నదని కృష్ణస్వామి అయ్యరు విశదపరచెను.[40]

ఆనందగిరియొక్క శంకర విజయమునగల వత్యాసముల తెలాంగు పండితులుగూడ ఇట్లు వివరించియొన్నాడు. శంగరుడు సన్న్యసించినపిమ్మట జన్మస్థలమును వదలెను. అప్పటికే అతనికి బెక్కురు శిష్యులు కలరు. చిదంబమునుండి అతడు బయలుదేరి మయూరార్జుని, రామేశ్వరముల బర్యటించి,అనంతశయనమున మానసము వాసముండి,సుబ్రహ్మణ్యపురము భవాని నగరము, కువలయపురములద్వార ఉత్తరమున ఉజ్జయినికిజేరెను అటనుండి ప్రయోగ క్షేత్రమును జేరెను. ఆంత కాశి, కురుక్షేత్ర బదరీల దర్శించి, పశ్చిమముగ ప్రయాణించి అనుమల్ల, అరుంధ, మగధపురముల దర్శించి, ఇంద్ర ప్రనయము ప్రస్థముల నుండి అయోధ్య గయల చేరి జగన్నాథమునకు ఏతెంచెను. రుద్రపురమున గుమారిలుని జూచి, మాస్తినాపురము దగ్గరగల విజయబిందు నగరమున మండనమిశ్రుని ఓడించి, తుంగభద్రాతీరమున శృంగగిరిలో నొక పాఠశాలను స్థాపించి, ఆట వత్సరముండి, అహోలిల వేంకటగిరులమీదుగ గాంచీపుర

---

39. శ్రీ త్రైమ్బలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.పు. 28

40. C. N. Krishnaswami Aiyar : The three great Acharyas p 10.

మును జేసెను. శివ విష్ణుల కాంచీనగరమున ప్రతిష్ఠించి అట శరీరము ద్వజించెను. పర్యవసానకాలమున దన శిష్య పంచకమునకు శైవ, వైష్ణవ, శాక్త, సౌర గాణాపత్యముల స్థాపింప, నాజ్ఞనిడెను.41

దీనిని వివరించుచు తెలాంగు మహాశయుడు I must confess that even after a great beal of time and labour- I am as far as ever from being able to comperehend the geography of the tour of Shankaracharya as related by Anandgiri—. Many of the names cannot be found noted in our modern maps[41]ఆనందగిరి వర్ణించిన శంకరాచార్య పర్యటనమునగల భూగోళ విధానమున, నేనెంత కాలప్రయాసల నుపయోగించినను నాకవగతము కాలేదని సమ్మతించుచున్నాను: అనేక నామములు మన్ప్రస్తుతకాల దేశ పటములలో గానరావు అని అతడు వ్రాసియున్నాడు. కాని ఆనందగిరి సూచించిన జిదంబరము దక్షిణమునగల పోర్టోనోవో దగ్గరగల చిలుంబ్రమువలె అయి యుండునని సందేహించి యున్నాడు.42 కాని చిలుంబ్రములో విశిష్టకు అధిష్టానదేవుడైన నటరాజు లేడుగదా! ఆ విధముగ నీ యానంద గిరి కృత శంకర విజయము అనేక సమస్యలకు దారి దీసి జిజ్ఞాసలోకమున మిగుల సంక్షోభమును లేవదీసినదని తోచుచున్నది.

---

41. Dr. K. T. Telang : Sankaracharya, p 28.

42. Dr. K. T. Telang : Sankaracharya, p 30.

శ్రీ చి త్సు ఖీ యు ము

చిత్సుఖాచార్యునిచే రచింపబడిన 'బృహచ్ఛంకర విజయ'మను గ్రంథమొకటి గలదు. అందు 'తతః సా దశమే మాసే సంపూర్ణశుభ లక్షణే। షడ్వంశే శతకే శ్రీ మద్యుధిష్ఠిర శకస్య వై॥ ఏకం త్రింశేతవర్షే తు హాయనే నందనే శుభే। మేషరాశిం గతే సూర్యే వైశాఖే మాసి శోభనే॥ శుక్లే పక్షే చ పంచమ్యాం తిథ్యాం భాస్కరవాసరే। పునర్వసుగతే చంద్రే లగ్నే కర్కటకాహ్వయే మధ్యాహ్నే చాభిజిన్నామ ముహూర్తే శుభవీక్షితే. సోచ్చస్థే కేంద్రసంస్థే చ గురౌ మందే కుజే రవౌ। నిజ తుంగగతే శుక్రే రవిణా సంగతే బుధే। ప్రాసూత తనయం సాధ్వీ గిరిజేవ షడాననం॥ ఉదయాచల వేశేవ భానుమంతం మహౌజసం। దుర్నిరీక్ష్యే స్వతేజోభిర్భాసయంతం దిశో దశ॥' అంతట శుభసూచికము లతోగూడిన పదియవ మాసము సంప్రాప్తింప, యుధిష్ఠిర శక 1681 సరి గు నందన అనగ క్రీ.పూ. 501 వ సంవత్సరమున, వైశాఖ శుద్ధ పంచమి భానువారము పునర్వసు నక్షత్ర కర్కాటక లగ్నమున, రవి కుజ గురు శనైశ్చరగ్రహములుచ్చస్థితిని కేంద్రమును బొంది శుక్రుడుచ్చస్థితిని బుధుడు మేషరాశి రవితోగూడియుండ శివగురుపత్ని యగు ఆర్యాంబ పార్వతి కుమారస్వామిని ప్రసవించినట్లు పుత్రుని గనెను. ఆ బాలుడు ఉదయించిన సూర్యునివలె దశదిక్కులకు దన తేజమును ప్రసరింప చేసెను అని యీ గ్రంథము శంకరు జననకాలమును దెలుపు చున్నది.

అటులే శంకరనిర్యాణము క్రిందివిధముగ నీ గ్రంధము చిత్రించి నది. ఆసేతుహిమాచలపర్యంతము సకల శాస్త్రజ్ఞులకును సమ్మతమగు నద్వైతమును స్థాపించి, శూల చక్రాది చిహ్నముల ధరించియుండిన శైవ వైష్ణవాది షణ్మతముల: పై దురాచారములనుండి దొలగించి సన్మార్గ ప్రవిష్టుల గావించి, ఆకాశవాణిని జయించి, పండితోత్తమపేవ్యుడై కాంచీ నగరమునందలి సర్వజ్ఞపీఠము నారోహించి, శ్రీశంకర యతిసౌర్వభౌముడు యీ భరతఖండమున ముప్పదిరెండుసంవత్సరములు వర్ధిల్లి, ఆశ్రయించిన కాంచీమండల ప్రభువగు రాజసేన భూపాలునకు సర్వ ప్రజలకు ధర్మముల బోధించి, యుధిష్ఠిర శకము 2668 నకు సరియగు క్రీ.పూ.477 వ సంవత్సరమున: గామాక్షీదేవాలయమున శరీరమును జాలించి బ్రహ్మైక్యము నొందెను 43

కాని చిత్సుఖాచార్య జీవితవిశేషములుకూడ విచారణీయములే. ఇతడు శంకరునకు గోవిందభగత్పాదాచార్య సన్నిధానమున సహాధ్యాయుడ నియు, నాటి నామము విష్ణుశర్మ అనియు, గేరళమునగల గోకర్ణక్షేత్రవాసి యనియు, కృష్ణస్వామయ్య విశ్వాసము. శంకరునితో దేశమునల్లడల బర్యటించి,శంకరునన్నిధి సన్యసించి కాంచీనగరమున శంకరు నిర్యాణమువరకు వెంట నితడుండినట్లు యీ గ్రంథము చూపెట్టును. ఇతడు శంకరుగంటె 5 సంవత్సరములు పెద్దయటగూడ: శంకర నిర్యాణానంతరము యితడు ద్వారకాపీఠమును బ్రహ్మన్వరూపాచార్యుల తర్వాత గలి 2661 వ సంవత్సరమున అనగ క్రీ పూ. 41 సంవత్సరములలో నధిష్ఠించి, ఎనుశడియవ

---

41. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య: జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, ఆ.పు 26

వత్సర ప్రాయమున గల 2668 లో క్రీ.పూ.434 వ సంవత్సరములో సిద్ధి గాంచినట్లు కృష్ణస్వామయ్య వ్రాసియున్నాడు.[43]

చిత్సుఖాచార్యుడు జ్ఞానోత్తముని శిష్యుడై, శుకప్రకాశమునికి గురుడనియు, నిత డనేక గ్రంథముల లిఖించెననియు గొందరి భానము. ఇతడు వంగీయుడనియు, శ్రీహర్షుని 'ఖండ ఖండ ఖడ్గము' నకు వ్యాఖ్య వ్రాసెన నియు, 18 వ శతాబ్దమునకు జెందినవాడనియు గొందరి అభిప్రాయము. ఇతడు శంకరవిజయకర్త యని అధునికులెవ్వరును దెలిపియుండలేదు. కాన నిదియు నర్వాచీనమేగాని ప్రాచీనమని విశ్వసింపననర్హ మనియే తోచును.

శ్రీ చిద్విలాసీయాదులు

చిద్విలాసయతి యను నతడు ఒక శంకరవిజయవిలాసమును నిర్మించెను. ఇది కాలనిర్ణయమువకెట్లును ఉపయోగపడక, వసంత పునర్వసు లను మాత్రమే ప్రస్తావించి శంకర జన్మ కాలమును దెలిపియున్నది. కాల టిగల శివగురు ఆర్యాంబలనే, మాధవ చిత్సుఖులతో బాటు నితడు శంకరు జననీ జనకులుగ సమర్థించెను. శంకరదిగ్విజయమను పేర నదానందు డొక గ్రంథమును విరచించెను, ఇందు కాల నిర్ణయోపయుక్త విషయమెద్ది

---

43. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. ఆ. పు. 26

యును లేదు. కేరళీయ శంకరవిజయము నా నొండు గ్రంథము గలదు. అందు నందన, వైశాఖ శుద్ధ పంచమి, పునర్వసు నక్షత్రాదికము జెప్పబడి నదిగాని శకము దెలుపబడకుండుటచే నదియు ననుపయుక్తము. పై నుదా హరింపబడిన శంకరవిజయములుగాక, విద్యాశంకర (శంకరానంద) గోవిందనాథ, రాజచూడామణి దీక్షిత, వల్లీశయకవి, మొదలగు రచయి తల విజయములు పెక్కు గలవు. కాని యవియు పూర్వగ్రంథములపై నాధారపడియుండుట చే యథార్థచారిత్ర గ్రహణమునకు నిరాధారములు.

విజయ సమీక్ష

పై వివిధ శంకరవిజయ సమీక్ష ననుసరించి చూచినచో, We have at Present no work which can be truly considered as his (Sankara's) bioguaphy, written during, or immeadi tely after his time.[44] శంకరు కాలమునగాని, అతని నిర్యాణ తక్షణానంతరమునగాని నిర్మితమైన జీవిత చారిత్రము ఒక్కటియైన బ్రస్తుతము మనకు గానరాదు. The dates of the biographies being several centuries later, it is not to be wondered at that the traditions were different from one another.[45]

---

44. Pandit N. Bhashyaeharya The Age of Sankaracharya. p 44.

45. Pandit N. Bhashyacharya: The Age of Sankaracharya, p 14

రచయితలు అనేక శతాబ్దముల అనంతర కాలపువారగుటచే వాని వాని సంప్రదాయములలో దారతమ్య ముండుటయందును ఆశ్చర్యములేదు. అంతియగాక ఒక్కొక్క లేఖకుడు తనకు జెందిన ప్రదేశమునకు, మఠ మునకు అనుగుణ రీతి శంకరచరిత్రమును రూపొందించియున్నట్లును విదితము. అందుచే నవి అప్రామాణికములైన ఆ యా కాలముల సాంప్ర దాయక గాథలనే తెలుపుచున్నవనుటకు ప్రబల కారణము గలదని భాష్యా చార్యులు తీర్మానించెను.[45] దీనిననుసరించి చూచుచో, It is plain that after the time of Sri Sankaracharya his school became variously divided and every individual belonging to a particular division wrote a work[46] శంకరానంతర కాల మున నతని మతము వివిధరీతుల విభజ్యమై, ప్రతియొక్కరు ఒక్కొక్క పక్షమునకు జెంది, రచనల గావించియున్నటుల స్పష్టమనియు నతని నిర్ణయము. మరియు We find the life of Sankara shrouded in myth, none of which adds to his greatness[47] శంకర జీవితగాథ అతని గౌరవము నినుమడింపజేయజాలని అభూత కల్పనములతో నిండియున్నదనియు సూర్యనారాయణశాస్త్రి చింతించెను.

అయినను బై సమీక్షవలన గొన్ని ముఖ్య విషయములు విస్పష్ట మగుచున్నవి. ఒక్క అనంతానందగిరికాక సర్వేశ్వరులును, శంకరుడు గేరళదేశమునకు జెందిన కాలటి గ్రామ వాసులగు ఆర్యాంబ, శివగురులకు జనించెనని పర్యవసానముగ దెల్పుచున్నారు. అటులే శంకరుని జీవిత

---

46. Pandit N. Bhashyacharya: The Age of Sankaracharya p 31.

47. Prof S.S. Suryanarayana Sastry : Sankaracharya, p 1.

కాలము ముప్పది రెండు వత్సరములనియు నిర్ణయింపనగుచున్నది. అటులే జననకాలముకూడ క్రీ.పూ.608 నందననామ సంవత్సర, వైశాఖశుద్ధ పంచమీ, భానువాసర పునర్వసు నక్షత్రమున అనియు నిస్సంశయము.

పురాణములు

— స్కాంద పురాణాంతర్గత శివరహస్యములో శ్రీ శంకర చరితా ప్రస్తావము గలదు. 'మదంశే జాతం దేవేశి కలావపి తపోధనం। కేరశేషు తదా విప్రం జనయామి మహేశ్వరీ॥.... కల్యాదిమే మహాదేవి సహస్ర ద్వితయాత్పరం । .... సృజా మీశే మదంశతః ॥ కేరశే శలల గ్రామే విప్రపత్న్యాం మదంశతః। భవిష్యతి మహాదేవి శంకరాఖ్యో ద్విజోత్తమః॥' (16. అ. శి. అం.) ఓ పార్వతీ ! కలి ప్రారంభమునుండి రెండు వేల వత్సరములకు పైపడినపిమ్మట, కేరళ దేశమున గల శలల గ్రామమున, ఒక ద్విజోత్తముని గర్భవాసమున, నా యంశమున శంకర నామధేయుడగు తపోధనుడైన విప్రుడొకడు జనించును అని జననమును చెలిపి, అంత శంకర జీవిత విశేషముల క్లుప్తముగ వచించియున్నది.

'నిదంతి వేదవిద్యాం చ ద్విజాః కర్మాణి వై కలౌ। కలౌ। రుద్రో మహాదేవః శంకరో నీలలోహితః ॥ ప్రకాశతే ప్రతిష్ఠార్థం ధర్మస్య వికృతాకృతిః। యేతం విప్రా నిషేవంతే యేనకేనాపి శంకరం। కలిదోషాన్ వినిర్జిత్య ప్రయాంతి పరమం పదం ॥' (40.అ) కలిలో బ్రాహ్మణులు వైదిక కర్మ నింద జేయువారగుదురు. మరల ధర్మమును యథాస్థితి స్థాపింప భగవంతుడగు శంకరుడవతరించును. ఆ భగవంతునే విప్రులెల్లు

సేవించెదరో అట్లు కలి కలుషములనుండి తరించెదరు అని లింగపురాణము శంకరావతరణమును సూచించియున్నది.

'కలౌ రుద్రో మహాదేవో లోకానాం ఈశ్వరః పరః న దేవతా భవే న్మూణాం దేవతానాం చ వైవతం॥ కరిష్య త్యవతారం స్వం శంకరో నీలలోహితః। శ్రౌత స్మార్త ప్రతిష్ఠార్థం భక్తానాం హితకామ్యయా॥ ఉపదేక్ష్యతి తత్ జ్ఞానం శిష్యాణాం బ్రహ్మసంజ్ఞితం। సర్వవేదాంతసారంహి సర్వస్మాచ్చతు దర్శనాత్॥ యే తం విప్రా నిషేవంతే యేనకేనాప్యుపా యతః విజిత్య కర్మజాన్ దోషాన్ యాంతి తే పరమం పదం (27.అ) కలియుగమున దేవదేవుడగు మహేశ్వరుడు తన భక్తుల హితము గోరినవాడై, శ్రౌత స్మార్త ధర్మముల యథాప్రకారము స్థాపింప, సర్వవేదాంతసారమగు బ్రహ్మజ్ఞానమును, సర్వశాస్త్రాభిప్రాయములను శిష్యులకు పదేశింప నవతరించును. ఎవరా భగవంతుని నెటుల సేవించెదరో వారు కర్మజమైన దోషములనుండి ముక్తులై తరింతురు అని కూర్మపురాణ పాఠము.

'కల్యాదౌ ద్వి సహస్రాంతే లోకానుగ్రహకామ్యయా। చతుర్భిస్సహ శిష్యైస్తు శంకరోఽవరిష్యతి॥ (36. అ) కలిప్రారంభమునుండి రెండు వేల వత్సరముల కావల, ప్రజల ననుగ్రహించుటకై నలుగురు శిష్యులతో భగవంతుడై న శంకరుడవతరించునని భవిష్యత్పురాణ వాక్యము.

'లోకానుగ్రహతత్పరఃపరశివః సంప్రార్థితో బ్రహ్మణా। చార్వా కాది మతప్రభేద నిపుణాం బుద్ధిం నదా ధారయన్॥ కాలట్యాఖ్య పురోత్త మే శివగురుర్విద్యాధినాథశ్చ యః॥ తత్పత్న్యాం శివావతారకే సముదితః శ్రీ శంకరాఖ్యాంవహన్॥ కాంచ్యాం శ్రీ కామకోటిం కలిమల శమనిం కల్ప యిత్వానురేశే। శ్రీవిద్యారాజ పీఠార్చన మహిత మహారాజ్య సామ్రాజ్య

లక్ష్మం॥ సంవేత్యాత్మీయ శిష్యే సకలభువన సమ్మోదహేతోర్మహాత్మా; చిద్రూపస్యానుభూతిం భజతి భవమహాంబోధి సంతారణాయ॥' (72.7) పరమశివుడు బ్రహ్మచే సంప్రార్థితుడై ప్రజల ననుగ్రహింప, జార్వాకాది మతముల ఖండింప నసాధారణ ప్రజ్ఞతో వెలయుచు, గాలటియను ఉత్తమ గ్రామమున, విద్యానాథ తనయుడగు శివగురుని ధర్మపత్ని గర్భమున, శంకర నామధేయమున నవతరించి, కాంచీనగరమున గలి కలుషవినాశిని శ్రీ విద్యారాజపీఠము నర్చించుటచే మహిమనొందిన మహారాజ్య సామ్రాజ్య లక్ష్మీస్థాపిణీయగు కామకోటిని గల్పించి, అందు సర్వజనా నందము కొరకై తన శిష్యుడగు సురేశ్వరాచార్యుని నియమించి సంసార సాగరమును దరింపజేయుటకై చిన్ముద్రతో జ్ఞానానందానుభవమును జేయుచుండును.

పై పురాణవాక్యములు కేరళదేశమును, కాలటి గ్రామమును శివగురుల బ్రస్తావించుటయేగాక, గలిపిమ్మట ద్విసహస్ర వత్సరానంతరమను టయు గమనార్హము. అనగా క్రీస్తునకు పూర్వమనియే నిర్ణయము.

ఈ పురాణములు శంకరుని నిట్లు నుతించుచుండ, 'మాయావాదం అసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధమేవ చ; మయైవ కథితం' దేవి కలౌ బ్రాహ్మణరూపిణా॥' (. 14) శాస్త్రవిరుద్ధమును, ప్రచ్ఛన్న బౌద్ధమునగు మాయావాదము, బ్రాహ్మణ రూపమును దాల్చి నాచేత గలిలో జెప్పబడును అను వాక్యముల బద్మపురాణము శంకర సిద్ధాంత నింద గావించియున్నది.

ఈ పురాణవాక్యములగూర్చి యోచించి, Certain puranas are also said to make mention of the birth of the philcsopher. those portions of the Puranas which are said to

treat of him are not generally known to exist.[48] కొన్ని పురాణములు మన తత్త్వవేత్తనుగూర్చి సూచించినట్లు వచింప బడును. కాని ఆ పురాణభాగములు సామాన్యముగ నా పురాణముల గాను పింపవు అని భాష్యాచార్యులు వాకొనెను. వద్మపురాణ వాక్యములు must only be additions by some antagonist of Advaita philosophy.[48] అద్వైత సిద్ధాంత ప్రతివాది యొకనిచే జేర్పబడినవనియే యతడు నిర్ణయించెను.

ఇతరములు

శ్రీ మాధవీయ శంకర విజయము ననుసరించి 'అనుభూత జాతక తరింగిణి' కర్త, శ్రీ శంకరుడు కలిలో 3907 సంవత్సరమునకు నరియగు శాలివాహన శక 728 అనగ క్రీ.శ.805వ సంవత్సరము అనగ నీశ్వరనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమియు క్త ఇందువాసరమున అవతరించినట్లు వ్రాసియున్నాడు. కాని ఈ నిర్ణయము క్రీ.శ. 788 వ సంవత్సరమున బనించిన అభినవ శంకరులకుగూడ నన్వయింపక బిమ్మట నుండుటయు, క్రీ.శ. 905 వ సంవత్సరము ఈశ్వరకాక బార్ధిన సంవత్సరమై యుండు టచే కృష్ణస్వామయ్య దీనిని ద్రోసిపుచ్చెను.[49]

---

48. Pandit N. Bhashyacharya: The Age of Sankaracharya, p 26

49. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య: జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము అ. పు. 3

'సకలార్థసాగర' మను గ్రంథమున గల 3058 వ వత్సరములో, ఈశ్వర సంవత్సర వైశాఖ శుద్ధ పంచమీ, భానువారము, ఆర్ద్రానక్షత్రమున శంకరుడుద్భవించునట్లు గలదు. దీని ప్రకారము క్రీ. శ. 44 వ సంవత్సరముగ నేర్పడును.[49]

సూరతు యజ్ఞేశ్వరశాస్త్రి కర్తృకమైన 'ఆర్య విద్యాసుధాకరము' స. గలిలో 3889 సంవత్సరములకు సరియగు విభవ నామ సంవత్సర, వైశాఖ శుద్ధ దశమీ దినమున శంకరుడుదయించినట్లు, అనగ క్రీ.శ. 788 సంవత్సరమని గలదు. దీనినే మరికొందరు సమర్థించిరి. నాగపూడి కుప్పస్వామయ్య పండితుడు తన 'శ్రీ శంకరాచార్యచరిత్రమున' నదే వత్సరమును గైకొని, వైశాఖ శుద్ధ పంచమీ ఆర్ద్రా నక్షత్రమని తెలిపియున్నాడు.[49] కాని శంకరేంద్రవిలాస మను గ్రంథమున, విభవ, వైశాఖ శుద్ధ దశమి, పుష్యమీ నక్షత్రమున. శంకరానంతరము 38 వ కామకోటి పీఠాధిపతి జనించినట్లు గలదని కృష్ణస్వామయ్య వాకొనును.[50]

నదాశివేంద్ర సరస్వతీ విరచిత 'పుణ్యశ్లోక మంజరి'కలిలో 2926వ సంవత్సరము అనగా రక్తాక్షి (క్రీ. పూ.477) శుద్ధ ఏకాదశి దినమున, శంకరుడు దివంగతుడైనటుల వచించుచున్నది.

---

49. శ్రీ శ్రేష్ఠురి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము అ. పు. 3.

50. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య: జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ. పు. 8.

ఈ గ్రంథములన్నింటిని దరచూచి, శంకరుడు క్రీ.పూ.477 వ సంవత్సరమున సిద్ధిపొందుట స్థిరమనియు, నందుచే గ్రీ. పూ. 509 వ సంవత్సరమే ఆతని జనన సంవత్సరమనియు గృష్ణస్వామయ్య నిర్ణయించెను.[51] ఈ కాల నిర్ణయ కృషిలో నతని ప్రవేశము ప్రశంసార్హము

రామభద్ర దీక్షిత కృత 'పతంజలి చరిత' లో గూడ శంకరప్రస్తావము గలదు. కాని యందు కాలనిర్ణయాధారము లెవ్వియు గానుపింపపు. ఇచ్చట నెనిమిదవ సర్గలో నసందర్భముగ శంకర ప్రసావనము గావింప బడియున్నది. ఇది మాధవీయ శ్లోకముల ననుసరించియున్నదని కొందరి వాదము.

పై సమీక్ష ప్రకారము అయిదుగురు శంకరవిజయాది చరిత్రకారులు అనేక గ్రామముల శంకరజన్మస్థానమగ సూచించిరనియు, నందు శృంగేరి గూడ గలదనియు, శివరహస్య కపిచరిత్రముయి కేరళమున శశల గ్రామమును, ఆనందగిరి చిదంబరపురమును, మాధవుడు కాలటిని, ఆర్య విద్యాసుధాకార కర్త యజ్ఞేశ్వరశాస్త్రి కల్పి అను గ్రామమును సూచించియున్నారని తెలాంగు పండితుడు సమీక్షించెను.[52]

---

51. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.వు. 28

52. Dr. K. T. Telang : Sankaracharya, p 3.

శ్రీ శంకర పీఠములు

శంకరవిజయాదిక గ్రంథములు యీ విధముగ నానారీతుల నడిచి యున్నవిగదా అవి శ్రీ శంకరభగవత్పాద స్థాపిత మఠముల ద్వార కాలాదిక నిర్ణయమును గావింప యత్నించినను ప్రయోజనము స్వల్పముగనే యున్నది.

శంకర స్థాపిత మఠములలో నతి ప్రాచీనమని చెప్పబడు శృంగేరి పీఠమున నుపయుక్త నిదర్శనములెవ్వియు గానరావు. ఇందు క్రీ త. 1331 సంవత్సరమునుండి 1386 వరకు శృంగేరీ పీఠాధ్యక్షుడైన విద్యారణ్యుని ముందు పదునొకండుగురు ఆధ్యక్షులుమాత్రమే పేర్కొనబడియున్నారు. అందుచే క్రీ.త. 773 వ సంవత్సరమున విశ్వరూపాచార్యుడు నిర్మాణము నొందుటయు, నతడే యీ వరంపరకు ప్రథమాచార్యుడగుటయు గాన నగును. కావి యితడు క్రీ.పూ. 27 వ సంవత్సరమున శ్రీ శంకరాదేశమున పీఠము నధిష్ఠించివట్లు శృంగేరి పాఠము. ఈ సంప్రదాయము ననుసరించి శంకరుడు క్రీ.పూ.11 వ సంవత్సరమున సిద్ధిబొందుట జరిగెన. కాన విశ్వ రూపుడు శంకరకాలమునే, అనగా శంకరునికి షోడశవర్ష ప్రాయమునసే శృంగేరి పీఠాధిపతి యయినట్లును' పిమ్మట జగద్గురువు పదునారు వర్షములు జీవించినట్లును వాకొనబడియున్నది. ఈ గణనమున విశ్వరూపుడు క్రీ.పూ. 27 సంవత్సరమునుండి క్రీ.త. 73 వ సంవత్సరమువరకు అనునా బూర్తిగా 800 సంవత్సరములు జీవించియుండెనని తెలుయుచున్నది. ఇది అనంభవ మనియు నా 800 సంత్సరములు 80 సంవత్సరములయి యుండుననియు, నందుచే శంకరులు క్రీ. త. ఏడవ శతాబ్దమువాడై యుండుననియు భాష్యా చార్యుడూహించెను.[53]

53. Pandit N. Bhashyacharya ; The Age of Sankaracharya, p 29.

ఆ పీఠము నలంకరించిన ఆచార్యులలో గ్రీ. శ. 6 వశతాబ్దమునకు జెందిన 9 వ పీఠాధ్యక్షుడు విద్యాశంకరుడు సిద్ధి పొందిన పిమ్మట, సుమారు 800 సంవత్సరములు పీఠము అధ్వక్షులులేక నుండ, 14 వ శతాబ్దమున విద్యాతీర్థుని అభిమతానుసారమును విద్యారణ్యుడు తన గురువగు భారతీకృష్ణ తీర్థుని పీఠాధిపతిగ గావించెనని కృష్ణస్వామయ్య వ్రాసెను.[54] భారతీకృష్ణ తీర్థుడు శంకరానంద, విద్యాతీర్థుల శిష్యుడనియు, నితడు విద్యారణ్యుని సోదరుడనియు దెలియుచున్నది. విద్యాతీర్థుడు కుంభకోణ, కామకోటి పీఠాధ్యక్షుడనియు, నతడే జీర్ణమైయున్న శృంగేరీపీఠమును విద్యారణ్యుని ద్వార పునరుద్ధరించెనని కొందరివాదము. కాని విద్యాతీర్థుడు శృంగేరీ ఆచార్యుడే యనియు గామకోటి పీఠమునకు దీర్ఘ సంప్రదాయము కాదనియు మరికొందరివాదము. కాని క్రీ.శ. 778 వ సంవత్సరమునుండి క్రమరీతి ఆచార్యులు వారి కాలముల గలిగియుండుటచే దాని ద్రోసి రాజనుటయ భావ్యముకాదు. ఇక మార్గాంతరమెద్దియన, శంకరానంతరము యీ పీఠము నిశ్వరూపాచార్యునిచే నలంకరింపబడి, అంత కారణాంతరములచే ప్రసిద్ధి బాసి, అధ్యక్షులు లేక, క్రీ.శ. 788 వ సంవత్సరమున నిత్యబోధఘనా చారుడధ్యక్షుడగునంతవరకు గాలక్షేపము జేసియుండవచ్చుననుట ఉచిత మేమో ! శంకరకాలము ననుసరించి వీని యన్వయములు రూపొందించు టుచితము. ఈ యసంపూర్ణ ఆచార్య పరంపర నాధారము జేసికొని It is easy perhaps to rsconcile small discripancies and take 788 A.D. as the year of the Guru's birth, as Max Muller does.[55] యిందుగల కొన్ని లోపముల సమన్వయించి మాక్సుముల్లరు

54. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. ఆ,పు.29

55. C. N. Krishnaswami Aiyar ; The three great Acharyas p 12

వచించుటీతి శంకరుడు క్రీ.శ. 788 సంవత్సరములో జనించినట్లు వాకొనుట ఉచితమని కృష్ణస్వామి అయ్యరు వాదించును. అట్టి నిర్ణయమువకీ పరంపర ఆవకాశము నొసంగజాలదని స్పష్టము.

ద్వారకయందు నెలకొనియున్న శారదాపీఠము ప్రకారము శంకరుడు యుధిష్ఠిర శకము 2633 వ సంవత్సర, వైశాఖశుద్ధ పంచమినాడు జనించినట్లును ఆ శకముననే 2636 సంవత్సరమున ఉపనయనము, 2639 సంవత్సరమున సన్న్యాసమును, 2640 వత్సరమున గోవిందుని దగ్గర బ్రహ్మోపదేశమును, 2638 సంవత్సర కార్తీక బహుళ త్రయోదశనుండి మాఘ శుద్ధ దశమి వరకు ద్వారకాపీఠ స్థాపనము, 2648 వత్సర ఫాల్గుణ శుద్ధ నవమినుండి శృంగేరీపీఠ ప్రతిష్ఠయు, 2649 వంవత్సరము మండనమిశ్రునికి సన్న్యాసమొసంగి ద్వారకా పీఠాధ్యక్షుని గావించుట, 2654 సంవత్సరమున హస్తామలకుని శృంగేరీ అధ్యక్షుని గావించుట, 2655 వత్సరమున జగన్నాథమున గోవర్ధనపీఠము ప్రారంభము, పద్మపాదుని అచార్యునిగ నొనర్చుట, యుధిష్ఠిర శక 2666 సంవత్సరమున కార్తీక శుద్ధ పూర్ణిమ శంకరుల సిద్ధిపొందినట్లు తెలుపబడియున్నది. అనగ క్రీ పూ. 505 నందన సంవత్సరమున జనించి క్రీ.పూ. 472 సంవత్సరమున శంకరుడు సిద్ధిపొందినట్లు యీ నిర్ణయము

పూరీ జగన్నాథ గోవర్ధనపీఠ గురు పరంపర ననుసరించి, యుధిష్ఠిర శకము 2655 సంవత్సరము వైశాఖ శుద్ధ దశమి శ్రీ శంకరుడు జగన్నాథ పీఠమును స్థాపించి, అందు పద్మపాదాచార్యుని అధిపతిని గావించినట్లు గలదు. కాని మరి యితర వివరములు అభావము. కాని యీ మఠస్థాపన కాలము శారదా పీఠమునొక్క పట్టికకు సరిపోవుచున్నది.

బదరికాశ్రమమునగల జ్యోతిర్మఠము చాలకాలము ఖిలమై యిటీ వలనే పునరుద్ధరింపబడియున్నది. దాని గురు పరంపర లభ్యము కాదు.

ఇట్లు శ్రీ శంకర స్థాపితములని ప్రఖ్యాతములైన నాలుగుగాక కాంచీనగరమున గామకోటిపీఠము గలదు. ఇదియు శంకర స్థాపితమే యను వాదు గలదు. దీనిననుసరించి కలియుగాబ్ది 2593 నందన సంవత్సర, వైశాఖ శుద్ధ పంచమి, పునర్వసు నక్షత్రమున, శంకరుడుద్భవించినట్లు గలదు. పూర్వోక్తకీతి 'పుణ్యశ్లోక మంజరి' కథనకీతి గలిలో 2625 నరి యగు రక్తాక్షి నామ సంవత్సర, అనగా క్రీ. పూ. 77 శుద్ధ ఏకాదశినాడు శంకరుడు బ్రహ్మైక్యము నొందినట్లును తెలుపబడి యున్నది. కామకోటి పీఠాధిపతుల సంస్తుతించు 'గురురత్నమాల' ననుసరించియు నిదేకాలములు స్పష్టపడుచున్నవి.[56]

పైశంకర స్థాపితములనబడు అయిదు మఠములలో శృంగేరి క్రీ. పూ. 43 నుండి నుండి క్రీ. పూ. 11 వరకును, కామకోటి క్రీ. పూ. 508-509 క్రీ. పూ. 477 వరకును; ద్వారక క్రీ. పూ. 50 నుండి క్రీ. పూ. 473; గోవర్ధనము దీనిననుసరించియే యుండుట గమనార్హము. ఈ ప్రకారము యీ మఠములు పరస్పర విరుద్ధకాలముల దెల్పుచు స్వసంప్రదాయముల సక్రమ పద్ధతి నిలువబెట్టుకొనజాలక, దమ మఠముల కాధారమైన శ్రీ శంకర భగవత్పాదుల కాలనిర్ణయముననే యింత వ్యత్యస్తముగ నుండుట గడుంగడు విచారకరము. స్వసంప్రదాయస్థులే యిటు

56. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య: జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.పు. 29

లుండ నిక నన్యుల విషయమునందాశ్చర్యమావంతయు నవసరములేదు. వారెల్లరు పరిపరివిధముల గాల నిర్ణయమును గావించి, సమస్యను అధిక తర క్లిష్టత్వమున జిజ్ఞాసువుల ద్రోసివైచిరి. ఆ విషయము నింకను బరిశీలించెదముగాక :

పురుష సంబంధము

శంకర చారిత్రమున గొందరు రాజులతో, మహామహులతో, శంకరునకు సంబంధ మేర్పడినట్లు తెలియుచుండుటచే వారి జీవితకాలము ననుసరించి శంకరు కాలమునుగూడ నిర్ణయింప సాధ్యమగునేమో యత్నింపనగును.

సుధన్వ మహారాజునుగూర్చి చరిత్రలో ననేక సమయముల బ్రస్తావింప బడియుండుటయేగాక శంకరుడుగూడ సుధన్వునిగూర్చి తన రచనములలో సూచించియున్నాడు. 'జినవిజయ' మను జైన గ్రంథము కుమారిల, శంకర, సుధన్వాదుల దెలిపియున్నది. అందు గుమారిలుని నిందించి, సుధన్వరాజుగూడ నదేకాలమున నుండెనని దెలుపుచు: నతని 'దుష్టః' అని దూషించినది. 'సుధన్వో నామకో రాజా సోపి దుష్టస్తధా భువి : జినానాం యేన సాధూనాం కృతం కదనమద్భుతం॥' (9.9) ఆ దుష్ట ప్రభువు సుధన్వుడుగూడ నదే కాలమున నుండెను. వాని కాలమున ధర్మిష్టులగు జైనులు మిక్కిలి హింసింపబడిరి అని తెలిపియున్నది. ఇతడు ద్వారకాధిపతియైయుండి ప్రథమతః జైనమతావలంబకుడై, కుమారిలు ప్రాబల్యమున,

దర్వాత వైదిక మతానుష్ఠానపరుడుగ నొనర్పబడెను. అంత యధిష్ఠిర శకము 2649 వ సంవత్సరము అనగా క్రీ. పూ. 490 వత్సరమున శంకరునకు శిష్యుడయ్యెను. అట నతడు శంకరువెంట నెల్ల చోట్లకు బర్యటించి, యుధిష్ఠిర శక 2663 అనగా, క్రీ .పూ. 478 వ సంవత్సరము శంకరుని గూర్చి 'విజ్ఞాన వత్రిక' యను నొక తామ్రశాసనమును బ్రకటించెనని తెలియుచున్నది. కాన నతనికాలము ననుసరించియు శంకరుడు క్రీ. పూ. 500 సంవత్సర ప్రాంత జన్ముడే యని తెలియబడును.

శంకరుడు నేపాళమునకేగి, అటగల వృషదేవవర్మ అను బౌద్ధ రాజును వైదిక మతమున జేర్చినట్లును, అట్లు శాసనమొండు గల్గునట్లును, శంకరప్రసాదలబ్ధుడై కుమారుని గాంచ నా శిశువునకు శంకరశర్మ అను నామమిడినట్లును చరిత్రము. ఇతడు నేపాళీయ సూర్యవంశ రాజులలో బదునెనిమిదవ వాడుగ నున్నాడు. ఈ వంశము కలిశక 389 సం॥ నుండి కలిశక 3801 సం॥ వరకు అనగ క్రీ. పూ. 1712 నుండి క్రీ. పూ. 100 సం॥ వరకు బాలించినట్లును, అందు వృషదేవవర్మ 18 వ వాడై, శంకరుడు నేపాళమును క్రీ. పూ. 487వ సంవత్సరమున జేర, నా దేశమును బాలించుచున్నట్లు నేపాళ రాజవంశావళి తెలుపుచున్నది. వీరినే పార్వతీయ వంశస్థులనియు నందురు.

చిద్విలాసయతి తన శంకరవిజయమురో శంకరు కాలమున, వార ణాశిని రత్నసింహాడను రాజు పాలించుచుండినటుల వ్రాసియున్నాడు. శంకరునకు అనుచరుడై యీ రాజు శంకరు గాశీనగరముననే యుండగోర శంకరుడందులకు నియ్యకొనక బరివ్రాజకత్వమే తనకు ప్రధానమని జెప్పెనట. కాని యీ రాజుయొక్క కాలము తెలియరాదు.

'కొంగుదేశ రాజక్కల్' అను గ్రంథము, శంకరుడు ప్రథమ విక్రమ దేవుడను రాజును శైవమునకు మార్చినట్లు తెలుపుననియు, నితడు సింహపురాధీశ్వరుడనియు సంయరు కాని యితని కాలము క్రీ.శ. 178 సంగా కొందరి తీర్మానము.

శంకరు జననకాలమున గేరళమున బాలించు రాజు రాజశేఖరుడని వాకొనబడినది. ఇతని కాలనిర్ణయమింకను జేయబడలేదు.

'బృహచ్ఛంకరవిజయ' కర్త శంకరుని కాలమున మగధదేశమును 'హాలుడ'ను ఆంధ్రరాజు పరిపాలించుచుండినట్లు వ్రాసెను. అటులే 'గురు రత్నమాలిక' అను గ్రంథముగూడ దెలుపునున్నది. ఇతడు యుధిష్ఠిర శక 2644 అనగా క్రీ. పూ. 495 నుండి 490 సంవత్సరమువరకు బాలించెనని పురాణ ప్రమాణముల ననుసరించి కృష్ణస్వామయ్య తీర్మానించెను.[57] ఈ విషయమునే తెలుపుచు కోట వెంకటాచలంగూడ గ్రిందిరీతిగా వ్రాసియున్నాడు. మగధరాజ్య పాలకులైన శాతవాహనవంశ రాజులలో 18 వ వాడైన అరిష్ట శాతకర్ణి కాలములో అనగా గలిశక 2583 నుండి 2608 సంవత్సరము సరియగు క్రీ. పూ. 519 నుండి 494 సంవత్సరములలో క్రీ. పూ. 503 వ సంవత్సరమున శంకరులు జనించిరనియు, 21 వ చక్రవర్తియగు పుణ్యద్రసేనుని కాలములో క్రీ. పూ. 484-463 సంవత్సరములో అనగా క్రీ. పూ. 477 వ సంవత్సరములో సిద్ధిపొందెననియు వెలిపియున్నాడు.[58] ఈ రాజుల మధ్యవాడై 19 వ వాడైన హాలుడు

---

57. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య, చరిత్రము, అ.పు. 36.

58. శ్రీ కోట వెంకటాచలం : కలిశక విజ్ఞానము, భా. 2. పు. 107.

క్రీ. పూ. 494-489 సంవత్సర కాలమున బాలించుట చేత నతనికి శంకరు సాంగత్యమేర్పడి యుండవచ్చును. ఇట్లు శంకర కాలమునాటి ప్రభువుల కాలముల జూచియున్నాము. వారి కాలముల ననుసరించియు శంకరులు క్రీ. పూ. 500 సంవత్సర ప్రాంతముల జనించినట్లు స్పష్టము.

శంకరాచార్య చారిత్రమున నతి ముఖ్య ఘట్టములనదగినవి కుమారిల మండనమిశ్రులతో శంకరుని సమాగమము. మండనునిగూర్చి కాంతరమున విచారించెదము. ప్రస్తుతము కుమారిలునిగూర్చి చూచెదము. 'జిన విజయ' మను జైన గ్రంథమూలమున కుమారిలు చారిత్రము కొంత స్పష్టము. 'ఋషిర్వార స్తథా పూర్ణం మర్త్యాక్షౌ వామ మేళనాత్; ఏకీకృత్య లభేతాంకః క్రోధస్యాత్ తత్ర వత్సరః॥ భట్టాచార్య కుమారస్య కర్మకాండైకవాదినః। జ్ఞేయః ప్రాదుర్భవ స్తస్మిన్ వర్షే యుధిష్ఠిరే శకే॥' ఋషి=7, వార=7, పూర్ణం=0, మర్త్యాక్షౌ=2. వీనిని వ్రిప్పివైచిన 2077 యుధిష్ఠిర శకమున, గర్మకాండ ప్రవర్తకుడైన కుమారిలుడు జనించెనని గలదు జైన, బౌద్ధుల, యుధిష్ఠిర శకము కలిపిమ్మట 468 వత్సరము తర్వాత ప్రారంభించును గాన గలిశక 3102-468=2634-2077= క్రీ. పూ. 557 వ సంవత్సరమున కుమారిలుని బుట్టుక యని యర్థము.[59] ఇతడు ఆంధ్రోత్కల రాష్ట్రీముల మధ్యగల జయమంగళ గ్రామమున, మహానదీతీరమున, ఆంధ్రజాతిలో, చంద్రగుప్తా యజ్ఞేశ్వరులకు జనించెననియు నా గ్రంథ వాక్యము. చిత్సుఖాచార్య శంకరవిజయమున శంకరు

---

59. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్యః జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.పు. 31.

కంటె గుమారిలుడు 48 వత్సరములు జ్యేష్ఠుడని చెప్పబడియుండుటచే 593–48=క్రీ పూ. 509 శంకర జననమునియు విదితమగుచున్నది. శంకరులకు 5 వ సంవత్సరము పూర్తియయిన పిమ్మట కుమారిలు గలిసె ననియు నీ గ్రంథమే వాకొనును. జైనవాద ఖండమునకై ప్రామాణిక గ్రంథ శ్రవణార్థము కుమారిలుడు జైనునివలె అ మతగురువు నాశ్రయించి పఠించుచుండ, నొకదినమున వారెరింగి యతని బహిష్కరించి ద్రోయ, నతనికి నేత్ర మొండు గ్రుడ్డియయ్యెను. అంతనాతడు పట్టుదలతో రాజుల స్వాధీనము గావించుకొని, జైనులనోడించి, వైదికము నెల్లెడల స్థాపించి, పూనిపించిన జైనగురు ద్రోహ పాపపరిహారార్థము స్వశరీరమును దుష్కాగ్ని ప్రవేశంపజేసిన కాలమున శంకరుడాతని దర్శించినట్లు చరిత్ర. నాటికి గుమారిలునకు 48 + 15=63 వత్సరముల ప్రాయమగుచున్నది.[59] అనగా 593–63=194 క్రీ. పూ. సంవత్సరమున నతడు శరీరత్యాగము జేయుచు గర్మమార్గమును వాదింప మండనమిశ్రుని గలుసుకొన శంకరున కాదేశించినట్లును వెంటనే శంకరుడందేగినట్లును గ్రంథములు తెలుపుచున్నవి. ద్వారకాపీఠ పాఠము ననుసరించి మండనునితో శంకరునకు వాదము యీ కాలమునసే జరిగియున్నట్లు వ్యక్తమగుచుండుటచే గుమారిల శంకర సంబంధమునగూడ శంకర జననకాలము క్రీ.పూ. 509 సంవత్సరమనియే నిర్ధారణము అగుచున్నది.

శ్రీ శంకరాచార్యుని గురుపాదులైన గోవింద భగవత్పాదుని కాల నిర్ణయము ననుసరించియు శంకర కాలమును దీర్మానింప నగును. కాని గోవిందుని విషయముగూడ జాల సమస్యలకు లోనై యలరారుచున్నది.

---

59. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. అ,పు.31

బృహచ్ఛంకర విజయ కథనమున గోవిందుడు పూర్వాశ్రమ మున జంద్రశర్మ యనియు, నతడే శ్రీ హర్ష విక్రమాదిత్యుని జనకు డనియు గలదు. క్రీస్తుకు పూర్వము మాళ్వా రాష్ట్రమును పాలించు బ్రాహ్మణరాజుకొక కుమార్తె గలదు. ఆమెను ఆ కాలమున నఖండ విద్వాంసుడైయుండిన చంద్రశర్మకిచ్చి వివాహము జేసెనట. వారికి శ్రీ హర్షవిక్రముడు జనించెను. కుమారుడు రాజ్యపాలనమునకు పూనిన పిమ్మట నీ చంద్రశర్మ గౌడపాదు నాశ్రయించి, సన్న్యసించి, గోవింద భగవత్పాదుడైనట్లు చరిత్ర తెలుపుచున్నది. గౌడపాదుడు పతంజలినుండి వ్యాకరణమును, శుక బ్రహ్మనుండి బ్రహ్మవిద్యను గ్రహించెనని వీరి వాదము. విక్రముడు నేపాలమునుగూడ పాలించెను. ఇతడు పారసీకుల పారద్రోలెను. ఆ పారసీకులు 'శకే' అను దేశమునుండి వచ్చినవారనుటచే విక్రమునకు 'శకారి' అను బిరుదము ప్రాప్తించెను. ఇతడు కలి 2645 క్రీ. పూ. 457 వ సంవత్సరములో మరణించెను. నాటనుండి శ్రీహర్ష శకమని యొక కాలమానము ప్రారంభింపబడియున్నది, ఇతడుగాక ప్రమర వంశస్థుడైన విక్రమార్కుడు మరొకడు ఉజ్జయినీపాలకుడు గలడు. అతడు క్రీ. పూ. 5 వ సంవత్సరమున విక్రమశకమును ప్రారంభించెను. అతని కుమారుడే శాలివాహనుడు ఈ శాలివాహనుడు క్రీ. శ. 46 వ సంవత్సర మున రాజ్యమునకు వచ్చెను. ఇతడును క్రీ. శ. 78 లో శకుల నోడించి యుండుడచే నాటినుండి శాలివాహన శకము ప్రారంభింపబడి యున్నది, అందుచే శ్రీహర్షశకము క్రీ. పూ. 457 నను, విక్రమశకము క్రీ. పూ. 57 నను, శాలివాహనశకము క్రీ. శ. 78 ప్రారంభింపబడినట్లు చరిత్ర. కాన నీ గణనము ననుసరించి యీ గాధ సత్యమైనచో, ననగా జంద్రశర్మయే గోవిందుడైనచో, ద్వారకా సంప్ర

మార్గమును ననుసరించి శంకరుడు గోవిందుని దగ్గర యుధిష్ఠరశక 2640 ఆనగా క్రీ. పూ. 498 వ సంవత్సరమున తన ఏడవ ఏటనే సన్న్యసించి నట్లు తెలియుచున్నది.

గోవిందుని యీ చరిత్రయేగాక మరియొక విచిత్ర గాథయు గలదు. పూర్వాశ్రమమున జంద్రశర్మ యనబడు నీతడు గౌడపాదునివద్ద వ్యాకరణ శాస్త్రములు నభ్యసించి, తర్వాత నాలుగు వర్ణములలో నలుగురు కన్యల వివాహమాడి వారినలన క్రమముగ వరరుచి, విక్రమాదిత్య భట్టి, భర్తృహరుల గాంచెనని యు నొకగాథ. అందు వరరుచి. పాణినికి సహాధ్యాయుడై ప్రఖ్యాతి నొందిన వ్యాకరణవేత్త యయినట్లును, విక్రమార్కుడయిని చక్రవర్తిగా ప్రఖ్యాతి నొందినట్లును, భట్టి మహాకవియై విక్రమార్కు ఆస్థానమున జెల్వొందినట్లును, భర్తృహరియు 'వాక్యపది' మొదలగు వ్యాకరణ గ్రంథములను, శతకములను నృజించి ప్రఖ్యాత కవిగను, విద్వాంసుడైన తగను. చూపొందినట్లు ఈ గాథమూలమున దెలియుచున్నది 60 ఈ విషయమును భాష్యాచార్యులు ప్రస్తావించి The tradition that Govindabhatta was the father of Vikramaditya does not rest on any evidence 61 గోవిందుడు విక్రమాదిత్యుని తనయుడను సాంప్రదాయకమైన వాడుక ప్రమాణబద్ధము గాదని, భట్టి, భర్తృహరులు సోదరులు కాకుండుటయేగాక వారు, వారి రచన ప్రమాణముల ననుసరించి చూచినచో వివిధ కాలములకు జెందినవారనియు వక్కా-

---

60. శ్రీ శ్రేష్ఠుహరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము అ. పు. 4.

61. Pandit N. Bhashyacharya ; The Age of Sankaracharya, p 28.

ణించెను. ఆ గోవిందభట్టు సన్న్యసించి, గోవిందయోగి అయినట్లును అగోచరమనియు నతని వాదము. ఈ చారిత్రము రామభద్రదీక్షితకృత పతంజలి చరిత్రలోగూడ గలదు. పతంజలి శాపత ప్తుడైవ గౌడపాదుడు బ్రహ్మరక్షస్సుగ మారి, సమర్థునికి దన వ్యాకరణ భాష్యమును బోధించిన పిమ్మటనే శాపవిమోచనమని గురువైన పతంజలి ఆదేశముగుటచే ఉత్తర దేశముల గ్రుమ్మరుచు జంద్రశర్మను గాంచి, అతనికి బోధించి శాపవిమో చనము నొందెననియు నా చారిత్రములో నభివర్ణితము. అట్లు గౌడుని వద్ద అధ్యయనము గావించినపిమ్మట చంద్రశర్మ నలుగు భార్యల స్వీకరించుట యు క్తిబాహ్యముగ నున్నది. అంత మరల విరక్తుడై బదరికాశ్రమమున గల గౌడు నాశ్రయించి, అతడు సన్న్యసించినట్లు చెప్పబడినను పతంజలి చరితలో బ్రహ్మరక్షస్సు చంద్రశర్మకుపదేశించిన వెనువెంటనే స్వర్గమును బొందినట్లుండుటచే మరల గోవిందుడు గౌడునెట్లు ఆశ్రయించెనను సందేహము గలుగక మానదు.[62] అందుచే ఆ బ్రహ్మరక్షస్సు గౌడపాదుడు గాదను సంశయముగూడ గలదు. కాన నీ గాథ హాస్యాస్పదమని గొందరి భావము.

పై గాథల ననుసరించి చంద్రశర్మ గోవిందపాదుడై, నర్మదా నదీ తీరమున అమరేశ్వరమున శిష్యులకు బోధించుచుండి, నర్మదా ద్వీపమైన మాంధాతద్వీపమున క్రీ. పూ. 494 లోసిద్ధిపొంద, నట గోవిందాచార్యుని పుత్రుడైన విక్రమాదిత్యుడు ఓంకారనాథ దేవాలయమును నిర్మించి ప్రతిష్ఠించెననియు తెలియుచున్నది.[63] శ్రీహర్ష విక్రమాదిత్యుడు ఉజ్జయినీ

62. MSS. of S.M.

63. శ్రీ శ్లేష్మలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. ఆ. పు. 6.

చక్రవర్తియయి, శకుల నోడించి. క్రీ. పూ. 457 లో నొక శకమును ప్రారంభింప, గుప్తవంశ చక్రవర్తియయిన జంద్రగుప్తుడుకూడ విక్రమాదిత్య బిరుదమును గలిగియుండి, పారశీకుల బార్‌ద్రోలి క్రీ. పూ. 270లో మగధాధిపతిగ నుండెను. మరల మాళవ దేశాధిపతియైన విక్రమాదిత్యుడు క్రీ. పూ. 57 వ సంవత్సరమున పట్టాభిషక్తుడై నూత్నశకము నారంభించి యుండెను. ఈ కీతీగ ముప్పురు విక్రమాదిత్య నామధారులుండుటచే జరిత్ర కారులకు గొప్ప క్లిష్టత్వమేర్పడి యున్నది. ఇదమిత్థమను నిశ్చయమునకు రా గష్టమేర్పడుచున్నది. అందుచే జంద్రశర్మయే గోవిందుడనుటకు బలీయమైన ప్రమాణమభావమేమో యని తోచుచున్నది. ఆయిన నీ గోవిందపాదుడెవడు ? ఇంకను అనిర్ణీత విషయమేనా ? ఇతనికి గోవింద భట్టు అను నామముండుడచే నది పూర్వాశ్రమ నామమైయుండి, ఆశ్రమ స్వీకరణాంతరము భగవత్పాద శబ్దముతో గోవింద భగవత్పాదాచార్యుడై యుండునేమో ? పూర్వాశ్రమమున శంకరనామము గలవాడు తురీ యాశ్ర మమున శంకరభగత్పాదులై యుండుట విదితమేగదా!

ఇంతవరకు శంకరజీవితమున సంబంధించియున్న కొందరు వ్యక్తుల జీవిత కాలముల జూచియున్నారము గోవిందుడే చంద్రశర్మ ఆయియుండినచో శంకర జననకాలము పూర్వమువలెనే క్రీ. పూ. 500 ప్రాంతములకు బోవుననుటకు సందియములేదు. అట్లు కాదేని గోవిందుని ద్వార శంకర కాలనిర్ణయముగాక శంకరువలన నతని కాల నిర్ణయమేర్పడుటమే జరుగును.

ఇంతవరకు జరిగిన మీమాంస శంకర జీవితసంబంధ వ్యక్తులగూర్చి వారి కాలములద్వార శంకర కాలనిర్ణయము. ప్రస్తుతము శంకరకృత

గ్రంథముల బ్రస్తానింపబడిన కాలనిర్ణయావకాశము నొసంగు విషయముల బరిశీలించెదము గాక!

సుధన్వప్రభువును గూర్చి మఠామ్నాయాది గ్రంథములలో శంకరుడు ప్రస్తావించినట్లును, అతడు ద్వారకా దేశాధిపతియై క్రీ.పూ. ఐదవ శతాబ్దిలో నున్నట్లును పూర్వము గాంచియున్నారము అటులే 'న హి వంధ్యాపుత్రో రాజా బభూవప్రాక్పూర్ణవర్మణోఽభిషేకాదిత్యేవం' (బ.సూ.భా.2-1-8) పూర్ణవర్మ పట్టాభిషిక్తుడు కాకబూర్వము వంధ్యాపుత్రుడు రాజు కాడు. 'సర్వగుణసంపన్నే పూర్ణవర్మణి రాజన్య సతతోతద్వత్' (ఛాం భా.3.19.1) సర్వగుణసంపన్నువైన పూర్ణవర్మ లేనిచో నతని రాట్యమే లేనట్లుగునను చందము అనియు పూర్ణవర్మ నామము ప్రస్తావింపబడియున్నది. అందుచే శంకరుడు ఆ ప్రభువుకాలమువాడను వాదము గలదు. ఈ పూర్ణవర్మ నామమును భాష్యగ్రంథముల బ్రధమతః గుర్తించిన తెలాంగు పండితుడు శంకరుడు పూర్ణవర్మ పట్టాభిషేకమును సూచించెనుగాన నతడాకాలము వాడై యుండునని యూహించుచు పట్టాభిషేకమునుగూడ శంకరుడు తిలకించి యుండు ననియు భావించి, రాజవంశావళుల బరిశీలించి ఇరువురు పూర్ణవర్మల గాంచెను. అందు ఒకడు జావా ద్వీపమును బాలించియున్న యతడు. అతడు భారతమునకు జెందినవాడు కాకుండుటచే, శంకరుడాతని విషయమిందు బ్రస్తావించుట అహేతుకము. ఇక ద్వితీయుడో, హియాంగ్ సాంగ్ అను చైనా పండితునిచే వాకొనబడియుండుటచే షుమారు క్రీ.త. 540 ప్రాంతమువాడగుటచే శంకరుడును అదేకాలమువాడై యుండునని తెలాంగు భావించియుండెను.[64] శశాంకుడను రాజు, బౌద్ధులకు ప్రాణ

64. Dr. C.T. Telang : Sankaracharya.

ప్రచమైన బోధివృక్షమును నరికివేయ, అశోకవంశమునకు కడపటివాడైన యీ పూర్ణవర్మ చింతించి, దానిని 1000 ఆవుల పాలతో నభిషేకించి, చిగిరింపచేసి, దాని రక్షణార్థమై చుట్టును 24 అడుగులఎత్తు గోడను నిర్మించినట్లును, అది హియాంగ్‌సాంగ్ నాటికి 4 అడుగులు జీర్ణించి నట్లును, హియాంగ్‌సాంగ్ గాథ. అందుచే పూర్ణవర్మ హియాంగ్‌సాంగ్ లకు మధ్య కాలవ్యవధి ఎక్కువగనే యుండును గాస శంకరుడు అనాటి వాడు అనగా క్రీ.త. 590 ప్రాంతమువాడు కాజాలడని భాష్యాచార్యులు పక్కాణించెను 65

మరియు పూర్ణవర్మ నామముతో రాజవర్మ నామము గూడ భాష్యమున స్మరింపబడియుండుటచే నా రాజు ఏవరో గ్రహింపవలసియున్నది. దాని ఆప్పుడట్టి రాజెవ్వరును ఆగోచరము. అంతియగాక 'పూర్ణవర్మ' శబ్దమునువలె వసుమిత్ర, దేవదత్త, యజ్ఞదత్త, విష్ణుమిత్ర శబ్దముల 'నహి వసుమిత్రో వంధ్యా పుత్రవదవభాసత ఇతి కశ్చి దాచక్షత' (బ్ర. సు. భా. 2.2.28) వసుమిత్రుడు వంధ్యాపుత్రునివరె భాసిల్లుచున్నాడని ఎవ్వడు చెప్పుడుగదా ! దేవదత్త యజ్ఞదత్తౌ మందప్రజ్ఞౌ విష్ణుమిత్రస్తు మహిప్రజ్ఞః' (బ్ర.సూ.భా.3.4.20.) దేవదత్త యజ్ఞ దత్తులు మందప్రజ్ఞులును, విష్ణుమిత్రుడు మహాప్రజ్ఞుడునను వ్యవహారము యుక్తము. గాని దేవదత్త యజ్ఞదత్తులు మందప్రజ్ఞులు, వీరిలో నొకడు మహాప్రజ్ఞుడు ననువ్యవహారము యుక్తము కాదుగదా అని భావివివరణ సంబంధమున శంకరుడు ఈ శబ్దముల నుపయోగించియున్నాడు. ఈ నామములు సాక్షాత్తు వ్యక్తుల నామములు గాక ఉదాహరణమునిమిత్తమై యుపయోగింపబడు

65. Pandit N. Bhashyacharya: The Age of Sankaracharya p 38.

సర్వనామములై యుండుట ప్రత్యక్షము. అట్లే పూర్వోక్త పూర్ణవర్మ, రాజవర్మ నామములు సందర్భోచితముగ నుపయుక్తమయిన పదజాలమే గాని వానికి ఎట్టి వ్యక్తితో సంబంధముండవలసిన అవసరములేదని దోచుట సహజము.

అదేవిధముగ 'న హి దేవదత్తః ఘ్నుఘ్నే సన్నిధీయ మాన స్తదహరేవ పాటలీపుత్రే సన్నిధీయతే' (బ్ర.సూ.భా.2.1.18) ఘ్నుఘ్నమున సన్నిధీయమానుడగు దేవదత్తుడు ఆ కాలముననే పాటలీపుత్రమున సన్నిధీయమానుడు గాడుగదా అనువాక్యమున ఘ్నుఘ్న గ్రామ, పాటలీపుత్రము లుదాహరింపబడియున్నవి. అందుచే శంకరుడాస్థలములుండిన కాలములో నుండియుండునని తోచును. కాని పాటలీపుత్రము హిందూదేశమున కెల్ల ముఖ్య నగరముగనుండి, పతంజలి మొదలైనవారిచే సంస్తుతింపబడినది. క్రీ.త. 750 వ సంవత్సరమున నది గంగచే ముంపబడినది. ప్రస్తుత పాట్నానగరము క్రీ.త. 1541 లో నుద్ధరింపబడినట్లు ఆధునిక చరిత్రము. అటులే ఘ్నుఘ్న నగరము ధానేశ్వరముదగ్గర యమునచెంతనే యుండి నట్లు, నేడచి సుఘ్ న అనబడుననియు చరిత్రకారుల కథనము. ఈ రెండు పట్టణములుచ్ఛ్రస్థానములనుండి శంకరుచే బహిష్కరింపబడి యుండెను. గ్రంథముల నుదాహరించియున్నంతమాత్రమున గ్రంథకర్త ఆనాటి వాడనుట అనుచితము. అంతియగాక నా నగరద్వయము నశింపక పూర్వ మనుటచే నా కాలనిర్ణయము క్రీస్తు తర్వాతనే యని నిర్ధారింప నవసరము గానరాదు. అవి క్రీ పూర్వమే మహోన్నతపదమున నుండియుండనగును

గదా ! అందుచే నీ పట్టణనామ ప్రస్తావన మాత్రమున శంకరు కాల నిర్ణయము కానేరదనియే తాత్పర్యము.66

ఈ రీతి శంకర గ్రంథస్థమైన వ్యక్తుల పట్టణముల నామముల వ్యాకమునకైనను శంకరు కాలనిర్ణయసాధ్యమనియే సృష్టమగుచున్నది. అందుచే బూర్వోక్త చందము శంకరవిజయాది చారిత్రక గ్రంథముల ననుసరించిగాని, శంకరకృత గ్రంథముల విచారించిగాని, శంకరు కాలము కష్ట సాధ్యమగుచున్నదనుట సునిదితము. అయినను యీ యూహాగానము లన్నింటికంటె శంకర స్థాపిత మఠసంప్రదాయములన్నియు నేకోన్ముఖముగ క్రీస్తుకు బూర్వకాలమునే సూచించుచుండుటచే, సుధన్వ, కుమారిలాది వ్యక్తుల కాలముగూడ క్రీస్తుకు బూర్వత్వమునే అనుసరించుచుండుటచే, శంకరుడు క్రీ.పూ 600 ప్రాంతముల వాడనియే దోచును. అదియు క్రీ.పూ. 509 అనియే తీర్మానించుట ఉచితమనియు విదితము.

ఆధునిక పండితాభిప్రాయములు

పై విషయముల సాకల్య పరీక్ష గావించిన కుంభకోణ కళాశాలలో సుపన్యాసకుడైన ఎన్ కె. వేంకటేశ్వరయ్యర్ తన 'శ్రీ శంకరాచార్య-వారి కామకోటిపీఠము' అను గ్రంథమున,67 టి.యస్. నారాయణ

66. శ్రీ కోట వెంకటాచలం : కలి శక విజ్ఞానము, భా. 3. పు. 53.

67. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య: జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ, 2. పు. 9.

అయ్యర్ తన The Age of Sankara 'శంకరకాలము' అను గ్రంథమునను,[67] కోట వెంకటాచలం తన 'కలిశక విజ్ఞానము'నను శ్రీ శంకరుడు క్రీ.పూ. 509 వ సంవత్సరముననే జనించినట్లు నిశ్చయించిరి.[67] అటులే రాజవైద్య జి. కె. శాస్త్రి తన భగవద్గీతలో శంకరుడు 2500 వత్సరము ఆకు పూర్వమని చెల్పియున్నాడు.[68]

గౌతమబుద్ధుడు అయిదవ శతాబ్దమున ఏసుకు పూర్వమున్నట్లు తలంచి, బుద్ధ నిర్యాణానంతరము 80 వత్సరములకు శంకరుడుద్భవించినట్లు అనిబిసెంట్ వ్రాసినట్లు తెలాంగు తెలిపియున్నాడు.[69] అనగా బుద్ధ శంకరులొకే శతాబ్దమునకు జెందినవారగుచు, ఇరువురును క్రీ.పూ. 500 ప్రాంతమువారే యని ఆమె తీర్మానము. ని బుద్ధకాల నిర్ణయము ఇంకను అస్థిరమే. క్రిస్తుకు పూర్వము 1887 వ సంవత్సరము అతడు జనించి, 1807లో నిర్యాణమునొందినట్లు గొందరు గట్టిగా వాదించుచున్నారు.[70] కాన బుద్ధునితో శంకరుకాలమును ముడివెట్టి తీర్మానించుటయు క్రమాద భూయిష్ఠమగనే యున్నది

వ్యాస, శుక, గౌడ, గోవింద, శంకర రూపముగా గురు పరంపర యగుటచే బాదరాయణుడు గౌడపాదునకు పరాత్పర గురువగుచున్నాడు. పతంజలి సూత్రములకు వ్యాసభాష్య ముండుటచే నతడు పతంజలి అనం

---

59. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. అ,పు.81

68. Rajavaidya G.K. Shastri · Sri Bhagavadgita, p 16.

69. Dr. Annie Besant : Sankaracharya of S.S.S. Sastry, Note

70. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య, చరిత్రము, అ.2పు. 9.

తరమనియు, బతంజలి క్రీ.పూ. 100 లకు జెందినవాడనియు, కాన నతని నుండి అయిదవవాడైన శంకరుడు గ్రీ.త మొదటి శతాబ్దమునకు జెంది యుండుననియు దలంచి, గ్రీ.త. 700 సంవత్సరము దోషభూయిష్ఠమనియు ఆచార్య వి.బి. Athavale అథవేలు భావించెను.[71] ఈ నిర్ణయము షిమోగలోని శంకరపీఠ సంప్రదాయానుసారమనియు, నందుశంకరుడు విక్రమ శకము 107 వ సంవత్సరమున సిద్ధిపొందెననియు, నందుచే నది క్రీ.త. 50 అగునని అతని వాదము.[71] కామకోటిపీఠమున 67 గురు ద్వారకా పీఠమునకు 72గురు గురుపరంపరలో గోచరించుటచే గ్రీ త.1911 నుండి గణించినచో దరమునకు 25 సంవత్సరములవంతున సుమారు 1850 వత్సరములు లెక్కకు వచ్చుటచే శంకరనిర్యాణము గ్రీ.త, ప్రథమ శతాబ్దమగుచున్నదనియు నతని నమ్మకము.[71] కాని యీ నిర్ణయపద్ధతి ఆదినుండి దోష సహితముగనే యున్నది. ప్రథమతః వ్యాస, గౌడపాద సంబంధము అంత సన్నిహితము కాదు. బాదరాయణవ్యాసుడు, పతంజలి యోగభాష్యకర్తయు నొకరనుటకు అవకాశము అభావము. అందుచే సూత్రకర్త అయిన బాదరాయణ వ్యాసుడు కలియుగ ప్రారంభమున నున్నవాడని నిర్ణయము గాన నతడు క్రీ.పూ. 3102 లకు బూర్వుడైయున్నాడు. అతనికి గౌడపాదునకు చాలదూరము. కాన బాదరాయణు ననుసరించి 5 తరములు లెక్కించు శంకర కాలనిర్ణయము చాల ఆహేతుకము. అంతియగాక పూర్వము మనము చూచినట్లు కామకోటిపీఠ సంప్రదాయము క్రీ.పూ. 509 అనియు దీర్మానించియుండ నిక అసంపూర్ణములైన పరంపరల ననుసరించి లెక్కించుట అసమంజసము. కాన శంకరుడు గ్రీ త. ఒకటవ శతాబ్దమువాడు కానేరడు.

---

71. Prof. V.B.Athavale : Prabuddha Bharata, 1957 p. 296

శంకరుడు తన 'తత్త్వవార్తిక' ములో 'కాళిదాసు'ను స్మరించి యుండుటచే కాళిదాసు తర్వాతనే శంకరుడు జనించె ననబడును. కాని కాళిదాసు విక్రమాదిత్యుని ఆస్థానములో అష్టదిగ్గజములలో నొకడగుటచే నే విక్రముని ఆస్థానమున అను సంశయము సహజముగనే యేర్పడును. విక్రములనేకులుగదా : విక్రమాదిత్య శకము అనునది క్రీ.పూ. 56 న గలదుగాన శంకరుడు అంతకు పూర్వముండెననుట జెల్లదను Fergusson ఫెర్గూసన్ వాక్యమును ఆధారముగ గైకొని శంకరుడు క్రీ.పూ. 48 అని నమ్మితించుచు, Charless Johnston F.T.S. చార్లెసు జాన్‌స్టన్ భావించెను. కాని అదియు నహేతుకముగనే తోచును. విక్రమాదిత్యులను కాళిదాసులు ఒకరుగా నుండకుండుటయే కారణము.

'కేరళోత్పత్తి' అను గ్రంథము శంకరుని క్రీ.శ. 400 వత్సరముల నున్నవాడుగను, కేరళమున రాజుగనుండి ఇస్లాము మతమును స్వీకరించి మక్కాలో మరణించిన చారుపెరుమాళ్ కాలమునాటివాడనియు, శంకరుడు 38 వత్సరములు జీవించినట్లును వచించినది.[72] కాని దీని దోషయుక్తముగ భాష్యాచార్యులు ద్రోసిపుచ్చెను. 72 నాలుగు వర్ణముల శంకరుడు డెబ్బదిరెండుగ విభజించెననియు, కేరళదేశ చారిత్రమును శంకరుడు విరచించినట్లును యీ గ్రంథము వ్రాసియున్నది. కాని చారుపెరుమాళ్ యొక్క మక్కాగోరిపై క్రీ.శ. 838 అని లిఖింపబడియుండుటచే నీ కథనము విశ్వసనీయముకాదు. ఈ గ్రంథము అభూతకల్పనాయుక్తమని పండితాభిప్రాయము.

---

72. Pandit N. Bhashyacharya: The Age of Sankaracharya, p 3-9

ఎన్ భాష్యాచార్యులు విశిష్టాద్వైతావలంబకుడై యున్నను, ప్రజ్ఞాపై విషయముల గూలంకషముగ బరిశీలించి, పాశ్చాత్త్య నిర్ణయములు అసత్యములని విశ్వసించి, విచారించి క్రీ.శ. నాల్గవ శతాబ్ది మధ్యమునుండి ఆరవ శతాబ్దము ఆఖరవరకుగల నీ మధ్యకాలమున శంకరుం డుండియుండుననియు, నందుచే క్రీ.శ. అయిదవ శతాబ్దములో నుండి యుండెననియు నిర్ధారించెను.[73] కాని ఇదమిత్థమని అతడు తీర్మానింప లేక పోవ్ బయేగాక, సాంప్రదాయిక కాలముల ద్రోసిపుచ్చుటకు గారణముల నాతడు జూపలేదు పరంపరలు లోపభూయిష్టముగనున్నను, శంకరమతము లన్నియు నేకోన్ముఖముగ క్రీ. పూర్వకాలమునే శంకరుకాలముగ జూపు చుండ దానిని గాదనుటకు బలిలకారణము గానుపింపదు.

పూర్వము మీమాంసింపబడిన పూర్ణవర్మ ప్రస్తావన నాధారముగ గొని, క్రీ.శ. ఆరవ శతాబ్దాంతమున శంకరు డుండునని కాశీనాథ త్ర్యంబక తెలాంగు ఊహించెను.[74] ఆ పూర్ణవర్మ చారిత్రక పురుషుడు కానేరడని పూర్వము చూచియున్నాము. కాని అట్టి అవిస్పష్ట ఆధారములపై నాధారపడి కాలనిర్ణయము గావించుట అనుచితము.

తారానాథుడు రచించిన బౌద్ధచరిత్రమును ఆధారముగ గైకొని, Dr. Fleet డాక్టరు ఫ్లీట్ క్రీ. శ. 7 వ శతాబ్దమున శంకరుడుండెనని వాకొనెను. ఈ కాలమునే డాక్టరు Burnel బర్నెల్ కూడ సమర్థించెను. కాని యీ గ్రంథము అనేక లోపములు గలదగుటచే నప్రమాణమని భాష్యాచార్యులు త్రోసిపుచ్చెను.[75]

---

73. Pandit N. Bhashyacharya: The Age of Sankaracharya, p 3

74. C. N. Krishnaswami Aiyar: The three great Acharya, p 13.

75. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.2వ. 11

పైజూచిన కల్లోలిత మీమాంసలో it is safest to assume that Sankara flourished some time between the middle of the 7th and the first quarter of the 9th century.[76] క్రీ త. ఏడవశతాబ్ద మధ్యమునుండి 9 వ శతాబ్దము ప్రారంభముమధ్యలో శంకరుడుండునట్లు నమ్మతించుట క్షేమమనియు, క్రీ. త. 788–820 వరకు గల కాలమును గాదనుటకు బలబలకారణములు -గానరావనియు, సూర్యనారాయణశాస్త్రి వ్రాసెను. ఈ కాలమును Teile పైలి పండితుడు ప్రతిపాదింప, Pathak ఫతక్ పండితుడు బలపరచెనెనియు నతడు వాకొనెను. అనగా Itsing టిసింగ్ సూచించిన భర్తృహరి కాలమునకును అనగా క్రీ. త. 600–650, వాచస్పతిమిశ్రుని కాలమునకును అనగా క్రీ.త. 841 మధ్యలో శంకరకాలమని నమ్మకమును వ్యక్తపరచెను.[77] ఎక్కువ విచారణము ననుసరింపకయే ఎ. బి. కీత్[78], ఏ. ఏ. మాక్డోనెల్[79], ఆచార్య ఎర్నెస్టు హార్విట్జ్,[80] కె. బి. పథక్[81] ఆచార్య ఎఫ్. మాక్సు ముల్లరు[82] ఆచార్య వెబ్బర్,[83] ఆచార్య విల్సన్,[83] సురేంద్రనాథ దాసు

---

76. Prof. S.S. Suryanarayana Sastry : Sankaracharya, p 9.
77. Prof.S.S. SuryanarayanaSastry : Sankaracharya, p6
78. Dr. A.B.Keith: A History of Sanskrit Literature,p476.
79. Dr.A.A Macdonell:The History of Sanskrit Literature p 402.
80. Prof. Earnest P. Horrwitz;Budhists in Disguise, V.K. 1932.
81. K.B. Pathak : The Antiquity.
82. Prof.F. Max Muller: India, What It Can Teach Us, p 360.
83. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము ఆ. 2, పు. 11

గుప్త[84] నాగపూడి కుప్పుస్వామి అయ్యా,[85] భండార్కర్[86] మొదలగు వంటివారు అందరు యీ కాలమునే సమర్థించిరి. వీరందరికి బెల్గాంలో గోవిందభట్ట ఎల్లేకరు అను వతని దగ్గర దొరికిన మూడు పుటల ప్రాత ప్రతిగ్రంథము. శంకరుడు కలి 3887లో అనగా క్రీ. శ. 788 లో జనించి కలి 3921 అనగా క్రీ. శ. 820లో సిద్ధిపొందినట్లు గోచరించుట ప్రబల కారణమై యున్నది. కాని ఆ కాలము, కామకోటి శంకరాచార్యుల కాలము అని పూర్వమే చూచియున్నారము. కావున కృష్ణస్వామి అయ్యరు యీ విషయ సమీక్ష గావించుచు, శంకరుడు ఆరవ శతాబ్దము వాడని గొందరు క్రీ. శ. 788 వాడని గొందరు భావించుచువ్వారు గాని, It need hardly be observed that nothing conclusive has been arrived at by either party, nor is it likely to be until better data becomes available.[87] ఈ యిరు పక్షములలో నెవ్వరును ఒక నిర్ధారణమునకు రాలేదని స్పష్టము. ఈ కాలముకంటె మరియొక సముచిత కాలము నిర్ణయింపబడువరకు యీ కాల నిర్ణయము అనిర్ధారితమే అని వక్కాణించియున్నాడు.

---

84. Prof. Surendranath Das Gupta : A History of Indian Phylosophy, Vol, 1 p 431.

85. మహామహోపాధ్యాయ శ్రీ నాగపూడి కుప్పుస్వామి శాస్త్రి : శంకరాచార్య చరిత్ర.

86. Prof. Surendranath Das Gupta : A History of Indian Philosophy, Vol 1 p 423.

87. C.N. Krishnaswami Aiyar: The Three Great Acharyas, p 12.

శంకరులు ఒక్కరుగాక అయిదుగురు గలరనియు, నందు ప్రథము డాదిశంకరుడు కాలటి గ్రామమందు జనించి. కాలాంతరమున భాష్యముల రచించెననియు. ద్వితీయుడు కామకోటిపీఠము నలంకరించిన ఏడవ ఆచార్యుడైన కృపాశంకరుడనియు; నితడే షణ్మతాచార్యుడై ఆ యా మతముల నుద్ధరించుటయేగాక శృంగేరి శిథిలావస్థలోనుండ దాని నుద్ధరింప తన శిష్యుడైన విశ్వరూపాచార్యుని నియోగించెననియు, (ననగా వీరి దృష్టిలో విశ్వరూపుడు సురేశ్వరుడు కాదని భావము) అంత దృతీయ శంకరుడు కేరళరాజగు కులశేఖరుని ఆశీర్వదించిన కామకోటిపీఠమునకు 14 వ అచార్యుడైన ఉజ్వల శంకరాచార్యుడనియు అటులే నాల్గవవాడు కామకోటిపీఠమునకు 18 వ ఆచార్యుడైన మూకకవి అని ప్రఖ్యాతి నొందిన మూక శంకరేంద్రసరస్వతి అనియు, నిక దవవాడు కామకోటి పీఠమును 31 వ ఆచార్యుడుగ నధిష్టించిన అభినవశంకరాచార్యుడనియు Sri Sankaracha·ya and His successors at Kanchi 'శ్రీ శంకరాచార్యులు, కంచిలో వారి అనుచరులు' అను గ్రంథమున బేర్కొనిరి.[88] ఈ అయిదవ శంకరుడే క్రీ. శ. 788 లో చిదంబర క్షేత్రమున, తండ్రి విశ్వజిత్తు మరణించిన తర్వాత విశిష్టాగర్భమున, గజగర్భ ముద్వార జనించినవాడని యితని వాదము. కాశ్మీరములో సర్వజ్ఞపీఠము నలంకరించి, హిమాలయముల దత్తగుహలో నదృశ్యమైనదిగూడ నీ శంకరుడే అని యితని నమ్మకము. కాని యీ వాదము ఎంతవరకు సముచితమో విచారణీయము. ఆదిశంకరుడే షణ్మత ప్రఖ్యాతిస్థాపకుడని అతడే సర్వజ్ఞపీఠము నధిష్ఠించినట్లు సంప్రదాయనుడి.

88. MSS. of S.M.

కాని క్రీ.శ. 788లో జనించిన శంకరుడు సుప్రసిద్ధుడై యుండుటయు, కాలాంతరమున, ననగా నీ శంకరవిజయ గ్రంథములుగాని, వెల్లా ములో లభించిన 24 పంక్తుల వ్రాత గ్రంథముగాని 13 వ 14 వ శతాబ్ది ములలో వి ర చి త ము లగుటచే, క్రీస్తుపూర్వ శంకర జీ వి త వి శే ష ము ల క్రీస్తు అనంతర శంకర జీ వి త ము న కు అన్యోన్య మేళనమేర్పడి, నాటి దేశమునగల వాడుక గాథలజేర్చి. రచయితలు వ్రాయు టచే నింత సంక్షోభము శంకర భగవత్పాదుల జీవితములో నేర్పడియున్నది. శంకర పీఠాధిపతులందరును ప్రత్యేక నామముల గలిగియున్నను, శంకరా చార్య బిరుదమును గలిగియుండుటయు నీ కలవరమునకు ముఖ్య కారణ ముగ గానుపించుచున్నది. ఈ సుప్రఖ్యాతులైన యీ యిరువురిలో నెవ రెవరే కార్యముల గావించినదియు దీర్మానింప గష్టసాధ్యము. ప్రథముడు ఉపన్యాసకుడు, వాదిమాత్రమై అద్వైతమును స్థాపింప, ద్వితీయుడు, భాష్యాది గ్రంథ రచనము గావించి, అందు సుస్థిరత్వము నేర్పరచినట్లు అవిబిపెంటు, కెడ్‌బీటరులు అభిప్రాయపడియున్నారు.[89] ఏదెట్లున్నను ఆదిశంకరుడు క్రీస్తుకు పూర్వము 509నంవత్సరముననే కాలటి గ్రామమున నియోగుల ఆర్యాంబలకు జనించి, దేశపర్యటనము గావించి, కర్మ బౌద్ధాది వాదుల జయించి, రాజుల ప్రాపకమున అద్వైత సిద్ధాంతస్థాపనము గావించి, 32 వ ఏటనే సిద్ధిపొందిన, చరితార్థతను బొందెనని దీర్మానించు టయే యుచితము. ఆ మహనీయుని జీవితగాథ నిక సూక్ష్మముగ జూచి ఆనందించెదముగాక :

---

89. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. ఆ.2 పు.12

శ్రీ శంకర జీవిత చరిత

జన్మభూమి

శ్రుతి స్మృతిపురాణానామాలయం కరుణాలయం ।
నమామి భగవత్పాదం శంకరం లోకశంకరం ॥

శ్రుతి స్మృతి పురాణాది శాస్త్రములకు నిలయమైన వాడును, కరుణాన్వితుడును, లోకమునకు సుఖప్రదాతయు నైన శంకర భగవత్పాదాచార్యులకు నమస్కరించుచున్నాడను

'యైరిమే గురుభిః పూర్వం పదవాక్య ప్రమాణతః। వ్యాఖ్యాతాః సర్వవేదాంతాస్తాన్నిత్యం ప్రణతోస్మ్యహం॥' (తై. భా. 1.1) శాస్త్రవాక్యముల ప్రమాణమగ గైకొని, అనువగు తర్కములో సర్వ వేదాంతములకు పూర్వము వ్యాఖ్యానముల నిర్మించియుండిన గురు లోకమునకు నమస్కరించుచున్నాను అను చందము మానవబుద్ధి కతీత కాలమున జనించి, యావత్ప్రపంచమున అభ్యుదయ కారణమును, పశుత్వమునుండి పరిణమించి మానవత్వమునకును, మరల నందుండి దేవత్వమునకు నభివృద్ధి గాంచి, సర్వభౌతిక సృష్టికతీతమైన చిన్మయానందరూప 'అహం బ్రహ్మాస్మి' స్థితిలో సామాన్య మానవుడుగూడ సంస్థితుడై యుండుటకెల్ల నదుపాయ

ముల ప్రసాదించి, అనాదికాలమునుండి నేటివరకు నా యాధ్యాత్మిక ప్రవంతి నవిచ్ఛిన్నలీల బోషించుచున్న మన వేదాంతాంతర్గత ఉపనిషద్వాహిని నెంతని పొగడగలము ! భారతమాతృ అదృష్టమో అనునట్లు ఆ ఆధ్యాత్మిక వాహినితో దా నవినాభావ సంబంధమును బెంపొందించుకొని, నా నిత్య ప్రవంతిని తనయందే జనింపజేసి, అందే పోషించి, పెంచి, తన యుండే సుస్థితినుండజేసి, తన నుండియే నీ మానవాభ్యుదయకారక మహా వాహినుల ప్రవంచమంతటను మారుమూలలనుగూడ ప్రవహించుచందము ఆతి విశాల హృదయమైన ననాదికాలము నుండి నేటిదనుక వ్యవహరించు చున్న భారతమాతృ యదృష్టాతిశయము నెంతని స్తుతింపగలము ! అవును. శరీరాంతర్గతమైన రక్తప్రసరణ మూలకేంద్రకమైన హృదయము, నము గ్రశక్తిరోగ్యమునే కాంక్షించి ఎల్లెడల రక్తమును దంపుచుండును గాని ఆ జీవనాధారమైన రక్తమును దనయందే స్వార్థమున నుంచుకొనునా ? అట్లగుచో అది స్వాత్మహాని యగునుగదా ! అటులే మన భారతి, తన అపూర్వ అపార ప్రేమతత్వమున, దన ఉపని షదాధ్యాత్మిక సౌరభమును ప్రపంచమునందంతటను ప్రసరింపజేయుటయం దాశ్చర్యములేదు.

ఈ ఆధ్యాత్మిక సంస్కృతి సౌధమునకు పునాదియు, కుడ్యములును అలంకారములును అగు అద్వైతతత్త్వము 'యస్మాజ్జాతం జగత్సర్వం యస్మిన్నేవ ప్రలీయతే ! యేనేదం ధార్యతే చైవ తస్మై జ్ఞానాత్మనే నమః॥' (తై.భా.1.) ఏ జ్ఞానాత్మనుండి యీ సృష్టి ఆవిర్భవించి, ఎవని చే ధరింపబడి, మరల నెవనిలో లయింపబడుచున్నదో అనుకీతి ఆవిర్భావ స్థితి, తిరోభావములకాధారమైన, ఏ జ్ఞాన స్వరూపమైన పర బ్రహ్మము గదో, 'శ్రీ హరిం పరమానందమువదేష్టారమీశ్వరం ! వ్యాపకం సర్వ లోకానాం కారణం తం నమామ్యహం॥' (అపరోక్ష.1) జడాజడమైన

సమస్త ప్రపంచమునకు కారణుడు సర్వవ్యాపకుడైన ఈశ్వరుడు పరమానందస్వరూపుడు సర్వోపదేష్టయునైన శ్రీహరికి నమస్కరింపచున్నానని శంకరుడు అన్నటుల నీ ఆధ్యాత్మిక విద్యను ప్రపంచమున బోధించు ప్రథమ గురువై యొప్పుచున్నాడు. అందుచేతనే 'నారాయణం పద్మభవం వసిష్ఠం శక్తిం చ తత్పుత్ర పరాశరం చ। వ్యాసం శుకం గౌడపదం మహాంతం గోవింద యోగీంద్రిమధాస్య శిష్యం॥ శ్రీ శంకరాచార్య మధాస్య పద్మపాదంచ హస్తామలకంచ శిష్యం। తం తోటకం వార్తిక కారమన్యానస్మద్గురూ స్సంతత మానతోస్మి॥' అని నారాయణాది శంకర శిష్య పర్యంతమును అద్వైతవిద్యా గురుపరంపరగల ప్రఖ్యాతుల సాంప్రదాయికస్తుతి శ్లోకము బేర్కొనుచున్నది. అనగా 'సత్యయుగ సంబంధ్యాచార్యత్రయం బ్రహ్మ విష్ణు రుద్రాశ్చేతి। త్రేతాయుగ సంబంధ్యాచార్య త్రయం వశిష్ఠ శక్తి పరాశరశ్చేతి॥ ద్వాపర సంబంధ్యాచార్యో ద్వౌ వ్యాస శుక దేవౌ। కలియుగసంబంధ్యా చార్యత్రయం గౌడ గోవింద శంకరాచార్య శ్చేతి॥' (ద్వాదశ మహావాక్య సిద్ధాంత) అని వై కుంఠపురీ రచిత గ్రంథమున దెలుపబడినట్లు ప్రస్తుత గోచరమై-చతుర్యుగపర్యంత గురువుల ద్వార నీ అసాధారణ నిఃశ్రేయసకారక వాహిని ప్రవహించి మనకు లభ్యమానమగుచున్నది. అనగా నీ అద్వైతరస స్రోత అనాదికాలమునుండి అసంఖ్యాక గురువరంపర రూపమున ఆధునిక ప్రపంచమునకు లభించుట విస్పష్టము.

కాని ఆగణిత గురుముఖతః అరుదెంచిన నీ యమృత వాహిని యొక్కచో నాయా పాత్రతనుసరించి విజృంభించుచు, నాకాలమున బ్రస్ఫుట లీల, నానాటి ప్రపంచమున నొక పెనుపెల్లువవోలె ముంచి ఎత్తుచు, బ్రపం

చమున నొక స్పందనము గలుగజేసి నూత్న చైతన్యమును గలుగుజేయు చున్నది. అట్టి ప్రపంచశ్రేయోరూప చైతన్యము నావిర్భవింపచేసిన మహా ప్రజ్ఞాలు ప్రజ్ఞాశక్తులనుటతో లోకము తృప్తి గాంచక, 'శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణం। సూత్ర భాష్యకృతౌ వందే భగవంతౌ పునః పునః॥' శంకరుడైన శంకరాచార్యునకు, కేశవుడైన బాదరాయణ వ్యాసునకును,అనగా సూత్రకారి భాష్యకారులకు పునఃపునః నమస్కరించుచున్నాను అనురీతి నా మహాపురుషుల నవతారపురుషులుగ గుర్తించి వ్యవహరించుటయు సముచితమే యగును. 'యథాయథా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత! అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥....ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' (గీ.4.7,8) అని గదా గీతావాక్యము । అందుచే ఈ ప్రఖ్యాత మహాపురుషుడైన శంకరాచార్యుని విద్యాధినాథుడై వైరాగ్యాలంకృతరూపుడైన పరమశివునితో బోల్చి, అతడే ధరాతలంబును ధరింపజేయ మానవాకృతి దాల్చెనని జిజ్ఞాసులోకమతని స్తుతించి, ఉత్తేజమును పొందుచుండుట అత్యంత సముచితము. అట్టి మహాత్ముల గని The mother of Saints and Seers ఆత్మజ్ఞుల మాతృదేవిగ ప్రశస్తి గాంచినది భారతాంబ । అట్టి ధన్యకు సహస్రాధిక ప్రణామములు.

ఈ విధముగ ఆధ్యాత్మిక విద్యానుభవసంపదకు బుట్టినిల్లై, కల్పవృక్షమైన, భారతదేశమున గేరళాభిధానమైన ప్రాంతము దక్షిణాగ్రమున గలదు. ఇది సస్యశ్యామలమై, సంపద్విభూషితమై, రాజశేఖర నామక ప్రభువుచే సక్రమరీతి బాలింపబడుచునుండెను. అందు 'అగ్రహారః కాలట్యభిఖ్యోऽస్తి మహోమ్మనోజ్ఞః (మా. శం. వి. 3.2.3) మనోజ్ఞమైన కాలటి అను బ్రాహ్మణాగ్రహారము గలదు. 'దేశేస్మిన్ విలసతి కారటీతి

నామ్నా గ్రామః' (1-31) కారటి అని లక్ష్మణశాస్త్రి కృత గురువంశ కావ్యము దెలుపుచున్నది. చిద్వి లాస యతి కృత శంకరవిజయము కాలటిని కాలడి యని వాకొనినది. కాని యీ పదములన్నియు కాలటి శబ్దమునకు రూపాంతరములుగనే స్పష్టమగుచున్నవి: కాని ఆనందగిరికృతమైన శంకర విజయము ఒక్కటియే చిదంబరక్షేత్రమును వక్కాణించియున్నది. కేవలము వానస్థలముననే గాక పూర్వోక్త చందము యీ గ్రంథము శంకరు మాతాపితల విశిష్ట విశ్వజిత్తులనుగా జేసియున్నది. అయినను శంకరుడు చిదంబరమున జనించియుండుననియు, బిమ్మట కాలటికి కుటుంబము తరలిపోయియుండి, వానమేర్పరచుకొనియుండుననియు సీతానాథదత్తు మొదలగు పండితులు సమన్వయింప యత్నించిరి.[90] కాని చరిత్రాకథన విధానమున గూడ దెక్కు- వ్యత్యానములు పొడకట్టుచుండుటచే నా యోచన అసాధ్యమని దోచెడిని. అందుచే గేరళీయ కాలటి అగ్రహారమే శంకర జన్మస్థానముగ నిర్ధారింప సమంజసము.

వంశము

అందు విద్యాధిరాజు నా నొక విద్వద్వరేణ్యుడైన ద్విజోత్తముడుండ, నతనికి విద్యాపారంగతుడైన శివగురువను పుత్రుడుండెను. కాలాంతరమున అతనికి ఆర్యాంబ యను సుగుణవతినిచ్చి వివాహమొనరించిరి. ఈ కుటుంబము కేరళమున గల నంబూదిరి బ్రాహ్మణవంశస్థులని తెలి

90. శ్రీ పురాణవండ మల్లయ్యశాస్త్రి, ఆంధ్రసూత్ర భాష్యము, భా. 1, పు. 18.

[illegible]. తిరుచూరు ఆల్వే ప్రాంతమున నేటికిని ఆ వంశస్థులు కొందరు గలరు. అంతియగాక శంకరుడు బదరికాశ్రమమునగల శ్రీ నారాయణ దేవాలయమును పునరుద్ధరించి, అందు పూజాది కైంకర్య నిర్వహణము నకు గేరళమునుండి నంబూదిరి కుటుంబము వారినే నియోగించినట్లు చరిత్ర యగుటయు, నేటికిని అచ్చట నా వంశమువారే పూజయందుండు టయు యీ సమస్యను నిర్ణయించుచున్నది. బదరికాశ్రమాలయమును నిర్మించిన పిమ్మట తల్లియగు ఆర్యాంబనుండి సందేశమును గొనివచ్చిన తన బంధువైన అగ్నిశర్మ యను నతని ఆ యాలయమున శంకరుడు నియమించినట్లు చిత్సుఖాచార్యుని శంకరవిజయ కథనము. ఎట్లైనను అచట నంబూదిరీయులుండుట శంకర బ్రాహ్మణ శాఖాసంబంధమును దెలుపుచున్నదని దీర్మానము.

ఈ నంబూదిరీ బ్రాహ్మణులు ఆంధ్రబ్రాహ్మణులే యను నొక వాదము గలదు. ఆంధ్ర బ్రాహ్మణవంశ రాజులైన శాతవాహనులను రాజులలో కదంబవంశమునకు జెందిన మయూరవర్మ అను నాతడు కేరళదేశమును బాలించెను. అప్పుడు ఆ దేశమున బ్రాహ్మణులు లేకుండుటచే నా రాజు తన స్వస్థలమైన గోదావరి మండలమునగల సర్పవరము నా బడు అహి క్షేత్రమునుండి కొన్ని కుటుంబముల నటకు గొనిపోయెను. ఆ కుటుంబములకు జెందినవాడే శంకరుడు. ఈ విషయము అహిక్షేత్ర మహాత్మ్యమును వర్ణించు బ్రహ్మకైవర్త పురాణమునందే గాక, మద్రాసు దొరతనమువారిచే బ్రకటింపబడిన (Sects) తెగలు అను గ్రంథము 7 వ

భాగములో గలదు [92] ఆంధ్ర బ్రాహ్మణ కుటుంబముల మయూరవర్మ వెంట గొంపోయి యుండినట్లు దీన గలదు. అందుచేతనే నంబూదిరీల సంప్రదాయ కథలును మయూరవర్మవరకు జెప్పుచున్నవి. ఈ విషయమును పై గ్రంథములయొక్క 5వ భాగమున సుబ్రహ్మణ్య అయ్యరు గూడ యిట్లే వాకొనెను. 'కేరళోత్పత్తి' అను గ్రంథము గూడ నిదే నిషయమును దెలుపుచున్నది మయూరవర్మ క్రీ పూ. ఆరు ఆయిదు శతాబ్దములవాడగుట చేత, శంకరుడు క్రీ. పూ. 50 న జనించుటచే, బై విషయము నిస్సం దేహమనియే దోచెడివి. అట్లయినను, కేరళములో జిరకాలముండి ఆ దేశ గత ఆచారవ్యవహారముల గలిగి, బూర్తిగ ఆంధ్రత్వమును విస్మరించిన వారి నాంధ్రులని యసుకొనుట ప్రయోజన శూన్యము. ఆ విధముగ నేడును తమిళదేశమున కన్యాకుమారి వరకును, అటులే భారతమున అంగ, వంగ, కళింగ, కర్ణాటక, కాశ్మీర, ఘూర్జరాది యనేక రాష్ట్రీముల తెలుగు వారెందరు రు ; వల్లభ, నింబార్కులు ఆంధ్రులై యుడియు సింధు బొం బాయి రాష్ట్రీముల దమ మత ప్రచారము సాగించి, అందే పీఠము ల స్థాపించి, ఆంధ్రముతో సంబంధముల జాలవరకు ద్రుంచియుండలేదా ; వారిని ఆంధ్రులే యనకొని ఏమి ప్రయోజనము? అట్లు అయియున్నను, నాడుగాని వెనువెంటగాని శంకరు గ్రహించి, తత్సిద్ధాంతము ననునరించి ప్రశస్తి గాంచిన ఆంధ్రులొక్కరైనను గానరారు. విజయనగర సామ్రాజ్య మున విద్యారణ్యుల వరకు అనగా వేయివత్సరములు ఆ విషయమున

---

91. శ్రీ కోట వేంకటాచలం : కలిశక విజ్ఞానము, భా. 3. పు 56.

ఆంధ్రావని నిద్రించినదేమో అనిపించును. విద్యారణ్యుడుగూడ కర్ణాటకు డనువాదము గలదు. ఎట్లైనను శంకరాచార్యుని వంశము నంబూదిరి అనియు గేరళీయమనియే ప్రస్తుతమునకు దీర్మానము.

ఈ విషయమున మరియొక విచిత్రము గలదు. కేరళ కాలటియే శంకరు జన్మస్థానమని అధిక సంఖ్యాకులును, తమిళమునగల చిదంబరముని ఆనందగిరియు దెలుపుచుండ, శంకరుడు తన అనంఖ్యాక గ్రంథముల నెచ్చటనైన తన వుట్టుపూర్వోత్తరములగాని, దేశప్రస్తావనముగాని చివ రకు పట్టణముల ఉదాహరణములగాని చేసి యుండకుండుట విచారకరము. మీదు మిక్కిలి ఆతడు, ఉత్తరదేశమునగల పూర్ణవర్మ, సుధన్వ. రాజ వర్మ, దేవదత్త,యజ్ఞదత్త మొదలగు పురుషుల నామధేయములను,స్రుఘ్న పాటలీపుత్ర మొదలగు పట్టణ నామముల దెలిపియుండుట గొంత విచార ణీయము. గ్రంథరిచనమున నైన శంకరునికి దక్షిణాపథమునగల ప్రసిద్ధ నగరములుగాని ప్రభువులు గాని స్ఫురింపకుండుట శోచనీయము. అందుచే శంకరుడు దక్షిణ దేశస్థుడుకాడనియే కొందరు వాదింప నవకాశమొప్పు చున్నది. కాని చిన్నతనముననే తల్లి యాజ్ఞ గొని, నర్మదా తీరమునగల గోవిందునిజేరి, కాలమున నధిక భాగమును ఉత్తరదేశమునన్నే గడిపియుం డుటచే దక్షిణదేశ నామముల వ్రాయ శంకరునకు స్ఫురించియుండదని సమాధానము జెప్పికొనవచ్చును. కాని శృంగేరిని స్థాపించి, అంచు అధిక కాలము వాసముండి, కంచి కామాక్షిని యంత్ర బద్ధము గావించి, ఆమె అనుగ్రహము నార్జించి, అందును కొంత కాలముండిన, కొందరి వాదము ప్రకారము కాంచీపురమునన్నే నిర్యాణము నొందిన శంకరుడు, తన మాతృ భూమినేగాక దక్షిణాపథమునంతటి బూర్తిగ దన గ్రంథముల మరచి,

ప్రస్తావింపకుండుట విచిత్రము, విచారకరము. యతులకన్నియు నొక్కటియే యని సమర్థించుకొనినెంచినను, ఉత్తరదేశ నామములగూడ ప్రస్తావింపకుండ కేవలము యజ్ఞదత్త దేవదత్తాది నామములవోలె సామాన్య పదముల నన్వయించి యుండవలయును. అందుచే శంకర వంశనిర్ణయము సమస్యాపూరితముగనే యుండుట విచారకరము.

జననము

పూర్వవిషయము ననుసరించి, శివగురు దీక్షితునికి సంతానప్రాప్తి లేకపోవుటచే, నార్యాంబాసహితుడై వృషాచల క్షేత్రమునగల వృషభేశ్వరునిగూర్చి పుత్రార్థమై దారుణ తపస్సు గావించెను. ఆ యుగ్ర తపోఫలితముగ, బరమేశ్వరానుగ్రహ విశేషమున నార్యాంబకు బూర్వోక్త చందమున క్రీ. పూ. 509 అనగా నందన నామ సంవత్సర, వైశాఖ శుద్ధ పంచమి, భానువారము, పునర్వసు నక్షత్ర, కర్కాటక లగ్నమున, అయిదు గ్రహములుచ్చస్థానములనుండ మగశిశువుదృవింప నానందవార్ధి గ్రుంకుచు, వృషాచలేశ్వరకృపాప్రసాదలబ్ధుడగు నా శిశువునకు శంకరుడని నామకరణమొనర్చిరి. ఆర్యాంబ తపమునకు సంతసించిన కైలాసాధిపతియగు పరమేశ్వరుడు, స్వప్నమున నామెకు దర్శనంబిడి, ప్రజ్ఞావంతుడై యుండి అల్పాయుష్కుడైన బాలుడు కావలయునా దేక చిరకాలముండినను మందప్రజ్ఞుడు వలయునా యని ప్రశ్నింప, నార్యాంబ ప్రజ్ఞావంతునే

గోరినట్లు మాధవుని కథనము. కాని పూర్వము మార్కండేయు చరిత్ర ననుకరించి, శంకరు అల్ప జీవితకాలమును సమన్వయింప నీ కథ కాలాంతర కల్పనమని అభిప్రాయము.

బాల్యము

ఇట్లుద్భవించిన బాలచంద్రుడు, దేదీప్యమానముగ ప్రజ్ఞా తేజోరాశి వోలె నభివృద్ధి గాంచుచుండుట గాంచి, జనకజనకులు విద్యాబుద్ధుల నేర్పింప శంకరు గురుసన్నిధానమునకు బంపిరి. ఆ గురులెవ్వరో తెలియ రాదు. జన్మాది ప్రథమ వత్సరముననే శంకరుడసాధారణ ప్రజ్ఞచే సంస్కృత కేరళ భాషాక్షరముల గ్రహించి, రెండవ వత్సర ప్రాయంబున నా భాషల పఠింప శక్తుడై, మూడవయేట కావ్య పురాణముల నధ్యయనము గావించుటయేగాక వ్యాఖ్యానింప శక్తిగడించినట్లు మాధవగాథ. గురుసన్నిధానమున నింకను విద్యను బెంపొందించి, శ్రుతి స్మృతి పురాణేతిహాసాదులను ఇతర శాస్త్రములను సంపూర్తిగా బఠించి, విద్వాంసుడై, తనయేడవయేటనే గృహమునకు దిరిగివచ్చెను. ఆ ప్రాయమునసే 'బాలబోధ సంగ్రహమ'ను గ్రంధమును నిర్మించి, వేదరహస్యముల సహాధ్యాయులకు బోధించు చుండినటుగూడ ప్రతీతి గలదు. అంగా నీ సకల వేదవేదాంతాది శాస్త్రార్థములు శంకరుడు సాధ్యము గావించుకొని, రెండు మూడు వత్సరములలో విద్వన్మణి యని ప్రఖ్యాతుడగుట కేవలము పరమేశ్వరానుగ్రహవిశేషమో కాక పూర్వ కర్మార్జిత పుణ్య మాహాత్మ్యమునసో

యైయుండును అట్టి అసమాన పూర్ణప్రజ్ఞలే, మానవకోటి దరింపజేయగల అవతారపురుషులై కాలాంతరమున రూపొందుట సహజము. అటులే శంకర భగవత్పాదులును జగద్గురువరేణ్యులై, నాటినుండి సహస్రాధిక వర్షానంతరము నేటివరకు దన దేదీప్యమాన విద్యాతేజోపుంజముల నప్రతి హతముగ ప్రసరింపజేయుచు, నజ్ఞానాంధకారమగ్నమైయున్న నసంఖ్యాక హృదయముల దీప్తివంతముల జేయుచున్నాడు. అందుచే నట్టివారు కేవలము కారణజన్ములు కానేరరు. అందుచేతనే పూర్వవచనముకీర్తి శంకరుడు భూగోళమునకు జెందినవాడుగాడనియు, నతడు శుక్రగోళమునకు జెందిన దివ్యపురుషుడయి యుండియు, అజ్ఞ మానవోద్ధరణ కార్యమును మనసా ధరించి జనించిన అమానుష మనుష్యమూర్తి యనియు దివ్యజ్ఞాన సంఘ సంస్థాపకురాలైన బ్లావట్స్కీ తెలిపియుండుట జూచియున్నాము. అట్టి అద్భుత ప్రజ్ఞాధురీణుల నవతారపురుషులవి భావించి అర్చించుటయు సహజమే యగును.

పితృ వియోగము

అట్లు పూర్ణవిద్యా విశిష్టుడైన పుత్రునికి ఉపనయనము గావింప శివగురువు సంసిద్ధుడై యుండి, దురదృష్టవశమున దివంగతుడయ్యెను. చిత్సుఖీయము ననుసరించి శివగురువు కుమారుని ఉపనయనము గావించి, లోకము వీడినట్లు గలదు. ఇట్లు శంకరుడు తన బాల్యముననే తండ్రిని గోల్పోవుట, దురదృష్టవశమున కాలాంతరమున ననేక అపోహలకును

అపవాదులకును అవకాశమొసంగి అద్వైత ప్రత్యర్థుల దోషారోపణావకాశమును అద్వైతవాదులకు జింతయు కలుగజేసినది. మధ్వమతమునకు జెందిన పండిత నారాయణాచార్యులనెడు నతడు. యీ వాదమును జాలదూరమునకు లాగినవాడై శంకరద్వేషి అగుటచే, దన 'మధ్వవిజయ' 'మణిమంజరి' కావ్యములలో శంకరుని, మణిమానుడను రాక్షసుడే యిట్లు ఆర్ష మతనాశనమునకై జనించెనని దూషించుచు, నంతటితో దృప్తిగాంచక, శంకరుదల్లియగు నార్యాంబకు భర్త చిన్నతనముననే మరణింప, గాలాంతరమున దుఃఖి యై శంకరుని గనెనని వ్రాసెను.[92] ఎవరో ఒక చిన్న విధవ తన స్నేహితులతో శివాలయమునకరుగ, దోడి మిత్రులు శివుని బిడ్డలకై ప్రార్థించుచుండ నామెయు నట్లే గోరెననియు, నందులకు పరమశివుడు మెచ్చి వల్లె యని వరమొసంగ, నామెకు పుత్రుడొకడు గలిగెనను పేకథ గాధనొండు శంకరునకు ముడివెట్టి యీ కల్పనము నతడు గావించెను. ఈ గాధను విశ్వసించుటకైనను కేవలము దుఃఖిల అనుటగాక పరమేశ్వరుడామె ప్రార్థనము నంగీకరించి పుత్రునొనంగుట విచిత్రము. అనగా నామె పెడత్రోవబోవ భగవంతుడే కారణభూతుడా ? ఇట్లు అసందర్భ కల్పనముల గావించి, లోకోత్తర మహాపురుషుల విందించి సాధింపగల్గునది లేకపోవగ, ఆ కల్పన కర్తలే లోకమున నపఖ్యాతి కారకమగుదురనిన సమంజసము. అట్టి కల్పనలచే మన సంకుచితత్వమే వ్యక్తముగాని ఆ మహాపురుషులకు గాని, వారి సిద్ధాంతమునకు గాని ఎట్టి కళంకమేర్పడునని భావించుట కేవలము భ్రాంతియే యగును. మధ్వ

---

92. C. N. Krishnaswami Aiyar : The three great Acharya. p 10,

మతాధ్యక్షుడాకాలమునగల శృంగేరీపీఠాధ్యక్షునిచే గొన్ని కష్టముల బొంది యుండుటయే యీ 'మధ్వవిజయ' మణిమంజరీ' గ్రంథముల బుట్టుకకు గారణమనియు, నా గ్రంథకర్త ముందుగనే వ్రాసి, తన క్రోధనివార ణార్థము యీ నిందలతో గూడిన నింద్య గ్రంథముల రచించి. నిందల పాలగుట చింతనీయమే యగును.[93] నాటి శంకరపీఠాధ్యక్షుడు కావించిన ద్వైతాచార్య నిరసనము ఆ శృంగేరీ అధిపతిపై బ్రతిఫలించుటకు మారుగా ఆదిశంకరు మీదికే యీ గ్రంథకర్త ధ్వజమెత్తి ప్రవర్తించుట యుక్తి బాహ్యము కాక తప్పదు. అందుచే నసూయాగ్రస్థుల కల్పనలే యీ కట్టు కథలనియు, నవి కేవలము నిరాధారములనియు బండితనిర్ణయము.[93]

ఆత్మ సన్న్యాసము

ఇట్లు చిరుప్రాయంబుననే పితృవియోగమును బొందిన శంకరుడు, విద్యాలాభమున గలుగు సర్వనశ్వరత్వ, బ్రహ్మ నిత్యత్వ తాత్పర్య గ్రహ ణమునకు దోడుగ పితృవియోగము ప్రపంచ నశ్వరత్వము స్థిరమును విశ్వా సమునకు దారితీయగ, దీవ్రముగ యోచనారతి మునింగి, అస్థిర ప్రపంచ ముతో సంబంధము నరికట్టుటకు దీర్మానించుకొనెను. ఈ కాలమునందే అగస్త్యుడను నొక ముసీశ్వరుడేతెంచి, జూచి, ఆనందించి. అతని భవిష్య జ్జీవిత వివేషముల నార్యాంబకు దెలుపుచు శంకర సన్న్యాసాధి వరిణామ

---

93. C.N. Krishnaswami Aiyar: The Three Great Acharyas, p 3.

మల వెలిబుచ్చెను. దీని కనుగుణముగ శంకరునకు వివాహ ప్రయత్నములు గూడ జరిగినట్లును, దాని కతడు సమ్మతింపనట్లును గాథలు తెలుపును గాని, నాటికి ఎనిమిది తొమ్మిది వర్షముల శంకరప్రాయము వివాహ సన్నద్ధము కాజాలదు. ఇంత చిరుప్రాయంబున గేరళమున నుద్వాహములు జరుగుట అరుదు అయినను ప్రజ్ఞాశీలుడైన నతని గాంచి, కన్యా ప్రదానము గావింప గొందరు సంసిద్ధులై యుండవచ్చును. అందుచే శంకరుడు జన్మతః సిద్ధుడై యుండుటచే, నతని జీవిత కర్తవ్యము తద్భిన్న మగుటచే, నీ ప్రాపంచిక శృంఖలములనుండి విముక్తినొంద స్థిరసంకల్పుడై శంకరుడు మాతృ సమ్మతికై అమెనర్థించెను సన్న్యాస స్వీకరణమునకు మాతృదేవి అంగీకారము ప్రధానమనిగదా శాస్త్రము ; కాని భర్తృ నియోగమున గ్రుంగిపోయియున్న ఆర్యాంబ సుతు సన్న్యాసమునకొడంబడునా ? అంతియగాక నితడు ఏకైకపుత్రుడు గదా ! మందమతినైన వీడజాలని మాతృహృదయము విద్వన్మణియగు శంకరునెట్లు వీడి మనగలదు? అందుచే నందులకు సమ్మతింపదయ్యెను. తన తపోఫలితముగ గన్న కుమారుని- పరమేశ్వర వరప్రసాదలబ్ధుడైన పుత్రుని విమునమేని వీడి యుండజాలదు. అట్లగుచో శంకరు మేధాశక్తి ప్రపంచమున కెట్లు సద్వినియోగమొందుట ? నిష్ఫలమగుటయేనా ? కాని భగవంతుడు విచిత్రలీలా నొక సంఘటనమును సృష్టించెను. ఒక దినమున తల్లితో శంకరుడు గ్రామమునకు జేరువనున్న చూర్ణీనదికి, నిత్యస్నానార్థమై నిత్యకార్యక్రమమును ననుసరించి వెడలెను. నదీ మధ్యమున స్నానమాచరించుచుండ నొక మొసలి శంకరు పాదమును, బట్టి లోనికి లాగుటకు యత్నించెను, వెంటనే తనకు మృత్యుకాలమాసన్నమైనదనితలంచినశంకరుడు తల్లి నిబిలిచి, ప్రమాదములు

తెలియ బరచి, సన్న్యాసి ననిపించుకొని మరణింప నాకాంక్షను వెలిబుచ్చి తీవ్రముగ తల్లిని వేడుకొనెను. అందులకు జననియు మిగుల చింతించి, తన అసహాయ స్థితికి మిగుల వాపోయి, కర్తవ్యమస్యముగ దోచకుండుటచే పుత్రుని శ్రేయోభిలాషిణి యగుటచే, సన్న్యాసి మరల నీ జనన పరంపరలో బడడను గాఢ విశ్వాసముతో, నట్టి జన్మమరణ ప్రవాహమునుండి సుతుడు విముక్తినొందుటయే తన యీప్సితార్థము కావుటచే వల్లెయని ఆశీర్వదించెను. అంత శంకరుడు సన్న్యాస సంబంధములగు ప్రైష విరజాది కొన్ని మంత్రముల మవసా స్మరించి, ఆత్మసన్న్యాసమును స్వీకరించెను. కాని దైవవశమున బాలుని బంధింప యత్నించిన ఆ మకరి, ఆ బాలు లొనికిగొంపోవ శక్తిజాలక వ్యర్థసంకల్పయై, బాలు బరిత్యజించి పారిపోయెను. అందుచే శంకరుడు మృత్యు ముఖమునుండి బయటబడి యెట్టకేలకు ఒడ్డును జేరెను. అదియొక పవిత్రదినము, తత్త్వార్థశాస్త్ర మహాభాగ్యము, ముముక్షులోకమునకు భూగ్యోదయ ముహూర్తము. నాడు అశ్వయుజ శుద్ధ పౌర్ణమి, అశ్వనీ నక్షత్రమై శంకరునకు దొమ్మిది వర్షముల ప్రాయము.

ఈ గాధను శంకర కల్పితముగ గొందరారోపించెదరు. ఆనగా శంకరుడు మాత్రాజ్ఞ గైకొన నెన్ని విధములుగనో యత్నించి విఫలుడై మార్గాంతరము గానక, నీ మకర వన్నాగమును బన్ని, మాతృసమ్మతిని బొందెనని వారి భావము. కాని పవిత్రమైన సాధన చతుష్టయ పరిపక్వమైన సన్న్యాస గ్రహణార్థము శంకరుడే యిట్లు అనృత వాక్యముల జననిని వంచించి సన్న్యసించెననుటగంటె అన్యాయము, యుక్తి బాహ్యము

వేకొంతు గానరాదు. అది స్వమతవ్యాఘాతదోషమగును. అట్టి అసందర్భమునకు శంకరుడు ఒడిగట్టెననుట కేవలమయుక్తము. విచిత్ర దైవసంకల్పము కొందరి జీవితములలో నపూర్వ సంఘటనముల ప్రాపిలజేసి, నా కారణమున, నా వ్యక్తుల సమానుష వ్యక్తులనుగ రూపొందింప నిట్టి సంఘటనముల గల్పించుచుండును. ఒక చినిగిపోయిన ఉపనిషద్వాక్యము గల కాగితమే దేవేంద్రనాథఠాకూరును మహర్షిగా నొనరించినది ; జ్యేష్ఠ సోదరుని చిన్న మందలింపువాక్యమే వెంకటరమణుని మహర్షిగా జేసినది. అటులే, నాటి రాచకీయ వాతావరణమే అరవిందుని యోగివుంగవుగా పరిణమింపజేసియున్నది. కాన నిట్టి అపూర్వ విచిత్ర సంఘటనముల మానవయుక్తికి సీడ్చి, సమన్వయింపబూనుట అయుక్తము. అట్లు అన్వయింపబూని ప్రధానమూర్తిపైన నభాండముల మోపుటయు మిగుల అసమంజసము.

సద్గురు సన్నిధి

ఇట్లు మాత్రాజ్ఞను గైకొనిన శంకరుడు, జనని యెప్పుడు సంకల్పించిన అపుడు తల్లి దరిజేరుటకును, పర్యవసానమున నామె అంత్యక్రియల దానే స్వయముగా నొనర్చుటకును వాగ్దానమొనంగి, సక్రమ సన్న్యాస స్వీకరణమునకు విద్యాభివృద్ధికిని, పరివ్రాజకుడై గృహము వీడి బయలుదేరెను. 'షడంగాది వేదో ముఖే శాస్త్రవిద్యా కవిత్వాది గద్యం సుపద్యం కరోతి। మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రి పద్మే తతః కిం

తతః కిం తతః కిం తతః కిం॥' (గుర్వష్టకం. 8) శిక్ష, కల్ప వ్యాకరణ' నిరు క్త, ఛందో జ్యోతిషాది షడంగ సహిత చతుర్విధ వేదములును, సకల శాస్త్రములును కంఠస్థములైయున్నను, గద్యపద్యాత్మిక రచనము నందు తీర్ణత పొందియున్నను, గురుపాదపద్మముల జేరనిచో నేమి ప్రయో జనము? అను గాఢ శ్వాసము గల వాడగుటచే, తన కుచితమై శ్రోత్రి యత్వ బ్రహ్మనిష్ఠత్వములయందారితేరిన సద్గురూత్తంసుని సేవనఖిలషించి, అతనికై యన్వేషింప మొదలిడెను.

నాడు, దేశమంతయు నాశ్రమములచే నిండియుండెను. కర్మసిద్ధాం తావలంబకుడై న కుమారిలుని దారుణాఘాతములచే నెల్లెడల నడగారిపోయి నవి బౌగ, నింకను అనేక ప్రదేశముల జైన బౌద్ధాది విశ్రాంతికాకరము లగు ఆశ్రమస్థానములును, వారి అధ్యక్షులై పాండిత్యానుభవ విశిష్టులైన గురువులు గలిగి విరాజిల్లుచు నున్నవి. అటులే బౌద్ధాదికముల నడంచి, రాజాశ్రయము నార్జించి, దేశదేశముల వ్యాప్తిజెంది, అగ్నికార్యాది నిత్య నైమిత్తికకర్మ జన్యమైన పవిత్ర ధూమములచే నిండి ఆవేద ఘోషచే సమ్మర్ధములైన ప్రాభాకరమిశ్ర కుమారిలభట్ట మండన మిశ్రాది గురు లోకమునకు జెందిన ఆశ్రమములు దేశవ్యాప్తములుగ గలవు అటులే జైన బౌద్ధాదిసిద్ధాంతముల సమ్మతింపక మీమాంసాది కర్మానుష్ఠానముల విశ్వసింపక, నొక అజేయమును శ్రుత్యుక్తమును, న్యాయసమ్మతమును, అనుభవ వేద్యమును అయిన ఉపనిషత్ప్రబోధిత వేదాంతమార్గము నవలం బించుచు, నందు నగ్రస్థానము నధిరోహించి, శిరోభూషణము పగిది వికసించు అద్వైతసిద్ధాంత ఘోషలను ధ్వని ప్రతిధ్వనుల వాతావరణమును ముంచి, ఆశ్రితుల నద్వైతానుభూతమైన, సోహం స్థితి నుంచుచున్న సన్న్యాసాశ్రమములును బహుళ వ్యాప్తముగనే అలరారుచున్నవి. కాన

శంకరుడే యాశ్రమమును జేరుటయా యను మీమాంస ఆవసరము లేకయే జన్మతః అరుదెంచిన వాసనాబలముచే, నితఃపూర్వమే ఆత్మ సన్యాసమును గైకొనియుండుటచే సహజముగ నాతని నిరీక్షణాదృష్టులు అద్వైతాచార్య స్థానములకై నన్వేషింప దొడంగెను.

దేశదేశముల బర్యటించి గ్రహించియో, కర్ణాకర్ణికగ నాలకించి యుండియో, కాక భగవదాదేశముననో, నర్మదానదీ తీరమున, శిష్య పరివృతుడై ఆశ్రమముననున్న గోవింద భగవత్పాదాచార్యుని సన్నిధికి శంకరుడొక శుభ సమయమున జేరెను. ఆ యమరేశ్వర నగర ప్రాంతమగు గోవిందు నాశ్రమంబున '(శ్రీ) గోవింద భగవత్పూజ్యపాద శిష్య (శ్రీ) శంకర భగవతః' (స. సు. భా. 2.48) అని తా దరువాత నగర్వముగ జెప్పుకొనుటకర్హుడైన సద్గురు సన్నిధానము నతడు జేరెను ఆ గురు శిష్యులకు అసాధారణ భక్తివాత్సల్యములు కాలాంతరమున గలిగి తా కారణజన్ముడైయున్నను, గురుసన్నిధాన మహిమచేతనే, తనకా విద్యా ప్రాప్తి, సంసార దుఃఖ నివృత్తి, ముక్తియు, లభించినవని గాఢముగ విశ్వసించి, కాలాంతరమున 'అఖండానందసంబోధో వందనాద్యస్య జాయతే। గోవిందం తమహం వందే చిదానందతనుం గురుం॥' (స. వే. సి. సం. 1) ఎవనికి వందనమొనరించుటచే అఖండానంద బోధ సంప్రాప్తించునో అట్టి చిదానందస్వయీపుడైన గోవింద గురువునకు నమస్కరించుచున్నాను అనియు, 'వేదాంతవాక్యపుష్పేభ్యోజ్ఞానామృత మదూత్తమం ఉద్ధరాణివద్యో నస్తస్మై సద్గురవే నమః॥' (ఉ. సా. 2. 18 233) వేదాంతవాక్యములనెడి పుష్పములనుండి జ్ఞానామృతము నా మకరందమును

దీసి, మనకొసంగిన భ్రమరతుల్యుడైన సద్గురువునకు జోహారులు అను రీతి బెక్కు-విధముల శంకరునిచే గురుస్తుతి జేయింప నీ అపూర్వ సంబంధము కారణమయ్యెను. అవును. శిష్యుని శక్తి సామర్థ్యముల, లోటు పాటుల, జన్మ సంస్కారముల సమగ్రలీల నవగాహన మొనరించుకొని శిష్యాభ్యుదయమును గాంక్షించి, వత్సలత బోధించి, శిక్షించి, శిష్యుని దనకు మించినవానిగా జేయు గురువే గురువుగాని యితరులగురుదురా ? గురు లక్షణములలో నదియే ముఖ్యముగాని అన్యమెద్దియు గానేరదు. ఆ విధము వనేగదా రామకృష్ణ పరమహంసదేవుడు వివేకానందుని జిత్రించినది ? ఆ గురుశ్రేష్ఠుల శిష్యుల శ్రేయమువనే స్వప్నములగూడ గాంక్షించి, శ్రమించి. వారికొరకై అవసరముల ద్యజించి, శిష్యుల లోకమున నజేయులనుగను, పరమాదర్శమూర్తులనుగను రూపొందించి అమరపీఠము నలంకరింపజేసిరి. శిష్యుల యశోగరిమముండు వారు అప్రధానులుగ స్థూలదృష్టికి గోచరమైనను వారి అతి సూక్ష్మ యశస్సే అట్టి అమానుష శక్తి యుక్తులగు శిష్యవరేణ్యుల దయారు జేసినదని గ్రాహ్యము. ఆ విధముగ గోవింద శంకర ద్వయము ప్రపంచ చారిత్రమున నొక అసాధారణ ఆత్మశక్తి స్వరూపములు. చిద్విలాసయతి కథనమువనునరించి గురుప్రశ్నకు శంకరుడు, తన సహజ విద్యా వినయ సౌందర్యరాశి ఉట్టి పడునట్లు తాను గేరళమున శివగురు బ్రాహ్మణుని సుతుడనియు, చిన్న తనమువనే పితృవియోగము కలిగి మాతృపోషణమున విద్యాబుద్ధుల బొందినట్లును వచింప, ప్రేమహృదయుడైన గోవిందుడుపొంగి, ఆనందించి, కౌగిలించి, శంకరు శిష్యునిగా బరిగ్రహించెను.

అంత గొంతకాలము శంకరుడు అత్యంతాసక్తితో గురుసేవ జేయుచు, విద్యాధ్యయనానుష్ఠానాదుల గాలము గడుపుచు, గోవిందుని కానందదాయకముగ నుచిత వర్తనలనర్జించి, సర్వసద్గుణసంధానాతిశయ తేజో విభూషితుడై విరాజిల్లుచుండ, గోవిందయోగీంద్రుడమందానంద మున హృదయము వికసింప, నొక శుభముహూర్తమున, అనాదినుండి గురుపరంపరానుగత వేదవేదాంగ పురాణేతిహాసాది శాస్త్రముల వనుస్యూతమై, ప్రఖ్యాతమై మహా ప్రవాహమై యొప్పు తురీయాశ్రమమనబరగు సన్న్యాసాశ్రమమును శిష్యరత్నమైన శంకరునకు బ్రసాదించెను. అనాది కాలగతమైన యీ సన్న్యాసవాహినీతలము వేదప్రోక్త 'సంవర్త కారుణి శ్వేతకేతు జడభరత దత్తాత్రేయ శుక వామదేవ హారీత' కాది (భిక్షుకోప నిషత్తు) ప్రభృతులును, 'గోధా ఘోషా విశ్వవారాపాలోపనిషత్॥' (బృహద్దేవత.11.82.87) మొదలగు సన్న్యాసినులగు బ్రహ్మవాదినుల మండి ఏసిష్ఠ, కౌసిక, ధౌమ్య, సులభాది పౌరాణిక మహావ్యక్తులతో, బుద్ధ, గౌడపాద, గోవిందాది పర్వంతములగల అసంఖ్యాక యతిసార్వ భౌముల తనలో సుస్నాతుల గావించి, ఆనందమున ముంచి, సంసారతాప విముక్తులను గావించియున్నది. అట్టి సన్న్యాస ప్రవంతిలో శంకరుని గూడ సుస్నాతుని గోవిందయతి చేయించి, శంకరునకాత్మశాంతిప్రదాత యయ్యెను. కాని ఎందులకో శంకరనామము మార్పులేక అటులే యుండి దీనికి భగవత్పాద శబ్దము మాత్రము జేరి యున్నది. పూర్వాశ్రమ నామమును ద్యజియించుట నాటికింకనులేదేమో ! గోవిందునికి పూర్వ నామముగ గోవిందభట్టు అని గొందరు వాకొనియుండుట యిందు గమ నార్హము. అదియే రూఢియైనచో నతడును గోవింద పదమును విసర్జింపక

భగవత్పాద పదమును చేర్చుకొనినయట్లు తన ముఖ్య శిష్యునికి గూడ నట్లే యొనర్చియుండునని దోచెడివి. ఈ విషయమును ఉత్తర గ్రంథమున గాంచెదముగాక.

గోవిందయతి

శంకర గురుపాదుడైన గోవింద యతీంద్రుని విషయమొక అగాధము. క్రీస్తుకు బూర్వము, ఆరవ శతాబ్దమున, మాల్వా రాష్ట్రపరిపాలనము గావించిన పాన్వార వంశమున రాజునకు పుత్రసంతానము లేకుండుటచే దన పుత్రికను, అసాధారణ ప్రజ్ఞాశీలుడును, మహాపండితుడును అయిన చంద్రశర్మ అను బ్రాహ్మణునకు తన కూతునిడి వివాహమాచరించెను. అంత నామెకు శ్రీ హర్షవిక్రము డుదయింప, నా రాజ్యము అతనికి సంక్రమింప, నంతవరకు గృహస్థాశ్రమము ననుసరించియున్న చంద్రశర్మ గౌడపాదాచార్యు నాశ్రయించి, పాతంజల మహా భాష్యాది శాస్త్రాధ్యయనము గావించి, సన్న్యసించి, గోవింద భగవత్పాదాచార్యుడైనట్లు కొందరి కథనము.[94] క్రీ. పూ. 49 వ సంవత్సరమున నర్మదా నదీ తీరమునగల, మాంధాత ద్వీపమునగల వైడూర్యమణి పర్వతమున ఓంకారము నుచ్చరించుచు నితడు సిద్ధిబొంద, పుత్రుడైన శ్రీహర్ష విక్ర

---

94. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. ఆ. 3

మాదిత్యుడు, పితృణవిముక్తికై అట ఓంకారనాథాలయమును నిర్మించి నట్లు కొందరు నిరూపించుచున్నారు.[95]

మరియొక గాథకూడ గలదు. చిదంబరమను బుండరీక క్షేత్రమున గౌడపాదాచార్యుడు పూర్వాశ్రమమున వ్యాకరణము నభ్యసించుచుండెను. ఆతడే ద్రవిడాచార్యుడని గొందరి నమ్మకము.[96] కాని గౌడపాద ద్రవిడాచార్యులొకే వ్యక్తిగ శంకరాదులెటను దెలుపకుండుట విదితము. గౌడపాదుడు అన్యమనియే అధికసంఖ్యాకులైన పండితుల తీర్మానము. ఆ వ్యాకరణ భాష్యమును సాక్షాత్తు పతంజలి మునీంద్రుని చెంత బఠించుచుండెనట. కాని పతంజలి కాలమునకును గౌడపాదుని కాలమునకును గొన్ని శతాబ్దముల వ్యత్యాసము గోచరించుచున్నది. సమన్వయము కష్టసాధ్యమే యగును, అట్లధ్యయనము గావించుచుండ, నొకనాడు పతంజలి నిత్యపద్ధతి ననుసరించి దెరవెనుకనుండి తన సహస్రఫణులతో దెర కావల నుండు సహస్ర శిష్యులకు భాష్యము నుపదేశించుచుండెను. ఇంతవరకు నతిశ్రద్ధాళులై శ్రవణము గావించుచున్న శిష్యులు, గురుముఖమును దర్శించి ఆనందించు సంకల్పమున, నా దెర నొకించుక దొలగించి చూడగా, లోనుండి ఆదిశేషుని సహస్ర శిరములనుండి వెల్వడు అగ్ని జ్వాలలచే నా శిష్యగణము భస్మీభూతమయ్యెను. కాని అదృష్టవశమున గౌడపాదాచార్యుడు మాత్రము అ సమయమునకు గుర్వాజ్ఞలేకయే కార్యాం

---

95. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.2పు. 37

96. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య, చరిత్రము, అ.2. పు.1

తరుడై వెడలియుండి, అనంతరము అరుదెంచి చూచి సహా పాఠులందరు సమసియుండుట కచ్చెరువందుచునుండ, నా ఆదిశేష స్వరూపుడైన పతంజలి ఆతని దిలకించి, విషయము గ్రహించి, తన ఆజ్ఞ లేనిది కార్యాంతర వృత్తి జనుటకాగ్రహించి, బ్రహ్మరక్షస్సగునట్లు గొడపాదుని శపించెను. కాని కించిన్మాత్రము కనికరించి అర్థునికి నీ శాస్త్రము నుపదేశించిన వెంట శపవిముక్తి నొందునట్లనుగ్రహించెను. అంత గొడపాదుడు దేశ దేశాంతరముల గ్రుమ్మరుచు, కాలవశమున చంద్రశర్మను గాంచి ఆనందించి, పాతంజల భాష్యము నతనికుపదేశించి, శాపవిముక్తి నొందినట్లు పతంజలి చరిత్రాదిక గ్రంథముల రచనము.

కాని యిందు అనేక లోపములు గానబడుచున్నవి, యోగసూత్రమున మనోనిగ్రహాదికము నుపదేశించి, అసంప్రజ్ఞాతాది సమాధిసంస్థితుల గోణికామాత్ర నన్నిధిని గ్రహించి అనుభవించి, ప్రచారము గావించిన పతంజలి మహర్షి, తన దర్శనము గోరిన శిష్యుల దహింపజేయుట యందెట్టి ఔచిత్యమును గానుపింపదు. అటులే క్రోధమూని గొడపాదుని శపించుటయు నన్యాయము, అయోగ్యము. ఈ గాథ పతంజలికి ఔన్నత్యము గల్పింప రచింపబడినదైనను, దానికే వ్యామోహముగ నుండుట విచారకరము. కాని గొడపాదుడే ఆ బ్రహ్మరక్షస్సు అని నిరూపింప సాధ్యము కాదు. పతంపలి శపించు ఘట్టమున నా శాపగ్రస్తుడు గొడపాదుడని వచింపబడలేదు (పతంజలి, 5.20) అంత నతడు దేశముల గ్రుమ్మరుచుండునంతకాలము రక్షస్సు నామముననే బరగెను. కాని గొడపాద నామము అగోచరము. 'పతంజలి శిష్యో రక్షః' (5.27), ఉజ్జయినీ నగరవాసియైన

చంద్రగుప్త (5.31) అతని భాష్యోపదేశము నర్థించినప్పుడును అతడు రక్షస్సు నామముననే బరగినట్లు గలదు. మాసద్వయము ఫణీంద్ర భాష్యము నతనికి బోధింప, నా రక్షస్సునకు అకృతిమారి 'దివ్యమూర్తిరాసీత్' (5.34) దివ్యమూర్తిగనయ్యెను. అంత నీ భాష్యప్రచారము గావింప చంద్రగుప్తుని శాసించి, అతడు 'దివమగమత్' (5. 35) దివిని బొందెనని యుండుటచే గాలాంతరమున, నాతడు గౌడపాదరూపమున శంకరాదుల కెట్లు గోచరించెనో వచించుట దుర్లభము. అట్లుగాక మరల నాతడు వేదాంతగురు ప్రాప్తికై బర్యటించి, బదరికాశ్రమమునగల శుక, బాదరాయణుల నర్థించి, ఆత్మబోధను బొందినట్లును గొందరు వచించెదరు.[97] ఏదెట్లున్నను, గౌడపాదాచార్యుడే పతంజలి శాపగ్రస్తుడైనవాడని నిరూపింప అసాధ్యమగుచున్నది. పూర్వోక్తముకీతి వారి జీవితకాలములుగూడ చాల సుమారములు.

గౌడపాదాచార్యునియొద్ద భాష్యశాంతి గావించిన చంద్రగుప్తుడు చాతుర్వర్ణములలో నొక్కొక్క కన్యనుద్వాహమాడి, ఒక్కొక్క రివలన వరరుచి, విక్రమాదిత్య భట్టి, భర్తృహరి యను నల్వుర పుత్రులం గనెను. వారికి గూడ నీతడు ఫణీంద్ర భాష్యము నుపదేశించి, కొంతకాలమునకు విరక్తి జనింప బదరికాశ్రమమునకేగి, గౌడునాశ్రయించి, సన్న్యసించి, గోవిందముని యను నామధేయంబు వహించి, కొంతకాలముట వేదాంత శ్రవణము గావించి నర్మదా తీరమున, అమరేశ్వరము జెంత ఆశ్రమము నొండు నిర్మించి, శిష్యులకు అద్వైతప్రబోధ గావించుచుండ, శంకరుడే

97. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, అ.3 పు.4

తెంచినట్లు కొందరివాదము.[98] పర్యవసానమున నతడందే శరీరముద్యజింప, నందు తన కుమారుడైన శ్రీహర్షవిక్రముడొక ఆలయమునుగూడ నిర్మించినట్లు వారి తలంపు. కాని యీ కథనమెంతవరకు సమీచీనమో తెలియరాదు. గౌడుని గాథయే సంసయాస్పదమైయొప్ప దానిపై నాధారపడి యుండు నిదియు సందేహరూపమే యగును గురు పరంపర జెప్పుకొను నపుడు నెల్లర బ్రస్తావింపక ముఖ్యుల గీర్తించుట సహజమగుటచే, ద్వైవ రాంతమున గల బాదరాయణ, శుకుల యనంతరము గోవిందుని మధ్యలో గౌడపాదుడే ప్రఖ్యాతుడై యుండెనని సమన్వయించుకొనుట ఉచితము. ఏదెట్లున్నను గోవిందుని పూర్వాశ్రమ విషయమును వ్యక్తపరచు నొక ప్రమాణమేమియు గోచరింపకుండుట విచారకరము. ఆతనిని శంకరు గురుమూర్తిగ నెరుంగుటయేగాక నితర వివరము లెవ్వియు గానరావు. శంకరుడైనను ఎచ్చటను ఆ విషయమే తెలుపలేదు. గోవిందుడు శంకరు నాకర్షించిన విద్వాంసుడును అనుభవమూర్తియునై యున్నను, రచయిత యను విదర్శనము లెవ్వియు గానరావు. కొందరిమతము ననుస రించి గోవిదయతి 'యోగతారావళి' 'అద్వైతానుభూతి' 'అవధూతగీత'ల రచించినట్లు గలదు. కాని యీ గ్రంథములు శంకర రచనములని వ్యాప్తి జెందియున్నవి. అంతియగాక శంకర కృత 'ఆత్మబోధ'కు గోవిందుడు వ్యాఖ్య రచించినట్లును కొందరి భావము.[99] శిష్య గ్రంథమునకు గురుపు వ్యాఖ్య రచించుట ఎంతవరకు సంభావ్యమో విచారణీయము. అయినను ప్రస్తుతక్రియ గోవిందుని గ్రంథము లెవ్వియును మనకు ప్రాప్తింపలేదని

---

98. శ్రీ శ్రేష్ఠలూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము. ఆ. 3 పు. 3.

99. Vidya Kalpataru Press, Madras

తజ్ఞుల యభిప్రాయము. అందుచేతనే నతని శంకరు గురువుగ నెంచుట మాత్రము స్పష్టమని వచించి, because of our almost tota ignorance of his identity and achievements. The less we know the less there is to question[100] అతనిగూర్చి మనకు సంపూర్తిగ నేమియు దెలియకుండుటయే కారణమనియు. ఎంత తక్కువ దెలిసిన, నంత తక్కువగ సంశయములుండునని సూర్యనారాయణశాస్త్రి వక్కాణించెను.

పారివ్రాజ్యము

శంకరుడల్లు గోవింద గురుపాదువివద్ద బ్రహ్మమంత్రోపదేశము గాంచి, మరల నుమారు వర్షద్వయము గురుసన్నిధి వేదాంత శ్రవణము గావించి సర్వశాస్త్రవిద్యా పారంగతుడై, బ్రహ్మవిద్యాతేజోబలమయిన అపర భాస్కరుడై వెలుగొందుచుండెను. నాటికే గ్రంథరచనము, గ్రంథవ్యాఖ్యాన ములంచారితేరి, శంకరుడపర చతుర్ముఖుడో యనునట్లు భాసిల్లుచుండెను. మాయ, వైరాగ్యములందు తదంతర్గత శివత్వముట్టిపడుచుండెను అప్పటి కింకను శంకరునకు ద్వాదశ వర్షములు నిండలేదు. అ యిద్భుతమూర్తిని గాంచ నెవరు ముగ్ధులై పాదములబడరు ; అట్టిచో నిక గురుదేవుని ఆనందమునకు హద్దులెక్కడ ఉండును;

---

100. Prof.S.S. SuryanarayanaSastry : Sankaracharya, p.0.

ఆట్టి శిష్యరత్నమును వీక్షించి. అతని సంపూర్ణత్వ సర్వజ్ఞత్వముల కుబ్బొంగి భరతఖండమున నద్వైతవిద్యా ప్రచారముచే నన్యమతము నడంప శంకరుని గోవిందుడు నియోగించెను. అంత గురూజ్ఞయు, ఆశీర్వచనబలముల గరముల నంధించి, ధైర్యోత్సాహములు మిన్నునంట జేగీయమాన ఆనందోల్లాసములు వెంటరా యువయతీశ్వర సార్వభౌము డైన శంకరుడపర శంకరువోలె విద్యాసౌరభము ముందరుగుచుండ పారివ్రాజ్యమునకై బయల్వెడలెను. అట్లు నిజగుర్వాశ్రమమునుండి వెంటనే బర్యటన సంసిద్ధుడుగాక, గౌడపాదగురు దర్శనార్థమై శంకరుడు గోవిందు నర్థింప, వల్లెయని శిష్యువెంటగొని, గోవిందుడు బదరికాశ్రమున నున్న గౌడపాదునివద్దకు శంకరు గొనిపోయినట్లును, అట 120 వత్సరములుగల నా గురోత్తంసుని, తన పరమగురు దర్శనమున శంకరుడు ముగ్ధుడైనట్లును కొందరందురు [101] అట శంకరు విద్యాపాటవమును, రచనావిధానమును గౌడపాదుడు గ్రహించి, ఆనంద తరంగములు హృదంతరాళమునబొంగ నద్వైతబోధను ఋజ్ఞముగ గావించి, తన మాండూక్యకారికలకు భాష్యము నిర్మింప ఆజ్ఞారూపమైన అనుజ్ఞనొసంగ, శంకరుడు దాని అచిరకాలమునసే రచించి గౌడపాదునకర్పింప, దాని గాంచి, గౌడుడానందమున వికసిత వదనుడై, తన భవ విధానమును శంకరుడు సముగ్రముగ గ్రహించెనని సంతసించి, అదేరీతి బ్రస్థానత్రయమునకు అనగా ఉపనిషత్సూత్ర గీతలకు గూడ భాష్యముల రచింప శంకరునకాజ్ఞాపించెను. అచటనే తన ద్వాదశ వర్షప్రాయమునసే శంకరులాభాష్యగ్రంథములరూపొందించి, తన గురు లోకమునకు అమందానందము గలుగజేసి, గురు ఋణ విమోచనము

---

101. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము ఆ. పు. 11

ొందెను. అందులకు సమ్మోదితుడైన గౌడపాదుడు, అసాధారణ ప్రజ్ఞ గలిగిన యీ అపర శంకరుని, దన గురువర్యుడైన శుక, బాదరాయణు లకు జూపించి, శంకరునకు ఆశీస్సులనందింప సంకల్పించి, శంకరు గొని పుణ్యబ్రహ్మగల కైలాసమునకు వెడలెను. అందు శంకర కృత గ్రంథముల శుక వ్యాసులాకర్ణించి ఆనందించి, అద్వైత సిద్ధాంతస్థాపన కార్యము నతనిపైనుంచి అదృశ్యులై మహాకైలాసమునకు బోయిరి. ఈ వ్యాస శుకద్వయము అదృశ్యులగుటతోడనే వెంటనరిగిన గౌడపాదా చార్యులను అదృశ్యముకాగ శంకరుడు చింతించి, కైలోపాధిమాయైన శంకరు ద్రార్థింప, నా శివశంకరుడు సాక్షాత్కరించి, తనను బరివేష్టించి యున్న వామదేవ, బాదరాయణ, శుక గౌడపాదాది మహనీయుల జూపించి, పునఃకహస్తుడై తన దక్షిణామూర్తి స్వరూపమును శంకరునకు సాక్షాత్కరింప జేసెను. అంత శంకరుడు తిరోగమించి, బదరికాశ్రమ మును జేరి, అటమండి విద్యాప్రబోధకారకై విద్యా నిలయమై, సర్వ సిద్ధాంత సాగరమైన కాశీనగరమును జేరెను.

కాని పైగతిత గాధ మాధవీయమున గానుపింపదు. పై వర్ణనమున గౌడపాద, శుక, బాదరాయణ త్రయము శంకరు నాశీర్వదించి, అదృశ్యు లైనని యనుటలో నా మూర్తిత్రయము తమ స్థూలశరీరములతో గాక సూక్ష్మ శరీరముల శంకరునకు దర్శనము నొసంగియుందురన తలంపు సహజగతి బోచును. శంకరు రచనములు అనగా మాండూక్యకారికా భాష్యము కారికాకారుడైన గౌడపాదునిచేతను సూత్రభాష్యము సూత్ర కర్తయైన బాదరాయణునిచేతను అంగీకరింపబడినవని దెలుపుటకనుట

కతిశయోక్తిగ నీ గాథ కల్పింపబడియుండునేమో అని దోచెడిని. అందుచే బండితులా గాథను త్రోసిరాజనిరి. చిత్సుఖాచార్యుడు మాత్రము దీని జిత్రించెను.

కాశీవాసము—రచనలు

అంత శంకర యతీంద్రుడు వారణాసీనగరముననుండి విద్యా ప్రచారము గావించుచుండ, శిష్యులాకర్షింపబడి దగ్గరకుజేర మొదలిడిరి. అందు ప్రథముడు, కాలాంతరమున పద్మపాదాచార్యుడగు సదానందుడు. ఇతడు చోళరాజ్యమైన రక్షిణాపథమున జిదంబరక్షేత్రవాసియై, కుటుంబమున పరంపరాగతమైన మీమాంసాశాస్త్రమును, ముఖ్యముగ ప్రాభాకరవాదము నధ్యయనము గావించుచు, శంకరు ప్రఖ్యాతినాలించి ఆశ్రయించెను. ఈ గురుశిష్యుల అన్యోన్య ప్రేమభక్తులకుంతిలములు. కాలాంతరమున నాతడు శంకరునకెట్లుతోడ్పడి క్లిష్టసమయముల నుపయుక్తమైనదియు, నిటులే శంకరుడును అతని మాటనే ఎట్లు మన్నించుచుండినదియు గానబడును. శంకరువెంట బర్యటించి, శంకరునకండదండయై ప్రవర్తించి ముఖ్యుడని ప్రఖ్యాతిని గాంచినవాడీ పద్మపాదుడు. అందుచే నతనిపై అన్యశిష్యుల కసూయ జనించుచుండ శంకరుడు గ్రహించి అతని అచంచల గురుభక్తి శక్తుల ప్రదర్శింపజేయ నొకదినమున గంగకావలదరి దా నుండి, నదానందుని రానాజ్ఞ నొసంగ, వెంటనే నా గురుభక్తి ప్రపూరితుడైన శిష్యా

గ్రామము గంగోదకమునపై నడచి గురుని జేరెను. ఒక్కొక్క అడుగు నత పెట్టుచుండ, నతని కాలానుస్థలమున గంగాతరంగిణి యొక్కొక పద్మము నుంచును. నతని ఆద్వరి చేర్చుటచే నాడు ఆతనికి శంకరుడానందమున పద్మపాదుడని నామకరణమొనంగెనని ప్రతీతి. కాని నామమునను సరించి పిమ్మట యీ గాథ కల్పితమనియేదోచును. ఎట్లయినను యితడే శంకర గ్రంథకర్తలో నతి ప్రాచీనుడు నాల్గించిన వాడనుట ముఖ్యము.

కాని పద్మపాదుడు ప్రథముడుగాడని మరియొకవాదము గలదు. గోవిందుని జేరుటకుపూర్వమే గోకర్ణక్షేత్రమున తన్నివాసియగు విష్ణుశర్మ యను నాతనొకడు శంకరుజేరి, యుత గోవిందు పన్నిధి శంకరునిలో నహం విద్యాదుల నేర్చి ఉత్తీర్ణుడయ్యెను. శంకరుడు కైలాసాదికమున బర్యటించి, బదరికాశ్రమమున వేచియున్న విష్ణుశరీరిని గలిసికొని, గోవిందునిజేర బయనించి, మార్గమధ్యమున విష్ణుశర్మయొక్క ప్రార్థన పై నతనికి సుధాశ్రమము నొనంగి చిత్సుఖాచార్యుడను యోగపట్టము నిచ్చెను. అంత నతడు శంకరువెంట బర్యటించుచు, బదరికాశ్రమమున ఆలయనిర్మాణ సమయమున, గౌలటిలో నార్యాంబదర్శన కాలమున, కంచీపురమున గామాక్షీ ప్రతిష్టాది కార్య నిర్వహణ కాలమున నుండి శంకరుడు కాంచీపురమున బ్రహ్మైక్యము నొందగా ద్వారకాపురి కేగి, ఆట ద్వారకాపీఠమున బ్రహ్మస్వరూపాచార్యులకు బిమ్మట అధ్యక్షుడై, పదినాలుగు సంవత్సరములు ఆ పీఠము నలంకరించి, క్రీ. పూ. 484 వ సంవత్సరమున దనకు ఎనుబది వత్సరములు నిండగ సిద్ధిబొందెను. ఇతడు శంకరునికంటె అయిదు సంవత్సరములు జ్యేష్ఠుడనియు ప్రతీతి. కాని యితని బ్రస్తావనము చిత్సుఖాచార్య రచితమని చెప్పబడుచున్న బృహచ్ఛంకరవిజయమునగాక, తదితర గ్రంథముల గానరాదు. కాని

యితడు జ్ఞానోత్తముని శిష్యుడనియు,శుకప్రకాశముఁనియొక్క గురువనియు స్పష్టము. ఇతడు సుమారు 8 శ గ్రంథముల రచించినట్లును తెలియనలదు. ఇతడు 8శివ శతాబ్దమువాడని పండితనిర్ణయము.[102] కాన నీ గ్రంథమును అతని ప్రియతముడైన శిష్యుడు రచించి, గురు ప్రాముఖ్యనుము నినుమ డించు తలంపుచే చరిత్ర రచనమున గొన్ని సమస్యలమాత్రము కల్పించె ననుట యుక్తము.

ఆట్లు, వారణాసి నివాసమేర్పరచుకొని, అద్వైత విద్యాప్రదర్శనము గావించుచు, అద్వైత సిద్ధాంత ప్రభోధకమైన రచనల గావించుచు శంకరుడు గొన్ని వత్సరములుండెను. కాశీ నివాసకాలముననే 'మనీషా పంచకము'ను శంకరుడు రచించినట్లు ప్రతీతి. ఒక దినమున మాధ్యాహ్నిక స్నానార్థమై శంకరుడు శిష్యపరివేష్టితుడై గంగకు బోవుచుండ, మార్గ మధ్యమున గొన్ని శునకములచే బరివృతుడైన నొక చండాలుడెదురయ్యెను. శిష్యు లాతని గాంచి గుర్వాగమనమును దెలుపుచు దూరముగబోవ నతని నాజ్ఞాపింప, నా చండాలుడు శంకరు సంబోధించుచు, నద్వైతరహస్య ప్రదీప్తములైన గొన్ని విషయముల బ్రశ్నించెను. దూరముగబో శ శింప బడునది జడమగు శరీరమా, లేక సర్వాంతరమైన ఆత్మయా ? ఈ ఒక్క ప్రశ్నతో శంకరుడు, ఎదుటగలవాడు చండాలుడు గాడనియు, సాక్షాత్తు శివుడే యీ రూపమునవచ్చి, తనను బరీక్షింప నెంచెనని గ్రహించి, వెంటనే యీ రచనమును గావించెను, అంత బరమశివుడు సాక్షాత్కరించి అదృశ్యమయ్యెను. ఈ గాథ అంతయు సముచితమే. అద్వైతవాదము

102. Dr. S. Radhakrishnan . Indian Philosophy, Vol. 2

బ్రహ్మమును సర్వాతీతమనుటయేగాక, అదియే సత్యము, సర్వేతరము మిథ్య అని బోధించుచుండ, నిక నంటరానితనమెచట అని యథార్థమున నొక ఛండాలుడే ఎదురుతిరిగి ప్రశ్నించి యుండవచ్చును. అందులకుచిత సమాధానమును కవిసార్వభౌముడైన శంకరుడు ఒసంగియుండవచ్చును. అట్లు యథాతథముగాక దానిని అభౌతికము, అవ్యావహారిక మొనర్చుట ఆసమంజసమనిపించును

ఆటులే, ఆ కాలమున నొకదినమున శంకరుడు, ఒక విద్యార్థి కేవలము వ్యాకరణ సూత్రముల బఠించుచునుండ గాంచి, భక్తి తన్మయత్వమున మునుంగునట్లు 'భజగోవింద' శ్లోకముల జెప్పినట్లును చరిత్ర. ఆదియు నసమంజసమే. ప్రౌఢులు ప్రాథమికుల జూచి, విచారించి ఆతురత జెందుటయు నసమ్మతమే.

అంత, గొంతకాలమునకు శంకరుడు పూర్వమనేక పర్యాయములు వా వాసముండియున్న బదరీ-శ్రమమునకు జనెను. అచటనే తన పండ్రెండవ యేటనే శంకరుడు ఉపనిషద్భాష్య, సూత్రభాష్య, గీతాభాష్యములను రచించినట్లుకొందరందురు. ఆ భాష్యములు కాశీనగరమునందే రచితములని గొందరు వచించెదరు. ఎటులైనను ఏ గ్రంథములు ఎప్పుడెచట నిర్మిత మిలో నస్పష్టముగ వచింప నసాధ్యమే యగును. బదరికాశ్రమున శిష్య పరివేష్టితుడై శిష్యేతర శ్రోతలనేకులకు భాష్యశ్రవణము ప్రసాదించు చుండ, నతని ప్రఖ్యాతి దిగంతముల నిండెను. సంతసించువారిపోలె లోకమున నసూయాగ్రస్తులై కంటగింపుకొనువారును బహుళముగనే యుందురు. ఆ కాలమునందొక విచిత్ర సంఘటనము జరిగెను. ఒకనాడు భాష్య శ్రవణకాలమునకు వృద్ధ బ్రాహ్మణుడొకడరుదెంచి, శంకర వ్యాఖ్యా

నమును పలుమారు ప్రశ్నించుచు, ఖండించుచు దీర్ఘముగ శంకర సిద్ధాంత మును, ముఖ్యముగ సూత్రభాష్యమును ఎదుర్కొనెను. యువకమూర్తియై విద్యాచక్రవర్తియైన శంకరుడు వెనుకంజవేయక నా వృద్ధునితో సమర్ధ ముగ వాదించుచుండెను. ఈ తాత, మనుమలిరువురు ఘోరాఘోరిగ నహోరాత్రములు ఒక వారము బోరాడిన బిమ్మట, నా వృద్ధుడు శంకర సిద్ధాంతమునకు సంతసించి, ఆనుమతించి వెడలిపోయెను. యీ ఘట్టము గూడ మతస్థాపకుల జీవితములలో సామాన్యమే అయినను, ఆ వృద్ధుడు గట్టివాడగుటచే. నతని సూత్రకర్తయైన వ్యాసునిగా జిత్రించి. శంకరుడు గూడ గుర్తింపలేని అతని నిజవ్యక్తిత్వమును పద్మపాదుడు గ్రహించి. శివ కేశవ సంవాదము నిక జాలింపనర్థింప, శంకరుడప్పుడు గ్రహించి విర మించెనట ఇందును సూత్రభాష్యము న్యాయసమ్మతమని యనిపించుటకు నా వృద్ధ, శంకర సమాగమమును, వ్యాస శంకర సమాగమముగ నన్వ యించినట్లు ప్రస్ఫుటము. అంతియగాక 'కృతే విశ్వగురుర్బ్రహ్మ త్రేతా యాం ఋషిసత్తమః । ద్వాపరే వ్యాస ఏవ స్యాత్ కలావత్ర భవామ్య హం॥' (6.25) కృతయుగమున బ్రహ్మయును. త్రేతాయుగమున వసిష్ఠుడును, ద్వాపరమున వ్యాసుడును జగద్గురువులు. కలియుగమున జగ ద్గురువునై నేనే అవతరించితిని అను మతామ్నాయ మహానుశాసనమున శంకరవాక్యము 'తథా చ వ్యాసాదయో దేవా దిభిః ప్రత్యక్షం వ్యవహారం తీతి స్మర్యతే' (బ్ర.సూ.భా 1.3.33) వ్యాసాదులు దేవాదులతో బ్రత్యక్ష ముగ వ్యవహరించిరని స్మరింపబడుచున్నదను శంకరవాక్యములు వ్యాసుని బ్రాచీనునిగనే దెలుపుచున్నవి. కాని శంకరుకాలమువాడని అర్థస్ఫురణ మిడుటలేదు. అందుచే నా వృద్ధుడు వ్యాసేతరుడై, వ్యాసతుల్యమైన ఒక మహావ్యక్తి అయియుండును. అప్పటికి దాదాపు శంకరరచనములన్నియు

మిగిసి పై విధాన ితరుల విమర్శనలు, చర్చలతో నవసర నవరణల నాంచి, ఒక విసిష్టరూపమును బొందియుండెను అందుచే శంకరుడిక నెవ్వ ఆటంకమునులేక, ఆటంక మొదవినను ప్రత్యర్థుల భావజాలముల నాత్మ గ్రహించి, తదనుగుణ పూర్వపక్ష సిద్ధాంతముల సంసిద్ధపరచుకొని యుంటిచేత దేశముల దిగ్విజయయాత్ర కుపక్రమించి, దేశమునగల నద్వైతేత సిద్ధాంతముల ఖండించి, జయించి, పరిపుష్టమై జగచ్ఛ్రేయోసిద్ధి వీలసిలమైన అద్వైత సిద్ధాంత ప్రసరణమునకై దేశపర్యటనము గావింప ముమ్మిక్కుడయ్యెను.

దిగ్విజయ యాత్ర

చిద్విలాసయతి విజయముప్రకారము నాడు కాశీనగర పాలకుడైన చిత్సుసింహుడు, శంకరుని అప్రతిహత విద్యావైభవ సంపత్తిని గ్రహించి, గౌరవించి, అచ్చటనేయుండి తనకానందయును గలుగజేయుమని ప్రార్థింప శంకరుడిట్లను, నిజ కర్తవ్యస్ఫూర్తి గలిగినవాడు కావున, నొక రాజాశ్రయమున నొకచో గాలక్షేపము గావింప దానవతరింపలేదని యెరింగి, పరివ్రాజకత్వమే తన ధర్మమని అతనికి దెలిపి, అటనుండి పయనమయ్యెను. ఆనందగిరి, చిద్విలాసుల కథనము ననునరించి చూచుచో, నాడు శంకరుని సామాన్య సన్న్యాసివలె బర్యటింపక, రాజప్రాపకాకమున సిద్ధించిన అనేక రాజలాంఛనాది పటాటోపములతో దేశముల దిగ్విజయ యాత్ర

గావించినట్లు తెలియును ద్వారకాధీశ్వరుడైన సుధన్వ మహారాజు శంకరు గురువుగ స్వీకరించి, గురువర్యుని సేవాలాలసుడై, శంకరు వెంటనంటి యుండినటుల ముందు తెలియగలదు. కొందరి అభిప్రాయము ననుసరించి అప్పుడు శంకరునకు ఇరువది అయిదు వత్సరములుండెను.103 కాని కొందరు శంకరుడు కుమారిలుని గలియునప్పటికి పదునైదు వర్షముల ప్రాయమే అని తలంతురు.104

ప్రథమతః శంకరుడు తీర్థరాజమగు ప్రయాగక్షేత్రమును జేరి త్రివేణీసంగమ స్నానాదుల నాచరించుచు, నందలి జిజ్ఞాసువులకు బోధించుచు, ప్రత్యర్థుల నోడించుచునుండ నొకనాడు మీమాంసా శాస్త్రవ్యాఖ్యాన దురంధరుడైన కుమారిలభట్టు ఆత్మపవిత్రతకై తుషాగ్ని ప్రవేశింపనున్నాడని విని, ఆంతకుమున్నె అతనితో సంభాషింప నభిలషించుచున్న శంకరుడు, వెంటనే సమీపమునగల రుద్రపురమునకు గుమారిలు జూడ నేతెంచెను. ఈతడు జైన, బౌద్ధ, సిద్ధాంతముల నా యా గురువులనుండి నిగూఢరూపమున గ్రహించి, గుర్తింపబడి, బహిష్కరింపబడి, క్రోధావేశమున నా మతముల రాజాశ్రయబలమున రూపుమాపియుండి, అవసాన కాలమున గురుద్రోహ మహాపాతక నివారణార్థము, ప్రాయశ్చిత్తపూర్వకముగనిట్లు తుషాగ్ని ప్రవేశించి, మరణింప నుద్యుక్తుడైనట్లు పూర్వమే గ్రహించియున్నారము. శంకరుడటకు జేరునప్పటికే అతడు అగ్నిప్రవేశము గావించినట్లును, కొంతవరకు దహింపబడినను అతడు శంకరునితో

---

103. C.N.Krishnaswami Aiyar: The Three Great Acharyas p 21.

104. జినవిజయము : సంస్కృత చంద్రిక, 9, పు.6.

గొంతతనవు ప్రసంగించి, ఆనందించి, మాహిష్మతీ నగరమున గల, తన శిష్యులైన మండనమిశ్రుని జూపించి, దేహత్యాగము జేసినట్లును జరిత్ర వివరించును. కాని సర్వసంసిద్ధుడైయున్న కుమారిలుని శంకరుడు దర్శించి, చర్చించి, అతని సంకల్పమును మార్ప యత్నించి విఫలత నొంది యుండెను కుమారిలుడు, సుధన్వాది అనేక బౌద్ధ ప్రభువుల సంసర్గించి, వైదిక కర్మగాములనుగ నొనర్చి, వారిద్వార దేశమున వైదికమత స్థాపనము గావించిన మహాపురుషులలో నగ్రగణ్యుడు. అతని కాలమున నతని తెదుకు అనునదియే లేదని చెప్పనొప్పను. అతడు కామరూపమునబడు ఆస్సాము దేశమువాడనియు, తమిళదేశస్థుడనియు నందురుగాని, అతని ప్రత్యక్షమైన 'జిన విజయ' కర్తలు, అతని ఆంధ్రుడనియే తెలుపు చున్నారు కాని అతని జీవితకాలమంతయు ఉత్తర దేశమునసే గడచి, అచటనే అతని ప్రభావము ప్రసరించెనుగాని ఆంధ్రమున బ్రబలినట్లు గోచరింపదు. అది ఆంధ్రుల దురదృష్టము. అతడు క్రీ. పూ. 484 వ సంవత్సరమున, అనగా శంకరునకు పదునైదవ వర్ష ప్రాయమునందు నివంగతుడై యుండెను. అతడే జీవించియుండి, శంకరునకు, అతనికి సంవాదము జరిగియున్నచో చరిత్ర మరియొకరూపము నొందియుండెడిది. ఆ ప్రజ్ఞాశక్తి జయించినను, ఓడినను నాటి తాత్త్విక ప్రపంచ స్వరూపము వేఱువిధముగ నుండెడిది. అయినను, The story is not vouched for by any known history, and it has no significance to commend it.[103] ఈ శంకర కుమారిల సమాగమ గాథ, చారిత్రక సాక్ష్యములు గలదిగా లేకుండుటచే, దాని నమ్మతించుటయందు ప్రాముఖ్యత లేదని సూర్యనారాయణశాస్త్రి అభిప్రాయము. ఈ కథనము నిష్ప్ర

103. Prof.S.S. SuryanarayanaSastry : Sankaracharya, p17.

యోజనమని వచించి, for chronology does not favour it.[106] కాలక్రమము అనుగుణముగ లేదనియు దెలిపి, దానికి చారిత్రక ప్రామాణ్యము లేదని కృష్ణస్వామి అయ్యరు వ్రాసియున్నాడు. కుమారిలుడు శంకరునకు ప్రాచీనుడనియు వారిరువురి సమాగమము దుర్లభమని భాష్యాచార్యుల వాదము.[107]

శంకర, మండన సంవాదము

అంత యతిసార్వభౌముడు, కుమారిలునితో జర్చింప నవకాశమును గోల్పోయినందులకు వగచి, కుమారిలుని ముఖ్య శిష్యుడును, భావమరదియునైన మండనమిశ్రునితో వాదమునకై, మహిష్మతీ పురమునకు వెడలెను. ఈ నగరము మగధసామ్రాజ్యమునకు రాజధానిగ నుండెనని మాధవాదులు వచింప, నది హస్తినాపుర సమీపమున యని ఆనందగిరి వాకొనెను. రఘువంశము (6.43) యీ నగరము నర్మదాతీరమున గలదని తెలుపుచున్నది. అటులే మాఘకావ్యముగూడ (2 64) తెలుపుచున్నట్లు తెలాంగు తెలుపుచున్నాడు. ఎట్లైనను మండనపండితుడు అచట రాజగురు వగుటచే నత్యధిక భోగభాగ్యముల దులదూగుచు, ననేక శిష్య సంచయ

---

106 C.N.Krishnaswami Aiyar: The Three Great Acharyas p 28

107. Pandit N. Bhashyacharya; The Age of Sankaracharya. p 17,

మునకు గర్మకాండప్రబోధ గావించుటయేగాక, ఆతని గృహ ప్రాంగణ మున ముందునుంపబడిన చిలుకలను, 'స్వ తః ప్రమాణం ప ర తః ప్రమాణం కీరాంగనా యత్ర గిరం గిరంతి' (8.6) వేదములు స్వతః పరతః ప్రమాణములే అనురీతి పఠించుచుండు సంపూర్ణ వైదిక కర్మభూ సమ్మర్దమైన వాతావరణమును అతడు అత్యంత శక్తియుక్తుడై గావించి యుండెను. ఇతడు కుమారిలుని శిష్యుడగుటయేగాక అతని భావమరది అనియు దెలియుచున్నది. మరియు 'మీమాంసానుక్రమణిక' 'విధివివేక' మొదలైన గ్రంథములగూడ రచించి, అప్పటికే ప్రఖ్యాతుడై యుండెను. ఇట్టి పత్యర్థితో శంకరుడు వాదించి, జయించి అద్వైత ప్రతిష్ఠ గావింప వలయును. శంకరు జీవితమున నీ సంఘటనయే అత్యంత ప్రధానమై, ఆతని జీవిత విధానమున నొక నూతనాధ్యాయమును ప్రారంభింప జేసినదని జెప్పనొప్పును మండనుని ఓటమితో, నాటి కర్మవాదులందరును దల యొగ్గుటయేగాక మగధాధీశ్వరునితోబాటు అనేక రాజవర్యులు శంకరునకు ఆధీనులై, శంకర సంకల్పమైన అద్వైతసిద్ధాంత స్థాపన కార్యమున విజ యము జేకూర్చిరి. అందుచే నీ సంఘటనము మిగుల ప్రధానము.

కుమారిలు ఆ దే శ ము న మాహిష్మతీ నగరమున కేతెంచిన శంకరుడు మండనుని విద్వాంసవాదుల విషయము పూర్వమే వినియుండి ఆనందమున నతని నెదుర్కొనుటకు నేతెంచియుండుటచే నతని రాజ యోగ్య వైభవాదుల గూడ గాంచి, ముగ్ధుడై అతనితో వాదింప నతని గృహమున కరిగెను. మండన మిశ్రుడితడు గాదనియు, నా మండన మిశ్రుడు 'బ్రహ్మసిద్ధి' అను అద్వైత గ్రంథమును రచించియుండె వనియు, నితడు శంకరునకు పూర్వుడనియు సూర్యనారాయణశాస్త్రి

అభిప్రాయము[108] మాధవుడు తన గ్రంథమున 'మండన పండిత' (8. 1, 4, 7, 33. 52. 13) 'మండన' (10.73) మొదలగు పద ముల నుపయోగించుచు, 'మండన మిశ్రః' (10.74) అనికూడ ఉపయో గించియున్నాడు. పరాభూతుడై, అతడే సురేశ్వరుడై నట్లుగూడ (10.104) మాధవుని గ్రంథము. కాని అద్వైత గ్రంథకర్త అగు మండనుని మిశ్ర పదము కర్మమార్గగామి అయిన మండనునికి గాలాంతరముగ సంక్రమింప బడి యుండవచ్చునని సూర్యనారాయణశాస్త్రి నమ్మకము. అంతియగాక మండనమిశ్రుడు వేరనియు శంకరుడు వాదించినది విశ్వరూపాచార్య నామధేయుడనియు గురువంశ కావ్యరచయిత రామశాస్త్రి కథనము. (2.46) కుమారిలుడే 'శిష్యో మమా స్తి మగధేషు స విశ్వరూపా' అని వచించును. అతనికే ఉభయభారతి అని, సరస్వతీ స్వరూపమైన పత్ని గలదనియు గుమారిలుడు శంకరునకు చెల్పును. (2.46) ఆ విశ్వరూపుడే 'సురేశ్వరా చార్యసంజ్ఞాం' (2.51) సురేశ్వరాచార్య నామమును తురీయాశ్రమమున గైకొనినట్లును గురువంశ కావ్యము తెలుపుచున్నది. పూర్వోక్తచందము, శంకర కాలానంతరము అనేక శతాబ్దములు గతించిన బిమ్మట, నాడు దేశ ములగల గాథల ననుసరించి యీ చరిత్రము అల్లబడి యుండుటచే, నిట్టి దోషములు సహజముగనే పొడముచుండును. మండనుడే విశ్వరూపుడై, ద్వితీయ నామమును గలిగియుండవచ్చును. కాని మిశ్ర పదము పూర్వా చార్యునినుండి కాలాంతరమున నితనికి అన్వయింపబడి యుండనగును. అందుచే మిశ్రపదములేని మండన పండితుడే విశ్వరూపాచార్యుడు. అతడే శంకరునితో మాహిష్మతీ నగరమున సిద్ధాంతచర్చ గావించి పరాభూతుడై

108. Prof. S.S. Suryanarayana Sastry : Sankaracharya, p 17.

సురేశ్వరుడై యుండుననుట సమ్మతమగును. విశ్వరూపుడే సురేశ్వరుడను విషయము మరల స్థలాంతరమున గాంచెదముగాక

మాధవీయము ననుసరించిచూచినచో, నట్లు స్వగృహమునకేతెంచిన యతీశ్వరుడైన శంకరుని మండనపండితుడు సగౌరవముగ నాహ్వానింపము. నాడు తనయింట భిక్షకార్యమగుటచే. తన్నిమగ్నుడైయుండు మండనునెదుట శంకర 'సంయమేంద్రుడు గోచరింప, వైదిక కర్మవిశ్వాసముగల మండనుడు కర్మత్యాగియైన శంకరు జూచి, ఉగ్రుడై అగౌరవించెను. అచ్చట వారిరువురికి జరిగిన సంభాషణము ఔచిత్యము నుండి తొలగి పండితచర్చ యనిపించుకొనకుండుట చింతనీయము. వారిరువులట్లు కలహపడుచుండ, నటనున్న బ్రాహ్మణులు వారి సమాధానపరచిరి. అంత శంకరుడు కర్మ, బ్రహ్మవాదమునకు మండనుని ఆహ్వానింప నందులకు నతడును సమ్మతించెను.

కాని యిరువురు వాదులాడుకొనువేళ వారి జయాపజయముల దీర్మానింప, సమర్థులగు మధ్యవర్తి యొకరుండవలెను. అందులకు నిరువురును సంప్రతించుకొని, మండనుని సతీరత్నమగు ఉభయభారతినే అధ్యక్షస్థానమునకు నాహ్వానించిరి. ఆ దేశాధిపతియే మధ్యవర్తి స్థానమున నుండియుండునని కృష్ణస్వామి అయ్యరు భావించును గాని, ఆ స్థానము నలంకరింప సర్వశాస్త్ర విద్యాపారంగతులకే సాధ్యము గాని దేశాధిపతులకు అసాధ్యము. అందుచే నెల్లవిధముల నర్హతగల నా సరస్వతీరూపిణి యగు ఉభయభారతినే వారిరువురు ఎంచుకొని యుందురు. మరల, నిచట ఒక ఒక విచిత్రము. భర్తృవిద్యావైభవమును భార్య పరీక్షించుట ; అటుపై ఒక సన్న్యాసియొక్క ప్రజ్ఞాకౌశలమును ఒక స్త్రీ పరీక్షించుట ; ఇది ఒక

అపూర్వ సంఘటనము. శాస్త్రాధ్యయన బాహ్యాలని నేడు అనబడు త్రీలోక మునకే యీ ఘట్టము కనువిప్పు. భర్తృ పరాజయానంతరము తాగూడ నోడి, శంకరు ఆహ్వానముపై దాగూడ సన్న్యసించి, శృంగేరి జేరి, అనాధారణ విద్యాపాటవముతోసహా సాధనానుభవాదుల నార్జించి, పరిసరముల బుటీత మొనర్చి, నెల్లరచే ముఖ్యముగా శంకరునిచేగూడ బూజింపబడుట గమనార్హము. ముఖ్యముగ ఆమెతో బూర్వపరిచయమొ లేక, నామె ప్రజ్ఞా విభూతుల దెలియని శంకరుడు ఆమెయొక్క అధ్యక్షతనెట్లు సమ్మతించెను ? మీదుమిక్కిలి ఆమె తనకు ప్రత్యర్థియైన మండన పండితుని భార్యగదా ! కాని కుమారిలుని నుండియు, మరి యితరులనుండియు శంకరుడు ఇతఃపూర్వమే యీ పండిత దంపతుల ప్రశస్తి వినియుండును. ఆమెయొక్క నిష్పాక్షిక స్వభావము, సుగుణ సంపదల నాకర్ణించి, విశ్వసించి యుండుటచేతనే శంకరుడు అంగీకరించెనని దోచును.

అంత, నామె మధ్యవర్తిత్వమున శంకర, మండన సంవాదము సాగెను. ఆమెకు గృహకృత్యములకు, మధ్యవర్తిత్వమునకును కాల వ్యవధి చాలక, అసగా వారి వాద ప్రతివాద సమయముల సంపూర్తిగ నట గూర్చుండజాలక, వారిరువురి కంఠముల రెండు పుష్పమాలల వైచి, ఓడినవారి హారము వాడునని చెప్పి తన గృహకార్యనిర్వహణమున నుండెడిదట. కాని అడ అసమంచితమే. మధ్యవర్తి సాక్షాత్తుగ నక్కడనేయుండి, వారి వివాదవిభానమును, బూర్వపక్ష సమాధానముల నారయుచు, నవసరమునసరించి సవరించుచుండు కర్తవ్యముగూడ అధ్యక్షునికి ముఖ్యము. ఆమె ఆ విధముగనే తన బాధ్యతను నిర్వర్తించియుండును. కాని ఆమెయు, గర్మ మార్గావలంబినియై ఆదర్శ గృహస్థుడైన మండనపండితుని సహధర్మ

చారిణి యగుటచే నామెయు గార్హస్థ్య ధర్మముల నాదర్శ ప్రాయముగ నిర్వర్తింపవలయుగదా యను తలంపున, నామె వాదకాలమున నట లేనటుల, చరిత్రకారులు ఉత్తర కాలమున జిత్రించిరి. అచట నా అభౌతిక శక్తిని గల్పించి, మాలల జిత్రింప నవసరము కానరాదు. అంతియగాక భర్తృ పరాజయానంతరము ఆమె దూర్వాస శాపగ్రస్థ యగు సరస్వతి యగుటచే, దన నిజత్వమును స్మరించి, వెంటనే దివికరుగ సంసిద్ధముకాగ, శంకరుడామెను ప్రార్థించి, తమతో శృంగేరికి గొంపోయి, అట ఆమె కొక ఆలయమును నిర్మించినట్లు నుండుటచే, పుష్పమాలాపద్ధతివలన నామె విద్యాతిశయము బహిర్గతము కాకుండెడిది. అందుచే నా విదుషీమణి, యథావిధిగా వారి సంవాదకాలమున నుచితాసనోపవిష్టయై, సంవాదమును శాస్త్రీయముగ నిర్వర్తించి యుండుననియు, నందుచేతనే శంకరునకు ఆరాధ్యదేవతగ మాపొందియుండునచియు దీర్మానము.

బ్రహ్మకర్మ లుభయములు చర్చించుకొనుచు, జిజ్ఞాసువులకానందము గలుగ,వరుసగా నేడు దినములు వాద, ప్రతివాదముల సాగించిరి అందు పూర్వోక్త మీమాంసాశాస్త్రములేగాక వ్యాకరణ న్యాయాదులును బ్రతిధ్వనించెను. అఖండ విద్వాంసులు ఒకచో జేరి ప్రసంగించుకొను కాలమున సర్వశాస్త్రములు నృత్యముగావించుగదా యిక, జగత్ప్రసిద్ధ ప్రజ్ఞానిధులిరువురు ప్రత్యర్థి పరాజయాపేక్షతో గావించు ప్రసంగములలో వేద వేదాంగములా, వ్యాకరణ న్యాయములా, పురాణేతిహాసములా, భలోక్తులా, పరిహాసములా ఒకటేల సర్వవిధ ప్రసంగములందు దండవించి యుండుననుటకు సందియములేదు. అంత నేడవనాటికి మండనుడు శంకరు విద్యాపాటవమునకు, వాద ప్రౌఢిమమునకు, పూర్వపక్ష సిద్ధాంతముల తాడన

ములకు, ఉక్కిరి బిక్కిరి అయినవాడై ఓటమికి సమ్మతించెను. అంత టితో అద్వైతవాద జయభేరి ప్రథమతః శంకరుకాలమున నా మాహిష్మతి నగరమున దేశమెల్లెడల ప్రతిధ్వనింప ఆకాశము పిక్కటిల్ల మ్రోగెను.

Acc No. 27241
8.45
ANU

ఉభయభారతి-5

20-200

అంత నుభయభారతి యోచించి, వాదన రంగమునకు పూర్వము ప్రతిజ్ఞానుసారము మండనుడు శంకరశిష్యుడై తురీ యాశ్రమమును స్వీకరింపపలయునుగాన, నిక దనకు లోకమున కర్తవ్యము అభావముగాన నటనుండి వెడలిపో దీర్మానించుకొనెను. కాని శివంకరుడైన శంకరుడామెయీద గల గౌరవాతిశయముల స్మరించి, ఆమెను వారించి, తన శిష్యగణములతో సహా తన వెంటనుండ సమ్మతింపజేసి, శృంగేరి మఠ స్థాపనానంతరమూ మె నటనుంచెను అట నామెయు, నధిక తపోగరిమచే నెల్లర భక్తిప్రవత్తుల కాకరమై, అచిరకాలమున సర్వజిజ్ఞాసువుల కారాధ్యయై, మహానమాధ్య నంతరము ప్రత్యేకాలయమున బూజింపబడు ఆర్హతను సంపాదించినదని తెలియుచున్నది.

ఈ యుదంతమునకు భిన్నముగ చరిత్రకారులు గాథను ఒకించుక పెంచి, శంకరునకు ఔన్నత్యమును జేకూర్ప యత్నించినట్లు కానుపించును. భర్తృ పరాభూతత్వమును దీర్మానించిన అధ్యక్షురాలగు ఉభయ భారతి ఆ అధ్యక్షస్థానమును వీడి, పూర్వముండిన నిష్పాక్షికత్వమును

పదలి, భర్తృ పక్షము వహించి, అంతవరకు మండనుని అర్ధస్వరూపమునే శంకరు డోడించినట్లును, మండనుని అర్ధాంగినిగూడ జయించిన గాని అతని జయశ్రీ సమగ్రము గాదనియు బ్రకటించెను. అందులకు మండనుడుగూడ బలపరచెను కావ శంకరుడుగూడ నియ్యకొనెను. అట్లు గాక ఆమెతోగూడ వాదించి జయింప, శంకరుడే ఆమెను వాదమున కాహ్వానించెనని కొందరు వాకొనిరి. అదియునుగాక ఆమె సరస్వతీ స్వరూపమగుటచే శాపవిమోచనమున మరల బ్రహ్మలోకమున కరుగ సంకల్పింప, శంకరుడామెను మంత్రబద్ధము గావింప, నామె వెనుదిరిగి, మండన పక్షము వహించి, శంకరునితో వాదింప బూనెనని కొందరి రచనము. ఎటులైనను శంకరునితో నామె వాదమునకు నుద్యుక్తురాలయ్యెను. అట్లు ప్రారంభింపబడిన శంకర భారతుల సంవాదము, పూర్వవాగ్వివాదములకు మించినదై, దిక్కులు మారుమ్రోగ ఊర్ధ్వలోకముల దేవతాగణమే శ్రోతలై అనందించుచున్నటుల ఎడతెగని విధానమున పదునెడు దినములు సాగెను. ఆధ్యాత్మిక విద్యా స్వరూపుడై చిద్రూపుడైన అపర శంకరునకును, సర్వవిద్యాపావపమైన అపర శారదకును జరుగుచున్న ఆ సంవాదము నాలకింప సహస్రాకర్ణములైన జాలునా ? దేవతలైన, వారి భావప్రవాహముల గ్రహించి అనసరింపగలరా ? చివరకు నపర సరస్వతి, అపర శివుని వాదాభూతములకు భరింపజాలక నోటమి కంగీకరించి పూర్వోక్తచందము శంకరాదుల ననునరించి శృంగేరికి జేరెను అని గురువంశకావ్యము తెలుపుచున్నది.

———

అమరుకకాయ ప్రవేశము

కాని యీ గాథ యింక గొంచెము జెంపుజేయబడినది. ఓటమికి జేరువయగుచున్న ఆ భారతి సామాన్యవాదవిధానమును ద్యజించి, పెద్ద ద్రోవ ద్రొక్కి, అస్ఖలిత బ్రహ్మచారియై, శైశవనమునసే యత్యాశ్రమ స్వీకారము గావించి, ప్రపంచము నేమాత్రమెరుంగని ఆ బాలసన్న్యాసిని బొచితినిగూడ బాటింపక గామశాస్త్ర రహస్యముల బ్రశ్నించెను అందులకు జకితుడై శంకరుడు, తద్విద్యాప్రవేశము తనకు బూరి గా నభాషమగుటచే జేయునదిలేక, నొకమానము గడువునర్థించి. మాహిష్మతినివదలి కామశాస్త్ర గ్రహణాన్వేషణమున బయలుదేరెను.

మరల నిటనొక అసందర్భము గోచరము. మండన శంకరులు కర్మ, బ్రహ్మముల బ్రాధాన్యవిషయమై వాదులాడుకొనుచు భారతిని మధ్యవర్తిగ నుంచియుండిరి. అందు శంకరుడు సర్వజ్ఞుడనని చెప్పుకొని, ఏ విషయమునసై న దననోడింప మండనుని సవాలుజేసియుండ దు అందుచే నింతవరకు జరిగిన వాద విషయమునకు విరుద్ధముగ నెవరోగాక, నింత వరకు మధ్యవర్తిగ బ్రవర్తించియున్న భారతియే నియమములను బాటింపక నసభ్యముగ గామశాస్త్రవిషయ ప్రశ్నముగావించుట విపరీతముగనున్నది. అందును ఆమె పూర్వ కర్మ కాండను భర్తతోసహా తు చ తప్పకుండ అనుసరించుచున్న పతివ్రతాశిరోమణియైయుండి, తన ధర్మపాలనమును ద్యజించి, అసందర్భముగ భర్త యెదుటనే పరపురుషునితో, నందును ఒక సన్న్యాసితో నిట్లు కామశాస్త్ర ప్రసంగము జేయుట మిగుల ఆశ్చర్య కరము. అంతియగాక ఆమె సరస్వతియు గూడ । ఇంత వైపరీత్యము యీ

సందర్భమున గోచరించును. ఇటుల అసందర్భముగు ప్రశ్నముల గావించిన భారతిపై, మరల శంకరునకు అపార గౌరవమెట్లుద్భవించి శృంగేరికాహ్వానించెనో ।

మండన, భారతులచెంత కాలవ్యవధిగోరిన శంకరుడు, కామశాస్త్రాధ్యయనమునకుచిత్రమగు అవకాశమునకై అన్వేషించుచు జనుచుండగా నొకచో నర్మదానదీతీరమున నొక కశేబరము జూచి గొందరేడ్చుచు, నా శవసంస్కారమును గావింప వేచియుండుట శంకరుడు గాంచి, వెంటనే యొక అపూర్వయోచన భావీధి దోప, బ్రక్కనున్న శిష్యుల సంబోధించి, తా నాశరీరమును ప్రవేశించి, తనకు గొరవబడిన విద్యను నేర్చి యేతెంచెదననియు, నంతదనుక దన స్థూలశరీరమును ఒక వృక్షకోటరమున సంరక్షించుచుండుడని ఆజ్ఞాపించి, తన అద్భుత యోగశక్తి చే నా మృతకశేబరమున ప్రవేపిశించెను. యథార్థమైన శంకరు దేహము చైతన్యముదప్పి భూమికొంగగ శిష్యులు పదిలపరచిరి వెంటనే ఆ మృతశరీరము చైతన్యవంతమై నిద్రనుండి మేల్కొనినరీతి లేచుటయు, నా బంధుమిత్రాదుల మందానందమున నా మృత్యుంజయుని వెంటగొని, వారి నివాసనగరమునకు గొంపోయిరి. అతడు అమరుకుడును ఒక రాజు. అమరక ప్రభు శరీరమునగల శంకరుడు, రాజభవనమున బూర్వరాజువలెనే నా యంతఃపుర స్త్రీలతో వ్యవహరించుచు, దనకు పూర్వశరీరమున లోపించిన శాస్త్రరహస్యముల గ్రహించుకొనుచునుండెను. అచట వత్స్యాయన కామసూత్రమును గూడ అధ్యయనముగావించి, అమరుక శతకమను నొక కామకలాతత్త్వమును విరచించి, శంకరుడా నిర్మదాతీర అమృతపురమున (ఆనందగిరి) జిజ్ఞాసువై యుండ, నా అంతఃపురాంగనలు పూర్వ రాజతత్త్వమునకును

యీతనికిని గల తారతమ్యముల గ్రహించి పూర్వ అమరుక మృత కళేబరమున నొక మహాత్ముడు ప్రవేశించెనని విశ్వసించి, ఆ ప్రాంతముల గుప్తముగనున్న కళేబరముల దహింప సేవకుల బనిచిరి. అట్లు గావించినచో నా మహాత్ముడు అమరుక శరీరమును బరిత్యజింపక నందేయుండుననియు, గాన అమరుకుని దాము బొండియున్నట్లగునని వారి అభిప్రాయము. కాని అంతవరకు బరిసరములలో మునిగి పూర్వస్థితిని మరచియున్న శంకరుడు రాణీబృందము తనకు దెలియకుండునట్లు దేహదహన కార్యమునకు ఆజ్ఞల నొసంగియున్నను, చతురుడైన శంకరుడు ప్రమాదమును గ్రహించి అమరుక శరీరమును వీడి, తన పూర్వ శరీరముగల స్థలమునకు విహంగ మార్గమున నేతెంచెను. కాని యీలపల కాలమధిగమించుటయు, గురు వింకను రాకుండుటయు గాంచి అంతవరకు నిరీక్షించియున్న శిష్య బృందము గుర్వన్వేషణమున వెడలియుండుటచే, నెట్టకేలకు రాజసేన కోటరమున యీ శరీరమును గాంచి, దహించుటకు బ్రారంభించిరి. శంకరుడరుదెంచువేళకు శరీరము కొంచెము కాలుటగాంచి, శంకరుడాతురతతో నందు బ్రవేశించి, నృశింహస్తోత్రాదుల గావింప, నా శక్తి చే నగ్ని జ్వాలలు అంతరించెను. ఇంతలో శిష్యులనుజేర, శంకరుడు శిష్యసమేతుడై మరల మాహిష్మతీనగరమునకు ఉభయభారతిలో జర్చకై వెడలిపోయెను.

ఈ గాథను యింక గొంచెము చరిత్రకారులు బెంచిరి. శంకరుడా యంగనామణుల సాంగత్యమున, రాజభోగలాలసత్వమున, దన ఆగమన కారణమునుగూడ విస్మరించి అమృత నగరముననే యుండెను సంకల్పించిన మానసము గడిచిపోవుటగాంచి, శిష్యులు ఆతురతజెంది విచారించుట గాంచి, బుద్ధి కుశలుడైన పద్మపాదుడు కొందరితో గుర్వన్వేషణమున కై

వెడలెను. ఆనేక రాష్ట్రముల వారు గ్రుమ్మరినట్లు మాధవుడు రచించెను గాని, ఆనందగిరి అమరుకస్థానము నర్మదాతీరముననే అనియు, బద్మ పాదాదులు వెంటనే నా అమృతనగరమున కరిగిరనియు దెలిపెను. అట్లు అమరుకుని శరీరమున మహాత్ముడెవరో ప్రవేశించెనను జనవాక్యమును విని, శంకరుడచ్చటనే యున్నటుల గ్రహించి, అమరుక రాజు సందర్శనమును గోరి దర్శించి, వేదాంతజ్ఞాన ప్రబోధక శ్లోకముల నసాధారణలీల గానమొనరింప, నా అమరుక శరీరస్థుడైన శంకరుడు పూర్వ స్మృతి గలిగి గాయకుల బనిచి, వెంటనే పరకీయ దేహమును ద్యజించి, నిజశరీరమునకై యన్వేషించి, ప్రవేశించినట్లు గ్రంథకారులు రచించిరి.

ఈ చిత్రణము చాల శోచనీయము. రచయితలు శంకరునకొన్నత్యమును గడించిబెట్ట యోచించిరేగాని, దానిమూలమున నా యతీశ్వరుని కీర్తి కొక ప్రబలాఘాతమును గల్పించిరని తెలుసుకొనలేకపోయిరని తోచును. Quite apart from the miraculous elements in this story it offends us by the introduction of an unnecessary debate with the unforeseen consequence of Sankara's having to undergo experiences which he had deliberately renounced, this offends the moral susceptibility of many.[109] ఈ కల్పనమునగల సిద్ధుల విషయమటులుండ, హృదయపూర్వకముగ బరిత్యజింపబడిన విషయసుఖముల శంకరుచే ననుభవింపజేయు పరిస్థితుల గల్పించినట్లయీ అనవసర వివాద ప్రవేశము, మనకు మనోక్షోభము కలుగజేయును. ఈ సంఘటనము అనేకుల నైతిక విశ్వాసముల భంగ

109. Prof.S.S. SuryanarayanaSastry : Sankaracharya, p20.

వరచును అని సూర్యనారాయణశాస్త్రి వచించుచు. సామాన్య ప్రజానీకము యొక్క ప్రశంసలకై యీ చిత్రణము జేయబడినచో. was Bharati the incarnation of Saraswathi, also to be included among these ? 109. సరస్వతీ అవతారమైన భారతినిగూడనందు జేర్చవలయునా అని అతడు ప్రశ్నించెను. అట్లుగొందరి తత్త్వముల సంతృప్తి పడుప నది కల్పింపబడినచో, What of the rest who are offended at the incapacity; or else of the lapse, of their idol ? 109 తమ ఆదర్శమూర్తి అయిన శంకరుని అసమర్థతయో, లేక లోపమో అగు దీనిగాంచిన, నితరుల జిత్తవృత్తుల గతి ఏమి కావలయుననియు నతడు బాధజెందెను. The whole story of the transference of Sankara's soul into Amaruka's body has to be rejected as being undemonstrable, the more because the motive assigned for this adventure is after all very silly and inconsistent with the learning and subsequent conduc of Bharati 110 అమరుక శరీరమునకు శంకరుని పరకాయప్రవేశ కథనము అసాధ్యమగుటచే త్యాజ్యము. మీదుమిక్కిలి భారతికిగల విద్యకును, తర్వాత ఆమెయొక్క ప్రవర్తనమునకు అది అసందర్భముగనుండి, దానికై వచింపబడిన యుద్దేశ్యములు మిగుల నవివేకముగ నుండుటచే వర్జనీయమని కృష్ణస్వామి అయ్యరు వక్కాణించెను. అట్టి సిద్ధులు యోగశాస్త్రమురీతి

---

109. Prof. S. S. Suryanarayana Sastry : Sankaracharya, p 20.

110. C.N.Krishnaswami Aiyar: The Three Great Acharyas p 37.

సుసాధ్యములేయగును గాని యీ సందర్భమున నయుక్తికమును అన ద
ర్భమునని అభిప్రాయము.

గురువంశకావ్యమున బై గాథ చాల మార్పులతో వర్ణింపబడినది.
కుమారిలు దర్శించిన శంకరునకు నా పండిత వరేణ్యుడు, మగధదేశమున
గల తన శిష్యవర్యుడైన విశ్వరూపాచార్య ఉభయభారతులగూర్చి
'శిష్యో మమాస్తి మగధేషు స విశ్వారూపా భూమౌ ప్రసిద్ధసుగుణోఽఖిల
శాస్త్రవేత్తా । తస్యాంగనా వసతి చోభయభారతీతి ప్రౌఢాకళాసు సకలాసు
సరస్వతీ ప్రాక్॥' (2.46) భూమండలమున ప్రసిద్ధుడై, సుగుణవంతుడై
సకలశాస్త్రవేత్తయగు విశ్వరూపుడు నా శిష్యుడు మగధలో గలడు. సకల
కళలలో ప్రౌఢయై, పూర్వము సరస్వతియైన ఉభయభారతి అని అతని
పత్నియు గలదు అని వచించి, ఆ యువతీలామమును జయించినచో
విశ్వరూపుడు నీ భాష్యములకు వార్తికాదుల రచించునని ఆదేశించెను.
అంత శంకరుడు శిష్యనమేతుడై అరుదెంచుచుండ, విద్వాంసుడై నమండన
మిశ్రుడు శంకరు జూచి ఆతిథ్యమొసంగి, బోధింప ప్రార్థింప శంకరుడాతని
నోదార్చి, ఆశీర్వదించి బోధించి మగధదేశమునకు జేరెను. అట విశ్వ
రూపుని గృహమునకు జేరగ నాదంతపలీ యతిరాజును సత్కరించి ఆతిథ్యా
మిడి భిక్షావందనాదులగూడ గావించిరి. అంత శంకరు సంకల్పము నెరింగి
విశ్వరూపుడు శాస్త్రచర్చకు శంకరునితో దలపడి, సరస్వత్యవతారమైన
ఉభయభారతిచే సాక్షిగనుంచి (2.56) నప్తదినములు చర్చసాగించి
యోడుటయు, అంత భారతి, శంకర, విశ్వరూపుల నా దినము భిక్షావంద
నమున కాహ్వానించి విశ్వరూపుడు శంకరు శిష్యుడై యత్యాశ్రమ గ్రహణ
మునకియ్యకొనిన అనంతరమున దూర్వాస శాప విముక్తినొంది 'అంతర్ధే'

(2.54) అంతర్హితమయ్యెను. విశ్వరూపుడు శంకరు ననుసరించి నన్న్యసించి, సురేశ్వరాచార్య పట్టమునొంది కాలాంతరమున శృంగేరిపీఠము నలంకరించెను.

కాని యీ గ్రంథము అమరుక గాథను భారతీ సందర్భమున నన్వయింపక, కాశ్మీరమున సర్వజ్ఞపీఠమును అధిష్ఠింప దక్షిణద్వారమును శంకరుడు జేరగా నాకాశవాణి అతని సంబోధించి, సర్వశాస్త్ర ప్రవీణుగ నతని బ్రశంసించి, వాత్సాయన శాస్త్రమున ప్రశ్నింప, (3. 27) శంకరుడు వ్యవధిగోరి అమరుక కాయప్రవేశము గావించి, (3. 8) అర్హమైన అనుభూతుల సంపాదించి, ఆ శరీర త్యాగమున నిజ శరీరమునజొచ్చి ఆ వాణిని సమాధానముల దృప్తిపరచి, సామాన్య పాండిత్యమునకు దుర్లభమైన ఆ సర్వజ్ఞపీఠమును శంకరుడధిష్ఠించి అలంకరించినట్లు గురువంశ కావ్య రచనము. ఇచటనైన సర్వజ్ఞత్వమున గామకళాశాస్త్రము అంతర్గతమా అను సంశయము దోచును. అదియు నితరులుగాక నిటగూడ వాణియే శంకరు బ్రశ్నించుట అసందర్భము. కాన యీ అమరుక కాయ ప్రవేశన గాథయే కల్పితమనునమ్మకము దోచును.

పూర్వోక్త చందము శంకరుడు అమరుక శరీరమును బాసి, స్వశరీరగతుడై, శిష్యసమేతముగ భారతీ మండనుల జెంతకరు దెంచెను. భారతియు, శంకరు సమాధానముల గాంచి సంతోషించి, తన యోటమినిగూడ ప్రకటించెను. అపుడు, వీరిరువురి సంవాదకాలమున వేలొక అధ్యక్షులున్నట్లు గ్రంథములు వాకొనలేదు గదా! అట్లు, శంకరుడు విద్వాంసుడుగ అనగ గేవలము వైదికవిద్యా పారంగతుడుగ

జెల్వొందుటయేగాక, భారతీ సంవాదమూలముగ సర్వజ్ఞుడని బేరర్వడసెను అతనికాఘనతను ప్రసాదించుటకే సరస్వతి భారతీరూపమున నీ గాధను నడిపెనని గొందరు తలంచెదరు. అది సమంజసము కానేరదని పూర్వమే చూచియుంటిమి.

పరాభూతుడైన మండనునకు, శంకర భగవత్పాదుడు ఆత్మబోధ గావించి, తత్వమసీత్యాది మహావాక్యముల నుపదేశించి తురీయాశ్రమము నొసంగి, క్రీ. పూ. 491 వ సంవత్సరమున సురేశ్వరాచార్యుడను నామము నొసంగెను. ఇంతటితో ఉత్తర భారతమున శంకరునకు ఎదురులేని బాటయై, ఎందేగినను పండిత పామరులేగాక, రాజాధిరాజులే రాజలాంఛనముల స్వాగతమొసంగి, సద్గురోత్తంసునిగ స్వీకరించుచు నంతవరకు ఆయా దేశములగల సర్వేతర మతముల నిరాకరించుచు, శంకర ప్రోక్త వైదిక అద్వైతసిద్ధాంతము నవలబింప దొడంగిరి. అప్పటికి శంకరునకు అప్రతిహతమగు కీర్తిచంద్రికలు ఆవరించెను అప్పుడు భారతియు, శంకరు గోర్కిపై నతని ననుసరించుచు, సన్న్యాసినివోలె కాలము పూర్ణ వైరాగ్యమున గడుపుచు, శృంగేరి మఠస్థాపనవర్యంతము శంకరునితో బర్యటించుచు, అంత త్వరితర సాధనాపటిమచే ననుభూతుల నార్జించి, సర్వారాధ్యయై యొప్పి, కాలాంతరమున శృంగేరిలో నొక ఆలయమున బూజింపబడుచుండెనని చరిత్ర తెలుపుచున్నది.

———

దేశపర్యటనము

అంత. శంకర యతిసార్వభౌముడు శిష్యగణములు వెంటరా, నతి జేగీయమానముగ దేశము నలుదిక్కులు అద్వైతమత స్థాపనార్థము బర్య టింప బ్రారంభించెను. సర్వ రాష్ట్రముల దేశపాలకులు, శంకరుని మిగుల గౌరవమున నాహ్వానించుచు అద్వైత ప్రచారమునకుపయు క్తమగుచుండిరి మాహిష్మతినుండి శంకరుడు మహారాష్ట్రముద్వార దక్షిణదేశమునకు బయనమయ్యెను మహారాష్ట్రమున మల్లరులనియు, గాపాలికులనియు, భై రవారాధకులగు తాంత్రికులు పెక్కురుగలరు వారి మతసిద్ధాంతమునకు, అనుష్ఠానవిధానమును ఖండించును, తదనుచరుల మార్చి, శిష్యులుగ అను గ్రహించుచు శంకరుడు దిగ్విజయయాత్ర గావించుచుండెను. శంకర వాద విధానములో నొక సామరస్యము ఇమిడియుండినట్లు ఆనందగిరి వచించెను ఒక స్థానమునకు జేరగనే శంకరుడా దేశమునగల పండిత సమావేశము నకు ఆహ్వానించి, వారి మతవాదమును, తత్సాధనా పద్ధతిని శ్రద్ధగా నాకర్ణించును. అంత సాకల్యముగ నా మతవాదమును జ ర్చి ం చి, ప్రథమతః త న కంగీకార విషయముల ప్ర క టి ం చి, అ ం త తన కంగీకృతముగాని విషయముల జర్చించి, తన సిద్ధాంతముల సమర్థించి పరములందుగల దోషముల జూపుటచే బ్రత్యర్థులు సులభముగా నతని భావములకు లొంగి, అనుచరులగుట ముఖ్య విశేషము. అట్లు ప్రయాణించు చుండగా మహారాష్ట్రమున నొకచో నొక కాపాలికుడు శంకరుని వేరు విధముగా దుదముట్టింప సమకట్టెను. Man's unhappiness comes of his greatness. తన ప్రతిష్ఠలననే మానవునకు దుఃఖము వాటిల్లును అని Carlyle కార్లైల్ అను సామెత రూఢివాక్యము గదా ! శంకరుకీర్తి

ప్రతిష్ఠలెందరికి అసూయా కారణములయి యుండెనో ! ఈ కాపాలికుడు తెగిడుటచే నతనిపేరు బహిర్గతమయ్యెనుగాని యింకెందరుండిరో ! నాడేల ? నేటికిని శంకరుని దూషించువారెందరులేరు ? అటులే యీ కాపాలికుడు ఎవరును ? ని కాలమునకో, అందరు నిద్రించు కాలమునకో శంకరుడుండు ప్రదేశమునకరిగి శంకరు శిరమును ఛేదింపయత్నించెను. కాని అతనికిమించిన శక్తిగల పద్మపాదుడడిగించి, వెంట నాతని చేత నున్న కరవాలమును దా లాగికొని అతని ఖండించెను. ఈ గాథను వేరు రీతిగా వాకొందురు. ఆ కాపాలికుడు, విద్యావంతుని రక్తసిక్తమైన శిరమును గాళి కర్పించినచో తనకు శ్రేయస్సు గలుగునని నమ్మి, ప్రత్యేకముగ శంకరు దర్శించి విన్నవించి, శిరము ఖండింపబడినను ఆత్మ అచ్ఛేద్యముగదా అని శంకరునికే బోధించి, శంకరు శిరమునర్థించెను. అంతలకు అద్వైతి అయిన శంకరుడు సమ్మతించి తా ధ్యానమునందుండు కాలమున, శిష్యాదులులేని సమయమును జూచి రమ్మని కాపాలికు నాహ్వానించెను. అతడారీతి నేతెంచినను, దురదృష్టమాతని ఆవరించి, పద్మపాదుని లేపి, సంహరింపబోయిన కాపాలికుడే సంహరింపబడునట్లు గావించెను. ఈ సంఘటనము శ్రీశైలమున జరిగెనని కొందరి భావము.

శిష్యగణము

ఆటనుండి గోకర్ణక్షేత్రమును దర్శించి, శ్రీవల్లి అను ప్రదేశము నకు శంకరుడేతెంచెను. అచట కేవల మూఢునివలె జూపడు ఒక శిష్యుడు శంకరు జేరెను. అచ్చటకాక శంకరుడు ప్రభాకర క్షేత్రమున నుండు కాలమున బ్రభాకరుడను నొక ద్విజుడు, శంకరువద్దకు దన మూఢపుత్రుని గొని వచ్చెను అని కొందరి రచనము. ఆ బాలుని గాంచి, శంకరుడు అతని గ్రహించి, కొన్ని ప్రశ్నముల నడుగ వెంటనే వా మూడబాలుడు పృథ్వీధరుడనువాడు, తన నిజత త్త్వమును దెలుపుచు నద్వైత ప్రసంగము గావించెను. అందరు ఆశ్చర్య చకితులైరి. ఆట నా బాలుడు శంకరు శిష్యునిగనే యుండిపోయెను. అప్పుడు అతడు వాకొనిన వాక్యములే శ్లోక రూపమున 'హస్తామలకం' అనబడి శంకరునిచేత వ్యాఖ్యను బొందినవని ప్రతీతి. అతని బ్రతిభమమున ఉదంకుడనియు నందురు. కాని శంకరు నాశ్రయించి సన్న్యశించి హస్తామలకాచార్యుడని యో గ పట్ట ము బొందెను. ఈతని తండ్రి ప్రభాకరుడే, ప్రఖ్యాత మీమాంసాచార్యుడైన ప్రభాకరమీశ్ర అని వాకొనబడినది కాని కాలభేదము గోచరించుటచే నది సముచితము గానేరదు.

అటులే, శంకరుడు కాశీక్షేత్రమున నుండు కాలమున మణికర్ణికా ఘట్టమున విడిదిజేసి యుండ, నా క్షేత్రవాసియగు విశ్వనాథాధ్వరి పుత్రు డైన కలానాథుడను బ్రాహ్మణుడు శంకరు దర్శించి మనోహరముగ తోటకవృత్తముల గానముజేసి, గురుభక్తిని గావించుటచే సంతసించి,

అనుగ్రహించి, శంకరుడు అతనికి సన్న్యాసమునొసంగి తోటకాచార్యు డనియు నామపట్టము నొసంగెను అతనికి పూర్వాశ్రమమున ఆనందగిరి అనియు, గిరి అనియు నామములు గలవు ఈ గిరినామక శిష్యుడు శంకరు జేరిన పిమ్మట ప్రతిదిన భాష్యపాఠమునకు అశ్రద్ధగ నాలస్యముగ నరు దెంచుచుండినను కరుణాళువు అయిన శంకరుడు ఆ శిష్యుడు వచ్చువరకు వేచియుండి భాష్యవివరణము గావించుచుండుట నిశిత శిష్యులకు బాధ కరముగనుండి, ఆ మందబుద్ధికై వేచియు డుట వ్యర్థమని వాదించిరి. అందులకు శంకరుడు మనసా చింతించి, అతని కృపాదృష్టుల నాశీర్వ దించుటచే, వెంటనే నతడు పూర్వపాఠ విషయముల జక్కని తోటక వృత్తముల గానము జేయనందరు విస్మయానందపులకితులై రి. నాటనుండి అతడు తోటకాచార్యుడనబడెననియు ప్రతీతి. పై విధానమున పద్మపాద, సురేశ్వర, హస్తామలక, తోటకాచార్యులనెడు నల్వురు ముఖ్య శిష్యులు శంకరునకేర్పడిరి. వీరే కాలాంతరమున శంకరస్థాపిత మఠ చతుష్టయమున కధ్యక్షులై రి.

పిమ్మట శంకరుడు దక్షిణాభిముఖుడై పయనించి, తుంగభద్రా నదీతీరమున ప్రవేశించి, అచ్చటి ప్రకృతి సౌందర్యమును అనుకూలతను దిలకించి, ఆనందముప్పొంగనట నొక మఠమును స్థాపించి, అందు శారదను ప్రతిష్ఠించెను. నాడుగల నా దేశపతి వీరసేనుడు, యీ నిర్మాణ మునకెక్కువ దోడ్పడెనని ఆనందగిరి వచనము ఆ మఠమునకధిపతిగ తన శిష్యులలో నఖండ విద్వద్వర్యుడైన సురేశ్వరుని నియోగించెను.

నాటికి, దా రచించిన భాష్యాదిక గ్రంథములు, సర్వజనసుబోధక ములు కాకున్నవని శంకరుడు గ్రహించియే యుండనోపు ; ఆ గ్రంథ

ములకు గొన్ని వివరణములవసరములని అతనికి దోచెను అందుచే శిష్యుల నొకదినము శంకరుడు చేరబిలిచి, సంకల్పమును వెలిబుచ్చి, తన గ్రంథములలో మణిపలె నతి ప్రధానమైన బ్రహ్మసూత్ర భాష్యమునకు వార్తిక వ్రాయుటకు, మిగుల విద్యానై పుణ్యములపసరముగాన సమర్థుడైన సురేశ్వరునికి ఆ కార్యమును నియోగించి, యితరులకు యితరము ల నొప్ప గించెను. కాని శిష్యులలో గలవరము దానితో ప్రారంభమయ్యెను. నల్వురిలో ప్రాధాన్యమునకై పెనగులాటలు మొలకెత్తెను. సురేశ్వరుడు సహజముగ మీమాంసికుడనియైను, కాలవశతః శంకరునకోడి న్యాయ బద్ధుడైమాత్రము శంకరానుచరుడుగ నుండెనుగాని మనసా గానేరడనియు, నందుచే నితడే భాష్యమునకు వ్యాఖ్య వ్రాయుచో నద్వైతమును ఖండించి, కర్మవాదమును సమర్థించుననియు, గాన నా ప్రమాదమును వారింప నతనికా కార్యనియోగము పాడిగాదని, యితర శిష్యులు పద్మపాదుని నాయ కత్వమున శంకరునితో విన్నవించిరి. అందులకు శంకరుడును విషమా వస్థలో బడి, సురేశ్వర వ్యతిరేక వాదము బలీయముగ నుండుటచే దన ప్రథమ సంకల్పమును మాని, భాష్య వివరణమును తరువాత ముఖ్యుడైన పద్మపాదునకు ఒప్పజెప్పి, సురేర్వరునిక బృహదారణ్యకాదికమునకు వార్తి కలను వ్రాసి, ప్రత్యేకముగ నొక అద్వైత గ్రంథమును రచింపనాజ్ఞ నిడ, నతడు మిగుల సమర్థముగ వాని రచించి, ప్రత్యేకముగ సుప్రసిద్ధమగు 'నైష్కర్మ్య సిద్ధి' అను అద్వైత గ్రంథమును నిర్మించి గురుకృపా పాత్రుడయ్యెను. అట్లుగాక సురేశ్వరుడే భాష్యమునకు వ్యాఖ్య రచించి యుండినచో నెట్టి యుద్గ్రంథముగ నది విరాజిల్లి యుండెడిదో! అసూయా గ్రస్థులు తా గావించు సాహిత్య ఘాతనమును గుర్తింపరుగదా!

పద్మపాదుడును పూర్వము కాశీ క్షేత్రమున ప్రాభాకర మీమాంసా వాదమును ఖండించినవాడగుటచే నా గ్రంథమున నా ప్రాభాకరీయమును అనేక పర్యాయములు ఖండించుచు, భాష్యవివరణమును గావించెను. అంతతో దృప్తిగాంచక, దన గ్రంథమును వెంటగొని, స్వస్థానమగు చిదంబరమును అట నుండి రామేశ్వరమును దర్శించిరా, గురు ఆనుజ్ఞను గైకొనివెడలెను. చిదంబరమున దన పినతండ్రియింటనుండి తన గ్రంథమును అచట ప్రదర్శించి వివరింప, నా యాప్తబంధువు ప్రాభాకర సిద్ధాంతావలంబికుడగుటచే జాల గోపము జెందెను రామేశ్వరయాత్రకై వెడలుచుండు పద్మపాదుడా గ్రంథమును అతనికి ఒప్పగించి, యాత్రానంతరము నా గ్రంథమును గైకొనిపోవదలంచి వెడలగా, గొంతకాలమునకు ప్రాభాకరవాద ఖండన వాక్యపూరితమగు నా గ్రంథముపై తన యక్కసును దీర్చుకొన నెంచిన పినతండ్రి ఆ గ్రంథమును దహింపజేసెను. పద్మపాదుడు యాత్రముగించుకొని అరుదేర, కాలవశమున నకస్మాత్తుగ అగ్ని మూలమున నీగ్రంథము ఎటుల దహింపబడినదో, తానెట్లు దాని రక్షింపజాలక పోయెనో, సర్వవివరముల పద్మపాదుని ముందుంచి అతని పినతండ్రి. ఆ ప్రబంధువు ముందువిచారించెను, ఇదియు నసూయాఫలిత మేగదా! భేదములున్నచో విద్యా ప్రౌఢత్వమున సాధింపనగును గాని యీ విధానము అతిహేయముగదా! కాని అవివేకులింతకన్న నేమి సేయగలరు! పద్మపాదుడంత జింతించి గురుపాదునికడకేగి వృత్తాంతమును దెలుప, శంకరుడును విచారించి పూర్వమాగ్రంథమును పద్మపాదుడు దనకు వినిపించెయుండుటచే విషయమును గ్రహించి, గ్రంథమును స్మరించి, పద్మపాదునకు దాని పునఃబహిర్గతము గావించెను. పూర్తిగ్రంథములో నైదుపాదములవరకే శంకరుడు చెప్పగల్గుటచే నది 'పంచపాదికా వివరణము' అనబడినది. కాని అదియు

బ్రహ్మసూత్రములలో మొదటి సూత్ర చతుష్టయముననే పద్మపాదుని వివరణము మిగిలియున్నది. ఇందు శంకరుని అధ్యాస భాష్యము అతివిపులముగ నుండి, యీ గ్రంథము యింక ననేక వృత్తుల, టీకలబొంది ప్రఖ్యాతమై యున్నది. కాని యిదియైనను శంకర సూత్ర భాష్యమునకంతటికి వివరణముగ, సమగ్రముగ నుండియున్నచో శంకరుభావములే మనకు సంపూర్ణముగ వివరణములతో లభించియుండెడివి. ఇదియే శంకరభాష్యమునకు బ్రథమ వివరణగ్రంథము, మరియు శంకరుని సాక్షాత్తు శిష్యునిచే రచితము. అదియు సంపూర్ణముగ జిజ్ఞాసువులకు లభింపకుండుట దురదృష్టమే.

మాతృవియోగము

శంకరుడు శృంగేరిలోనుండు యీ కాలమున, దనతల్లి ఆర్యాంబ యవసానస్థితిలో గలదని గ్రహించెను. చిత్సుఖుని బృహచ్ఛంకర విజయములో శంకరుడు మాతృవియోగము, శంకరు గోవిందునివద్ద తురీయాశ్రమమునుగొని, బదరి కైలాసాదుల దిరిగి మరల బదరికాశ్రమమును జేరియుండగా జరిగినట్లు గలదు. ఆ కథనము ననుసరించి, అగ్నిశర్మ అను బంధుసోకడు శంకరుజేరి మాతృసందేశమును దెలుప చిత్సుఖాచార్యునితో గాలటిని శంకరుడు జేరెను. మాధవు ననుసరించి శృంగేరీస్థాపనానంతరమే మాతృవియోగము జరుగును. అటుల దల్లిసాన్నిధ్యమును జేరిన శంకరుడు

మాతృసేవ జేయుచు నుండ, నిత్యము నదీస్నానము గావించు నా దేవి అశక్తతచే నటకు బోజాలకుండుటయు నదీస్నానమామెకు బ్రధాన మగుటచే శంకరుడు సంకల్పించి, తన తపోశక్తిచే నా నదిని తమ గృహమునకు ముందు వచ్చునట్లు జేసెను. నాటినుండి అది అంబానది అనబడుచున్నది. అవసానదశనున్న తల్లి తత్త్వోపదేశమునకై బుత్రుని గోర నతడు 'తత్త్వబోధ' అను గ్రంథము రచించి బోధింప నుద్యమింప నామె గ్రహింపజాలక సులభ విషయముల గోర, నంత శంకరుడు శ్రీకృష్ణపరమైన శ్లోకముల లిఖించి వివరించెను. అట్లు భగవద్ధ్యాన పారీణయై, ఆ సుతునకుచితమైన ఆ మాతృదేవి యొక దినమున దన శరీరమును జాలించెను. వెంటనే శంకరుడు పూర్వాశ్రమ బంధుకోటికి దెలియబరచి, దహనసంస్కారాదికమునకై ఆహ్వానింప వారు శంకరు బహిష్కరించిరి. శంకరుడు సన్యాసియైయుండియు, కర్మత్యాగియైయుండియు మాతృసంస్కారములనుజేయ నుద్యుక్తుడగుట వారికి సమ్మతము కాలేదు. కాని. తల్లికి దా సన్న్యసింపకబూర్వము తానొసంగిన వాగ్దానము భంగ మగుటకు శంకరునకు సమ్మతము కాలేదు అందుచే వారందరు వట్టుదలతో శంకరు బహిష్కరించి దూరులైరి. అంత నసహాయుడగు శంకరుడు failed to become a prophet in his own **land.** [111] స్వస్థానమున, జగద్గురువనిపించుకొనజాలనివాడై, తల్లిని స్మశానమునకు ఒక్కడే గొనిపోవ నసమర్థుడగుటచే, నా స్వగృహ ఆవరణమున నొక మూల, మాతృదేహమునకు దహనాది సంస్కారముల గావించి, ఉత్తర

111 C.N.KrishnaswamiAiyar: The Three Great Acharyas, p 46.

క్రీయల యధావిధి నొనరించెను. మాధవుగాధ ననుసరించి చూడ శంకరు వెంట నొక శిష్యుడుగూడలేడు. బృహచ్ఛంకర విజయము ప్రకారము చిత్సుఖాచార్యుడుండెగదా ! ఈ సమయమున నతడేమయ్యెనో ! మాతృ కశేబరమును, దహన స్థానమునకు గూడ జేరవేయడాలక శంకరుడు, ఆ శరీరమును ముక్కలుగగోసి, అటకుజేర్చి, సమిధలుగూడ లేకుండుటచే అరటి ఆకులతో అగ్ని సంస్కారము గావించినట్లు తెలియుచున్నది: అంచుచే గినిసి, తన బంధువర్గము నతడు శపించుటచే నిటీవలకాలము వరకు నా దేశమున శవముల దహ ప్రాంగణములలో దహించుటయు, నా కశేబరమునకు గతితో నక్కడక్కడ గాయముల గలుగజేయుటయు గలదట.111 కాని శంకరుడజ్ఞానులపై నాగ్రహించి శపించెననుటయు ననౌచిత్యమే. నాటి రాజును బ్రబోధించి, అట్లు శాసనము జేయించెననియు చరిత్ర అప్పటికే జగత్ప్రసిద్ధినొందియున్న జగద్గురువు తన దేశమున నిట్లు అగౌరవమునుబొందుట విచిత్రమే ! ఒక్కశిష్యుడైన వెంటలేక యీ జగద్గురువెట్లు కేరళమునకేగెనో ! శిష్యులైనను వెంటరాక నెందుల కూరకుండిరో ! శంకరు ప్రఖ్యాతి ఆ కాలమునకు గేరళము జేరియుండదా, ఇట్టులెన్నియో సమస్యలీగాథయందిమిడియున్నవి. వాని గొంతవరకు సమన్వయింప మాధవుడు, ఎవరిని వెంటగొనక శంకరుడొకడే ఆతురతతో వెడలెనని వచించెను, కాని ఆనందగిరి, చిత్సుఖాచార్యులు ఇరువురును, శంకరు మాతృవియోగము మండను జయించుటకు పూర్వమేనని తెలిపియున్నారు. అదియే సత్యమైయుండును ఎట్లయినను, శంకరుడు సన్న్యాసియైనను, ధన మాతృదేవిపై సతనికి గల అపార ప్రేమాతిశయము దీన

111. C.N.Krishnaswami Aiyar: The Three Great Acharyas p 46.

దెల్లమగును. ఎంత ప్రతిఘటనములేర్పడినను దేశమే ఎదురుతిరిగినను, శాస్త్రము నిషేదించినను, ఆప్తులు బహిష్కరించినను, తల్లిపై గల ప్రేమకు వివియన్నియు దృణప్రాయములై ఆ కాలమున నతనికి గోచరించినవని చెప్పనొప్పును. ఈ విషయము ననుసరించియే శంకరుడెంతటి స్వతంత్ర భావములుగలవాడో, అచంచలమగు మనోబలసంపన్నుడో. ఎంతటి పట్టుదలగలవాడో వ్యక్తమగుచున్నది. అందుచేతనే అత్యల్ప కాలమున, సాధారణ మానవప్రజ్ఞకు అందరాని విద్యావై దుష్యము నార్జించి, పండిత చక్రవర్తు ల లొంగదీసి, రాజాధిరాజుల పాదాక్రాంత మొనరించి సర్వశాస్త్రాతీతమై, అనంతమైయొప్పు అఖండాద్వైత సిద్ధాంతమును స్థాపించి తానుగూడ సామాన్య మానవ ప్రజ్ఞాతీతుడై ఆతి దూరుడై, దుర్ఘట సమస్యయై, అతీతుడై, సర్వప్రపంచ మానవకోటికలంకారమై వెలుగొందుటయందు ఆశ్చర్యమేమి ? ఆ కాలమునమాత్రముగాక యీ కాలముల, యిక ముందును అతనిగ్రహింపగలవాడేడి ? అతనిదొక అద్భుత మూర్తి తత్వము. అది అమానుషము దివ్యము.

మఠస్థాపనము

అట్లు, సన్న్యాసి అయ్యును మాతృఋణమును దీర్చి, శంకరుడు శృంగేరిని జేరెను. అప్పటికి బద్మపాదుడును రామేశ్వరయాత్ర ముగించి శృంగేరికరుదెంచెను. అంత మరల శంకరుడు దేశపర్యటనమున కై బయలుదేరి, తూర్పుతీర దేశముల ప్రవేశించెను. అందు గాంచీనగరము

ఆ కాలమున శాక్తులచే నిండియుండెనట! అందుచే నట గొంతకాలము వసించి. ఆ యా పరమతముల ఖండించి, ఆ యా సిద్ధాంతములనోడించి, శిష్యులనుగ గావించి, నాటికి అత్యుగ్రమైయున్న కామాక్షీదేవికి ముందు భాగమున శ్రీ చక్రస్థాపనముచే సౌమ్యత్వమును గలుగజేసి, ఆమె అనుగ్రహమునకై తపము నాచరించి, ఆ దేవదేవీ కృపాసిద్ధినిబొంది, అమందానంద హృదయపరీతుడై మరల నటనండి పయనించెను. ఇటులే జంబుకేశ్వరమునగల అఖిలాండేశ్వరీ యుగ్రతకు, రత్నఖచిత శ్రీ చక్రకమలముల ద్వార సౌమ్యతను గలుగజేసి, ఆమె అనుగ్రహమునుకూడ శంకరుడు చూరగొనెను. మధుర మీనాక్షిని గొంతకాలముపాసించియు నామె కృపకు పాత్రుడయ్యెను ఈ కాలమున దక్షిణదేశాధిపతుల యండ సంచారించి, పర మతముల నడంచి, తన సిద్ధాంతమును శంకరుడు సుస్థిరమొనరించి శృంగేరిపీఠమును శక్తివంతముగ గావించెను.

క్రీ, పూర్వము 494 వ సంవత్సరమున, శంకరుడు కాలటిలో మాతృదేవియొక్క అంత్య సంస్కారముల బూర్తిగావించి యున్నకాలమున, నర్మదాతీరమందలి మాంధాత ద్వీపమునగల అమరేశ్వరములో గోవిందుడు వ్యాధిగ్రస్థుడై యుండెనని విని, వెంటనే అందేగి, గురుపాదుల దర్శించి, సేవించుచుండ, ఆ సంవత్సరమున, గార్తిక శుద్ధ పౌర్ణమినాడు గోవిందుడు బ్రహ్మైక్యము బొందెను అని బృహచ్ఛంకర విజయమునుండి దెలియుచున్నది.

తూర్పుతీరమునగల ప్రసిద్ధ క్షేత్రరాజమైన జగన్నాధమును జేరి అందును కొంతకాలముండి, ఒక మఠమునందు గూడ స్థాపించి, దానికి

గోవర్ధనమునా బేరిడెను. సేతువునుండి ప్రారంభింపబడిన యీ ప్రాగ్దేశ యాత్రలో ద్రవిడ. పాండ్య, చోళ ఆంధ్రరాజ్యములగల క్షేత్రములు, విద్యాస్థానముల దర్శించుచు బూర్వోక్త రీతి రామేశ్వర, మధుర, శ్రీరంగము కాంచి, వేంకటాచల, జగన్నాధాది క్షేత్రవాసము గావించి, ఆ యా దేవతానుగ్రహముగాంచి, శంకరుడు విదర్భరాష్ట్రమును ప్రవేశించెను. అట నుండి కర్ణాటకమునకేతెంచి, అటగల క్రాపాలిక నాయకుడైన క్రకచాదుల జయించి గోకర్ణమును దర్శించి, సౌరాష్ట్రమును శంకరుడు జేరెను. సౌరాష్ట్రాధిపతియైన సుధన్వుడు, పూర్వము జైన బౌద్ధమతముల ననుసరించువాడై యుండినను, కుమారిలుని పాంగత్యబలమున వైదిక మతమునకు మరలెనని పూర్వము చూచియుంటిమి అట నా సుధన్వు నద్వైతమునకు ద్రిప్పి, అతని ప్రోద్బలమున ద్వారకానగరమున నొక మఠమును స్థాపించి, దానికి శారదాపీఠము నా శంకరుడు నామకరణము జేసెను. సుధన్వుడు శంకరునకు బ్రబలమైన యండయై, శంకరు పర్యటనముల దాగూడ వెంటనరుగుచు. అద్వైత సిద్ధాంత ప్రచారమున మిక్కిలి తోడ్పడి శంకరాభిమానమును జూరగొనెను. అందుచేతనే ఎందరో రాజులు శంకరునకు సహాయపడియున్నను, అతని నామమును మాత్రమే గ్రంథముల నాదర్శప్రభువుగ నుదాహరించుచు ఆచార్యుడు, అతని అమరుని చేసియుండుట గమనార్హము, అతని అదృష్టము.

అటనుండి శంకరుడు ఉజ్జయినీ ప్రాంతముల బర్యటించి, గంగా తీరమును జేరి, అటగల భట్ట భాస్కరాదుల జయించి, కాశ్మీరమునగల సర్వజ్ఞపీఠ వృత్తాంతము నాలకించి, దాని సధిష్ఠించు తాత్పర్యమున నట కేగెను. అందొక దేవాలయము గలదు. ఆ యాలయమునకు నలుదిక్కుల

నాలుగు ద్వారములుండ ఒక్క దక్షిణద్వారము మూయబడియుండును. సర్వజ్ఞుడైన పండితుడే దాని దెరచి, ఆలయమున ప్రవేశించి అందుండు సింహాసనము నధిష్ఠింప సాధ్యము. శంకరుడట జేరిన వెంటనే, ఆలయ మును బరివేష్టించి సర్వజ్ఞ పీఠమును గాపాడుచుండిన పండితవర్యులు, శంకరు విద్యాపాటవము ననేకరీతుల ప్రశ్నావళిచే బరీక్షించి. వల్లెయని ఆలయమును ప్రవేశింప, పీఠము నలంకరింప నంగీకరించిరి. కాని దక్షిణ ద్వారమును జేరిన వెంటనే సరస్వతీదేవి సాక్షాత్కరించి సర్వజ్ఞత్వమే గాక బ్రహ్మచర్యముగూడ నవసరమగుట, తన పూర్వకర్మల నాలోచించి, పీఠమునధిరోహింప హెచ్చరించెనట. అమరుక గాథలో విషయముల ననుభవించినది యీ శంకర శరీరము గాదనియు, అది అమరుక దేహమే యనియు శంకరుడు సమర్థించుకొనగా, వాణి సమ్మతించి పీఠము నలంకరింప నానతిచ్చెను, కాని పూర్వ కర్మల సమర్థించుటకే యిట సరస్వతీ సాక్షాత్కార ప్రసంగము జేయబడినది. తన విద్యావిభూతుచే సర్వజ్ఞుడని పరివేష్టిత బండితులకు నచ్చజెసి, శంకరుడు సర్వజ్ఞపీఠము నలంకరించెను ఈ సర్వజ్ఞపీఠము కాంచీపురమునసే గలదనియు, నందు శంకరుడధిష్ఠించెననియు ఆనందగిర్యాదులు వాకొనిరి. కాని ఆందుల కనుగుణ ప్రమాణములు గోచరముకావు. అంతియగాక కాశ్మీరమునకు రాజధానియగు శ్రీనగరమున నేటికి నొక ప్రాచీనదేవాలయము శంకరా చార్యునికై నిర్మింపబడియున్నది అది 100 అడుగుల ఎత్తుగల చిరు కొండపై గలదు. శంకరుడు కాశ్మీరమునకేతెంచి, సర్వజ్ఞాది పీఠముల నధిష్ఠించ అందునొక అధ్యాత్మిక చేతనత్వమును గలుగ జేయుటచే క్రీ. పూ. 36 -306 సంవత్సరమున గోపాదిత్యుడను రాజు దాని

నిర్మించినట్లును,[112] అంత శిథిలమగుటచే Zain-ul-Abdin జైన్ ఉల్ అబ్దిన్ అను మహమ్మదీయ రాజు దాని బునరుద్ధరించెననియు, నా ఆల యమున శాసనములు గలవు.[113]

అంత పూర్వమనేక పర్యాయములు దా జనియుండి, ఆ ప్రశాంత పవిత్ర వాతావరణమున భాష్యాదుల రచించుట, బోధించుట, తపమాచ రించుట మొదలగు మార్గముల శంకరుడనుసరించియున్న నా ఆధ్యాత్మిక సమ్మర్దమగు బదరికాశ్రమమునకు శంకరుడు ఏగెను. అచ్చటగల పావన అలకనంద, భాగీరథీ దరిని, శిథిలమైయున్న శ్రీ మన్నారాయణ దేవాలయ ము ను బునరుద్ధరించి అటులే కేదారేశ్వరమునగల శివాలయము ను గూడ ఉద్ధరించి, బదరిలో జ్యోతిర్మఠము నా పీఠమును ఉత్తరదేశ వాసులకొరకై నెలకొల్పెను. బదరి అలయముల నింతకుబూర్వమే, అగ్ని శర్మద్వార తల్లి పంపిన ధనముతో జీర్ణోద్ధరణము శంకరుడు గావించినట్లు బృహచ్ఛంకరవిజయ రచనము. కాని అచ్చట అట్టి నిర్మాణము ధనాంగ సౌష్ఠవముండినగాని సాధ్యముకాదు. కాని సర్వవిధ ప్రఖ్యాతి నార్జించి, రాజులయండ బూర్తిగ గల్గిన యిప్పటి శంకరునకే యది సాధ్యమగుటచే పూర్వాధ విశ్వసనీయముకాదు.

శంకరుడింకను, కొంచెము కొరవయుండుటచే నా కార్య సాఫ ల్యముకొరకు కామరూపదేశము నా బరగు నేటి అస్సాము రాష్ట్రమున కేగుదెంచెను. అదియు బూర్తి శాక్తేయమున మునిగియున్న ప్రాంతము. అందు నాయకుడు అభినవగుప్త నాబడు అసాధారణ ప్రజ్ఞుడు. శంకరు

112. Dr. P. Gwashalal : A Short History of Kashmir.
113. The Hindu : 17th July 1949.

రాక గాంచి యతడు ఢీకొని, ఆ సర్వజ్ఞాముందు నిలువజాలక పరాభూతు డయ్యెను. అందుచే ఆచారము ననుసరించి, మండనాది అనేక పరసిద్ధాం తుల వోలె నితడును శంకరు ననుసరించి సన్న్యసింపక బోయినను, అద్వైతసిద్ధాంతమున్నైన నవలంబించి యుండవలసినది. కాని అతడు తన శక్తుల నిట్లు సద్వినియోగము చేసికొనజాలడయ్యెను. అతని ప్రజ్ఞావిశేష ములుకూడ అప్పటికే పరిపుష్టమైయున్న అద్వైతప్రవంతిలో లీనమయి యున్నచో నెంత గొప్ప ప్రవాహమైయుండెడిదో! అట్టి అదృష్టము అతనికి లేకపోవుటచే శంకరు, దుష్టమార్గమున బాధనొందించు దురదృష్టమున నతడు జారిపోయెను. అందుచేత పరాజయ బాధకోర్వలేని ఆ అభినవ గుప్తుడు, శంకరుపై నొక దుష్టప్రయోగము గావింప దత్పలితముగ జగ ద్గురువు వ్యాధిగ్రస్తుడయ్యెను. తీవ్రమైన మూలవ్యాధియు దత్పలితముగ రక్తస్రావము శంకరునకు ఆపాదించెను. వైద్య చికిత్స ప్రయోజకరము గాకుండుట గ్రహిం చి, పద్మపాదుడు జరిగిన విషయము నవగాహన మొన రించి అభినవగుప్తుపై దిరిగి ప్రయోగముగావించెననియు నందుచే శంకరునకారోగ్యము సిద్ధించి, ఆ వ్యాధి అభినవునికి వ్యాపించెనట.

కామరూపమునుండి మరల శంకరయతి నేపాళాదుల బర్యటించి అందు బరిపాలించుచున్న వృషదేవవర్మ ఆతిథి సత్కారముల స్వీకరించి, అట స్వమత సంస్థాపనము గావించి దిరిగి బదరికాశ్రమమును జేరెను. శంకరాగమనానంతరము తనకు గలిగిన పుత్రునకు వృషదేవవర్మ, శంకర వర్మ యనియు నామకరణ మొనంగియుండుట నిందు గమనార్హము శంకరుడాస్థానమునకు క్రీ. పూ. 488-487 సంవత్సరముల జనుదెంచినట్లు నేపాళచరిత్ర తెలుపుచున్నది. శంకర దేశపర్యటన విశేషములును

గ్రంథరచనానుక్రమణికయు, వివిధరీతుల విజయకర్తలు రచించి యుంచుటచే కాలక్రమము ననుసరించి వచించుట కష్టసాధ్యము. అందుచే శంకరుడు, తన జీవితకాలమైన ముప్పదిరెండు వర్షములలో, పచరించిన ఘనకార్యముల మొత్తముగమాత్రమే గ్రహింపనగునుగాని కాలక్రమము ననుసరించి దుర్లభము.

బ్రహ్మైక్యము

అటుల బదరికాశ్రమమును జేరిన శంకరునకు, యింకను కామరూప దేశమున నాపాదించిన రుగ్మత నివారణముగాక నాతని బాధించుచునే యుండెను కొంతకాలమచట వాసముండి, శిష్యులకు భాష్యాదుల బోధించి, తనచే స్థాపితమైన పీఠములకు సురేశ్వరుని శృంగేరికిని, హస్తామలకుని ద్వారకకును, పద్మపాదునిది జగన్నాథమునకును తోటకుని బదరికాశ్రమమునకు నియోగించి, తన్నిర్వహణమునకై వలసిన నిబంధనావళి జిత్రించి, కేదారమున విశ్రాంతిగొన నేగి అట శిష్యుల శీతబాధనివారణార్థముష్ణోదక గుండమును నిర్మించి, తన ముప్పదిరెండవ యేట, కలియుగ 2625 వ వంవత్సరమునకు సరియగు క్రీ. పూ. 477 రక్తాక్షినామ వత్సర, వైశాఖ, శుద్ధ, ఏకాదశి దినంబున బ్రహ్మైక్యము నొందెను. ఇది మాధవీయ శంకర విజయ విధానము. కాని 'గురువంశ కావ్యము' శంకరుడు బదరికాశ్రమము

ననే యుండ, దత్తాత్రేయుడానందించి, శంకరుకడకేతెంచి, ఆహ్వానించి, తన గుహకు గొం యెనని (3 70) మాత్రము తెలుపుచు నిర్యాణమును బ్రస్తావింపలేదు.

కాని చిత్సుఖాచార్యుని బృహచ్ఛంకరవిజయము, ఆనందగిరి కృత శంకరవిజయము, ఈ విధానమునుగాక, శంకరుడు దేశపర్యటనము గావించి, కాంచీక్షేత్రమునకరుగదెంచెననియు, నటనే సిద్ధిపొందెననియు చెలుపుచున్నవి. కాంచీపురమును జేరి, అట కామాక్షి ప్రతిష్ఠ గావించి, ఆ నగరమున పండితప్రకాండులు వెంటనుండ, వేదఘోష మిన్నునంటుచుండ శ్రీ రాజరాజేశ్వరీ సన్నిధానమున శంకరుడు సర్వజ్ఞపీఠము నధిరోహించెను. అదియే కామకోటి పీఠముగ తర్వాత వ్యవహార్యము. దానికధిపతిగ సర్వజ్ఞాత్ముని నియోగించి, శంకరుడు పూర్వోక్తకాలమున కామాక్షిదేవి ఆలయంబున బ్రహ్మనిష్ఠబూని, బ్రహ్మైక్యము నొందెను అని బృహచ్ఛంకర విజయము. అచట శంకరుడు శరీరము జాలించినట్లు ప్రమాణముగ నట కామాక్షి ఆలయమునగల శిలావిగ్రహమును గొందరు జూపించెదరు గాని అది బలీయకారణము గాదు.[114] కాలాంతరమున గామకోటి పీఠాధిపతులు దాని ప్రతిష్ఠించి యుండవచ్చును. భాష్యాచార్యులు గూడ We think Conjeevaram was the most probable place of his Nirvana.[115] శంకరనిర్యాణమునకు గంచియే యుచితమైనదిగ

114. శ్రీ శ్రేష్ఠులూరి కృష్ణస్వామయ్య : జగద్గురు శ్రీ శంకరాచార్య చరిత్రము, పు. 34.

115. Pandit N. Bhashyacharya; The Age of Sankaracharya p 47.

డోచునని వ్రాయుచు ఆచట విగ్రహము, లోకవాడుక మొదలగు విషయ ములు నమనరించి స్థిరపరుపనగునని పేర్కొనెను. కాని ఆలయ ప్రాంగణ మున శంకర కళేబరమును సమాధిగజేసి, దానిపై విగ్రహమును ప్రతిష్ఠిం చిరి అని అనుట యుచితము కాదేమో !

ఇపుడు శంకర నిర్యాణ స్థానముగ బదరికాశ్రమము, కేదారము, కాంచీపురములు వాదులాడుకొనుచున్నవి. వానిలో నేది యథార్థమో సప్రమాణముగ దీర్మానించి, అందు జగద్గురువై, ప్రజ్ఞా శక్తియైన, జగ దుద్ధరణము గావించిన ఆ అద్భుత ఏవిత్రమూర్తి కుచితస్థాల స్మారక చిహ్నము నొకదాని నిర్మింప, నీమధ్య ద్వారకాపీఠాధిపతి పండితులకు శ్రీముఖము పంపుచెంతయో యుచితము అత్యవసరముగ మన్నది. అద్దానికై ఎల్లరు యత్నించి తీర్మానించి, సముచిత కార్యము నిర్వహించె దరుగాక అని ఆశించుదము అటులే ఉత్తరప్రదేశ ముఖ్యమంత్రులు డాక్టరు సంపూర్ణానందుల కృషియు ఏ సందర్భమున మననీయము.

ఈ విధముగ The greatest expositor of the upanishads. 116 ఉపనిషత్తులకున్నతోత్తమ వ్యాఖ్యాతయని బేర్గాంచి, అనాది కాలగత అవిద్యాప్రాబల్యమున, అహంమమరూప ఆవరణ విక్షేప విభ్రాంతివిజృంభియున్న అసంఖ్యాక మానవకోటి నిజతత్త్వ పరిశీలనమున సర్వపరిమిత, సంకుచితత్వాదికమునకతీతమైన. అఖండానంత బ్రహ్మ

116. Dr.Archibald Edward Gough : The Philosophy of the Upanishads.

రూపము తానే అను పరమార్థగ్రహణమున స్థూలత్వ పశుత్వాది లక్షణము లను, అగోచరత్వాది సర్వవిలక్షణసంస్థితి నొందింప జనించి, శ్రమించి, తపించి, సంకల్పసిద్ధిని గాంచిన శ్రీ జగద్గురు శంకరభగవత్పాదాచార్య నన్మూర్తి బ్రహ్మ నుదాహరింపబడినరీతి సంకుచిత స్థూలదేహమును త్యజించి నను అనంత ముముక్షు హృదయముల వికసింపజేసి, ప్రకాశింపజేసి ప్రకాశించుచునేయుండును. అందుచేత ఆతని మూర్తి నాటికి నేటికి నవ యౌవనమై, కుశలమై, తేజోపూర్ణమై, శుద్ధమై జరామరణదూరమై, అద్భుతమై వెలుగొందుచునే యున్నది. అట్టి పరమ పావనమూర్తికి, సర్వ ఒంధ విచ్ఛేదకొపాయప్రదాతకు, త్రాతకు, నమ్ర నమోవాకంబులు. సాష్టాంగ దండప్రణామంబులు, సర్వార్పణంబు. హరిః ఓం తత్ సత్.

సర్వతంత్రస్వతంత్రాయ సదాత్మాద్వైతవేదినే ।
శ్రీమతే శంకరార్యాయ వేదాంతగురవే నమః ॥

(మాధవ)

శ్రీ శంకర ప్రసాదము

సన్న్యాస సంప్రదాయము

నారాయణం పద్మభవం వసిష్ఠ
శక్తిం చ తత్పుత్ర పరాశరం చ।
వ్యాసం శుకం గౌడపదం మహాంతం
గోవింద యోగీంద్రమథాస్య శిష్యం ॥

శ్రీ శంకరాచార్యమథాస్య పద్మపాదం చ హస్తామలకం చ శిష్యం ।
తం తోటకం వార్తికకారమన్యానస్మద్గురూన్ సంతతమానతోస్మి ॥

అని సంప్రదాయ విధాయక నమస్కార విధానము. అద్వైత విద్యామూలము శ్రీమన్నారాయణునితో నెలకొని, పద్మభవుడైన చతుర్ముఖబ్రహ్మద్వార మొలకరించి, వసిష్ఠ, శక్తి, పరాశరులచే బోషింపబడి నదై, వ్యాస, శుకులచే నభివృద్ధినొందింపబడి, గౌడపాద, గోవిందుల కృషి ఫలితముగ బుష్పించి, శ్రీశంకరుల మాహాత్మ్యమున విరివిగ ఫలించి యంత పద్మపాద, హస్తామలక, తోటక, సురేశ్వరులచే నద్వైత కల్ప తరువు సర్వమానవులకు శరణ్యమై విరాజిల్లుచున్నది. అనగ ననంత

కాలమునుండి యిది పరంపరాగత ఖచ్ఛిన్నప్రవాహరూపమున ప్రపంచ మున ప్రవేశించి, ముంచి తరింపజేయుచున్నదని విదితము. కాని 'సత్య యుగ సంబంధ్యాచార్యత్రయం బ్రహ్మ విష్ణు రుద్రాశ్చేతి। త్రేతాయుగ సంబంధ్యాచార్యత్రయం వసిష్ఠ శక్తి పరాశరశ్చేతి । ద్వాపరసంబంధ్యా చార్యో ద్వై వ్యాస శుక దేవౌ। కలియుగ సంబంధ్యాచార్యత్రయం గౌడ గోవింద శంకరాచార్యశ్చేతి।' సత్యయుగ సంబంధమున మూర్తిత్రయ మాచార్యత్రయముగను త్రేతాయుగమున వసిష్ఠ శక్తి పరాశరత్రయమును ద్వాపరమున వ్యాస శుకాచార్యద్వయమును, కలిలో గౌడ, గోవింద, శంకరాచార్యత్రయము నాచార్యులుగబొంది, యీ అద్వైతబోధ పరంపరా గతముగ నేతెంచుచున్నదని వైకుంఠపురీవాక్యము. 'కృతే విశ్వగురు ర్బ్రహ్మ త్రేతాయాంమృషి సత్తమః । ద్వాపరే వ్యాస ఏవ స్యాత్కలా వత్ర భవామ్యహం॥' మఠామ్నాయః - 48) కృతమున జతుర్ముఖుడు విశ్వగురువగుచుండ, త్రేతలో వసిష్ఠాది ఋషులు జగద్గురువులు. ద్వాపర మున వ్యాసుడగుచుండ నీ కలిలో నేనే జగద్గురువునని వచించు శంకర మహానుశాసనవాక్యమున కనుగుణముగ నున్నది. అందుచే నీ పరంపరల నాచార్యులందరును వచింపబడక నందు ప్రఖ్యాతుల నామములే వచింప బడుట స్పష్టము లేకున్న ఎన్ని శ్లోకములలో నెంతకాలము పరంపరను పఠింపవలసియుండునో । అందుచే యీ పరంపరను యింకను క్లుప్తము గావించి, 'నారాయణసమారంభాం శంకరాచార్య మధ్యమాం । అస్మదా చార్యపర్యంతాం వందే గురుపరంపరాం॥' అని నిత్యగురు నమస్కార పాఠము వినవచ్చుచున్నది కాన పరంపరలో గల గురువుల కాలములు వరునగా గైకొని, ఒకానొక గురుకాలమును నిర్ణయించుట మిగుల దోష

భూయిష్టము. ఒక్కొక్కరికి అనేక వత్సరములుగాక శతాబ్దములు గూడ కాలవ్యత్యాసముగలదని పై శ్లోక తాత్పర్య నిర్ణయమున దెలియుచున్నది. ప్రస్తుతకాలమునమాత్రము గోవింద శంకరులకుగల సంబంధము గౌడ గోవిందులకభావమనియే గ్రాహ్యము.

పై విధాన గురుపరంపర ప్రోక్తమైన నద్వైతామృతధారను గోవిందునుండి శంకరుడందుకొని, జీవితమున గాంచిన విధమున నసమాన లీల దేశవ్యాప్తమొనరించి, సమకాలిక అన్యమతావలంబకుల జయించి, నాడు స్వసిద్ధాంత సంస్థాపనము గావించినను, అది చిరకాలగామిగ నుండజాలదని దూరదృష్టిగల నా యాచార్యవర్యుడు, ఆ యుత్కృష్ట మతము దేశవ్యాప్తముగ నల్లే యుండి, యెల్లకాలముల బ్రజోపయుక్తమై యలరార గాంక్షించి, మఠస్థాపనముకుద్యమించెను. ఆ మఠములైనను సన్న్యాసులు నివసింపయోగ్యమై తపోనుష్ఠానసాధనలమున్ని ప్రపంచమును మరచు సమాధుల గల్పించు ఆశ్రమస్థానములుమాత్రముగాక 'ధరమాలంబ్య రాజానః ప్రజాభ్యః కరభాగినః । కృతాధికారా ఆచార్యా ధర్మతత్త్వ ద్వదేవహి॥' (మహా..8) రాజ్యాధికారమును బొందిన ప్రభువులు ప్రజల నుండి కప్పముల గ్రహించునట్లు ధర్మాధికారమునుబొందిన ఆచార్యులు ధర్మమును రక్షించుచు బన్నును గ్రహించెదరుగాక అని మహానుశాసనము వాక్రుచ్చు చందము నీ మఠాధిపతులు అధర్మప్రవర్తకుల దండించుటకును 'తానాచార్యోపదేశాంశ్చ దండాంశ్చ పరిపాలయేత్ । తస్మాద్రాజా చాచార్యశ్చ ద్వావనింద్యాభివందితౌ ॥' (మహా. 23) కనుక ఆచార్యోపదేశ దండములు పరిపాలింపబడవలెను. రాజు, ఆచార్యుడును వందనీయులు అను శంకర ప్రోక్తమునీతి రాజుతో సమానగౌరవ ప్రతిపత్తులు గలుగునట్లు

శంకరుడు ఆ మతముల నెలకొల్పెను అందుచేత అవి సామాన్య విధమున మతములనబడక పీఠములుగ వ్యవహారము. 'ధర్మో మూలం మనుష్యాణాం' (19) మనుష్యులకు ధర్మమే ప్రధానమనియు నది 'విశిష్ట శిష్టాచార్యోపి మూలాదేవ ప్రసిద్ధతి' (22) విశిష్టమగు శిష్టాచారముగూడ మూలభూతమగు వేదము వలననే ప్రసిద్ధమగుటచే ధర్మమునకు వేదమే మూలమని బోధించుచు, 'కుర్వంతు ఏవ సతతమటనం ధరణీతలే' (2) సర్వదా ధర్మప్రచారము జేయుచు, దేశమున బర్యటించుచుండ వలయునని ఆ పీఠాధిపతుల శంకరుడు శాసించెను. అందుచే 'మఠే తు నియతో వాసో అచార్యస్య న యుజ్యతే' (8) నిరంతరము మఠములో కూరుచుండుట ఆచార్యునకు దగదు అనియు నతడు హెచ్చరించెను. ఇంకను 'వర్ణాశ్రమ సదాచారా అస్మాభిర్యే ప్రసాధితాః । రక్షణీయాస్తు ఏవైతే స్వే స్వేభాగే యథాపీధి॥' (4) మేము సాధించిన సదాచార వర్ణాశ్రమ ధర్మముల నీ పీఠాధిపతులు, తమ తమ భాగమునకు నిర్ణీతమైన రాజ్యములో జక్కగ రక్షింపబడునట్లు చూచెదరుగాక అనియు వారిపై అపారభారమును భాధ్యతను శంకరుడుంచెను. 'యతో వినష్టిర్మహతీ ధర్మస్యాత్ర ప్రజాయ -' (5) ప్రస్తుతము ధర్మము మిగుల నశించియున్నదని శంకరు హృదయము అత్యంత బాధనొంది, ధర్మోద్ధరణమునకై 'మాంద్యం సంత్యాజ్యమేవాత్ర దాక్ష్యమేవ సమాశ్రయేత్' (6)వీరు సోమరితనమును వీడి, సామర్థ్యమును ప్రదర్శింతురుగాక అనియు హెచ్చరించెను. రాజులతో సమాన ప్రతిపత్తి గలిగి దేశమున ధర్మరక్షణమును, అధర్మశిక్షణమును గావించుచు, ప్రజలనుండి పన్నులనుగూడ వసూలు గావించుచుండుటచే నీ పీఠాధిపతులు భోగలాలసత్వమున కర్తవ్య విస్మరణము కావించెదరేమో అని

యూహించి, 'కేవలం ధర్మముద్దిశ్య విభవో బాహ్యచేతసాం । విహితా శ్చోపకారాయ పద్మపత్ర నయం వ్రజేత్ ॥' (15) సాధువుల ఐశ్వర్యము ధర్మరక్షణము నిమిత్తమే యగును. కనుక దామరాకులోని నీరమువలె నిర్లిప్తుడై యుండవలయుననియు శంకరుడు, మహానుశాసనమున పీఠాధిపతుల విద్యుక్త ధర్మముల వచించి- అలసత్వము నుండి హెచ్చరించి శాసించెను.

దేశదేశముల, దన జీవితకాలమంతయు బర్యటించి, పరిస్థితుల నవ గతమొనరించుకొని. విచారించి. పూర్వోక్తరీతి ధర్మమును సుస్థిరమొన రించు కాంక్షచేత నీ పీఠముల నెలకొల్పి యుండుటచే, నా పీఠాధిపతుల గూడ నట్లు గట్టిగ హెచ్చరించియుండెను. ఈ పీఠములు ఒక్కచో నున్నచో దేశవ్యాప్త ప్రచారము సన్నగిల్లుననుట గ్రహించి, దేశమున నలుదిక్కుల నీ పీఠముల స్థాపించుట గమనార్హము. 'పశ్చిమామ్నాయః శారదామఠ ఉచ్యతే' (1) 'ద్వారకాఖ్యం' (2) పశ్చిమమున శారదా మఠము నాబడు దానిని ద్వారవతిలోను, 'పూర్వామ్నాయో ద్వితీయఃస్యాద్గోవర్ధనమఠ స్మృతః' (4) 'జగన్నాథః' (5) తూర్పుదిశలో గోవ ర్ధనపీఠమున అనబడునది జగన్నాథమున, తృతీయస్తూత్తరామ్నాయో జ్యోతిష్మాన్ హి మఠో భవేత్' (7) 'బదరికాశ్రమః' (8) తృతీయము జ్యోతి ర్మఠము నాబడుచు బదరికాశ్రమమునను 'చతుర్థో దక్షిణామ్నాయఃశృంగేరీతి మఠో భవేత్' (10) నాలుగవది దక్షిణమునగల శృంగేరి మఠము అనురీతి నాలుగు మఠములు, దేశమునకు నాల్గుదిక్కుల శంక రునిచే స్థాపింపబడెనని శ్రీ శంకర విజయమూర్జిక.

అందు ద్వారవతీమఠము కీటవార సంప్రదాయము. అనగ కీట కాదులనుగూడ హింసింపకుండుట నిట ముఖ్యము. ఈ మఠసంప్రదాయ మున బ్రహ్మచర్యదీక్షగొన్న నైష్టిక బ్రహ్మచారి 'స్వరూపు' డనబడుచు, సన్న్యసించువాడు తీర్థ ఆశ్రమ, పద ద్వయములో నొక్కదాని గ్రహించి తన తురీయాశ్రమ నామపట్టమునకు జివర నుంచుకొనును సింధు సౌవీర, సౌరాష్ట్ర మహారాష్ట్రములును, వీని మధ్యగల దేశములును యీ మఠ పాలనమున నుండును. ఇచట 'తత్త్వమసి' మహావాక్యము సన్న్యాసుల కుపదేశించబడుచు, సామవేదము అధ్యయనముగ నుండును.

జగన్నాథపీఠమునకు భోగవార సంప్రదాయమని నామము. భోగ ముల త్యజించువారని భావము. ఇట బ్రహ్మచారి 'ప్రకాశకు' డనబడి, సన్న్యాసమున వన, అరణ్య ద్వయమున నొక పట్టమును స్వీకరించును. ఋగ్వేదము ప్రధానమై, 'ప్రజ్ఞానం బ్రహ్మ' అను మహావాక్యమును బొందును. అంగ, వంగ కళింగ, మగధ, ఉత్కల, బర్బరదేశములు యీ మఠాధీనములు.

బదరికాశ్రమమునగల జ్యోతిర్మఠము విషయములనుండి దొలగు వారగుటచే ఆనందవార సంప్రదాయ మనబడుచు, బ్రహ్మచర్య దీక్షాకాల మున 'ఆనంద' యనియు, ఆశ్రమస్వీకరణ కాలమున గిరి పర్వత, సాగర, ములను పట్టములో నొకదాని గైకొని, 'అయమాత్మా బ్రహ్మ' అను మహావాక్యమును స్వీకరించి, అథర్వణ వేదమును గలిగియుండును. కురు, కాశ్మీర, కాంభోజ, పాంచాల మొదలగు విభాగములు యీ మఠ పాలనమున నుండును.

శృంగేరి పీఠము భూరివార సంప్రదాయమని కాంచనాదుల ద్యజిం చుటచే నాబడి, బ్రహ్మచర్యమున 'చైతన్య' అనియు, సన్న్యాసమున సర స్వతి, భారతి, పురి అను వానిలో నొక పట్టమును బొంది, యజుర్వేద మును. 'అహం బ్రహ్మాస్మి' అను వాక్యమును బొందియుండును. ఈ మఠపాలనమున ఆంధ్ర, ద్రావిడ కర్ణాటక, కేరళదేశములుండును

మరియు, శారదమఠాచార్యుడు అశ్రమ నామ పట్టమును. గోవర్ధన మున అరణ్య నామకుడుగను, జ్యోతిర్మఠమున ఆచార్యుడు పర్వతాఖ్యుడు గను శృంగేరి పీఠాధ్యక్షుడు భారతీ పట్టధరుడుగను ఉండవలయుననియు శాసనము. కాని యీ నియమము ఆచరణములో శృంగేరిపీఠమున విఫల మైనదని మఠ పరంపరల గాంచిన గోచరించును. ఈ నియమము ప్రథ మముననే యున్నచో, క్రీ త. 155 వ సంవత్సరమునగల జ్ఞానోత్తమా చార్యునివరకు ఆచార్యపట్టము, అంత జ్ఞానగిరికి గిరిపట్టము క్రీ. త. 1097 లో పట్టము నొందిన ఈశ్వరతీర్థనుండి క్రీ. త 1380 వరకు తీర్థయను పట్టము, అంత క్రీ. త. 1871 లో విద్యారణ్యునితో అరణ్య నామము ఎట్లు గలిగియున్నవో దుర్గ్రాహ్యము. అట క్రీ. త. 1368 లో చంద్ర శేఖర భారతితో గూడ భారతీ సంప్రదాయము శృంగేరికి లభించియున్నది. అంతకు బూర్వము శృంగేరికి నియమించిన సరస్వతి, పురిపట్టము గల వారైననుగాక అన్ని పీఠ సంబంధ నామముల గలిగి యుండుట గమనార్హము.

సూక్ష్మముగ యోచించుచో 'తీర్థాశ్రమ వనారణ్య గిరి పర్వత సాగరాః । సరస్వతీ భారతీ చ పురి నామానివై దశ॥' యనబడు దశనామ

సంప్రదాయము శంకరస్థాపితము కాదేమో అను అనుమానము సోకును. శంకరి రచితమునాబడు మఠామ్నాయ మహానుశాసనమునను గ్రంథముల పీని వివరములు గోచరము. ఆ గ్రంథ ద్వయముల నా కర్తసంప్రదాయము లనుతదితర వివరముల నొసంగి యుండుటయేగాక మహానుశాసనమున, ధిశాపీఠతుల నెక్కువగ హెచ్చరించుచు బూర్వము వచింపబడినట్లు సోమరి తనము అధికమగుట పర్యటన గావింపక, భోగలాలసమున మఠమునందే యుండుట, అనర్హులు పీఠము నలంకరించుట, మొదలగు హేయ లక్షణ ములు యీ పీఠముల ప్రవేశించిన యంత నియమములులేని వీనినొక క్రమముననుంప నీ శాసనాదులు గావింపబడియుండుననిదోచును. అంతియ గాక నీ రచన కాలమునను పీఠాధిపతులలో, నసూయాదికము ప్రబలి ఒకరి నొకరు ద్వేషించుకొనుచునుండుటచే 'పరస్పర విభాగే తు ప్రవేశోన కదాచన (6) వారివారికి నిర్ణీతములైన ప్రదేశములలోనికి మరొకరు ప్రవేశింపరాదనియు అట్లుగానిచో 'మర్యాదాయా వినాశేన లుప్యేరన్ నియమాః శుభాః । కలహాహంకార సంపత్తి రతస్తాం పరివర్జయేత్॥" (7) నియమము మీరి ప్రవర్తించినచో శుభదాయక నియమములు లోపించి కలహాహంకారములు జనించును. కాన నియమము నుల్లంఘింపరాదు అనియు శాసింపబడినది. మరియు నొకే పీఠమున నాధిపత్యమునకై యెక్కువ పోరాడుకొనుచుండుటచే 'ఏక ఏవ అభిషేచ్యః స్యాదగతే లక్షణ సమ్మతః । తత్పరే క్రమేణైవ బహార్యుజ్యాదే క్వచిత్॥' (8) ఒక్కొక్క పీఠమునకు ఆచార్యా యాచార్యులకంత్యదశయందు, ఒక్కొక్కనికే పట్టము గట్టవలయునే గాని ఒకే మఠము నకు, యెక్కువ ఆచార్య

లుండరాదు అనియు, గట్టి నియమము గావింపబడియున్నది. ఆరంభదశలో నున్న పీఠములలో నిట్టివి ఆ కాలమున ప్రవేశించియుండ సావకాశము లేదు. ఈ గ్రంథముల శంకరుడు రచించియుండలేదనుటకు జీవరి శ్లోకము ముఖ్యప్రమాణము. అందు కృతయుగమున చతుర్ముఖుడు జగద్గురు వనియు, త్రేతా ద్వాపరముల వశిష్ట వ్యాసాదులనియు, కలిలో జగద్గురువు తానే యనియు శంకరుడు తానే చెప్పుకొని యుండుట సముచితముగ గానరాదు. అందుచే శంకర రచితములని యనబడు కొన్ని, యితర కృతములవలె నిదియు గాలాంతర ప్రక్షిప్తమై యుండవచ్చును. ఆ కారణమున, దీర్థాశ్రమాది దశనామ విధానము గూడ శంకర కాలా నంతరజన్యమే యని దోచుచున్నది. ఈ దశనామములే గాక శంకర పూర్వానంతరకాలముల యతి, యోగి, ముని. ఆచార్య పదములే బహుళ ముగ నుపయోగములో నున్నట్లు వ్యక్తము. అటులే కాలక్రమపరిణామ మున గాంచీ నగర స్థిత కామకోటి అధ్వర్యమునను, యితరముగను, అగోచరలీల ఇంద్ర సరస్వతీశబ్దముగూడ ప్రచారములోనికి వచ్చి, సన్న్యాసులయోగపట్టము నలంకరించియున్నది. అదేవిధముగ బదరికాశ్రమ బ్రహ్మచారులకుపయోగించు ఆనందపట్టముగూడ ఆనందసరస్వతి. ఆనంద తీర్థ, ఆనందభారతి మొదలగు స్థానముల నొక దశనామమును గలిగియు, అమలానంద మొదలగు నామముల నిది ప్రత్యేకత సంపాదించి, దశ నామాపేక్షయేలేక జెల్వొందియున్నది. ఆనందపట్టమునకు శ్రీ రామకృష్ణ సన్న్యాససంప్రదాయ ఆవిర్భావమున శక్తి బలిష్ఠమై, సన్న్యాసికి ఆనంద శబ్దము అనివార్యమని ప్రజానీకమున దోచునట్లొనరించినది. శ్రీ రామకృష్ణ సంప్రదాయయు పురీ సంప్రదాయమైనను, అనిర్వచనీయలీల ఆనందపురి

అయి, ప్రథముననే పురీ శబ్దము త్యజింపబడి, ఆనందశబ్దమే ప్రధానముగ నుండుట గమనార్హము. ఈ విధముగ శంకరానంతరమున యీ దశనామములు జనించి, పరిణమించి, ప్రస్తుతము ధ్వాదశ నామములు వ్యవహారములో గలవు.

ఈ విధముక శంకరునిచే స్థాపింపబడిన పీఠచతుష్టయము అసమానలీల నభివృద్ధిగాంచుటకును; అందు ప్రథమతః శంకరునిచే నియోగింపబడిన నల్గురు ఆచార్యులే కారణమనజెల్లును. శంకరుని యనంతరము సమర్థముగ వ్యవహరింపకుండినచో శంకరకృషి యంతయు నిష్ఫలమై యుండెడిది. అందుచేతనే ఆ ఆచార్య చతుష్టయమును పరంపరా శ్లోకముల శంకరనామానంతరముజేర్చి నమస్కరించుచున్నాము. వారి కార్యదీక్ష అమోఘమని వేరుగ జెప్పనవసరములేదు. అందుచేతనే యీ నాలుగు మఠములకు గ్రక్రమముగా ననేక ఉపపీఠములేర్పడి, అద్వైత సిద్ధాంత ప్రచారమున దేశమున ధర్మపాలనము అద్భుతచందము నిర్వర్తించి, అసంఖ్యాకమైన పండితులను, గ్రంథకర్తలను సిద్ధులను, దేశమునకు యీ సంప్రదాయము ప్రసాదించి, మోక్షోపాయసోపానముల జిత్రించి ఆదర్శమును జూపియున్నది. అట్లు, దక్షిణాదిన శృంగేరీమఠమునకుప పీఠములుగ (1) విరూపాక్ష (2) పుష్పగిరి (3) కామకోటి (4) కూడలిగి (5) సంకేశ్వర (6) శ్రీ శైల (7) ఆ మణిమఠములు ఏర్పడి దేశమునకుపయుక్తమైయున్నవి. అటులే మిగిలిన గోవర్ధన, శారదా, జ్యోతిర్మఠములకును బెక్కు ఉపపీఠములు ఏర్పడియున్నని. ఇంత విస్తారముగ, దేశవ్యాప్తముగ, బహుముఖ అభివృద్ధిగలిగి యీ మఠములు విజృంభించుట నాయా యాచార్యుల సర్వతోముఖ సమర్థతయు బ్రజాదరణమును కారణమును.

ప్రథమతః యీ పీఠముల నేర్పాటు గావించిన శంకరుడు దూర దృష్టితో ఆలోచించి, తన శిష్యులలో ముఖ్యులను సమర్థులు అయిన నలుగురిని మఠామ్నాయము ననుసరించిచూడ ద్వారకయందు నెలకొన్న శారదా పీఠమునకు విశ్వరూపాచార్యుని; ఒగన్నాథమున గల గోవర్ధనమునకు పద్మ పాదాచార్యుని; బదరికారణ్యమునన్న జ్యోతిర్మఠమునకు తోటకాచార్యుని; తుంగభద్రాతీరమున స్థాపితమైన శృంగేరిపీఠముపకు పృథ్వీధరాచార్యుని ఏర్పాటు గావించెను కాని గురువంశ కావ్యముప్రకారము హస్తామలకుడు ద్వారకాపీఠమునకును, తోటకుడు బదరీపీఠమునకును, పద్మపాదుడు జగన్నాథపీఠమునకును, సురేశ్వరుడు శృంగేరికిని నియోగింపబడినట్లు (3.60.62) తెలుపుచున్నది. బృహచ్ఛంకరవిజయము ననుసరించి పద్మ పాదుని ద్వారకామఠమునకును, భోగవర్ధనము గోవర్ధనమనియు నా మఠ మునకు హస్తామలకుని, శృంగేరికి సురేశ్వరుని, బదరికాశ్రమమున దోటకుని నియోగించినట్లు తెలియుచున్నది.

ఈ ప్రథమాచార్యుల నియామకవిషయమెట్లున్నను, యీ మఠచతు ష్టయ స్థాపనానంతరము శంకరుడు బదరికేదారాదులు దర్శించి, కాంచీపుర మునకేతెంచి రాజరాజేశ్వరీ నన్నిధానమున సర్వజ్ఞపీఠము నధిష్ఠించి, కామ కోటి మఠమును స్థాపించినట్లు బృహచ్ఛంకర విజయము అనంతానందగిరి కృత శంకరవిజయము, స్కాందపురాణాంతర్గత శివరహస్యము పతంజలి చరిత్రము, శంకరాభ్యుదయము, వ్యాసాచలకవి శంకరవిజయము, కామ కోటిమఠమున గల గురురత్నమాలికా మొదలగు గ్రంథములు తెలుపు చున్నట్లు ఒక వాదము గలదు. కాని ఆ యా గ్రంథములు, శంకర జీవి తమును దెల్పుచు, కాంచీ నగరమునగల కామాక్షినిగూర్చి తపమాచరించి,

శంకరుడు సిద్ధిని పొందెను అను అన్వయముగల వాక్యముల 'సిద్ధి' అను పదమును నిర్వాణముగ నర్థమును ప్రదర్శించినట్లు అర్థాంతరమును గ్రహించుటచే నింత కలవరమేర్పడినదని తోచును అట్లు స్థాపించిన మఠమునకు దన యవసానకాలమున దామ్రపర్ణినదీతీరవాసియై, కొంతకాలముగ దన యొద్ద గల బాల బ్రహ్మచారికి సన్న్యాసమునొసంగి, సర్వజ్ఞాత్మచరణేంద్ర సరస్వతి అను నామము నుంచి, ఆ కామకోటిపీఠమునకధిపతిగ జేసి, అతడు పిన్నవయస్కుడగుటచే సురేశ్వరుని సంరక్షణకర్తగ నియోగించెనని ప్రతీతి 'చరణేంద్ర సరస్వతి' వాడుకలోనికి రాక, కేవలము 'సర్వజ్ఞాత్మమని' అని యతడు వ్యవహరింప బడుటయేగాక, దన గ్రంథముల గూడ మునియనియే వ్రాసికొనియుండుటయు తన గురునామమును స్మరించుచు 'దేవేశ్వర పూజ్యపాద' అని తెలుపుటచే శంకరశిష్యుడు గాదని తెలియుచున్నది. అట్లుగాక, తన సంరక్షణకర్తయైన సురేశ్వరుని దేవేశ్వరుడని అన్వయనామమున బలికియుండునా యనిన, ముఖ్యముగ అవతారపురుషుడైన శంకరభగవత్పాదునివద్ద శుశ్రూష జేసి, సన్న్యసించి, అన్యుని గురువుగ జెప్పుకొనుట విచిత్రము. అటులైనను సురేశ్వర శబ్దమును దేవేశ్వర అని మార్చి వ్రాయవలసిన అవసరము గోచరింపదు. అంతియగాక నతని గురుపరంపరను జెప్పికొనుచు, దేవేశ్వర, పూజ్యపాద, దేవానందపాద, శ్రేష్ఠానందపాద, యనుచు నుండుటచే నతడు సంపూర్ణముగ నన్యసంప్రదాయస్థుడనియే దోచును. మరియు ధన 'సంక్షిప్తశారీరక' రచన కాలమును దెల్పుచు, కేరళ ప్రభువగు మనుకులాదిత్యుని కాలమును సూచించియుండుటయు, నా రాజు క్రీ.శ. 978 లో నుండెనుగాన, సర్వజ్ఞాత్ముని కామకోటి పీఠమునకు బ్రథమాచార్యుడనుట సందేహాస్పదమని వాదము.

మీదుమిక్కిలి, పెద్ద పీఠముల దేశమున దిక్చతుష్టయమున స్థాపించి, వానికుచిత రాజాశ్రయముల నేర్పరచి, వానికి దశ నామముల నాలుగు మహావాక్యముల, వివిధ రాష్ట్రిముల బనిచి యిడి, మరల శృంగేరి మొజమాన్యమునగల కాంచీ నగరమున వేరుగ నొక పీఠమును శంకరు డెట్లు నెలకొలుపునో దుర్గ్రాహ్యము. శృంగేరి పీఠమునకు మఠామ్నాయము ననుసరించి రామేశ్వరము క్షేత్రముగను, గామాక్షినే దేవతగను నేర్పాటు గావించినటులుండ మరల గామాక్షి సన్నిధానమున నింకొక పీఠమేల? ఈ మఠమునకు మహావాక్యమేమి? సంప్రదాయ మేది ? అనగా నితర పీఠమునకుగల సాంప్రదాయిక వివరములు దీనికెట్లు ఏర్పడెను అను పలువిధ సంశయములు పొడగట్టును. వీరుపయోగించు ఇంద్ర సరస్వతీ యోగపట్ట గాథయు సంశయాస్పదమే కాంచీనగరమున శంకరుడు సురేశ్వరునితోనుండ నీ ముఖ్య శిష్యునికి తీరని వ్యాధి సంప్రాప్తింప, శంకరుడు చింతించి, అశ్వనీ దేవతల ప్రార్థించి, వారి వైద్యమున నివారించెను. అందులకు దేవతల వైద్యులు మానవుల కొర కరిగినందున ఇంద్రుడు కినిసి, వానిపై వజ్రాయుధమును ప్రయోగింప, శంకరుశక్తిచే నవి నిర్వీర్యమయ్యెను. అంత సురేంద్రుడు తన పొరబాటునెరింగి, శంకరు శరణు జొచ్చి తన ఇంద్ర బిరుదమును శంకరునకర్పించెను. అటులే, సర్వజ్ఞ పీఠము నధిరోహించునాడు, సరస్వతిని శంకరుడోడించుటచే నా సరస్వతియు నిందులో గలిసి ఇంద్రసరస్వతి శబ్దముగ మారినట్లు కాంచీమఠ సంప్రదాయము ఈ గాథ శంకరవిజయములలో నెందును గానరాదు. అంతియగాక యీ మఠమునకు జెందని సన్న్యాసులకు గొందరికి యీ పట్టము పూర్వమే గోచరమనియు గొందరి అభిప్రాయము [117]

117. MSS. of S.M.

మరియు మఠామ్నాయములలో నీ మఠ ప్రస్తావన లేకుండుటయే గాక, పద్మపాదాది ముఖ్య శిష్యగణములలో సర్వజ్ఞాత్మని నామముగూడ గానరాదు. అటులే బ్రహ్మవిచారణమునకై ఏర్పడియున్న చాతుర్మాస్య దీక్షా ప్రారంభమున వ్యాసపూర్ణిమ అనియు, గురుపూర్ణిమ అనియు ప్రశస్తమైన ఆషాఢ శుద్ధ పౌర్ణమినాడు పూర్వ బ్రహ్మవిద్యాచార్యుల వర్ణించుట సంప్రదాయము. అందు నెలకొల్పబడు షట్పంచకములలో ప్రథమము వసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ కృష్ణులనబడు కృష్ణపంచకము: సనక, సనందన, సనత్సుజాత, సనాతన, సనత్కుమారులను సనకాది పంచకము ద్వితీయము: వ్యాస సుమంత, జైమిని, వైశంపాయన పైలాది వ్యాసపంచకము తృతీయము: శంకర, పద్మపాద, హస్తామలక, తోటక, సురేశ్వరాది శంకరపంచకము చతుర్థము; ద్రవిడ, గౌడ, గోవింద, సర్వజ్ఞ, ప్రకాశాత్ములు నా ద్రవిడాచార్య పంచకము పంచమము: గురు, పరమగురు, పరమేష్ఠిగురు పరాపరగురు, పరాత్పరగురు గణములు గురుపంచకమును షష్ఠముగ గామకోటి సంప్రదాయము వారనుసరించెదరు. అందు శంకరపంచకమున సర్వజ్ఞునికి స్థానము కలుగలేదు అందుచే నీ కామకోటి మఠము కాలాంతర స్థాపితమై, క్రమముగ నందలి ప్రజ్ఞాశీలురైన అధ్యక్షులచే బెంపొంది, ముఖ్యస్థానము వలంకరించి, శృంగేరి నుండి చీలి, ప్రత్యేకముగ వ్యవహరించుచున్నదని అధికసంఖ్యాకులైన పండితాభిప్రాయము.[118]

మఠామ్నాయమును సూక్ష్మముగ గమనించినచో ప్రథమమున

---

118 C.N.Krishnaswami Aiyar: The Three Great Acharyas, p 50.

భాష్య, వార్తిక, రచన నియోగ సమయమున ప్రారంభించిన పరస్పరా సూయా భావములు శంకరు నిర్యాణ కాలమునకు విజృంభించి యుండునని దోచును. అనగ, మఠామ్నాయమును శంకరుడే రచించెననుటయే వాస్తవ మైనచో నిట్టి అపోహ కలుగును. అందుచేత ఆ పీఠాధిపతులకు నెట్టి సంబంధమును లేక, ఆయవిభాగము నొసంగునట్లు, పిత్రార్జితమును బంచి యిచ్చునట్లు, శంకరుడు గావించెనని యనవలెను. ఒక మూలకేంద్రమును నెలకొల్పి, తదధీనముగ మొత్తము సంస్థ యేర్పడియుండినచో పరస్పర సహకారమున క్రైస్తవ సంస్థలపలెను, నేటి రామకృష్ణ సంస్థలవలెను బహుళ విధ పరిణామమును పొంది, అధికతరోపయుక్తమై యుండెడిదని పించును. కాని మనకీనాటికి గోచరింపని అసాధారణ కారణములచే, శంకరు కాలమునకే యీ సంస్థ నాలుగు ముక్కలై పోవుట విచారకరము. అది ముఖ్యముగ నాటి శిష్యుల లోపమనియే చెప్పనగును.

మండనమిశ్రుడు సురేశ్వరుడు గాదనియు విశ్వరూపుడు వీరిరు వురికి అన్యుడనియు ననువిషయము పూర్వము జూచియున్నారము ఈ మూడు నామముల నా కాలమునను, దర్వాతను పర్యాయపదములుగ గ్రంథకారులుపయోగించియుండుట స్పష్టము. ఆశ్రమ స్వీకరణానంతర నామములకు పూర్వనామములకు విభేదమునెంచక, గ్రంథకారులు పూర్వ ముపయోగించియుండుటచేత యిన్ని సంశయములు గోచరము 'పంచ పాదిక కర్తారం పద్మపాదం సనందనం। వార్తికాది గ్రంధకారం విశ్వ రూపం సురేశ్వరం॥ పృథ్వీధరాఖ్యం శ్రీమద్ధస్తామలకయోగినం। తోట కం చానందగిరిం ప్రణమామి జగద్గురుం॥' అను జగన్నాథ గోవర్ధనపీఠ గురునమస్కార పాఠమును గాంచిన యీ విషయము విస్పష్టము. దీనిలో

ఆ యా యాచార్యుల, అపర నామములగూడ గ్రోడీకరించి యుండుట గమనీయము. అందుచే సురేశ్వరుడు విశ్వరూపుడుగను, పద్మపాదుడు పద్మనాభ ననందనుడుగను హస్తామలకుడు పృథ్వీధరుడుగను, తోటకుడు గిరి ఆనందగిరిగను వ్యవహారముండుటచే వారిలో నీ వ్యత్యాసము నాపాదింప జూచుట సమీచీనముగాదు.

ఈ విధమున అతీతముగ దూరకృష్టి కలిగి, స్వీయ బోధితా ద్వైతార్ధసుధ తనతోడనే యింకిబోనీయక, నాటి సుధన్వాది రాజశేఖరుల లోంచి పీఠములకవసర సంబారముల జేర్చి తన కాలముననే వానికొక సంపూర్ణత్వము నొసంగి, అవిచ్ఛిన్నలీల దేశవ్యాప్తముగ నా ఉపదేశ పీయూషము వ్యాపించు నవకాశమును శంకరుడానాడే ఏర్పాటు గావించెను. తన యనంతర జిజ్ఞాసువులకు కేవలము అప్రత్యక్ష మును, పరోక్షమును, అగు జ్ఞానమునుమాత్రము గ్రంథములు ద్వార ప్రసరింపచేసి, దానితో దృష్టిగాంచక నట్లు అపరోక్షను భూతికుపయుక్తమగు ఆదర్శ అచార్యమూర్తులనుగూడ బరం పరగ ప్రజానీకమునకు శంకరుడొసంగుట ఒక ప్రసాదము, మహా ప్రసాదము. కాని అవి ప్రస్తుతకాలమున శక్తి క్షీణించి, ప్రజా నీకమునకు సద్వినియోగము కాకుండుటయేగాక జాలవరకు నిరుపయో గముగ నుండుటచే నా యా పీఠాధిపతులు, కొందెము ఆత్మపరిశీల నము గావించుకొని, యింకను పీఠముల యెడ ఆదరాభిమానముల, ప్రేమ, ప్రపత్తులను గలిగియున్న అసంఖ్యాక ముముక్షువుల కృషితో నా పీఠముల శక్తివంతముగ నొనర్చి, అధర్మశిక్షణమునకు గాకున్నను,

ధర్మప్రబోధమునకై నను నద్వినియోగమునొంద యత్నించెదరు గాక అని ఆశించుచున్నాము.

సారస్వతము

What shall we say then, of the Master Sankara? Is he not the Gaurdian of the sacred waters, who, by his commentaries, has hemmed out, against all impurities, or Time's Jealousy, first the mountain tarns of the *Upanishads*, then the serene forest lake of the *Bhagavatgita*, and the last deep reservoir of the Sutras: adding, from the generous riches of his wisdom, lovely fountains and lakelets of his own *the Crest jewel* ?[119] ఇక శంకరాచార్యుని గూర్చి మనమేమి వచింప వలెను ? పరమపావనోదకములై, పర్వత నిత్య స్రవంతులగు నుపనిషత్తులకు, మిగుల ప్రశాంతారణ్య సరోవరమైన భగవద్గీతకు, జివరకు నగాధ కాసారమైన సూత్రములకు తన భాష్యముల చేతను; తన కరుణామయ ప్రజ్ఞాసంపదనుండి వివేకచూడామణి, అత్మానాత్మ వివేకము, మొదలగు సుందర స్రవంతులు నరస్సులచేతను, గాలమత్సరము నాబడు మలినము నుండి రక్షించిన ధర్మపాలకుడు అతడుగాదా ? అను చార్లెస్ జాన్‌స్టన్

119. Dr. Charless jonston: Sanka.achary a of S.S.S. Sastry

వాక్యమురితి సుప్రసిద్ధ వేదాంతార్థరన సంరక్షకుడై, భారతీయ తత్త్వశాస్త్ర నిర్మాతలలో నతి ప్రధాన స్థానము నలంకరింప, దా నయ్యాధ్యాత్మికానంద మున మునిగియుండు సామాన్య అనుభవజ్ఞనివలెనుండ దృష్టి గాంచక, నా యానంద విభూతుల నసాధారణప్రజ్ఞతో శ్రుతి, యుక్తి, అనుభవబద్ధ మొనరించి, శ్రుత్యాధారమునకై ఉపనిషత్తుల భాష్యములను, యుక్తి ప్రాధాన్యముగ బ్రహ్మ సూత్ర భాష్యమును, అనుభవ పరస్పరంబుగ భగవద్గీత శాస్త్ర భాష్యమును సరోపయుక్తముగ విరచించి యుండుటచే జి. తిబౌట్ వాక్యమురీతి undoubtedly occupies high rank. [120] అతున్నత స్థానమును నిస్సందేహముగ శంకరు డధిష్ఠించెను.

Bewitching and marvellous and simple. It is at once the language of the child and the philosopher is one.[121] శంకరుశైలి సమ్మోహనమై అద్భుతమై, స్పష్టమై యుండి శిశువుభాషయును, దత్త్వజ్ఞుని భాషయు నేకమై యుండు నట్లుండుటచే, నతని రచనములత్యంత ప్రశస్తిని గడించియున్నవి. శైలియే యొకని చిత్త సంస్థితిని బ్రతిబింబించుచో నది శంకరునిలో బ్రస్ఫుటము. అత్యున్నత భావముల నతి సులభ భాషలో నతడు ఇముడజేయగలడు. Viewed from any standpoint, it is truly a privilege to read a bit of him or hear some of his slokas sung to you [121] ఏ దృష్టిలో జూచినను అతని రచనము నొకించుక బఠించుటగాని, నతని

120 Dr. George Thibaut : The Vedanta Sutras—Sankara Baashya, p xv.

121 C.N.Krishnaswami Aiyar: The Three Great Acharyas, p 56.

శ్లోకముల వినుటగాని, యదార్థముగ నొక అదృష్టము ఆని కృష్ణస్వామి అయ్యరు వాకొనును. అతని రచనములు కేవలము యుక్తియుక్తములుగాక but rather that of a scientific treatise.[122] శాస్త్రీయ రచనము లనియు అతని వాక్యములు దీర్ఘములై నిగూఢములనియు, కాని his exposition is clear and transparent అతని వివరణము స్పష్టము విశదము అని మాక్డోనెల్ ప్రశంసించెను. ఇంత ఎందులకు, In clearness of vision, singleness of purpose, clarity and depth of the style of expositon (భాష్యం ప్రసన్న గంభీరం) few, if any' can rival Sankara, while none has excelled him.[123] విస్పష్ట దృక్పథమున, ఏకీకృత సంకల్పమున శైలిలోగల అగాధత్వము స్పష్టత్వమున, శంకరునితో గొందరు పోటీబడనగునుగాని ఎవరును అతీతింపలేరు. ఈ రచనాపద్ధతి కనుకూలముగ was the romantic charm of the youthful ascetic, who renounced before he had lived, and had completed his life's work before many others are ready to begin theirs.[123] ఇతరులు తమ జీవితముల ప్రారంభింపని లేతప్రాయమునసే సర్వ సంగత్యాగమొనర్చి తన జీవితకార్యమును ముగించిన ఆ లేయౌవన సన్న్యాసియొక్క అద్భుతాకర్షణము గలదని సూర్యనారాయణశాస్త్రి చక్కగ వ్రాసియున్నాడు

---

122. Dr. A.A. Macdonell : India's Past.

123. Prof. S. S. Suryanarayana Sastry : Sankaracharya, p 70.

భాష్య, ప్రకరణ, స్తోత్రములనురీతి త్రివిధములుగ విభజింప నర్హములగు శంకరాచార్యుని రచనములు, ఏ యే కాలముల, వేని వేని ప్రాసినదియు, గాలక్రమణిక ప్రకారము నిర్ణయించుట దుర్ఘటము ఈ విషయమున గ్రంథవిషయము ననుసరించి అనేక తెరంగుల బండితులు ఊహా గానమొనరించియున్నారు. సులభముగనున్న విష్ణు సహస్రనామ భాష్యము ప్రథమమనియు గీతాభాష్యము చరమమనియు గొందరి ఉద్దేశ్యము. విషయ సౌలభ్యము ననుసరించి అట్లూహించుట పొడిగాదు. స్తోత్రములతో ప్రారంభించి క్రమముగ భాష్యరచనమునకు శంకరుడు జేరెనను టుచితము.

భాష్య గ్రంథములు

'ఈశ కేన కఠ ప్రశ్న ముండ మాండూక్య తిత్తిరిః। ఐతరేయం చ ఛాందోగ్యం బృహదారణ్యకం దశ॥' (ముక్తికోపనిషత్తు) అను ప్రఖ్యాత దశోపనిషత్తులకును, (11) నృసింహ తాపిన్యుపనిషత్తు (12) శ్వేతాశ్వతరోపనిషత్తు (13) సనత్సుజాతీయము (14) అధ్యాత్మపటలము (15) హస్తామలకీయము (16) విష్ణు సహస్రనామము (17) లలితా త్రిశతి (18) బ్రహ్మసూత్రశారీరకము (19) భగవద్గీతాదులైన వందొమ్మిది గ్రంథములకు శంకరుడు భాష్యముల నిర్మించెను.

ఇందులో (1) రూఢిగా శంకరరచనలు (2) సంశయా స్పదములు (3) అన్యములు అనురీతి ఎస్. కె. (Belvalkar) బెల్వాల్కర్ పండితుడు విభజించెను. బ్రహ్మసూత్ర, గీతా దశోపనిషద్భాష్యములు శంకరునివే అని రూఢిగా నతడు తీర్మానించెను.[124] కాని ఉపనిషద్భాష్య విషయమున నొకింతక సందేహముగలదు. శంకరుడు 108 ఉపనిషత్తులకు భాష్య రచనము గావించి యుండలేదు, వానిలో గొన్నింటిని బ్రత్యేకించి, దశోపనిషత్తులకు వ్యాఖ్యల నిర్మించి యుండును. శ్వేతాశ్వతర, నృసింహతాపినులకు శంకరానంతర రచయిత వ్యాఖ్యల బొందుపరచి యుండునని అతని నమ్మకము. అటులే మాండూక్యకారికాభాష్యముగూడ శంకరకృతము కాదని అతని యూహ. ఇతర భాష్యములకును యీ వ్యాఖ్యకు రచనా పద్ధతిలో దారతమ్యము గోచరము అని అతని తలంపు. కావి గ్రంథరచనములో ముందువెనుకల ననుసరించి భాషా భావముల నొకింతక వ్యత్యానముండుట సహజమే. అందుచే మాండూక్య కారికా భాష్యము భాష్యరచనములలో నన్నింటికి బ్రథమమనియు వాడుక గలిగి యుండుటచే నందలి శైలిలో విస్పష్టత లోపించి యుండవచ్చును. ప్రఖ్యాత దశోపనిషత్తుల స్వీకరించి, అందు అతిముఖ్యమైన మాండూక్యమును, అందు జీవగర్రయైన కారికలను శంకరుడు గ్రహింపలేదనుట సముచిత నిర్ణయముగాదు. అద్వైతమున సుప్రసిద్ధ పూర్వాచార్యుల భావ సంపదను శంకరుడుపయోగించుకొనియే యున్నాడు. శంకరకృత భాష్యములుగావని 31 గ్రంథముల, బెల్వాల్కర్ ఎంచి త్రోసిపుచ్చి యున్నాడు. అవదు శంకర నిర్మితములనబరగుచున్న సాంఖ్య, యోగసంబంధములను,

---

124. Prof. S.S. Suryanarayana Sastry : Sankaracharya, p. 17

వాత్స్యాయనుని కామశాస్త్ర సంబంధమైన అమరుక శతకమును, సంపూర్తిగ శంకరుని కన్వయింపజాలమని అతని వాదము.

'సూత్రార్థో వర్ణ్యతే యేన పదైః సూత్రానుసారిభిః। స్వపదాని చ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదో విదుః॥' స్వీయ వాక్యముల సూత్రాభిప్రాయముల ననుసరించి, సూత్రార్థమును వర్ణించునది భాష్యముగ భాష్యజ్ఞుల నిర్వచనము ఈ నిర్వచనము ననుసరించి గ్రంథార్థమును స్వవచనములతో, వర్ణించుచు, అందనుకూల స్వీయ భావముల నుటంకించుటయే భాష్యముగ చెలియుచున్నది. కాని తనకు స్వతంత్రముగ ప్రత్యేక భావములు అనుభూతియు నుండి వాని నిరూపణము కొరకు శ్రుత్యుక్తుల నుపయోగించుటయు భాష్యముల గోచరము. కేవల పూర్వ భావానువాద రచనము కర్తయొక్క స్వతంత్ర వ్యక్తిత్వమును నిరూపింపదు. కాన భాష్యరచనము గావించిన శంకరునికి తత్వజ్ఞ లోకమున స్థానమెద్ది యను ప్రశ్న గోచరము. Philosopher's greatness lies in two things originality of subject matter and the critical method of presentation.[122] విషయ స్వాపేక్షిత్వమునను, యౌక్తిక రచనావిధానమునను తత్త్వవేత్తయొక్క గొప్పదనమిమిడియుండు ననునటుల, శంకరుడు కొన్ని స్మతంత్రభావముల గలిగియుండి, వాని శాస్త్రీదుల గూడ గాంచి, యుప్పొంగి, గురుసాన్నిధ్యమున దపోకృషిమూలముగ వాని స్థిరము గావించి, తదనుగుణముగ బోధించి, రచించి యుండుటచే నతడు ప్రపంచమునగల తత్త్వవేత్తలలో నగ్రగణ్యుడనుట అత్యంత సముచిత నిర్ణయము. వివిధ శ్రుతి ప్రమాణముల శంకరుడు చూపించుట, తన భావ

125. Mahanamavrata Brahmachari : Kaiyana Kalpataru, 1936. p 543.

ములకు జేయూత నొసగిన పూర్వగ్రంథ అచార్యులకు దన కృతజ్ఞత జూపించుటకొరకే యని వాకొనును, Sankara ..... in reverting constantly to them to show that which he taught was really their own purport.[126] శ్రుతితాత్పర్యమునే తా బోధించుచున్న విషయనిదర్శనమునకై శంకరుడు ఏకరీతిగ శ్రుతి ప్రమాణముల జూపించి యున్నాడని దేశాయి తెలిపియున్నాడు. అనేకజన్మ సంసిద్ధమైన సంస్కార జన్ముడు కావుననే గదా అచిరకాలమున వేదవేదాంగశాస్త్రాధ్యయనమును ముగించి, తన సంస్కారముల కనుగుణమైన అద్వైతమును వానినుండి సేకరించి, గోవింద సన్నిధానమున దాని బోషించి, అంత విజృంభింప జేయగలైను ; కావున అద్వైతవాదము, వైదికమై ఉపనిషత్ప్రబోధితమై యొప్పినను, దాని జగతి ప్రసరింపజేసిన శంకరు వ్యక్తిత్వము ఆ యా శాస్త్రముల గప్పిపుచ్చి, తానే తత్కర్త యనునట్లు విపర్యయజ్ఞానమును ఆజాగ్రత్ ప్రజ్ఞలలో గలుగజేయుచున్నది.

ఆచార్య పాల్ దేవసేన్ అనురీతి నుపషత్తులలో వివిధరీతులు గల విషయమును a consistent philosoph cal system.[127] ఒక సుస్థిర కర్తృసిద్ధాంతమును నిర్మించుట సులభకార్యము కానేరదు. అయినను the Himalayas of the Soul.[128] జీవునకు హిమాలయములనియు, the Eternities [129] నిత్యములనియు బేర్వడసియున్న భారతీయాధ్యాత్మిక

126 Dr. Drupad S.Dasai: Prabuddhana Bharata.1905 p.479
127. Prop. Paul Deu sen: The Philosophy of Vedanta, p2
128. Dr. J. Macaro : Prabvddha Bharata, 1955, p 408
129. Dr. Thoreau : Prabuddha Bharata, 1955 p 408

తత్త్వసారములైన ఉపనిషత్తుల ప్రధానములుగ గైకొని వాని కను గుణ సమన్వయముల గావించి, యొక విశిష్ట సిద్ధాంతమును శంకరుడు రూపొందించెననుటకెట్టి సంశయమునులేదు. ఈ విషయమును గైకొని గౌడపాదుడు అద్వైతసిద్ధాంత గ్రంథముల పచరించియుండినను శంకరుడే తన సర్వకాల సర్వావస్థ సర్వశక్తుల సిద్ధాంత నిర్మాణమునకుపయోగించి, పూర్వ విషయముల ననుస రించి, యొక అద్భుత సిద్ధాంతనిర్మాణము గావించెను. అందుచేతనే We must admit without hesitation that Sankara's doctrine faithfully represents the prevailing teachings of the Upanishads.[130] శంకరవాదము, వ్యాపకమైన ఉపనిద్భోధల సంపూర్తిగ ననుసరించియే యున్నదని నిస్సందేహముగ మనము సమ్మతింపవలయునని ప్రఖ్యాత వేదాంతి తిబౌట్ పండితుడు వక్కాణించెను. శంకరవాదము మిగుల మృదుత్వము కలిగి, వివిధ సిద్ధాంతముల సమన్వయము జేయగలిగి, Its fundamental doctrines are manifestly in greater harmony with the essential teachings of the Upanishads than those other systems.[130] ఇతర సిద్ధాంతములకంటె నుపనిషత్తుల ముఖ్య సూత్రములకు దీని మూల సిద్ధాంతములు అధికతరముగ ననుగుణముగ నున్నవి అనియు నతని నిశ్చితాభిప్రాయము. శంకరవాదచాతుర్యము అద్భుతమని వాకొని he does more justice to the Upanishads.[131] ఉపనిషత్తులకు

130. Dr. George Thibaut

131. Dr.A.B. Keith: A Histoay of Sanskrit Literature,p'77

శంకరుడు అధికముగ న్యాయమొనర్చెనని ఎ. బి. కీత్తు పండితుడును నిశ్చయించెను. అందుచే శంకరుని ఉపనిషద్భాష్యసంపుటి ఉపనిషద్భావ ముల దన ప్రజ్ఞావిశేషముచే విస్పష్టలీల నేక ముఖము గావించి, యొక నిర్దుష్ట సిద్ధాంతరూపమున వ్యక్తము గావించెననియు పై యభిప్రాయముల విదితమగుచున్నది.

శంకరుడు ప్రత్యేక ప్రత్యేకముగ నుపనిషత్తుల బరిశీలించి అక్క-డక్కడనే సిద్ధాంత సమన్వయము గావించి, అందు బరిసిద్ధా తాన్వయా వకాశమునొసంగు మంత్రార్థముల నద్వైతపరముగ నేకస్వనమొనరించి యున్నటుల, బూర్వము బాదరాయణవ్యాసుడును ఉపనిషద్వాక్యైకత్వ ప్రతి పాదనార్థము బ్రహ్మసూత్ర రచనము గావించియుండును. ఇరువురి గమ్య మొక్కటియే యగుచున్నది. శంకర భావధారకు బాదరాయణ తాత్పర్యము విరుద్ధమై యుండినచో శంకరుడా గ్రంథ ప్రశంసయే గావించి యుండెడి వాడు కాదేమో ! అయినను నా వ్యాసప్రోక్త గ్రంథము సర్వసామాన్య గద్య, పద్యాత్మకకృతము గాక, 'లఘూని సూచితార్థాని స్వల్పాక్షరపదాని చ। సర్వతః సారభూతాని సూత్రాణ్యాహుర్మనీషిణః॥' (భామతి. 1.1.) స్వల్పములై, అర్థస్ఫూర్తితములై, స్వల్పాక్షరపదములు గలిగి, సారభూత ములై యుండు సూత్రరూపమున రచింపబడియుండుటచే నవి సామాన్య ప్రజ్ఞాతీతములై యొప్పియుండెను. ఈ రచనా విధానము ప్రపంచమున ఒక్క భారతదేశముననే జనించి, ప్రాపీణ్యతను సంపాదించుకొనెనని ఎం. వింటర్నిట్జ్ ప్రశంసించియున్నాడు.[132] కాని సూత్రముల బూర్వా

132. Dr, M. Winternitz: A History of Indian Literature, Vel 1.

అద్వైతము పరముల సన్వయించుట గష్టసాధ్యమైయున్నను, వ్యాస ప్రయత్నము నాటి తాత్త్వికలోకమును ఆనందపరచి యుండుటయు సర్వసిద్ధాంతముల కది వాసటగ నున్నట్లు వివిధాన్వయముల కవకాశమొసంగుండుటచే నతి ప్రధానమై every new sect in India starts with a fresh commentary on the Vysa Sutras according to its light.[133] భారతదేశమున ప్రతి నూతన మతశాఖయు దమ సిద్ధాంతానుగుణ్యముగ వ్యాససూత్రములకు నొక క్రొత్త వ్యాఖ్యానమును బ్రారంభించుచుండును. కావున శంకరాచార్య కాలమునకు 'దత్త్వచంద్రికా' కర్త ఉసూమహేశ్వర వాక్యము ననుసరించి, 99 వ్యాఖ్యానముల నీ వ్యాససూత్ర గ్రంథము బొందియుండెను. వానిలో ముఖ్యములైనవి, ఉపవర్ష, బోధాయన భర్తృ ప్రపంచ, ద్రవిడాచార్య, తంక, గుహాదేవ కపర్ధి, భరుచి మొదలగు వారివి ప్రశస్తములై, భాష్యకారుల దృష్టికి దోచినవి. వానిలో అధికములు భాస్కరాభిప్రాయము ననుసరించి, 'సూత్రాభిప్రాయసంవృత్య స్వాభిప్రాయ ప్రకాశనాత్, వ్యాఖ్యాతం యైహిదం శాస్త్రం వ్యాఖ్యేయం తన్నివర్తయే।' సూత్రాభిప్రాయముల పడంచి, స్వీయ భావముల బ్రకాశింపజేయుచు ననేక వ్యాఖ్యానములు రచితములయి యుండుటచే వాని నివర్తించుటకు యీ శాస్త్రము పునః వ్యాఖ్యేయముగ శంకరుడు దలంచి, అనగ శ్రుతివిరుద్ధ భావప్రదర్శనము యీ వివిధ వ్యాఖ్యానముల శ్రుత్యనుగుణసూత్రముల కన్వయించుచు రచించుచున్నవిగదా అని చింతించి, విరుద్ధార్థ కల్పనము నుండి సూత్రముల నుద్ధరించు తాత్పర్య నిష్ఠలో 'భాష్యం ప్రసన్న

133. Swami Vivekanada : The Complete works, Vol 3 p 327

గంభీరం' (భామతి) ఆని వాచస్పతిమిశ్రుడనునీతి సూత్ర భాష్యమును శంకరుడు నిర్మించెను. ఈ విధముగ శంకరాచార్య సూత్రభాష్యావిర్భావ ఫలితముగ నాపూర్వ వ్యాఖ్యానములన్నియు నప్రధానములై, కాలక్రమ మున విరూపమునొంది నశించియుండుటచే ప్రస్తుతమునకు సర్వసూత్ర భాష్యగ్రంథములకే అతి ప్రాచీనమై, నివేదితసోదరి వచన సరణి Masterpiece of Sankaracharya's life.[134] శంకరాచార్య జీవిత మున నది శిరోభూషణమై, రామతీర్థుని వాక్యములలో the oldest and the best.[135] సర్వోత్తమమై ప్రాచీనమును శ్రేష్ఠమునై, his expositions agree in all essentials with the meaning of the Brahma Sutras.[136] సర్వ ముఖ్య విషయ ములలో బ్రహ్మ సూత్రార్థ ముల కనుగుణమైన వివరణ మనియు, నితర వ్యాఖ్యానముల బరిశీలించి చూచిన చో శంకరభాష్యమే the only true representative of the Sankara's views.[137] సూత్రకార తాత్పర్యములకు సరియై ప్రతిబింబములనియు, సర్వముఖ ప్రశస్తిని గాంచియున్నది. అంతియగాక, in the first place, the

---

134. Sister Nivedita: Sankaracharya of S.S.S. Sastry, p75

135. Swami Rama Tirtha: The Complete Works, Vol 8, p 137

136. Dr. A.A. Macdonell: A History of Sanskrit Litereture p 385.

137. Swami Rama Tirtha: The Complete Works, Vol8p135

Sankara Bhashya represents the socalled orthodox side of Brahminical theology, which strictly upholds the Brahman or the highest Self of the Upanishads. [138] ప్రథమతః శంకరభాష్యము, ఉపనిషత్తులలో బ్రహ్మము అనియు పరమాత్మ అనియు వాకొనబడు తత్త్వమును ఖండితముగ సమర్థించు సనాతన వైదిక మతమును ప్రవచించును. అతని తాత్విక సిద్ధాంతము The most important one, which has arisen on the Indian Soil [138] భారతావని దలపెట్టిన సిద్ధాంతములలో నది ముఖ్యమైనది. దానిలో ప్రకటితమైయున్న boldness, depth, subtilty of speculation. [138] ధైర్యము అగాధత్వము, సూక్ష్మత్వము, యోచనాపటిమములు ఆసాధారణములని, శంకర రామానుజ భాష్యముల నాంగ్లమునకు అనువదించిన ప్రఖ్యాత సంస్కృత విద్వాంసుడు తిబౌట్ పండితుడు వక్కాణించెను. శంకర బోధసంపత్తిని అనుభవింపదలంచుచో సూత్రభాష్యోద్ఘాతమైన అగాధ, అధ్యాస భాష్యమును జూడవలయుననియు సి. మహాదేవయ్య వచనము.[139] కావున శంకర సూత్రభాష్యములో శంకరు మేధాశక్తి వ్యాససూత్రములగాక అద్భుతభూషణతుల్యమై ఆచార్య ఎర్నెస్ట్ పి. హార్విట్జ్ వచించురీతి నా అపూర్వ భాష్యము, పూర్వభాష్యముల మరుగువరచి, has exercised the finest Hindu minds and continues to

---

138. Dr. George Thibaut : The Vedonta Sutras, Sankara Bhashya. p xiv.

139. C. Mahadevaiah : Vedanta Kesari. 1935

140. Prof. Earnest P. Horrivitz : Buddhists in Disguise V.K. 1932

hold them spell-bound [140] సూక్ష్మ హిందూ చిత్తముల గదలించి నేటికిని వానిని జకితుల గావించుచున్నది. నేడు శంకరానంతర భాష్యము లన్నియు గేవలము శంకర భాష్య ప్రతిబింబములై, అచ్చటచ్చట దమ సిద్ధాంతముల ప్రతిపాదించుచు, దదనుగుణముగ శంకరు ఖండించు చున్నను, వానిక ప్రత్యేక వక్తిత్వము అగోచరము. భాష్య రచనా విధాన మన శంకరుడే, తర్వాతవారికి ప్రమాణముగ నయ్యెననుటలో ఆశ్చర్య మావంతయులేదు.

కాని శంకరుడు ఉపనిషత్తుల వ్యాఖ్యానించునప్పుడు వాని సక్రమ లీల వివరించియున్నను, బాదరాయణసూత్రముల మాత్రము వానికను గుణవిధాన భాష్యము రచించియుండలేదని దాసుగుప్త ప్రాయుచు, బాద రాయణుడు అద్వైతికొక సగుణ బ్రహ్మవాది యనియు, [141] నైనను శంకరభాష్యము, attained wonderful celebrity both on acco-unt of the subtle and deep ideas it contains, and also on account of the association of the illustrious personality of Sankara. [142] అందుగల అతి సూక్ష్మ, గాఢ, భావజాల ప్రభావము చేతను, శంకర ప్రఖ్యాత వ్యక్తిత్వ సంబంధముచేతను, అద్భుత ప్రశస్తి నార్జించినదని దాసుగుప్త అభిప్రాయము. గ్రంథ గత భావముల సర్వదా ప్రధానములగుచుండ వ్యక్తి ప్రభావము తాత్కాలికముగనే యుండును.

---

141. prof. Surendrannth Das Gupta : A History of Indian Philosophy Vol 1 p 422

142. Ptof. Surendranath Das Gupta : A History of Indian Philosophy, Vol 1 p 429

అందుచే శంకర వ్యక్త్యాకర్షణ, మహిమలు భాష్యమున ప్రభావము జూపించుచున్నను, అందు గర్భితమైన అత్యాకర్షణీయ భావప్రాబల్యములే పాఠకుల ముగ్ధుల గావించి, ప్రపన్నుల గావించుచున్నదనుట యుక్తము. అంతియగాక వ్యాసుడు ఉపనిషత్తుల, భావవైరుధ్యమును దొలగింప, సూత్ర రచనము గావింప దానికి భాష్యము రచించిన శంకర భావములు ఉపపత్త్వమాణములై యుండి బాదరాయణ విరుద్ధములుగ నెట్లుండగలవు ? అందుచే శంకరుడు ఉపనిషదాధారమైన సూత్రగ్రంథమును, ఉపనిషద్భాష్య సూత్రభాష్య గ్రంథముల ద్వార రక్షించి, దాని నిర్మల స్థానము నలంకరింపజేసెనని చాల సమంజసముగ నుండును కావున వివేకానందుడు The great glory of Bhagavan Bhashyakara, Sankaracharya is, that it was his genius that gave the most wonderful expression to the ideas of Vyasa. [143] వ్యాస భావజాలములకు, అత్యద్భుతరూపము నొసంగు అసామాన్య ప్రజ్ఞాశక్తి భాష్యకారుడైన శంకరాచార్యుల గొప్పమహిమ అని వచించియున్నాడు.

ఈ విధముగ శ్రుతి, యుక్తుల ననుసంధించి ఉపనిషత్ సూత్రములకు భాష్యముల విరచించి అనుభవభాష్యరచనమునకై The most beautiful perhaps the only true philosophical song existing in any known tongue ఏ భాషలోనైనను, అతి సుందరమై బహుశః యదార్థతాత్త్వికగీతమని William Von Huarboldt విలియం వాన్ హార్బోల్డ్ మొదలగు పండితులచే సంస్తుతుల నందుకొనిన శ్రీకృష్ణ

143. Swami Vivekananda : The Complete Works' Vol 4 p 288

పరమాత్మ ప్రబోధిత భగవద్గీతా శాస్త్రమును శంకరుడు స్వీకరించెను. గీతాశాస్త్రమును is rightly regarded as one of the greatest master piece of Hindu Vedanta.[144] హిందూ వేదాంతమున సర్వోత్తమ శిరోభూషణమని దానుగుప్త కొనియాడును. ఇందు శ్రీ కృష్ణుడు స్వానుభవయుక్తముగ బ్రహ్మను సిద్ధికుపాయాంతరముల ప్రతిపాదించి తత్ఫలితములగు స్థితప్రజ్ఞత్వాది సిద్ధిలక్షణముల బోధించి, అంత 'అహం బ్రహ్మాస్మి' అను చరమవృత్తి సూచికముగనున్న అద్వైతాను భూతికి ప్రథమమైన 'సగుణబ్రహ్మోపాసన' అనురీతి దన విరాట్స్వరూప మునుగూడ వ్యక్తము గావించుటచే, శ్రుతి ప్రతిపాదితమై సూత్ర నిర్ధారితమైన సంస్థితిని ననుభూతి దర్శించుటకు గీతాశాస్త్రము శంకరునకు ఉచిత గ్రంథముగ దోచి, అతఃపూర్వము అది ప్రధానముగాక, ప్రఖ్యాతి నొందక, నెట్టిభాష్యముల గల్గియున్నటుల ఆధారములు లేక యున్నను, శంకరుడు దాని జేపట్టి భాష్యము రచించుటతో, దానిని పూర్వ గ్రంథముల గంటె నత్యంత ప్రాముఖ్యము ఆశ్రయించి, నాటనుండి అనేక భాష్య, వ్యాఖ్య వివరణానువాదాది రూపముగ ప్రపంచవ్యాప్తి నొంది, ఎల్ల దేశముల, నెల్లచోట్ల, నెల్లర హస్తముల నలంకరించి సర్వోత్కృష్ట గ్రంథరాజమై వెలయుచున్నది. అది శంకర హస్తస్పర్శా ఫలితమేమో !

ఈ విధముగ బ్రహ్మవిద్యా శిఖరమునకు గొంపోవ బ్రస్థానములన బడు ఉపనిషత్సూత్ర గీతాభాష్యముల మూడింటిని జిత్రించి శంకరుడు తన సిద్ధాంతమునకు ఒక అద్భుత రూపమును గల్పించి, యిక స్వతంత్ర గ్రంథరచనమునకై బూనుకొనెను.

---

144. Prof. Surendrauath Das Gupta : A History of Indian Philosophy, Vol I p 8.

ప్రకరణ గ్రంథములు

'శాస్త్రైకదేశవిషయం శాస్త్రకార్యాంతరే స్థితం। ఆహుః ప్రకరణం నామ గ్రంథభేదం మనీషిణః॥' శాస్త్ర ప్రబోధిత విషయమునే గలిగి, శాస్త్రమునకు ప్రత్యేకముగ నిర్మితమైన గ్రంథములు ప్రకరణములనబడు ననురీతి పూర్వ స్వరచిత భాష్యగ్రంథములలో ప్రతిపాదితమై, స్థిరమై యున్న అద్వైతవాదమునే యింకను సులభతరమొనర్చి సర్వజన పిజ్ఞే యముగ నొనర్ప శంకరుడు తలంచి, యీ ప్రకరణ గ్రంథ రచనమునకు బూనెను. అంతియగాక భాష్య గ్రంథముల దన చిత్తతాత్పర్య ప్రవచనము నకు ఆ యా గ్రంథస్థ భావములు నిరోధించుచు, నిరాటంక నిర్వచనము నకు నిరోధకములుగ గోచరించుటచే ప్రత్యేక గ్రంథరచనముగూడ శంకరున కవసరమని దోచియుండును. శ్రుతి, సూత్ర, గీతాదుల గ్రంథ కథనము ననుసరించి స్వీయ సిద్ధాంతము నన్వయించుచు వివరించుచున్న శంకరు మేధాశక్తి, ప్రకరణ గ్రంథముల అనవచ్ఛిన్నమై; స్పష్టమై, అజే యమై, ప్రజ్వలించియుండుటయు గాననగును. కాన అద్వైతసిద్ధాంత జిజ్ఞా సువులకు భాష్యగ్రంథములకంటె ప్రకరణములే ప్రధానములై, సులభ గ్రాహ్యములై యొప్పుననియు గ్రాహ్యము.

ఈ ప్రకరణముల నలువదియొకటిగ బండితులు నిర్ణయించిరి.

1. ఉపదేశసాహస్రి 2. వివేక చూడామణి 3. ప్ర పం చ సా ర

4. మహావాక్యదర్పణ 5. అపరోక్షానుభూతి 6. శత శ్లోకి 7. ప్రబోధ సుధాకర 8. వేదాంతసార 9. వేదాంతడిండిమ 10. సదాచార 11. వాక్యవృత్తి 12. ఆత్మబోధ 13. ఆత్మానాత్మవివేక 14. ఆత్మ చింతన 15. హరిమీడేస్తుతి 16) విజ్ఞాననౌక 17. యోగతారావళి 18) స్వాత్మానంద ప్రకాశ 19. జీవన్ముక్తానందలహరి 20. శివానంద లహరి 21. సౌందర్యలహరి 22. ప్రశ్నోత్తర రత్నమాల 23. పంచీకరణ 24. రాజయోగ 25. బ్రహ్మవిద్యా విలాస 26. దశ శ్లోకి 27) అద్వైతానుభూతి 28. అనాత్మశ్రీ నిగర్హణ 29. స్వరూపానుసంధాన 30 ప్రౌఢానుభూతి 31. బ్రహ్మజ్ఞానావళిమాల 32. లఘువాక్యవృత్తి 33. నిర్వాణ మంజరి 34. బ్రహ్మను చింతనము 35. తత్త్వోపదేశ 36. మాయాపంచక 37. ఏక శ్లోకి 38. రామ కర్ణామృత 39. గాయత్రీభాష్య 40. సర్వ వేదాంత సిద్ధాంత సార సంగ్రహ 41. దేవపూజావిధానములనునవి ప్రకరణ గ్రంథములు.

ప్రకరణ, స్తోత్ర విభజనమును పండితులు వివిధరీతుల గావించి యున్నారు. పై బట్టికలో గల అనందలహరి, శివానందలహరి, సౌందర్య లహరి, హరిమీడేస్తోత్రము మొదలగు వానిని, గొందరు స్తోత్రగ్రంథముల జేర్చియున్నారు. ప్రకరణములలో సుప్రఖ్యాతములు వివేకచూడామణి, ఉపదేశసాహస్రి, సర్వ వేదాంత సిద్ధాంత సారసంగ్రహము ప్రధానములు. ప్రకరణములు బేల్వాల్కరు గణనమునకు 112 తేలుటయు, నందు అప రోక్షానుభూతి, ఆత్మబోధ, ఉపదేశ సాహస్రిలోని పద్యభాగము మాత్రము,

పంచీకరణ ప్రక్రియ, శతశ్లోకి మొదలగు నెనిమిదింటిని మాత్రమే అతడు శంకర కృతములుగ గైకొని అన్యముల పరకీయములుగ నిర్ణయించెను.

స్తోత్ర గ్రంథములు

స్తోత్రగ్రంథములలో ననేకములు సగుణబ్రహ్మోపాసనా యుక్తములై, సాకార దైవస్తోత్రములుగ నుండుటచే గొందరు శంకరకృతములు గావని ద్రోసిపుచ్చిరి. కాని ఆ కారణమాత్రమున వాని నిరాసమొనర్చుట అయుక్తము. శంకరుడు సూత్రభాష్య రచనమున, అనేక సమయముల ఈశ్వరానుగ్రహమును గూర్చి నొక్కి వక్కాణించి. తద్వినా అపరోక్షను భూతి దుర్లభము అని తెల్పియుండుటచే పై వాదము నిష్ఫలము. అందుచే వీని నన్నింటిని ద్రోసిపుచ్చుట యుచితము కాదు స్తోత్ర గ్రంథములలో గొన్ని కవితాధోరణిలో ఛందస్సు ప్రధానముగను, చిత్ర ఛందస్సులోను, అలంకారికముగను రచితములై నవి శంకర కృతములు గావనియు గొందరి భావము. అటులే శాక్త తంత్రభావముల బ్రతిపాదించి వర్ణించు సౌందర్య లహరి ప్రపంచసారమువంటి గ్రంథముల శృంగారముగూడ గాననగుటచే నవి శాంకరములుగావని గొందరి అభిప్రాయము. కాని Though there is a tradition that Siva was the family deity of Sankara, it is also held that he was by birth a Shakta [145]

145. Dr.S. Radhakrishnan: Indian Philosophy, Vol 12 p448

శంకరుని కులదేవత శివుడని వాడుక యున్నను, జన్మతః శంకరుడు శాక్తేయుడనీ అభిప్రాయము గలదని రాధాకృష్ణ పండితుడు వాకొనునట్లు, వీనిలో దెలుపబడియున్న తాంత్రికభావము is clearly an ai to the realisation of the highest as taught in cdanta[146] అద్వైత వేదాంతమున బోధితమైన ఉత్కృష్టానుభూతికి సహకారము లగుట స్పష్టము అని సూర్యనారాయణశాస్త్రియు దెలుపునట్లు శంకరకాలమున నెట్లు గలదో దుర్గ్రాహ్యముగనున్నను అనంతరము పీఠచరిత్రముల జూచుచో శాక్తేయమును అచట అవలంబించుచున్నట్లు విదితము. శంకరుడే స్వస్థాపిత పీఠముల నెల్లెడల శ్రీ చక్రప్రతిష్టల గావించి, దేవీ పూజల ప్రధానముగ నుంచినట్లు దోచును. అటులే మధుర, కంచీ, జంబుకేశ్వర, కాశ్మీరము మొదలుగా గల దేవీమూర్తుల నుపాసించి, తత్తన్మూర్తుల అనుగ్రహసిద్ధి గాంచినట్లు శంకర జీవితము దెలుపుచున్నది. కాన శంకరుడు యీ శాక్తేయ స్తోత్రముల రచించి యుండలేదనుటకు ప్రబల కారణము కానరాదు. కాని అతి శృంగార భావముల వర్ణనములు గల వానిని ద్రోసివుచ్చనగును. ఈ స్తోత్ర గ్రంథములు బెల్వాల్కర్ లెక్కకు 214 శంకర కృతములు గావని నిరాకరింపబడి, కొన్ని సంశయాత్మకము లని యుంపబడి, 8 మాత్రము నిర్ధారితములుగ గై కొనబడి యున్నవి.[147]

పై ప్రకారముగ శంకర ప్రోక్తములని ప్రచారములో నున్న సుమారు 408 గ్రంథములలో, 8 భాష్యములు, 8 ప్రకరణములు, 8 స్తోత్ర

---

146. Prof. S.S. Suryanarayana Sastry : Sankaracharya, p. 28

147. Prof. S. S. Suryanarayana Sastry : Sankaracharya, p 26

ములే నిశ్చయ శంకర కృతములనియు, మిగిలిన 384 సంఖ్యాత్మక ములు, నిరాకృతములనియు బెల్వాల్కర్ పండితాభిప్రాయము. కాని యీ నిశ్చయము అంగీకారయోగ్యము కాదు. 384 లోని పెక్కు గ్రంథములు 24 తో చేర న్నర్థములుండును. కాని ఇదమిత్థమని నిర్ణయింప నెవరికి బ్రస్తుతమునకు సాధ్యము కాకుండుటచే అన్య ఆధారములు లభించి, నిర్ణయము జరుగునంతవరకు వాడుకలోనున్న వానిని శంకర కృతములుగనే వ్యవహరించుట ఉచితము,

---

సన్న్యాసము

పాశస్త్యము

..... Friend, that love is false
Which clings to love for selfish sweets of love :
But I, who love these more than the joys of mine-
Yea, more than joys of theirs-depart to save
Them and all flesh: if utmost love avail ;

The Light of Asia, Book 4.

స్వార్థప్రేమ మాధుర్యములకొరకై ప్రేమానుబంధముగ నుండు ప్రేమ తత్త్వము అయథార్థము; కాని నేను, నా సుఖములకంటె వానిని ప్రేమించి, అంతియగాక వారి సుఖములపై వారికిగల ప్రేమకంటె నధికముగ వారిపై ప్రేమగలిగిఅట్టి అత్యంత ప్రేమ ప్రయోజనకరమగుచో వారిని, సర్వప్రాణుల రక్షింప ద్యజించి యేగుచున్నాను, అను నిస్వార్థ పదార్థ శ్రేయస్కామమున The greatest renunciation సర్వోత్కృష్ట త్యాగము నా బేర్వడసిన బుద్ధభగవానుని త్యాగదీక్షయు; సర్వస్తరతు దుర్గాణి, సర్వో భద్రాణి పశ్యతు సర్వస్తత్ బుద్ధిమాప్నోతి సర్వః సర్వత్ర నందతు దుర్గమ సాంసారిక ఘట్టముల నేల్లరు తరించెదరుగాక సర్వప్రాణులు ఆనందముఖమును గాంచుమగాక ; నిఖిల ప్రజానీకము సమ్యక్ జ్ఞానమునొందునుగాక ;

సర్వము, సర్వత్ర, అనందమునే పొందునుగాక। అనుసర్వ శ్రేయోభిలాషయు బ్రధాన సూత్రములుగ వెలుగొంద, సర్వశ్రేయస్సునకు ముందు స్వార్థపర త్వము హేయముగ దోచుటచే, 'బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణా యాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి' (బృ,౩.౫.1) బ్రహ్మవిదులు యీషణ త్రయమును ద్యజించి, సన్న్యాసమునుస్వీకరించెదరు అను పరమోత్కృష్టాదర్శమే సన్న్యాస సంప్రదాయమునగల ముఖ్య రహస్యము అందుచే The renunciation is only a process of growth preparing for the birth of a fuller life.[148] సమగ్ర జీవితా పరణమునకు సంసిద్ధమొందించు బరిణామక్రమమే సన్న్యాస తాత్పర్యము అని రామతీర్థవచనము. అటులే మహాభారతము గూడ 'త్యజేదేకం కుల స్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్ । గ్రామం జానపదస్యార్థే ఆత్మార్థే పృథివీం త్యజేత్ ॥' (ఆది, 115. 36) కులముకొరకు స్వార్థమును, గ్రామము కొరకు గులమును, దేశముకొరకు గ్రామమును, ఆత్మానుభూతి కొరకు బ్రపంచమును ద్యజింప నాదేశించుచున్నది. అంతియగాక There can be no great and complete culture without some element of asceticism in it: for asceticism means the self-denial and self conquest by which man represses his lower impulses and rises to greater heights of his nature.[149] లేశమాత్రముగనైన త్యాగలక్షణముండినగాని సమగ్రమైన ఉన్నత సం

148. Swami Rama Tirtha : Swami Rama, His Life and Legacy. p xxiii.

149. A. Arabinda Ghosh ; The Foundation of Indian Culture, p 58

స్కృతి ఏర్పడజాలదు. త్యాగమనగ నిస్వార్థము; తన స్వభావమునగల హేయవృత్తి నిరోధమున, నున్నతస్థాయికి దన స్వభావమును నభివృద్ధి నొందించుటయే యగుచున్నదని అరవింద యోగీంద్రుని వచనము. అట్లు యోచించి చూచుచో నీ ప్రపంచమున త్యాగములేని ఘట్టముగాని, నివాసము గాని లేదు. అందుచే నీ ప్రపంచమున త్యాగము జేయనివాడుగూడ గానరాడు. కాని దాని నొక క్రమముగ నొనరించి, స్వార్థమునకై గాక పరార్థమునకును, ఆత్మార్థమునకును, త్యాగము సర్వశ్రేష్ఠమగుటచే దాని ఉన్నతాదర్శమును బ్రబోధించుచు, తదావశ్యకత నుబ్బోధించుచు, నీ త్యాగధనమును ప్రజానీకముపై వెదజల్లియున్నవి మతములు. అందు ముఖ్యముగ వైదిక మతము జీవిత విధానమును సంస్కరించి, జన్మించినది మొదలు భరత్వమునకు భోగలాలసత్వమునకుగాక, వానికంతర్గతమై అతీతమైయున్న ఆనంద స్వరూపమైన ఆత్మానందవిభూతి నార్జించుటకే అను రహస్యమును దన యనుచరులకు ఉపదేశించి, తల్లక్ష్యసిద్ధికై ప్రథమమునుండి అనగ పిండోత్పత్తి సమయమునుండి మరణ పర్యంత మానవజీవితమును, ఐహికముగగాక పరార్థముగ రూపొందించి, దాని జతుర్విధముల జిత్రించి, అందు బ్రథమము బ్రహ్మచర్యముగను, ద్వితీయము గార్హస్థ్యముగను, తృతీయము వానప్రస్థముగను, చతుర్థము సన్న్యాసముగను విభాగించి, అందు బ్రథమ స్థితులలో బై వానిని లక్ష్యము నందుంచుకొని, జీవిత నౌకను నడుపుకొనుచు, బర్యవసానమున సన్న్యాసము నందుకొనవలయునని బోధించి యున్నది. వాని నాశ్రమములు అవియ బేర్కొనియున్నది. ఆ విధానము అత్యాదర్శయుతమై, పవిత్రమై, ఆత్మోద్ధారకముగ నుండుటయే గాక దేశైక క్షేమంకర పద్ధతియై యుండుటయు, సర్వాంగీకారమై యుండుట స్పష్టమే. అట్లుకాక Those who tell us that asceticism

is superflous do not understand the high destiny of man.[150] సన్న్యాసము అనవసరము అనువారికి మానవుని ఉన్నత గమ్యము దెలియ దని రాధాకృష్ణ పండితుడుగూడ వాదించియున్నాడు. ప్రపంచమున, నే దేశ మున గనరాని యీ అపూర్వ సన్న్యాస విధానమును ఒక్క భారతియే రూపొందించియున్నదని, భారతీయ సన్న్యాస సంప్రదాయ విధానముల గూర్చి అసాధారణమైన గవేషణము నొనర్చిన G. S. Ghurye జి.యస్. ఘుర్యే Asceticism and monastic organisation, are two unique contributions which Indian civilization has made to the common stock of culture.[151] సన్న్యాసము, సంప్రదాయములు, సామాన్య సంస్కృతికి భారతీయ విజ్ఞా నము ఒసంగియున్న అపూర్వ ప్రదానములని తెలిపియున్నాడు. అందుచే భారతి నిస్సందేహముగ the mother of asceticism సన్న్యాస మునకు దల్లి యనియు నతడు సంస్తుతించెను. ఈ సన్న్యాస అమృత ధారను చిన్ననాడే శ్రీరామకృష్ణ పరమచరణ సన్నిధినందుకొని. వేదాంత సింహమై. యతిసార్వభౌమునిచందము ప్రపంచము నంతటిని బ్యాపించి, అసంఖ్యాక ముముక్షులోకమ నకు దారణోపాయమును బ్రసాదించియున్న నిజైకానంద యతి.

---

150. Dr. S. Radhakrishnan: Eastern Religions and Western Thought, p 114.

151. Prof G.S, Ghurye : Indian Sadhus, p i.

Wake up the note : the song that had its birth
Far off where wordly taint could never reach :
In mountain caves, and glades of forest deep,
Whose calm no sigh for lust or wealth or fame
Could ever dare to break; where rolled the stream
Of knowledge, truth, and bliss that follows both.
Sing high that note, Sannyasin bold ! say —

Om Tat Sat, Om ![152]

ఎత్తిపాడుము కంఠమునెత్తిపాడు
యతివరా ! ధీర ! ఓం తత్సదనుచు బాడు
పుట్టె నీ గీతమతిదూర భూమియందు
విషయవాసనకందని విషయమందు
కామ, ధన, కీర్తి, కాంక్షల గలతగొనని
శాంతిమయ కందరారణ్యచయమునందు
చారుతర సచ్చిదానంద పూరమందు
ఎత్తిపాడుము కంఠమునెత్తిపాడు
యతివరా ! ధీర ! ఓం తత్సదనుచు బాడు.

(శ్రీ ఆదిపూడి సోమనాధరావు)

152.Swami Vivekananda: The Complete Works, Vol4 p327

అని అమరగాన మొనరించి, జిజ్ఞాసువులకుద్బోధ గావించియున్నాడు. పూర్వమేగాక నాధునికకాలమునగూడ నట్టి అమర మూర్తుల రూపొందించి, జగతికలంకారములుగ నర్వ మానవ కోటికతులాదర్శములుగ, అభ్యుదయ మార్గమున పరమాద్భుత తారక నౌకలుగ, భారతీయ సంస్కృతి ఆట్టి యతిరాజేంద్రుల ప్రసాదించియుండు యాథార్థ్యమును ఎవరును విస్మరింపరానిది. సర్వదా సర్వధా సర్వత్ర ఆ మూర్తులు వంద్యులు, పూజ్యపాదులు.

నిర్వచనము

'సతి+న్యాసః' ఆత్మయందు ఆరోపిత ప్రపంచమును లయింప జేయుట సన్న్యాసనునియు, 'సాధనత్వేన దృష్టానాం సర్వేషామపి కర్మణాం। విధినా యః పరిత్యాగః స సంన్యాసః సతాం మతః॥' (స. వే. సి. సా. 151) సాధనముద్వార సర్వ దృశ్యములయొక్క- కర్మలయొక్క- విధి పూర్వక పరిత్యాగము సన్న్యాసమని విజ్ఞుల మతము. The word sannyasa is derived from the root 'as' to throw, preceded by the preposition 'sam' and 'ne' by adding the suffix '*ghan*' in the sense of an abstract noun. It, therefore, means resignation, renunciation or abandon-ing.[153] త్రోయుట అను 'అస్' ధాతువు ముందు 'సం' 'ని' ఆను

153. Prof. Hardatta Sharma, History of Brahminical. Asceticism, p 21.

ఉపసర్గల జేర్చి, 'ఘన్' అను అంత్యప్రత్యయమును జేర్చగ 'సన్న్యాస' అను సర్వనామము ఏర్పడును. అందుచే నా పదము పరిత్యాగము అను అర్థమును తెలుపును. అనగ నది ప్రపంచమున లయింపజేసి బాధించు, విషయప్రవృత్తిగాక విషయాతీత స్థితి యని గ్రాహ్యము.

అపశ్యకత

అందుచేత 'బ్రహ్మవిద్బ్రహ్మ భవతి పరివ్రాడేన నేతరః' 'బ్రహ్మ విత్ బ్రహ్మైవ భవతి' అను స్థితి పరివ్రాట్ అగు సన్న్యాసికే సాధ్యము గాని యితరులకు అసాధ్యమని అత్రిమహర్షి వచనము. అటులే ముండక శ్రుతిగూడ 'వేదాంతవిజ్ఞాన సునిశ్చితార్థాః సన్న్యాసయోగాద్యతయః శుద్ధ సత్త్వాః తే బ్రహ్మలోకేషు పరాంతకాలే పరామృతాః పరిముచ్యంతి సర్వే॥' (3. 2. 6) సునిశ్చితార్థులైన వేదాంతవిజ్ఞాన జిజ్ఞాసువులు. శుద్ధ సత్వమును సన్న్యాసయోగముచే బొందినవారై, బ్రహ్మ లోకమును బొందుదురు. శరీర పతనకాలమున బ్రహ్మాభిన్నమైన వారి ఆత్మ సర్వమున లయించును అని సన్న్యాసావశ్యకతను, దాని మాహాత్మ్యమును బోధించుచున్నది. కేవలము పారమార్థికవిషయ సంస్థితి ఫలముమాత్రముగాక 'తపసా చీయతే బ్రహ్మ తతోన్నమభిజాయతే' (ముం 1. .. 8.) తపముచే జతుర్ముఖ బ్రహ్మము విస్తరించి, అన్నమును సృజించెను అని తెలిపి, అందుచే సర్వసాధనలకు మూలము తపస్సున కాధారమగు విషయ పరిత్యాగపూర్వక సన్న్యాసమే కర్తవ్యముగ నాదేశించుచున్నది ఆత్మను

ఛాతి అనునది బ్రహ్మచర్యాది నియమపాలనముతో గూడిన సన్న్యాసమున మాత్రమే అగునని ప్రశ్నోపనిషత్తున గల పిప్పలాద సత్యకామ సంవాదమున స్పష్టమగుచున్నది. అదేవిధముగ బూర్వము పండితులు 'యా హ్యేవ పుత్రైషణా సా విత్తైషణా యా విత్తైషణా సా లోకైషణా ఉభే హ్యేతే ఏషణే ఏవ భవతః' (3. 5. 1) ఏది పుత్రైషణయో అది ధనేషణయగుచున్నది. ఏది ధనేషణమో అదియే లోకేషణము అన్నియు నీషణములేగదా అని చింతించి, సర్వత్యాగమొనరించినట్లు బృహదారణ్యక శ్రుతియు దెలుపుచున్నది.

ఫలము

అందుచే నతి ప్రాచీన కాలమునుండి 'బ్రహ్మనంస్థోఽమృతత్వమేతి' (ఛాం- 2. 23. 1) బ్రహ్మ సంస్థితి బొందినవాడు అమృతత్వమును బొందుననియు, 'న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకేఽమృతత్వమానశుః' (కైవల్య. 1. 3) కర్మచేగాక, సంతానముచేగాక, ధనముచేతను గూడగాక గేవలము త్యాగముచేతనే అమృతత్వసిద్ధి అనియు, 'త్యాగ ఏవ హి సర్వేషాం మోక్షసాధనముత్తమం' మోక్ష సాధనములలో త్యాగమే సర్వోత్తమ మనియు శ్రుతులు బోధించుచున్నవి. మరియు 'అథ పరివ్రాడ్..... బ్రహ్మభూయాయ భవతి' (జాబాల. 6) అంత

సన్న్యాసి బ్రహ్మమును బొందును. 'సన్న్యాసాద్బ్రహ్మణః స్థానం' సన్న్యాసమువలన బ్రహ్మస్థానము గలుగును అని శ్రుతులు సర్వవిధముల సన్న్యాసమూలమున మాత్రమే బ్రహ్మానుభూతి యని యుద్ఘోషించుచుండ, సన్న్యాసముచే సర్వదోష పరిహారమగునని 'సన్న్యాసోఽథ ద్విజన్మనాం' అని యాజ్ఞవల్క్యాది వచింప కంఠగతమున ప్రాణములుండు అవసాన కాలమునైనను సన్న్యసించినచో నూరు యజ్ఞములు జేసినవానికంటె నుత్తమ ఫలితమును మానవుడు పొందునని, 'సన్న్యస్తం తు ద్విజం దృష్ట్వా స్థానాచ్చలతి భాస్కరః। ఏష..... పరం బ్రహ్మాధిగచ్ఛతి॥' సన్న్యసించిన ద్విజుని జూచి భాస్కరుడుగూడ చలించును. అట్టి ఆ సన్న్యాసి పరంబ్రహ్మమును బొందును అని విష్ణుపురాణ వచనము. 'సద్యః సన్న్యసనాదేవ నరకాత్తారయేత్పితౄన్' సన్న్యసించుట వలననే పితృదేవతలను నరకమునుండి వెంటనే తరింపజేయునని దక్ష స్మృతి సన్న్యాసమువలన పితృలోక తారణమును గూడ వచింప, నాలుగు వేదముల జదివిననను, శతక్రతుకర్తయై యున్నను, వారికంటె యతి నువ్వు గింజ, పర్వతప్రమాణముగ నధికుడని జాబాలము స్తుతించియున్నది. అతురతసన్న్యాసముచే నైవము 'పునర్జన్మ న విద్యతే' అని కపిలమహర్షి సూక్తి సన్న్యాసమున సర్వదోషవర్జితముగాగ, 'సూర్యాద్యోతయోర్యద్వన్మేరు సర్షపయోరివ। అంతరం హి మహద్దృష్టం తథా భిక్షు గృహస్థయోః॥' సూర్యునకు మెరుగుడు పుర్వునకును, మేరు పర్వతము ఆవగింజకునుగల తారతమ్యమువలె సన్న్యాస గృహస్థులకు వ్యత్యాసము గలదు అని అంగీరసమహర్షి వచనము. 'తస్య తేజోమయా లోకా భవంతి బ్రహ్మవేదినః' బ్రహ్మ విదుల తేజముచే లోకములన్నియు గాంతివంతములగును అని మనువాక్యము.

అటులే శంకరుడును, 'సంన్యసనా దేవ సిద్ధిం సమధి గచ్ఛతి' (న. వే. సి. పా. 148) సన్న్యాసముచేత మాత్రమే సిద్ధిని బొందును. 'విగత దోషైరేవ పండితై ర్వేదాంతార్థ తత్పరైః సంన్యాసిభిః అయమాత్మా ద్రష్టుః శక్యః.....' (మాం. భా 2. 35) దోషవర్జితులును, పండితులును, వేదాంతార్థతత్పరులును అయిన సన్న్యాసులచే నాత్మదర్శనము సాధ్యము. 'మోక్షైక సక్త్యా నిషయేషు రాగం నిర్మూల్య సంన్యస్య చ సర్వకర్మ' (వి. చూ. 184) మోక్షైకాసక్తితో విషయానురాగమును, సర్వ కర్మలను, సన్న్యసింపవలెను అను మొదలగు ననేక అమృత వచనముల నుతించి వివరించి శాసించియున్నాడు.

అందుచే షికాగోనగర సర్వమత సమ్మేళన మహా సభలో the most ancient order of monks in the world.[154] ప్రపంచములో నతి ప్రాచీన సన్న్యాస సంప్రదాయము హైందవ సంస్కృతిలో నాదియందే ఆవిర్భవించినదని వివేకానందునిచే వచింపబడి, ఆయన వాక్యములలో నిర్మాణాత్మక శక్తియై 'Thus the whole object ef their system is by constant struggle to become perfect, to become divine, to reach God and see God ..... భారతీయ వైదికమత విధాన మంతయు బరిపూర్ణత్వము నొందుటకును, దేవత్వము నార్జించుటకును, భగవంతుని బొందిదర్శించుటకునై యున్నది. గాని తద్విరుద్ధ ఆత్మహత్యాతుల్యముగాదని సువిస్పష్టముగా దెలియుచున్నది.

——

154. Swami Vivekanada : The Complete works, Vol 1. p 1.

సన్న్యాసకాలము

సన్న్యాసకాలమునగూర్చి అనేక అపోహాలు గలవు శాస్త్రము ఉత్తమ, మధ్యమ, మందాధికార విభేధమున, సందర్భము ననుసరించి వివిధరీతుల నుపదేశింమటచే నా వివిధశ్రుతులు వివిధముగ నన్వయింప బడుట బహుళ సంశయములకు గారణమగుచున్నది. కాని పై విధాన అధికారి నిర్ణయము గావించినచో సన్న్యాసకాలముగూడ నులభగతి నిర్ధారింపబడును. అంతియగాక నుపనిషత్తులగల యీ శ్రుతి విభిన్నత్వము నాధారముగ గొని స్మృతికర్తలు కర్మజ్ఞాన విభాగమున నొక్కొక్క దానికి ప్రాధాన్యత నొనంగుచు, బలువిధముల నన్వయించిరి. మరియు, నుత్తమాధికారులు అల్పసంఖ్యాకులుగనుండ, మధ్యమ, మందాధికారులధికముగ సామాన్యముగ నుండుటచేతను, శాస్త్రము ముఖ్యముగ దర్వాతివారికే విధినిషేధపూర్వక శాసనమూలమున ప్రయుక్తమగుటచే, వారికనుబంధించు వాక్యములు షడ్లింగము లోని అభ్యానమునకై చర్వితచర్వణముగ జెప్ప వలసిన అవసరముండుటచే, నా వాక్యములు మిక్కుటముగ శ్రుతిస్మృతుల గాననగును. సంఖ్యననుసరించి శ్రేష్ఠత్వ కర్తృత్వముల నిర్ణయించుట రాజకీయములలోనే అయుక్తమగుచుండ, నిక పారమార్థిక విషయముల నుచితమెన్నడును గానేరదు. అందుచే శ్రుతితాత్పర్యముల నన్వయించు నపుడు, వాక్య సంఖ్య ప్రధానముగాక, భావమే ముఖ్యమని విశ్వసించి, భావ పరిశోధనమునందే లక్ష్యముంచ వలయును

'ఋలు వేదార్థం యో విద్వాన్ సోపనయనాదూర్వం స తాని ప్రాగ్వా త్యజేత్' (రే. 1) ఎవడు వేదార్థ పరిజ్ఞానమును గలిగియుండునో వాడు ఉపనయన సంస్కారానంతరము కామక్రోధాదుల వర్జింపవలెను.

ఆ సంస్కారము లేకున్నను సన్న్యసింపవలెను అని అరుణేయ్యోపనిషత్తు ఉత్తమాధికారి నిర్ణయము గావించి, అట్టివాడు ప్రపంచమున ప్రవేశింపక పూర్వము సన్న్యసింప నాదేశించియున్నది. జాబాలోపనిషత్తు సన్న్యాస కాలమును జరిపించి. 'బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్, గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్' (4) బ్రహ్మచర్యమును క్రమముగా పూర్తిగావించి గార్హస్థ్యము నాశ్రయింపవలెను. అంత వాన ప్రస్థమును స్వీకరింపవలెను. అంతట సన్న్యసింపవలెను అను సాధారణప్రజ్ఞులకై ఆశ్రమ చతుష్టయ క్రమమును బోధించి, ఆట్లుకానిచో సమర్థత ననుసరించి 'బ్రహ్మచర్యా దేవ ప్రవ్రజేత్' (4) బ్రహ్మచర్యమునుండియే సన్న్యసింపవలెను. అట్టి శక్తి లేనిచో 'గృహాద్వా వనాద్వా' (4) గృహస్థాశ్రమ నిర్వహణా నంతరమో, వానప్రస్థానంతరము గాని సన్న్యసింపనగును అని యుప దేశించుచున్నది. అట్టి నియమమున్నను లేకున్నను 'పునరవ్రతీ వా ప్రతీ వా స్నాతకో వాఽస్నాతకో వోత్సన్నాగ్నిరవగ్నికో వా' (4) స్నాతకు డైనను కాకున్నను, అగ్నికార్యమును పూర్తి గావించిన వాడైనను, కాకున్నను అని సర్వనియమముల ద్రోసిపుచ్చి 'యదహరేవ విరజేత్త దహరేవ ప్రవ్రజేత్' (1) ఎప్పుడు విరాగము గలుగునో అప్పుడే సన్న్యా సింపనగునని జాబాలికోపనిషత్తు నొక్కి వక్కాణించియున్నది. అటులే స్మృతులుగూడ 'సన్న్యసేద్బ్రహ్మచర్యేణ సన్న్యసేద్వా గృహాదపి। వనాద్వా సన్న్యసేద్విద్వాన్ ఆతురో వ్యాధ దుఃఖితః॥' బ్రహ్మచర్యము నుండిగాని, గృహ వనములనుండి గాని విద్వాంసుడు సన్న్యసింపవలెను. ఆతురుడైనను, దుఃఖితుడైనను సన్న్యసింపనగుననియు, 'యదా మనసి సంజాతం వైతృష్ణ్యం సర్వ వస్తుషు। తదా సంన్యాసమిచ్ఛంతి పతితః

స్యాద్విపర్యయాత్॥' (నారద పరివ్రాజక. 3.12) సర్వవస్తువులపై నెప్పుడు మనసా వైరాగ్యముద్భవించునో అపుడు సన్న్యాసమును గోరును. కానిచో పతితుడగును అనియు ఆంగీరసుడు పూర్వ శ్రుతివాక్యమునే అనువదించెను. 'ప్రవ్రజేద్బ్రహ్మచర్యాత్తు యదిచ్ఛేత్పరమాం గతిం। జాత పుత్రో గృహస్థో వా విదితాత్మా జితేంద్రియః॥' పరమగతిని గోరువాడు బ్రహ్మచర్యమునుండియే పరివ్రాజకుడు కావలయును. విదితాత్ముడై జితేంయుడైనవాడు పుత్రవంతుడైన గృహస్థుడైనను సన్న్యసింపవలెను అని యమస్మృతియు నటులే యుపదేశించుచున్నది. అనగ 'అధ్యయన నియోగ నివృత్త్యుత్తరకాలం యస్య పురుషస్య యస్యామవస్థాయాం వైరాగ్యం జాయతే తస్య తత ఏవ సన్న్యస్యేధి కార ఇతి' బ్రహ్మచర్యాశ్రమానంతరము ఏ పురుషునకు వైరాగ్యముత్పన్నమగునో అతనికి సన్న్యసించుట కధికారము అనియు, 'బ్రహ్మచర్యాద్గృహాద్వాపి వనాద్వా సన్న్యసేత్ బుధః' అని కాత్యాయనుడు. 'బ్రహ్మచారీ గృహస్థో వా వానప్రస్థోథ వా పునః। విరక్తః సర్వకామేభ్యః పారివ్రాజ్యం సమాశ్రయేత్॥' బ్రహ్మచారిగాని, గృహస్థుడుగాని, వానప్రస్థుడుగాని, సర్వకామములందు విరక్తుడైనవాడు సన్న్యాసమును స్వీకరింపవలెను అని వ్యాసుడు నొక్కి వక్కాణించియున్నాడు. 'యదా మనసి వైరాగ్యం జాయతే సర్వవస్తుషు। తదైవ సన్న్యసేద్విద్వాన్ అన్యథా పతితో భవేత్॥' ఎప్పుడు వైరాగ్యము సర్వవస్తువులందును గలుగునో అపుడే సన్న్యసింపవలయును. లేకున్న పతితత్వము గలుగునని సౌరపురాణము హెచ్చరించుచున్నది. అనగా జిజ్ఞాసువు ఏ ఆశ్రమమునందున్నను, ముఖ్యముగ మనసా వైరాగ్యము జనింపగ సన్న్యసించుటకధికారి అని నిర్ణయము. అందుచేత 'అంధః పంగుర్దరిద్రో వా విరక్తః సంన్యసేద్ద్విజః। సర్వేషా

మేవ వై రాగ్యం సన్యాసే తు విధీయతే॥' అంధుడు, అంగవిహీనుడు, దరిద్రుడైనను ద్విజుడైనవాడు విరక్తియున్నచో సన్న్యసింపవచ్చును. కాని అందరికి వైరాగ్యము సన్న్యాసమున విధింపబడియున్నది అని అంగీరసుడు గట్టిగా వచించియున్నాడు.

అందుచే సన్న్యాస స్వీకారమునకు వైరాగ్యమే ప్రధానముగాని కాలనియమము గాని, ఆశ్రమనియమముగాని, శాస్త్రముచే జేయబడలేదని గ్రాహ్యము. అట్లుగాక ఆట్టి వచనములెందైన గోచరించుచో నవి మందాధికారులకుగా వచింపబడినవనియు దాత్పర్యము.

అధికారము

అట్లుగుచో సన్న్యాసము సర్వవర్ణములకు నియోగింపబడియున్నదా అను సంశయము గోచరము. ఆశ్రమములనుండి సన్న్యసించు నధికారమును పూర్వము జర్చించు శ్రుతివాక్యముల జూచియున్నాము. వర్ణముల నుండి ఎట్లుచితము అను విషయము గూడ విచారణీయమే. పూర్వ గ్రంథమున ఆశ్రమ వ్యవస్థయే సూచింపబడుచు, వాని బరిత్యజించుటకు వైరాగ్యమే ముఖ్యాధికారముగ దెలుపబడియున్నది. కాని వర్ణమున దేహవైకల్యము, వృత్తుల ననుసరించియు, గొందరు నిషేధింపబడియున్నారు. 'అరూధపతితోపత్యం కునఖీ శ్యావదంతకః। క్షయక్షీణోంగ విక్లవో న తు సంన్యాసమర్హతి॥' (కర)పతితుడు, శిశువు, నల్లనిదంతములు

వాడు, క్షయగలవాడు, అంగవికలుడు, సన్న్యాసమునకర్హులుగారు. అటులే మహాపాతకముల నాచరించినవారుగూడ సన్న్యాసమునకనర్హులని ఆ యుపనిషత్తే తెలుపుచున్నది. 'అథ షండః పతితోంగవికల స్త్రైణో బధిరోర్భకో మూకః పాషండశ్చిక్రీ లింగీ వైఖాసస హరద్విజా । కృత కాధ్యాపక శ్శిపివిష్టోఽనగ్నికోఽవైరాగ్యవం తో ప్యేతే న సన్న్యాసార్హాస్స న్న్యస్త్యా యద్యపి మహావాక్యోప దేశో నాధికారిణః' (3.1) షండుడు, భ్రష్టుడు, అంగవిహీనుడు, స్త్రీలక్షణములుకలవాడు, బధిరుడు, బలహీనుడు, మూగవాడు, పాషండుడు, వంచకుడు, సన్న్యాసవేషధారి. విష్ణ్వర్చకుడు, శైవార్చకుడు, కూలివాడు, ఉపాధ్యాయుడు, బట్టతలవాడు. కుష్టురోగి. అగ్నిహోత్రరహితుడు, విరక్తి లేనివాడు సన్న్యాసార్హులుకారు. మహావాక్యోపదేశమునకు అనర్హులు అని నారద పరివ్రాజకోపనిషత్తు వివరించి, ఏర్చి తెలిపియున్నది. అటులే యమనియమాదులు, శౌచాచులు, శమదమాదులు లేనివాడును అధికారికాడని 'సత్యశౌచ పరిబ్రష్టం సన్న్యాసం నైవకారయేత్' (సన్న్యాస. 2.5) అనురీతి నుపనిషత్తులు బహురీతుల నుద్ఘోషించుచున్నవి.

సన్న్యాసము నుద్బోధించు మంత్రములలో ద్విజ, బ్రాహ్మణ, ఉపనయన అధ్యయన మొదలుగాగల పదములుండుటచే బ్రాహ్మణులకే సన్న్యాసాధికారమని గొందరును, ద్విజ ఉపనయనాది శబ్దములు అగ్రవర్ణములగు బ్రహ్మ, క్షత్ర వైశ్యుల కన్వయించుటచే; వారే అధికారులు గాని యితరులుగారని గొందరును దలంచెదరు కాని ఉపనిషత్తుల బ్రస్ఫుట క్రియ నిది వ్యక్తముగ లేదననగును. 'స్నాతకో వాఽస్నాతకో వా' అనియు అగ్ని హోత్రియు, కాకున్నను అను శబ్దప్రయోగముచే నుపనయనాది సంస్కారములు లేనివారైనను, అవసర వైరాగ్యముండినచో

సన్న్యాసార్హులే యేని శాస్త్రము విశదపరచియున్నది. అందుచే అగ్నికార్యాది కర్మాధికారులేదీనికధికారులనిదెల్పుటకవకాశములేదని దోచును. అందుచేతనే నాల్గవవర్ణజులై న సన్న్యానులుగూడ, అందును ప్రఖ్యాతులై నవారు ప్రాచీన కాలమునుండి అచట నచట గోచరించుచున్నారు. According to the akhadas, Sudras might have been ordained since even traditional history of thebefore Sankaracharya's time.[155] అఖాడ అనుపీఠముల సాంప్రదాయికచారిత్రమునసరించిచూడగ, శంకరాచార్యుని కాలమునకుబూర్వమేశూద్రులకు సన్న్యాస మొసంగబడుచున్నదని తెల్పును, The reformist tendency in the ordination of the females and Sudras in the order of Saiva asceticim is thus ancie.t.[155] స్త్రీ, శూద్రులకు సన్న్యాసమొసంగు సంస్కరణ విధానము ప్రాచీనమే యని జి. యస్. ఘుర్యే తెలియజేయుచున్నాడు. కాలాంతరమున రామానందాది సన్యాసులు, బహుళముగ శూద్రులకు సన్యాసాశ్రమము నొసంగుచుండిరి.

స్త్రీ-సన్న్యాసాధికారము

శూద్రులకు ఉపనయనాది సంస్కారములేదు అనుట యొక కారణముగ దోచినను స్త్రీలనుగూడ గొందరు ఆశ్రమ స్వీకారమునకు నిషేధించెదరు. స్త్రీలకు ఉపనయనాది సంస్కారము పూర్వముండుటచేతనే

155. Prof G.S. Ghury : Indian Sadhus, p 160.

గురుకులవాసము గావించి, వేదాధ్యయన నిష్ణాతులై, పండిత సభల సం వాదముల నెరపియుండిరి. 'పురా కల్పే కుమారీణాం మౌంజీ బంధన మిష్యతే । అధ్యాపనం చ వేదానాంసావిత్రీవచనం తథా॥' (యమస్మృతి) పూర్వము బాలికలు ఉపనయనము నొంది, వేదములను బోధించుయం దును, సావిత్రీమంత్రమును జపించుటయందును అధికారిణులైయుండిరి అని యమస్మృతియు, 'యత్తు హారీ . నోక్తం ద్వివిధాః స్త్రియో బ్రహ్మ వాదిన్యః సద్యోవధ్యశ్చ తత్ర బ్రహ్మ వాదినీనాం ఉపనయనమగ్నీంధనం వేదాధ్యయనం స్వగృహే చ భిక్షాచర్యేతి' బ్రహ్మవాదినులని. సద్యోవధు వులని స్త్రీలు ద్వివిధముగ హారీతుని వాక్యము. అందు బ్రహ్మవాదినులు ఉపనయనము, అగ్నికార్యము, వేదాధ్యయనము, స్వగృహమున భిక్షా చర్యము గలిగియుండిరని హారీత ధర్మసూత్రములు తెలుపుచున్నవి అందు చేతనే ఆర్. ఆర్. దివాకర్ It is now usually admitted that the Upanayana ceremony is Vedic and was common to boys and girls [156] ఉపనయనము వైదికమై, బాల, బాలికలకు సామాన్య ముగ నుండెడిదని ప్రస్తుతమంగీకారమే అని తెలిపియున్నాడు. ఆటులే Indeed it was enjoined that a girl should receive Upanayana before she studied the scriptures [157] శాస్త్రాధ్యయనపూర్వము బాలికలుగూడ ఉపనయనము నొందియుండవలె నను నియమము గలదని పి.సి. బిశ్వాస్‌గూడ వచించియున్నాడు అందుచేత 'బ్రహ్మచర్యేణ కన్యా యువానం విందతే పతిం' (11.5.18) బ్రహ్మచర్యాశ్రమముచే గన్య

156. Dr. R.R. Diwakar : Prabudha Bharata, 1954, p 169.
157. C.G. Biswas : Prabuddha Bharata, 1954, p 180.

యువకుడైన భర్తను బొందుచున్నదను అథర్వణ వేదవాక్యముగూడ కన్యలకు బ్రహ్మచర్యాశ్రమమును దెలుపుచు, 'బృహద్దేవత' ననుసరించి నైష్ఠికులై తురీయాశ్రమమును స్వీకరించుచో బ్రహ్మవాదినులనియు, లేక గార్హస్థమును స్వీకరించుచో సద్యోవధువులనియు నాబడుచునుండిరి 158 ఆ విధముగ వేదముల స్త్రీలకు ఉపనయనము వేదాధ్యయన యుక్త బ్రహ్మచర్యాశ్రమము, అంతట వారి యిష్టానుసారముగ బ్రహ్మవాదినీ స్థితి యగు సన్న్యాసములు గలవని యిందలి తాత్పర్యము.

మహాభారతమున 'భిక్షుకీత్యనేన స్త్రీణామపి ప్రాగ్వివాహాద్వా వైధ వ్యాహూర్త్వా సన్న్యాసేఽధికారో స్తీతి దర్శితం। తేన భిక్షాచర్యం మోక్ష శాస్త్ర శ్రవణమేకాంతే ఆత్మధ్యానం చ తాభిరపి కర్తవ్యం త్రిదండాదికం చ ధార్యం' (శాంతి పర్వము) వివాహపూర్వముగాని వైధవ్యప్రాప్త్యనంతరము గాని స్త్రీకి సన్న్యాసాధికారము చూడబడుచున్నది. దానిచే భిక్షా చర్యము, వేదాంతశ్రవణము, ఏకాంతవాసమున ఆత్మధ్యానములుగూడ వారికి కర్తవ్యములుగా గలవు. త్రిదండ ధారణమున సన్న్యసించుటయు గలదు అనియు దెల్పుచు, నందు బ్రఖ్యాతమైన భిక్షుణి సులభనుగూర్చి గూడ వచించియున్నది. 'సులభా నామ భిక్షుకీ' సులభ యను సన్న్యాసిని అనివచించుచు, 'అటంత్యా' పారివ్రాజకత్వమును సూచించుచు. 'తత్ర తత్ర శ్రుతో మోక్షో కథ్యమానస్త్రిదండిభిః' అనుచు ఆమెకు త్రిదండధారణము గూడ గలదని విశదపరచియున్నది. ఈ విషయమును బ్రస్తావించి, ఆమెను జూచి జనకుడు బ్రాహ్మణ బ్రహ్మవాదిని అని తలంచి, సన్మానించి, గౌరవించి, తర్వాత ఆమె క్షత్రియ స్త్రీ అని ఆమెవలన గ్రహిం

158. Dr. R.R. Diwakar : Prabuddha Bharata, 1954, p 170.

చును. అందుచే నా కాలమున బ్రాహ్మణ, క్షత్రియ వర్ణములకు జెందిన బ్రహ్మవాదినులు గలరని స్పష్టము. అటులే As late as the days of the Mahabharata, an ashrama near Kuruskhetra is maintained where a Brahmin maiden was crowned with ascetic success and, ultlmately acquiring yogic powers, she became a TapasSiddha.[158] మహాభారతకాలమున గూడ కురుక్షేత్ర సమీపమున నొక ఆశ్రమములో, నొక బ్రాహ్మణ కన్య యోగశక్తులనార్జించి తపస్సిద్ధిచెందినట్లును గలదు.

ఆ విధముగ వేదమున, వేదేతర గ్రంథములగల బ్రహ్మచారిణీ, బ్రహ్మవాదిని, తాపసి, సిద్ధా, అను అనేక పదములు clearly show that women were admitted equally with man to th path of spiritual Sadhana and Vedic Studies.[158] పురుషులతోబాటు స్త్రీలుగూడ సరిసమానముగ ఆధ్యాత్మికసాధన, వేదాధ్యయమునకు గైకొన బడుచుండినటుల విస్పష్టపరచునని దివాకర్ తీర్మానము. The int.llectual eminence of women was proved by her capacity for debates and discussions in the royal courts and in Samitis and Sabhas.[159] రాజాస్థానములందును, సమితులు, పండితుల సభలందును ప్రసంగించుట చర్చించుటను ఆమెయొక్క శక్తిసామర్థ్యములే స్త్రీల మేధాన్నత్యమును నిరూపించియున్నవి. అటులే

158. Dr R.R. Diwakar : Prabuddha Bharta, 1954, p 170.
159. Dr. Kalidas Nag: Prabuddha, Bharata, 1954, p 184.

A homoge to her spiritual achievement was paid by the compilers of the Vedas who carefully conserved so many Vedic hymns composed by women sages, known as Brahmavandinis, so welknown in the later Vedic litarature of the Aranyakas and the Uqanishads.[159] అరణ్యక, ఉపనిష ద్రూప వైదిక వాఙ్మయమున బ్రహ్మవాదినులని ప్రఖ్యాతి నొందియున్న స్త్రీ ఋషులచే నిర్మింపబడియున్న అనేక వైదిక మంత్రములు వేద సంకలన కర్తలచే బదిలపరుపబడుట గూడ స్త్రీ యొక్క ఆధ్యాత్మికౌన్నత్యమున కొక విన్రమ గౌరవమే యగుచున్నదనియును కాళిదాసు వక్కాణించెను. వేదోపనిషత్తుల స్త్రీలు పురుషులతోసహ సమాన ప్రతివత్తిగల్గి సభలలోగూడ సమాన గౌరవమర్యాదల బొందుచుండిరనియు, నంతియగాక, వారికి వేదమొసంగిన గౌరవము ఆ నారీమణులు వెలువరించిన వైదిక మంత్రముల గ్రహించుటయందే వ్యక్తమనియు కాళిదాస్ నాగ్ పండితుని తాత్పర్యము. అందుచే స్త్రీకి వేదాధ్యయనాదికమునకు నర్హతలేదనుట చరిత్రను విమర్శించుటయే యగునని బోసు మహాశయుని తాత్పర్యము.[160]

ఆనాటి బ్రాహ్మవాదినులు గడించిన విద్యా వైదుష్యము, వాద ప్రతివాదపటిమ, రచనా కౌశల్యములు విస్మయానందముల గలుగజేయును. అందు ముఖ్యముగ 'గోధా ఘోషా విశ్వ వారాపాలోపనిషత్ । బ్రహ్మ జాయా జుహూర్నామా గన్ధస్య స్వసాదితిః ॥ ఇంద్రాణి చేంద్రమాతా

159. Dr. Kalidas Nag : Prabudha, Bharata, 1954, p 184.
160. A. C. Bose : Prabudha, Bharata, 1954, p 161.

చ సరమారోమశోర్వశీ లోపాముద్రా చ నద్యశ్చ యామీ నారీ చ శాశ్వతీ॥ శ్రీర్లాక్షా సర్వరాజ్ఞీ వాక్ శ్రద్ధా మేధా చ దక్షిణా । రాత్రిః సూర్యా చ సావిత్రీ బ్రహ్మవాదిన్య ఈరితాః' (బృహద్దేవత. 1.82.87) గోధా, ఘోషా విశ్వవారా, అపాల, ఉపనిషత్, బ్రహ్మపత్నీ, అగస్త్యసోదరి, జుహూ, ఇంద్రాణీ, ఇంద్రమాతా, సరమా, రోమశ, ఊర్వశీ, లోపాముద్ర, నదీ యామి, నారీ శాశ్వతీ, లాక్షా, సర్వరాజ్ఞీ, వాక్ శ్రద్ధా, మేధా, దక్షిణా, రాత్రిః, సూర్యా, సావిత్రి మొదలైన వారందరు బ్రహ్మవాదిను లని అనబడుదురు. అందు గోధా తపస్వినియై ఋగ్వేదమున మంత్ర ములకు (ఋ. 10. 134.7) కర్త్రిగా స్తుతింపబడియున్నది. క్షత్రియ కుమారి అయిన ఘోషా, బ్రహ్మచర్యమున కాలము గడుపుచు, తనకుగల కుష్ఠురోగ నివారణము కొన్ని మంత్రములచే గావించుకొన నా మంత్ర ములు ఋక్కులైయున్నవి. ఋ. 10.39.40,1.117.7) అత్రివంశము నకు జెందిన విశ్వవారయు, యజ్ఞముల జేయుచు, జేయించుచు ఆరు ఋక్కులకు కర్త్రిగా ప్రఖ్యాతము (ఋ. 5. 28. 3). ఈమె చాల అసాధారణ ప్రజ్ఞ గలదనియు తెనియుచున్నది. అత్రిమహర్షి కుమార్తె అయిన అపాల అను బ్రహ్మవాదిని, వివాహితయయ్యును బొల్లి యుండుటచే భర్త త్యజింప నా యవకాశమును గైకొని, జనకుని ఆశ్ర యించి, తపోనిమగ్నయయి, ఇంద్రుని స్తుతించి, ఆ వ్యాధినివారణము నొందుటచే నా మంత్రములు వేదమునెక్కెను (ఋ. 5.28.3.8.80.7) ఆమె యజ్ఞనిర్వహణమున బ్రముఖపాత్ర నిర్వహించెడిది. సోమయజ్ఞము నాచరించి స్త్రీల యజ్ఞాధికారమును ఆమె స్థాపించెను. అగస్త్యుని సోదరి జుహూ అను బ్రహ్మవాదిని భర్తఅయిన బృహస్పతిచే త్యజింపబడి, తన తపోబలమున మరల భర్తను జేరెను. ఆమెయు సదా ఆ జీవితమునే

సాగించి బ్రహ్మవాదినిగా బరిగణింపబడెను. ఆమె ప్రౌఢ నములు ముక్కుఁలై విరాజిల్లెను. (ఋ. 10. 11.6) ఇంద్రుని తల్లి అయిన అదితీయు, ఇంద్రుని భార్యయు బ్రహ్మవాదినులుగ (ఋ. 10. 49. 153, 10. 145. 2) దెలువుచున్నవి. రోమశగూడ (ఋ. 1. 126. 7) ముక్కునకు కర్త్రిగా ప్రతీతి. ల పాముద్రయొక్క స్తుతులు ఋగ్వేదమున బ్రఖ్యాతములు. అంగిరమహర్షి కుమార్తె శాశ్వతియు బ్రఖ్యాత మంత్రకర్త్రి (ఋ. 8. 1. 34). సర్వరాజ్ఞి అగ్నిసూక్తమును రచించెను.(ఋ.10 189) ఆమె యజ్ఞయాగాదుల కధ్యక్షత వహించెడిది. అంభ్రిణమహర్షి కుమార్తె వాక్ మిగుల ప్రసిద్ధ బ్రహ్మవాదిని. ఆమె ఋగ్వేదమున జీవ బ్రహ్మైక్య వాదమునకు బునాదిగ మంత్రముల నిర్మించెను. ఆమె సూక్తులలో దేవీసూక్తము ప్రధానము. (10. 125. 1, 4) ఆమె కేవలము సరస్వతీ స్వరూపమగుటచే వాగ్దేవి అని అన్వర్థనామమున బ్రఖ్యాతము. (ఋ. 10. 161. 1) మంత్రమును శ్రద్ధాళువై విరచించుటచే నొక బ్రహ్మవాదిని శ్రద్ధా ఆని పేరొందెను. ఈమె సుప్రసిద్ధ సన్న్యాసిని. యజ్ఞముల నాచరించి యితరులు జేయుటకు దోడ్పడుచునుండెడిది. రాత్రి సూక్తమును రచించిన బ్రహ్మవాదిని రాత్రి యనియు నాబడెను. సూర్య అనునామె (ఋ. 10. 85) ముక్కునకు కర్త్రి. సుకన్య వృద్ధుని వివాహమాడి, బ్రహ్మవాదినియై విరాజిల్లినది. శచీపౌలోమియు (ఋ. 10.159) ప్రఖ్యాత బ్రహ్మవాదిని. అటులే బృహదారణ్యకమున బ్రశస్తులైన మైత్రేయి, కాత్యాయనులు, గార్గియు విదితమే. యాజ్ఞవల్క్యుని ఆశ్రమ వాసినులుగ జేరిన కాత్యాయనీ మైత్రేయులు యాజ్ఞవల్క్యుని భార్యలుగా గాక, ఆతని ఆశ్రమ నిర్వహణ కార్యకర్తలై కాత్యాయని ఆశ్రమ వ్యవహర్తగను,

మైత్రేయి శిష్యుల విద్యావిషయ నిర్వాహకురాలుగ నుండి యాజ్ఞవల్క్యుని కార్యభారమును తగ్గించు శిష్యశ్రేష్ఠులని వ్యక్తము. గార్గి బ్రహ్మవాదినియై పండిత సదస్సులో నెట్టి కీర్తినార్జించినదియు నెల్లరెరిగినదియే. ఆమె బ్రహ్మచారిణియుగూడ. అట్లే వడవాప్రాతిధేయము బ్రహ్మవాదిని. స్వయంప్రభ నా బడు శాండిల్యుని పుత్రియు సన్న్యాసినియై గొప్ప తపస్వినీయై చెలరారియున్నది. దేవశమహర్షి పుత్రిక సువర్చల శ్వేతకేతుని బరిణయ మాడియు బ్రహ్మవాదినిగ బ్రఖ్యాతి నొందెను.

ఈ విధముగ శంకరపూర్వము శాస్త్రముల ననేక బ్రహ్మవాదినులు స్పష్టముగ గోచరము. అచ్చటచ్చట వారి భర్తల నామములు వచింపబడినను, ఆ యా భర్తలు సన్న్యసించుటచే గాని, మరణించుటచే గాని, యీ నారీలోకమునకు సన్న్యాసమునకు మహదవకాశమేర్పడి, భర్తలకుమించిన పేరును సంపాదించి, వేదభాగకర్తలుగ రూపొంది, వీరిద్వార భర్తల నామములు ప్రపంచమున దెలియబడునట్లు పరిణమించియున్నారు. అందు వీరి, గృహస్థులుగగాని, వానప్రస్థులుగగాని పరిగణింప వలనువడదు.

అందుచే స్త్రీలకు బురుషులతో సర్వాధికారములు గలవని శాస్త్రాచారముల ననుసరించి తెలియుచున్నది. పతంజలి (2. 1. 70) శ్రమణా, పరివ్రాజితా, తాపసి, కుమారాశ్రమణా అను పదములు స్త్రీ సన్న్యాసుల కుపయోగించుట గమనార్హము. శంకరానంతరముగూడ స్త్రీలు యథాపూర్వముగ విద్యాధ్యయన తపోగరిమల నార్జించి, సన్న్యసించి, భారతీయ విజ్ఞానగగనమున జ్వాజ్వల్యమాన తారలవోలె బ్రకాశించుచునే యున్నారు. అట్టివారి విషయము ముందు చూచెదము. అందుచే జ్ఞానస్వరూపమైన వేద శాస్త్రములు 'అభేదదర్శనం జ్ఞానం' (మైత్రేయుపనిషత్. 2. 2) అనురీతి

పాక్షిక దృష్టి నవలంబింపక, 'వర్ణాశ్రమాచారయుతా విమూఢాః కర్మానుసారేణ ఫలం లభంతే। వర్ణాధి ధర్మం హి పరిత్యజంతః స్వానందతృప్తాః పురుషా భవంతి॥' (మైత్రేయ 1. 13) వర్ణాశ్రమాచారయుతులైన మూఢులు కర్మానుసార ఫలితమును బొందుదురు. వర్ణాదుల త్యజించినవారు తృప్తులై బ్రహ్మమును బొందుచున్నారు అనురీతి దమ జ్ఞానా స్వానము నకు నెల్లర నాహ్వానించియున్నవనియే దీని తాత్పర్యము.

విభాగములు-నియమములు

పై విషయముల ననుసరించియే సన్న్యాసియొక్క నియమాచారములును గలుగును. ఇందుకు అధికారవివాదమునవలె శ్రుతివాక్యములకును, స్మృతిపురాణాది వాక్యములకును దారతమ్యము గోచరము, 'శ్రుతి స్మృతి విరోధేతు శ్రుతిరేవ గరీయసీ' (జాబాల)అనురీతి శ్రుతియే ప్రమాణముగాని తద్విరుద్ధ స్మృతులు ఆచరణయోగ్యములుగానేరవు. సన్న్యాసనియమములు సన్న్యాసియొక్క వైరాగ్యతీవ్రతననుసరించి అనగ ఆత్మానుభూతిననుసరించి నియమితములు. అందుచేనొకనికి నియమమైయున్నది, మరియొకస్థానమున నున్నవానికి ననావశ్యకమై యొప్పారును. పూర్వము సన్న్యాసకాల మీమాంసలో నుత్తమునకు నాశ్రమ సోపానముల నన్నింటి నధిరోహించి తరింప నవసరమెట్లు లేదో అటులే సన్న్యాస నియమ పాలనము గూడ నుండునని శ్రుతి తాత్పర్యము. అందుచే బ్రతినన్న్యాసియు ముందు బేరొక్కనబడు కుటీచకాది క్రమమున నవధూతస్థితి కెగబ్రాక నవసరము లేదు. దాని నిర్ణయించుటకై నను బరులకు సాధ్యపడనిఅగోచర సంస్థితియది.

అందుచే సాధకుడు సన్న్యాసకాలముననే తదనుగుణ సన్న్యాసస్వీకరణము గావించి, పర నియమముల బాలింప బాధపడక, స్వస్థితికనుగుణ నియమపాలనము గావించుటయే ముఖ్య ధర్మముగనున్నచో నచిరకాలమున ఉన్నతస్థానమును అతడుబొంద శక్తుడగును. అట్లుగాక లోకేషణాబద్ధుడై, స్వస్థానమును దప్పి, పరభయమున వ్యపహరించుచో అభివృద్ధి లేకుండుట యటులుండ పతనమునకుబాలుబడును. మరియు, తా సన్న్యసించు కాలముననే స్థితినుండి గ్రహించినది సక్రమాత్మ పరీక్షతో దెలిసికొని, తన స్థితికి బైనగల నితర సన్న్యాస సంస్థితుల లక్షణముల తానెరింగి, దినదినము నెంతవరకు బై లక్షణముల దా బొందుచున్నదియు నవగాహనము గావించుకొనుచు, నిత్య ఆధ్యాత్మికతృష్ణాయుక్తుడై యున్నచో నెట్టి ప్రమాదములు లేక సున్నిత మార్గగాముడగును. కావున సన్న్యాసము నర్థించువాడు పూర్వాపరముల నిట్లు గ్రహింపవలయునని హెచ్చరిక. అందుచే సన్న్యాస సోపానమును శాస్త్రానుసారము చూచెదముగాక.

సన్న్యాసోపనిషత్తులు ముఖ్యముగా 17 గలవు. అని ఏక కంఠముగ సన్న్యాస వివరములనన్నింటి నొసంగును అవి సన్న్యాసమును 'కుటీచకో బహూదకో హంసః పరమహంస ఇత్యేతే పరివ్రాజకాశ్చతుర్విధా భవంతి' (శాట్యాయనీ.11) అని నాల్గు విధములుగా విభజించినవి. చతుర్థమైన పరమహంస స్థితిని నింక విభజ్య మొనరించి, షడ్విధముగ నారద పరివ్రాజకాది యుపనిషత్తులు గావించి, 'సన్న్యాసః షడ్విధో భవతి కుటీచక బహూదకో హంస పరమహంసః తురీయాతీతో ఽవధూతశ్చేతి' (5) అని నిర్ణయించినవి. అందు కుటీచకుడు శిఖా యజ్ఞోపవీత దండ కమండలు ధరుడై కౌపీన కంథాదుల గలిగి, మాతృపితృ

గుర్వారాధనపరుడై, ఒక్కచోటనే భుజించుచు, త్రిపుండ్రధారియై యుండును. బహూదకుడు కుటీచకునివలె పూర్వ లక్షణముల గలిగి, ఏకాన్నభోక్తగాక మాధుకరభోక్తయయి యుండును. దేశముల పర్యటించుచు, గురుసేవ జేయుచు నుండును. హంస నామక సన్న్యాసి జటధారియై, త్రిపుండధారియై, మాధుకరాశనశీలుడై, కౌపీనధారియై గ్రామమున నొక దినము, నగరమున నైదు దినములు, క్షేత్రమున సప్తదినముల మాత్రము వసించుచు దేశాటనపరుడై యుండును పరమహంస సన్న్యాసి శిఖాయజ్ఞోపవీతాది రహితుడై, అయిదు గృహముల మధూకర గ్రహణము గలిగి, కరపాత్రియై, ఒక కౌపీనము, శాటితో సర్వత్యాగియై యుండును. ఇతనికి వైణవ దండముండును. వృక్షమూల శూన్యాగార, స్మశానవాసియై దిగంబరుడుగ గూడనై, ధర్మాధర్మాదిక కాంక్షలేక ద్వైతవర్జితుడై యుండును. ఇతడు 'సర్వవర్ణేషు భిక్షాచరణం కృత్వా' (భిక్షక) చాతుర్వర్ణములనుండి భిక్షాస్వీకరణముల గావించుచు, ఆత్మనిష్ఠాపరుడై యుండును. తురీయాతీతుడు హస్తాపేక్షలేక నోటితోనే భుజించును. దిగంబరియై చరించుచుండును. ఆవధూత నాలుగు ఆరవ సిద్ధుడు పూర్వ నియమము లన్నియులేక, అజగరునివలె సర్వవర్ణముల నుండి ఆహారమును గైకొనుచు సర్వాతీతుడై విరాజిల్లును.

ఇందు 'పరమహంసాది త్రయాణాం న కటి సూత్రం. కౌపీనం న వస్త్రం న కమండలుర్న దండః సార్వవర్ణిక భైక్షాటనపరిత్వం జాత రూపధరత్వం విధిః' (నారదపరివ్రాజక.ఓ) పరమహంస, తురీయాతీత అవధూతలు మొలత్రాడు, కౌపీనము, వస్త్రము, కమండలము, దండములు లేక సర్వవర్ణములనుండి భిక్షగైకొనుచు, దిగంబరత్వమునగూడ నుందురు.

వారికి ధ్యానించుటకును, వచించుటకు, శ్రవణము చేయుటకును ఏకీయు నుండదు. దేవపూజ. తీర్థయాత్ర ఉత్సవాదులకు దూరులు. వీరికి సర్వ ద్వందములు అభావములు. 'సర్వ విద్యా పాండిత్యప్రపంచం భస్మీకృత్య.... స్వపూర్వావన్నాశ్రమాచారవిద్యాధర్మప్రాభవమనుస్మరన్ త్యక్త వర్ణాశ్రమా చా రః.... సర్వదానున్మత్తో బాలోన్మత్త పిచాచవత్ ఏ కా కీ సంచరన్' (తురియాతీతావధూతోపనిషత్తు) సర్వవిద్యా పాండిత్యముల వి డి చి, స్వపూర్వ వర్ణాశ్రమాచారముల వర్జించి, బాలోన్మత్త పిచాచమువలె ఏకాకిగా సంచరించుదురు. 'స్వరూపానుసంధానవ్యతిరిక్త సర్వేతర శాస్త్ర' ముల వర్జించి, 'మంత్ర తంత్ర వ్యాపార'ములు లేక 'న ప్రణామ కీర్తన వరః నమస్కరించుట, సంకీర్తనము - గావించుటలులేక నుందురు. 'కర్మాచార విద్యాదూరః । న పరివ్రాజ్జామసంకీర్తనవరః' (సన్న్యాస. ఓ.69) కర్మాచార, విద్యాదుల వీడును. నామసంకీర న పరివ్రాజకునికి గూడదు. ఇట్లు ఆ యా స్థితులనున్న సన్న్యాసులగూర్చి ఉపనిషత్తులు వివరించియున్నవి. ఆ ఉపనిషద్వాక్యములు, ఆ సన్న్యాసుల నా నియమ బద్ధుల గావించుటకై ఏర్పడక వారి స్థితులమాత్రమే తెలియజేయుచు, వానికై కృషి సల్పు జిజ్ఞాసువులకుద్బోధ కారణముగమాత్రము ప్రవర్తించు నని గ్రాహ్యము.

మరల 'వైరాగ్యసన్న్యాసీ జ్ఞాన సన్న్యాసీ జ్ఞాన వైరాగ్య సన్న్యాసీ కర్మ సన్న్యాసీతి చాతుర్విధ్యముపాగతః (సన్న్యాస. 2.1[9]) అనురీతి సన్న్యాసులు నాలుగువిధములు. పూర్వ పుణ్య పరిపాకమున వైరాగ్యముదయించి సన్న్యసించువాడువైరాగ్యసన్న్యాసి. శాస్త్రాధ్యయనముచే పుణ్యపాపలోకానుభవము లనేరింగి, దేహశాస్త్ర లోకవాసనల ద్యజించి, సాధనచతుష్టయ సంపన్నుడై

సన్న్యసించినవాడు జ్ఞానసన్న్యాసి. క్రమముగ నన్నింటిని ఆత్మసించి, అనుభవించి, జ్ఞానవైరాగ్యములుగలిగి సన్న్యసించువాడు జ్ఞానవైరాగ్య సన్న్యాసి. క్రమముగ బ్రహ్మచర్యాది ఆశ్రమముల దాటి, వానప్రస్థము నుండి సన్న్యసించువాడు కర్మ సన్న్యాసి. ఇతనికి వైరాగ్యము న్యూనము.

అటులే, విద్వత్, వివిదిష, మర్కట, ఆతురములనియు సన్న్యాసము విభజ్యము. జన్మాంతరకృత పుణ్యకర్మచే జ్ఞాన, వైరాగ్యోదయము గలిగి, బ్రహ్మచర్యమునుండియే సంసారమును వర్జించి, పూర్ణహృదయుడై దిరుగుచుండును. వివిదిషసన్న్యాసి వైరాగ్యాదిక లోపముచే గురువునాశ్రయించి, సన్న్యసించి, దండ కమండలాదుల గ్రహించి, సాధనల మునుంగుచు నుండును. మర్కటసన్న్యాసి యాతిబాధలచే సన్న్యసించి కాలక్షేపము గావించుచు, సాధనాపాటవమున నభివృద్ధి గాంచుచునుండును. ఆతురుడు అవసానకాలమున సన్న్యసించును.

అందుచే, సన్న్యాసి నియమముల విదమిత్థమని నిర్ణయించుట, శాసించుట, శ్రుతిశాస్త్రమునకే సాధ్యముకానిచో నిక స్మృత్యాదులుగాని, యితరముగాని ఏమి చేయగలవు ? అట్లు సంపూర్ణ విరాగిగా మున్న వానిని 'న సురాం పిబేత్' 'న పర దారాం గచ్ఛేత్' అని శాసించుట అసందర్భము. అతనికి అవి అవసరములు కానేకావు. సాధకునకుమాత్రమే ఆట్టి విధి నిషేధములు కర్తవ్యములు. 'అహం బ్రహ్మేతి నిశ్చిత్య అహం భావం పరిత్యజ' (6. 104) అహం బ్రహ్మ భావమును నిశ్చయించి, అహం మమ భావముల త్యజింపుమని తేజోబిందు ఉపదేశించినట్లు అహంభావ

పరిత్యజనకుగాక దాని సాధింపచూచు వానికై కొన్ని నియమములు గలవు. 'వేదశాస్త్రాణి చాన్యాని పదపాంథమివ త్యజేత్' (బ్రహ్మవిద్య. 30) పాద ధూళివలె వేదాదిశాస్త్రముల ద్రోసివేయుము అను స్థితికిగాక, గొందరికి 'సర్వేషు వేదేషు ఉపనిషదమావర్తయేత్' (అరుణేయ. 2) సర్వ వేదము లందు ఉపనిషత్తుల బఠింపుము అనుట అవసరము అగును. 'ఔషధవదశన మాచరేత్' (అరుణేయ. 2) ఔషధమును సేవించునట్లు దేహరక్షణార్థము భుజింపుము. 'వర్ణాశ్రమాచారయుతా విమూఢా.... వర్ణాది ధర్మం హి పరిత్యజంతః' (మైత్రేయ. 1. 13) వర్ణాశ్రమధర్మముల గలవాడు మూఢుడు, కాన వాని బరిత్యజించి, అనగ 'దేహజాత్యాది సంబంధాన్ త్యజేత్' (బ్రహ్మవిద్య. 29) దేహసంబంధములైన వర్ణాదికమును ద్యజించి, 'ప్రాణసంధారణార్థం' భుజించుచు, వర్ణాశ్రమ వివర్జితుడై 'సర్వ వర్ణేష్వజగరవృత్యాహరపరుడై, (నారద పరివ్రాజక. 6) యుండువానికి, బూర్వదశలలో గుటీచక, బహూదక త్వస్థితులలో భిక్షనియమము లేర్పడుట సహజమే, అయాచితమైన ఆహారమును, ఆరోగ్యకరమైనది కానట్టి దానిని స్వీకరింపవలెను. అటులే సన్న్యాసోపనిషత్తు 'చతుర్వర్ణేషు భిక్షాచర్యం చరేత్' (1) నాలుగు వర్ణములలో భిక్షను గైకొనవలెను అని బోధించుచున్నది. ఈ యుపనిషత్తు యింకను విశాలభావమును జూపించుచు, 'చరేన్మాధూకరం భైక్షం యతిర్ మ్లేచ్ఛకులాదపి' (2.71) మ్లేచ్ఛాది కులములనుండి యైనను మాధూకర భిక్షాదుల యతి స్వీకరింప వలెను అనియు విశదపరచియున్నది. పరమహంస పరివ్రాజకముగూడ 'శరరసంధారణార్థం చతుర్ష్వ వర్ణేష్వభిశప్త పతితవర్జితేషు' అనియు బోధించుచున్నది. ఆ విధముగ సన్న్యసి 'అతివర్ణాశ్రమియై' (పరబ్రహ్మ) 'లోకానువర్తనం త్యక్త్వా త్యక్త్వా దేహాను వర్తనం। శాస్త్రాను వర్తనం

త్యక్త్వా సాధ్యాసాపనయం కురు' (3) లోక దేహ శాస్త్రముల ననుస రించు నియమవిధుల వ్యజించి, అవి అధ్యాస యగుటచే నా యధ్యాసను నశింపజేయుము అని సన్న్యాసికి అధ్యాత్మోపనిషత్తు ఆదేశించుచున్నది.

ఇక ముందన జటాదిక నియమములు, దండధారణాది విబంధ నములు, అధయన్యాదిక అభ్యాసమును లోకమున వ్యవహరించు విభా గములలో గల నియమములన్నియు, గుటీచకాది ప్రాథమిక స్థితి నున్నె వానికే గాని పరమహంసస్థితునికి గానేరవు. అన్వయానన్వయరీతుల ఆత్మ పరీక్షచే నెవనికివాడుగా నిర్ణయించుకొనగలడు గాని యితర అపేక్ష గాని, శాసనము గాని యిందు గానరాదు. అటులే ఉన్నచో నతడు సన్న్యాసియే గాడని నిర్ణయము. అతనికి వైరాగ్యమే ప్రధానముగాని అన్యమేమియు గానేరదు. ఆ వైరాగ్య అభివృద్ధికై యువయుక్త నియమముల శాస్త్రము నుండియు, గురువునుండియు, స్వాత్మ ప్రబోధమునుండియు గ్రహించి, పాటించి, ఉత్తీర్ణత బొందుటయే అతని గమ్యముగాని వైరాగ్యేతర కర్మ ప్రవృత్తులు, లౌకిక వ్యవహారములు, అనీతి కార్యములు, మొదలగు సాంఘిక ప్రవృత్తులతో నతనికెట్టి సంబంధమును లేదు, ఉండదు. వాని కతీతుడతడు. వాని నా స్థితినుండియే గ్రహింపవలెను గాని, లౌకిక దృష్టి గాంచుట దోషభూయిష్టము, అసంగతము, అనుచితము.

ఈ భావముననే శంకరుడు గూడ 'జాత్యాదీన్ సంపరిత్యజ్య' (ఉ. సా. 2. 15-8) 'హిత్వా జాత్యాది సంబంధాన్' (ఉ. సా. 2. 18. 76) 'త్యక్త్వా జాతికులా శ్రమేష్వభిమతం' (వి.చూ. 378) 'త్యజాభిమానం కుఁగోత్ర నామరూపాశ్రమేషు' (వి.చూ. 298) 'అయమేవ య తేర్ధర్మః

క ర్తవ్యో మోక్ష కాంక్షిణః। నైవ స్నానం నాపి జపో న పూజాపి న కీర్త నం॥' (మ వా. ద. 22వ) నన్వయించుచు తెలిపియున్నాడు. 'యతీనాం ప్రశమో ధర్మః' యతులకు శాంతమే ధర్మము.

సన్న్యాస ప్రారంభము

సన్న్యాస సంప్రదాయము జైన, బౌద్ధ, సన్న్యాసోద్భవ ఫలిత మున బరిణమించినదని గొందరు భావించెదరుగాని పూర్వ గ్రంథ మట్టి అపోహల నివారించును. సన్న్యాస విధానము ఉపనిషత్ప్రబోధితమే గాని కాలాంతర జన్యముకాదు. ఋగ్వేదమున ముని, యతి, పదములు తరచుగ గానబడును. అందు ముని పదము ముఖ్యముగా సన్న్యాసుల కన్వయమనియు, వారే 'వాతరశన కేశులు' (ఋ 10 136. 2) గా చేర్కొనబడి, మాసిన పసుపువస్త్రధారులనియు దెలియుచున్నది. అనగ వీరు దీర్ఘకుంతలములగలిగి యుండువారు These attributes of long hair and yellow soiled garments are typical of ascetics in the full-fledged system of ascetism.[161] దీర్ఘజట, మాసిన పసుపు వస్త్రములు, నాటి సన్న్యాసపద్ధతిని గల సన్న్యాసుల సూచించు నని ఘుర్యే తెలుపుచున్నాడు. తైత్తిరీయారణ్యకమునగల 'వాత రశనా హ వా ఋషయః శ్రమణా ఊర్ధ్వమంథినో బభూవుః' అనియు దెలియబడుచు,

161. Prof. G.S. Churye : Indian Sadhus, p 12.

So, here we find that the Sramanas were naked and chaste.[162] కాన శ్రమణులు దిగంబరులై, బ్రహ్మచారులుగా దెలియ బడుదురని హరదత్తశర్మ వచనము. తైత్తిరీయారణ్యకములో, ప్రజాపతి తపమాచరించి, తన శకీరమును చలింపజేయ, 'తస్య యన్ మాంసం ఆసీత్ తతోఽరుణాః కేతవో వాతరశనా ఋషయ ఊతస్థిన్' అతని మాంసమునుండి అరుణ, కేతు, వాతరశనులను త్రివిధ ఋషులుద్భవించిరి. అతని గోళ్లువైఖానసులుగను, కేశములు వానఖిల్యులుగను రూపొందిరి అనుచోటవాతరశనులు ఋషులనిస్పష్టము. ఇట్లుThe naked sages, who sometimes clothed themselves in yellow or dirty garments, are to be met wiih in the Rig-Veda also. దిగంబరులు, పీతపత్రధారులు, మలిన వస్త్రధారులైన సన్న్యాసులు, ఋగ్వేదమునగూడ గానబడుదురు అని హరదత్తశర్మ, ఋగ్వే పండితులను వక్కాణించియున్నారు. అంత, కాలాంతరమున వారు సన్న్యాసులని పరివ్రాజకులని బిలువబడిరి అనియు ఋగ్వే వాదము. ఉపనిషత్తుల జూచినచో, 'శ్వేతకేతు ఋభు నిదాఘ జడభరితర్షభ దూర్వాస సంవర్తక సనత్సుజాత వైదేహ వటసిద్ధ శుక వామదేవ దత్తాత్రేయ రైవతక గోరక్ష వధూత' '(నారద పరివ్రాజక) 'అథ పరమహంసో నామ సంవర్తక ఆరుణి శ్వేతకేతు జడభరత దత్తాత్రేయ శుక వామదేవ హారీతక' (భిక్షుక యాజ్ఞవల్క్య) 'కుటీచకో నామ గౌతమ భరద్వాజ యాజ్ఞవల్క్య వశిష్ఠ

162. Prof. Hardatta Sharma : History of Brahminica Asceticism, p 19.

ప్రభృతయః' (భిక్షుక) మొదలగు సన్న్యాసుల నామములు స్పష్టము. అటులే సనకసనందనాది పంచకము, కపిల దేవహూదులును ప్రసిద్ధులే.

సంప్రదాయములు-దత్తాత్రేయ

వీరిలో దత్తాత్రేయునిబేర ొనొక సంప్రదాయముద్భవించి నేటి దనుక వ్యవహారమున నున్నది. పై సన్న్యాసుల గాథలు పురాణములలో గూడ వర్ణితమై, దత్తాత్రేయుడు కాల క్రమమున విష్ణ్వవతారముగ ప్రఖ్యాతి నొంది, భాగవత, మహాభారత, బ్రహ్మాండ, మార్కండేయాది పురాణములలో స్తుతింపబడెను. దత్తాత్రేయోపనిషత్తులో నితడు అత్రి అనసూయల కుమారుడుగ జిత్రింపబడి, మహాయోగిగను, అవధూతగను దెలుపబడి, అతడు సచ్చిదానందరూపుడై, బాలునివలె, ఉన్మత్తునివలె, పిశాచమువలె, బరమహంసచందము ప్రవర్తించునుండెననియు దెలియును. హైహయ, కార్తవీర్యార్జునుని పౌరోహితుడీ పరమహంస దత్తాత్రేయుడు అగునో కాదో తెలుప నశక్యముగాని, యితడు తన్మయుడై, త్రీ వరిష్ఠుడై శాక్తేయ లక్షణములు గలవాడై యుండునట్లు పురాణగాధ అని ఘుర్యే కథనము.[163] అయినను అతడు అవధూత గనే ప్రఖ్యాతము. గిర్నార్ పర్వతమున నితని పాదముద్రలు గలవనియు తెలియుచున్నది. నాగసాంప్రదాయిక సన్న్యాసులు గొందరు యితని, ఆరాధ్యదేవతగ నారా

163. Prof. G. S. Ghuyre : Indian Sadhus, p 39.

రు, అటులే శంకర దశనామముల వారుగూడ గొందరు యితని చెదరు. శైవ సంబంధముగల జోగులుగూడ నుత్తరహిందూస్థాన
దితని నర్చించెదరు. మహారాష్ట్రములో బ్రస్తుతము ఎక్కువగనున్న
న ఆరాధనము 'మహానుభావ' సంప్రదాయము, తర్వాత నభివృద్ధి
ట్లు ఘుర్యే నమ్మకము. ఈ సంప్రదాయము క్రీ. శ. 1268 వ
సరమున చక్రధరునిచే ప్రారంభింపబడినది. ముఖ్యముగ మహా
మున జ్ఞానసాగరేంద్రసరస్వతి అను అవధూతచే దత్తావధూతకు
ద్యమొసంగబడి, అతనినుండియే మహారాష్ట్రమున చైతన్య పట్ట
సన్న్యాస సంప్రదాయమొండు నెలకొనబడెను [164] అతడు 15 వ
బాడు. క్రీ.శ. 1678-1731 వ సంవత్సరము జనించిన నృసింహ
తి అను పరమహంససన్న్యాసి, మహారాష్ట్రమున దత్తారాధనమును
వ గావించి, దత్తునివలె బాలతుల్యముగ యుండినట్లు ప్రతీతి. అట్లు
శంకరపూర్వ సన్న్యాసమున, ఉపనిషత్పురాణముల తర్వాత, దత్తాత్రేయు
కి గల ప్రసిద్ధి ఎవరికిని లేదు. ఆతని జీవిత విశేషములు చాలవరకు
లియబడకున్నను, అతడు మఠముల, సంప్రదాయముల స్థాపింపకున్నను,
మిళుల ప్రఖ్యాతి నార్జించి, కాలాంతరమున ననేక సంప్రదాయముల
కారాధ్యదేవతయై పరిఢవిల్లుట చాల అద్భుతము, అసాధారణము.

— —

164. Prof. G S. Gourye : Indian Sadhus, p 24.

వర్ధమాన మహావీర

దత్తు నివలెగాక విస్తార యశమును సంపాదించి, ప్రత్యేక సంప్రదాయమునుగూడ స్థాపించిన మహావీర వర్ధమానుడు సుప్రసిద్ధుడే ఒక కాలములో భారతదేశము నంతటిని జైనమతమే ఆక్రమించియున్నదా అనునట్లు వ్యాప్తి జెందించిన మహానుభావుడితడు. Rishabha seems to have started the school of thought, ascetic and lay, which in the hands of Mahavira culminated in what is known as Jainism.[165] జైనమతమని మహావీరుని హస్తములచే రూపొందిన యీ సన్న్యాస, గృహస్థ సంప్రదాయము ప్రాచీన ఋషియైన ఋషభునిచే ప్రారంభింపబడినట్లు గలదు. ఇతడు బ్రహ్మచర్యమునునే సన్న్యసించెను. ఋషభుని పిమ్మట 24 వ తీర్థంకరుడుగ నాతడు క్రీ.పూ. 599 లో నవతరించినట్లు చరిత్ర. ఇతడు పార్శ్వనాథునియొక్క నిర్గ్రంథ సంప్రదాయమునకు జెందినవాడు. వర్ధమానుడు మౌనియై, దేశమున విరివిగ బర్యటించి తీవ్ర సాధనల మునుంగుచు సన్న్యసించిన వది ఋత్సరములకు ఆజీవక శాఖకు తీర్థంకరుడై రూపొందెను. కేవల జ్ఞానసంపన్నుడై, సామాన్యమైన సంస్కృతభాషలో గాక ప్రాకృత భాషలో ననుచరుల బ్రబోధించుచు, ప్రశస్తి నార్జించి, సుమారు 500 మంది శిష్యులతో బరివృతుడై పర్యటి చుచుండువాడు. అతడు తన తపోబలమున ననేక సిద్ధులగూడ సంపాదించెను అతడు వేదముల నిరసించక, నందుగల ననేక సమస్యల దీర్మానించెను. అతనికాలములో పదునొకండుమంది ముఖ్యశిష్యుల నేరి తనకుగల 4400 అనుచరులకు, వారి నాయకులనుగా నొనరించెను. వైశాలిలో గల క్షత్రియ గ్రామమున జనించినను, దేశమునంతయు దిరిగి, సన్న్యాసుల ననేకుల

165. Prof. G.S. Ghurye : Indian Sadhus, p 2.

జేర్చి, దేశవ్యాప్తముగ జైనమత సిద్ధాంతముల వెదజల్లి, క్రీ పూ. 527 వ సంవత్సరము, 72 వ సంవత్సర ప్రాయమున శిష్యులకు బోధించుచు, మహా నిర్వాణమును బొందెను. మహావీరునకు, నాటికి 14000 పురుషులు, 36000 స్త్రీలు శిష్యులుగ నుండిరి. వీరందరు నన్న్యాసమును గ్రహించిన వారు. గృహస్థులు అయిదు లక్షలకు మించి యుండువారు. అంత వీ జైన మతము చాల ఆకర్షవంతమై, దేశమును పూర్తిగ వ్యాపించినట్లు నేడును చిహ్నములు గానుపించును. అందుచే మహావీరనంప్రదాయ నన్న్యాసము గూడ శంకరపూర్వ నన్న్యాసములలో ప్రముఖమైనదని విదితము. నేటికిని దాని యనుచరులు ఉత్తరదేశమున గోచరము. ఋషభదేవునితో ప్రారంభించిన యీ జైనసన్న్యాసమువలన నన్న్యాస విధానము ప్రాచీనమని సుస్పష్టము.

గౌతమ బుద్ధ

అటులే, ప్రపంచవ్యాప్తమైయున్న బౌద్ధ సంప్రదాయము గూడ నతి ప్రాచీనము. అతని తేజోమూర్తి అద్భుతమై, నాటినుండినేటిదనుక జిజ్ఞాసు లోకము నుత్తేజమొనరించుచు, ఆధ్యాత్మికవికాసమును బ్రసాదించుచున్నది. ఇతని జీవితవిశేషములు'అశ్చర్యానందదాయకములై ఉపదేశములుసర్వాకర్షణీయములై ,యుండుటచే నితనిగూర్చిచెనియనివారుండరు. సౌరభమున నతని సంప్రదాయసిద్ధాంతములకుపూర్తిగ ఒకఖండమేనియోగింపబడియున్నదిగాన

నందు వివరముల జూచెదముగాక : అతని కాలము నంతటిని ధర్మప్రబో ధమునకే వినియోగించి రాజాధిరాజుల దన ప్రశాంత పాదారవిందజనిత శీత కరణముల నాకర్షించి, తన అహింసా సిద్ధాంతమును సర్వావలంబ నీయముగ నొవర్చిన దిట్ట గౌతమబుద్ధుడు. తన కడుజాదృష్టల గష్టజీవుల గాంచి, వాని రక్షింప, సర్వత్యాగమొనరింప సంసిద్ధుడైన అపమాన త్యాగ మూర్తి. అందుచే దన సన్న్యాస సంప్రదాయమున సర్వ వర్ణములకు అవ కాశమొసంగి, మహావీరునివలె స్త్రీలకుగూడ సమానస్థానమొసంగియున్న విశాల హృదయుడు బుద్ధుడు.

మహావీర, గౌతములకు సన్న్యాస నియమావళి అధికముగ వేదాంత మతమునుండియే గ్రహింపబడియున్నను, వానిలో దశనామాది విభేదములు గానిమరియితరవిభేదములుగానిలేకసన్న్యాసమునువిశాలమొనరించి పూర్వము దూరముగనున్న దానినిఅందరికందుబాటుగనుండునట్లు గావించిరి. అందుచే నిందువర్ణధర్మములు దూరముగావింపబడి, ఉపనయనాదికము ఒక ఆర్హత యను నిబంధనము దొలగింపబడెను. ఈ సన్న్యాసి ద్వయముయొక్క కృషి త్యాగములచేతనే సన్న్యాసము బహుళ వ్యాప్తి నొంది, పూర్వమల్ప సంఖ్యా కులుగనున్న సన్న్యాసగణము సహస్రములదాటి లక్షలనందుకొనుట గమనా ర్హము. సంసారమున గల అల్పత్వ, క్షణికత్వ, దుఃఖత్వముల, బ్రహ్మోట క్రియ జిజ్ఞాసువుల ముందుంచుటలో వీరిరువురు అసాధారణ ఆదర్శ త్యాగ ధనులై, సాధనసంపన్నులై, ఆత్మానుభూతి గలిగినవారై యుండుటచే వారి మతములు అంతగ బహుళవ్యాప్తి జెందినవి. అది భరత ఖండము యొక్క అదృష్టము. ఏ జీవితము నవలంభించినను మానవునకు త్యాగము ప్రధానముగుటచే నీ యిరువురు మహాపురుషులు, సన్న్యాసముయొక్క

మహోత్కృష్టి తను ప్రజానీకమునకు విదితపరచి, బహు సంఖ్యాకుల నందు ప్రవేశింపజేయగల్గుట వారి అసమాన, ఆదర్శ త్యాగమహిమయే యని వేరుగ దెలుప నవసరములేదు

శంకరాచార్య

వారి వెంటనే అరుదెంచిన శంకర భగవత్పాదుని విషయముల బూర్వమే చాలవరకు జూచియున్నాము. an ascetic star of the first magnitude. [166] ఉన్నత శ్రేణికి జెందిన ఒక సన్న్యాస నక్షత్రముగ శంకరుని ఘుర్యే వర్ణించియున్నాడు. పూర్వ సన్న్యాసమును బహుళ వ్యాప్తముగనున్నను, అందుగల లోపముల సవరించి, సంస్కరింప నాతడుద్యుక్తుడై, సన్న్యాసమునకు గౌరవ ప్రతిష్టల సార్జించి పెట్టెను. జైన బౌద్ధముల సన్న్యాసము సామాన్యమై, పాత్రాపాత్ర పరీక్షల ననుసరింపక స్వీకరింపబడుటచే నది సమర్థుల గప్పివుచ్చినదేమో అని దోచును. కాని, శంకరుడు, వేదాధ్యయనపరుడైన అగ్రవర్ణజునకే సన్న్యాసమర్హమని నిర్దేశించుటచే నొక గొప్ప మార్పు అందు ప్రవేశించెను. సమగ్ర శాస్త్రాధ్యయన పరులకే అందు అవకాశమేర్పడినట్లు అయ్యెను. ఉపనిషదాదుల గానబడని సన్న్యాస సంఘముల, బౌద్ధ జైనముల ననుసరించి శంకరుడును

166. Prof. G. S. Ghurye : Indian Sadhus, p 52.

నాలుగు పీఠములను దశనామములను నిర్మించెను. పూర్వోక్త చందము దశనామ ఆవిర్భావ విధానము అవ్యక్తముగ అవిస్పష్టముగ నున్నను, అత్యంత శక్తి సంపన్నుడై, అద్భుత మేధాయుక్తుడై, సుమారు 18 సంవత్సరముల కాలములో నుద్గ్రంథ రచనము, బహుళ ప్రచారము, దేశవ్యాప్త పర్యటనము, అసంఖ్యాక శిష్యగ్రహణము మొదలగు మహత్కార్యముల నొనరించి, సన్న్యాస సంప్రదాయమునకేగాక, భారతీయ తాత్త్వికదృష్టిలో, నందును హైందవ సంస్కృతీ రూపమునే మహత్తర పరిణామము నొందించి, విమాత్న దృక్పథము గలిగించిన శంకరునిమూర్తి నెవరు వర్ణింప గలరు! అది ఒక శక్తి స్వరూపము, దివ్యము. కాని అంతవరకు వేదముల నుండి అనుస్యూతముగ నరుదెంచుచు జైన బౌద్ధములలో విశ్వరూపము దాల్చెనో అనునట్లు విజృంభించిన భిక్షుకి, బ్రహ్మవాదినుల ప్రవాహము నతడు తుదముట్టింప నెంచెను. అందుచే ఉభయభారతిని ఆరాధ్య దేవతగ గౌరవించినట్లు చరిత్ర దెలుపుచున్నను ఆమెకు శంకరుడు సన్న్యాసమున కవకాశమొనంగలేదు. అతనిలోని పురుషత్వము ముందుకేతెంచి, స్త్రీ పరాధీనత్వమును మనువువోలె పునఃప్రతిష్ట గావింపదలచియుండును. కాని భారతదేశమునగల అసంఖ్యాక శంకరేతర సంప్రదాయముల నది విస్తార వ్యాప్తి గలిగియుండి, స్త్రీలోకమున శంకరానంతరముగూడ ననేక సన్న్యాసినులుదయించినట్లు చరిత్ర తెలుపుచున్నది. అయినను, శంకరు ప్రఖ్యాతి తన వ్యక్తిత్వమునకే గాక సన్న్యాసమునకు, భారతీయ సంస్కృతికే ఒక మహదలంకారము. ఆ మూర్తి చిరస్మరణీయుడు, అమరుడు ఎందనీయుడు.

———

శంకరానంతరము

శంకర పూర్వ సన్న్యాసరీతులలో జైన, బౌద్ధములు కాక మిగిలినవన్నియు చరిత్రాకథనమున దూరములై, అందనివై యుండుటచే వివరములు మనకు రాలేదు. వాని పరిశీలించి శ్రుతి స్మృతి పురాణేతి హాసములు, నితర గ్రంథముల బహుళముగ గవేషణము నొనరించినగాని విషయ సేకరణము సాధ్యముగాదు. అది ప్రత్యేక కృషి సాధ్యము అట్లు గావించుచో ననేక వినూత్న విషయములు గోచరించును. కాని, శంకరానంతర సన్న్యాసలోక పరిచయము చరిత్రాత్మకమగుటచే బ్రస్ఫుటము బహుళము. ఒక్కొక సంప్రదాయ కథనమే యొక్కొక గ్రంథముగ రూపొందును. కాన, ఇందు అతిసూక్ష్మ విధానముగ గొన్నింటిని మాత్రము చూచెదముగాక :

పూర్వము ప్రస్తావింపబడిన దత్త సంప్రదాయమువలె గాపాలిక, పాశుపతములు అతి ప్రాచీనములు. వారితో శంకరునికి గలిగిన వాద ప్రతివాదములు శంకర విజయాది గ్రంథముల వ్యక్తము. వీరినిగూర్చి మైత్రేయ అథర్వశిరోపనిషత్తులలో గూడ సూచనలు గలవు. వీరు కాలక్రమమున బహుళ వ్యాప్తి నార్జించి, దేశము నెల్లెడల ప్రసరించి, అసంఖ్యాక అనుచరుల గలిగియుండిరి. మహారాష్ట్రమున మహావృతులనియు దెలియబడుచున్నారు. దక్షిణమున కంచి ప్రాంతములగూడ బ్రసిద్ధముగ వీరు గలరు. వీరు ముఖ్యముగ శివారాధనపరులై, శివాలయముల నాశ్రయించియు, దదనుగుణ మఠముల నిర్మించియు నుండిరి. వీరు త్రిశూలముల ధరించియుందురు. కపాలధారియైన శివశక్తుల నారాధించుచు గపాలముల పాత్రలుగ నుపయోగించుటచే వీరికా నామము గలిగెను.

శాక్తేయ సాధనా విధానములగూడ వీరు అనుసరించెదరు. స్మశానవాటికల నివసించు అఘోర సంప్రదాయముగూడ దీని శాఖయే యగును భైరవ భైరవి ఆరాధనము వీరికి ముఖ్యము. తంత్రశాస్త్రము ప్రధానము. రక్త మాంసముల దమ ఆరాధ్య దేవతకు నివేదించుట, మద్యమాంసాదుల నుపయోగించుట, మొదలగు ఆచారములవలన వీరు భయంకరముగ ప్రజానీకమున దోచి, తమ అనుచరకోటిలోగాక వితర స్థానముల వీరు ప్రశస్తి నార్జింపజాలకపోయిరి.

శంకరానంతరమున, శంకర సన్న్యాస సిద్ధాంతముల నేదుర్కొని, దాని ప్రాభవము సడలింప యత్నించిన వైష్ణవ సంప్రదాయములు గొన్ని గలవు. అందు రామానుజీయము మాధ్వము ప్రధానములు. వీని సిద్ధాంత సంప్రదాయ నియమములు సారభమున తృతీయమైన వైష్ణవఖండ భాగ ముల వివరముగ గానబడును గాన నిట క్లుప్తముగ చూచెదముగాక. పూర్వ సిద్ధ వైష్ణవము నుద్ధరించి, పదునొకండవ శతాబ్దమునకు జెందిన రామా నుజాచార్యుడు వీని స్థాపించెను. భాగవత, వాసుదేవ మతములనియు దీనికి నామాంతరములు పూర్వముండెను. సిద్ధాంతమునకై శంకరువలె రామాను జుడును, ప్రస్థానత్రయములకు భాష్యముల విరచించెను. త్రిదండి సన్న్యాస సంప్రదాయము నితడు నెలకొల్పెను. విష్ణువే వీరి అధిష్టాన దైవము. అది కాలక్రమమున దక్షిణమున మాధ్వాచార్యునిచేతను, ఉత్తరమున నింబార్క, వల్లభ, కృష్ణచైతన్య మొదలగు ప్రజ్ఞావంతులైన భక్తాగ్రగణ్యులచే విరివిగ వ్యాప్తినొందుచు, రూపాంతరముల బొందుచు, భరతఖండమునంతటిని అక్రమించి యున్నది. పూర్వ సంప్రదాయములగల త్యాగ విద్యాలకంటెనిందు సంకీర్తన, ప్రపత్తులకు ప్రాధాన్య మొసంగబడి

యుండుటచే సర్వాధికారులకు సులభసాధ్యముగ నుండుట దీని బహుళ వ్యాప్తికి కారణము. రామానుజ, మధ్వ సంప్రదాయములు, బ్రాహ్మణ జన్ములకే మిగుల యుపయుక్తమై, అందలి సన్న్యాసమునకు అవకాశము లుండు, వీనినుండి జనించిన అనేక సంప్రదాయములు స్త్రీ, శూద్రాదులకు గూడ, పంచములకు గూడ సన్న్యాసము నొసంగి దేశమున వ్యాపించి యున్నవి. ఉత్తరహిందూస్థానమున రామానంద సంప్రదాయము ముఖ్యము. ఈ సాంప్రదాయిక సన్న్యాసులు యజ్ఞోపవీతముల గలిగి, బైరాగులనియు సాధువులనియు ప్రఖ్యాతము. ఈ సాంప్రదాయిక మఠములు ఉత్తరదేశ మున విస్తారముగ గలవు. రామానందుడు క్రీ. శ 1300 సంవత్సరమున జనించెను.

అటులే గోరక్షనాథుడను సన్న్యాసి, కాణపంథా అను యోగ సంప్రదాయమును నెలకొల్పెను. ఇతడు భారతదేశమునే గాక యితర దేశములగూడ బర్యటించి, మక్కా-కు గూడ వెడలియుండెను. ఇతని దృష్టి మహమ్మదీయులనుగూడ నాకర్షించి, శిష్యులనుగ జేర్చుకొనెను. అందుచే హిందూ, మహమ్మదీయ సమన్వయమునకు యతని కృషి మార్గగామి అయినది.

నాగ సంప్రదాయము త్తరదేశమున చాల ప్రముఖము. వారు శైవ వైష్ణవపరముగ ద్వివిధము. విద్యావ్యాసంగములకు కాంక్ష గొనని జిజ్ఞాసు వులు యీ సంప్రదాయముల జేరుదురని వాడుక. శైవపరులు దేహమున భస్మమును ధరించి, మిక్కుటముగ రుద్రాక్ష ధారణము గావించెదరు. వైష్ణవులు తులసిమాలల ధరించి, ఊర్ధ్వ త్రిపుండ్ర ధారణమున నుందురు. ఇరువురు జటల కిరీటమువలె శిరస్సుపై జుట్టి యుంచెదరు. కౌపీనమును మాత్రముంచెదరు. శైవ, నాగులు త్రిశూలములు ధరింప, వైష్ణవులు

దీర్ఘములైన పటగారులు మంచుకొనెదరు. వీరిలో దిగంబరులుగగూడ నుందురు. ఎక్కడనున్నను వీరికి 'ధుని' అను అగ్ని ముందు వెలుగుచు నుండవలెను ఆ భస్మమునే దేహమున ధరించెదరు. మహమ్మదీయులచే హింసింపబడుచున్న సన్న్యాసుల రక్షించుటకు మధుసూధనసరస్వతియే యీ నాగ సాంప్రదాయమును నిర్మించి, వారిని యోధులుగ గావించెనని అందురు. కాని అతఃపూర్వమే యీ సంప్రదాయములుండినట్లు తెలియుచున్నది. శైవ, నాగులు ముఖ్యముగ గిరి, పురి, పట్టముల బొందియుందురు. వీరికి పీఠములవలె అఖాడా అను కేంద్రస్థానములుండును. అట్లు ఆరు ప్రఖ్యాత 'అఖాడా'లు వారికి కలవు. వానిలో ప్రాచీనమను అర్థముతో 'జూనా' అఖాడా ముఖ్యము. దానికి పూర్వనామము 'భైరవ' అఖాడా. దత్తుడే యిచట అధిష్ఠాన దైవము. దీనికి సంబంధించినదే 'ఆవాహన' అఖాడా. ఇప్పుడు దీని ఆధీన అఖాడాలు ప్రయాగ, హరిద్వారము మొదలగు స్థానముల గలవు. ఆట్టిదే 'నిరంజనీ' అఖాడా. అట్లే 'మహానిర్వాణ' అఖాడా. ఈ అఖాడా సన్న్యాసులు, పోరంగజేబు సైన్యములతో పోరాడి గెలుపొంది నట్లు తెలియుచున్నది ఈ సంస్థకు గపిలాచార్యుడు ఇష్టదేవత. 'అతల' అఖాడా మరియొకటి. దీనికి గణపతి ఆరాధ్యదేవత. ఈ అఖాడాలలో దశ నామములన్నియు గలవు. ఈ పీఠాధిపతులు మండలేశ్వరులు అనబడుదురు.

గోరక్షనాథునివలె, హిందూ మహమ్మదీయ సమైక్యతకై కొన్ని సంప్రదాయములేర్పడి యున్నవి. వానిలో ఉదాసి, నిర్మల, సంప్రదాయములు రెండు ముఖ్యములు. ఉదాసి సంప్రదాయకులు శివ, విష్ణు, సూర్య, గణపతి, శక్తులను పంచాయతనముగ గ్రహించియు, కొరాను విషయ

శయముల సూర్యాదులవలె ప్రవేశించును 'జలసూర్యాది ప్రతిబింబవదాత్మప్రవేశశ్చ ప్రతిబింబవత్' (బ్ర. భా. 1. 4. 7) జలములగల సూర్యప్రతిబింబమువలె, ఆత్మ ప్రవేశించును అను వచనములు, ప్రవేశవిధానమును బోధించుచున్నవి. 'చరతరతరంగసంగాత్సూర్యప్రతిబింబం భాస్కరస్య చ చలం స్యాత్। అస్తి తథా చంచలతా చైతన్యే చిత్త చాంచల్యాత్॥' (ప్ర. సు. 116) చలించుచున్న తరంగసంగముచే సూర్యప్రతిబింబము చలించునట్లుండురీతి, చిత్త చాంచల్యమున చైతన్యము గూడ చలించునట్లు దోచును 'ప్రతిబింబచల త్వాద్యా యథా బింబస్య కర్హిచిత్। నభవేయుస్తథాఽఽభాసకర్తృత్వాద్యాస్తు నాత్మనః॥' (అద్వై. అ. 55) ప్రతిబింబముయొక్క చలనత్వము బింబమునకు లేనియట్లు, చిదాభాసుని వికారములు ఆత్మకుండనేరవు. 'మాయావ్యాత్మావికారోఽపి బహూద్వైకో జలార్కవత్' (ఉ. సా. 2. 17. 27) మాయావి అయిన ఆత్మ అవికారియైనను, ఒకడేయైన సూర్యుడు నానాత్వముల దోచు చందము వికారియైనట్లు దోచును. అజ్ఞానాన్మనసోపాధేః కర్తృత్వాదీని చాత్మని। కల్పయంతేఽబుగతే చంద్రే చలనాది యథాంభసఃu' (ఆ. బో. 24) జలముల గదలికను, అందు బ్రతిబింబించిన చంద్రునకు అరోపించునట్లు అజ్ఞాన వశమున మనోసంబంధములైన కర్తృత్వాదుల, నాత్మకు నారోపించెదరు. 'జలగతం సూర్యప్రతిబింబం జలవృద్ధౌ వర్ధతే జలహ్రాసే హ్రసతి జలచలనే చలతి జలభేదేభిద్యత ఇత్యేవం జలధర్మానువిధాయి భవతి, నతు వరమార్థతః సూర్యస్య వథాత్యమస్తి, ఏవం పరమార్థతో:....' (బ్ర. సూ. భా. 3. 2. 20) జలమునందలి సూర్యప్రతిబింబము, జలము

వర్ధిల్ల గా వర్ధిల్లుచు క్షీణింపగా క్షీణించుచు, చలింపగా జలించుచు, జలభేద మున భేదిల్లుచున్నది. ఇట్లు జలధర్మముల ననుసరించుచున్నదికాని పర మార్థమున సూర్యునకెట్టి వృద్ధిక్షయములు లేవు. అట్లే బ్రహ్మము పర మార్థముగ నివికృతము. కాని దేహాద్యుపాధుల నాభాసరూప ప్రవేశన మొనర్చుటచే వాని లక్షణముల బొందినట్లు భాసించును. కాని ప-మార్థతః లేదు అను వాక్యములు, బ్రహ్మము యొక్క నిర్వికారత్వమును అసంసా రికత్వమును, బోధించుచున్నవి ఉపాధియగు అంతఃకరణ గుణములు, అందు ఆభాసరూపమునన్న ఆత్మకు అన్వయింపబడునుగాని యథార్థ మున నవి ఉపాధిగతములే యగును. అనగా ఉపాధిగల లక్షణములెట్లు న్నను, అందుగల అభాసకాధారభూతమైన బ్రహ్మము సర్వాతీతుడని యీ వాక్యములుపదేశించుచున్నవి. అట్లగుటచే బింబప్రతిబింబములకన్యత్వ ప్రతి పాదవము నొనర్చినట్లుండుటచే, జీవ బ్రహ్మ భిన్నత్వమేర్పడును. కాని 'ఆభాస ఏవ చైష జీవః పరస్యాత్మనో జలసూర్యకాదివత్ప్రతిపత్తవ్యో' న స ఏవ సాక్షాన్నాపి వస్త్వంతరం' (బ్ర. సూ. భా. 2. 3. 50) ఈ జీవుడు, నీటంబ్రతిబింబించిన సూర్య ప్రతిబింబమువలె బరుడగు నాత్మ ప్రతిబింబమే యగును. సాక్షాత్తుగా బరమాత్మయుగాక, తదన్యముగూడ కాదు అన్యానన్య సంబంధమున నుండును అనగా ఉత్పత్తః అనన్యమే అయినను, ఉపాధిగతుడగుటవలన అన్యముగుచు, ఉపాధిలక్షణముల భాసిం చుచున్నాడు. అందువేతనే, ఒకజలము కంపింప నందలి సూర్య ప్రతి బింబము మాత్రమే కంపించును గాని: అన్నిజలముల ప్రతిబింబము కం పింపనియట్లు, ఒక చిదాభాసుని లక్షణములు అన్యునికి అన్వయింపనేరవు. ఉపాధి భేదములు దానికి కారణము. కాని 'ఘటం జలం తద్గత మర్క-

బింబంవిహాయ సర్వం దివి వీక్షతేఽర్కఃఽ తటస్థ ఏతత్త్రితయావభాసకఃఽ స్వయం ప్రకాశో విదుషా యథాతథా॥' (వి.చూ. 221) ఘటము, జలము అందలి సూర్యప్రతిబింబము నను నీ సర్వమును ద్యజించి, వీనికి తటస్థముగ నుండి, వీనిని ప్రకాశింపజేయుచు, గగనమున స్వయంప్రకాశమున గల సూర్యుని బుండితులు, ఘటాది భిన్నముగ నెంచుచున్నారు. అట్లే దేహాది యాధ్యాత్మిక విషయములు అందుదోచు చిదాభాసాదికమునకన్యముగ, సతీతముగ బ్రహ్మము గలడని తాత్పర్యము. ఈ విధముగ నీ జలార్క-దృష్టాంతము క్రాంత సమగ్రముగ నద్వైతతాత్పర్యబోధ గావించుచున్నది. అద్వైత సిద్ధాంత ప్రతిపాదములగు యనేక సంశయముల నిది నివారణము గావించుచున్నది.

ద్విచంద్ర

ద్విచంద్రన్యాయముగూడ నధ్యాసకుదాహరణము. 'అక్షిదోషాద్ యద్వై కోపి ద్వ్యయవద్భాతి చంద్రమాఃఽ ఏకోప్యాత్మాతథా భాతి ద్వ్యయవ న్మాయయా మృషా॥' (అద్వై. అ. 4) నేత్రదోషముచే నేకమైయున్న చంద్రుడు ద్వ్యయముగా గోచరించునట్లు ఏకమైన ఆత్మయు, మృషయయిన మాయచే ద్వ్యయముగా గానుపించును. 'ఏకశ్చంద్రస్ద్వితీయవదితి' (బ్ర సూ. భా. 1. 1.) ఒక చంద్రుడు యిరువురుగా నగుబడునట్లు ఇందు కేవలము నేత్రదోషమే ప్రధానముగ నగును. అటులే మాయా ప్రభావమువనే నానాత్వము కల్పితమని, యీ దృష్టాంతము వక్కాణించును.

వివిధాకాశ

ఆకాశోపమానముగూడ బ్రశస్తము 'ఆత్మైకస్సర్వభూతేషు తాని తస్మింశ్చ ఖే యథా' (ఉ సా. 2. 15 9) సర్వభూతములయందును ఆత్మ ఏకముగనే యున్నది. అవకాశ రూప ఆకాశము సర్వవస్తువుల నేకముగ నుండును గదా ! 'జ్ఞః ఖమివై కరసోఽద్వయః' (ఉ సా, 2. 12 11) ఆకసము వలె నతడు ఏకైకరసుడు, అద్వయుడు. అతడు సర్వాంతరుడు గగనమువలె 'నిర్వికారోఽచలః శుద్ధోఽ.... ' (ఉ. సా. 2. 12. 19) నిర్వికార, అచల శుద్ధాదిక లక్షణుడు. అయినను 'కార్యభూతో యథాకాశ ఏక ఏవ న హి ద్విధా' (అద్వై. అ 6) కార్యభూతమైన ఆకాశము రెండుగాక నేకముగనుండు చందము ఆత్మయు నేకమే. కాని 'ఏకోపిద్వయవద్భాతి యధాకాశ ఉపాధితః' (అద్వై. అ. 8) ఏకమైయున్నను, ఉపాధిచే ద్వయముగా నాకాశము దోచురీతి, 'యథాఽకాశోహ్యపీకేశో నానోపాధిగతో విభుః । తద్భేదాత్ భిన్నవద్భాతి తన్నాశే కేవలోభవేత్ ॥' (ఆ. బో. 8) ఆకాశమువలె బ్రహ్మము సర్వవ్యాపియైయుండి, నానా ఉపాధిబలమున తద్భిన్నముగ భిన్నమువలె గానుపించును. ఉపాధినాశమున కేవలత్వము గలుగును ఎట్లన 'ఘట మఠకుడ్యావృత మాకాశం తత్తదాహ్వయం భవతి । తద్వదవిద్యావృత మిహ చైతన్యం జీవ ఇత్యుక్తః ॥' (ప్ర. సు. 106) ఘట, మఠ, కుడ్యములచే నావృతమైన ఆకాశము అట్లు వచింపబడుచుండునట్లు, అవిద్యావృతమైన ఆత్మ జీవుడని అనబడును. 'నానావిధత్వం కుంభానాం న యాత్యేవ యథా నభః । నానావిధత్వం దేహానాం తద్వదేవ న యామ్యహం॥' (అద్వై అ. 28) నానావిధములైన కుండలలో నాకాశముంటున్నట్లు, నానావిధ దేహములలో నాత్మనైన నే

నుందును. అనగా ఘటాకాజీమఠాకాశౌ మహాకాశే ప్రకల్పితౌ। ఏవం మయి చిదాకాశే జీవేశౌ పరికల్పితౌ ।।' (స్వా. ప్ర. 42) మహాకాశమున, ఘటాకాశ మఠాకాశములు కల్పింపబడినట్లు, నా చిదాకాశమున జీవేశ్వరులు గల్పితము. 'ఘటాభావే ఘటాకాశో మహాకాశో యథా తథా। ఉపాధ్యభావే త్వాత్మైష స్వయం బ్రహ్మైవ కేవలం।।' (స. వే. సి. సా. 694) ఘటనష్టమున ఘటాకాశము మహాకాశమే యగును. అటులే ఉపాధి నశింప ఆత్మ బ్రహ్మమే స్వయముగ నగును. మరియు 'ఘటాకాశజన్మనాశ గమనాగమనస్థితివత్సర్వశరీరేష్వాత్మనో జన్మమరణాదిరాకాశే నావిలక్షణః ప్రత్యేతస్య ఇతి।' (మాం. భా. 3. 9) ఆత్మకు నన్వయింపబడు జన్మమరణాది వికారములు, ఘటాకాశమునకు నన్వయించు గమనాగమనములవలె నుండును. 'న పరమార్థత ఇత్యభిప్రాయః' (మాం. భా. 3 3) అనగా నీ సృష్టి యధార్థముకాదు. అన్నియు మృషాకల్పితములే. 'యథాఘటేషు నష్టేషు ఘటాకాశో న నశ్యతి। తథాదేహేషు నష్టేషు ననశ్యామి సర్వగః॥' (అద్వై, అ. 29) ఘటములు నశించినను ఘటాకాశము నశింపదు. అట్లే దేహములు నశించినను సర్వగుడనై న నేను నశింపను, ఘటములు నశించినను, కల్మషవంతములైనను, మహాకాశమునకు ఎట్టి బాధయు కలుగదు. అంతియగాక ఘటాకాశమున ఘటాకాశము నశింపక, మహాకాశమే అగుచున్నది. అనగా సర్వదా అది మహాకాశమే అయియుండియు, ఘటోపాధిచే ఘటాకాశము నాబడి వ్యవహరింపబడుచున్నను, అది నామమాత్రమే గాని, అది సర్వదా మహాకాశమే. అట్లే కల్పిత దేహోద్యుపాదులచే పరివృతమై, ఆత్మ జీవుడని వ్యవహరింపబడుచున్నను, ఆత్మ ఎల్లప్పుడును అవిచ్ఛిన్న పరబ్రహ్మముగనే ఉండును ఉపాధినిరాసమున నది పరి

పూర్ణ బ్రహ్మముగనే రూపొందుచున్నది. అనగా, గల్పిత నామరూప ములు విడ నాడి, తన స్వభావసిద్ధస్థితి నుండునని యీ దృష్టాంతము వలన గ్రాహ్యము.

నావయాన

'పోతేన గచ్ఛతః పుంసః సర్వం భాతీవ జీచంచలం । తద్వదాత్మని దేహత్వం పశ్యత్య జ్ఞానయోగతః॥' (అ ఆ. 76) ఓడలో బోవునట్టివానికి బాహ్యమునగల స్వము చంచలముగా దోచునట్లు, అజ్ఞానవశమున నాత్మ య దు దేహాత్వాదులను జూచుచున్నాడు. అటులే 'ఫాలేన భ్రామ్య మా ణేన భ్రమతీవ యథామహీ' (అద్వై. ఆ. 42) నాగలి తిరుగునపుడు భూమిగూడ దిరుగునట్లు దోచును. అటులే మూఢ బుద్ధికి నిశ్చలమైన ఆత్మ చంచలమైనట్లు దోచును.

వివిధోదాహరణములు

యద్వన్మృది ఘటభ్రాంతిం శుక్తౌ వా రజత స్థితం। తద్వద్బ్రహ్మణి జీవ త్వం భ్రాంత్యా పశ్యతి న స్వతః॥' (అ.అ.59)మృత్తికయందుఘటభ్రాంతి యువలె, శుక్తి యందు రజత భ్రాంతివలె బ్రహ్మమునందు జీవత్వమును భ్రాంతిచేగాంచుచున్నాడు. సహజముగకాదు. అటులే 'యథామృదిఘటోనామ కనకేకుండలాబిధాఃశుక్తౌ హి రజతఖ్యాతిఃజీవశబ్దస్తథాపరే॥' (అ.అ 60) మట్టియందు కుండ యను నామము, సువర్ణమునందు కుండలనామము, శుక్తియందు రజతనామమువలె బ్రహ్మమునందు జీవనామము గలిగెను, అనగా జీవత్వము భ్రాంతులవలె గల్పితమేగాని, సత్యముగాదని తాత్పర్యము. అయినను 'పటత్వేన యథా పృథ్వీ పటత్వేనేవ తంతవః । వివిక్తితా

విమూఢేన దేహత్వేన తథాఽఽత్మతా ॥' (ఆ. ఆ. 1). పృథ్వి ఘటత్వ ముగను, దారములు పటత్వముగను నిశ్చయింపబడినట్లు ఆత్మ దేహత్వ ముగ మూఢునిచే నిశ్చయింపబడుచున్నది. మరియు నిట్లు మృత్తు ఘట రూపములొంది, నామరూప వ్యవహారమున ఘటేతరముగ దోచినను, యథార్థమునమృత్తుఘటాదికమునకుపాదానమగుటచే, కార్యాంతరముగనుండి కార్యాభిన్నముగనే నుండునట్లు, బ్రహ్మము దేహాదుల యందు అనుస్యూత ముగనే యుండి అభిన్నముగనే యుండును. (వి. చూ. 192). 'మృద్వి వేక దర్శినాం ఘటాదిశబ్దబుద్ధీ నివర్తతే' (చాం. భా. 6. 2. 4) అధిష్ఠాన మైన మృద్వివేకమున ఘటనశబ్దబుద్ధి నివర్తించునట్లు బ్రహ్మజ్ఞానమున, ఉపాధిగత మృషారూప దేహాది జీవత్వములు నివారించును, అదేవిధముగా 'లయే ఫేనస్య తద్ధర్మాద్రవాద్యాః స్యుస్తరంగకే । తస్యాపి విలయే నీరే తిష్ఠంత్యేతే యథా పురా॥ ప్రాతిభాసిక జీవస్య లయే స్యుర్వ్యావహారికే । తల్లయే సచ్చిదానందాః వర్యవసంతి సాక్షిణి॥' (వా. సు. 45, 46) మరుగు లీనమైన, దాని ధర్మములగు ద్రవాదులు తరంగమునను, తరంగము లయ మైన నీరమునను లయించునట్లు, సచ్చిదానందాది ధర్మములు, ప్రాతిభాసిక జీవుడు లయమైన వ్యావహారికుని యందును, అతడు లయమైన యథా పూర్వము సాక్షియందును లెలయుచుండును. ఈ దృష్టాంతముల మృదాది కము, ఘటాదులకు స్థూలముగ కారణమైనట్లు గోచరముగాని, యథార్థ మున మృత్తు నిర్వికారమైయుండ, నీ ఘటద్వారమున నామరూపములు మృత్తుపై అభ్యసింపఁబడియున్నవనియే తాత్పర్యము. సర్వానుభవసిద్ధమైన యీ దృష్టాంతమును సత్యదృష్టి బలిశీలించినచో, అధ్యస్తమైన నామరూప ములు వికారభూయిష్టములై, దేశకాల వస్తుకారణబద్ధమైయుండ, దీనికి

కారణమని వ్యావహారికముగ దెలుపబడుచున్న మృదాదికము నిత్యమై, నిర్వికారమై, కార్యవ్యాప్తమై యొప్పుచునే యున్నది. కార్యనష్టమున ఘటాదికము మృదాదికమున లయించుటగాక, తన అధ్యస్త నామరూపముల వీడి, స్వతఃసిద్ధ మృద్రూపమునే దాల్చుటయు గమనార్హము. అనగా రజ్జు సర్పధ్యాసలోవలె నిందును, అధిష్ఠానమైన మృత్తు, స్థిరమై, త్రికాలాబాధ్యమై యుండ, అధ్యస్తమైన కార్యము ఘటాదుల పూర్వాపరముల నభావములై తత్కాల సత్తామాత్రములై యున్నవి. అందుచే నీ దృష్టాంతముల గూడ ఆరంభణ, పరిణామవాదములుగాక, అధ్యాసనాఱడు వివర్తవాదమే నిరూపితమై, అద్వైతసిద్ధాంతమునే బలపరచునట్లు విదితము. ఆరంభణవాదము ప్రకారము మృత్తునుండి ఘటము జనింపలేదు. అటులే పరిణామవాదము ననుసరించి ఘటము, మృత్పరిణామముగూడ కాదు. కాని పూర్వదృష్టాంతములలో వలె మృదధిష్ఠానముపై నామరూపాత్మక ఘటాదికము భాసించి కాలాంతరమున నదృశ్యమగుటయే యిందలి ముఖ్యాంశము.

మరియు 'తక్రాదిలవణోపేతమజ్జ్లవణవత్ యథా.... అయఃకాష్ఠాదికం యద్వద్వహ్నివద్వహ్నియోగతః।' భూతి స్థూలాదికం సర్వమాత్మవత్ స్వాత్మయోగతః (అద్వై. అ. 19, 24) మజ్జిగలో నున్న లవణముచే నజ్జు దాని లవణముగనే భావించుచున్నటు కర్ర, యినుములకు అగ్ని సంయోగముచే నవియే అగ్నిగా వ్యవహరించునట్లు, ఆత్మ సాన్నిధ్యముగల సర్వము ఆత్మనెలెనేచూడబడుచున్నది. ఇచట అగ్ని అన్యమైయున్నను, కాష్ఠాదికముతో ననన్యముగ భావింపఁబడుచున్నది. అగ్నిత్వము కాష్ఠాదికమునకు సంప్రతించియున్నది. అటులే 'యథాశీతం జలం వహ్నిసంబంధాదుష్ణవద్ భవేత్। బుద్ధితాదాత్మ్యా సంబంధాత్

ములగూడ గ్రహించి సమన్వయింప యత్నించిరి. వీరు గురునానక్ అను చరులు, నిర్మల సంప్రదాయకులు, వర్ణత్రయమును చేర్చుకొనుచు, కోరాను పురాణముల యైక్యతను బోధించుచు, రామ రహీములొక్కడే అని తెలుపు దురు. ఉదాసీలు శ్రౌతులనబడుదురు. అనగా శైవసన్న్యాసులకు స్మృతులు ప్రధానమగుచుండ వీరికి శ్రుతులే ముఖ్యము. స్మార్త సన్న్యాసులకే సన్న్యాసనామముగాని శ్రౌతులకు ఉదాసీ నామము ప్రధానమనియు వీరి వాదము. వీరికి వేదాంతమే ప్రమాణము. దశనామ సన్న్యాసులవలనే కాషాయ, కమండల ధారణము గావించెదరు దండముమాత్రముండదు. ఉదాసీ సంప్రదాయమును నానక్ పుత్రుడైన శ్రీ చంద్రుడు నెలకొల్పెనని యందురు. కాని, అతడు దాని పునరుద్ధరించినట్లు చరిత్ర. వీరి సంప్ర దాయము సనకునితో ప్రారంభించి, అందు డెబ్బది మూడవ గురువైన శ్రీచంద్రునితో విస్తరించినట్లు సంప్రదాయము. ఈ సంప్రదాయమున శైవులు నాగులని, వైష్ణవులు దాసులని బరమహంసలు ఆనందులని యందురు. వీరి హిందూధర్మములనే అనుసరించెదరు సింధు పంజాబు లలో వీరు విస్తారముగ నుండిరి. ఉజ్జయినీ నగరమున వీరి పరమహంస ఆస్థానము గలదు. కాశీ బృందావనములో గూడ వీరి మఠములు గలవు. నిర్మల సంప్రదాయమును గురుగోవిందుడు స్థాపించెను. వీరి నామాంత మున సింగ్ ఆని పట్టముండును.

ఉత్తర ప్రదేశమున కబీర్ పరమహంసలగు మరియొక సంప్ర దాయము గలదు. హంసకబీరులనియు వీరికి నామాంతరము. వీరును కాషా యధారులే. వీరు పంచములగూడ సన్న్యాసమునకు గైకొందురు. వీరికి జ్ఞానమార్గమే ప్రధానము. యోగమును కొంచెమనుసరించెదరు. వీరు నిత్య

సమాధిలో నుండ సాధన గావించెదరు. హింసకబీరులతో సంబంధములేని కబీర్ పంథా సంప్రదాయము ప్రసిద్ధముగ గలదు. కబీరు శిష్యుడైన భోగ దాసు కబీరువచనముల జేరదీసి ప్రచారముజేసెను. వీరికి సాధన ప్రధానముగ నుండి, దానిని 'శ్రౌతశబ్దయోగ' మందురు. దీనినే చాలవరకు రాధా స్వామి సంప్రదాయమువారు అనునరించెదరు. కబీర్ పంథా సన్న్యాసులు శుక్లవస్త్రములనే ధరించెదరు. తిలకమునుంచెదరు. తులసిమాలను కంఠమున ధరించెదరు. ధాస అనియు భగత అనియు శబ్దములు వీరి నామాంతరమున సన్న్యాసులకుండును. వీరు విగ్రహారాధనము చేయక, మందిరములనొకచోకముగనుండు వేదికపై పుష్పములనుంచెదరు.

వైష్ణవమున దాదుపంథా చాలముఖ్యము. కబీర్ పంథాను అనుసరించియే యిది యుండును. దీని పరబ్రహ్మ సంప్రదాయమందురు. వీరు జయపూర్ ప్రాంతముల ప్రబలము. దాదు క్రీ.శ 1544 లో జనించి, 1603లో సిద్ధిపొందెను. హిందూమహమ్మదీయ సఖ్యతయే అతని గమ్యము. శిష్యుడు కాకపోయినను కబీరుని యితడు స్తుతించును. ఈ సంప్రదాయము వారికి విగ్రహారాధనము, తపస్సులు, తీర్థయాత్రలు కూడదు. ఇతని రచనములు 'అంగబంధు' లనబడును. వీరి మఠముల దాదు ద్వారములని యందురు. వేదాంతము వీరి దృక్పథము. భక్తి కర్మములు గాక సహజస్థితియే వీరి సాధనావిధానము. రాముని స్మరించుచు, నీ రాముడు పరబ్రహ్మము అని యందురు. వీరిలో గృహస్థులు వస్త్రధారులనియు, యోధులు నాగులనియు, సాధకులు విరక్తులనియు విభజ్యము. విరక్తులు కాషాయమును ధరించి, సొరకాయ బుర్రల పాత్రలుగ నుపయోగించెదరు. వీరికి

దాను శరణ శబ్దములు నామములకుండును. కొందరు నల్లవస్త్రములగూడ ధరించెదరు. వీరికి తిలకము, మాల, మొదలగు బాహ్యచిహ్నము లెవ్వియు నుండవు. ఇతనికిగల 152 మంది శిష్యులలో 52 మంది పీఠముల స్థాపించిరి. వీనికి 'తంబ' అనగ 'స్థంబము' లందురు ఈ సంప్రదాయమువారు వేదాంతమున బ్రవీణులు. పంజాబు దేశమున క్రీ. శ. 1792లో జనించి, 'విచారిపాగర' 'వృత్తిప్రభాక' రాది ఉద్గ్రంథముల రచించి, ప్రఖ్యాతి నార్జించిన సాధు నిశ్చలదాసు యీ సంప్రదాయమునకు జెందినవాడు. 'విచార సాగరము' అనేక పీఠములలో నిత్యపాఠ్య గ్రంథముగ విరాజిల్లి యున్నది. వీరిలో నాగ విభాగమువారు యుద్ధకుశలులుగా గీర్తినార్జించిరి.

ఈ విధముగ శంకరానంతర కాలమున, దేశవ్యాప్తముగ బ్రబలిన సన్న్యాస సంప్రదాయములు అసంఖ్యాకములు. వాని చరిత్రాకథనము చాల విస్తారము కష్టసాధ్యము. యుగుల బ్రఖ్యాతములై దేశవ్యాప్త వినూత్న సంస్కారముల నుద్బోధించినవి పెక్కు యింకను గలవు. కాని వాని నన్నింటిని నామమాత్రముగనైన బేర్కొనుట ప్రత్యేక గ్రంథ పరిమాణమును మించును. అట్టిచో వాని వివరములు ప్రముఖ వ్యక్తుల వివరముల నుల్లేఖించుట బ్రస్తుతము మన గమ్యమున కప్రస్తుతము.

దయానంద

అయిననను పందొమ్మిదవ శతాబ్దమున మొలకెత్తిన రెండు సంప్రదాయముల సూచింపక, యీ భాగమును ముగింప న్యాయముగాదు. అవియే

దయానందుని ఆర్య సమాజము రామకృష్ణుని పరమహంస సంప్ర దాయము ఈ యు భ య ము అ త్యా ధు ని క పా శ్చా త్య విజ్ఞా న వ్యామోహితుల గూడ సంస్కరించి, ఆర్షధర్మమునకు మరల్చిన ఉత్కృష్ట శక్తులు. దయానందుడు సరస్వతి దశనామ సన్న్యాసి. ఇతడు సౌరాష్ట్ర మున క్రీ త. 824 వ సంవత్సరమున జనించెను. మూలశంకరుడని ప్రథమ నామము. ఇతడు హిందూధర్మోద్ధారకుడు. వివాహ ప్రయత్నము నుండి తప్పించుకొని, గృహము బాసి దేశాటనము గావించి, బ్రహ్మా నందు నాశ్రయించి, విద్యనార్జించి, నర్మదా తీర వాసియైన పరమానంద సరస్వతినుండి ఆశ్రమస్వీకారము గావించెను. సంస్కృతభాషా పాపీ ణ్యము అసాధారణముగ సంపాదించి, ఆ భాషా సంప్రదాయములచే సహ స్రాదిక సభల ముగ్ధుల గావించి, తన అనుచరులుగ గావించుకొనుటలో దురంధరుడు దయానందుడు. దశనామ సంప్రదాయమునకు జెందినను అటగల విగ్రహారాధనాది విషయములు నచ్చక, 1877 లో ఆర్యసమాజ మును అతడు స్థాపించెను. అతని గ్రంథము 'సత్యార్థ ప్రకాశిక'. ఈ గ్రంథమున సర్వవిషయముల నితడు కూలంకషముగ జర్చించెను. ఇతనికి వేదములే ప్రమాణములు. వేదములకు సవివరభాష్యమును రచించెను. చాతుర్వర్ణములకు ఉపనయన సంస్కారమును, సన్న్యాసమును యితడు ఒసగెను. ఆర్యసమాజముచే స్థాపింపబడిన 'గురుకుల' విద్యాస్థానములు చాల ప్రశస్తి నార్జించి శిక్షణమున గీర్తి గాంచినవి. అనుచరులలో శ్రద్ధా నందుడు చాల ప్రధానుడు ఇతడు శుద్ధి సంఘమును నెలకొల్పి మహమ్మ దీయుల హింసామతమునకు జెర్చుకొన ప్రారంభించి, పూర్వములేని క్రొ త్త విధానమును ఆర్యధర్మమున నేర్పరచెను.

———

రామకృష్ణ

ఉపనిషత్తుల దెలియబడుటకైన జాలని అల్పసంఖ్యాకులై రాజాధి రాజులు కేర్మోడ్చి నమస్కరించినను తలలెత్తని సన్న్యాసులు, పురాజేతి హాసకాలమున, నధిక సంఖ్యాకులై రాజాస్థానములగూడ ప్రవేశించి, సము చిత గౌరవమర్యాదల జూరగొనుచు, వారికాధ్యాత్మికవిద్య నుపదేశించి శిష్యులనుగ గావించుకొనుచు, దమ ప్రాబల్యమును సంఘముపై నిలుప డింపజేసికొని, మహావీర బుద్ధ కాలముల నింకను విజృంభించి, రాజుల దమ బానిసలుగ గావించుకొని, దేశవ్యాప్తముగ సన్న్యాసుల జేర్చికొని, వ్యాపింపజేసి, దేశమెల్లెడల ఆదర్శ సన్న్యాసమూర్తుల సృజించి, ప్రజానీక మునకు ప్రసంగములద్వార ఆధ్యాత్మ విద్యావిభూతిని సన్నిహితము జేసి, ఆర్షధర్మాచరణమునకై రాజశాసనముల ద్వారమునగూడ ధర్మ ప్రబోధముల ప్రచారము సాగించి, శంకరాచార్యుని ధీకుశలతను ఆప్యాయతతో నాస్వాదించి, విద్యావైదుష్య ప్రభావముచే దేశమున బ్రామాణిక గ్రంథ ముల నెలకొల్పి, సర్వవ్యాప్త గౌరవ ప్రవృత్తులనార్జించి, రామకృష్ణ వివేకానంద యుగ్మముద్వార దేశపరిధుల దాటి, పూర్వ సంకుచితత్వ ముల ద్రుంచి, మహాసముద్రముల లంఘించి, ఖండఖండాంతరముల జొచ్చి, సంస్కృత ప్రాకృత భాషావధుల, హైంద హైందవేతర వ్యత్యా సముల, ప్రాచీనాధునికాచార తారతమ్యముల భేదించి, సర్వతోముఖ సర్వా వలంబనీయ సన్న్యాసాదర్శముగ బరిణమించుట గమనార్హము. ప్రత్య క్షముగ నీ సంప్రదాయమును రామకృష్ణుడు నెలకొల్పకపోయినను, అతడే భావాదర్శముల వివేకానందునకు ప్రసాదించి, యీ సంప్రదాయమునకు

మూలకారణమై, ఆరాధ్యదేవతయై విలసిల్లెను. అయినను దాని చిత్రించి, నియమించి, విజృంభింపజేసిన వివేకానందుని సర్వశక్తిత్వము అసమానము. యువక సన్న్యాస చక్రవర్తియైన శంకరుడు, పూర్వము భరత ఖండమునగల భారతీయ సంప్రదాయములతోడమాత్రమే పోరాడి, తన విధానమును స్థాపింప, నీ యువక యతి సార్వభౌముడు దేశావధుల దాటి, అన్య మత, సంప్రదాయ సంస్కారములుగల పాశ్చాత్యఖండముల వేదాంత కేసరివలె గర్జించి, వేదాంత విద్యాప్రబోధ గావించి, పండితుల లొంచి, మఠముల స్థాపించి, ఆపరశంకరుని వోలె అచిరకాలమున ప్రపంచవ్యాప్త కీర్తి నార్జించి, నలువది సంవత్సరములు రాకబూర్వమే సిద్ధిబొందెను. చాతుర్వర్ణముల వారికేగాక మతేతరులకుగూడ, స్త్రీలకు గూడ నీతడు సన్న్యాసము నొసంగుట గమనార్హము.

అంతియగాక, సన్న్యాసి 'ఆత్మనో మోక్షార్థం' అను లక్ష్యమున కుచితముగ 'జగద్ధితాయ చ'అను పరమ లక్ష్యమునుగూడ జేర్చుకొనవలయునని ప్రబోధించి, జ్ఞానముతోబాటు వైదిక కర్మమునుగాక, నిష్కామ కర్మమునుగాక సేవా కర్మమును సముచ్చయపరచి. ఆ ప్రజాసేవాపరతి సన్న్యాసాశ్రమస్థాపనముతోబాటు ఆదర్శ విద్యాలయ స్థానములను నెలకొల్పి. ఆత్మమనముల కుపయుక్తముగనుండి, అతి ప్రధానముగ నుంపవలసిన కాయపంజేమమునకై వైద్యాలయముల గూడ స్థాపించెను. అంతియగాక, దేశమున నెట్టి యుపద్రవమేర్పడినను, అందు దుఃఖితులగు ప్రజాసేవకైయీ సంప్రదాయ సన్న్యాసులు, బ్రహ్మచారులు ముందడుగు వేయుచు ప్రజా గౌరవాదరణములనేగాక, ప్రభుత్వ సహకారమును గూడ దమవిస్పూర్తి సేవాపరత్వమున నార్జించియున్నారు. ఒక్క భారతదేశమునసే

గాక, యావత్ప్రపంచమున నది వ్యాపించి, సర్వదేశముల నత్యధిక గౌరవము నార్జించి, సన్న్యాసులన వీరే అను నూత్నాదర్శమును నెలకొల్పినది. ఇట్టి అసాధారణ కార్యనిర్వహణమునకు సామాన్య ప్రజ్ఞాశీలురు జాలరుగాన, నీ సంప్రదాయము 'పండిత' మతముగ బేర్వడసి, సంస్కృతాంగ్ల విద్యానిధులకు స్థానముగ చిరకీర్తి, నార్జించినది. యావత్ప్రపంచమున భారతీయ సన్న్యాస ఔన్నత్యమును ప్రకటించి, సర్వత్ర జోహారులందుకొనుచున్నదీ సంప్రదాయము. ఈ విషయమును సౌరభము నానారవదియైన సమన్వయఖండమున బహుళముగ గాంచెదముగాక. ఇతర సంప్రదాయముల సన్న్యాసుల సంఖ్య తగ్గిపోవుచున్నను, రామకృష్ణ సంప్రదాయమున నధికులగుచు నింకను జాలకున్నారు. అందుచే నీ సంప్రదాయము దేశమును, సంస్కృతి మూలముల నెఱుగ గదలించి నదియు ప్రపంచమునగల ప్రస్తుత వ్యాప్తి ప్రఖ్యాతులే నిదర్శనము.

— —

ప్రస్తుత కర్తవ్యము

ఇట్లు Sadhuism began as individual asceticism and has developed into a religio-social institution.[167] సన్న్యాసము వ్యక్తిగతముగా ప్రారంభించి, క్రమముగ మత, సాంఘిక, సంస్థగ పరిణమించుట గాంచియున్నాము. సన్న్యాసుల వియమరూప త్యాగమంతయు సంఘటితమై, వారి అద్భుత శక్తుల వివిధరీతుల ప్రపంచ

167. Prof. G. S. Ghurye : Indian Sadhus, p250.

విషయముల విస్తరించి, అశక్యముగాక వారి ఏకాగ్ర సాధనాపటిమచే అత్యద్భుత శక్తి వంతములై, ఆసాధారణ శక్త్యుత్తేజముప ఆధ్యాత్మిక, ధార్మిక రూపాంతరములనొంది, ప్రపంచమున ప్రవేశించి, ఆదర్శవంతమైన మానవాభ్యుదయకారణ సంస్కృతీ ప్రభావమునకు ఆజేయమగు శక్తిని ప్రసాదించుటయు మనము గాంచియున్నారము. అంతియగాక నీ త్యాగ ధనుల సాధనాఫలిత భావపరంపరయే ప్రపంచ సంస్కృతీ రూపమును దాల్చి, గార్హస్థ్య ధర్మమును రూపొందించినదనుట అతిశయోక్తి గానేరదు. బాల్యాదిగ ఆత్మోద్ధరణ వ్యాజమున జేతికి, నోటికి, అందుచున్న సర్వ విషయముల త్యజించి, ఉగ్రారణ్యముల అన్నాహార నిద్రాదుల విస్మరించి, అవ్యయానంద లేశమును జూరగొని ఆనందించి, దానిని ప్రజానీకమున కందించు నిష్కామ నిస్వార్థ ప్రేమతో లోకమున దుమికి, ఉన్మత్తునివలె దేశముల బర్యటించి, యింటింట దిరిగి, తన ఆనందానుభూతిని శాస్త్ర యుక్తులతో బోడించి, ప్రబోధించి, సంఘము సుధరించిన సన్న్యాస లోకమునెంతని కొనియాడగలము? వారి అవ్యాజమైన కృషిఫలితముగనే సంఘమున ధార్మిక తత్త్వముద్భవించుట సత్యము. వారి మూర్తులే ధార్మిక జీవన విధాన ప్రబోధకములు ఘుర్యే వాక్యములలో But it is not known to the world at large that long before Mahavira and Budha, there were Indians who were not only ascetics themselves but also ready to convince others that renunciation and withdrawal from the world was the only right conduct of life, who have been long enshrined in Indian tradition as spiritual personalities and benfactors of the human race [168]

168. Prof. G.S. Churye : Indian Sadhus, p 4.

ఆధ్యాత్మిక తత్త్వస్వరూపులై, మానవోద్ధారకులై, భారతీయ సంప్రదాయముల జిరకాలము అధిష్ఠించి, తాము సన్న్యాసులై ప్రపంచము నుండి వైదొలగి, త్యజించుటయే యథార్థముగ నుత్తమ మార్గముగ నితరులకు సమ్మతముగ బోధింపగలిగిన సన్న్యాసులు భాశతదేశమున మహావీర, బుద్ధులకుబూర్వమే అతి ప్రాచీనకాలమునుండి గలరని ప్రపంచమునకు దెలియదు. అందుచేతనే 'కాషాయదండమాత్రేణ యతి పూ జ్యో న సంశయః' కాషాయదండములమాత్రము జూచి యతి పూజింపబడవలెను, సంశయము వలదు అను శాస్త్ర వచన చందము ప్రపంచమున నీ సేవా రతులు, త్యాగధనులు, ఆదర్శమూ ర్తులు, సన్న్యాసులు, ఆరాధ్య దేవత లై వెలుగొందుట విస్పష్టము. కేవలము నిరక్షరాస్య ప్రజానీకమునసేగాక పూర్వమునుండియు పండితబృందమునను, మరియు వివేకానంద త్యాగ ఫలితముగ నాధునిక విజ్ఞానప్రపంచమున అత్యధిక పూజ్యభావమును స్థాపించుకొనియున్నది సన్న్యాస విధానము. ఆ విధముగ Indian Sadhuism is thus seen t be a process of long evolution. It has shown great vitality and readiness to adopt itself to changing circumstances without foregoing its fundamental principles.[169] భారతీయ సన్న్యాసము ఒక సుదీర్ఘ పరిణామవిధానము. పరిసర పరిస్థితుల ననుసరించి మార్పుచెందుటకు సంసిద్ధమై యున్నను, ముఖ్య సూత్రముల విస్మరింపక అద్భుత శక్తి యుక్తముగ ప్రకాశించుచున్నది. పూర్వము సంఘీభావము, సహకార విధానములు లేని సన్న్యాస సంఘములుగూడ ఘుర్యే వాక్యములలో

169. Prof. G.S. Ghurye : Indian Sadhus, p 265.

his example has re-awakened Indian sadhus to the need of wider organisation and propagations.[169] వివేకానందుని ఆదర్శము, అధికతర నిర్మాణాత్మకదృష్టి చేతను, ప్రచార పద్ధతుల ఆవశ్యకతను భారతీయ సాధులోకమునకు జూపించి, వెలుగు బాట యగుటచే సాధుగణము ప్రస్తుత కాలమున పూర్వముకంటె అధిక తర గౌరవనీయులై యున్నారని గ్రహించుట ముఖ్యము.

కాని, ప్రస్తుత ప్రపంచమున విశాలదృష్టి కొరవబడుటచే గ్రామ ముగ సాధులోకమును శాసనముల బంధించి, నిరోధింప నెవరికిని సాధ్యముగాని రాజకీయ విప్లవకారులు, చోరులు, మొదలగు వేషధారులు యీ వేషముల ధరించి, సంఘ విద్రోహ కార్యముల గావించుచుండుట కారణముగ నీ పవిత్ర సంప్రదాయమును, ముఖ్యముగ పోలీసుశాఖోద్యోగులు మిగుల హింసించి బాధించుచుండుట సాధువ్యతిరేక ప్రకటనలు ప్రచారములు సాగించుచుండుటచేతను, ప్రస్తుత రాజకీయ నాయకులలో నధిక సంఖ్యాకులు నాస్తికులై, వేదాంత సంస్కృతీ రహితులై, పూర్వ సన్న్యాసులనుండి తాము గ్రహించియున్న అమూల్య విజ్ఞానసంపదను విస్మరించి, సన్న్యాస వ్యతిరేకతను జూపించుటచేతను, సాధుజనము పూర్వమువలె ధైర్యముగ ధర్మోద్ధరణ కార్యముల బూన నంసిద్ధమగుట లేదు. అందుచేత ప్రస్తుతము దేశమున నైతిక పతనము ఏర్పడి, ప్రభుత్వమునకుగూడ నలవికాని పరిస్థితులేర్పడినవి. సన్న్యాసుల పూర్వ ప్రభుత్వములవలె ప్రభుత్వము వినియోగించుకొననేరకపోవుటయే కారణ మని వేరుగ జెప్పవలసిన అవసరములేదు. అట్టి చర్యకు బూనుకొనలేక

169. Prof. G. S. Gourye : Indian Sadhus, p 265.

నీమత్స్య లోకసభలో సాధుసంస్కరణ శాసనమొక్కటి ప్రతిపాదనమై, సభలో నెల్లరు వ్యతిరేకులగుటచే ఉపసంహరింపబడియున్నది. రాజకీయములతో సంబంధములేని విధముగ, ప్రభుత్వాధినేతల అదుపు ఆజ్ఞలు లేక స్వతంత్రముగ సమర్థులగు సన్న్యాసుల, ధార్మిక ప్రబోధము, దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణము గురుకులాశ్రమ విద్యావిధానము, మొదలగు కార్యముల ప్రభుత్వము వినియోగించుకొనుచున్నచో క్రమముగ సంఘమున ధార్మిక ప్రవృత్తులధికమయి, వేషధారి సాధువుల సంఖ్య క్షీణించిపోవును ప్రజానీకమును గ్రమబద్ధమొనరింపగల శాసనములే యిట్టి వేషధారుల కుపయుక్తమగుచునే యున్నవి. కాని యథార్థ సాధువు నెరింగి, వానికుపయుక్త పరిస్థితుల గల్పించి, వాని దేశముపయోగించుకొనువిధానమే ప్రస్తుతమాలోచనీయాంశము. దానికై ప్రభుత్వము, సన్న్యాసులు కలిసి ఆలోచించుకొని నిర్ణయించుకొందురుగాక. ఈ సందర్భమున లోకసభలో కేంద్రమంత్రి B. N. Datar బి. ఎన్. దాతార్ వాక్యములు విచారణీయములు, I urge upon the House to remember tha manifold services rendered to the mankind by the sadhus and sannyasis from time immemorial..... What are the qualifications of district magistrates to go into the credentials of sannyasis?[170] అనాది కాలమునుండి సాధు, సన్న్యాసులు మానవకోటికి గావించిన అసంఖ్యాక సేవల స్మరింపవలయునని లోకసభకు హెచ్చరించుచున్నాను. సన్న్యాసి అర్హతల విచారింప మండల న్యాయాధ్యక్షుల అర్హతలేవియో?

---

170. B. N. Datar : Indian Express, 25—8—1957.

No selfish aim, no tie, no bond,
To me do each and all respond,
Impersonal Lord of foe and friend,
To me doth every object bend.
Swami Rama Tirtha.[171]

స్వార్థమన లేదు, బంధపాశములు లేవు,
అనుసరించెదరెల్లవారట్టి నన్ను.
శత్రు మిత్రుల నిర్గుణ చక్రవర్తి
నైన నాయందు దలయొగ్గు నఖిలజగతి.

(శ్రీ అనుభవానందస్వాము)

---

171. Swami Rama Tirtha : The Complete Works.

ఓం

శ్రీ శంకరాద్వైత సిద్ధాంతము

ఉపోద్ఘాతము

ప్రాశస్త్యము

వేదాంత సిద్ధాంత నిరుక్తిరేషా
బ్రహ్మైవ జీవః సకలం జగచ్చ ।
అఖండ రూపస్థితిరేవ మోక్షో
బ్రహ్మాద్వితీయం శ్రుతయః ప్రమాణం॥
వివేకచూడామణి.479

జీవుడును సకలజగత్తునుగూడ బ్రహ్మమే యని వేదాంత సిద్ధాంత నిర్వచనము. మోక్షము అఖండరూపస్థితిమాత్రమే. బ్రహ్మము అద్వితీయము. వీనికి శ్రుతియే పరమ ప్రమాణము అనుటయే శంకర సిద్ధాంత ముఖ్య తాత్పర్యము. చక్కగా శంకరుడు పై శ్లోకమున నొక్కమాటలో జెప్పినటుల పర్యవసానమును దేల్చి తెలిపియున్నాడు. అటులే 'శ్లోకార్ధేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోటిభిః । బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః ॥' కోటి గ్రంథ సముచ్చయముచే

దెలుపబడిన తాత్పర్యమును అర్ధ శ్లోకమున వచించెద. బ్రహ్మమే సత్యము, జగత్తు మిథ్య. జీవుడు అన్యముగాక బ్రహ్మమే యనియు శ్లోకరాజము బోధించుచున్నది సూక్ష్మ దృష్టి యోచించుచో 'వక్తవ్యం కిము విద్యతేఽత్ర బహుధా బ్రహ్మైవ జీవః స్వయం । బ్రహ్మైతజ్జగదాపరాణు సకలం బ్రహ్మద్వితీయం శ్రుతేః ॥ బ్రహ్మైవాహమితి ప్రబుద్ధమతయంః సంత్యక్త బాహ్యాః స్ఫుటం బ్రహ్మీభూయ వసంతి సంతత చిదానందాత్మనైవ ధ్రువం॥' (వి. చూ. 395) వివరించి ఎక్కువగ చెప్పగలిగినదేది గలదు? జీవుడు స్వయముగ బ్రహ్మమే యగును. అణుజగత్పర్యంత సకలము బ్రహ్మమే ఆ బ్రహ్మము అధ్వితీయమని శ్రుతి. బ్రహ్మమే నేనను గ్రహణమున నుత్తీర్ణబుద్ధులై, బాహ్యస్మృతిని ద్యజించి, మహాత్ములు బ్రహ్మీభూతచిత్తులై చిదానందమగ్నత వసించుచున్నారు అనుటయే పరమార్థమై 'వేదహృదయం పరమార్థమద్వైతం చ' (స. సు. భా. 2.20) అద్వైతమే వేదహృదయమును పరమార్థమును ఆగుటచే . 'అద్వైతం సుఖరూపం దుస్సహదుఃఖం సదాభవేత్ ద్వైతం' (స్వా. ని. 55) అద్వైతము సుఖ స్వరూపమైయుండ, ద్వైతము సదా దుస్సహమైన దుఃఖరూపమగుటచే, 'ఆనందరూప మద్వైతం' (స్వా. ని. 56) ఆనందరూపాద్వైతమునే 'కిం పారిమార్థికం స్యాత్ ? అద్వైతం' (ప్ర. ర. 60) పారమార్థిక మెద్ది ? అద్వైతమే అనియు 'సదిదయం పరమాద్వైతం స్వస్మాదన్యస్య వస్తునోఽభావాత్' (వి.చూ. 228) స్వాత్మేతభారి వస్తువుయొక్క అభావస్థితియే పరమాద్వైతమను దృఢజ్ఞానమునకై 'అద్వైతమేవ సత్యం తస్మిన్ ద్వైతం న సత్య మధ్యస్తం । రజతమివ శుక్తికాయాం మృగతృష్ణాయామివోదకస్ఫురణం॥' (స్వా. ని. 5) అద్వైతమే సత్యము. శుక్తియందు రజతము.

ఎండమావులో నుదకము స్ఫురించునట్లు అద్వైతమునందు ద్వైతము అధ్యస్తమని యుక్త్యనుభవముల ద్వారా గ్రహించి 'అద్వయత్వమతః సిద్ధం ప్రమాణైరఖిలై. రపి ; నైవాత్ర సంశయః కార్యః బ్రాహ్మణైః బ్రహ్మవాదిభిః ॥' (మ వా ద.120) శ్రుత్యాది సర్వప్రమాణములచేత విచారించినను అద్వైతమే నిశ్చయమైనది. కావున నీ విషయమున నెట్టి సంశయము లేక బ్రహ్మ జిజ్ఞాసువుకై ఉండవలయునని నిశ్చయించుకొనుటయే ముముక్షువుల కర్తవ్యము, 'ఎతావానుప దేశః ఏతద్వేదానుశాసనం, ఏషా పరమనిష్ఠా, ఏష పురుషార్థకర్తవ్యతాంత ఇతి' (బృ. భా. 4.5.15) ఇదియే ఉపదేశము, యిదియే వేదతాత్పర్యము. యిదియే పరమగమ్యము, యిదియే పరమ పురుషార్థము, కర్తవ్యము అనియే శంకరాద్వైత సిద్ధాంత తాత్పర్యము. అందుచే 'యస్మాత్పరికార శతేనాపి నిరూప్యమాణే తత్త్వే నేతి నేత్యాత్మైవ నిష్ఠా నాన్యా ఉపలభ్యతేతర్కేణ వా ఆగమేన వా ; తస్మాదే వామృతత్వ సాధనం యదేతన్నేతి నేత్యాత్మపరిజ్ఞానం సర్వ సంన్యాసశ్చ ఇత్యేత మర్థమువసంజిహీర్ష్నాహ (బృ భా. 4 5.15) శతధా ఆత్మ ప్రతిపాదితమై యున్నను, 'నేతి నేతి' విధాన ఫలితముగ నిలుచు ఆత్మయే పర్యవసానము. వేరేదియుదర్శనముచే శ్రుతులచే గానబడదు. అందుచే 'నేతి నేతి' విధాన జనితాత్మజ్ఞానము, సర్వసంగ పరిత్యాగములే అమృతత్వసిద్ధి కుపాయములని శంకర నిశ్చయము.

అట్లగుటచేతనే The Vedanta of Sankara, in its different aspects, is an attempt to follow out the Upanishadic idea of the unity of all existence to its logical conclusion 172

172. Prof Satishchandra Chatterjee : An Introduction to Indian Philosophy, p 469

శంకర వేదాంతము, సర్వవిషయముల నౌపనిషద సర్వైకత్వమును, దార్కిక నిర్ణయమున నిశ్చయింప యత్నముగ నున్నదని నతీశచంద్ర భట్టర్జీ నిశ్చయించియున్నాడు. అసలు యధార్థమును యోచించుచో నను భవరహిత స్థితిలో నీ జ్ఞాతృ జ్ఞేయ సంబంధ ద్వైతముగాని, అనుభవములో

Subject and object coincide in the same. 173 కర్త కర్మ లేకమై, absorption into our own Self 173 స్వాత్మ మగ్నత నొంది, comes to the great intelligence. 'అ హ ం బ్రహ్మాస్మి.' 173 నేనే బ్రహ్మమునను సర్వోత్కృష్ట జ్ఞానము గలుగునని డాక్టరు పాల్ దేవపేన్ వక్కాణించియున్నాడు. అదియునుగాక సాధకుడే గాక సర్వప్రపంచము నేకత్వానుభవమునకే పర్యవసించునదనియు,

Every action of our lives, the most material, the grossest, as well as the finest, the highest, the most spiritual, is alike tending towards the one ideal, the finding of Unity. 174 లౌకికము, స్థూలము, మరియు నతి సూక్ష్మము, సర్వోన్నతమును సంపూర్ణ పారమార్థికములయిన సర్వప్రవృత్తులును ఏకత్వానుభూతికై అ యాదస్యప్రాప్తికై యేగుచున్నవని వివేకానందుని ప్రపంచ తత్త్వవివరణము. అనగ మనకు దెలిసినను, దెలియకున్నను సర్వప్రపంచము ఆ యద్వైతాను భూతినే కాంక్షించుచున్నది. కావున ఆ పరమ రహస్యము నెరింగి 'యదేవ విద్యయా శ్రద్ధయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి' (ఛాం. 1.1. 0) ఏ కృషిని తెలిసికొని, శ్రద్ధగా నాచరించెదమో అది బలవత్తర

173. Prof. Paul Deussen · The Philosophy of vedanta, p5.
174. Swami Vivekananda : The Complete works, Vol 6, p 2.

మగునను శ్రుతిన్యాయము ననుసరించి, జిజ్ఞాసువు గ్రహించి యత్నించుచో నచిరకాలమున గమ్యమును జేరగలుగుచున్నాడు. ఇట్లుపదిష్టమైన శంకరాద్వైత సిద్ధాంతము శ్రుతిబద్ధమై, సూత్ర తాత్పర్యాను గుణమై, is one of the most valuable products of the genius of mankind in his researches of the eternal truth.[175] పరమార్థ సత్యాన్వేషణమున నొక అమూల్య మానవ ప్రజ్ఞాశక్తి ఫలితమని దేవసేన్ ఘంటాపథముగ వక్కాణించియున్నాడు. అద్వైత వాదము సాంఖ్యాది వాదములగల ప్రకృతి పురుష ద్వైతనివారణమున కై సర్వైకత్వరూప అద్వైతసిద్ధాంత ప్రతిపాదనార్థమై, ప్రస్తుత భౌతిక విజ్ఞాన శాస్త్రమువోలె ముందుకు సాగిపోయినదని వివేకానందుడు వచించెను.[176] ఈ శంకరాద్వైత వాదముగాక యితర ప్రాచీన సిద్ధాంతము లెవ్వియును అధునిక భారతీయ చిత్తవృత్తులకు సమ్మతము కావనియు సీతానాథతత్త్వ భూషణుని వచనము. Sankara's system is unmatched for its metaphysical depth and logical power. Thought follows thought naturally untill Advaitism is seen to complete and crown the edifice[177] పారమార్థిక నిగూఢత్వమున, దార్శనిక సామర్థ్యమున, శంకర సిద్ధాంతము అసమానము. అద్వైతవాదము సంపూర్ణమై శిఖరము నధిరోహించువరకు

175. Prof. Paul Deuss n The Philosophy of Vedanta, p 2.
176. Swami Vivekananda : The Com, lete works, Vol 3 p 5.
177. Dr.S. Radhakrishnan:Indian Philosophy, Vol.2 p 657

భావపరంపరలు స్వాభావికముగ నిండు పరుగులెత్తునని రాధాకృష్ణ పండితుడు సంస్తుతించెను ఉపనిషత్తుల దోచు పరస్పర వైరుధ్యమును గ్రమమొనరించి, వానినుండి యొక సమగ్ర సిద్ధాంతమును రూపొందించుట శంకర సిద్ధాంతమే జేయగల్గెను అని కల్నల్ జకోబ్ పండితుడు కొనియాడెను 178 అందుచే శంకర అద్వైతసిద్ధాంతము సర్వేతర వాదములకంటె నత్యున్నత ప్రఖ్యాతి నార్జించి, తన విశాల బాహాయగ్మమున సర్వేతర సిద్ధాంతములు గూడ నన్వయించుకొని, ఆదర్శ అనుష్టాన యోగ్యమార్గమై యొప్పారియున్నదనుటకు బూర్వోక్త చందమున నసంఖ్యాక ప్రాక్పశ్చీపండిత ప్రకాండుల ప్రస్తుతి కోటియే నిదర్శనము. ఈ విషయము అద్వైత సిద్ధాంత సమీక్షలో బూర్వము, శంకర పూర్వాద్వైత భాగమున గాంచియున్నాము. అది సుప్రతిష్ఠితము, సుస్థిరము, అజేయము.

మాయ – అర్థ భేదములు

అయినను, సంపూర్ణ విరుద్ధ పదముల 'నేతి నేత్యాత్మ' 'నాన్య త్కించన మిషత్' 'ఏకమేవాద్వితీయం బ్రహ్మ నేహ నానా స్తి కించన' (కఠ. 4. 11) మొదలగు రీతుల నుపనిషత్తులు బ్రహ్మ నిర్వచనము గావించుటయు, వందు బ్రత్యక్షముగ అనుకూల పదములు గోచరింపకుండు

178. Col Jocob : Mss. of S. M.

టయు, బ్రహ్మేతరముగ స్థూల సూక్ష్మ కారణరూపముగ నీ జీవ జగత్తులు ముందు దోచుటయు, నట్టిచో నీ జీవ జగత్ బ్రహ్మ సంబంధమెట్లు అను విచారణమున నొక అగాధ సమస్య ఏర్పడి అసలు ముముక్షుత్వజ్ఞలలో నసాదికాలమునసే మీమాంసముత్పన్నమై, ఈ జగత్తునకు కారణమెద్ది ? మొదలగు ప్రశ్నలతోడనే గురుశిష్య సంవాదములు ప్రారంభింపబడుచు, ఆ విషయములు చర్చింపబడుచునుండెను. ఆ వివరములు జేర్చి ఒక సిద్ధాంతముగ నొనర్చి, సర్వమును బ్రహ్మమున నన్వయించి, పారమార్థికముగ బ్రహ్మమద్వితీయమై జీవ జగత్తులు అందు భ్రాంతి దృశ్యములై దోచుచున్నవని శంకరుడు వివరించెను. కాని 'యన్మనసా న మనుతే' (కేన. 1.6) మనస్సుచే మంతవ్యముగాని బ్రహ్మమును యోచించి, 'యద్వాచా నభ్యుదితం' (కేన. 1.4) వాక్కుచే వచింపబడని దానిని వచించుచు, అస్పర్శమైన దానిని, అవ్యపదేశ్యమైన దానిని, అవ్యవహార్యమైన దానిని, మానవభాషలోనికి గొనయత్నించుచో, Wh n words are used, even by Sankara, acute minds can always find a loophole for attack.[179] పదములు శంకరుచేనై న నుపయోగింపబడ, సూక్ష్మచిత్తులకందు లోపములు నవ్వాదాగోచరించుచునే యుండును. బ్రహ్మేతర పదార్థము లేక 'నదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' (ఛాం. 6. 2. 1) ప్రథమమున నత్ మాత్రమే యుండుటచే, కారణాంతరముచే గాలాంతరమున సుద్భూతమయిన జీవ జగత్తులు బ్రహ్మేతరము నుండి ఆవిర్భవింప నవకాశము శూన్యముగాన, వానికి

---

179. Doulas Grant Duff Ainslie : The Science of Religion of Swami Yogananda.

నిమిత్త కారణమేగాక నుపాదానముగూడ బ్రహ్మమే అనియు, నది ప్రత్యక్షముగగాక నపరోక్షముగ నగుననియు, ననగా బ్రహ్మమునకు గర్తృత్వము అభావము, అటులే వికారిత్వము శూన్యము అనియు, గాన బ్రహ్మాభిన్నమైన మాయాశక్తిద్వార, సృష్టియంతయు జరుగుచున్నదనియు శంకరుడన్వయించెను. ఇందు బూర్వ జీవ జగత్తులకు, బ్రహ్మమునకు గల సంబంధము గుదింపబడి, మాయా, బ్రహ్మ సంబంధములోనికి మాత్రము పరిణమించి, సమస్య అటులే నిలచియున్నట్లు బాహ్యదృష్టికి తోచును. అచట బ్రహ్మము పరిణమించి జగత్తుగ మారుటలేదు. అటులే జగత్తు బ్రహ్మోపమునుగూడ గానేరదు అయినచో వీని సంబంధమేమిః అదియే మాయా సంబంధము : సర్వేతర సిద్ధాంతములు నిర్వికారమునకు వికారత్వమును, అఖండత్వమున ఖండత్వమును, అసంగత్వమునకు సంగత్వమును ఆపాదించి, బ్రహ్మపదార్థ నిర్వచనమున ననేక క్లిష్టత్వముల గల్పించియున్నవి గాని, The latter by his Maya Vada is able to preserve more completely than any other interpretation the changelessness and stainlessness of Brahman [180] శంకరుడు, తన మాయావాదముచేత బ్రహ్మమునొక్క-నిర్వికారత్వమును, నిర్మలత్వమును, నితర వాదములకంటె సమగ్రముగ గాపాడెనని జాన్ వుడ్రాఫ్ కొనియాడియున్నాడు. ముందు గ్రంథమున మనము గాంచబోవు రీతి సందర్భానుసారముగ మన్న శంకరు మాయా నిర్వచనములు అనుచరులలో గూడ విభిన్నత్వమును, వరసిద్ధాంతులలో విమర్శావకాశమును గలుగజేసియున్నవి. ప్రపంచము బ్రహ్మాభిన్నమై

---

180. Sir John Woodroffe : Shakti and Shakta, p 27.

బ్రహ్మజనితముగాన బ్రహ్మమువోలె సత్యమని కొందరును. జీవ ప్రకృతుల రెండును బ్రహ్మాభిన్నసత్త లేవనియు, నందుచే బ్రహ్మేతరస్థితి వానికి అభావముకాగ. బ్రహ్మజ్ఞానిప్రాప్తి చే నదృశ్యమగుచు, నిత్యసత్తాకము కావ నియు, నందుచే నవి బ్రహ్మమురీతి ద్రికాలాబాధ్యము గాక అద్యంత రహితములై దోచి, విచారణఫలితమున మధ్య శూన్యత్వమునుగూడ గలిగి రజ్జుసర్పమై దోచు సర్పచందము భ్రాంతిరూపమనియు గొందరివాదము. అదియునుగాక ప్రకృతి, జీవులు, వంధ్యాపుత్రునిచందము అసలు అభావ ములే యని గొందరును, యీ అద్వైతమును వివరించుచు వారి వారి సిద్ధాంతముల బ్రబోధించియున్నారు. అందు ముఖ్యముగ బ్రథమవాదము ఆరంభణ పరిణామవాదముల కన్వయింపనగునుగాన, శంకరాద్వైతవాదమున ద్వితీయ తృతీయములే ప్రబల వైరుధ్యముల గలిగి, సిద్ధాంతుల రెండు పక్షముల గావించియున్నవి. అందు 'దృష్టదార్ష్టాంతతుల్యత్వం న తు సర్వా త్మనా క్వచిత్' (ఉ.సా. 2.18.86) లోకములో నుపమానోపమేయములకు గొన్ని ధర్మముల ననుసరించి సామ్యముండునే కాని అఖిలధర్మముల ననువర్తింపదు అని శంకరుడు స్పష్టపరిచినట్లు శంకరుడు గ్రంథముల నుపయోగించిన వివిధ దృష్టాంతముల నేవిషయమున నా దృష్టాంతము గైకొనబడియున్నదో దానిగాక, నా దృష్టాంతమును సంపూర్ణముగ నుపయోగించుటచే గొందరు దోషమార్గము ద్రొక్క సవకాశమేర్పడినది. కాని సూక్ష్మదృష్టి జూచుచో శంకరుడే దృష్టాంతము నుపయోగించినను, అందు గల భ్రాంతిస్వరూప వివరణమున ననగ అధ్యస్త విషయ ప్రతిపాదనమున మాత్రమే వాని నన్వయించుకొనుచు, నేకతాత్పర్యముననే ఉపయోగించి యుండుట ముందు మనము గాంచగలము. మాయ అనునది బ్రహ్మము

యొక్క శక్తియై, నిత్యమై, బ్రహ్మాంతర్గతమై, అవ్యాకృతస్థితి బ్రథమతః యుండి, కారణాంతరమున జీవ ప్రకృతులకు గారణమగుచున్నదని మాయా సత్యత్వవాదుల అభిప్రాయము. అట్లుగాక మాయకు ఏనాడును సత్యత్వము లేదనియు, అది భ్రాంతి దృశ్యమని మాయా అసత్యవాదుల తీర్మానము. ఈ రెండింటిని యిరుపక్షములు సమర్థించును. అందు నాధునికులు ప్రథమ పక్షమును, ద్వితీయమును సాంప్రదాయిక భావములు గల వారు సమర్థించెదరు.

— —

మాయ–సత్యత్వము

ఉపనిషత్తులు మాయా వాదమును సమర్థింపనేరవనియు Is there any thing in the early Upanishads to show that the authors believed in the objective world being an illusion? not at all దృశ్య ప్రపంచము భ్రాంతి యని ప్రథమ ఉపనిషత్కర్తలు విశ్వసించినట్లు ప్రమాణము గలదా? లేనేలేదని hopkins హాప్కిన్స్ తెలిపియున్నాడనియు, శంకరుడైనను కార్యరూపమైన ప్రపంచమును భ్రాంతితుల్యముగ వివరించువప్పుడు 'కారణ వ్యతిరేకేణ' అనియు 'బ్రహ్మవ్యతిరేకేణ' (బ్ర. సూ. భా. 2. 12. 3. గీ. భా. 1. 6) అని ఉపయోగించి యుండుటచే No where does he say that our life is literally a dream and our knowldge a phantasm [181]

181. Dr. S. adhakrishnan: Indian philosophy, Vol 1 p198

నతడెచ్చటను మన జీవితములు స్వప్నములనిగాని, భ్రాంతములనిగాని స్పష్టముగ దెలుపలేదనియు రాధాకృష్ణ పండితుని వాదము అందుచే Instead of regarding the world as samething for the rise of which we cannot offer an adequate explanation, we, at the same time, following the lead of some later Advaitins' dismiss it as a cosmic illusion, which has somehow arisen to afflict us, deluded mortals of an evil dream, thus the system becomes unsatisfactory. But such a view is hardly fair to Sankara.[182] సరియైన సమాధానమును మనమొసంగజాలని విధముగ, అనిర్వచనీయముగ జనించినదీ ప్రపంచమని భావింపక, గాలాంతర అద్వైతుల నాయకత్వము ననుసరించి, దుస్స్వప్నముచే భ్రాంత మానవులైన మనల బాధింపనెట్టులో జనించిన భౌతిక భ్రాంతిగ దానిని ద్రోసిపుచ్చుటచే నీ సిద్ధాంతము సంతృప్తికరము గాజాలదు. ఈ వాదము శంకరున కన్వయించుటయు నన్యాయము అనియు నాతని వాదము Sankara's followers undo the master. and bring his doctrine perilously near atheistic materialism.[183] శంకరానుచరులు గురువు నధిగమించి, అతని సిద్ధాంతమును నాస్తిక ప్రకృతివాదమునకు బ్రమాదకరముగ గొంపోయిరనియు నతడు వక్కాణించి యున్నాడు.

---

182. Dr. S. Radhakrishnan : Indian Philosophy, Vol 2 p 657.

183. Dr.S. Radhakrishnan: Indian Philosophy. Vol1. p720

శంకరు భావములు సంపూర్తిగ బ్రహ్మ సూత్రార్థమునకు అన్వయింప వకాశములేదని తెలిపి, The full elaboration of the doctrine of Maya, or cosmic illusion is however, due to him. [184] మాయావాదము యొక్క సంపూర్ణ వివరణము శంకరునిదే అని మాక్డోనెల్ అభిప్రాయము. బాదరాయణుడు మాయావాది కాదనియు, నకని పూర్తి భావముల దెలియ సూత్రములకు బూర్వముండు వ్యాఖ్యానములు ప్రస్తుతము లేక పోవుటచే నిర్ణయింపజాలకున్నామనియు కీత్ పండితుడుగూడ తలంచెను. [185] ప్రామాణికమైన ఉపనిషత్తులలోను, భగవద్గీతలోను మాయ అనగా నీశ్వరశక్తిగనే తెలుపబడియున్నదనియు, గాని, దాని భ్రాంతి అనియు, ప్రకృతి అనియు నద్వైతసిద్ధాంతులన్వయించిరని కోల్బ్రూక్ పాశ్చాత్య విద్వాంసులలో బ్రథమతః గనుగొనినట్లును, శంకరుడు పూర్వాచార్యుల ననుసరింపక వారి ఖండించుటకే భాష్యములలో వారి బ్రస్తావించి, తాను స్వతంత్ర సిద్ధాంతమును రూపొందించెనని శ్రీనివాస అయ్యంగారు భావించెను. [186] It does not say that this universe does not exist : it exists, but at the same time it is not what we take it for. [187] ప్రపంచము లేదని అద్వైతము

184. Dr. A.A. Macdonell : A History of Sanskrit Literature p 40.

185. Dr. A. B- Keith : A History of Sanskrit Literatnre, p 479

186. P.T. Srinivasa Iyangar : The Outlines of Indian Philosophy, p 10.

187. Swomi Vivekananda : The Complete Works, Vol I p 417.

చెప్పుటలేదు. ఆది గలదు. కాని మన భావముల ననుసరించి మాత్రము లేదు అని వాకొని, Some other men, who, by mistake carried Sankara's notion to an extreme, have adopted the sense in which the universe is a phantasm just as the son of a barren women or like the horns of a hare[188] కాని, కొందరు శంకరు భావమును అతిగనొనర్చి. శశ విషాణమువలె, వంధ్యాపుత్రువలె జగము ఒక భ్రమ అను అభిప్రాయము ననుసరించిరి అని వివేకానందుడు వచించెను ప్రపంచమునకు స్వతంత్ర ప్రతిపత్తి లేదనుట యథార్థమైయున్నను, జగత్తు మిథ్య, జగత్తు వ్యావహారికమై, కొంత అస్తిత్వము గలిగియుండును అను ద్వివిధ భావములలో I believe the latter to be more natural meaning fully borne out by the texts[189] గ్రంథముల యుద్దేశ్యమును సంపూర్ణముగ దెలుపు రెండవ తాత్పర్యమే అధికతర స్వాభావికార్థముగ నావిశ్వాసమని చంద్రశేఖరయ్య అభిప్రాయము. శంకరుడు ప్రపంచమును గేవల భ్రాంతిగ గాని, చిత్తవిభ్రమమని గాని పరిగణింప లేదనియు, మానవ వ్యవహార కాలమున నానాత్వమును నిరాకరింప లేదనియు దెలిపి, పారమార్థిక దృష్టికది అభావమని శంకరుని అభిప్రాయముగ వివరించి, వ్యావహారికముగ నది గలదను విషయము నెట్టి బౌతిక

188. Swami Vivekananda ; The Complete Works, Vol 5. p 135

189. B. Chandrasekharaiah : The Meaning of Maya, V. K. 1927.

శాస్త్రానుగుణ్యముగ గలదని డాక్టర్ ఎస్. ఎన్. ఎల్ శ్రీవత్సవ వచించెను.[190] అనగ ప్రపంచము కేవలము మనోకల్పిత దృశ్యముగాక, సత్తామాత్రము గలది యని శంకర భావముగ వీరందరి అభిప్రాయము.

ఈ అభిప్రాయమును వివరించుచు, మాయ ప్రపంచబీజమనియు, నది నామరూపాత్మకమగుటకు బూర్వము అవికృత రూపమున నుండె ననియు, యీ అవ్యాకృతరూపమే మాయా నిర్వచనమనియు కోకిలేశ్వర శాస్త్రి వాదము. ఈ విషయమున నతడు శంకర గ్రంథావళిని జొచ్చి, పరిశీలించి, మాయ బ్రహ్మాశ్రయమున బరమేశ్వరాధీనమై, ఈశ్వరశక్తియై యుండుననియు, నందుచే నది అసత్ కానేరదుగాన భావరూపమై, బ్రహ్మము వలె నదియు నిర్విశేషమయి బూర్వముండుటచే నాతనితో విలీనత్వము నొంది, తాదాత్మ్యమున, బ్రహ్మాభిన్నత్వమున, నుండుననియు నతడు తలంచెను. Although inseparably blended, Brahma still remains untouched. unaffected by Maya.[191] తాదాత్మ్య భావమునననున్నను మాయచే బ్రహ్మము అస్పర్శముగ నుండుననియు It is Brahman about to manifest itself.[191] అది కార్యోన్ముఖ బ్రహ్మము అనగ వ్యాచికీర్షితావస్థగల బ్రహ్మమని It is Brahman only looked upon as the material cause of the world.[191] సృష్టికి ఉపాదాన కారణముగా భావింపబడునది బ్రహ్మమే అనియు నతని

190. Dr. S.N.L Shrivatsava : Prabudha Bharata, 1957, p189.

191. Prof. Kokileswara Sastry : A Realistic Interpretation of Sankara Vedanta, p 34, 35, 36.

తీర్మానము. It is not possible, therefore, to separate the namarupas from Brahma which is their sustaining ground without which they cannot stand even for a minute. This is Sankara's Paramarthika view.[192] బ్రహ్మము నధిష్ఠానముగా గలిగి, దాని వీడి యొక్క క్షణమైనను నిలువ జాలని నామరూపముల, బ్రహ్మమునుండి భిన్నముజేయుట దుర్లభము. ఇదియే శంకర పారమార్థిక దృక్పథము. అందుచే To declare the world of namarupa as unreal is to make it separated from Brahmad[192] నామరూప ప్రపంచమును అయథార్థమనుట, దాని బ్రహ్మము నుండి వేరుపరచుటయే యగును. అది దుర్లభము. అందుచే బ్రహ్మము కూటస్థ నిత్యముగను, మాయ పరిణామ నిత్యముగను, శంకరుడు ప్రతిపాదించియున్నాడు. కాన Ultimately, this prana (Maya) is therefore, nothing but Brahma itself at the source and is nothing but Brahma in the end.[193] పర్యవసానమున నీ మాయ ప్రారంభాంతములగూడ బ్రహ్మమే యని కోకిలేశ్వర పండితుని నిర్ణయము.

---

192. Prof. Kokileswara Sastry : A Realistic Interpretation of Sankara edanta, p 43.

193. Prof. Kokileswara Sastry : A Realistic Interpretation of Sankara Vedanta, p43.

మాయ—అసత్యత్వము

కోకిలేశ్వరశాస్త్రి భావముల సమీక్షించుచు, మాయ కేవలము భ్రాంతిగాక వ్యక్తావ్యక్త రూపమున బ్రహ్మాధీనత్వమున నిత్యపదార్థమే అను భావము, దాని బ్రహ్మేతరముగ భావించుటయే భ్రాంతి గాన, జ్ఞాని, దాని బ్రహ్మాభిన్నత్వమున గాంచునను అభిప్రాయము వ్యవహారమున నున్నవారికుత్సాహము జనింపజేయుననని సంతసమును బ్రకటించి, The traditional interpretation of it also has a substantial basis to stand upon [194] సాంప్రదాయిక అభిప్రాయమునకు గూడ ముఖ్యాధారములు గలవని, వేదాంతకేసరి సంపాదకుకు తెనిపియున్నాడు. అనుభవజ్ఞానమును, సామాన్య తర్కమును అనగా యుక్తి నుపయోగించి యోచించుచో Human world is true for a human measurement, but the human measurement may not be true. It changes in a dream or when a man is drunk.[195] మానవ పరిమాణమునకు మానవ ప్రపంచము యదార్థముగనే యుండును. కాని మానవ పరిమాణము సత్యము కాకపోవచ్చును. అది స్వప్నమునను త్రాగినవానికిమారుచున్నది. అనగా The world has a relative existence ; it is true for the time being, but disappears when true knowledge dawns. It is not real for all times, in other words, it is not real from the absolute standpoint.[196]

---

194. The Editor Vedanta Kesari, A.R.I Sankara Vedanta of Kokileswara Sastry.
195. Prof. Jagadish Sahai : Prabudha Bharata, 1954, p382.
196. Swami Veereswarananda : Brahma Sutras, p 4.

వ్యావహారికముగ ప్రపంచము ప్రస్తుతమునకు సత్యమే కాని జ్ఞానోదయ మున నది అదృశ్యమగుచున్నది. అది సర్వదా సత్యముగ లేదు. అనగా పారమార్థికముగ నది అయదార్థము. అట్లగుటచే The universe is ultimately false though it has an apparent reality at present, depending upon one sort of consciousness, in the same way as the idea of silver superimposed on a shell [197] శుక్తముపై నారోపింపబడిన రజతముచందము, ఒక చిత్త ప్రవృత్తి నను సరించి, ప్రస్తుతమునకు దానికి సత్యత్వము గలిగినట్లున్నను, పర్యవసాన మున జగత్తు మిథ్య అగుచున్నది. జగత్తుయొక్క మిథ్యాత్వ ప్రతిపాద నార్థము అనేక ఉత్తమ దృష్టాంతరములున్నను, the best of them is perhaps when Sankara compares our life with a long dream. [198] స్వప్నముతో మన జీవితముల బోల్చిన శంకరు దృష్టాం తము సర్వోత్తమము. స్వప్నములో నున్నవానికి అది స్వప్నముగ దోచక, సత్యముగనే దోచి, జాగ్రదవస్థకు వచ్చినతోడనే నది భ్రాంతిగ దృఢ పడును. అందుచే The life a dream ! this has been the thought of many a wise man from Pinder and Sophacles to Shakespere and Calderon de la Barca, but nobody has better explained this idea, than Shankara. [198] జీవితమొక స్వప్నము : పిండార్, సోఫకల్స్ నుండి షేక్స్పియర్, కాల్డరోన్ డీ లా బార్క్ వరకు గల అనేక జ్ఞానులకు యీ భావము గలదు. కాని శంకరుకంటె

---

197. Swami Vivekananda : The Complete works, Vol 5, p 134.

198. Prof, Paul Deussen : The Philosophy of vedanta, p9·

నెవరును దీని జక్కగ వివరించియుండలేదని దేవసేనాచార్యుడు స్పష్ట పరచెను. Does Sankara say anywhere that waking experiences are real from the standpoint of the Ultimate Truth?[199] పారమార్థికదృష్ట్యా జాగ్రదనుభవములు యదార్థములని శంకరుడెందేని వచించెనా ? అని నిఖిలానందుని సూటి ప్రశ్న.

అందుచే బ్రహ్మతమనుభవనీయ స్థూల ప్రపంచము, పారమార్థిక సత్యమునలేనిదగుచున్నది. అట్లగుచో నిది ఎందుండి జనితము? నామ రూపాత్మకసృష్టి మాయనుండి జన్యముగ ముండే అంగీకారము. అయిన నీ మాయ ఎచ్చటిది? బ్రహ్మమునకు మాయకుగల సంబంధమెట్టిది ? అనుఅతి క్లిష్ట సమస్య పుట్టొందును. బ్రహ్మేతరమున నే వస్తువు అభావము గాన, నీ మాయ బ్రహ్మ సంబంధమే అయి యుండవలెను. పూర్వ ప్రతిపాదితమువలె నది బ్రహ్మమయెుక్క శక్తియా ? బ్రహ్మము నిష్క్రియయుగదా ? అతడు సృజించుటకు అతని శక్తి సృజించుటకు దార తమ్యముండునా ? ఉండనేరదు గాన ఆతని నిష్క్రియత్వమునకు దోషము వాటిల్లును. కాన నది బ్రహ్మముపై నాధారపడుచు, బ్రహ్మభిన్నముగాక, బ్రహ్మసాన్నిధ్యబలమున బ్రహ్మతత్వమునకెట్టి లోపము గలుగుకుండు విధాన సృజించుచున్న ఒక అనిర్వచనీయతత్త్వము. బ్రహ్మభిన్నమును కాదు. అది బ్రహ్మాభిన్నముకూడ కాదు. అఖండము ఖండమెట్లయినది అను ప్రశ్న అసంభవము, పరస్పర విరుద్ధమే ఆ ప్రశ్నమునకే సమాధానమే యున్నచో, బ్రహ్మము మన మనస్సునకు అధీనమయినట్లగును. అంత, బ్రహ్మము అవధిక మగుచున్నది. అందుచే బ్రహ్మమునెరుంగుట

199. Swami Nikhilananda : Mandukyopanishad, pxxxiii.

పరస్పర విరుద్ధము. కాన నీ ప్రశ్నకు సమాధానమభావమని వివేకానందుడును తెలిపియున్నాడు. 200 ఈ ప్రశ్నము భరతవర్షమున గ్రీసు దేశమున తత్త్వవేత్తలె నెదుర్కొన్నది. కాని వారి సమాధానములు అసమగ్రములు అ ప్రశ్నయే అసందర్భము. The fact is that we are in ignorance, sin and misery and that we know the way out of them but the question of a cause for them is senseless 201 మనము అజ్ఞాన దుఃఖ కల్మషములలో మునిగియుండుట యదార్థము. వానినుండి విడివడుమార్గము మనకవగతముగాని, వాని కారణ మారయు ప్రశ్న అసంగతమని చేవసేనాచార్యుని నిశ్చయము. Maya or Ignorance is not a real entity. We can neither say hat it exists, nor that it does not exist. It is a mystery which is beyondour understanding; it is unspeakable అనిర్వచనీయ 202 మాయయదార్థతత్త్వముగాదు.ఉన్నదనిగాని లేదనిగానినిర్ణయింపనలవిగానిది. మనమనస్సున కతీతమైన నిగూఢతంత్రము. అదిఅనిర్వచనీయముఆని వీరేశ్వరానందునిదీర్మానము.The question is meaningless in Sankara's metaphysics. 203శంకరతత్త్వశాస్త్రమున నీమాయా ప్రశ్నము అర్థరహిత మని రాధాకృష్ణవండితుని వచనము. is a mystery : it is elusive and defies explanation; hence it is we call it illusory 204

200. Swami Vivekananda: The Complete Works, Vol2,p90.
201. Prof. Paul Deussen: The Philosophy of Vedanta, p 14.
202. Swami Veereswarananda : Brahma Sutras, p 4
203. Dr. S Radhakrishnan: Indian Philosophy, Vol2, p576.
204. Prof S.S. Suryanarayana Sastry: Sankaracharya, p 1.

ఆది నిగూఢము, అందనిది. అనిర్వాచ్యము. అందుచే దాని మనము మాయ అనుచున్నామని సూర్యనారాయణశాస్త్రి తెలుపును. అట్లు మాయ యదార్థము కాకుండుటచే, నది యదార్థమైన బ్రహ్మముతో నెట్టి సంబంధమును గలిగి యుండనేరదు. సత్యాసత్యముల కెట్లు స్నేహమేర్పడును అని వీరేశ్వరానందుని ప్రశ్న. 205 ఆ విధముగ ప్రపంచ మిథ్యాత్వమును బ్రతిపాదించు శంకర సిద్ధాంతము మాయావాదమనియు, అనిర్వచనీయవాదమనియు, వివర్తవాదమనియు బేర్కొనబడియున్నది. ఇతర సిద్ధాంతములు, పరిణామము. సృష్టి మొదలగువాని విశ్వసింప, శంకర సిద్ధాంతమునకుమాత్రము does not find any reason for believing in the reality of the process of becoming, 206 పరిణామ విధానమును విశ్వసింప నవసరము గానుపింపలేదు. అందుచే Maya is only our explanation of creation given by those who hold creation to be a fact 207 సృష్టిగలదను వారి సృష్టి వివరణమే మాయ అని నిఖిలానందుడు వాకొనెను. అనగా శంకరుడు శుద్ధాద్వైత నిర్గుణ బ్రహ్మప్రతిపాదనము గావించి, సృష్టి నిరాసమొనరించి, సృష్టిని విశ్వసించు వారికొరకై మాయా ప్రతిపాదనము గావించి. దానిచే సృష్టిక్రమమును వివరించెనని తాత్పర్యము. ఈ విధానమే అద్వైతశాస్త్ర విధానముగా, శంకర పూర్వాద్వైత భాగమున మనము గాంచి యున్నారము.

ఈ విషయమును విచారించి, L. D. Barnett ఎల్.డి. బార్నెట్ పండితుడు, శంకరుని ఆచార్య బిరుదము సులభ సంపాదితము గాదనియు,

205. Swami Veereswarananda. Brahma Sutras. p 4.
206. Swami Nikhilananda : Mandukyopanishad, p xxx
207. Swami Nikhilananda : Mandukyopanishad, p xxii

నాటినుండి నేటివరకు నతని అసాధారణ మహత్తర ప్రభావము భారతీయ తత్త్వశాస్త్రముపై గలదని వాకొని And his system strongly enough, has been a balwork of positive religion. For it takes up two standpoints. One is that absolute reality, where there exists nothing but the Universal Subject in which the self and Brahman are one; the other is that of a practical experience in which the emperic Soul is confronted by a world and a God [208] ఆతని సిద్ధాంతము శక్తివంతమై అనుకూలమతమునగూడ నొక అద్భుత నిర్మాణము. ఎందుచేతనన నది ద్వివిధ దృక్పథముల స్వీకరించియున్నది. జీవ బ్రహ్మము లేకమై నభిన్నముగ బ్రహ్మభిన్న వస్తువభావమైన పారమార్థిక సత్యము ఒకటి; వ్యావహారిక జీవుడు ప్రపంచ ఈశ్వరులచే నెదుర్కొనబడుచున్న స్థూలానుభవముగలది రెండవది అని తెలిపియున్నాడు.

Philosophically, Sankara is remarkably ingenius in his key to the Upansshads, the finding of a higher and a lower knowledge, which similarly allows him, to conform to the whole apparatus of Hindu belief on the lower plane, while on the higher, he finds no true reality in anything [209] తాత్వికముగ, ఉత్తమాధమ జ్ఞానములనెడు మపనిషత్

208. Dr. L. D. Barnett : The Heart of India, p 38.
209. Dr. A. B- Keith : A History of Sanskrit Literature, p 477

రహస్యముల శంకరుడు గాంచుట అద్భుత ప్రజ్ఞానిదర్శనము. దానిచే నటుల మందస్థితినున్న సర్వజ్ఞేందవ యోచనావిధానమునకు నత డను గుణమైయుండి, ఉత్తమ స్థితిలో వీనికన్నింటి కెట్టి సత్యత్వమును నాతడు విశ్వసింపలేదని కీర్తి పండితుడుగూడ ప్రశంసించెను. అటులే సూర్య నారాయణశాస్త్రి శంకరుని బ్రహ్మసూత్రములకు (1. 1. 1) సూత్రభాష్య మును బరిశీలించి, అందు ద్వివిధ వ్యాఖ్యానములకు అవకాశ మేర్పడిన దనియు నటులే శంకరుడు కొన్ని సూత్రములకు నిర్గుణపరముగను, గొన్నింటికి సగుణపరముగ వ్యాఖ్యానించియున్నాడనియు, నం దు చే

his view would appear to have been that the whole body of Vedanta doctrine was susceptible of this dual interpretation.[210] వేదాంత సిద్ధాంతమునకే యీ ద్వివిధార్థ విధానము గలదని అతని భావముగ దోచునని, ఆ యభిప్రాయమును నీ సూత్రమున శంకరుడు వ్యక్తమొనరించెననియు వాకొనెను.

శంకర సిద్ధాంతమున ప్రత్యేక కృషి గావించిన దేవసేనాచార్యుని అభిప్రాయమున, తత్త్వశాస్త్రమొని కవసరమైన విధానముగ నుపనిషత్తుల లోని పస్పర విరుద్ధ వాక్యముల నవలోకన మొనరించి, గ్రోడీకరించి,

He constructs out of the materials of the Upanishads tw osystems : (called by him Nirguna Vidya, some times paramarthika avastha) containing the metaphysical truth for the few ones, rare in all times and countries,

210. Prof. S.S. Suryanarayana Sastry: Sankaracharya, p 59.

who are able to understand it ; and another exoteric Theological (Saguna Vidya, Vyvaharika avastha) for the general public, who want images, not abstract truth' worship, not meditation.[211] శంకరుడు పనిషద్వస్తువునుండి, అతనిచే వచింపబడిన నిర్గుణవిద్య అనగా పారమార్థికావస్థ యను తాత్త్విక సత్యము, సర్వకాల సర్వదేశముల దాని గ్రహించు వారు కొలదిగ మాత్రముండునటువంటిదాని నొకటిగను: ధ్యానముగాక నారాధనము గలిగి, సుసూక్ష్మ సత్యముగాక విగ్రహములగోరు సర్వసామాన్యుల కొరకు సగుణవిద్య అనగా వ్యావహారికావస్థ యను ఈశ్వరయుక్త స్థూలముగనుండు తత్త్వములు గల ద్వివిధమార్గముల రూపొందించెనని దేవసేనుని వచనము. What is the cause of this concealment of my godly nature? The upadhis, answers Shankara, and with this answer we pass from the esoteric to the exoteric psychology.[212] ఆ దైవత్వమున కాచ్ఛాదనమునకు కారణమెద్ది ? ఉపాధులు అని శంకర ప్రత్యుత్తరము. ఈ సమాధానముతో మనము పారమార్థికమునుండి వ్యావహారికమునకరుదెంచెదము అని దేవసేనాభిప్రాయము.

ఈ పద్ధతిని శంకర సిద్ధాంతము తమాధమాధికారుల కుపయుక్తమై, ప్రాథమికుల ప్రథమమును స్వీకరించి, సృష్టి స్థితి లయముల విశ్వసించి, అందుగల సర్వానుభవముల సత్యముగా నమ్ముచు, అట్టి అనుభవ యోగ్య

211. Prof. Paul Deussen · The Philosophy of Vedanta, p 3.
212. Prof. Paul Deussen : The Philosophy of Vedan a, p 3.

మైన సృష్టిని బరమేశ్వరుడనువాడొకడు కల్పించెనను తాత్పర్యమున నతని అనుగ్రహప్రాప్తికై అర్పించి, సంసారముసుండి తరింప యత్నించుట కవకాశమేయబడి యున్నది. అంచుచే Eswara in Sankara's philosophy is not a self-evident axiom, is not a logical truth, but an empirical postulate which is practically us full 213 శంకర సిద్ధాంతమున నీశ్వరుడు స్వప్రామాణిక తత్త్వము గాక, తర్కయుక్త సత్యమును గాక, కార్యసాధనోపయుక్తమైన వ్యావహారిక కల్పనమమాత్రమే అని రాధాకృష్ణ పండితుని అభిప్రాయము. అయినను వ్యావహారికమునందుండు జీవునకు వ్యావహారిక ఈశ్వరుడులే యుపయుక్తముగాన నిట్టివానిని గల్పించి, వానినుండి యుత్తీర్ణతనొంద, వానినే సాధనోపాయములుగ నెలకొల్పియుండుటచే, The system of monism as propounded by Sankara is both philosophy and religion 214 శంకర ప్రోక్తమైన అద్వైత సిద్ధాంతము, తత్త్వ సిద్ధాంతము, ఉపాసనావిధానమునై యున్నది. ఇతర సిద్ధాంతులవలె కార్య రూప ప్రపంచ జీవులనుండి విచారణము ప్రారంభింపక శంకరుడు, కారణాతీత ఉపనిషత్ప్రతిపాదిత బ్రహ్మము నుండి మీమాంస నుపక్రమించి, కారణబ్రహ్మమైన నీశ్వరుని వివరించి జీవజగత్తుల విశదపరచి యుండుటచే నిందు అసాధారణ తత్త్వదృష్టియు, సిద్ధాంతములను ఆవిర్భవించి యున్నవి. అంచులకు రాధాకృష్ణ పండితుడు In the method of procedure, Sankara shows great originality and fresh-

213. Dr.S. Radhakrishnan:Indian Philosophy, Vol.2 p 545.

214. The Editor : Vedanta kesari, 1927.

ness.[215] విచారణావిధానమున శంకరుడు గొప్ప సహజ ప్రజ్ఞను, వినూత్నత్వమును ప్రదర్శించెనని స్తుతించెను. ఒక మతావలంబకుడు తాత్త్వికవిధానము నవలంబించి, నిష్పాక్షికబుద్ధి శాస్త్ర మీమాంస గావించుట దుర్లభమనియు, తత్త్వవిదుడు మాత్రమే అట్టి మార్గము ననుసరించి పరమార్థముల గ్రహింపగలడనియు రాధాకృష్ణ పండితుని తాత్పర్యము. శంకరుడా విధానమునకుపక్రమించుటచే అద్భుత తత్త్వశాస్త్ర సిద్ధాంతమును పరమేశ్వరాస్తిక్య భావముతోగూడిన ఉపాసనా విధానముల ప్రసాదించి యున్నాడు.

అందుచేత శంకరుడెచ్చోటను ఉపాసనాదుల ఖండింపక, నవి వ్యావహారికముగ నవసరములని గ్రహించుటచే 'షణ్మతాచార్య' అను ప్రఖ్యాతి నార్జించియుండెను. తత్త్వసిద్ధాంతముననే విభిన్నత్వముగాని, ఉపాసనలలో సామాన్యత్వమే గోచరముగాన, శంకరుడు సర్వదేవతలను స్తుతించి యున్నాడు. In Sankara we find one of the greatest expounders of the comprehensive and tolerent character of the Hindu religi n.[216] సర్వసమన్వయరూప హిందూ ధర్మమునకు, శంకరుడొక గొప్ప నిర్మాతగ మనముగాంచగలము. కావున నావిశాలహృదయమున ఈశ్వర శక్త్యాదులేగాక, బ్రహ్మ విష్ణు మహేశ్వరులేగాక రామకృష్ణాది అవతార పురుషులకు గూడ ఆరాధ్యపీఠమున స్థానముగలిగి, ఆ యా మూర్తుల నుపాసించు ముముక్షువులకును అవకాశమేర్పడియుండుట గమనార్హము. అట్టి విశాలత్వము అసమానము, అద్వితీయము, అద్భుతము.

---

215. Dr.S. Radhakrishnan: Indian Philosophy, Vol 2 p53.
216. Dr.S. Radhakrishnan Indian Philosophy. Vo2l. p65.

ప్రచ్ఛన్న బౌద్ధమా ?

అయినను శంకరు సమగ్రముగ గ్రహింపజాలని గొందరు, శంకరపూర్వమైన బౌద్ధవాద రహస్యములగూడ నవగాహనము గావించు కొనినేరక, అనగ ఉభయ వాదముల నేర్వక స్థూల దృష్టి జూచి, శంకరుడు బుద్ధునివోలె ఉపాస్య దేవతల ఖండించెనను దురభిప్రాయమున శంకరుని ప్రచ్ఛన్న బౌద్ధుడని నిందించిరి. ఆంతియగాక 'మాయావాదం అసచ్ఛాస్త్రం ప్రచ్ఛన్నం బౌద్ధం ఏవ చ' (1 14) అనుచు పద్మ పురాణము వకుగూడ బ్రక్షిప్తముగ నీ పదము నెక్కిం చిరి. The passage of Padma Purana is an example of how bigotry and fanaticism can manufacture myths and fables in order to discredit the teacher of an opposite school of thought.[217] పరసిద్ధాంతాచార్యుని నపఖ్యాతిపాలుజేయ మూఢత్వ, పాషండత్వములు ఎట్టి కల్పితముల సృజించునో యీ పద్మపురాణ వాక్యము ఉదాహరణము. Sankara thoroughly knew and fully utilized the scholastic philosophy of neo-Buddhism. Prominent Brahmin co-religionists mocked at his Crypto-Buddhism and nicknamed him ప్రచ్ఛన్న బౌద్ధ[218] బౌద్ధ తత్త్వశాస్త్రమును శంకరుడు ఋజ్ఞముగా నెరింగి, యుపయోగించుకొనియుండుటచే దన మతములోని ప్రముఖ బ్రాహ్మణులు, అతని ప్రచ్ఛన్న బౌద్ధ భావములకు బరిహసించి,

---

217. The Editor ; Vedanta Kesari, 1927.

18. Prof. Earnest P. Horriwitz : Budhists in Disguise V.K. 1932

లతనికి ప్రచ్ఛన్న బౌద్ధుడని పరిహాస నామము నొసంగిరని హార్విట్జ్ పలంచెను. శంకరుడేగాదు ఏ యితర సిద్ధాంతియైన సమకాలీన భావముల సమన్వయనము గావించి, అందలి అనుకూల భావముల గ్రహించి, వ్యతిరేకములు ఖండించుట పరిపాటియే గదా: యదార్థము న

By Buddha the moral side of philosophy was laid stress upon, and by Sankaracharya the intellectual side.[219]

బుద్ధునిచే దత్త్వకాత్రమున ధార్మికపక్షము ప్రాధాన్యమునొంద, శంకరునిచే కేవల తాత్త్వికపక్షము గ్రహింపబడెను. అందుచే బుద్ధుడు నాస్తికుడని గాని, శంకరుడు నిరీశ్వరుడనిగాని దోష దృష్టి గ్రహించి, యా మహా పురుష ద్వయమును ఏక వాక్యమున నిందింప యత్నించుట ఆ మహాత్ముల మూర్తిత్వములు గాని, వారి సిద్ధాంతముల గాని, గ్రహింప లేదనియే తెలుపునుగాని వారికెట్టి అప్రతిష్టయు నొనగూడదని గ్రాహ్యము.

ఇట్లు శంకరు అద్వైత సిద్ధాంతము వివిధాభిప్రాయములకు లోనై యున్నను, దేశమునగల అద్వైతానుచరులు గాని, శంకర స్థాపిత సంస్థలలో గాని, యా విభిన్న భావములు లేక, శంకర మేధోత్పన్న సగుణ నిర్గుణ సమన్వయ విధానమే ఆచరణ యోగ్యమై, అనుష్ఠానమున నుండుట గాంచగలము. గమ్యమునకు నిర్గుణము, సాధనమునకు సగుణమే ప్రధానములై యొప్పారుట గమనార్హము. అనగా, పాంచ భౌతిక శరీర ధారియై, యీ పాంచ భౌతిక ప్రపంచమున స్థూల దృష్టితో నెంతకాల ముండునో, అంతవరకు జిజ్ఞాసువు అద్వైతాదర్శమును గలిగి, ద్వైతాను

219. Swami Vivekananda : The Complete works, Vol 2 p139.

స్థానమున దాని గ్రహింప యత్నించుటయే ముఖ్యార్థముగ శంకర తాత్ప
ర్యము. ఈ విధానమే శంకర రచనముల బ్రస్ఫుటక్రియ గోచరించు
చుండుటచే వీని సమన్వయించుకొనక, భిన్న భావముల గలిగించుకొని,
సిద్ధాంతార్థముల గల్పించి, తాత్విక సంక్షోభమునకు గారకులుగా బెక్కు-
రగుట చింతనీయము. ఎంత ద్వైతము ననుసరించినను, అది వ్యావహారి
కముగనత్యత్వము గలిగి, అద్వైత స్ఫూర్తిలో నది అదృశ్యమై, సంపూ-
ర్ణముగ నభావమై. కేవల బ్రహ్మీభూతస్థితిలో బారమార్థిక సత్యమున
ముముక్షువు విరాజిల్లుట విస్మరింపరాదు అదియే పరమార్థము. వ్యావహారికా
భావత్వముతోసహ తత్కారణమైన అవిద్యానామక మాయయు 'యా మా
పా మాయా' ఏది లేదో అది మాయ అను ఆర్యోక్తి కనుగుణ్యముగ
నదృశ్యమై పోవును. అట్లు లేనిదానిని లేనట్లు గావించుటయే బాధా సామా
నాధికరణ్యమని శాస్త్రము భ్రాంతిజనితమైన లేనిసర్పమును నిరాసమొన
రించుటచే, దాని కధిష్ఠానముగ దోచుచున్న రజ్జువు గోచరించు విధానమున
మాయా కల్పిత జీవ, జగత్తులు, వ్యావహారికములేగాని పారమార్థికములు
గావు అను రూఢిజ్ఞానమును శాస్త్రీ ప్రవాక్యములద్వార శ్రవ ణ ము
గావించి, వాని తాత్పర్యమును మననము ద్వారమున చిత్తమున బ్రవేశింప
జేసి, నిదిధ్యాసనముద్వారమున బుద్ధిగుహలో స్థిరమొనర్చి, వ్యావహారికము
నఖిలమును విస్మరించి, యింతవరకు దాని కధిష్ఠానమని తలంచుచున్న
బ్రహ్మము తానే అని గ్రహించి, సంపూర్ణానందైకస్థితిలో నుండ యత్నిం
చుటయే శంకర తాత్పర్యము. ఎంతవరకు సర్పదృష్టి యుండునో, అంత
వరకు రజ్జుస్మరణమేర్పడజాలనట్లు, ఎంతవరకు నా నా త్వ స్ఫూర్తి
యుండునో అంతవరకు ఏకమైన బ్రహ్మానుభూతి అసంభవమని శంకర
బోధ. ఆవరకమైన సర్పము దొలగినగదా అధిష్ఠాన రజ్జు దర్శనము ;

ఇదియే పరమార్థము. సర్వమానవ కర్తవ్యము. ఈ గమ్యమునకే తెలిసియు, చెలికయు, సర్వ జీవకోటియు గమనము జేయుచున్నది కాని ముఖ్య తాత్పర్య గ్రహణానంతర కృషి బలీయముగదా ! అందులకు శంకర గ్రంథముల నవలోకనము గావించి, శంకర ముఖతః పరమార్థ తత్త్వము నెరింగి తరించెదముగాక ! అనగా గ్రహించి, సాధించి, తరించి, అట్టి సర్వప్రశాంత సుధను ఉపనిషత్సారమునుండి ఉదరించి, ఆస్వాదించి, ముముక్షుకోటికి తన హృదయమునుండి వెల్లువవలె ప్రపంచమున దశదిశలకు ప్రవహింపచేసిన శంకర భగవత్పాదాచార్యవర్యునికి గృతజ్ఞతాంజలి సహస్రము సర్పించెదముగాక !

ఆకాశవన్నిర్మల నిర్వికల్ప
నిఃసీమ నిష్పందన నిర్వికారం।
అంతర్బహిఃశూన్యమనన్యమద్వయం
స్వయం పరబ్రహ్మ కిమస్తి బోధ్యం॥

(వివేక చూడామణి 394)

ఆకాశమువలె నిర్మలము, సంకల్ప వికల్ప రహితము, అనంతము, అక్రియము, నిర్వికారము, బాహ్యాభ్యంతర శూన్యము, అద్వితీయమును అగు పరబ్రహ్మము నీవే. ఇంకను నీకు తెలియదగినదేమి గలదు ?

ఓం

శ్రీ శంకరాద్వైత సిద్ధాంతము

అధ్యాస స్వరూపము

నత్వా విశుద్ధవిజ్ఞానం శంకరం కరుణానిధిం ।
భాష్యం ప్రసన్న గంభీరం తత్ప్రణీతం విధజ్యతే ॥
ఆచార్యకృతినిమేశనమవ్యవధూతం వచోఽస్మదాదీనాం ।
రధ్యోదకమివ గంగా ప్రవాహపాతః పవిత్రయతి॥

వాచస్పతి-భామతి.

విశుద్ధ విజ్ఞానముగలిగి కరుణానిధియైన శంకరునకు నమస్కరించి అతనికృతమైన ప్రసన్న గంభీరమగు భాష్యమును (ప్రస్తుత సందర్భమున కృతములను) మధించెదము గాక । గంగావాహినిలో బడిన మార్గస్థ మలినోదకము పవిత్రమైనటుల, ఆచార్యుని రచనములతో గలిసి మా యల్ప వచనములు పవిత్రమయ్యెడిని. శంకర రచనములనుటతోడనే మహాసాగరము. భావగంభీరమునకు దోడుగ గ్రంథ బాహుళ్యమునుగూడ గాంచనగును అయినను శంకర స్వతంత్రాభిప్రాయకథనము ప్రకరణముల లోవలె భాష్యముల వ్యక్తమగుటకు అవకాశములు అతిది. భాష్యముల వ్యాఖ్యాత. గ్రంథకర్త ననునరింపవలయునుగదా । అందుచే మన శంకర

సిద్ధాంత మీమాంసలో భాష్య గ్రంథ ప్రమాణములు గూడ విరివిగా జూప బడుచుండినను. ప్రకరణములపై మాత్రము ముఖ్యముగా దృష్టినుంపబడి యుండును. అది సముచిత నిర్ణయమని విశ్వాసము. అందును శంకరాద్వైత సిద్ధాంతమునకు జీవగ్రగ బరిగణింపబడు మాయావాదమును, యుక్తి యుక్తముగ శంకరుడు సూత్రభాష్యమున కుపోద్ఘాతరూపమునన్న అధ్యాస ప్రకరణములో జర్చించి, తుదినిర్ణయమొసంగి, దానినే తన సర్వేతర గ్రంథముల సందర్భానుసారముగ ననువదించియుండుటచే, నా అధ్యాస వివరణమునకే ప్రథమస్థానమొసంగుటయు న్యాయము. అది శ్రుతుల జోలికిబోక, ఈశ్వరత్వ ప్రసంగము గైకొనక, సాధనానుభవాదుల స్పృశింపక, కేవలము లౌకికానుభవయుక్తులనే పరిగ్రహించి, సర్వసిద్ధాంత ప్రతిపాదనముతోడ ప్రతిష్ఠాపనముగూడ గావించి యున్నది. దాని గ్రహించి ధరించిననేగాని శంకరుడు సులభగ్రాహ్యము కాడు. కావున క్లుప్తసరణి వివరముగ, అధ్యాస స్వరూప రహస్యము నవగతమొనర్చుకొన యత్నించెదమునాక :

ప్రపంచానుభవమున 'నీవు' 'నేను' అను ప్రత్యయద్వయము కర్తృ కర్మలరూపమై, చీకటి వెలుగులవలె పరస్పర విరుద్ధ లక్షణముల గలిగి గోచరము. విషయరూప 'త్వం' ప్రత్యయము తన గుణములతో విషయియైన 'అహం' ప్రత్యయముపై నధ్యసించుటయు నటులే విషయి విషయముపై దని విశేషణములతో నధ్యసించుటయు మిథ్య యనబడును. అట్లు పరస్పర విరుద్ధమైన వస్తుత్వము. గుణములు గల వీని అన్యోన్యాధ్యాసముచే 'నేనిది' అని, 'ఇదినాది' అనియు సత్యానృతములకు సమ్మేళనమొనరించు లోకవ్యవహారము నైసర్గికముగ గలదు.

అయినచో నీ యధ్యాస యననేమి ? స్మృతిరూపః పరత్ర పూర్వ దృష్టావభాసః' స్మృతిరూపమై, అన్యదేశమున పూర్వకాల దృష్టమై, ప్రస్తుతము ఎదుట దోచునది అధ్యాసము. పరోక్షవస్తుగుణములు అన్యవస్తువుపై దోచుట అధ్యాసమని కొందరందురు. రెండు వస్తువుల వ్యత్యాసముయొక్క అగ్రహణమే అధ్యాస యని యందురు కొందరు. విపరీత ధర్మ కలపనమే అధ్యాస అని మరియు గొందరి అభిప్రాయము. కాని సర్వత్ర పరవస్తువుపై, అన్యవస్తు గుణములు అధ్యసించుట సామాన్యాంశమే. శుక్తికమును గాంచి రజతమని భ్రమించుట, ఒకే చంద్రుని యిరువురనుకొనుట లోకానుభవమే.

కాని, అ విషయమైన ప్రత్యగాత్మపై బాహ్య విషయాధ్యాస ఎట్లు ? కాని, ప్రత్యగాత్మ ఆ విషయము పూర్తిగ కాదు. అది అనుభవయోగ్యమే. అంతియగాక ప్రత్యక్ష విషయము పైనమాత్రమే అధ్యాసము జరుగ నిబంధనము కానరాదు ఆకాశము అప్రత్యక్షమైయున్నను, అజ్ఞానులు దానికి మలినత్వాది కల్పనము గావించుచున్నారుగదా ? అందుచే ప్రత్యగాత్మపై ననాత్మాధ్యాస అయుక్తికము కాదు.

ఈ అధ్యాసనను పండితులు అవిద్య ఆని యందురు తచ్ఛబ్దముగ వస్తు స్వరూపమును దెలుపుదాని నవిద్య యందురు. అందుచే నీ అన్యోన్యాధ్యాసలో అధ్యస్తముయొక్క గుణదోషములు, అధిష్ఠానమునకు లేశమాత్రమైనను సంబంధింపవు. ఇట్టి అవిద్యారూప ఆత్మానాత్మల అన్యోన్యాధ్యాసముచే లోకమున సర్వప్రమాణ ప్రమేయ వ్యవహారము, లౌకిక ప్రవృత్తులు, శాస్త్రముల విధి నిషేధములు, మోక్షములు ఏర్పడుచున్నవి. ప్రత్యక్షాది ప్రమాణములు, శాస్త్ర వచనము లెట్లు అవిద్యారూపములగును ?

దేహేంద్రియాదికముపై 'అహం, మమాది' అభిమాన రహితునికి ప్రమాతృత్వము, ప్రమాణ ప్రవృత్తులుగలుగవు. ఇంద్రియ ప్రవృత్తుల నియోగము లేక ప్రత్యక్షాది వ్యవహారము శూన్యము. అధిష్ఠాన నియామకము లేక వానికి వ్యాపారములేదు. అనగా చేతనమైన ఆత్మాధ్యాసములేక దేహేంద్రియ వ్యవహారము సున్న. ఇచంతయులేక అసంగమైన ఆత్మ ప్రమాత కానేరదు. ప్రమాత లేకున్నచో, ప్రమాణ ప్రవృత్తియే యుండదు. అందుచే ప్రత్యక్షాది ప్రమాణములు, శాస్త్రములు, అవిద్యారూపములే యగుచున్నవి.

మరియు పశువులు, తృణహస్తుని జూచి చేరవచ్చుట, దండహస్తుని గాంచి పారిపోవుటవలె పురుషుడును, ఖడ్గహస్తు నవలోకించి భీతుడై పరిత్యజించుట, తద్వ్యతిరేక దృశ్యమున ముందుకేగుట గాంచుచున్నాము. అందుచే ప్రమాణ ప్రమేయాది వ్యవహారము పశు పురుషులకు సామాన్యమే యగుచున్నది. ఇరువురికి అవివేకమున ప్రత్యక్షాదివ్యవహారము గలుగుట ప్రసిద్ధము. కాన విజ్ఞానులకుకూడ తత్కాలమునకు ప్రత్యక్షాది వ్యవహారము సహజమై యున్నదని నిశ్చయము. కాని శాస్త్ర వ్యవహారమున ఆత్మ పరలోక సంబంధమును గ్రహించినగాని దానికి దానర్హుడా యిని దూరదృష్టి గలవాడు భావింపనేరడు. క్షుత్పిపాసాదికమునకతీతమును, బ్రహ్మ క్షత్రియాదిక విభేదదూరమును, అనాగమాపాయినమును అని వేదాంతవేద్యమైన ఆత్మ అధికారాపేక్షికము గాదు. ఆత్మానుభూతి, పూర్వము ప్రవర్తమానమైన శాస్త్రము అవిద్యా విషయమే అగును. వర్ణాశ్రమ వయోవస్థాది విశేషముల అధ్యాసము నాశ్రయించియే 'బ్రాహ్మణో యజేత' అను శాస్త్ర వచనములు గలుగుచున్నవి.

ఆది కానిదానిని ఆదిగా భావించుటయే అధ్యాస అని గ్రహించి యున్నాము. అటులే దారానుతాదుల మంచి చెడుగులు తనపై మోపికొని తానే మంచియు చెడుగునైనట్లు భావింపబడుచున్నది. అదేవిధముగా శారీరక లక్షణముల దీనిపై నారోపించుకొని, 'స్థూలోహం కృశోహం' అనియు, నేను పెళ్ళుచున్నాను, నేను దుముకుచున్నాను మొదలగు వ్యవహారము జరుగుచున్నది. ఇందియగుణముల నాపాదించుకొని నేను గ్రుడ్డి నేను చెవిటినను వాడుక గలుగుచున్నది. అంతఃకరణ లక్షణములగూడ నట్లే అధ్యసింపజేసుకొని,కామ సంకల్పాదికమును గల్పించుకొనుటయు బరిపాటి. ఈ విధముగ సర్వసాక్షి అయిన పరిత్యగాత్మపై 'అహం' పరిత్యయము నారోపించుటయు, నటులే నా పరిత్యగాత్మను నతఃకరణముపై నధ్యసింప జేయుటయు జరుగును.

ఈరీతి కర్తృత్వ, భోక్తృత్వ పరివర్తకమైన మిథ్యాభూతకల్పన' స్వరూపమైన అనాద్యనంత స్వాభావిక అధ్యానము సర్వలోక పరిత్యక్షము. అ యనర్థహేతువైన మిథ్యా జ్ఞానముయొక్క నిరాసముకొరకు, ఆత్మైక కర్తృత్వవిద్యా పరిపత్తి కొరకు సర్వవేదాంత గ్రంథములునుఅనువృత్తములు.

పై అధ్యాసత్వసమీక్షచే గాను దాని దానిని దానని భావించి సుఖదుఃఖముల ననుభవించుటయే భ్రాంతి అని, అదియే అధ్యాస, మాయ అని స్పష్టము. స్వతః తానాత్మయై, అవిద్యా జనిత దేహేంద్రియాది అనాత్మవస్తువుల నధ్యసింపజేసికొని, ప్రపంచ వ్యవహారముల నన్యోన్యాధ్యాసముచే బెంపొందించుకొని, సంసార విజృంభణమున నధికతర సుఖదుఃఖ ద్వందమున జిక్కి, తత్ఫలిత పుణ్యపాపకర్మ నార్జించి,

యథోచిత జన్మ పరంపరలో గొట్టుకొని పోవుచుండుటయే పరిపంచ వ్యవహారము. కాన వీని మూలసూత్రము నెరింగి, అహం, మమాదుల ద్రోసి, దేహేంద్రియాదుల నరికట్టి, పరిత్యగాత్మను ప్రత్యేక పరచి వీక్షించుచో, నద్వయాత్మ స్వతఃసిద్ధ పరికాశానంద భూయిష్టమై, స్వేతరముగాక దోచును. అంతవరకు భాసించుచున్న ఆత్మేతరములదృశ్యమై, ఆత్మస్ఫూర్తి మాత్రము వ్యాప్తమై విరాజిల్లును. ఈ భావముల, శంకరుడు తన గ్రంథముల నెట్లు వివరించునో చూచెదము గాక :

నిర్గుణ బ్రహ్మము

'దర్శనం శ్రవణం జ్ఞానం యత్ర నాన్యస్య విద్యతే । అఖండైకరసం శాంతం బ్రహ్మతత్వముపాస్మహే' (మహావాక్య దర్పణము) ఎచట నన్యపదార్థముయొక్క దర్శన శ్రవణజ్ఞానము లభావములో, అట్టి శాంతాఖండైకరసస్వరూపుడైన బ్రహ్మమును సేనించెదను. ఇట్టి బ్రహ్మమును గ్రహింప, బ్రజాపతి వద్ద కరుదెంచిన దేవరాజైన ఇంద్రుడు గూడ అలవికాక భ్రమించెను. ప్రజాపతి పుత్రుడును, మహాప్రజ్ఞాశీలుడునునై నను భ్రాంతి నొందెను. కాన నట్టి దురవగమమైన దీనిని గ్రహింపనేరక సాంఖ్య, వైశేషికాది సిద్ధాంతకర్తలు

గూడ దిగ్భ్రమ నొందిరి. అల్లగుటచే 'కిమన్యే క్షుద్ర జంతవో వివేక హీనాః స్వభావత ఏవ బహిర్విషయావహృత చేతనః' (ఛాం బా. 8. 12. 1) నిక వివేకహీన స్వభావులై, బాహ్యవిషయ బద్ధులైన అల్ప మానవుల విషయమును దెలుపవలెనా ? అందుచే 'ఈదృశం తాదృశం నైతన్నపరోక్షం' (త. ఉ. 16) ఇట్టిది అట్టిది, అనులకు నలవికాక అపరోక్షమై, 'ఆకాశవన్నిర్మలనిర్వికల్ప నిఃసీమ నిస్పందన నిర్వికారం అంతర్బహిః శూన్యమనన్యమద్వయం స్వయం పరం బ్రహ్మ' (వి. చూ 694) మునుగూర్చి, 'కిమస్తి బోధ్యం' తెలియబడదగినదేది గలదుఁ కావున 'అప్రాప్యైవ నివర్తంతే వాచో ధీభిఃసహైవ తు నిర్గుణత్వా త్క్రియాభావాద్విశేషాణామభావతః' (ఉ. సా. 1. 15. 31) నిర్గుణమై, క్రియారహితమై, విశేషములు లేని దీని గ్రహింపనేరక, బుద్ధితోగూడ వాక్కు తిరోగమించుచున్నది.

అయినను, దాని గ్రహింప నుద్యమించుచో, కర్మసాధ్యం త్వనిత్యం హి బ్రహ్మనిత్యం సనాతనం' (స. వే. సి. సా. 165) కర్మ సాధ్యమైనది అనిత్యమగుటయు, బ్రహ్మము నిత్యమును సనాతనమగుటచే గర్మవిమా రమై, 'నాసన్ న సన్ న సదసన్ న మహాన్ న చాణు న స్త్రీ పుమాన్ న చ నపుంసకమేవ బీజం' (దన్యాష్టకం 6) అసత్ గాక, సత్‌గాకసదసత్ గూడగాక, మహదణురూపములుగాక, స్త్రీ పుం స్త్వ నపుంసకములునుగాక నుండుచు, 'నచైకం తదన్యత్ ద్వితీయం కుతఃస్యాత్ న వా కేవలత్వం న చాఽకేవలత్వం న శూన్యం న చాఽశూన్యమద్వైతకత్వాత్ కదం సర్వ వేదాంతసిద్ధం బ్రవీమి' (ద. శ్లో. 10) అఖిలవేదాంత సిద్ధమైన

నీ బ్రహ్మము అద్వైతమై ఏకముకాన, ద్వితీయత్వాదులెటనుండి వచ్చును? కేవలముగాదు, అనేకత్వమును గాదు. శూన్యాశూన్యములకు వ్యతిరేకము దాని నేనేమి వచింపగలను? అది 'అవ్యపదేశ్యం' (మ. వా. ద. 176) అగుటచే 'ఇదం తేనైవ యద్భాతి సర్వం తచ్చ నిషిధ్యతే। అవాచ్యతస్త్వనిదం న వేద్యం స్వప్రకాశతః' (త. ఉ. 17) 'ఇది' యనబడు చున్నదంతయు బ్రహ్మము కాదు. అవాచ్యమై అనాదమై, వేద్యము కానిది. 'నిర్గుణస్య గుణాధానమపి నైవోపపద్యతే' (న వే సి. సా 161) నిర్గుణునకు గుణావధారణము అసంభవముగదా! కావున బ్రహ్మము తత్త్వతః అవాఙ్మానసగోచరమై, సర్వవిధవలంబనచూన్యమై విరాజిల్లు నని యీ వాక్యములవలన స్పష్టము.

అట్లు అనిర్వాచ్యమైన బ్రహ్మము భావించుటకుగూడ నసాధ్యమై యొప్పుటచే, దాని నొకించుక గ్రాహ్యపడునట్లు గావించుకొనుటకై నిసు మంత స్థూలదృష్టి నవలంబించి, మనకు ప్రస్తుతలోకమున ననుభవ వేద్యమైయుండు విషయముల ప్రస్తావించి, అట్టివి బ్రహ్మమున గానరాపు అను వ్యతిరేక విధానమున బోధింప నవకాశము గలదు. దీనిచే బ్రహ్మ వస్తుస్వరూప గ్రహణముగాక ప్రకృతేతరవస్తు సూచనముమాత్రము గోచరించును. ఎట్లు చూచినను బ్రహ్మము 'వికల్పశూన్యం నిరుపాధి నిర్మలం। నిరంతరానందఘనం నిరీహం నిరాస్పదం కేవలమేకమేవ॥' (న. వే సి.సా. 770) వికల్పాదిరహితమై, ఉపాధి శూన్యమై మలవిరహితమును, నిరంతరమును, దుఃఖరహితమును, కోర్కెలు లేక నిరాస్పదమై పూర్తిగ నొక్కటియై యున్నది. అది మరియు, 'అనణ్వస్థూలమహ్రస్వమదీర్ఘమజ మవ్యయం। అరూప గుణవర్ణాఖ్యం....' (ఆత్మబోధ. 60) అయి, 'అశబ్ద

మస్పర్శమరూపమవ్యయం తథారసం నిత్యమగంధవచ్చ యత్। అనాదీ నంతం మహతః పరం ధ్రువం ॥' మ. వా. ద. 184) శబ్దస్పర్శాదిక గుణరహితమై, అనాద్యనంతమై, బుద్ధికతీతమై, స్థిరమై యున్నది. అది ఇంకను 'నోదేతి నా స్తమేత్యేషా న వృద్ధిం యాతి న క్షయం' (వాక్యసుధ. 5) ఉదయా స్తమానములు, వృద్ధిక్షయములుగూడ లేనిది. 'సదద్వితీయం విశుద్ధ విజ్ఞానఘనం నిరంజన' (వి.చూ. 238) మై, 'నిర స్త మాయాకృత సర్వభేదం, నిత్యం ధ్రువం నిష్కలమప్రమేయం। అరూపమ వ్యక్త మనాఖ్యమవ్యయం....' (వి. చూ. 240) మాయచే గల్పింపబడిన సర్వభేదవివర్జితమై, నిత్యమై, అచలమై, అవిభిజ్యమై, సర్వప్రమాణాదూ రమై, అరూప, అగోచర, అవ్యయమై యుండుటయేగాక, నది అనాఖ్య మనియుగూడ దెలుపబడియున్నది. సర్వ ప్రమాదూరముగాన దానికి నామకరణమేమని గావించుట? అందుచే నది అనామకమనియే నిశ్చయము. అచట 'జ్ఞాతృ జ్ఞేయజ్ఞానశూన్య' (వి. చూ. 241) ముచే నది 'అనంతం నిర్వికల్పకం' అనియు వచింపబడియున్నది. అట్లగుట నది గ్రహణ యోగ్యముకాదు, గాన హేయమునుగాదు, కావున ఉపాదేయమును కాదు. అందుచే, ఒక్కమాటలో బూర్వోక్త విధాన నా బ్రహ్మవాచకత్వము 'మనోవాచామగోచరం' (వి. చూ. 242) అయియున్నది.

జగత్తు లక్షణములు దాన నెంతమాత్రము లేకుండుటచే 'జగద్వి లక్షణం బ్రహ్మ' అనియు, 'బ్రహ్మణోఽన్యన్న కించన, ।' (63) బ్రహ్మ ముస నన్యత్వమిసుమంతయు శూన్యము. ఉన్నట్లు గోచరించు జగదాది కము 'మిథ్యా యథా మరు మరీచికా' ఎండమావువలె మిథ్య అనియు ఆత్మబోధ తెలుపుచున్నది. అయినను బ్రహ్మము జగల్లక్షణములైన

'జన్మవృద్ధి పరిణత్యపక్షయ వ్యాధినాశనవిహీన' (వి. చూ. 259) మై, అవ్యయమై, యుండుటచేతను, 'కార్యకారణవిలక్షణ' (వి. చూ 261) ముగ నుండి, 'నిత్యమవ్యయ సుఖం' (వి. చూ. 262) 'కేవలానందరూప' (వి. చూ. 409) ముగ నున్నది. అందు ఎట్టి విభేదములు లేకుండుటచే 'అంతఃపూర్ణం బహిఃపూర్ణం' (మ. వా. ద. 172) అనుకీతి సర్వాంతరమై, వ్యాప్తమై యొప్పుచున్నది. సర్వసంపూర్ణమైన యా బ్రహ్మమునకు బంధకారణమైన 'నావృతిర్బ్రహ్మణః కాచిదన్యా భావాదనావృతం' (వి.చూ. 67.)ఆవరణము కొంచెమైన నుండజాలదుగాన నది అనావృతముగ నున్నది అనావృతమైయుండు దానికి రూపాద్యభావమువలన 'ఏవం విజ్ఞాన కర్మత్వం భూమ్నో నాస్తీతి గమ్యతే' (ఉ. సా. ఏ. 9. 9) ఆ భూమ పదవాచ్యమైన బ్రహ్మమునందు విజ్ఞానక్రియకు అవకాశములేదు. అనగా నది సంపూర్తిగ నగ్రాహ్యము అని తాత్పర్యము. అందుచే 'కాలభేదం వస్తుభేదం దేశభేదం స్వభేదకం। కించిద్భేదం న తస్యాస్తి కించిద్వాపి న విద్యతే।' (న.వే.సి.సా. 993) భూత భవిష్యద్వర్తమానములను కాల భేదముగాని స్వపరాది వస్తు తారతమ్యము గాని, స్వపర ఉచ్చనీచాది దేశ భేదము గాని, సజాతీయ విజాతీయ స్వగత భేదములు గాని లేశమాత్రమునైన నచట లేవు. కాన నట్టిదాని గ్రహింప నేప్రమాణములు గోచరింపకున్నను, 'అపేక్ష్యతేఽఖిలైర్మానైః నయన్మాన మపేక్షతే। వేదవాక్యం ప్రమాణం తత్ బ్రహ్మాత్మావగతౌ మతం॥ (త. ఉ. 20) సకల ప్రమాణములుదేవి నపేక్షించుచున్నవో, ఏది ఎట్టి ప్రమాణముల నపేక్షింపదో, ఆ వేదవాక్యమే బ్రహ్మస్వరూపమగు ఆత్మావగతికిప్రమాణము. అంతకు అన్యముగా మార్గము గోచరము అందుచే బ్రహ్మవిషయ జ్ఞానమునకు వేదమే శరణ్యమగుచున్నది.

బ్రహ్మ నిర్వచనమున శంకరుడు, ప్రకరణముల తాత్పర్యమునే భాష్యములకూడ ననువదించియున్నాడు. నామరూపాద్యముక్తమై, సర్వ భ్రాంతి వివర్జితమైన ఆత్మ ప్రసంగమున, 'పరమార్థతోఽసుపాధికృతం చ తత్త్వమేక మేవాద్వితీయముపాదేయం సర్వతార్కిక బుద్ధ్యనవగమ్యం హ్యజమభయం శివమిష్యతే। న తత్ర కర్తృత్వం భోక్తృత్వం వా క్రియా కారకఫలం వా స్యాదద్వైతత్వాత్సర్వభావానాం।' (ప్ర. భా. 6.3) పార మార్థికముగ నది అనుపాధికమై, త్రివిధభేద వర్జితమై, బుద్ధికతీతమై, శుద్ధమై, అభయమై, మంగళకరమై యున్నది. అందు కర్తృత్వ భోక్తృ త్వములును, కర్త కర్మ ఫలములును లేవు. అచట సర్వము అద్వైతస్థితి నుండును. 'యదా పునఃస్వరూపమేవ నిర్దిదిక్షితం భవతి నిరన్న సర్వో పాధివిశేషం, తదా న శక్యతే కేనచిదపి ప్రకారేణ నిర్దేష్టుం తదా అయమేవాత్యుపాయో యదుతప్రాప్తవిర్దేశ ప్రతిషేధద్వారేణ 'నేతి నేతి' ఇతి నిర్దేశఃఇదం చ న కారద్వయం పీప్సా వ్యాప్త్యర్థం। యద్యత్ప్రాప్తం తత్తన్నిషిధ్యతే' (బృ.భా. 2.3. 9) అయినను సర్వోపాధివిశేష శూన్యమై యున్న దాని స్వరూప వర్ణనము గావింప యత్నించుచో నది సంపూర్ణ ముగ నశక్యము. సకల సాధ్య నిర్దేశముల ప్రతిషేధించి, దానిని 'నేతి నేతి అని మాత్రము నిర్వచింపగలము. ఇందలి 'న' కార ద్వయము మనకు దోచు సర్వ నిర్దేశ్యావకాశములను విషేధించుచున్నది. 'తస్మా త్పరతో ఽక్షరాత్పరో నిరుపాధికఃపురుషః' (ముం.భా. 2.1.2) నామరూపాది వికారకారణమైన అవ్యాకృతనామ అక్షరముకంటె నిరుపాధికమైన పురుషుడు పరుడు. అటులే విజ్ఞానమయాత్మ బ్రహ్మములో లయించుటను బోధించి, అట 'బ్రహ్మణ్యాకాశకల్పే ఽజేఽజరేఽమృతేఽభయేఽపూర్వేఽనపరేఽ

నంతరేఽబాహ్యేఽద్వయే శివే శాంతే సర్వే ఏకీభవంతి' (ముం. భా 3.2.7) శ్రేష్ఠమును, అవ్యయానంతవ్యాప్తమును, అజ అవ్యయామృతమై, అభయమై, ముందు వెనుకలు అంతర్బాహ్యములులేక అద్వితీయమై, నిరవధికమై, శివశాంతమైన బ్రహ్మమున సర్వము లయించునని భాష్యము, బ్రహ్మ లక్షణముల నొకించుక నుపదేశించియున్నది. 'నేతి నేతి' శబ్దముల వ్యాఖ్యానించుచు నీ రెండు పదములును, మూర్తామూర్తములను, భూత వాస్తవాన్వయ నిషేధమునుకాక నూహింపబడు సకలమును నిషేధింప, ననగా 'ప్రపంచమేవ బ్రహ్మణి కల్పితం ప్రతిషేధతి। పరిశిష్టో బ్రహ్మేతి నిర్ణయః' (బ్ర. సూ. భా. 3.2.22) బ్రహ్మమునందు కల్పితమైన ప్రపంచము నిషేధితమగుచుండ మిగులునది బ్రహ్మము. అందు పూర్వోక్త బ్రహ్మ నిర్వచనములన్నియు గోచరమగుచున్నవి. 'సమం బ్రహ్మైకం చ' (గీ. భా 5. 19) బ్రహ్మము ఏకైక రసమును ఏకమునై సదసద్విలక్షణమై 'అతీంద్రియత్వేనోభయబుద్ధ్యనుగతప్రత్యయావిషయత్వాత్' (గీ భా.13. 12 ఇంద్రియాతీతమై, బుద్ధ్యనుగత సదసద్భావవిలక్షణమై, 'అద్వయత్వాదవిషయత్వా దాత్మత్వాచ్చ న కేనచిచ్ఛబ్దేనోచ్చత ఇతి యుక్తం' (గీ.భా. 13. 12 ఏకమై, అద్వయమై, అవిషయమై యుండుటచే దాని నే శబ్దముచేతను జెప్పజాలమనుట యుక్తము, అను అనేక భాష్యవాక్యముల శంకరుడు నిర్గుణ బ్రహ్మమయొక్క అప్రమేయత్వ, అవాఙ్మానసగోచరత్వాది ఉపనిషద్భావములు, సువిస్పష్ట వచనముల, సందర్భోచితముగ నివరించియున్నాడు. అందుచే శంకరు తాత్పర్యమున బ్రహ్మము సర్వాతీతమై, సర్వనిర్లిప్తమై యుండుట గాంచదగును. పరంపరాగత బ్రహ్మనిర్వచనమును, సంపూర్ణముగ విస్పష్టముగ నతడనువదించియున్నాడు.

———

మాయ

'అస్యానర్థహేతోః ప్రహాణాయ ఆత్మైకత్వవిద్యాప్రతిపత్తయే సర్వే వేదాంతా ఆరభ్యంతే' (బ్ర. సూ. భా. అధ్యాస) అనర్థహేతువగు నీ అధ్యాస నివారణమున ప్రయోజనమైన ఆత్మైకత్వ విద్యాప్రాప్తి కొరకు ఎల్ల వేదాంతములు ప్రవృత్తములగుచున్నవి. అట్లనర్థ కారణముగ నైన వచింపబడిన అధ్యాసరూప మాయాతత్త్వము యొక్క లక్షణము గ్రహించినగదా, దాని ద్రోసివుచ్చి స్వీయాత్మానుభూతి జూరగొనునవకాశము : కాని యీ మాయ 'అఘటితఘటనాపటీయసీ (మా. పం. 2) అఘటనముల ఘటితములుగ జేయుటలో సామర్థ్యము గలిగి: 'యథా ప్రపృష్టం శైవాలం క్షణమాత్రం న తిష్ఠతి: ఆవృణోతి తథా మాయా ప్రాజ్ఞం వాపి పరాజ్ముఖం॥' (వి. చూ. 326) జలముపై నావరించియుండు నాచు దొలగింపజేసినను క్షణకాలమైనను దొలగియుండక క్రమ్మునట్లు. స్వాత్మస్థితి నుండి పరాజ్ముఖుడైన పండితునైనను మాయ ఆవరించుచునేయుండునను శంకరోక్తి ననునరించి అతిబలీయమై యున్నది. అందుచేతనే 'అహో అతి గంభీరా దురవగాహ్యా విచిత్రా మాయాచేయం యదయం సర్వోజంతుః పరమార్థతః పరమార్థసతత్త్వోపేయం బోధ్యమానో హం పరమాత్మేతి న గృహ్ణాతి. .నూనంపర్ణ్యైవ మాయయా మోముహ్యామానః సర్వో లోకోబంభ్రమంతి:' (క. భా. 3. 12) ఆహా: ఈమాయ అతి గంభీరము, దురవగహనము, విచిత్రముగనున్నదిగదా: ఈ సర్వ మానవులు సత్యముగ పరమాత్మ స్వరూపులైయుండియు, నెంత బోధించి నను 'అహం పరమాత్మ అను విషయమును గ్రహింపకుండిరి గదా,

పరమాత్మ యొక్క మాయచే లోకములు పునఃపునః విమో హితము లగుచున్నవి అని వివరింపబడియున్నది. ఇక నీ దురవఘట్టితమగు నీ మాయాగ్రహణ నిరసనమార్గమెద్దిగ

నిర్వచనము

ఇది 'మాయా బ్రహ్మోపగతాఽవిద్యా జీనాశ్రయా ప్రోక్తా' (ప్ర. సు. 10వ) బ్రహ్మాశ్రయమున మాయ యనియు, జీవునితో మేళవించి అవిద్యగ వచింపబడెను. మరియు 'ఇయం సమిష్టిరుత్కృష్టా సత్వాం శోత్కర్షతః పురా మాయేతి కథ్యతే తజ్ఞైః శుద్ధసత్త్వైకలక్షణా॥' (స. వే. సి. సా. 108) సమష్టిరూపమై, సత్వాంశప్రధానమై. యుత్కృష్టమైన దానివి పూర్వము విబుధులు శుద్ధసత్త్వలక్షణముగలదగుటచే మాయి అని వచించిరి. దానినే 'ప్రధానం ప్రకృతిః మాయా' (వి. న భా. 16) 'అనాదిరవిద్యా మాయా' (స. సు. భా. 2. 20) అనాదియైనది అవిద్యా నామక మాయ యనియు పేరు. అనగా మాయను అవిద్య అనియునందురు. కాని వీని గల అవాంతర భేదముల గ్రంథాంతరమున గాంచగలము. అవిద్య యనగా 'యదాత్మనోఽన్యార్థిః' (ప్ర. ర. మా. 66) ఆత్మ యొక్క అన్యార్థిని గలుగజేయునని అనుటచే అవిద్య జీవసంబంధము అని తెలియును. ఈ అవిద్యాబలముచేతనే 'పరాత్మత్వం చ తథా న్యయోపి సన్ వివర్త్య యేశాభిమత స్వవిద్యయా' (ఉ. సా. 10. 8) పరాత్మ తత్త్వమునై, అద్వితీయుడనైన నేను, తద్విరుద్ధముగా నవిద్యచే దోచు చుందునమనట్లు జీవకారణమై యున్నది. దీనినే 'అజ్ఞానం భ్రమ ఇత్యాహా

ద్విజ్ఞానం ం: అజ్ఞానం చాన్యథాజ్ఞానం మాయా మేతాం వదంతి తే॥' (నదాచార్యము) అజ్ఞానము భ్రమ యగును. విజ్ఞానమే పరమపదము. అజ్ఞానమన జ్ఞానా భావముకాక, అన్యథాజ్ఞానమగు భ్రమయే యగుచున్నది. అదియే మాయ యనియు నాబడును. అనగా అజ్ఞాన, ఆన్యథాజ్ఞానములును మాయారూపములే యగుచున్నవి వీనినే ఆవరణ విక్షేపములుగ ముందు గ్రంథమున జూడగలము. అజ్ఞానముచే నధిష్ఠానమును మరుగుపరచి, అన్యథాజ్ఞానముచే నన్యవస్తు జ్ఞానమును గ లు గ జే యు 'అధ్యాస మూలమజ్ఞానమాహురావృతిలక్షణం' (స వే సి సా. 609) ఆవృతి, లక్షణమైన అజ్ఞానమే, అధ్యాసకు కారణమగుచున్నది. నిరుపమ, నిత్య నిరంశకమయి యుండినను, బ్రహ్మమునందు జగదీశ జీవ విభేద కల్ప నము గావించు నీ మాయ అఘటిత ఘటనాపటీయసిగదా ! అఖండమైన బ్రహ్మమునందు బ్రహ్మ విష్ణు మహేశ్వరాది కల్పనము గావించి, బుధుల నైనను భ్రమింపజేయు నీ మాయ నేమని వర్ణింపనగును ! లేని జాతి వర్ణాదివిభేదముల దోపింపజేసి, విద్యాహంకారముల లేవదీసి, విప్రులను గూడ భ్రమసాగరమున ముంచుచున్న యీ మాయ ఘటనాఘటన సామర్థ్యములు గలదిగదా ! (మా. పం)

ఇంతగా వర్ణితమైయున్న మాయ, 'సా చ మాయా న విద్యతే ! మాయేత్యవిద్యమానస్యాఖ్యా' (మాం. భా. 4. 58) మాయ అనలు లేనిదే, యథార్థమున లేనిదానికి మాయ అని. అవిద్యయనిమాత్రము నామ మొసంగబడినది. ఇందు 'అవ్యాకృతస్య దేశకాలావిశేషాభావాత్' (మాం. భా. 1. 2) దేశకాలాది విభేదములు బొత్తుగ నుండజాలవు. కర్తృత్వ భోక్తృత్వ ప్రవర్తకమైన యీ అధ్యాస మిథ్యా రూపమై, అనాది అనంత

నైసర్గికమై, సర్వలోక ప్రత్యక్షముగనే యొప్పారుచు (బ్ర. సూ. భా. అధ్యాస)

కాని దీని స్వరూపమునూత్రము అగోచరము. 'సదసన్నా విరుద్ధత్వా దతోఽనిర్వచ్యమేవ తత్' (త. ఉ. 53) సదసత్తులకు విరుద్ధమగుటచే నది అనిర్వాచ్యము. అనగా 'అజ్ఞానం ప్రకృతిః శక్తిరవిద్యేతి విగద్యతే। తదే తత్సన్న భవతి నాసద్వా ఋక్తిరౌప్యవత్॥' (న. వే సి. సా. 305) మాయయే అజ్ఞాన, ప్రకృతి, శక్తి, అవిద్యలుగ పిలవబడును. అది సత్తని గాని; అసత్తనిగాని చెప్పనలవిగాక, ఋక్తిమిద భాసించు రజతమువలె నుండును.'సన్నా వ్యసన్నాప్యుభయాత్మికా నో; భిన్నాప్యభిన్నాప్యుభయాత్మికా నోసాంగాప్యనంగాప్యుభయాత్మికా నో; మహాద్భుతనిర్వచనీయరూపా' (వి. చూ. 111) సత్, అసత్, ఉభయాత్మక నదసత్ గగాని, భిన్న అభిన్న భిన్నా భిన్నముగగాని, సాంగ అసంగ సాంగానంగముగగాని లేక, మహా ద్భుత అనిర్వచనీయమైనదనియు, బ్రహ్మవాది యనుభవమునగూడా. 'తస్య తాదాత్మ్యాధ్యాసనిబంధోపపత్తేః' (బ్ర. సూ. భా. ఓ. 2. 28) మాయా బ్రహ్మసంబంధము అనిర్వాచ్య తాదాత్మ్య సంబంధముగా నుండుటచే 'కా చాఽ నిర్వచనీయాఽ మాయా' (ప్ర. ర. మా. 59) అనిర్వచనీయము మాయ యగుచున్నది. 'అత ఏతదనిర్వాచ్యమిత్యేవ కవయో విదుః' (స. వే. సి. సా. 287) విజ్ఞులు దాని అనిర్వచ్యముగా గ్రహించుచున్నారు. అందుచే సీమాయ 'మాయా మాయాకార్యం సర్వంమహదాది దేహపర్యం తం, అసదిదమనాత్మకం త్వం విద్ధి మరుమరీచికా కల్పం' (వి. చూ. 125) మహత్తునుండి దేహ పర్యంతము గల మాయాపరికల్పిత సకల ప్రపంచ మును మాయ యనియు, అసత్తనియు, అనాత్మకమనియు గ్రహింపుము ఎండమావులం దుదకమభావమైయున్నను అగుపడునట్లు, బ్రహ్మమునందు

మాయచే నీ సర్వము గోచరము. కాన 'జ్ఞేయో జ్ఞాతా న భవతి యుక్తీనాం శతకోటిభిః' (మ. వా. ద. 77) జ్ఞాతా, జ్ఞేయ జ్ఞానములు, శతకోటి యుక్తులచే నైన నున్నవని తీర్మానింప నశక్యము. 'వ్యాహ్యవ్యావక తాముధ్య' (అ. అ. 46) యే యగుచున్నది అప్పుడు 'నాజానం నచ బుద్ధిశ్చ న జగన్న చ సాక్షితా' (స్వా. ప్ర 4) అజ్ఞానము బుద్ధి. జగత్, సాక్షిత్వములు లేనిదే అగును.

పై జర్చ ననునరించిచూచుచో, మాయ పారమార్థిక దృష్టికి అసలు లేనిదిగనే తీర్మానము. అనగా శంకర మీ మాంసావిధానము ననునరించి, కారణమునుండి జన్మ ప్రారంభమగాన, అద్వితీయాఖండ నిర్మల నిర్వికార నిర్గుణ నిర్విశేష బ్రహ్మమున, ప్రస్తుత స్థూల దృష్టికి. స్థూలముగ గోచరించుచున్న జీవ ప్రకృతుల కారణత్వము, బ్రహ్మేతరముగ ననుపపత్తి యగుటచే, నిక జీవేశ్వర జగత్తులకు కారణము, బ్రహ్మమునందే యుపపన్నముగ నూహించి స్థూలదృష్టి గల నధిక సంఖ్యాకుల భ్రమనివారణ మునకై, బ్రహ్మమునందు మాయ ఊహింపబడియున్నది. యదార్థ మున 'నావిద్యా కర్తృభ్రాంతం చ బ్రహ్మణోఽంతు నైవాబ్రహ్మ అవిద్యా కర్తా చేతనో భ్రాంతోఽన్య ఇష్యతే' (బృ భా. 1. 4. 10) బ్రహ్మము అవిద్యా కర్తగాని, భ్రాంతుడుగాని కానేరడు. కాని బ్రహ్మేతరమైన చైతన్యవస్తువు అవిద్యా కర్తగ, భ్రాంతునిగ నుండ నవకాశములేదు. మరియు 'ఆత్మాత్మావబోధమాత్రస్య వివిక్షిత్వాత్సర్వోయమర్థవాదః' ఈ కల్పనమంతయు నాత్మావబోధకారకేగాన, నివి అర్థవాదమాత్రములుగాని, యథార్థములు కావు. కాన సామాన్యులకు 'సుఖావబోధప్రతిపత్యర్థం' (ఐ. భా. 4. 1) సుసుఖముగ నర్థమగుటకై యీ గాథలు కల్పితములు.

అందుచే మాయా కల్పనము అన్వయ సౌకర్యముల కొరకును, మంద ప్రజ్ఞ తోషణముకొరకునై యున్నదని తాత్పర్యము. అయినను తదన్వయము కష్ట సాధ్యమై యుండుటచే, మాయ లేనిదయ్యును ఉన్నదని ప్రతిపాదింపబడుచున్నదిగాన నెట్లున్నది వచింప దుర్లభమగుటచే, ననిర్వాచ్యుని తెలుపబడియున్నది ఆ విధముగ మాయా ప్రతిపాదనము వెనుకెంటనే మాయాకార్యవివరణము ఆరంభింపబడుచున్నది.

ఈశ్వరుడు

ఇటనుండి అద్వైత సిద్ధాంతము సామాన్య సృష్టి వాదమువలె ప్రవర్తించును. కాని యిందుపాదాన, నిమిత్త కారణములను అన్య సిద్ధాంతములవలెగాక పూర్వోక్త చందము బ్రహ్మమునకే అన్వయింపవలసి యున్నది. అట్లు సృష్టికి కారణమైన కారణద్వయ సమన్వయమునకే, మాయా కల్పనము అనిర్వచనీయముగ, బ్రహ్మమునందు కావింపబడి యున్నది ఈ కల్పనమైనను 'పరమేశ్వరస్యాపీచ్ఛా వశాన్మాయామయం రూపం సాధకానుగ్రహార్థం। (బ్ర సూ భా 1. 1. 20) పరమేశ్వరునకు నుపాసకుల యనుగ్రహార్థము యిచ్ఛ జనింప, మాయామయమగు రూప కల్పనము బ్రహ్మమునకేర్పడినది అదియు, మాయా కల్పనమే యని విస్మరింప జనదు. అందుచేతనే 'అపి చ యత్ర నిర్స్త సర్వవిశేషం పారమేశ్వరం రూపముద్దిశ్యతే భవతి తత్ర శాస్త్రం 'అశబ్ద మన్వర్శ ...' మిత్యాది' ఎచట, సర్వోపాధి విరహిత బరమేశ్వరుడుపదేశింపబడునో

అచట అశబ్దత్వాది శాస్త్రవాక్యములుపయుక్తములనియు, అట్లుగాక, 'సర్వ కారణత్వాత్తు వికారధర్మైరపి కైశ్చిద్విశిష్టః పరమేశ్వర ఉపాస్యత్వేన నిర్దిశ్యతే 'సర్వకర్మా సర్వకామ....' (బ్ర. సూ. భా. 1. 1. 20) ఎచట పరమేశ్వరుడు పాస్యుడని నిర్దేశింపబడినదో అచట సర్వకామాది శబ్దములుపయుక్తములని, శంకరుడు హెచ్చరిక జేసెను. మరియొకచోట గూడ 'పరమేవ హి బ్రహ్మ విశుద్ధోపాధిసంబంధం క్వచిత్కైశ్చిద్వికారధర్మైర్మనోమయత్వాది భిరుపాసనా యోపదిశ్యమానమపరమితి స్థితిః' (బ్ర. సూ. భా. 4. 3. 9) పరమగు బ్రహ్మమే విశుద్ధోపాధి సంబంధము గలదై, యొకానొకచో మనోమయత్వాది వికారధర్మములతో నుపాసనము కొఱకు నుపదేశింపబడుచున్నది కాన నది అపర బ్రహ్మమగుచున్నది. 'ఏవం సహస్రశో విద్యావిద్యావిషయభేదేన బ్రహ్మణో ద్విరూపతాం దర్శయంతి వేదాంతవాక్యాని। తత్రావిద్యావసాయాం బ్రహ్మణ ఉపాస్యోపాసకాది లక్షణస్సర్వోఽవ్యవహారః' (బ్ర. సూ. భా. 1. 1. 11) ఇట్లు సహస్ర సంఖ్యాకమైన వేదాంతవాక్యములు, విద్యావిద్యావిషయ విభేద కల్పనముతో బ్రహ్మమునకు ద్వివిధ రూపముల బోధించుచున్నవి. అట అవిద్యావస్థయందు బ్రహ్మమునకుపాస్యోపాసకాది వ్యవహారమంతయు గలదు. 'తదాకారలంబనో బ్రహ్మణ అకారవిశేషోపదేశ ఉపాసనార్థః, (బ్ర, సూ. భా. 3. 2. 16) ఉపాసనార్థము బ్రహ్మము, అట్టి యాకారమును బొందినదివలె దోచును. మరియు 'కిం ద్వై బ్రహ్మణి పరమపరం చేతి' పరము నపరమునని బ్రహ్మములు రెండా అని ప్రశ్నించి, ఱుఱువురని అంగీకారమును స్పష్టపరచి, 'కిం పునః పరంబ్రహ్మ కిమపరమితి ఉచ్యతే, యత్రావిద్యాకృతనామరూపాదివిశేష ప్రతిషేధే నాస్థూలాదిశబ్ద

ర్భహ్మోపదిశ్యతే తత్పరం: తదేవ యత్ర నామరూపాదివిశేషాణాం కేనచిద్విశిష్టముపాసనా యోపదిశ్యతే 'మనోమయ:....' ఇత్యాది శబ్దైస్తదపరం' (బ్ర. సూ. భా. 4. 3. 14) అయిన పరాపరబ్రహ్మములెవ్వి ? అని పునః ప్రశ్నించుకొని, ఎద్ది ఆస్థూలాది శబ్దములచే, నవిద్యాకృతములగు నామరూపాది విశేషముల ప్రతిషేధమున నుపదేశింపబడుచున్నదో, అది పరమగు బ్రహ్మము ఏది నామరూపాదికముతో మిళితమై, మనోమయాది శబ్దముల నుపాసనకొరకుపదేశింపబడుచున్నదో అది అపర బ్రహ్మమగుచున్నది అని శంకరుడు వివరించెను. కాన సుస్పష్టముగా 'నిరాకారమేవ బ్రహ్మావధారయితవ్యం । ఇతరాణీత్వాకారవద్భ్రహ్మ విషయాణి వాక్యాని న తత్ప్రధానాని ఉపాసనావిధి ప్రధానాని హి తాని,(బ్ర.సూ. భా. 3 2 14) యథాశ్రుతముగ నిరాకారమగు బ్రహ్మమే నిశ్చయము, ఇతరములగు బ్రహ్మస్వరూప ప్రతిపాదనము ప్రధానముగా గలవిగాక, నితరములు ఉపాసనావిధి ప్రధానములు అని తాత్పర్యము. 'మందబుద్ధీనాం దిగ్దేశాదిభేదవత్ .... ఉపదేష్టవ్యం:' (ఛాం. భా. 8. 1. 1) మందబుద్ధులకు సర్వము దేశకాలాదిబద్ధమను విశ్వాసముండుటచే, దీని పరమార్థ విషయమున నన్వయింప నశక్యమయినను, బ్రహ్మావగతివినా పురుషార్థసిద్ధి గలుగదు కాన, ఆ మందబుద్ధులకొరకై బ్రహ్మము, దేశబద్ధముగా నుపదేశింపబడుచున్నది. అంతియకాక ప్రతిషిద్ధసర్వవిశేషస్యాపి బ్రహ్మణస్సర్వశక్తియోగస్సంభవతీత్యేతదవ్యవిద్యాకల్పిత రూపభేదోపన్యాసేనోక్తమేవ' (బ్ర సూ భా. 2. 1. 31) నిర్విశేషబ్రహ్మమునకు సర్వశక్తియోగము సంభవించునను మాటయు, నవిద్యాకల్పితరూప భేద ప్రతిపాదనమే యనియు, మరువ రాదని శంకరుని హెచ్చరిక. అందుచే నిర్గుణబ్రహ్మమున మాయా ప్రతి

పాదనము, తత్ఫలితముగ ఈశ్వర కల్పనము కేవలము మందప్రజ్ఞుల భయనివారణముకొరకును, వారి యుపాసనోపయోగముకొరకు జరిగినదని స్పష్టము. మాయ ఎట్లు అనిర్వచనీయమని తెలుపబడియున్నదో, నీ ఈశ్వరత్వ కల్పనము, అతని స్థితియు ననిర్వాచ్యమై, పరిణామాది కార్యవ్యవహారమునకాస్పధమగుచున్నది. (బ్ర నూ. భా 2. 1 27) 'పారమార్థికేన చ రూపేణ సర్వ వ్యవహారాతీతమపరిణతమవతిష్ఠతే' (బ్ర. నూ. భా. 2. 1. 27) పారమార్థికముగ నెల్ల వ్యవహారములకతీతమయి, అపరిమితమై రాజిల్లుచున్నది.

అ విధముగ బ్రహ్మమునందు ఈశ్వరకల్పనము బ్రహ్మమును కళంకము గావింపదా అని ప్రశ్నించుకొనిన. 'సర్వగతస్యాపి ప్రహ్మణ ఉపలబ్ధ్యర్థం స్థానవిశేషో న విరుధ్యతే సాలగ్రామ ఇవ విష్ణోరిత్యే తదప్యుక్తమేవ' (బ్ర. నూ. భా. 1. 2. 14) సర్వగతమైన బ్రహ్మమునకు, సాక్షాత్కారమునకై విష్ణువునకు సాలగ్రామమువలె స్థానవిశేషము విరోధము కానేరదని స్పష్టపరుపబడెను. అటులే 'ప్రతిఫలతి భానురేకోఽనేకశరావోదకేషు యథా। తద్వదసౌ పరమాత్మాహ్యేఽకో నేకేషు దేహేషు' (ప్ర సు. 12*) సూర్యుడొక్కడై యుండి అనేక శరావజలములలో బ్రతిబింబించిన విధానమున, పరమాత్మ అనేక దేహములలో బ్రతిబింబించుటచే, 'వాచారంభణమాత్రత్వాచ్చా విద్యాకల్పితస్య నామరూప భేదస్య న చిరవయవత్వం బ్రహ్మణఃకుప్యతి' (బ్ర. నూ. భా. 2. 1. 27) అవిద్యాకల్పితమైన నామ రూప భేదము వాచారంభణమాత్రమగుటచే, బ్రహ్మముయొక్క నిరవయవత్వమునకు నిరోధము కానేరదు. 'యథా విరుద్ధం గగనం నిరనితరం న సజ్జతేనాపి చ లిప్యతే తథా। సమస్త

భూతేషు సదైవతేష్వయం సమః సదాఽత్మాఽహ్యజరోఽమరోఽభయః॥' (ఉ. సా. 2. 14. 47) విశుద్ధమును, నిరంతరమును, అలున ఆకాశము వేనిచేతను నంటబడకుండునట్లు సమస్తభూతస్థమైన ఆత్మయు నంటనిదై, అజరామరాభయ లక్షణములతో విరాజిల్లుచుండును. 'భూత దోషైః సదాఽస్పష్టం సర్వభూతస్థమీశ్వరం। నీలం వ్యోమ యథా బాలో దుష్టం మాం వీక్షతే జనః॥' (ఉ.సా. 2 9.5) సకల ప్రాణులందుఆత్మగనుండి పాలించుచు, అ భూతదోషముల నంటక భాసించెడు నన్ను (బ్రహ్మమును) బాలురాకాశము నల్లగనున్నదని వచించునట్లు, నన్ను (బ్రహ్మమును) దోషవంతునిగ భావించెదరు. అనగా బ్రహ్మము అసంగుడు, నిర్లిప్తుడనియే తాత్పర్యము అటులే 'యథాఽయస్కాంతో మణిః స్వయం ప్రవృత్తిరహితోఽన్యయసః ప్రవర్తకో భవతి। యథా చ యోపాదయో విషయాః స్వయంప్రవృత్తి రహితా అపి చక్షు రాదీనాం ప్రవర్తకా భవంతి। ఏవం ప్రవృత్తిరహితోఽపీశ్వరస్సర్వగతస్సర్వాత్మా సర్వజ్ఞ స్సర్వశక్తిశ్చసన్ సర్వం ప్రవర్తయేదిత్యుపపన్నం (బ్ర సూ భా. 2. 2. 2) ఎట్లయస్కాంత మణి, తా బ్రవృత్తిరహితమయ్యును ఇనుమునకు ప్రవర్తకమగుచున్నదో, నెట్లు రూపాదులగు విషయములు, తాము ప్రవృత్తి లేని వయ్యును నేత్రాదులకు ప్రవర్తకమైనటుల, ఈశ్వరుడు ప్రవృత్తి శూన్యుడై యుండియు, సర్వగతాది, సర్వశక్తియుక్తుడగుచు, సర్వమును ప్రవర్తింపజేయుచున్నాడు. అయినను 'యథా ప్రసారితయా మాయయా మాయావీ త్రిష్వపి కాలేషు న సంశ్లిష్యతే అసస్తుత్వాత్। ఏవం వర మాత్మాపి సంసారమాయయా న సంస్పృశ్యత ఇతి' (బ్ర. సూ. భా. 2. 1. 9) ఇంద్రజాలకుడు ఎట్లు తనచే బ్రిసరింపజేయబడివ మాయ లేనిదే గాన, మూడు కాలములందును దానిచే స్పృశింపబడడో, అట్లే బ్రిహ్మము

సంసార మాయచే స్పృశింపబడడు అటులే 'యథా చ స్వప్నదృగేకః స్వప్నదర్శన మాయయా న సంస్పృశతే' స్వప్న ద్రష్ట ఒకడు స్వప్న దర్శన మాయచే నెట్లు స్పృశింపబడడో, అట్లే బ్రహ్మముగూడ సృష్ట్యాదికముచే నంటబడడు. 'రజ్జ్వా ఇవ సర్పా భావేనేతి' (బ్ర సూ భా 2.1.9) రజ్జువునకు సర్పాధిభావమువలె కేవలము, మాయయే యని నిర్ణయము. అందుచే బర బ్రహ్మము మాయా ప్రభావమున నీశ్వరత్వమును వహించి తద్వారా సృష్ట్యాదికమునకు సర్వకారణమైనట్లు గోచరించినను యదార్థ ముగ నతడు సర్వాతీతుడై యుండును. అనగా బ్రహ్మము శుద్ధ పరబ్రహ్మ మైయుండ బారమార్థిక స్థితి యనియు, సత్యమనియు వచింపబడుచు, నీ మాయా కల్పనముతో వ్యావహారికమున దిగినట్లు అగును. 'త్రికాలా బాధ్యం సత్యం' అనునట్లు కాలత్రయముల నెట్టి విభేధములులేక, కాలపరి మాణమునకే అతీతుడైయున్న ఆ పరమసత్యము, వ్యావహారిక ప్రవేశమున త్రికాలబద్ధమై యొప్పారును. పూర్వము నిర్వికార నిరాకారాది అవ్యక్త లక్షణముల, నవాఙ్మానసగోచరమైన యా కూటస్థ సత్యము, నంతత వికార మాయిష్టమైనట్లు దోచుచు, పరిణమించుచు, పరిణామ సత్యమైనదని వ్యవ హరింపబడుచున్నది. కాని ఈ వ్యవహారమంతయు, గల్పనమాత్రమే యగుచున్నదని పూర్వమే వ్యక్తము. అందుచే బర బ్రహ్మము సదా సంపూ ర్ణమే ఆయియున్నది. అది నిర్వికారమే.

పూర్వము పరబ్రహ్మ విషయమున గల్పింపబడిన మాయ అనిర్వచ నీయమై నిర్వితర్క్యమైయుండ నది యింకను అవస్థా విభేదము నొంది, 'సా చ గుణత్రయరూపా సూతే సచరాచరం విశ్వం' (ప్ర.సు.99) గుణ

ప్రయమై, సచరాచరమైన విశ్వమునకు జనని యగుచున్నది ఎట్లన, బ్రథ మమున నది తన త్రివిధ గుణములతో, 'అస్యోపాధిః శుద్ధసత్త్వ ప్రధానా మాయా య త త్వస్య నాస్త్యల్పభావః' (స.వే.సి సా 59) ఎచట అల్ప త్వము లేకుండునో, అట్టి శుద్ధ సత్త్వ ప్రధానమైన మాయ అతనికుపాధి యగుచున్నది 'ఇయం సమష్టిరుత్కృష్టై సత్వాంశోత్కర్షతః పురా ' మాయేతి కథ్యతే తజ్జైః శుద్ధ సత్త్వైకలక్షణా॥' (స వే. సి. సా. 309) ఉత్కృష్టమును; సమిష్ట రూపమున్నైన సత్వాంశము ఉత్కర్షముచే మాయ అని పూర్వము ముపులచే. శుద్ధ సత్త్వ లక్షణము గలది అని వివరింప బడినది. శుద్ధ సత్త్వమగుటచే, దానికి ప్రాధాన్యము గలిగి సమిష్టిత్వము గూడ దానికి ఏర్పడినది. 'తస్మిన్ మహతి బ్రహ్మణి యో నౌ గర్భం హిరణ్యగర్భస్య జన్మనో బీజం సర్వభూత జన్మకారణం బీజం దధామి' (గీ. భా. 14. 3) త్రిగుణాత్మకమైన మాయయే, సర్వమున కుపాదాన కారణము. అదియు బ్రహ్మము నొందు. అనగా ఈశ్వరుడు అని తాత్ప ర్యము. సర్వభూత జన్మకారణమై హిరణ్యగర్భ కారణమైన బీజమును అందు నేనుంచెదను. అను వాక్యము చందము యీ శుద్ధ సత్వాంశ విశిష్ట మయోపాధిక బ్రహ్మము మహచ్ఛబ్దముచేగూడ వాకొనబడినది. అది సర్వభూతి కారణము. కాన నిర్గుణము శుద్ధ మాయా విశిష్టమై సగుణ ముగ నగుచు, ఈశ్వర నామధేయమున వ్యవహరింపబడుచున్నది. అదియే సర్వసృష్టికి కారణమగుచున్నదని గ్రాహ్యము.

ఇంతదనుక, బ్రహ్మ మాయా సంబంధము అనిర్వచనీయముగ నెట్లేర్పడియున్నది వివరింపబడియున్నది. కాని ఈ అనిర్వచనీయ ద్వయ

తత్త్వమేళనముచే నీశ్వరుడు నా సగుణ బ్రహ్మము, అనగా నవరబ్రహ్మము ఏర్పడినట్లుండుటయు విశదీకరింపబడియున్నది. ఎట్లాలోచించినను శుద్ధ నిర్గుణమునకు సృష్ట్యాదికార్యము నన్వయించుటకవకాశమభావ మగుటచే, తత్కార్యకారకత్వమునకై అనిర్వచనీయ మాయ యొండు కల్పింపబడి నిర్గుణముతో దానికొక అనిర్వాచ్య సంబంధము నేర్పాటు గావించి, దాని నొక సగుణ బ్రహ్మమును గల్పించి. తద్వారా సృష్టికార్య సమన్వయ మును మందాధికారులకై జేయ. శాస్త్రముద్యమించుట గాంచియున్నాము. కార్యనిర్వహణము కేవల వస్తుపునకుగాక, తదంతర్గత శక్త్యపేక్షితము గాన 'కో హ్యేవా ? పరమేశః' (ప్ర. ఉ. ర 58) అనుకీతి నా పరమే శ్వరరూప సగుణబ్రహ్మమే మాయ అని నిర్దేశింపబడుచు, 'శివశక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం' (సౌం.ల,1) సదాశివుడు శక్తితో గూడియే సృష్టినిర్మాణ సమర్థుడగుచున్నాడు అను తాత్పర్యమొస, నా మాయా నామక 'ప్రకృతికారణమవిద్యా అవ్యాకృతాఖ్యా' (ఈ. భా 12) యగు తత్త్వమును 'అవ్యక్తనామ్ని పరమేశ శక్తిరనాద్యవిద్యాత్రిగుణాత్మికా పరా । కార్యానుమేయాసుధియైవ మాయా యయా జగత్సర్వమిదం ప్రసూయతే॥' (వి. చూ. 110) అవ్యక్తాఖ్యయైన పరమేశ్వర శక్తి మాయ అవిద్య అని వచింపబడును. ఇది అనాదియై, కార్యపరమై, త్రిగు ణాత్మకమై, కార్యమునుండి తత్త్వజ్ఞులచే నూహింపబడినది. దీని నుండియే సర్వసృష్టి యుత్పన్నమగుచున్నదను విధమున, నది పరమే శ్వరశక్తిగా నూహింపబడియున్నది. ఇది కేవలము అనుమానప్రమాణమే యనియు, నీ శ్లోకము విశదపరచుచున్నది ఈ శక్తిసంబంధమునసే బ్రహ్మము, సృష్టి కారణముగ వ్యవహరింపబడుచున్నది.

మరియు 'కర్తృత్వాదికమేతన్మాయాశక్త్యా ప్రతీయతే నిఖిలం। (స్వా. ని. 74) నిఖిలమగు కర్తృత్వాదికము యీ మాయా శక్తిచేతనే ప్రతీతమగుచున్నది. 'ఆవృణోత్యపరాశక్తిః సా సంసారస్య కారణం' 'బహ్మాణ్యవస్థితా మాయా విక్షేపావృతిరూపిణీ। ఆవృత్యాఖండతాం తస్మిన్ జగజ్జీవో ప్రకల్పయేత్ ॥' (వా. సు. 15,35) అపరాశక్తియే ఆవరించుచున్నది అదియే సంసార కారణము : బ్రహ్మములో నుండు విక్షేపావరణరూపశక్తి అఖండము నావరించి, అందు జీవ జగత్కల్పనము గావించుచున్నది. 'తథా తత్పర్వం తచ్ఛక్తిర్దైవాత్మశక్తిర్మాయైవ కరోతి' (న.సు. భా. 2. 2.) ఆత్మశక్తియైన మాయయే, యీ సర్వమును గావించుచున్నది. వటబీజమున గల వృక్షశక్తివలె, 'సర్వస్య జగతో బీజభూత మవ్యాకృత నామరూపం సతత్త్వం సర్వకార్యకారణశక్తిః....' (కఠ. భా. 3. 11) సర్వ జగత్తునకు బీజభూతమై, నామరూపముల అవ్యాకృతమై, మాయయే సర్వకార్యకారణశక్తిగనున్నది. అటులే 'అక్షరమవ్యాకృతం నామరూప బీజశక్తిరూపం భూతసూక్ష్మమీశ్వరాశ్రయం' (బ్ర. సూ. భా. 1.2.22) అక్షరము, అవ్యాకృతము, నామరూపముల బీజశక్తి, భూత సూక్ష్మము, ఈశ్వరాశ్రయము ననియు, 'అవిద్యాత్మికా హి సా బీజశక్తిరవ్యక్త శబ్ద నిర్దేశ్యా పరమేశ్వరాశ్రయా (బ్ర. సూ. భా. 1. 4. 3) అవిద్యాత్మకమై, బీజశక్తి నాబడినదియే సవ్యక్త శబ్దమున వ్యవహరింపబడుచు, పరమేశ్వరాశ్రయముగా తెలుపబడియున్నది. 'సర్వజ్ఞస్యేశ్వరస్యాత్మభూతే ఇవ విద్యా కల్పితే నామరూపే తత్త్వావ్యాత్వాభ్యామనిర్వచనీయే సంసార ప్రపంచ బీజభూతే సర్వజ్ఞస్యేశ్వరస్య మాయాశక్తి ప్రకృతిరితి చ శ్రుతిస్మృత్యోరభిలప్యేతే' బ్ర. సూ. భా. 2. 1. 14) సర్వజ్ఞుడగు నీశ్వరునకు నాత్మభూత

మువలె గాన్పించును, సవిద్యచే గల్పింపబడి, ననిర్వచనీయములైన నామ రూపములు, సృష్టికి బీజభూతములయిన సర్వజ్ఞుడగు నీశ్వరుని మాయాశక్తి ప్రకృతి యనియు. శ్రుతిస్మృతులయందు వచింపబడుచున్నది. 'ఏకస్యాపి బ్రహ్మణో విచిత్రశక్తియోగాత్ క్షీరాదివ ద్విచిత్రః పరిణామ ఉపపద్యతే' (బ్ర. సూ. భా. 2. 1 24) ఒకటియగు బ్రహ్మమునకు, విచిత్రశక్తి సంయోగవశమచే, క్షీరాదులందు వలనే విచిత్రమైన పరిణామముపపన్నము అనియు, నీ వాక్యముల మాయ, సగుణబ్రహ్మము యొక్క సృష్టికారక శక్త్యంశము, జగత్తుయొక్క బీజశక్త్యంశను వివరింపబడుచున్నది.

ఈ భావమును, గీతాభాష్యము యింకను విశదపరచుచున్నది. గీతా శాస్త్రము ముఖ్యముగ స్థూలదృష్టిగల ముముక్షువులకు నిర్దేశ్యమై, తాత్త్విక విషయములగంటె బ్రహ్మప్రాప్తి హేతుమార్గములబోధించుచు, సాధన సిద్ధుల నుపదేశించు గ్రంథము కావుటచే, నది స్థూలముగనే తత్త్వ విషయముల దెలిపియున్నది. అందుచే ఉపనిషత్తులు శ్రుతి అనియు, సూత్రము యుక్తి యనియు, గీత అనుభవమనియు మున్నే బేర్కొనబడియున్నది. అందుచే నా యా గ్రంథపఠనకాలముల, నాదృష్టి గలిగియే అధ్యయనము గావించుట ఆవశ్యకము. అనుభవమునకు యుక్తి దోడు గావలయును. దానికి శ్రుతిప్రమాణమవశ్యకము. అందుచే శ్రుతిభాష్యముల యుక్తితో పరిశీలించి, అనుభవము నన్వయించుట ఆర్యవిధానముగాన పూర్వోక్త శ్రుతి తాత్పర్యమునే, గీతాశాస్త్రమున నన్వయించుకొనవలెను. కాన గీతాశాస్త్రబోధితశక్తి సృష్టికారణమని తెలుపబడుచున్న సగుణబ్రహ్మపరముగనే నన్వయించుకొనవలెనుగాని, సాక్షాత్తు పరబ్రహ్మమున నన్వయింప యత్నించుట దోషయుక్తము. గీతాశాస్త్రమున, విశ్వకర్తృ స్థానమునుండి ప్రసంగించుచున్న

శ్రీకృష్ణునిచే నా వచనములు బలుకబడుటచే, నవి సగుణబ్రహ్మాన్వయములే యగుచున్నవి. తచనగుణముగవే శంకరభాష్యముగూడ ననువర్తించుచుండుటలో నాశ్చర్యమేమియులేదు

'మదీయా మాయా త్రిగుణాత్మికా ప్రకృతిర్యోనిః సర్వభూతానాం కారణం' (గీ. భా. 1 . 8) త్రిగుణాత్మక ప్రకృతియై, సర్వభూతములకు కారణమైన నా మాయ అనియు, 'అవ్యాకృతమీశ్వరశక్తిః' 'మమ మాయా దురత్యయా' (గీ భా. 13. 5) అనునట్లు అవ్యాకృతమైన ఈశ్వరశక్తియే ప్రస్తాపితమనియు 'భగవతో మాయా శక్తిః క్షరాఖ్యస్య పురుషస్యోత్పత్తి బీజం' (గీ భా. 5. 16) క్షరుడైన పురుష ఉత్పత్తి కారణమైన భగవంతుని మాయాశక్తి, యఛాఽశ్వరశక్త్యా భక్తానుగ్రహాది ప్రయోజనాయ బ్రహ్మప్రతిష్ఠతే ప్రవర్తతే । సా శక్తిర్భిన్నాహ్మావాహం శక్తి శక్తిమతో రనన్యత్వాదిత్యభిప్రాయః' (గీ.భా.14.27) భక్తుల నమగ్రహించు ప్రయోజనము గల ఈశ్వర శక్తిచే, బ్రహ్మముగా దా ప్రవర్తించును. ఆ శక్తి బ్రహ్మమును నేనే. శక్తి, శక్తి మానులకు అనన్యము గదా : 'ప్రకృతి ఈశ్వరస్య వికారకారణ శక్తి త్రిగుణాత్మికా మాయా' (గీ. భా. 13.19) ఈశ్వరుని వికారకారణశక్తియై, త్రిగుణాత్మకమైన ప్రకృతి మాయ. 'షట్టుకలేనివాడనయ్యు నా జ్ఞానశక్తి అవ్యయమై యున్నను, బ్రహ్మాదిస్తంబపర్యంతసృష్టికి యీశ్వరుడనైయున్నను, త్రిగుణాత్మకమైన 'ప్రకృతిం స్వాం మమ వైష్ణవీం మాయా త్రిగుణాత్మికాం' నా వైష్ణవీ శక్తియైన మాయా వశమున, 'సంభవామి దేహవానివ' (గీ. భా. 4. 6) 'దేహధారునివలె జనించెదను.' అను వచనములనేగాక, గీతా భాష్య ప్రారంభమునసే, 'న చ భగవాన్ జ్ఞానైశ్వర్యశక్తి బలవీర్య తేజోఖిః నదా

సంపన్నః త్రిగుణాత్మికాం వైష్ణవీం స్వాం మాయాం మూలప్రకృతీం వశీ
కృత్యాఽజోఽవ్యయో భూతానామీశ్వరో నిత్యశుద్ధముక్తస్వభావోపి సన్
స్వమాయయా దేహవానివ జాత ఇవ చ లోకానుగ్రహం కుర్వన్ లక్ష్యతే
(గీ. భా. ఉ. 1. 1.) తన-అనంత జ్ఞానైశ్వర్య శక్తి బల వీర్య తేజో
లక్షణముల గలిగియు, తన వైష్ణవీ మాయయైన, త్రిగుణాత్మికయైన,
మూలప్రకృతిని వశము గావించుకొని, అజత్వ అవ్యయత్వాదిక లక్షణ
ములు గల ఈశ్వరుడు, నిత్య శుద్ధ ముక్త స్వభావము గలిగియుండియు
స్వాత్మ మాయచే లోకానుగ్రహార్థమై, దేహాధారి అయినట్లు గోచరించును
అని శంకరుడు, నిర్గుణ బ్రహ్మమును సగుణ బ్రహ్మముగ గావించుటకే
గాక, నా అనిర్వాచ్య మాయా బలముచే నా సగుణ బ్రహ్మమునకు, రామ
కృష్ణాద్యవతార ధారణమును గూడ సమ్మతించెను. అనగా అద్వైత
సిద్ధాంత రహస్యము, నిర్గుణబ్రహ్మ ప్రతిపాదనమునకే ప్రాధాన్యము
నొసంగును గాని, స్థూలప్రజ్ఞలకై కల్పింపబడిన మాయచే, కాలాంతర
మున నెట్టి కల్పనములు అసంతముగ గల్గినను, ఆ సిద్ధాంతము కాదనదు.
ఈ కల్పనలెట్లు ఎర్పడినవో, వాని రహస్యములు గ్రహించి, అనర్థ హేతు
వులైన దుష్టకల్పనముల శ్రేష్ఠ కల్పనములతో నిరాసము గావించి,
స్థూలముల నుండి సూక్ష్మ సుసూక్ష్ములకెగబ్రాకి, లయచింతనముల
ననుసరించి జీవత్వమును శోషింపజేసి, ఈశ్వరత్వమును బొంది, 'నశ్వ
రోహం వృత్తిని, అంత దాని లయింపజేసి, 'బ్రహ్మైవాహం' వృత్తికి
నెక్కి- అంత అవాఙ్మానస గోచరస్థితినొంది, పరిపూర్ణ బ్రహ్మత్వ స్థితి
నుండుటయే అద్వైతవాద తాత్పర్యము.

ఈ మాయాశక్తినే, 'ఈశస్య మాయా మహదాది కారణం (వి. చూ. 246) మహదాదుల కారణమై ఈశుని మాయ అనియు, 'ఇంద్రః పరమేశ్వరో, మాయాభిః ప్రజ్ఞాభిః' (బృ. భా. 2. 5. 19) ఇంద్రుడైన పరమేశ్వరుడు తన ప్రజ్ఞయనబడు మాయను గలిగి అనియు, 'స్వయం స్వ మాయయా స్వమాత్మానమాత్మాదేవః అత్మన్యేవ వక్ష్యమాణం భేదా కారం కల్పయతి రజ్జ్వాదివ సర్పాదీన్' (మాం. భా. 2.12) ఆత్మ, తన మాయద్వారా తనలో వివిధ ఆకారముల రజ్జువుపై జూడబడు సర్పాది స్వ రూపములవలె గల్పించు కొనును. 'మాయైషా తస్యాత్మనో దేవస్య.... తథేయమపి దేవస్య మాయా యయాఽయం స్వయమపి మోహిత ఇవ మోహితో భవతి' (మాం. భా. 2. 14) స్వప్రకాశకమైన ఆత్మలోగల మాయవలన భ్రాంతి జరుగును.... తన మాయచే నాత్మయే విభ్రాంతి నొందినట్లుండును. 'ఆత్మానం సృజామ్యహం మాయయా' (గీ. భా. 4.7) స్వీయమాయచే నావిర్భవించెదను. 'ప్రకృతిర్భగవతో మాయా త్రిగుణా త్మికా' (గీ. భా. 13.29) ప్రకృతి యన త్రిగుణాత్మిక యగు భగవన్మా యాశక్తి అను అర్థమునునే, 'ప్రకృతి సంభవా భగవన్మాయా సంభవా' (గీ.భా.14.5) 'ఈశ్వరస్యప్రకృతి స్త్రిగుణాత్మికా మాయా' (గీ.భా.18.41) అనువాక్యములును అన్వయములు. 'యమో యోగ మాయా సమావృతం మాంలోకో నాభిజానాతి నాసౌ యోగమాయా మదీయా సతీ పరమేశ్వరస్య మాయావినో జ్ఞానం ప్రతి బధ్నాతి యధాన్య స్యాపి మాయా వినో మాయాజ్ఞానం తద్వత్' (గీ. భా. 7. 5) ఏ యో గ మా య నన్నావరించినదో, దేనిచే నన్ను జీవులు గ్రహింపలేకున్నారో, అది నా దై నా స్వాధీనమై యున్నది. అందుచే నది మాయావినైన నా జ్ఞానమును భ్రాంతి బంధింపనేరదు. మాయావియొక్క జ్ఞానమును మాయ నివారింనేరదు

గదా। అందుచే 'యద్యపి మాయా సంవ్యవహారేణ తస్య కర్మణః కర్తారమపి సంతం మాం పరమార్థతో విద్ధ్యకర్తారం' (గీ. భా. .13) మాయాదృష్టితో జూడ నీ కార్యములకు నేను కర్తగా దోచినను, నేను పరమార్థతః సంసారమునకు కర్తగాని కర్మనుగాని లేను అని కృష్ణపర మాత్మ, బ్రహ్మపదార్థముయొక్క నిర్లిప్తతను జాటియుండ, దాని శంకరుడ నువదించియున్నాడు. ఆవిషయమునే, 'అక్షరాత్పరో నిరుపాధికః పురుషః' (ముం. భా. 2. 1. 2) అక్షరమైన మాయకంటె పరుడై నవాడు నిరుపాధి కుడైన పురుషునిగా శంకరుడు వచించియున్నాడు. అయినను వ్యావహారిక ముగ, 'ప్రకృతి పురుషులు ఈశ్వర ప్రకృతులు. ఈ ప్రకృతి పురుషులనా దులు. ఈశ్వరుడనాది యగుటచే నివికూడ ననాదులే' (గీ. భా. 13. 19) అనియు తెలిపెను. కాన నీమాయ ఈశ్వరునాశ్రయించి, విచిత్ర శక్తి నా బ్రహ్మాతి నార్జించి, అఘటనాఘటనసామర్థ్యమున నీ సృష్టికంతటికి ఉపా దానత్వమును బొందియున్నదని తాత్పర్యము. అంతియగాక, అది పారమా ర్థికముగ నభావమే యని గ్రాహ్యము.

ఈశ్వర గుణములు

'యో మోహయతి భూతాని స్నేహపాశానుబంధనైః। సర్గస్య రక్షణార్థాయ తస్మై మోహాత్మనే నమః॥' (మ. వా. ద. 238) సృష్టి

యొక్క రక్షణమునకై. ఏ మహాత్ముడు స్నేహపాశములచే సర్వజీవు లను మోహింపజేయుచున్నాడో, అట్టి అజ్ఞానోపాధిక పరమేశ్వరునకు నమస్కారము. 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ విశుద్ధం పరం స్వతఃసిద్ధం నిత్యానందైక రసం ప్రత్యగభిన్నం నిరంతరం జయతి॥' (వి. చూ. 27) అబాధిత సత్తా స్వరూపములగలదై, స్వప్రకాశమై, దేశ కాల వస్తు పరిచ్ఛేదరహిత అనంతమై, శుద్ధమై పరమై, స్వతస్సిద్ధమై, శాశ్వతానంద స్వరూపమై, ప్రత్యగభిన్నమై, పరమాత్మ ప్రకాశించుచున్నాడు అను వాక్యమున, నీశ్వరునకు సత్యంజ్ఞానమనంతం లక్షణములు ఆపాదింపబడియున్నవి. ఇట్లు ఈశ్వర లక్షణ ప్రతిపాదనముతో ఈశ్వరుడు గ్రాహ్యమై, సద్గుణ గణనంపన్నుడై, భక్త్యుత్తేజకరముగ వర్ణింపబడుచుండును. ఇటనుండియే జ్ఞానేతర కర్మ, భక్తి, యోగాది మార్గములుపపన్నములు. మానవులగల సంకుచిత సద్గుణపుంజములు, సర్వేశ్వరునిలో అనంతముగ గల్పింపబడుట, యిందు గానగలము కాన బ్రహ్మ జీవులకుకంటె జీవేశ్వరులకు సన్నిహితత్వము గలుగును. ఆవును, 'అవిద్యోపాధికో జీవో మాయోపాధిక ఈశ్వరః' (వే. డిం. 30) అనునట్లు, యిరువురును శుద్ధాశుద్ధ మాయోపాధి విశిష్టులుగదా। అందుచే తర తమ భావములతో నేక గుణములు గలిగియుండుటయు, కాన సన్నిహితత్వమును, తత్ఫలిత పరస్పరాపేక్షిత్వమును గలిగియుండుటయందాశ్చర్యము లేదు. కాన సత్య జ్ఞాన అనంతాది లక్షణములు ఈశ్వరునకు ఉపపన్నములే యగును.

'సత్యం జ్ఞానమనంతం చ బ్రహ్మలక్షణముచ్యతే।' (త. ఉ. 18) 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మేత్యేతస్య లక్షణం ప్రథతే' (స్వా. ని. 20) అను వాక్యములు, సత్య జ్ఞానానంత గుణముల దెలిపియున్నవి. ఈ పద

ములు బ్రహ్మమును నిర్వచించుచున్నవి. ఈ పదములు పరస్పరాన్వయ విశేషణములు గాక, ప్రత్యేకముగ బ్రహ్మపదమునకే అన్వయించును. అటులే 'సత్యజ్ఞానానందరూప' (ఆ. ష. 4) 'సత్యజ్ఞాన సుఖాత్మకం ।' (స. వే. సి. సా. 996) అని ప్రవచింపబడియున్నది. అదియే మరల కించిద్ శబ్ద వ్యత్యాసమున, 'సచ్చిదానందమద్వయం' (ఆత్మబోధ. 56) 'సచ్చిదానందః' (స్వా ని. 71) 'యదేకం సదా సచ్చిదానందకందం' (ని. మం. 9) అనియు, 'అస్తి భాతి ప్రియం రూపం నామం చేత్యంశ పంచకం। అద్యత్రయం బ్రహ్మరూపం జగద్రూపం తతో ద్వయం ॥' (వా. సు. 20) అనియు, బర్యాయ పదముల వర్ణితమైయున్నది. 'జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయ భేధః పరాత్మని న విద్యతే । చిదానందైకరూప త్వాత్, (ఆ. బో. 41) అనుచోట, కేవలము చిదానందస్వరూపముగను, 'శుద్ధవి రం మాయినం విద్యాన్మాయాతీతం నిరంజనం । సదానందే చిదాకాశే....' (సదాచార 41) అను వచనమున సదానంద చిదాకాశ శబ్దములతోడను, 'నిష్కళం నిష్క్రియం శాంతం నిరవద్యం నిరంజనం । శుద్ధం విజ్ఞాన మానందం బ్రహ్మ' (మ వా. ద. 177) అను వాక్యమున, 'విజ్ఞానమానం దం బ్రహ్మ' అను పదములతోడను, ఈశ్వరుడు వర్ణింపబడెను. ఆ యా వచనములగల నితర గుణములును. పరిగ్రాహ్యములే యగును.

'తతో భావాభావరూపం సకలం సత్యమేవ హి' (మ. వా. ద. 132) భావాభావరూపమైన సర్వమును సత్య పదముచే నన్వయము. 'బ్రహ్మైవ సత్యశబ్దార్థః । సత్యం జ్ఞానమితిశ్రుతేః' (మ వా. ద. 133) సత్య శబ్దమునకు బ్రహ్మమే అర్థము. సత్యజ్ఞానానంతము బ్రహ్మమని

శ్రుతి తాత్పర్యము గదా ! అందుచేతనే 'బ్రహ్మ సత్యం జగన్మిథ్యజీవో బ్రహ్మైవ నాపరః।' (వే.డిం.66 బ్ర,జ్ఞా.మా.11) అనువాక్యమున, బ్రహ్మ తరములైన జీవ జగత్తుల జూపి , తదన్యత్వము బ్రహ్మమనియు, నందుచే సత్యమని నిరూపితమైయున్నది. ఎట్లనగా 'మృదాది కారణం నిత్యం త్రిషు కాలేషు దర్శనాత్ । ఘటాద్యనిత్యం తత్కార్యం యతస్తన్నాశ ఈక్ష్యతే॥ తదై వైతజ్జగ త్సర్వమనిత్యం బ్రహ్మకార్యతః। తత్కారణం పరం బ్రహ్మ ఖవేన్నిత్యం మృదాదివత్॥' (న. వే. సి. సా 17, 18) త్రికాలముల యందును మృదాదికారణములు నిత్యములు. కాని తత్కార్యములైన ఘటాదుల నాశము చూడబడుచుండుటచే, నవి అనిత్యములు. అటులే బ్రహ్మ కార్యములగు జగదాది సర్వము అనిత్యము కాని, దాని కారణమైన పర బ్రహ్మము నిత్యము అగుచుండుటచే, సత్యత్వము త్రికాలా బాధ్యము అని గ్రాహ్యము. 'సత్యమితి యద్రూపేణ యన్నిశ్చితం తద్రూపం న వ్యభిచరతి సత్యత్వం' (తై. భా. 2. ').) దేని రూపముచే దాని నిశ్చయము జరుగునో అది అవ్యభిచారితమై సత్యమనబడును. అనగా దాని రూపము స్వతః సిద్ధమై, అన్యత్ర సలభ్యమై యుండుటయు సత్యత్వమనబడును. 'సైతత్సదాఖ్యం బ్రహ్మ స్వేనరూపేణ వ్యేతి వ్యభిచరతి నిరవ యవత్వా చ్ఛేహాదివత్— - అతోఽవ్యయస్యాస్య బ్రహ్మణో వినాశం న కశ్చిత్కర్తు మర్హతి' (గీ. భా. 2. 17) సన్మాత్రకుడైన బ్రహ్మము, దేహాదికములవలె అవయవములు గలది కాదు కాన నిరంతము. అందుచే నట్టి అవ్యయ బ్రహ్మమునకు వినాశము గల్పింప, నేరికి నసాధ్యము ఈసదాఖ్యతత్త్వమే లేకున్న సర్వాభావము, సర్వశూన్యత్వమేర్పడునుగాన 'సదాస్పదం హి సర్వం సర్వత్ర సద్బుద్ధ్యనుగమాత్ । న హి మృగతృష్ణి కాదయోఽపి

నిరాస్పదా భవంతి' (గీ. భా. 13. 14) సత్తు మీదనే సర్వము నాధారపడి యున్నది. అఖిలమునకు సద్భావము ఇమిడియే యున్నది. మృగతృష్ణికాది భ్రాంతులకైనను సత్తు ఆధారమై యున్నది.

సచ్చబ్దమువలెనే జ్ఞాన, చిచ్ఛబ్దములు పూర్వము తెలుపబడియున్నవి. 'సుఖరూపం చిదద్వైతం దుఃఖరూపమసజ్జడం' (త. ఉ. 49) అద్వైత మైన చిదంశము సుఖరూపమై యుండ, అసత్తుయై జడమైనది దుఃఖాత్మిక మగుచున్నది. అదియే 'చిన్మాత్రజ్యోతిషో నిత్యం తమస్తస్మిన్న విద్యతే' (ఉ సా, 2. 14. 37) చిన్మాత్రమై, జ్యోతిస్వరూపమనియు, నిత్యమైన దనియు వాకొనబడి, అందు తమస్సు అభావమని తెలుపబడియున్నది. అందుచేతనే, 'అంతః పూర్ణం బహిఃపూర్ణం న్వయమద్వయముక్రియం। యదనంతం పరంజ్యోతిబ్రహ్మ....' (మ. వా. ద. 74) బాహ్యాభ్యంతర ములు లేనిదై, అద్వయమై, అక్రియమై, అనంతమైన, పరంజ్యోతియైన బ్రహ్మము, 'జ్యోతిశ్చాంతం హ్యనంతం' (శ. శ్లో. 90) అనియు, నిర్వ చింపబడియున్నది. అటులే నది చైతన్యమగుటచే 'దృగ్ దృశ్యౌ ద్వౌ పదార్థౌ పరస్పర విలక్షణౌ। దృగ్ బ్రహ్మ దృశ్యం మాయా స్యాత్ సర్వ వేదాంత డిండిమః॥. (బ్ర. జ్ఞా. మా. 18, వే. డిం 19) పరస్పర వైలక్షణ్యముగల దృగ్దృశ్యములు నా రెండు పదార్థములు గలవు, అందు దృక్ బ్రహ్మము, దృశ్యము మాయ యని వేదాంత తాత్పర్యము. ఈ విధ ముగ సచ్చిదానంద ఆనందాది పదములు దేశ కాల వస్తు విభేదముల కతీ తమై. (తై. భా. 2. 1) యొప్పారుచున్నవని విదితము. ఈ గుణములు ప్రథమతః ఈశ్వరునకు నాపాదింపబడియున్నవి. వాని ఫలితముగ నావిర్భ

వించిన నసంఖ్యాక మగు నీశ్వర గుణములలో, గొన్నింటిని మాత్రము చూచెదముగాక ।

సర్వేశత్వస్వతంత్రత్వసర్వజ్ఞత్వాదిభిర్గుణైః ।సర్వోత్తమః సత్యకామః సత్యసంకల్ప ఈశ్వరః॥' (స. వే. సి, సా. 721) మాయోపహితచై తన్యం సాభాసం సత్త్వబృంహితం । సర్వజ్ఞత్వాదిగుణకం సృష్టిస్థిత్యంతకారణం అవ్యాకృతం తదవ్యక్తమీశ ఇత్యపి గీయతే । సర్వశక్తిగుణో వేతః సర్వజ్ఞానావభాసకః॥ స్వతంత్రః సత్యసంకల్పః సత్య కామః స ఈశ్వరః తస్యై తస్య మహా విష్ణోర్మహాశక్తే ర్మహీయసః ॥' (స. వే. సి. సా. 310–12) మాయోపాధిక చైతన్యమును, అభాసయుక్తమును, సత్త్వ ప్రధానమును, సర్వజ్ఞత్వాది గుణములు గలవాడును, సృష్టి స్థితి లయ కారణుడును, అవ్యాకృత అవ్యక్తమీశాది నామధారియు, సర్వశక్తియై సర్వజ్ఞానకలిష్టుడును, స్వతంత్రాది లక్షణములు గలిగిన మహావిష్ణువునకు, మహాశక్తి గలదు అను వాక్యముల, ఈశ్వర గుణములెన్నియో క్రోడీకరింపబడియున్నవి. అటులే 'సర్వజ్ఞత్వం పరేశత్వం తథా సంపూర్ణశక్తితా।' (31) 'మాయోపాదిర్భగద్యోనిః సర్వజ్ఞత్వాదిలక్షణః ।' (45) అనియు వాక్యవృత్తి కథనము.

ఈ విధముగనే భాష్యగ్రంథములు, 'ఈశ్వరో నిత్య శుద్ధ బుద్ధ ముక్తస్వభావః సర్వజ్ఞః సర్వ సర్వోపాధిః' (ముం. భా. 3. 1. 1) 'సర్వ భూత వియంతృత్వా దీశానః' (21) 'సర్వశక్తిమత్తయా ఈశ్వరః' వి. స. భా. 22) సర్వశక్తిమంతుడుగాన, ఈశ్వరుడని యనబడును అని పలుచోట్ల వివరించియున్నవి.

కాని 'ఏవం చ సతి సర్వక్షేత్రేష్వపి సతో భగవతః క్షేత్రజ్ఞస్యేశ్వరస్య సంసారిత్వగంధమాత్రమపి నాశంక్యం।' (గీ. భా. 13. 2) యిట్లు క్షేత్రజ్ఞుడై, ఈశ్వరుడై, సర్వక్షేత్రముల నుండియున్నను, ఈశ్వరునికి నిసుమంతయైనను సంసార గంధము అంటనేరదని గీతాభాష్యము వచింప, నీ సర్వజ్ఞత్వాదిక గుణములు మాయాసృష్టి కల్పనమునకు మాత్రముప యుక్తమనిము, (ఐ భా. 4.1), 'తదేవమవిద్యాత్మకోపాధివరిచ్ఛేదాపేక్షమేవేశ్వరస్యేశ్వరత్వం సర్వజ్ఞత్వం సర్వ శక్తిత్వం చ న పరమార్థతో విద్యయాపాస్త సర్వోపాధి స్వరూపే ఆత్మనీక్షితీతవ్యసర్వజ్ఞత్వాదివ్యవహార ఉపపద్యతే' (బ్ర. సూ. భా, 2. 1. 14) ఈ ప్రకారముగా నీశ్వరునకు ఈశ్వరత్వ, సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వములు అవిద్యాత్మిక ఉపాధి పరిచ్ఛేదనార్థమై చేయబడినవే కాని విద్యచే సర్వోపాధి స్వరూప పరిజ్ఞుడైన ఆత్మయందు సత్యముగ ఈశత్వ ఈశితవ్యములుగాని, సర్వజ్ఞాత్వాదులుగాని ఉపపన్నముకావు. ఈ విషయమునే వివరించుచు ఎట్లు ఆరోపిత రజతమునకు శుక్తి మాత్రమే అధిష్ఠానమై శుక్తేతరస్థితి ఉపపన్నము కాక యుండునో అట్లే బ్రహ్మేతర పదార్థము అభావమగుచే 'అతోఽహేశసర్వజ్ఞత్వాదయో మృషా' (ప్ర. వా. ద. 155) ఈశ్వరుని యందు సర్వజ్ఞత్వాది గుణములు అసత్యములే యగును గదా ! 'స్వాజ్ఞానకల్పితాః సర్వే స్వస్మిన్ కించిద్జ్ఞతాది వత్' సర్వ సర్వజ్ఞత్వాది గుణములును, కించిజ్ఞత్వాదికములును, తన నాశ్రయించియున్న అజ్ఞాన కల్పితములు (156 7) అని మూ వాక్యదర్పణము నిరసించుచున్నది.

పై విధముగనే, యీశ్వరునందు యింకనేకగుణములు వాక్రోన బడియున్నవి. ఈశ్వరః సర్వాత్మా సర్వరూపశ్చ సర్వాతీతోఽహమవ్యయః

(అ. అ. 10) ఈశ్వరుడు సచ్చిత్ సర్వరూపుడు, సర్వాతీతుడు, అవ్యయుడు అతడే నేను. 'తస్య నియామకః । ఈశ్వరః శక్త్యుపాధిత్వాత్' (త. ఉ. 19) జీవుని నియంతయు, శక్త్యుపాధిగలవాడును ఈశ్వరుడు. 'నిరస్తా శేషసంసారదోషోఽస్థూలాది లక్షణః । అదృశ్యత్వాది గుణకః పరాకృత తమోమలః॥ నిరస్తాశయానందః సత్యః ప్రజ్ఞాన విగ్రహాః । సత్తా స్వలక్షణః పూర్ణః పరమాత్మేతి గీయతే ॥' (వా. వ్య, 24, 30) సంసృతిదోష రహితమును, అస్థూలాది లక్షణోపేతమును, అదృశ్యత్వాది గుణకమును, అజ్ఞానమాలిన్యరహితమును; ఆనంద పరమావధియు, సత్య స్వరూపమును, ప్రజ్ఞాన మూర్తియు సల్ల క్షణమును, పూర్ణమును, అగునదియే పరమాత్మ. సర్వజ్ఞుడనియు, పరిపూడనియు సంపూర్ణ శక్తి వంతుడనియు, 'నియంతృత్వం చ' (35) నియంతగను, 'కర్మణాం ఫల దాతృం....జీవానాం హేతుకర్తృత్వం' (36) కర్మఫలదాతయు, జీవులను కర్మలయందు నియోగించువాడును అనియు, వాక్యవృత్తి అభివర్ణనము. 'ఉపాదిరేవ మాహాత్మ్యాజ్జీవాచ్ఛ్రేష్ఠత్వమీశితుః' (23) ఉపాధిమహిమ చేతనే జీవునికంటె ఈశ్వరునకు, అధికత యేర్పడినది. శుద్ధ మాయ ఈశ్వరునకును, మలిన మాయ జీవునకు ఉపాధులగుటచే ఈశ్వరుడధికుడగుచున్నాడు (22) అని, మహావాక్య దర్పణ వివరణము. 'మాయాభాసో శుద్ధాత్మా త్రయమేతన్మహేశ్వరః' (స్వా. ప్ర. 39) మాయ, ప్రతిబింబము, ఆత్మల కూడికయే మహేశ్వరుడగుచున్నాడు. అతడు 'పూర్ణత్వాన్ని ర్వికారిత్వాద్విశుద్ధత్వాన్మహేశ్వరః' (స్వా. ప్ర. 40) పూర్ణత్వ, నిర్వికారత్వ, విశుద్ధతత్వములుండుటచే మహేశ్వరుడగుచున్నాడు.

'నిత్యనిరతిశయజ్ఞానశక్త్యుపాధిః ఆత్మాంఽతర్యామీశ్వరః ఉచ్యతే. స యేష నిరుపాధిః కేవలః శుద్ధః స్వేన స్వభావే నాక్షరం వర ఉచ్యతే।' (బృ. భా. 3. 8. 12) ఆత్మకు నిత్య, నిరతిశయజ్ఞానశక్తి ఉపాధిగ నయినప్పుడు అంతర్యామి అనియు. ఈశ్వరుడనియు ననబడును. అదియే నిరుపాధిక కేవలశుద్ధమై, అక్షరమై, వరమని వచింపబడును 'తదత్యంత విశుద్ధ ప్రజ్ఞోపాధినంబుధేన సర్వజ్ఞమీశ్వరం సర్వసాధారణావ్యాకృత జగద్బీజప్రవర్తకం .... హిరణ్యగర్భసంజ్ఞ భవతి' (ఐ. భా . 5 3) శుద్ధ ప్రజ్ఞోపాధిసంబంధముచే బ్రహ్మము, సర్వజ్ఞుడైన ఈశ్వరుడుగను, సర్వ సాధారణమైన అవ్యాకృత జగద్బీజ ప్రవర్తకమైన హిరణ్యగర్భనామమును బొందును. 'బ్రహ్మా పరివృఢో మహాన్ ధర్మజ్ఞానవైరాగ్యైశ్వర్యః సర్వా సన్యానాతిశేతః' (సుం. భా. 1. 1. 1) బ్రహ్మమనగ, పూర్తి అభివృద్ధి నొందినదై, మహత్తై, సర్వేతరములకంటె ధర్మజ్ఞాన వైరాగ్యైశ్వర్యముల నిధిగమించినదై నదని తాత్పర్యము. 'స హి సర్వాధ్యక్షః' (బ్ర. సూ. భా 3. 2. 3గ) 'య తయత్ర విభూత్యాద్యతిశయః స ఈశ్వరః (బ్ర సూ.భా. 1. 1. 11) ఎచ్చెటెచ్చట ఆతిశయ విభూతిగలదో అతడే ఈశ్వరుడు. 'బ్రహ్మాదీనామపీశ్వరత్వాత్ సర్వలోక మహేశ్వరః' (వి. స. భా. 6) త్రిమూర్తులగూడ నియమించుటచే మహేశ్వరుడు అనుకీర్తి, నా సగుణ బ్రహ్మమునకు జీవజగత్తుల సృజించి, పాలించి, లయించువేళల, అవసర మైన సర్వవిధ లక్షణములు గల్పితమై, అతనిపై నాపాదింపబడియు వివ రింపబడియున్నవి. వాని నన్నింటిని శంకరుడు గూడ యథాతథముగనే స్వీకరించి, తన గ్రంథముల వివరించియుండుట దీన విదితమగుచున్నది.

అందుచే నద్వైతసిద్ధాంతభంగము వాటిల్లనేరదు. సగుణత్వాదికమంతయు కల్పితమే అని పూర్వమే వచింపబడియున్నది. ఆ భావమును మనసా ధరించి, ముందు గ్రంథమును చూచెదముగాక !

జీవుడు

స్వరూపము

'అచేతనాశ్చేతనతాం ప్రయాంతి బుద్ధ్యాదయో యస్య మహాప్రసాదాత్ । సర్వాంతరః సర్వవిలక్షణో యస్తం ప్రత్యగాత్మానమవేహి విద్వాన్ ॥' (మ. వా. ద. 39) ఓ విద్వాంసుడా ఏ జ్ఞాన స్వరూపము యొక్క అనుగ్రహముచే అచేతనులైన బుద్ధ్యాదితత్త్వములు చేతనములై యొప్పారుచుండునో, ఎవడు సర్వాంతరుడై యుండియు విలక్షణుడై యుండునో, అట్టి ప్రత్యగాత్మను గ్రహింపుము. ఎందుచేతనన 'సంబంధినోఽతోర్థస్య నివృత్తిఃసహజస్య తు । కర్మక్షయాత్ ప్రబోధాచ్చ నివర్తేతే క్రమాదుభే ॥' (వా. సు. 9) అహంకార, చిదాభాస సంబంధము సహజన్యమగుటచే నివర్తింపదు. కర్మక్షయమై ప్రబోధగల్గుటతోడనే, అహంకార సాక్షులకు గల భ్రాంతిసంబంధము నమసిపోవును. అనగా నా భ్రాంతి జన్యసంబంధము జ్ఞానోదయమున విచ్ఛిన్నమై, స్వాత్మప్రకాశము

అందుచే నద్వైతసిద్ధాంతభంగము వాటిల్ల నేరదు. సగుణత్వాదికమంతయు కల్పితమే అని పూర్వమే వచింపబడియున్నది. ఆ భావమును మనసా ధరించి, ముందు గ్రంథమును చూచెదముగాక !

జీవుడు

స్వరూపము

'అచేతనాశ్చేతనతాం ప్రయాంతి బుద్ధ్యాదయో యస్య మహాప్రసాదాత్ । సర్వాంతరః సర్వవిలక్షణో యస్తం ప్రత్యగాత్మానమవేహి విద్వాన్ ॥' (మ. వా. ద. 39) ఓ విద్వాంసుడా ఏ జ్ఞాన స్వరూపము యొక్క అనుగ్రహముచే అచేతనులైన బుద్ధ్యాదితత్త్వములు చేతనములై యొప్పారుచుండునో, ఎవడు సర్వాంతరుడై యుండియు విలక్షణుడై యుండునో, అట్టి ప్రత్యగాత్మను గ్రహింపుము. ఎందుచేతనన 'సంబంధినోఽసతోర్నాస్తి నివృత్తిఃసహజస్య తు । కర్మక్షయాత్ ప్రబోధాచ్చ నివర్తేతే క్రమాదుభే॥' (వా. సు. 9) అహంకార, చిదాభాస సంబంధము సహజన్యమగుటచే నివర్తింపదు. కర్మక్షయమై ప్రబోధగల్గుటతోడనే, అహంకార సాక్షులకు గల భ్రాంతిసంబంధము సమసిపోవును. అనగా నా భ్రాంతి జన్యసంబంధము జ్ఞానోదయమున విచ్ఛిన్నమై, స్వాత్మప్రకాశము

గలుగుచున్నది. ఈ భ్రాంతి కారణముననే 'యదేవ దృశ్యతే లోకే తేనా భిన్నత్వమాత్మనః । ప్రపద్యతే తతో మూఢస్తేనాత్మానం న విందతి ॥' [ఉ. సా. 2. 12 2] వ్యవహార కాలమున దృశ్యముల నన్నింటిని ఆత్మ భిన్నములుగ చలంచి, అజ్ఞాని తాను బ్రహ్మముగ గ్రహింపజాలడుగదా । అందుచే 'యో హి లోకే నిరతిశయప్రియః న సర్వ ప్రయత్నేన లబ్ధవ్యో భవతి' [బృ. భా. 1. 4. 8] సర్వ ప్రయత్నములచే బ్రపంచమున ప్రియ తమముల నన్నింటినైన ద్రోసిపుచ్చి, నిరతిశయ ప్రియమైన ఆత్మనుబొంద యత్నించుట ప్రాజ్ఞుని లక్షణము. లోకమున నుత్తమోత్తమమై ప్రియత రమైనవానికొరకై, హేయముల త్యజించుట సహజమేగదా । అట్లు క్రమ న్యాయమున కరుదెంప నన్నింటికంటె పరమైన ఆత్మయే, సర్వాతీత ప్రియ తమ తత్త్వమై యొప్పారుటచే, తత్ప్రాప్తికై సర్వేతరముల ద్రోసి ఆత్మతో సంపూర్ణైక్యానుభూతినొంద యత్నించుట అత్యంత సముచితము. అందుచే నాత్మతత్త్వ గ్రహణమునకై, దానిపైట అధ్యస్తమై, విరుద్ధముగ దోచు చున్న జీవత్వ లక్షణముల బ్రథమతః గ్రహించుట యుక్తము. జీవత్వ భ్రాంతిచే నాత్మ అగోచరమై: తద్గత సుఖాస్వాదనము భ్రాంతులకండ కుండుటచే నీ మీమాంస అవసరముగుచున్నది.

అస్తిత్వము పారమార్థిక, వ్యవహారికముగ ద్వివిధమై, త్రికాలముల యందు స్వతఃసిద్ధ లక్షణములతో నిర్వికారముగ నుండుట పారమార్థిక సత్యమనియు, తద్విరుద్ధము వ్యావహారికమనియు పూర్వ గ్రంథమున గాంచి యున్నాము. పారమార్థిక సత్యత్వము కేవల నిర్గుణాఖండాద్వయ బ్రహ్మము నందే యన్వయింప, ననిర్వచనీయ మాయా కల్పనముతోడ వ్యావహారిక

సత్యము ప్రారంభమై, కూటస్థేతరముగ పరిణామిసత్య నామము నార్జించి, నిత్య వికార పరిణామముల నొందుచు నుండుటయు గాంచియున్నాము. వ్యావహారిక సత్తా గలిగి, శుద్ధమాయా శబలితమై ఉయిగను స్వతంత్రత నుంచి, జన్మతోబాటు నన్నింట బ్రభముడై, ఉత్పమడై, శుద్ధత్వమున గలిగిన సృష్టి స్థితి లయాది అష్టైశ్వర్య సహితుడైన ఈశ్వరు విషయము నిముముంత జూచియున్నాము. అటులే మాయాజనితుడైన జీవుని విషయము ఆలోచనీయము

ఈశ్వరునివలెనే జీవుడును, మాయాజన్ముడై యున్నను ఈశ్వరుడు సమిష్టిరూపుడై, నిర్గుణమునగల సత్యానంతత్వములు గ్రహించి, చిదానందముల మేళవించి, మాయాతీతుడై మాయచే గార్యాచరణము గావించుచు నుండ, జీవుడు అవిద్యాజన్ముడై, అజ్ఞుడై, కించిజ్ఞత్వాది లక్షణోపేతుడై మాయాధీనుడై, బద్ధుడై వ్యవహరించుచు, తత్ఫలిత సుఖదుఃఖాది ద్వంద్వముల నిరికి బ్రవర్తించుచున్నాడు. ఈతని జీవత్వము ఈశ్వరునికివలె దీర్ఘకాలికము కాకపోయినను, జ్ఞానోదయమున నశించుచు, స్వతఃసిద్ధ బ్రహ్మమేయై వెలుగొందుటచే, నది తాత్కాలికమగుటచే వ్యావహారికమున చెప్పుచున్నది. ఈశ్వర వ్యావహారికత్వము స్వార్థములేనిదగుటచే, స్వతంత్రమై ఆనందదాయకమై యుండ జీవుని వ్యవహారము స్వార్థపరమై, దుఃఖదాయిష్టమగుచున్నది. ఈశ్వరునివలె సమిష్టిత్వముగాక వ్యష్టిత్వము నొందుచున్నది.

అయినను, జీవుని సంసారము వ్యావహారికమనుట తోడనే అయ దార్థమని స్పష్టము. కాన 'సవికల్పకజీవన్యాయం' [illegible] వా వృ. 18 ఆనబడు

చున్న జీవుడు, 'వస్తు తో నిష్ప్రపంచోసి నిత్యముక్త : స్వభావతః । న తే బంధవిమోక్షౌ స్తః కల్పితౌ తౌ యతస్తయి॥' (త. ఉ. 80) యదార్థ ముగ నీవు ప్రపంచాతీతుడవు. స్వాభావికముగ నిత్యముక్త స్వరూపుడవు. నీయందు బంధమోక్షములభావములు. నీరో నవి కల్పితములు అనురీతి, సర్వము అతనిపై గల్పితము. యదార్థముగ 'న నిరోధో న చోత్పత్తి ర్న బద్ధో న చ సాధకః । న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషా పరమా ర్థతా॥' (త. ఉ. 81) జనన మరణములు: బంధమోక్షములు, సాధకత్వము లేమియు లేవు. ఇదియే పరమార్థము. అట్లుగాక 'అనాది కాలమారభ్య మోక్షెత్ పూర్వ మిదం ద్వయం । వ్యవహారే స్థితం తస్మాదుభయం వ్యావ హారికం॥' (వా. సు, 87) అనాదికాలముసుండి మోక్షకాల పర్యంతముగల కాలము వ్యావహారికము. ఈ మధ్యగల జీవ, జగత్తులుభయము వ్యావ హారికములే యగును. 'ఆత్మనో విక్రియా నాస్తి బుద్ధేర్బోధో న జాత్యపి జీవః సర్వమలం జ్ఞాత్వా జ్ఞాతా ద్రష్టేతి ముహ్యతి॥' (ఆ. బో. 26) ఆత్మకు వికారములేదు. బుద్ధికి జ్ఞానశక్తియును గానము. కాన, జీవుడు మిథ్యాజ్ఞానము వలన తనను జ్ఞాతగను, ద్రష్టగను భావించుకొని, మోహము నొందుచున్నాడు. అనగా 'ఆత్మనః సచ్చిదంశశ్చ బుద్ధేర్వృత్తిరితి ద్వయం । సంయోజ్య చావివేకేన జానామీతి ప్రవర్తతే॥' (ఆ. బో. 25) ఆత్మ సచ్చిదంశమును, బుద్ధివృత్తిని మేళవించి, లోకులు నే నెరుగుదునను ఆని అవివేకమున వ్యవహరించెదరు. అంతియగాక 'రూపం నామ చ జాతిం చ కల్పయిత్వా స్వశక్తితః । బ్రహ్మాజ్ఞ మపి వా చిత్తం సంసార యతి పూరుషం॥' (మ. వా. ద. 61) నామరూపము లను, జాత్యాదులను చిత్తము స్వశక్తిచే గల్పించి, బ్రహ్మవేత్తనైనను సంసారమునకు చెందున

ట్లొనరించుచున్నది. ఆ హేతువుచే 'సంసారో మనసా పుంసః కల్పితోఽస్తి న వస్తుతః' (మ. వా. ద. 62) పురుషునియొక్క సంసారము మనస్సు చేతనే కల్పింపబడినది. కాని వస్తుతః లేనేలేదు. 'మనోహ్యవిద్యా భవబంధహేతుః' (వి. చూ. 171) మనసే అవిద్య. అధియే భవబంధ హేతువగును. 'ఇతి జీవేశ్వరౌ భాతః స్వాజ్ఞానాన్న హి వస్తుతః' (స్వా, ప్ర. 41) ఇట్లు జీవేశ్వరులు స్వాజ్ఞానమువలననే రూపొందుచున్నారు గాని వస్తుతః గాదు. కాన 'తస్మాదేతత్రయం మిథ్యా' (స్వా. ప్ర. 41) జీవజగదీశ్వరులు మిథ్య ఆ దృష్టితో గాంచినచో 'విషయత్వం వికారిత్వం నానాత్వం వా న హీష్యతే । న హేయో నా ప్యుపాదేయ ఆత్మానాన్వేన వా తతః॥' (ఉ. సా. 2. 17. 42) విషయియగు ఆత్మ దేనికిని విషయము కాదు. వికారరహితము, నేకము గనుక జడమగు నితరముచే గాని, తనచే గాని గ్రహింపబడదు. యథార్థముగ 'న బాహ్యం మధ్యతో వాంఽతర్విద్యతేఽన్యత్స్వతః క్వచిత్ ।' (ఉ. సా, 2. 17. 70) స్వయంప్రభయగు ఆత్మకు అంతర్బాహ్య మధ్యములుగాని, అన్యత్వము గాని శూన్యము. 'రూపవత్త్వాద్యసత్త్వాన్న ధృష్ట్యాదేః కర్మతా యథా। ఏవం విజ్ఞానకర్మత్వం ధూమ్నోనాస్తీతి గమ్యతే॥' (ఉ. సా 2. 9. 9) ఆత్మ రూపాదులు లేని దగుటచే దర్శనాది క్రియకు గర్మముగాని విధమున, విజ్ఞాన క్రియకును, గర్మముకాదు. అటుల 'బంధో నాఽపి న ముక్తిర్న పరాత్మత్వం నచాపిజీవత్వం' (స్వా. ని, 102) బంధమోక్షములుగాని జీవత్వ పరాత్పరత్వములు గాని లేవు.

అందుచే నీ చూడబడుచున్న 'మర్త్యత్వం త్వయ కల్పితం భ్రమవశాత్... నో వస్తుతస్తన్ మృషా' (స. వే, సి. సా. 284) మర్త్యత్వా

దికములు భ్రమవశమున కల్పితమైనవి. అవి వస్తుతః లేవు అవి లేనివే. ఈ యర్థమునే 'భ్రాంత్యా ప్రాప్తో జీవభావః' (వి, చూ. 198) జీవ భావము భ్రాంతి జన్యమనియు, 'మాయామాత్రమిదం ద్వైతం ...। ద్వైతస్య భ్రమ కార్యత్వాత్.....॥ ధర్మాణాం మృషా....' (మ. వా. ద. 156, 157) మాయా కల్పితమే యీ ద్వైతము. అది భ్రమ కార్యము కాన, జీవేశ్వరుల ధర్మములన్నియు మృషా అనియు దెలిపియున్నవి. 'ఉత్పత్తి రేవ త్వస్య న సంభవతీతి వదామః కస్మాత్ నిత్యత్వాచ్చ తాభ్యః' (బ్ర. సూ. భా. 2 3. 17) అసంభవముగాన, దానికి నిత్యత్వము పచింపబడినది గదా। అసలు ఆత్మ, తన నిజధర్మమైన విశుద్ధత్వ జ్ఞానత్వాదికముగ గాంచబడకపోవుటచేతనే, అది జీవ ప్రాణాది రూపమున నవలోకింప బడు చున్నదని, 'ఇత్యేష సర్వోపనిషదాం సిద్ధాంతః' (మాం. భా. 2. 17) సర్వోపనిషత్తుల సిద్ధాంతము.

జీవుడు—అవిద్య

'ఏకస్య బ్రహ్మణః శుద్ధసత్త్వోపాధిసమన్వయాత్। ఈశతా జీవ తాప్యస్య మలినోపాధియోగతః॥' (మ. వా. ద. 22) ఈ పరబ్రహ్మము ఒక్కడై యున్నను, శుద్ధసత్త్వోపాధితో గూడి ఈశ్వరత్వమును, మలినో పాధి మిశ్రయమున జీవత్వమును సంభవించుచున్నవి. అనగా మాయాంత ర్గత సత్త్వరజస్తమో గుణములలో శుద్ధ సత్త్వ ప్రధానమైన ఉపాధి శుద్ధ మాయ అనియు మూలప్రకృతి యనియు బేర్కొనబడి, ఈశ్వరునకుపాధి

యగుచుండ, నందుగల రజస్తమోప్రధానమైన మాయ అశుద్ధమాయ అనియు, తూలా ప్రకృతిఅనియు, మలినమాయ అనియు వ్యవహారము. కాన బ్రస్తుతము జీవునకు 'ఆత్మనోమాయాఽవిద్యా తయా' (మాం. భా. 3.10) ఆత్మయొక్క మాయ, అను అవిద్యచేననురీతి, 'ఏకస్యైవ మాయా బహురూపం తస్మాత్స ఏవ కారణాత్మా పరమేశ్వరః కార్యాత్మానం జీవాత్మానం' (స.సు.భా.2.20) ఏకమైన మాయ బహురూపముల బొంది, అదియే కారణరూపమున పరమేశ్వరుడుగనుకార్యరూపమున జీవుడుగనురూపొందుచున్నది. అందుచేతనే 'కారణోపాధిరీశ్వరః కార్యోపాధిరయంజీవః' అనియు దాకొనబడియున్నది. 'ఈశస్యమాయా మహదాదికారణంజీవస్యకార్యంశ్రుణు పంచకోశం' (వి. చూ.245) జీవునకు గార్యమగు అవిద్యాకల్పిత పంచకోశములు ఉపాధి. ఈశ్వరునకు మహదాదికము కారణము. 'అతస్తౌ మాయయా క్లుప్తౌబంధమోక్షౌన చాత్మని' (వి.చూ.57)అందుచే బంధమోక్షములుగూడ మాయా కల్పితములే గాని, ఆత్మధర్మములు కావు. ఈవాక్య సంచయముచే జీవునకుపాధి మలినమాయ అని గ్రాహ్యము.

'అనాదిత్వమవిద్యాయాః కార్యస్యాపి' (వి. చూ. 200) అనాది అయిన అవిద్య దాని కార్యజాతము అనియు, 'ఏషా అవిద్యాయాన్నిమిత్తః సంసారః' (ఉ. సా 1. 110) అవిద్యమూలముననే సంసారముత్పన్నము. 'అవిద్యాహేతవో దోషాః వాఙ్మనఃకాయప్రవృత్తిహేతవః (ఉ. సా. 1. 112) మనోవాక్కాయకర్మలకును అవిద్యయే హేతువు. 'అమూర్తమూర్తాని చ కర్మవాసనా..... । అవిద్యయాహ్యాత్మని మూఢదృష్టిభిః' (ఉ. సా. 2. 14. 48) మూర్తామూర్తములును, వాసనాచయము, అవిద్యాహేతువుచే మూఢదృష్టిగోచరములు. 'ఏవమాత్మన్యవిద్యాతో దేహధ్యాసో

హి జాయతే ॥' (అ. అ. 8) ఇట్లు ఆత్మయందనిద్యచే దేహాద్యధ్యాస గలుగుచున్నది. 'కర్తృభోక్త్రాదికం సర్వం తద విద్యోత్థమేవ చ' కర్తృ భోక్తృత్వములు సర్వము అవిద్యా కల్పితములే. 'ఆత్మోపాధేరవిద్యాయా అస్తి శక్తి ద్వయం మహత్' (న, వే. సి సా. 488) ఆత్మోపాధియైన అవిద్యకు గొప్ప శక్తి ద్వయము గలదు అను వాక్యకీతి బూర్వ పులిన మాయ అవిద్యాపద వాచ్యమై యున్నది. అటులే 'సోయమాత్మా పర మార్థా పరమార్థరూపశ్చతుష్పాదిత్యుక్తః । తస్యా పరమార్థరూపమవిద్యా కృతం' (మాం. భా. 1 7,) ఆత్మ, పరమార్థ అపరమార్థముగ ద్వివిధమై అపరమార్థరూపమున చతుర్విధము. ఆపరమార్థరూపము అవిద్యాకృతము' 'అవిద్యాసృష్టివిషయైవ సత్యాగౌణీ ముఖ్యా చ సృష్టిర్న పరమార్థతః' మాం. భా 3. 29) అవిద్యా సృష్టి యంతయు అయదార్థము. పరమార్థతః సృష్టిలేదు. 'అవిద్యాకామకర్మ విశిష్ట కార్యకరణోపాధిః ఆత్మా సంసారీ జీవ ఉచ్యతే' (బృ. భా. 3. 8. 12) అవిద్యాజనిత కాము, కర్మవిశిష్టమైన కార్యకరణోపాధి గలిగిన ఆత్మ సంసారి అయి, జీవుడని నిర్వాచ్యము. 'ఏకస్యాప్యాత్మనోఽవిద్యావిషయనామరూపో పాధ్యనుపాధికృతవిశేషా భ్యుపగమాత్' (బ్ర. భా. 9 3) ఆత్మకు నిరుపాధికము. అవిద్యాకృత నామరూప విశిష్టమైన ఔపాధిక రూపములు, రెండు కలవు. 'పరమేశ్వర స్యావిద్యా కల్పితాచ్ఛరీరాత్' (బ్ర, సూ. భా. 1. 1 17) పరమేశ్వరుడు అవిద్యా కల్పితుడైన జీవునికన్యము. 'జీవో హ్యవిద్యా వేశవశాత్' (బ్ర. సూ. భా. 2. 3. 46) జీవుడవిద్యావేశవశుడై, 'పరమాత్మనోరవిద్యాప్రత్యు పస్థాపితనామరూప' (బ్ర. సూ. భా. 1 4. 22) పరమాత్మయొక్క

అవిద్యా కల్పిత నామరూపములు 'యావద్ధ్యవిద్యా న నివర్త్తతే తావద్ధర్మాది గోచరత్వం జీవస్య జీవత్వం చ న వివర్తీతే' (బ్ర. సూ. భా. 1. 4. 6) ఎంతవరకు అవిద్యని వర్తింపదో, అంతవరకు జీవునిజీవత్వధర్మములు అంత రింపవు. ఈ 'అవిద్యా ప్రత్యుపస్థాపితనామరూపకృత దేహాద్యుపాధియోగా త్తదవివేక భ్రమకృతో జీవస్య జ్ఞానైశ్వర్యతిరోభావః' (బ్ర. సూ. భా. 3.2.6) అవిద్యానిర్మిత నామరూపయుక్త దేహాది ఉపాధి వలన నేర్పడిన భ్రాంతికృతమైన జీవునికి, ఐశ్వర్యము నశించును అనువాక్యముల వలనను జీవునకు అవిద్యయే ఉపాధిగ దీర్ఘానము. 'క్రియాకారకఫలభేదబుద్ధిరవిద్యాత్మని నిత్యప్రవృత్తా । ఇయం అవిద్యా అనాదికాలప్రవృత్తా' (గీ. భా. 18. 66) క్రియాకారక ఫలవిభేదములుగల అవిద్య, అత్మలో నిత్యప్రవృత్తమై యుండును. ఈ అవిద్య అనాదికాలమునుండి ప్రవృత్తము. 'సదేకమేవ వస్త్వవిద్యయోత్పత్తివినాశాదిధర్మ్యనటపదనేకథా వికల్ప్యతే' (గీ. భా. 18. 48) సత్తు ఏకమైనది అవిద్య ఉత్పత్తివినాశాది ధర్మముల గలిగి, నటునివలె నానాత్వమును గల్పించుచున్నది. 'సతోఽవిద్యాకృతో పాధిభేదతః సంసారిత్వమివ భవతి' (గీ. భా. 13.2) సత్తులో అవిద్యాకృతమైన ఉపా ధిచే భేదముద్భవించి, సంసారిత్వమున్నట్లు తోచుచున్నది. 'తస్మాత్ అవి ద్యామాత్రం సంసారః' గీ. భా. 13,2) అందుచే సంసారము అవిద్యా మాత్రమే, 'న క్షేత్రజ్ఞస్య కేవలస్య అవిద్యా తత్కార్యం చ' (గీ భా 13. 2.) కేవలుడైన క్షేత్రజ్ఞుని అవిద్యయు, దాని కార్యజాతమును లేవు అను వాక్య సముచ్చయమువలనను, జీవత్వ కారణము అవిద్య యనియు బోధితమగును

మరల అవిద్యయే, అజ్ఞానమనియు ననబడియున్నది. 'అజ్ఞానం నామ అనాది సదసద్భ్యామనిర్వచనీయం త్రిగుణాత్మికం జ్ఞానవిరోధి భావ రూపం యత్కించిదితి వదంతి 'అహమజ్ఞ' ఇత్యాద్యనుభవాత్' (ఆ.వి. 8) అజ్ఞానము అనాదియై, అనిర్వచనీయమై, త్రిగుణాత్మికమై, జ్ఞానవిరోధియై భావరూపముగనుండి 'నేను అజ్ఞుడను' అను అనుభూతిని గలుగజేయు చున్నది. 'అధిష్టానం చిదాభాసో బుద్ధిరేతత్త్రయం యదా । అజ్ఞానా దేక వద్ భాతి జీవ ఇత్యుచ్యతే తదా ॥' (స్వా. ప్ర. 36) అధిష్ఠాన ,చిదాభాస, బుద్ధులు మూడు, అజ్ఞానముచే నొకటిగ దోచి, జీవసంజ్ఞమేర్పడుచున్నది. 'ఆత్రానాత్మన్యహమితిమతిర్భవంద ఏషోఽన్యపుంసః। ప్రాప్తోఽజ్ఞానాత్ జనన మరణ క్లేశ సంపాత హేతుః ॥' (వి. చూ. 3) 'అనాత్మయగు దేహమే నేను' అనెడు బుద్ధి, పురుషునకు బంధమగును. ఈ దేహాత్మబుద్ధి అజ్ఞానము వలన గలిగినదై, జన్మమరణరూప సంసారమునకు హేతువగును. 'అభిమానోఽపికస్మాత్ భవతి । అవివేకాత్ । (7) అవివేకః కస్మాత్ భవతి । అజ్ఞానాత్ । అజ్ఞానం కేన భవతీత చేత్ । న కేనాపి । అజ్ఞానం నామ అనాది' (ఆ. వి. 8) అభిమానము దేనివలన గలుగును । అవివే కము వలన అవివేకము దేనివలన కలుగును । అజ్ఞానము వలన అజ్ఞానము దేనిచే గలుగును । అది దేనిచేతను గలుగదు. అజ్ఞానమనునది అనాది. 'అధ్యాసమూలమజ్ఞానమాహురావృత్తి లక్షణం' (న. వే. సి, సా. 509) అధ్యాసమూలము వికారరూపమగు అజ్ఞానమగును ఈ అజ్ఞానము 'వ్యష్ట్యభిప్రాయాత్ భూరుహా ఇత్యనేకతా' (న. వే. సి. సా 317) వ్యష్టిదృష్టితో వృక్షాదులవలె ననేకమై యుండును. అనగా నది నానాత్వమును గల్పించును ఈ విషయమునే 'యదేకస్మిన్ననేకత్వకల్పనా కారణపరే । తదజ్ఞానం విజానీహి కారణం వపురాత్మనః॥' (మ.వా.ద.53)

ఏకరూపుడైన పరబ్రహ్మమునందు ననేకత్వము గల్పించుట యందు, ఏది కారణమై యున్నదో, ఆ యజ్ఞానము దేహాత్మభావమునకు గారణమగుచున్నది అనువాక్యము వివరించియున్నది. పైవాక్యములచే నా మలిన మాయ, అవిద్యాశబ్దమున వాచ్యమగుటయేగాక, నజ్ఞాన పదమున గూడ వ్యవహార్యమనియు నిశ్చయము.

పూర్వోక్త మలినమాయ. ఆవిద్యా, ఆజ్ఞానములవలె జీవునిఉపాధిని 'అంతఃకరణవికారమేవ' [ముం. భా. 2. 1 4] అంతఃకరణమనియు. దానినే 'కల్పితమిహ జీవత్వం నన్నిధి దోషాదహంకారస్య' [మ. వా. ద, 80] అహంకారసన్నిధి దోషముచేతనే యీ కల్పిత జీవత్వమను వాక్యమున ఆహంకారముగను అటులే 'యద్బుద్ధ్యుపాధిసంబంధాత్పరికల్పిత మాత్మని॥ జీవత్వం....' [వి. చూ. 202] బుద్ధ్యుపాధి సంబంధమువలన పరమాత్మయందు, జీవత్వము కల్పింపబడుచున్నది. 'బుద్ధ్యుపాధిధర్మాధ్యాసనిమిత్తం హి కర్తృత్వ భోక్తృత్వాదిలక్షణం సంసారిత్వం' [బ్ర. సూ. భా. 2. 3. 29] బుద్ధ్యుపాధివలన గలిగిన ధర్మాధ్యాస నిమిత్తమగ, కర్తృత్వ భోక్తృత్వ సంసారిత్వములుకల్పితములు. 'బుద్ధ్యుపాధి సంబంధః' [బ్ర. సూ, భా. 2. 3 30] దేహేంద్రియమనో బుద్ధ్యుపాధిభిః [బ్ర.సూ. భా. 1. 2. 6] మొదలగు వాక్యములలో బుద్ధియే ఉపాధిగ నభివర్ణింపబడి యున్నది. 'దేహేంద్రియప్రాణగుణైర్నిబధ్య' [వి చూ 180] అనియు, దేహాద్యుపాధౌ స్వాజ్జీవస్తస్య నియామకః' [త. ఉ. 19] శరీరాదులగు ఉపాధులుండిన, వానితోగల సంబంధము ననుసరించి బ్రహ్మమే, ఆ శరీరాదుల నియంత యగు జీవుడనబరుగును అనువచనముల, దేహేంద్రియాదులు గూడ నుపాధులనబరగినని కాని యివి స్థూలోపాధులు సూక్ష్మముగ

బ్రథమమునమలినమూయోపాధిమహిమచేతనే, అఖండముఖండమైనట్లుదోచి నానాత్వకల్పనమున జీవత్వము దోచుచున్నది. అనంతరమున నీ జీవునకు, ప్రథమకారణమైన ఆవరణ మాయతోబాటు, విక్షేపశక్తియుదోడై, నిఖిల సంసారమును బెంచి, జీవుని సర్వ విధ బద్ధునిగా గావించునట్లు దోచుచున్నది. అది ఎట్లు ?

అధ్యాసరూపము

అధ్యాసదోషోత్పన్నమపాగతోఽయం సంసారబంధః ప్రబలప్రతీచ్యః। తద్యోగతః క్లిశ్యతి గర్భవాసజన్మాద్యయక్లేశభయైరజస్రం ॥' (498) అధ్యాసదోషముచే గలిగిన యీ సంసార బంధము ప్రబల ప్రాచీనమై, తత్సంబంధముచే జీవుడు గర్భవాస, జన్మ, మరణాది క్లేశభయముచే, సదా బాధ ననుభవించుచుండును. 'అధ్యాసోనామ ఖల్వేష వస్తునో యోఽన్యధా గ్రహః । స్వాభావిక భ్రాంతిమూలం సంసృతేరాది కారణం॥' (స.వే. ని. సా. 497) వస్తు పునందు అన్యధా గ్రహణమే అధ్యాస ఆనబడును. అదియే స్వాభావికమైన భ్రాంతికిని, సంసృతికిని ఆదికారణమైయున్నదని సార సంగ్రహ కథనము. 'అధ్యాసాదేవ సంసారః॥' (499) అనియు తత్ఫల కథనము. అధ్యాస తాత్పర్యమును పూర్వము చూచియున్నాము. 'స్మృతిరూపః పరత్ర పూర్వదృష్టావభాసః' (బ్ర. సూ. భా. 1. 1. 1) అని శంకర నిర్వచనము. ఎదుటనున్న వస్తుపు విస్మరింపబడి, దానగల కొన్ని సాదృశ

లక్షణ ప్రభావమున, పూర్వము దేశాంతరమున, దృష్టమైన అన్య వస్తు లక్షణముల స్మృతి రూపమున గైకొని, ప్రత్యక్ష వస్తువుపై నారోపించుటయే అధ్యాస అని స్పష్టము. ప్రత్యక్షేతరోక్షములకు ఆరోపము జరుగుచున్నది. అందు ప్రత్యక్షమైన, అనగా తత్కాలికమైన మరియు నింద్రియ గోచరమైన, వర్తమాన కాలిక వస్తువు ఆధారముగ గైకొనబడి పరోక్షమై భూతకాలికమై. బుద్ధిగోచరమైన దేశాంతర వస్తువులో నీ ప్రసిద్ధ వస్తు లక్షణములు గొన్ని గోచరించుటచే, నీ యధ్యాస ఏర్పడుచున్నది. ఈ కార్యమున ప్రత్యక్షవస్తువు అధిష్ఠానమనియు, నారోపిత వస్తువు అధ్యస్తమనియు నాబడును. అధిష్ఠానముయొక్క విస్మరణము అజ్ఞానమగుచుండ, పరవస్తు స్మరణము అన్యథాజ్ఞాన మగుచున్నది. అజ్ఞానము తాత్స్యముచే నిశ్చలత్వము సూచింప, తత్కలితమైన నన్యథాజ్ఞానము ప్రమాద భరితమై, ఆశాసూయ భయక్రోధాదిక దుష్టత్వమునకు కారణమై, నష్ట కష్ట హేతువగుచుండును. 'అధ్యాసో నామ అతస్మింస్తద్బుద్ధిః' (బ్ర. సూ. భా. 1. 1. 1) అధ్యాసము అన నది కాని దానియందు. అది యను భ్రాంతి యని తాత్పర్యము. అదియే సర్వాపసర్థహేతువగుచున్నది. జీవత్వముండు నంతవరకు జీవునకిది నైసర్గికముగనే వచింపబడును. జీవత్వభ్రాంతి అనాదిమాయా కల్పితమునగ, నీ అధ్యాసయు ననాదిగనే వ్యవహార్యము. అధ్యాసకార్యమున వస్తు ద్వయముండుట స్పష్టము. కాని వానిలో నొకటి భూతకాలదృష్టము. ఈ వస్తు ద్వయమున గొన్ని సామాన్య లక్షణములు అవసరము. అట్లున్నచో స్థూలమైన ప్రత్యక్షవస్తువుపై సూక్ష్మమైన పరోక్ష వస్తు లక్షణము లధ్యసింపబడుచున్నవి. ప్రత్యక్షవస్తువు సమగ్రముగ గాక, అందుగల సాదృశ్య లక్షణములే గైకొనబడి, పరోక్ష వస్తు

వుతో నైక్యమొనర్పబడి యుండుటచే, అధ్యాస కార్యమున వస్తు పులక ధ్యాసమేర్పడక, వానిధర్మములు కధ్యాస గలుగుచుండుటచే దీని ధర్మాధ్యాస అనియు నందురు. మరియు నిందు గేవలము ఒక వస్తు గుణములే గాక, వస్తుపుల రెండింటి గుణములు పరస్పర కారణములగుచు నధ్యసించుటచే అన్యోన్యాధ్యాస అనియు వచింపబడును. అనగా ముందున్న రజ్జు దర్శన మున, నందుగల వక్రత్వ, దీర్ఘత్వాది ధర్మములు, పూర్వదృష్ట సర్పమును స్మరింపజేయు సర్పము యొక్క సాదృశ, బాహ్య ధర్మములు రజ్జుపుపై దోచి, భయకంపనాదుల ద్రష్టకు గల్పించుచున్నవి ఇందు అధిష్టాన విపరీత ధర్మములు పూర్తిగ విస్మరింపబడియున్నవి. వాని అజ్ఞానమే అధ్యా సకు ప్రబల కారణమనియు చెప్పనగును. మరియు అధస్తవస్తు సామాన్య అంశములకంటె, అధిష్టాన పర ధర్మములే అనర్థహేతువులగుటయు విదితము. సర్పాధ్యాసలో రజ్జువు యొక్క విశేష ధర్మములైన అచేతనత్వ, శీతో, వాల రాహిత్యాదులే గోచరించుచో, సర్పాద్యాస గలుగనేరదు. అటులే సర్పముయొక్క వక్రత్వాదిక సామాన్య లక్షణములు, భయకారణముగానే రవు గాని రజ్జ్వేతర చేతనత్వ విషత్వాదికమే భయకారణము. ఆ విధమున నధ్యాస కార్యమున రజ్జులొయొక్క, విశేషలక్షణము యొక్క అజ్ఞానము కంటె, సర్పముయొక్క విపరీత ధర్మములే అనగా అన్యధాజ్ఞానమే ఆసర్ప దాయకముగ బరిణమించుచున్నదని స్పష్టము. అందుచే ఆధ్యాసకు మూల కారణము అజ్ఞానముగ నుండ, దాని నావరించి అన్యధాజ్ఞానమున గలుగు భ్రాంతితత్సలితముగ నేర్పడుచున్నది, ఈ అజ్ఞాన, అన్యధాజ్ఞాన భ్రాంతు లు వరస్పరాపేక్షికములుగాన, నివి జీవత్వకారణములుగా; జీవోపాధులుగా పూర్వము వచింపబడియున్నవి. అధిష్టానజ్ఞానమెప్పుడు గలుగునో, అనగా అధిష్ఠానము యొక్క విశేషజ్ఞానము ఎప్పుడుదయించునో, అంత అజ్ఞా నము నశింప, దానితో కార్య పరంపర అంతరించును.

ఇటుల అధ్యస్తమైన సర్పము ఎంతకాలము దృశ్యమానమో, అంతకాలము దానికి ప్రత్యేక ప్రతిపత్తి రజ్జ్వేతరముగ నుండనేరదు. అధ్యస్త సర్పము అధిష్ఠానరూపము ననునరించి యుండవలెనేగాని, తన వ్యక్తిత్వమును జూపజాలదు. అధిష్ఠానరూపమునకు వ్యత్యస్తముగ వ్యవహరింపజాలదు. అధిష్ఠానభిన్న సత్తా దానికి అభావము. అందుచే దానికి ప్రత్యేక వ్యక్తిత్వమిట లేదు. యథార్థమున జూడబడుచున్నది అధిష్ఠానమే గాని, అయథార్థముగ అధ్యస్తము గాంచబడుచున్నది. అధ్యస్తమున నెన్ని వికారములు గల్పింపబడుచున్నను, అధిష్ఠానము ఎట్టి వికారములు లేక నుండుచునే యున్నది. అధ్యానకార్యమున నెట్లు అధిష్ఠానముండెనో, అటులే అధ్యాసకాలమునగూడ యుండును. అటులే అధ్యాన నివారణానంతరము గూడ నది పూర్వరీతి నిర్వికారమే. అనగా అధ్యాస కల్పిత అన్యధా జ్ఞాన రూప భిన్నగుణములు, అధిష్ఠానమున నెట్టి విభిన్నత్వమును, వికారమును గలుగజేయ నేరవు. అది యీ త్రికాలముల నొకేరీతి నుండును. అట్లు గాక అధ్యస్తమైన సర్పాదికము ఆదిఖాస్యమై అంతవంతమై, మధ్య కాల స్థిరమైమాత్రము గోచరము. అవుడై నన్యూపూర్వోక్తరీతి గోచరమేగాని వానికి వస్తుత్వము లేదు. వస్తుత్వము అధిష్ఠానమునకు జెంద, గుణ పరిణామమున నిది భాసించుచుండుటచే భ్రాంతి మృషాస్వరూపము అగుచున్నది.

అందుచే నీ అధ్యాన విషయమున భ్రాంతిగోచర గుణములు ప్రధానములు గాక, అధిష్ఠాన వస్తు వునే ప్రధానముగ భావించి అదియే సద్వస్తువనియు, కడన్యము అసత్తనియు శాస్త్రసిద్ధాంతము. అధిష్ఠానము సర్వదా సర్వధా ఏకమైయుండ నీ భ్రమా స్వరూపము నానాత్వమై యుండును.

అధిష్ఠానము స్థిరమై, నిశ్చలమైయుండ, భ్రాంతము అస్థిరమై, సంతత వికారభూయిష్టమై, చంచలమై యొప్పారును. ఇట్లు ప్రధానమైన అధిష్ఠాన పదార్థమును గ్రహించి భ్రాంతిరూపమును భ్రాంతిగ గాంచి ద్రోసివుచ్చు అద్వైత సిద్ధాంత తాత్పర్యము. ఈ విధముగ, సర్వసంసార వికారములకు అధిష్ఠానమైన బ్రహ్మ ప్రతిపాదనము గావించి అది ఏకము, నిర్వికారము అనర్థ విదూరము, సత్యము అని బోధించి, తదన్యము తద్విరుద్ధముగాన, నా విరుద్ధధర్మ విశిష్టుడైన జీవుడు భ్రాంతిరూపుడేగాని, సర్పనిరాసమున రజ్జు గోచరము రీతి, జీవనిరాసమున బ్రహ్మజ్ఞానమను పరమ రహస్యమును బోధించుటయే, అద్వైత వేదాంత విధానము. అధ్యాససంబంధమున శాస్త్ర ముల నుపయుక్తమైన సర్పోదాహరణములును, ఉపమానములును, యీ రహస్యబోధనమునకేర్పడియున్నవి. సర్వ వికల్ప, కల్పనములకతీతము బ్రహ్మైకత్వప్రతిపాదనము, జీవత్వమున నధిష్ఠానముగూడ బ్రహ్మమే, యను యథార్థమును బోధించుటయే శాస్త్ర ముఖ్య తాత్పర్యము

అట్లుగాక, నీ యుపమానముల ఉపమాన ఉపమేయాంశముల గల లక్ష్య విషయముననే గాంచి అందే యీ ఉపమానాన్వయముల గావించు టుచితముగాని, ఉపమానములు సర్వ విషయముల నన్వయింపవు గాదా। (బ్ర. సూ. భా. శి. ౭. ౫). అద్వైత తాత్పర్యము మందప్రజ్ఞులకు సుభావ బోధార్థమై, యీ ఉపమానోదాహరణములుపన్నములని విస్మరింపరాదు. అందుచే నీ యధ్యాసగల సర్పము పూర్వదృష్టమై యుండుటచే సత్య మనియు, నందుచే రజ్జు సర్ప ద్వందమేర్పరుచుటచే నద్వైత భంగమను వాదనలు అహేతుకములు. పూర్వోక్తచందము, అధిష్ఠానమేకము, నిర్వి

కారము, సత్యము అనియు, అధ్యస్తము తద్విరుద్ధముగాన మృషా అనియు చెబుతుము, అధిష్ఠానాధ్యస్తములకు వస్తుతః అభేదమనియు, గుణతః విభేదమనియు, నను పరమార్థ బోధనమునకే యీ యుపమానములు అన్వయార్థములు. అందులకై విపరీతుల నీ యుదాహరణములు శాస్త్రముల చేర్కొనబడియున్నవి.

మరియు నీ అభ్యాస వివరణమునకుపయోగింపబడియున్న, ఉదాహరణములలో. నొక క్రమము గ్రంధముల బాటింపబడకున్నను నది గోచరించుచున్నది. ఆ క్రమము స్థూలత్వమునుండి సూక్ష్మత్వమునకు బరిణమించుట, క్రమన్యాయమున నద్వైత సిద్ధాంతమునకు అతిపన్నిహితముగ జెల్వొందును. ఇందునన్నింట అది గానిదానిని అదిగా భావించుటనుండి తాను గానిదానిని దానుగా భావించుటవరకు బరిణమించును. అనగా అధిష్ఠాన, అధ్యస్త, ద్రష్టలుగ, త్రివిధ తత్త్వములుగల అభ్యాస, క్రమమున సర్వము ఒక్కటిగనే మారుచు, శుద్ధాద్వైతస్థితిని అందించును. అందు ప్రథమమునకు అధిష్ఠానము స్థూలము (రజ్జుసర్ప, శుక్తి రజతాదులు) ద్వితీయమున సూక్ష్మము (మరుమరీచాదులు), తృతీయమున నంతఃకరణము (స్వప్నాదులు), చతుర్థమున తానే (దశమోహం) యగుచున్నది. వాని ముందు గ్రంథమున జూచెదముగాక :

రజ్జు-సర్ప

'రజ్జుసర్పవదాత్మానం జీవో జ్ఞాత్వా భయం వహేత్ : నాహం జీవః పరాత్మేతిజ్ఞానం చేన్నిర్భయో భవేత్ ॥' (ఆ బో. 27) రజ్జువు

నందు సర్పాధ్యాసమువలె, జీవుని ఆత్మయందు గాంచి భయము వహించును. నేను జీవుడగాను, పరమాత్మను అనుజ్ఞానముచే నిర్భయము గలుగుచున్నది 'రజ్వజ్ఞానాద్ భాతి రజ్వాయథాఽహిః నాత్మాజ్ఞానాదాత్మనో జీవభావః' (అ. ష. 2) త్రాడు అని తెలియకుండుటచే నందు పాము గోచరించునట్లు, స్వాత్మాజ్ఞానము వలననే జీవభావము ఏర్పడుచున్నది. 'యథా హి లోకే రజ్జుసర్పమరీచ్యాదికాదీనాం' (ఉ. సా. 1. 2. 108) లోకమున రజ్జు సర్ప, మరుమరీచికాదికము వలె, 'రజ్వ్యాంసర్ప ఇవాద్వయః' (ఉ. సా. 2.14.1.) విద్యచే సర్ప భ్రాంతి పోవగ అద్వయమైన రజ్జుపువలె, 'గ్రహీతుర్గ్రహదోషేణ నానాత్వం న చ వస్తునః। తద్దుష్టం స్థాణు రజ్వాదౌ పండితైర్విస్తుదర్శిభిః' (మ. వా. ద. 138) నానాత్వము గ్రహించువానియొక్క దృష్టిదోషముచే గలుగుచున్నది. వస్తుదోషమున కాదు వస్తువన్యరీతి గోచరించుట వస్తుజ్ఞానముగల పండితులచే, స్థాణు, రజ్వాదులందు గ్రహింపబడినది. 'రజ్జౌ దృష్టవ్యాలవత్' (వి చూ. 248) రజ్జువునందు దోచు సర్పమువలె ననుచందము రజ్జుసర్ప దృష్టాంతము ఆ. అ. 70, 43; న. వే. సి సా. 467; శ. శ్లో. 94; మాంభా. 1. 7, 2.33, బ్ర. సూ భా. 2. 1. 14; ఛాం. భా, 6. 2. 2, 6. 2. 3; గీ.భా. 13.26; మొదలగు ననేక వచనముల శంకరునిచే వివిధముగా గ్రహింపబడినది.

స్థాణు - పురుష

మందాంధకారమున, రజ్జుదర్శనమున సర్పాధ్యాస గలిగినట్లు 'స్థాణౌ పురుషవద్భ్రాంత్యాకృతా బ్రహ్మణి జీవతా' (ఆ. బో. 15) స్థాణువులో పురుష బుద్ధి భ్రాంతి గలిగినట్లు, బ్రహ్మమునందు జీవత్వ భ్రాంతి గలుగుచున్నది అనువాక్యపు రీతి, స్థాణుపురుష న్యాయముగూడ నుపయోగింపబడి

యున్నది. మందాంధకారమున, మార్గమునగల త్రాటిని గాంచి, సర్ప భ్రమచే భయకంపనాదులు గల్గుచున్నవి. అటులే మొద్దును గాంచి అంధ కారమున, చోరాదిక భయము వాటిల్లుచున్నది. ఆ రజ్జు, స్థాణువులు నిర్వి కారముగనే యున్నవి కాని వానిపై స్మృతిరూపమైన సర్ప, పురుషులు ఆరోపింపబడి, భ్రాంతికాలమున భాసించుచున్నారు. భ్రాంతికి పూర్వము లేదు భ్రాంత్యనంతరమునగూడ లేదు. కాని మధ్యకాలమున నెట్లు ఆదే శము జరిగెనదియు, మరిల నెట్లు అదృశ్యమైనదియు, వచించ గష్ట సాధ్యము. అటులే నవి ఆ యా అధిష్ఠానముల నెట్లు గోచరించి యున్న దియు, వాని యథార్థ స్థితియు ననిర్వాచ్యము. అందుచేతనే యీ భ్రాంతి పృశ్యములు, పూర్తిగ వంధ్యాపుత్రునివలె ననత్తుగ శంకరుడు తీర్మానింపక, నట్లగుటచే సత్తుఅనక, సదసత్తనక, ననిర్వచనీయ ఖ్యాతిగ నిర్ణయించెను. స్థాణుపురుష భ్రాంతి ఆ. బో. 45, స్వా ప్ర. 57, బ్ర. సూ భా. 1.3 19 గీ. భా. 13. 2 మొదలగు ననేక ప్రదేశముల సూచింపబడియున్నది.

శుక్తి - రజత

మందాంధకారమవసరములేని శుక్తి రజత భ్రాంతియు ప్రఖ్యాతమే. ముత్యపుజిప్పను గాంచి వెండి యని భ్రాంతినొందుట, ఇందు భయకం పనాదులు గాక, ఆశానందములు జనించును. అ.అ. 0, స,వే. సి. సా. 470 క. భా. 5. 11, బృ భా 1.4. 7, బ్ర. సూ. భా. 1. 1. 1, గీ. భా. 13. 28. ఈ మూడు ఆభాసలును ఒకే జాతికి జెంది, అందుగల అధి ష్ఠానము స్థూలముగనుండ, స్మృతిరూప పరత్ర పూర్వదృష్టాభాసేన యిచట నేర్పడుచున్నది ఇదియే అద్వైత సిద్ధాంతమున జీవత్వభ్రాంతి

కుదాహరణములుగ బహుళప్రచారము నొందియుండి, సర్వేసర్వత్ర గ్రంథ ములు నుపయోగింపబడుచున్నవి.

మరు మరీచి

'ఆరోపితం నాశ్రయదూషకం భవేత్కదాపి మూఢై ర్మతిదోష దూషితై ॥ నార్ద్రీకరోత్యూషరభూమి భాగం మరీచికా వారిమహాప్రవాహః॥' (వి. చూ. 499) ఎండమావులయందలి జలప్రవాహము, ఊషర క్షేత్ర మును దడుపజాలనియట్లు బుద్ధిదోషముగల మూఢులచేత గల్పింపబడిన ఆరోపితవస్తువు, అధిష్ఠానమును దూషింపనేరదు. 'మరీచ్యుదకాదీనాం' (ఉ. సా 1. ఓ. 109) 'ఊషరదేశం స్నే హేన పంకీకర్తుం శక్నోతి మరీచ్యుదకం ; తథా అవిద్యా క్షేత్రజ్ఞస్య న కించిత్కర్తుం శక్నోతి' (గీ. భా. 13. 2) ఎండమావులోని జలమూషరక్షేత్రమును దడుపజాలని యట్లు అవిద్య క్షేత్రజ్ఞుని ఏమియు జేయజాలదు అను వచనముల గల మరుమరీచికోదాహరణముగూడ ప్రశస్తము ఇందు అధిష్ఠానము సూక్ష్మ మగు ఆతపము. ఆది జల భ్రాంతిని గలుగజేయును. కాని అందు జలమూ పంతయు నభావము, అటులే బ్రహ్మమునందు విభ్రాంతిచే, జీవత్వాదులు భాసించుచున్నవే గాని యథార్థముగ లేవు.

స్వప్న

'అవిద్యాకార్యతస్తుల్యౌ ద్వావపి స్వప్నజాగరౌ ; దృష్టదర్శనదృ శ్యాది కల్పనోభయతః సమా ॥' (న. వే. సి. సా (766) దృష్ట దర్శన దృశ్యాది కల్పనముతో గూడిన స్వప్న జాగ్రత్తులు రెండును, అవిద్యా

కార్యములగుటచే సమానము. 'కరణం కర్మకర్తా చ క్రియా స్వప్నేఫలం చ ధీః। జాగ్రత్యేవం యతో దృష్టా ద్రష్టా తస్మాత్తతోఽన్యధా ॥' ఉ. సా. 2. 14. 8) స్వప్నములోని కర్త, కర్మ, కరణములు బుద్ధి వికారములు అటులే జాగ్రత్తులోని ద్రష్టా దృష్టాదులు గూడ బుద్ధి కార్యములే యగుచున్నవి. 'మనోవృత్తం మనశ్చైవ స్వప్నవజ్జాగ్రద్' (ఉ. సా. 2. 11. 4) స్వప్నమున మనస్సే సర్వమగుచున్నది. జాగ్రత్తు గూడ నటులే. 'స్వప్నః సత్యో యధా బోధాద్దేహాత్మత్వం తధైవ చ। ప్రత్యక్షాదేః ప్రమాణత్వం జాగ్రత్ స్యాదాత్మవేదనాత్॥' (ఉ. సా 2 1 . 6.) మేల్కాంచు నంతవరకు స్వప్నము సత్యమగునట్లు, ప్రబోధపర్యంతము దేహమే ఆత్మ యనుకొనుట సత్యమగును. ఆత్మజ్ఞానము గలుగునంతవరకు ప్రత్యక్షాదికము ప్రమాణముగాని, పిమ్మట ప్రమాణము కాదు. స్థూల గోచరమగు జాగ్రదవస్థయు, సూక్ష్మగోచరమైన స్వప్నము సంహారమనబడును. వీనికి కారణము అజ్ఞానమైన సుషుప్తి. ఇవి సాక్షి యగు ఆత్మయందారోపితములు గాన మిథ్యయే యగును. (ఉ. సా. 2. 6. 18) 'ఏషా అవిద్యా యన్నిమిత్తః సంసారో జాగ్రత్స్వప్నలక్షణః' (ఉ, సా. 1. 2. 110) జాగ్రత్స్వప్న లక్షణమైన సంసారమునకు అవిద్యయే కారణము. 'జనిమత్ జ్ఞానవిజ్ఞేయం స్వప్నజ్ఞానవిడిష్యతే।' ఉ. సా. 2. 9. 7) ఏ వస్తుపునకు జన్మకలిగి జ్ఞానగోచరమగుచు జడమగుచున్నదో, అది స్వప్న దృశ్యముల వోలె జాగ్రదవస్థయందును మిథ్యయే యగును. స్వప్నమునందు అనుభవింపబడిన రాజ్యభోగ, రాజ్యభ్రష్టత్వములెట్లు మృషా స్వరూపములో 'తద్వత్ జాగ్రద్దృశ్యాయాం వ్యవహృతిమఖిలం స్వప్నవద్విస్మరేచ్ఛేత్' ఉ. శ్లో. 38) అట్లు జాగ్రదవస్థాదృశ్య సర్వము, స్వప్నమువలె స్మరింప

వలెను. 'స్వప్నేఽర్థశూన్యే సృజతి స్వశక్త్యా భోక్త్రాదివిశ్వం మన ఏవ సర్వం । తద్వైవ జాగ్రత్యపి నో విశేషస్తత్పర్వమేతన్మనసో విజృంభణం' వి చూ. 172) అర్థశూన్యమగు స్వప్నమునందు, భోక్త్ర భోగ్య భోగ రూప సమస్త ప్రపంచమును, మనస్సే స్వశక్తి చే సృజించుచున్నది. ఆ ప్రకారమే, జాగ్రదవస్థయందుగూడ సృజించుచున్నది. ఆందుచే, స్వప్న జాగ్రదవస్థలు రెండును సమానమేగాని విశేషములేదు. ఇందుగోచరించు విశ్వమంతయు, మనోవిజృంభణమేగాని వాస్తవము కాదు. 'నేదం నేదం కల్పితత్వాన్న సత్యం....స్వప్నవచ్చ' (వి. చూ. 248) ఇదికాదు. స్వప్నము వలె గల్పితమగుటచే సత్యము కాదు 'ప్రబోధే స్వప్నవత్పర్వం సహామూలం వినశ్యతి' (వి. చూ. 201) జ్ఞానోదయమున నీ సర్వము సమూలముగ స్వప్నదృశ్యములవోలె నశించును. 'నిద్రాకల్పితదేశకాల విషయజ్ఞాత్రాది సర్వం యథా । మిథ్యా తద్వదిహాపి జాగ్రతి జగత్స్వాజ్ఞానకార్యత్వతః।' (వి. చూ. 234) స్వప్నమున గల్పితమైన దేశకాల విషయములు జ్ఞాత్రాదిక త్రయము, సర్వము ఎట్లు అసత్యమో, ఆటులే జాగ్రదవస్థగల దృశ్యమంతయు మిథ్యయే. 'స్వప్నే యథా నిర్విషయేఽపి సంసృతిం సూతే మనః స్వస్థిత వాసనాబలాత్ । తద్వైవ జాగ్రద్యపి పూరుషస్య సర్వం మనః కల్పయతే స్వశక్త్యా॥' (మ. వా. ద. 59) ఏ విషయములు లేని స్వప్నమున, తన వాసనాబలముచే మనస్సు, సంసృతినెట్లు సృంజించుచున్నదో, అట్లు పురుషునకు జాగ్రత్తులోగూడ మనస్సే స్వశక్తిచే సర్వ సంసారమును కల్పించుచున్నది 'మన ఏవాఖిలం విశ్వం సృజత్యత్ర యతో విధిః । స్వప్నవత్' (మ. వా, ద. 60 మనస్సే సర్వపదార్థములును వలె సమస్త విశ్వమును సృజించుచున్నది. 'ఆత్మనః స్మాలభిన్నత్వం

స్వప్నే దృష్ట్వాపి మోహితాః । స్థూలేష్వహం తాం నో ముంచంతి' (మ. వా. ద. 9) స్వప్నమున ఆత్మకు స్థూలదేహము లేకుండుట గాంచియు మోహితులై, స్థూల దేహేంద్రియాదుల ఆత్మాభిమానమును విడువజాలరు గదా ! 'ప్రాతిభాసిక జీవోయన్నజగత్ ప్రాతిభాసికం । వ్యావహారికమేవం మన్యతేఽన స్తుమిథ్యేతి వ్యావహారికః ॥' (40) వ్యావహారిక జీవుడు యన్న జగద్వ్యావహారికం । సత్యం వ్రత్యేతి మిథ్యేతి మన్యతే పారమార్థికః' (వా. సు 41) ప్రాతిభాసికుడైన స్వప్నపురుషుడు, తనలోకమునే వాస్తవముగ నెంచును కాని వ్యావహారికుడైన జాగ్రత్పురుషుడు దానిని మిథ్యగ దలపోయును. వ్యావహారిక జీవుడు జాగ్రత్కాల వ్యవహారమునుసత్యముగ నెంచును కాని పారమార్థిక దృష్టి గలవాడు దీనిని గూడ మిథ్యగనే భావించును 'జాగరస్స్వప్నయోరేవ బోధాభాసవిడంబనా' (లఘు వా వృ 4) జాగ్రత్స్వప్నములందే యీ బోధాభాసుని వంచనము 'ప్రతీతికాల ఏవైతే స్థితత్వాత్ ప్రాతిభాసికే । న హి స్వప్న ప్రబుద్ధస్య దృశిస్థే స్వప్నే స్థితిస్తయోః ॥' (వా. సు. 339) స్వప్నానుభూతములగు జీవ బుద్ధులు, స్వప్నకాలమునందే అనుభూతములై, జాగరమున గాని, మరల స్వప్నమున గాని గోచరింపవుగాన ప్రాతిభాసికములని వచింపబడుచున్నవి. ఈ విధముగనే స్వప్నదృశ్య మిథ్యాత్వముతో సహ జాగ్రదవస్థ యొక్క మృషాత్వమును, బృ భా. 4 3. 18, 4. 3. 1, 4. 3. 7, 2. 1. 18; తై. భా. 2. 8, బ్ర సూ. భా. 2 3 4, 2. 1. 9 మొదలగు నెనిమిది వాక్యముల శంకరుడు వివరించియున్నాడు. పూర్వదృష్టాంతముల కంటె నిది విశిష్టమై, అద్వైతభావ వివరణమును స్పష్టము గావించుచున్నది. స్వప్న దృశ్యములు తత్కాలమున సత్యములై దోచి, జాగ్రత్తులో

అయథార్థములగుట సర్వానుభవసిద్ధమే. అటులే జాగ్రత్ దృశ్యములు సుషుప్తిలో నదృశ్యమగుచుండ, తురీయమున మిథ్యలుగనే నిశ్చయింప బడుచున్నవి. ఇది విద్వదనుభవము. కాన నీ జీవునకు వ్యవహార రంగమైన అవస్థాత్రయములు భ్రాంతిసిద్ధములగుటచే, జీవత్వమే మిథ్యయై, తదతీత బ్రహ్మతత్వమే జీవుడని వ్యక్తమగును. పూర్వోక్త దృష్టాంతముల కంటె నిది, సర్వజనానుభవవేద్యమైనదగుటచే, నద్వైతవాదమునకీయుదాహరణము చాల ముఖ్యమై చెల్వొందుచున్నది. ఈ దృష్టాంతమున, జీవజగత్తుల మిథ్యాత్వ ప్రతిపాదనముతో, బ్రహ్మైక్యత్వము రూఢిపరుపబడియున్నది. అనిర్వచనీయ అవస్థాత్రయ కలిమిచే, బ్రహ్మమున కెట్టి వికారములు గలుగనేరవనుటకు స్వప్నానుభూతి ఉదాహరణము. స్వప్నదృశ్యములు జాగ్రత్తున గల పురుషునకెట్టి అనుభవమును గలుగజేయవుగదా ! ఈ దృష్టాంతమున అధిష్ఠానాధ్యస్తములు అనన్యములై ఏకమనస్సునందే గల్పింపబడుట గమనార్హము. ఒక్క మనస్సే స్వప్నకాలమున అధిష్ఠానమై, వాసనాపూర్వకమైన దృశ్యములుగూడ నగుచున్నది కాన నీ దృష్టాంతము అద్వైత ప్రతిపాదనమునకు కడు సన్నిహితమై ఏకత్వము నానాత్వముగా స్వశక్తిచే నెట్లగునో విశదపరచుచున్నది. అట్లు స్వప్నమున స్వసృష్టికర్త యగు చిత్తము, జాగ్రత్తులోనికి ప్రవేసించు తోడనే, పూర్వము గల అధిష్ఠానత్వము దృగ్దృశ్యాదిక స్వరూపత్వములు, ఆదృశ్యములై తన ఏకత్వమును బ్రకటించుచున్నది. స్వప్నమునగల అవస్థాత్రయముగూడ, వ్యావహారిక జాగ్రత్తులో నసత్యములైనవి. అటులే వ్యావహారికఅవస్థాత్రయమునకును,చిత్త వికారముల కును పరమాధిష్ఠాననమైన ఆత్మానుభూతి కాలమున నిశీయన్నియు నంతరించి,

తము మిథ్యాత్వమును వ్యక్త పరచుచున్నవి. జాగ్రత్స్వప్నాదులులేని సుషు ప్తియందు హాయినానుభవించుచున్న జీవుకు, అవస్థాత్రయ విరహితమైన ఆత్మానుభూతికై వేరగునవసరముకానరాదు. అన్యథాజ్ఞానములేని అజ్ఞానమే హాయి నొసంగ, నా యజ్ఞానముగూడలేని ఆత్మానుభూతి ఎంతటి ఆనంద సంధానమో ! అందుచే నీ దృశ్యమాన ప్రపంచము అట లేకుండుటచే నేమునునో అను భయము అనావశ్యకము. 'ద్వితీయాద్వై భయం భవతి' బృ. ! 4 2) వెంబితోడనే భయము గలుగుననిగదా సూక్తి. కాన, నీ స్వప్న దృష్టాంతము అతి ప్రసిద్ధమై ముఖ్యము.

దశమ పురుష

స్వప్న దృష్టాంతమున, జాగ్రత్పురుషుని విస్మృతి గోచరము. అజ్ఞాన, అన్యథాజ్ఞానములు వేర్వేరు అవస్థలలో, గోచరము. కాని యీ అజ్ఞానాన్యథాజ్ఞానములొకే అవస్థలో ప్రత్యక్షమైన మరియొక యుత్కృష్ట దృష్టాంతము గ్రంథముల గోచరము ఇటకూడ అధిష్ఠానాధ్యారోపములు ఏకముగనే యుండును. నదిని దాటిన పదిమంది పురుషులు, తమలో దాము లెక్కించుకొనుచు, దననుగాక నితరుల మాత్రము గణించి, లెక్కకొకడు లోపించుటచే విచారించునట్టి ఉదాహరణము. దీనినే దశమోహం అందురు ఈ నాధ యుక్త బాహ్యమని ద్రోసిపుచ్చుచో, అన్యులచెంత బెరిగి, స్వకీయ జనని జనకుల మరచియున్న బాలక దృష్టాంతముచితముగును. యథార్థమైన కలిచంత్రుల నతడు విశ్వసింపక, చెంచువారినే మాతాపితలుగ నమ్మును. తాను వారి పుత్రునిగా భావింపడు. ఈ దృష్టాంతముల తానే దశముడై యుండి, లేక యథార్థ పుత్రుడై యుండి, కాదనుకొనినంతమాత్రమున

కాకుండునా ? సత్యమును విస్మరించుట చేతనే దుఃఖాదులు గలిగెను. యథార్థజ్ఞానముతో హర్షము గలిగెను. జ్ఞానకాలమున, నూత్నముగ చళ ముడుగగాని పుత్తడుగగాని కాలేదు. ఈ యుదాహరణము అద్వైతమునకు మూర్తిగ సన్నిహితమే.

ఈ దృష్టాంతములు గాక, జీవత్వ మృషాత్వ నిదర్శనమునకు, ఆత్మైకత్వ వివరణమునకును అనేకములైన ఉదాహరణములు పచింప బడియున్నవి. వీటినన్నింటిని శంకరుడు తన గ్రంథముల జొప్పించి, వివరించి యుండుట గమనార్హము వానిగూడ నొకించుక జూచెదము గాక :

ఐంద్రజాల

'యతో యస్మాత్పురుషాత్ సంసార మాయా వృక్ష ప్రవృత్తిః ప్రసృతా నిఃసృతా ఐంద్రజాలికాదివ మాయా పురాణీ చిరంతనీ' (గీ. భా. 15. 4) ఈ పురుషునినుండియే మాయాసంసారవృక్షము, ఐంద్రజాలిక మాయా దృశ్యముల వలె గల్పింపబడెను. మాయాపి అయిన ఐంద్రజాలికుడు మాయా గజమును సృజించి, దాని నధిరోహించిదట్లుండును గాని, సత్యమున నతడు క్రిందనే యుండును. మాయాకల్పితదారమును నెక్కినట్లుండునుగాని, అతడు ఎక్కుటయే లేదు. ఆ యా దృశ్యముల సృజించి, అందు క్రీడించుచున్నట్లు అనత్య. దృష్టికి గోచరముగాని, యధార్థదృష్టికి అతడు వానికన్యుడు, అతీతుడు. అటులే బ్రహ్మము మాయాకల్పిత సంసార వృక్ష జనిత దేహేంద్రియాదులతోగాని, పుణ్యపాపములతోగాని సంబంధము లేనివాడై, నిర్వికారుడై ఏకుడై యుండునని పరమార్థము.

ఆకాశ-నగరత్వాది

'నామరూపాదయో యత్ర కల్పితాశ్చిత్ప్రవిభ్రమాత్ । వ్యోమ్నీవ నగరం ..' (మ.వా ద. 70) నామ రూపాదులు చిత్ప్రవిభ్రాంతిచే నిట ఆకాశమునందు గల్పింపబడు నగరమువలె గల్పితము అటులే 'స్వయం తత్త్వమనిజ్ఞాయ సర్వం త్వయి వికల్పితం। నిర్వికారే నిరాకారే వ్యోమని శ్యామతాదివత్॥' (మ. వా. ద. 19) స్వయముగా తత్త్వమును గ్రహింపక నిర్వికారమైన నీ యందు, నిరాకారమైన ఆకాశమునందు, శ్యామత్వాది వర్ణమును గల్పించినట్లు సర్వము కల్పింపబడుచున్నది. 'వ్యోమ్ని నీలతాది' (స. వే. సి. సా. 478) 'దేహేంద్రియగుణాన్ కర్మాణ్యమలే సచ్చిదాత్మని । అధ్యస్యతేఽవివేకేన గగనే నీలతాదివత్॥' (ఆ బో. 21) అమలమైన సచ్చిదాత్మయందు, దేహేంద్రియ గుణ కర్మలను అవివేకముచే గగనమున నీలత్వాదికల్పనమువలె అధ్యాస గావింపబడినది. 'తథైవం సతి కర్తృత్వభోక్తృత్వలక్షణః సంసారో జ్ఞేయస్థో జ్ఞాతర్య విద్యయా అధ్యారోపిత ఇతి న తేన జ్ఞాతుః కించిత్ దుష్యతి । యథా బాహైరధ్యారోపితే నాకాశస్య తలమలత్వాదినా' (గీ. భాః 13. 6) బాహిరచే గల్పింపబడిన వర్తులత్వ మలినత్వములచే, నాకాశము మలినత్వాదికముల బొందని యటుల, జ్ఞాతయందు గలదని జెప్పబడుచున్న అవిద్యచే, కర్తృత్వభోక్తృత్వాదీక సంసార లక్షణములచే జ్ఞాత యిసుమంతయైనను మలినము కానేరదు. ఈ ఉదాహరణమున నధిష్ఠానము నిరవయవమై, వ్యాప్తమైయుండుట గాంచనగును. అనగా నధిష్ఠానము రజ్జ్వాదికమువలె అవయవియై యుండలై, సాద్యశ్యాది లక్షణోపేతముగ నుండనవసరములేదని, యీ ఉదాహరణము బోధించును. అట్టి ఆకాశమునట్లుకెను సంబంధింపని నగరాదులు

పుష్పాదులు, నీలత్వాదికము గల్పింపబడుచున్నవి. అయినను నది నిర్వికారము, నిర్మలము అనంతము. అటులే ఆత్మయు, నాత్మేతరపదార్థ లక్షణములచే నధ్యస్తమై యున్నను, నది విరతిశయము నిర్మలము ఏకము.

స్ఫటిక - జపాకుసుము

'జపాకుసుమసాన్నిధ్యాద్రక్తత్వం స్ఫటికే యథా । తథాహంకారసాన్నిధ్యాజ్జీవత్వం ప్రత్యగాత్మని॥' (మ. వా ద 81) స్ఫటికము, రక్త పుష్ప సన్నిధానముచే రక్త వర్ణ లక్షణమువలె గోచరించు చందము, అహంకార సన్నిధాన మహిమచే, ఆత్మకు జీవత్వమాపాదించియున్నది. 'స్ఫటికే రక్తతా మిథ్యా మృషా ఖే నీలతా యథా । తథా జగదిదం మిథ్యా ...' (అద్వై. అ 72) స్ఫటికమునకు రక్తత్వము, ఆకసమునకు నీలత్వము లేటువలె మిథ్యలో, అటులే యీ జగత్తు మిథ్యయే ఇచట స్ఫటికమునకు దోచు వర్ణము ఆభాస మాత్రమే అగుచు, అయథార్థముగ నుండుట గమనార్హము.

ప్రతిబింబ

అటులే 'ముకురస్థం ముఖం యద్వన్ముఖవత్ ప్రథతే మృషా । బుద్ధిస్థాభాసకస్తద్వత్ ఆత్మవత్ ప్రథతే మృషా ॥' (అద్వై. అ.64) దర్పణమునందు దోచు ముఖప్రతిబింబము, ముఖమువలె దోచియు, మృషాత్వము నొందియుండునటుల. బుద్ధిగత ఆభాస ఆత్మవలెనే వ్యవహరించును గాని అది మిథ్యయే. మరియు 'ఇదం చిదాత్మస్ఫురణానువృత్యా విస్ఫూర్తి మత్యంతముపైతి సన్నిధౌ । చిదాత్మనస్తుల్యతయా విభాతి సూర్యస్య దీప్త్యా స్ఫటికో యథా తథా॥' (మ. వా. ద 68) ఈ అంతఃకరణము

ప్పురణము యొక్క అనుసరణముచే, ఆత్మసాన్నిధ్యమున, మిగుల
ను బొందుచున్నది. అనగా కర్తృత్వాదికమును బొందుచున్నది.
ంతిచే స్ఫటికము ఎట్లో అట్లే నది బ్రహ్మతుల్యమువలె బ్రకాశిం
జీవో ధీస్థచిదాభాసో భవేత్ భోక్తా హి కర్మకృత్' [వా సు. 36]
న చదాభాసుడైన జీవుడే భోక్తయు కర్తయు నగును. 'ఛాయా
ప్రతిబింబగాత్రే యత్స్వప్న దేహే హృది కల్పితాంగే యథాత్మబుద్ధి
స్తి కాచిజ్జీవచ్ఛరీరే చ తథైవ మాస్తు ॥' [వి. చూ. 165] ఈ
శరీరమందును, నీట ప్రతిబింబించిన ప్రతిబింబిత శరీ
నందును స్వప్నగత దేహమునందును, ఊహాకల్పిత దేహ
ను ఎట్లు ఆత్మబుద్ధి కలుగదో, అట్లే జాగ్రదవస్థయందు, దృశ్య
స్థూలదేహమందుసయితము, ఆత్మబుద్ధి గలుగనీయకుము. అనగా
రీరములు అసత్యమైనటుల, స్థూలదేహముగూడ నటులే అయదార్ఢ
త్ఛర్యము. 'ఘటోదకే బింబితమర్కబింబమాలోక్యమూఢో రవి
ర్యతే । తథా చిదాభాసముపాధిసంస్థం భ్రాంత్యాహమిత్యేవ జడోఽభి
' [వి చూ. 220] ఘటోదకమందు ప్రతిఫలించిన సూర్యబింబ
మూఢుడు గాంచి, దాని సూర్యబింబముగనే భావించునట్లు, వివేక
ము బుద్ధ్యుపాధిస్థితుడైన చిదాభాసునే తానని భ్రాంతిచే ననుకొనును.
అసత్య ప్రతిబింబమునే బింబముగా, నవివేకముచే భ్రాంతినొంది
చున్నాడు. 'ఆదర్శస్తు యదాభాసో ముఖాకారస్స ఏవ సః । యథై
త్యయాదర్శో యదాభాసస్తదా హ్యహం॥' ఉ. సా. 2. 18. 109]
ప్రతిఫలించు అభాసము, ముఖమేగాని అన్యము కాదు అట్లే
మగు ఆత్మ. బ్రహ్మమే కాని అన్యము కాదు. కాని అధ్యస్తాం
ధ్య యని నిషేధింపగా, బ్రహ్మమే శేషించును. 'ఆదర్శానువిధాయి

ాయ అస్మతే ముఖం । బుద్ధిధర్మానుకారిత్వం జ్ఞాభాసస్య తథే
. సా. 2. 18, 70 ముఖప్రతిబింబముయొక్క- ఆదర్శాను
ఖమునందారోపింపబడినట్లు, చిదాభాసునియొక్క- బుద్ధి ధర్మాను
స్మయందారోపింపబడును. ఈ దృష్టాంతము బింబ, ప్రతిబింబ
ం విశదీకరించుచు, బింబ ప్రతిబింబములకు తత్వతః అభిన్న
నామరూపముల భిన్నత్వమును జూపెట్టుచు దార్ాంతికమున
ష్టి
క్యములకు వస్తుతః అభేదమును నామరూపతః విభేదమును
ంన్నది. ఇందు అద్వైతవాదమునగల ప్రతిబింబవాదము గోచ
ంగా బ్రహ్మముయొక్క- ప్రతిబింబము అంతఃకరణము నాబడు
నేర్పడుటయే జీవత్వమనియు, నా ప్రతిబింబము చిదాభాసమ
దు గానబడినది ఉపనిషద్వచనములైన 'అనుప్రవిశ్య', తదేవాను
అను సూక్తులకు, అఖండానంతలక్షణుడైన బ్రహ్మమెట్లు
బవేశించునను సంశయనివారణమున, ప్రతిబింబరూపమున ప్రవే
కొనబడుటచే నన్వయమగుచు, బ్రహ్మముయొక్క- నిర్వికారత్వ,
స్, నిర్లిప్తత్వాది లక్షణములకు దోషము వాటిల్లనీయదు యీ
ంవాదము మరియు ప్రతిబింబ మృషాత్వమును రూపించి, బింబ
మును ముందుంచును.

జలసూర్య

ఇటులే జలసూర్యన్యాయముగూడ పరిశీలించును. 'తోయాత్రమేషు
భానురేకోఽప్యనేకవత్ । ఏకోఽప్యాత్మా తథా భాతి సర్వక్షేత్రే
ష్వత్ ॥' (అద్వైత. అ. 52) ఒక్కడయ్యు సూర్యుడు సర్వజలాశయ

ములలో ననేకమైనట్లు గోచరించుచందము ఆత్మ ఏకమయియుండియు సర్వక్షేత్రముల ననేకముగా భాసించును. 'ప్రతిఫలతి భానురేకోఽనేక శరావోదకేషు యధా తద్వదసౌ వరమాత్మాహ్యేకోఽనేకేషుదేహేషు॥' (ప్ర సు. 124) ఒకడైన భానుడు, అనేక జలముల ననేకముగ ప్రతిబింబించురీతి, ఈ పరమాత్మ ఏకమై యుండియు ననేక దేహములలో, ననేకముగా దోచును. స్వా ప్ర. 8) 'జలభేదగతసూత్యప్రతిబింబవత్' (ఐ. భా. 5. 3) వివిధ జలముల గల సూర్య ప్రతిబింబములవలె, నను వాక్యములు ఏకత్వము అనేకత్వమగునటు దోచు విధానమును దెలుపుచున్నవి. బింబము ఆభిన్నముగ నుండినను వివిధ జలముల ప్రతిబి బించుటచే ననేక రూపముల దాల్చినట్లు, అనేకముగ నయినట్లు దోచునట్లా నరించుట యిందు గాననగును, కాని బింబము అఖండము, అనంతముగనే యొప్పారుచున్నది, ప్రతిబింబము బింబలక్షణముల గైకొనియున్నను, బింబమునకు అశాంశిభావసంబంధమున నుండనేరదుగదా ! అనగా నది బింబ ఖండము కాదుగదా ! ఆ ప్రతిబింబమెన్నివిధములుగ విభిన్నత్వము నొంది ననేకముగనైనను, బింబము నిశ్చలము, నిర్వికారము. కాని బింబ ప్రకాశమును ఆది గొని, ప్రతిబింబిత పదార్థమున బింబతుల్యముగ ప్రభా శించుట విదితము. అందుచే బింబమే ప్రతిబింబరూపముగ నా ప్రతిబింబింప జేయు పదార్థమున ప్రవేశించినట్లు వచింపనగును. అందుచే 'సూర్య ప్రతి బింబవదంతః ప్రవిశ్య' (ఛాం. భా.8.'.3 సూర్యప్రతిబింబము వలె నంత రమున ప్రవేశించి, జీవో హి నామదేవతాయా ఆభాసమాత్రం ! బుద్ధ్యాది భూతమాత్రాసంసర్గజనితః ఆదర్శే ఇవ ప్రవిష్టః పురుష ప్రతిబింబో జలా దిష్వివ చ సూర్యాదీనాం' (ఛాం. భా. 6. 3 2) జీవుడు ఆభాసమాత్రుడు. బుద్ధ్యాదిభూతసంబంధమున వానిలో అద్దమున పురుషప్రతిబింబము జలా

కర్తృత్వం వస్తుతో న హి॥' స్వా. ప్ర, 64) స్వభావ శీతలమైన జలము, అగ్ని సంయోగమున నుష్ణత్వమును బొందినట్లు ఆకర్తయగు నాత్మయు బుద్ధ్యాదిక సంబంధమున కర్తవలె దోచును. ఇట ఆసంగమైన ఆత్మకు, కర్తృత్వాదిక సంబంధము అధ్యసింపబడుచున్నది

వీనినన్నింటిని చేర్చి శంకరుడు, అపరోక్షానుభూతిలో నిట్లు వచించుచున్నాడు. 'యద్వన్మది ఘటభ్రాంతిః శుక్తౌవా రజతస్థితం' (59) మృత్తికయందు ఘటభ్రాంతియు శుక్తియందు రజతభ్రాంతియువలె, 'యథా మృది ఘటో నామ కనకే కుండలాభిధా । శుక్తౌ హి రజత ఖ్యాతిః' (60) మట్టియందు కుండయను నామము, స్వర్ణమునందు కుండలనామము, శుక్తియందు రజతనామమువలె, 'యద్వైవ వ్యోమ్ని నీలత్వం యథా నీరం మరుస్థలే । పురుషత్వం యథా స్థాణౌ—॥' (61) ఆకాశమునందు నీలత్వము, ఎండమావులందుదకము స్థాణువునందు మనుష్యత్వమువలె, 'యద్వైవ శూన్యే వేతాళో గంధర్వాణాం పురం యథా యద్వాఽఽకాశే ద్విచంద్రత్వం—' (62) ఎట్లు శూన్యమునందు వేతాళ స్వరూపము, గంధర్వ నగరము గలవో, ఆకాశమునందు చంద్రద్వయమువలె 'యథా తరంగకల్లోలైర్జలమేవ స్ఫురత్యలం । పాత్రరూపేణ తామ్రం హి —' (63) ఉదకము కెరటములుగ, తామ్రము పాత్రస్వరూపముగ దోచుటవలె బ్రహ్మమునందు జీవత్వాదులు గల్పితములు, అటులే 'గృహాత్వేనేవకాష్ఠాని భద్ధత్వేనేవ లోహతా।' (74) భ్రాంతులు గృహములుగను, ఇనుము కత్తిగను, 'యథా వృక్షవిపద్యాసో జలాద్భవతి కస్యచిత్ ।' (75) నీటిచే వృక్షము తలక్రిందులై నట్లు గోచరించు విధాన, 'పోతేన గచ్ఛతః పురుషః

సర్వం భాతీవ చంచలం' (76) ఓడలో బోవువానికి సర్వము చంచలముగా దోచునట్లు 'పీతత్వం హి యథా శుభ్రే దోషాద్భవతి కస్యచిత్' (77) నేత్రరోగముచే చెల్లనివస్తువు పచ్చగ గన్పించునట్లు, చక్షుర్భ్యాం భ్రమ శీలాభ్యాం సర్వం భాతి భ్రమాత్మకం' [78] భ్రమించు నేత్రముచేత సర్వము తిరుగుచున్నట్లు గోచరించునట్లు, 'అలాతం భ్రమణేనైవ వర్తులం భాతి సూర్యవత్' [79] కొరివిని ద్రిప్పుటచే సూర్యునివంటి వర్తులము దోచునట్లు 'మహత్వే సర్వ వస్తూనా మణుత్వం హ్యతి దూరతః' [80] సర్వవస్తువులయొక్క మహత్వము అతిదూరముచే అణువుగా గనబడు నట్లు 'సూక్ష్మత్వే సర్వ వస్తూనాం స్థూలత్వం చోపనేత్రతః ।' [81] సకల వస్తువుల యొక్క సూక్ష్మత్వము, ఉపనేత్రముచే స్థూలముగా గానబడునట్లు 'కాచభూమౌ జలత్వం వా జలభూమౌ హి కాచతా [82] స్ఫటిక భూమియందు జలత్వము, జలభూమియందు స్ఫటి కత్వము దోచు రీతి, 'యద్వదగ్నే మణిత్వం హి మణౌ వా వహ్నితా వుమాన్ ।' [83] అగ్నియందు రత్నత్వము, రత్నత్వమునందు అగ్నిత్వ ము పురుషునకు దోచురీతి, 'అభ్రేషు సత్సుధావత్సు సోమో ధావతి భాతి వై [84] మేఘములు పర్వెత్తుచుండ చంద్రుడు పరువెత్తుచున్నట్లు గనబడు చందము, 'యథైవ దిగ్విపర్యాసో మోహాద్భవతి కస్యచిత్' [85] మోహ ముచే దిక్కులు తెలియని భ్రమకలిగినట్లు, 'యథా శశీ జలే భాతి చంచల త్వేన కస్యచిత్॥' [86] జలమునందు చంద్రుడు చంచలముగా దోచునట్లు 'తద్వదాత్మని దేహత్వం పశ్యత్యజ్ఞానయోగతః'॥ [86] అజ్ఞానవశముచే నాత్మయందు దేహత్వనుము చూచుచున్నాడు.

— —

జీవుడు—ఏకము

పూర్వోక్త దృష్టాంత, దార్ష్టాంతికముల, సూక్ష్మ పరిశీలనము గావించినచో, 'నేన వపుషాచ్ఛన్నః ప్రత్యగాత్మాస్వయంప్రభః । ఆసంసార్యపి సంసారివదేవాభాత్స్వవిక్రియః ॥' (మ వా. ద. 54) ఈ శరీరాములచే నావరింపబడినవాడై, స్వయం ప్రకాశరూపుడైన ప్రత్యగాత్మ. వికారములు లేనివాడై యుండియు, సంసారివలె ప్రకాశించుచున్నాడని వాక్యానబడి యున్నను, ఒకే సూర్యుడు అనేక జలముల ప్రతిబింబించి, తానేకుడై నిర్వికారముగ నుండునట్లు సువర్ణ, మృదాదికము కుండల ఘటాదిక ననేకరూపముల దాల్చినట్లు దోచి సు. నిర్వికారముగ నేకమైయుండుటీతి సర్వదేహాద్యుపాధ్యంతర్వర్తివలె దోచునాత్మయు 'ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః' మ. వా. ద. 78) ఆకాసమువలె సర్వగతమై, నిత్యమై, ఏకమై యుండుచు, 'రూపస్మృత్యంధకారార్థాః ప్రత్యయా యస్యగోచరాః । స ఏవాత్మా నమో ద్రష్టా సర్వభూతేషు సర్వగః ॥' (ఉ సా. 2. 15. 34) రూపము, స్మృతి, అంధకారముల గ్రహించు వృత్తికి సాక్షియగు ఆత్మ, సముడై, సర్వద్రష్ట సకలభూతవాసి, సర్వవ్యాపకుడైయుండును. 'అప్రకాశో యథాఽదిత్యో నాస్తి జ్యోతిః స్వభావతః । నిత్యబోధస్వరూపత్వాన్న జ్ఞానం తద్వదాత్మని ॥' (ఉ. సా. 2. 6. 37) జ్యోతి స్వరూపుడగుటచే సూర్యునకు అంధకారములేనియట్లు, నిత్యబోధ స్వరూపుడైన ఆత్మకు అజ్ఞానము సర్వదాలేదు. (ఉ. సా. 2. 10. 9). అందుచే 'గుడఖండశర్కరాద్యా భిన్నాః స్యుర్వికృతయో యథైకేక్షోః। కేయూరకంకణాద్యా యథైక హేమ్నోభిదాస్తు పృథక్'(129)ఏవం పృథక్స్వభావంపృథగాకారం వృథ

గ్వ్యాప్తి జగదుచ్చావచముచ్చైరేకేనైవాత్మనా చలతిః॥'(ప్ర.సు.130)బెల్లము, చక్కెర, మొదలైనవి విభిన్నములై యున్నను, చెరుకు ఏకమైయుండు చందము, కేయూర కంకణాదికము నానాత్వము గలిగియున్నను, సువర్ణమేకమై యుండునటుల, నానాభావముల, నానారూపముల, నానావ్యక్తుల గలిగిన జగత్తు ఏకమైన ఆత్మగనే యుండును.

'సర్వవ్యాపి తదాత్మతత్వం సర్వసంసార ధర్మవర్జితం స్వేవ విరుపాధికేన స్వరూపేణావిక్రియమేవ సత్ ఉపాధికృతాః సర్వాః సంసార విక్రియా అనుభవతీ వావివేకినాం మూఢానామనేకమివ....' (ఈ. భా. 4) సర్వవ్యాపియైన ఆత్మతత్వము, సంసారధర్మములెవ్వియు లేకయే, విరుపాధిక స్థితిలో నిర్వికారమై యుండియు, దానిపై నారోపిత సంసార వికారము పొందినట్లగపడుచు, ఏకమైయుండియు, అజ్ఞుల దృష్టికి ననేకముగను చేహాబద్ధముగను దోచును. 'స ఏవ సర్వశరీరేష్వేక ఐవాత్మానన్య ఇతి' (ఐ. భా. 3. 1) సర్వ శరీరముల గల ఆత్మ ఏకము. జగదుత్పత్త్యాదిక ప్రతిపాదనము, ఆత్మైకత్వ దర్శనముకొరకే వచంపబడియున్నది. (బృ. భా. 1. 4. 7). 'తస్మాదుత్పత్త్యాది శ్రుతయః ఆత్మైకత్వబుద్ధ్యవ తారాయైవ నాన్యార్థాః కల్పయితుం యుక్తాః।' (మాం. భా. 3 15) అందుచే సృష్టి ప్రతిపాదన శ్రుతివాక్యములు, ఆత్మైకత్వబుద్ధి నిశ్చయార్థముగనే వచింపబడినవి గాని, యితరముగాదని సయుక్తికముగ తీర్మానించితిమి అను వాక్యము పూర్వార్ధమును దెలుపుచున్నది. అటులే (మాం. భా. 3.14) అందుచే సంవృతికల్పనము పరమార్థమున లేదు. (మాం. భా, 4. 74) కాన 'అజమవ్యయమాత్మతత్త్వం మాయయైవ భిద్యతే న పరమార్థతః। తస్మాన్న పరమార్థసత్ ద్వైతం' (మాం. భా. 3. 19) అజము, అవ్యయము

అయిన ఆత్మతత్త్వము, వరమార్థమున నానాత్వము కానేరదు. అందుచే ద్వైతము పారమార్థికము కానేరదు. 'న సర్వ పృష్టిప్రకారో జీవవరమా త్మైక్యత్వబుద్ధ్యవతారాయ ఉపాయోఽస్మాకం' (మాం. భా. శి. 15) జీవ బ్రహ్మైక్యత్వ నిర్ధారణమునకే సర్వసృష్టి ప్రకారముపదేశింపబడియున్నది. అట్లు విచారింపుఁ 'ఏక ఏవ తథా సర్వభూతాంతరాత్మా రూపం రూపం సర్వేషాం భూతానామభ్యంతర ఆత్మా' (కఠ. భా. ఓ. 9) ఏకమైన ఆత్మయే, సర్వభూతాంతరాత్మయై రూపరూపమున గలదు. సర్వవ్యాప్యేక ఏవాత్మా జగతో నాత్మభేద' (కఠ. భా. ఓ. 2) సర్వవ్యాప్తమై, ఆత్మ ఏకమై యున్నది. ఆత్మభేదము లేదు

'పారమార్థికం చానంత్యం' (బ్ర. సూ. భా 2. శి. 29) ఆత్మ వ్యావహారికముగ నణుపరిమాణమున నున్నను. పారమార్థికముగా అనం తము 'యద్యప్యేక ఏవాత్మా సర్వభూతేషు స్థావర జంగమేషు గూఢః' (బ్ర. సూ. భా. 1. 1. 14) ఏకమయిన ఆత్మయే, స్థావరజంగమాత్మక సర్వభూతములలో గూఢముగ నున్నాడు. అందుచే 'అవిద్యాప్రత్యుపస్థాపిత నామరూపరచిత దేహాద్యుపాధివిమిత్తో భేదో న పారమార్థిక ఇత్యేషోఽర్థః సర్వైర్వేదాంతవాదిభిరభ్యుపగంతవ్యః' (బ్ర. సూ. భా. 1. 4 22) అవిద్యా కల్పిత, నామరూపాది దేహాద్యుపాధులవలన భేదముగాని, పార మార్థికముగ లేదను అర్థమును సర్వవేదాంతవాదులు నమ్మతింప వలెను.

పై వాక్య సముచ్చయము, ఆత్మైకత్వమును బ్రతిపాదించుచు, నది సర్వవ్యాప్తముగను, నిర్వికారముగను, నిత్యముగను వచించుచు

నిచై మాయాకల్పిత దేహాద్యుపాధుల మిథ్యలుగ ద్రోసిపుచ్చి
నున్నవి. అట్టిచో, నీ ఆత్మయొక్క యథార్థ స్వరూపమెయ్యది ?

జీవ బ్రహ్మైక్యత్వం

పూర్వోక్త విధమున, జీవునికధిష్ఠానమైన ఆత్మ ఏకమై, వ్యాప్తమై యుండి, జీవత్వరూప దేహాద్యుపాధులు భ్రాంతిసిద్ధములగుట స్పష్టమయి కాన జీవుడు ఈశ్వరుడగునా, బ్రహ్మమే యగునా యను సంశయమేర్పడును. 'జీవేశ్వరాదిభావేన భేదం పశ్యతి మూఢ ధీః' (అద్వై. ఆ. 78) భేదబుద్ధులకే జీవేశ్వరాది విభేద భావనము. అందుచే 'ఏవం దేహాద్వయాదన్య ఆత్మా పురుష ఈశ్వరః । సర్వాత్మా సర్వరూపశ్చ సర్వాతీతోఽహమవ్యయః ।' (అ. ఆ. 40) శరీర ద్వయమునకు అన్యమైన ఆత్మ ఈశ్వరుడును, సర్వాత్మయును సర్వరూపుడును, సర్వాతీతుడును, ననెడి ప్రత్యయమునకు ఆలంబనమైన జ్ఞాన స్వరూపమై యుండునదియును, అవ్యయమనియు తెలియవలెను. అనగ వ్యష్టిరూపమున గోచరించు జీవుడు సమిష్టి రూపుడైన ఈశ్వరభిన్నుడు గాక, యథార్థమున నొక్కటియే యని దృఢము. అట్లయిన నీశ్వరుడు జీవునకధిష్ఠానమని వచింప వీలులేదు. 'న దీపస్యాన్య దీపేచ్ఛా యథా స్వాత్మప్రకాశనే' అ. బో. 29) ఒక దీపము ప్రకాశింప, నన్యదీపాపేక్ష లేనియటుల, ఆత్మ స్వప్రకాశమైనదిగదా అందుచే ఆత్మకు ఈశ్వరాపేక్ష యుండనేరదు. కాన దేహాదిభ్రాంతి రహిత జీవుడు ఈశ్వరుడే యగును గాని అన్యము గాదు అని స్పష్టము. కాన జీవుడు. 'తత

ఆత్మా సదానందో నాస్య దుఃఖం కదాచన' [వి. చూ. 109] అనగా ఆత్మ సచ్చిదా ఆనంద స్వరూపుడు దుఃఖము కొంచమేనియు నభావము.

అట్లయినను, జీవత్వముతో సమానమున నీశ్వరత్వముగూడ, పూర్వోక్త రీతి మాయోపాధికమై, సమిష్టి స్వరూపమే గాని, సర్వోపాధి రహిత స్థితి కాకుండుటచే, జీవత్వమును బాసిన జీవుడు, ఆత్మయై, ఈశ్వరత్వమునకుగూడ నతీతుడై యొప్పారుచున్నాడు. కావున 'అవచ్ఛేదకల్పితః స్యాదవ చ్ఛేద్యంతు వాస్తవం । తస్మిన్ జీవత్వమారోపాద్ బ్రహ్మత్వం తు స్వభావతః ॥' [వా. సు. 33] చిదాత్మయొక్క అవచ్ఛేదమగు జీవత్వము, కల్పితమే యగుచున్నది. అవచ్ఛేద్యమైన శుద్ధ చైతన్యమే వాస్తవము, ఆ వాస్తవవస్తు వుయందే జీవత్వమారోపితము. కాని స్వాభావికముగ జీవుడు బ్రహ్మమే. 'సచ్చిదానందరూపత్వాత్ బ్రహ్మైవాత్మా న సంశయః । ప్రమాణకోటి సంధానాత్ ఇతి — —' [వే. డిం. 59] సచ్చిదానందరూపత్వముచే నాత్మ బ్రహ్మమనుటకు సంశయములేదు. ప్రమాణ కోటి సంధానముగూడ నిట్లే నిరూపించుచున్నది అని వేదాంత డిండిమము. 'న జీవ బ్రహ్మణోర్భేదః నామ్నో రూపేణ విద్యతే । నామ్నో రూపస్య మిథ్యత్వాత్ ఇతి....' [వే. డిం. 64] నామరూప దృష్టి జూచినను జీవ బ్రహ్మములకు అభేదమే. నామరూపములు మిథ్యగదా । కావున 'బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నాపరః । జీవన్ముక్తస్తు తద్విద్వాన్ ఇతి ॥—' [వే, డిం, 66] బ్రహ్మము సత్యము. జగత్తుమిథ్య. జీవుడు బ్రహ్మమే అన్యముకాదు. దీని గ్రహించినవాడే జీవన్ముక్తుడు. ఈ పరమార్థమును బోధించునదే సచ్ఛాస్త్రము [బ్ర. జ్ఞా. మా. 12] 'శివ ఏవ సదా జీవో జీవ ఏవ సదాశివః । దేతైక్య మనయోర్యస్తు న ఆత్మజ్ఞో న

చేతరః ॥' (అధ్యా. అ. 75) శివ జీవులొక్కటియే. వీని ఐక్యమును గ్రహించినవాడే ఆత్మజ్ఞుడు. 'అయమాత్మా హి బ్రహ్మైవ సర్వాత్మకతయా స్థితః' (అ. ఆ. 55) సర్వాత్మగ నుండుటచే యీ ఆత్మ బ్రహ్మమే యగును.

'అస్తి కశ్చిత్ స్వయం నిత్యమహం ప్రత్యయలంబనః । అవస్థా త్రయసాక్షీ సన్ పంచకోశవిలక్షణః॥' (వి. చూ. 127) అహం ప్రత్యయ ముచే దెలియబడుచు, నిత్యమై, అవస్థాత్రయ సాక్షియై, పంచకోశవిలక్ష ణుడై, సర్వప్రకాశకుడగు పరమాత్మ యొకడు గలడు. అనగా పంచకోశ స్థుడై, అవస్థాత్రయముల ననుభవించుచున్నట్లు దోచుచున్న జీవుడే, అహం ప్రత్యయవాచ్యుడై, సర్వాతీత బ్రహ్మమే యగుచున్నాడని తాత్పర్యము. ఈ అర్ధ నిర్ణయమునకు తత్త్వమస్యాది మహావాక్య చతుష్టయమును సవి మర్శగా శ్రవణ, మనన విధ్యాసనముల ద్వారమున గ్రహించి, తత్ త్వం పదైకత్వమును నిశ్చయించుకొననగును. అట్లుగాక 'స్వల్పమప్యంతరం కృత్వా జీవాత్మ పరమాత్మనోః । యః పంతిష్ఠతి మూఢాత్మాభయం తస్యా బిభాషితం॥' (అ. అ. 52) ఏ అవివేకి, జీవాత్మ పరమాత్మలకు కొంచ మేని విభేదమును గల్పించుచున్నాడో వానికి భయము తెలుపబడియున్నది, అందుచేత 'శ్రుతేఃస్మృతేశ్చాపితత్త్వం పర్యాలోచ్య స్వయుక్తిభిః । బ్రహ్మ త్మనోరైక్యవ భేదమీషత్ప్రశ్యంతి సూరయః॥' (మ. వా. ద. 168) శ్రుతి, స్మృతియుక్తులచే తత్, త్వం, పదముల విమర్శించి, ఆత్మ, జీవ బ్రహ్మ ముల బేధము యీషత్మాత్రముగనైన విద్వాంసులు గాంచరు.

అట్లు, పరమార్థమైన జీవ బ్రహ్మైక్య రహస్యమును గ్రహించిన వేత్తలు, తద్గత ఆనందము నాస్వాదించుచు, యథాఽమృతం విషాద్భిన్నం

విషదోషైర్న లిప్యతే । న స్పృశామిజడద్ ధ్నో జడదోషాన్ ప్రకాశయన్ ॥' (స్వా. ప్ర. 49) విషముకంటెపేరగు అమృతము విషదోషములవలన సంబంధమును విధమున, జడములు ప్రకాశింపజేయుచు జడదోషములస్పృశింపను. 'సవికల్పక చిద్యోహం బ్రహ్మైక్యం నిర్వికల్పకం' (ల. వా వృ. 14) సంకల్ప చైతన్యమైన నేనే, నిర్వికల్పక బ్రహ్మమునైయున్నాను. 'నాహం దేహా న మే దేహాః కేవలోహం సనాతనః । ఏకమేవాద్వితీయంవై బ్రహ్మణో నేహ కించన॥' (బ్ర. అ. 28) నేను శరీరమును గాను. నాకు శరీరములేదు. నేను కేవలుడను. సనాతనుడను. ఈ జగత్తున ఒకే అద్వితీయ బ్రహ్మముకాక అన్యములేదు. కాన నేను బ్రహ్మమును. 'బ్రహ్మైవ పంచభూతాని బ్రహ్మైవ భువనత్రయం । బ్రహ్మైవాహం బ్రహ్మ చ త్వం బ్రహ్మణోఽన్య న కించన॥' (మ. వా. ద. 120) పంచభూతములు, త్రిలోకములు, నేను, నీవు, సర్వము బ్రహ్మమే. బ్రహ్మేతరము కొంచమేనియు లేదు. 'అత్ర ప్రమాణం వేదాంత గురవోఽనుభవస్తథా । బ్రహ్మైవాహం న సంసారీ న చాహం బ్రహ్మణః పృథక్॥' (బ్ర. అ. 27) ఈ విషయమున సర్వవేదాంతములును, గురువాక్యము, అనుభవమని ప్రమాణములు. నేను బ్రహ్మ స్వరూపుడను. నేను బ్రహ్మేతరముకాదు.

అట్లగుటచే 'ఆత్మా హి బ్రహ్మ' (తై. భా. 1. 1) 'స్వయంచాత్మా పరంబ్రహ్మేత్యుక్తం' (తై. భా. 1, 1) 'తదేవ చేత్పరంబ్రహ్మ జీవస్తస్మాజ్జీవస్యాపి నిత్య చైతన్యస్వరూపత్వం' (బ్ర. సూ. భా. 2. 3, 18) ఆ బ్రహ్మమే జీవుడని నిశ్చయము. కాన జీవుడు నిత్య చైతన్య స్వరూ

ప్రభు. జీవ బ్రహ్మైక్యత్వ నిర్ణయముచే, 'నైవాత్మోత్పద్యతే ప్రవిలీయతే (బ్ర. సూ, భా, 2. 3 17) ఆత్మ జనింపదు. మరణింపదు. కాన నిత్యము. అయిలే గీతాభాష్యమునగూడ 'సిద్ధం క్షేత్రజ్ఞస్య నిత్యమేవేశ్వరత్వం'(13.2) క్షేత్రజ్ఞుడైన ఆత్మకు నీశ్వరత్వము నిత్యమే అని వచించుచు, 'క్షేత్రోపాధి సంసర్గకృతం విశేషజాతం మిథ్యైవ' (గీ. భా. 13. 18) క్షేత్రరూప ఉపాధివిశేషము మిథ్య యగుటచే, క్షేత్రజ్ఞుడైన ఆత్మ బ్రహ్మమే యగు చున్నది

ఈ విధమున నెట్లు విచారించినను, ఆత్మ బ్రహ్మముల కెట్టి విభిన్నత్వమును గానరాక, వ్యవహారకాలమున దోచు వ్యత్యాసము మిథ్యాకల్పిత మనియు, నా మిథ్యానిరాసమున ఆత్మ, బ్రహ్మమే తానని గుర్తించి, అవ్యజ్ఞానందమున నుండుననియు, శాస్త్ర, యుక్తి, అనుభవ ప్రమాణములచే శంకరుడు నిరూపించి, తీర్మానించియున్నాడు.

ప్రపంచవాదం

ఇంతవరకు బ్రహ్మ, ఈశ్వర, మాయా, జీవుల, స్వరూపస్థితుల గూర్చి సాకల్యముగ గాంచియున్నాడము. వాని వాని పరస్పర తారతమ్యము లేవిధము భ్రాంతిపిద్దమే గాని యథార్థము కాదనియు, మాయాబలమున, ఏక బ్రహ్మమున నానాత్వ చక్రనము ప్రాప్తమనియు, గ్రహించియున్నారము. మాయాకల్పిత జీవత్వలోపమున, గేవల అద్వయ బ్రహ్మమే విరాజిల్లుటచే

నిక జీవునకు భోగ్యము నాబడుచున్న యీ సృష్టిరూప ప్రపంచ విషయము వేరుగ బ్రస్తావింప నవసరము లేదు. భోక్త అభావమైనచో నిక భోగ్య మెచట ? భోక్తృత్వముపై భోగ్యత్వమాధారముగాదా ! కాన జీవత్వ నిరా స్కారము ఎన్నివాదములు ప్రకటింపబడియున్నవో. అవి యన్నియు సీ సృష్టి తిరస్కార సమయమునగూడ నుపయుక్తము. అచట నెన్ని ఉపమానము లుదాహరింపబడియున్నవో అవియు యథా తథముగ నిందును ప్రయోగా ర్హములు. అయినను క్లుప్తముగ సృష్టిస్వరూప గ్రహణము గావింప, యత్నించెదముగాక ?

మిథ్యాత్వము

'యత్ర యత్ర మనస్ఫూర్తిస్తత్ర తత్ర జగత్త్రయం । యత్ర యత్ర మనో నాస్తి తత్రంత్ర న కించనః ॥' (మ.వా. ద.[illegible]) ఎచటెచట మనస్ఫూర్తి యుండునో, అచటచట జగత్త్రయము గోచరము. ఎచటెచట మనస్సులేదో, అచటచట నేమియులేదు, 'యత్ర చిత్తం తత్ర విశ్వం స్వయమేవ ప్రతీయతే । యత్ర చిత్తం నాస్తి తత్ర నాస్తి కించిజ్జగత్కథా ॥' (మ. వా. ద. 140) ఎచట చిత్తముండునో అట విశ్వము స్వయముగా ప్రతీతమగును. చిత్తమెట లేదో అట జగద్విషయమే అభావము అను వాక్యములరీతి, జగత్స్ఫూర్తి కేవలము మనస్సుపై ఆధారపడి యున్నది. పూర్వగ్రంథమున నీ మనోరూపము, కేవలము మాయా జన్య

ముగా వివరింపబడియున్నది. కాన మనోదృశ్యమైన యీ విశ్వముగూడ, 'మాయామాత్రమిదం ద్వైతమద్వైతం పరమార్థతః' (వి. చూ. 406) ద్వైతముగాన, మాయామాత్రమై యొప్పార, అద్వైతము మాత్రము పరమార్థమని శంకర తాత్పర్యము. అద్వైతము శంకరమై, అభయమై విరాజిల్లి ద్వైతము నా విభేదదృష్టి, 'భేదదృష్టేస్తు సంసారం దురంతం భయలక్షణం' (మ, వా. ద. 161) దురంతమై, భయలక్షణమైన సంసారమునకు కారణమగుచున్నది. అందుచే, సృష్టియంతయు దత్త్వతః నభావమై, స్వరూపతః గోచరమై దోచుచున్నదని గ్రాహ్యము.

జీవస్వరూపనిర్ణయ సమయమున, పూర్వముదాహరింపబడియున్న భ్రాంతి చిత్రములే, సృష్టి స్వరూప నిర్ణయమున గూడ విరివిగా నుపయోగింపబడియున్నవి. 'భ్రమేణైవజగజ్జాతం రజ్జ్వాం సర్పభ్రమో యథా' (స. ఆ. 28) రజ్జువులో సర్పభ్రమవలె, భ్రమవలననే జగత్తు జనితము. 'సర్పాదౌ రజ్జుసత్తైవ బ్రహ్మ సత్తైవ కేవలం। ప్రపంచాధారరూపేణ వర్తతే న జగన్న హి॥' (స్వా. ప్ర. 6) సర్పాదులకు రజ్జువే సత్తుగానున్నట్లు కేవల బ్రహ్మమే ప్రపంచమునకాధారమై సత్తై యున్నది. జగత్తు లేదు. 'కాలత్రయే యథా సర్పో రజ్జౌ నాస్తి....। జగన్నాస్తి....' (స్వా. ప్ర. 52) రజ్జువులో సర్పము కాలత్రయమున అభావమైనట్లు, జగత్తు శూన్యము. 'రజ్జ్వజ్ఞానాత్ క్షణేనైవ యద్వద్రజ్జుర్హి సర్పిణీ। భాతి తద్వచ్చితిః సాక్షిత్వశ్యాకారేణ కేవలా॥' (అ. ఆ. 44) రజ్జువు యొక్క అజ్ఞానముచేత, క్షణములో రజ్జువు సర్పముగా గోచరింపనట్లు కేవలము చిత్తు విశ్వరూపముగా గనబడుచున్నది. 'యథా రజ్జుం పరిత్యజ్య సర్పం గృహ్ణాతి వై భ్రమాత్। తద్వత్సత్యమవిజ్ఞాయ జగద్పశ్యతి మూఢధీః॥

(అ. ఆ. 95) రజ్జువును బరిత్యజించి, భ్రమచే సర్పమును గాంచునట్లు, మూఢబుద్ధిగలవాడు, సత్యము నెరుంగనేరక జగత్తును జూచుచున్నాడు. 'అధ్యస్తో రజ్జుసర్పోయం సత్యవత్ రజ్జుసత్తయా । తథా జగదిదం భాతి సత్యవత్ స్వాత్మసత్తయా ॥' (అద్వై. అ. 69) అధ్యస్తమైన సర్పము రజ్జు సత్తచే సత్యముగా గోచరించును, అటులే యీ జగత్తు ఆత్మ సత్తచే సత్యమువలె భాసించుచున్నది. 'గ్రహీతుర్గ్రహదోషేణ బ్రహ్మైవ జగదాత్మనా । ఆభాతం సర్పవద్రజ్జుర్యథా తద్వదవిక్రియం ॥' (మ. వా. ద. 162) త్రాడు పాము వలె ఎట్లు తోచునో, అటులే నిర్వికార బ్రహ్మమే, చూచువాని దృష్టిదోషముచే జగద్రూపముగా దోచుచున్నది. మరియు 'మరు దేహంబురూపేణ.... యద్వైవాభాత్యవిక్రియః । రజ్జురేవాహి రూపేణ.... తద్వైవ జగదా కృత్యా బ్రహ్మైవాభాత్యవిక్రియః॥' (మ. వా. ద.92) ఎట్లు నిర్వికారమైన మరుభూమియే జలరూపముతో బ్రకాశించునో, ఎట్లు ఏమార్పు లేని రజ్జువు సర్పరూపముతో భాసించునో, అట్లే అవిక్రియుడైన బ్రహ్మము జగత్తాకృతి బ్రకాశించుచున్నాడు, ఇటులే సర్పరజ్జు దృష్టాంతము, జగద్భ్రాంతి నిర్ణయ సందర్భమున భాష్యములలో గూడ విరివిగా, శంకరునిచే నుపయోగింపబడియున్నది.

ఆదే విధముగా 'తావత్ సత్యం జగద్భాతి శుక్తికా రజతం యథా' (ఆ బో.7) మిథ్యపుచిప్పను పెండి యని తలచునట్లు జగత్తు సత్యముగనే తోచును. 'శుక్త్యాద్యవ్యం మృషా యద్వత్ తథా విశ్వం పరమాత్మని' (త. ఉ. 51) శుక్తి యందు దోచు రజతము భ్రాంతి యగునట్లు, పరమాత్ముని యందు దోచు విశ్వము గూడ భ్రాంతి యనురీతి, శుక్త రజత భ్రాంతి దృష్టాంతముగూడ, బహుళోపయోక్తముగనే గానుపించును.

'మరుభూమౌ జలం' (స్వా వ్ర. 8) మరుభూమియందు జలము, యథా నీరం మరుస్థలే' (అ. అ. 61) మరుస్థలమున నీరమువలె, 'మరు దేశానాం మరీచినలిలం యథా' (మ. వా.ద.88) మరుదేశమున మృగతృష్ణ లమువలె అను చందము మృగతృష్ణికా జల దృష్టాంతము, 'యథైవ ఖేమ్ని నీలత్వం' (అ. అ. 61) ఆకాశమునందు నీలత్వము, యథైవ శూన్యే వేతాళా గంధర్వాణాం పురం యథా' (అ. అ. 62) శూన్య ప్రదే మున వైతాళికులు, గంధర్వనగర భ్రాంతులు, 'యథా కాశే ద్వి చం దత్వం' (అ. అ 62, అద్వై. అ. 6) ఆకాశమున ద్విచంద్రదర్శనము, మొదలగు బాహ్య భ్రాంతి దృష్టాంతములు భాష్యముల, ప్రకరణముల, రివిగా నుపయోగింపబడియున్నవి.

'అసత్కల్పం మృషాప్రాయం స్వప్నతుల్యం భ్రమోదితం । జగ త్సర్వమితి జ్ఞేయం పండితైస్తత్త్వదర్శిభిః।।' (మ. వా. ద. 12) తత్త్వ దర్శకులైన పండితులచే, సర్వజగత్తు అసత్కల్పముగను, మృషాప్రాయ ముగను, స్వప్నతుల్యముగను, భ్రమరూపముగను జ్ఞేయమగుచున్నది. ఆసదూహిపో యథా స్వప్న ఉత్తరక్షణ బాధతః' (అ. అ. 66 ఉత్తర క్ష ణమువ లేనిస్వప్నమువలె ఈ లోకము ఆసదూహిపము, 'స్వప్నవత్సర్వదా మృషా' (మ. వా. ద, 84) స్వప్నమువలె నిది సర్వదా భ్రాంతి అను వాక్యముల, జగత్తు స్వప్నతుల్యమనియు, ననగ, 'స్వాప్నద్వైతవదేవ జాగ్రితమపి ద్వైతం మనో మాత్రకం మిథ్యేత్యేవ' (పైం. అ. 9) స్వప్న గత ద్వైతమువలె, జాగ్రిదవస్థగల ద్వైతముగూడ మనోకల్పితమై మిథ్యగనున్నది, 'స్వప్నార్థవజ్జాగ్రితి నైవ సత్యం' (న. వే. సి.సా.763) స్వప్నమునగల దృశ్యములవలె జాగ్రిత్తుగూడ ననత్యము అను వాక్య

ముల, జాగ్రదనుభూతులు స్వప్నానుభూతుల చందము భ్రాంతి సిద్ధములు గనే నిర్ణయింపబడియుండుటయు గోచరము.

మరియు 'నామరూపాత్మకం విశ్వం ఇందర్జాలం విదుర్బుధాః' (వే. డిం. 69) నామరూపాత్మకమైన విశ్వము, ఇందర్జాలముగా బుధులు గర్హించెదరు అని తెలుపుచు, ఇందర్జాలకునిచే గల్పింపబడిన మాయా హస్త్యాదులనేకములైయున్నను, మాయావి ఒక్కడైయుండి, యితరము భ్రాంతికల్పితములైనట్లు (ఉ. సా. 2. 17. 49) 'అద్వితీయస్యాపి పర మాత్మనో మాయయా బహు రూపత్వముపపద్యతే' (న. సు. భా. 2. 20) అద్వితీయుడైన పరమాత్మలోగూడ, మాయచే బహురూపత్వము చెప్పబడు చున్నది అనియు, 'మాయయా సర్వశక్తి త్వాదజః సన్బహుధా మతః' (ఉ. సా. 2, 17. 79) మాయయొక్క సర్వశక్తి త్వముచే, అజమైన బ్రహ్మము బహుధా భావింపబడుచున్నది అనుటీతి, 'మాయా యోగాత్మథైవాత్మా పర్యపంచాకారతామియాత్' (ఆద్వై. అ. 3) మాయయోగముచే, ఆత్మ యందు పర్యపంచాకారములు గోచరమగుచు, 'ఉత్పద్యంతే విలీయంతే మాయా మారుతవిభ్రమాత్' (వి. చూ. 497) మాయావాయు విభ్రమ ముచే జనించుచు, నందు లయించుచున్నవి. అందుచేత బ్రహ్మాశ్రిన్నై యున్న జీవునికి, మిథ్యాద్వైతము గోచరించుటచే, 'మాయయా వంచితో నరః' (అ. అ. 48) నరుడు మాయచే, మోసగింపబడుచున్నాడనియు శంకర తాత్పర్యము.

అందుచేతనే 'అవిద్యాపరిభవం సర్వమసత్ స్మాదిదం జగత్' (ఉ. సా. 2. 17. 50) ఈ సర్వము అవిద్యాజనితము గాన యీ జగత్తు అసత్తు 'అవిద్యాకృతసంసార ఆత్మని' (బృ.భా.ఉ.) ఆత్మలో సంసారము అవిద్య

కృతము, సర్వోయం లౌకికో వైదికశ్చ వ్యవహారోఽవిద్యావిషయ ఏవేతి' (మాం. భా. 2. 82) లౌకిక, వైదిక వ్యవహారము సర్వము; అవిద్యా విషయము 'అనాద్యా విద్యాకృతబంధ' (వి చూ. 85) ఆనాదియైన అవ్యాకృతమే యీ బంధము, ఆనువాక్యములలో, నవిద్యాపదమువలెనే, 'అజ్ఞానాత్ బ్రహ్మణోజాతమాకాశం' (బ్ర్. అ. 10) బ్రహ్మమునుండి ఆకాశము, అజ్ఞానముచేతనే జనితము. 'పరిచ్ఛిన్న ఇవాజ్ఞానాత్' (ఆ. బో.4) ఆజ్ఞానమువలననే బ్రహ్మమపరిచ్ఛిన్నమై యుండియు, పరిచ్ఛిన్నముగా గోచరించుచున్నది. 'ఉపాదానం ప్రపంచస్య.... అజ్ఞానం చైవ (అ. అ. 94) ప్రపంచమునకు ఉపాదాన కారణము అజ్ఞానమే. 'యదిదం సకలం విశ్వం నానారూపం ప్రతీత మజ్ఞానాత్' (కేవలోహం. 5) నానాత్వముగా ప్రతీతమైన యీ సకల విశ్వము, అజ్ఞానమువలననే గోచరించును (వి. చూ. 229) 'తదజ్ఞానం తమోరూపం సంసారాదిమకారణం' (మ. వా. ద. 82) తమోరూపమైన అజ్ఞానము సంసారమునకు ప్రథమకారణము అను వచనములలో, అజ్ఞానపదముగూడ నుపయోగింపబడియున్నది.

ఈ విధముగా అవిద్యా, లేక అజ్ఞానముచే జనించిన సృష్టియంతయు 'భ్రాంతిమాత్రమిదం విద్వన్ విశ్వం బ్రహ్మణి కల్పితం' (మ. వా. ద. 142)విద్వాంసుడా! బ్రహ్మమున గల్పితమైన యీ విశ్వముభ్రాంతిమాత్రము ఏతమేతజ్జగత్సర్వం భ్రాంతిబుద్ధివికల్పితం'(ఉ.సా.2.17.12)ఈ సర్వజగత్తు వికల్పితమై భ్రాంతిమాత్రి అను వచనములచే సృష్టి భ్రాంతియని నిశ్చయించబడియున్నది. అందుచే 'బ్రహ్మాదిస్తంబపర్యంతా మృషామాత్రా ఉపాధయః ।' (వి. చూ. 387) బ్రహ్మాదిస్తంబపర్యంత సృష్టియంతయు

నసత్యము. 'సర్వాత్మనా దృశ్యమిదం మృషైవ' (వి. చూ. 294) ఇంద్రియ గోచరమెల్ల మిథ్య 'అతో మిథ్యా జగత్సర్వం ఇతి' (వే. డిం. 36) జగత్సర్వము మిథ్యయే అనుకీర్తి, సృష్టి. మృషా స్వరూపముగా నిర్ణయ మగుచున్నది. అందుచే నది 'విద్యతే న స్వతః న త్వం నాసతః న త్వమస్తి వాబాధ్యత్వాన్నైవ సద్వైతం నానత్ ప్రత్యక్షభానతః॥' (త. ఉ, 52) స్వాభావికముగ జగత్తునకు సత్యము శూన్యము. అసద్వస్తువునకు సత్య మెట్లుఁ బాధితమగుటచే ద్వైతము నత్యము కాదు. కాని అది కేవలమసత్తు గూడ కాదు. దానికి ప్రత్యక్ష భానత్వము గలదు. అందుచే మిథ్యయని వాకొనబడి యున్నది.

రూపతః దృగ్గోచరమైనను భ్రాంతి వస్తువులకు, వస్తుత్వ మభావ మగునట్లు, 'న హి ప్రపంచో న హి భూతజాతం। - - బ్రహ్మైవ సత్యం పరమార్థరూపం॥' (స్వా. ప్ర. 17) ప్రపంచము, భూతములు లేవు. పర మార్థరూపమైన బ్రహ్మమే యున్నదనియు, నందుచే 'న మే బంధో న మే ముక్తిర్న మే శాస్త్రం న మే గురుఃఁ (స్వా. ప్ర. 10) అనుచు, 'న నిత్యో న చోత్పత్తిర్న బద్ధో న చ సాధకః । న ముముక్షుర్నవై ముక్త ఇత్యేషా పరమార్థతాఃఁ ॥' (2. 32) అను మండూక్య కారికవలె సర్వ అజాతివాదముగూడ ప్రతిపాదింపబడి, 'ఇదానీం యదీశ్వరస్య కారణత్వం తదపి మాయోపాధికం'. (న. సు. భా. 2. 21) ఈశ్వరుని కారణత్వముగూడ, మాయాకల్పితముగనే వచింపబడుచున్నది.

పూర్వోక్త ఉపమానములవలె, ప్రత్యక్షముగ భ్రాంతి, దోచక కార్యకారణత్వ ప్రధానజనితములగుచున్న కొన్ని విశిష్ట దృష్టాంతములుగూడ సృష్టివిషయమున ప్రసంగింపబడి, యున్నవి. వివిధ దృష్టాంతములు వస్తు సత్యత్వమును, అధ్యస్తము యొక్క అసత్యత్వమును రూపించుచు, అధిష్ఠాన భూతములకన్యత్వము, విభిన్నత్వము బోధించుచు, వస్తుదృష్టిని ప్రజల పరిపక్వమునకుపయుక్తమగుచున్నవి. కాని కార్య కారణ సంబంధముగల మృద్ఘటాదిక దృష్టాంతములు, కార్యమైన ఘటాదుల దృష్టిని వర్ణించి, కారణమైన మృదాదిక దృష్టిని గలిగించుచు, కార్యరూప వికారములన్నియు మృద్రూపముగ నేకముగనే మున్నటుల పర్యవసానమునకు జిజ్ఞాసువును విడిపించును. అటులే 'మృత్కార్యం సకలం ఘటాదిసతతం మృన్మాత్ర మేవాదితః' (వి. చూ. 253) ఘట శరవాదికము మృత్తికయొక్క కార్యము. ఆ ఘటాదికము మృత్తికయే. 'ఘటనామ్నా యథా పృథ్వీ పట నామ్నా హితంతవః । జగన్నామ్నా చిదాభాతి జ్ఞేయం తత్తదభావతః ॥' (పం.ది.61) పృథ్వి ఘటనామమునను, నూలు వస్త్రనామమునను ప్రకాశించు చుండ చిత్తు జగమనెడి నామమునే ప్రకాశించుచున్నది. ఆయా నామములు అధిష్ఠానమునే నధిష్ఠానము గ్రాహ్యము. 'అతో ఘటః కల్పిత ఏవ మోహా త్పృథ్వీ సత్యం పరమార్థతః' (కైవల్యోపం. 7) మోహవశమున, ఘటము కల్పితము పరమార్థముగ మృత్తిక సత్యము. 'మృదాదిదృష్టాంత బలేన యుక్త్యా శ్రుత్యానుభూత్యా నిదం విదిత్వా । నిర్మాల్య భేదం కృతమేవ ప్రపంచం స్వస్మిన్ రమస్వాత్మసుఖేన నిత్యం॥' (మ.వా.ద..00) మృదాది దృష్టాంత బలమునేతను, శ్రుతి యుక్తులచేతను యీ ప్రపంచము మిథ్యయే యని గ్రహించి, స్వకీయ మనముచే గల్పింపబడిన విభేదమును

నిర్మూలించి, సదా ఆత్మసుఖమున స్వస్వరూపమున క్రీడింపుమనియు మహా వాక్యోపదేశము.

అదేవిధముగా 'హేమ్నో వివర్తం కటకం హేమైవ భవతి స్వయం । శివావివర్తః శ్రీవిష్ణుః శివైక భవతి స్వయం॥' (మ. వా. ద. 127) సువర్ణకార్యమైన కటకకుండలాదులు స్వర్ణమే యగునట్లు, శివరూపమైన విష్ణువిగ్రహము శివమే యైనట్లు అనియు 'తామ్రకల్పిత దేహాది స్తామ్రాదన్య ఇవస్ఫురేత్' (అపై. ఆ. 66) తామ్ర కల్పిత దేహాదులు తామ్రమే యగుచందము 'సర్వా హాటకే కటకాదివత్' (ఆ. బో. 9) సువర్ణమున కటక కుండలాదులవలె, అను సువర్ణదృష్టాంతముగూడ శంకరునిచే స్వీకరింపబడి యున్నది మరియు 'సృష్టిర్నామ బ్రహ్మరూపే సచ్చిదానందవస్తుని', అబ్ధౌ ఫేనాదివత్ సర్వనామరూపప్రసారణా ॥' (వా. సు. 14) సృష్టియనగా సముద్రమున తరంగ, బుద్బుద, ఫేనాదికము వలె సచ్చిదానందరూప బ్రహ్మమున నామరూప ప్రసారము 'ఉపాదానేఽఖిలాధారే జగంతి పరమేశ్వరే। సర్గస్థితియాఽయాంతి బుద్బుదానీవ వారిణి॥' (ఆ బో. 8) అఖిలాధారుడును, ఉపాదాన స్వరూపుడును అగు, పరమేశ్వరునియందు నీటియందు బుడగలవలె, అనంత బ్రహ్మాండములు, సృష్టి స్థితి లయముల పొందుచున్నవి. 'యథా తరంగకల్లోలెర్జల మేవ స్ఫురత్యలం। పాత్రరూపేణ తామ్రం హి బ్రహ్మాండౌఘ స్తథాత్మనా ॥' (ఆ ఆ 8) ఉదకము అలలుగను, తామ్రము పాత్రరూపముగను కనపడునట్లు, ఆత్మత్వము బ్రహ్మాండములుగా గానంబడుచున్నది. 'బ్రహ్మాది స్తంబ పర్యంతాః ప్రాణిన స్త్వయి కల్పితాః। బుద్బుదాదితరంగాంతా వికారాః సాగరే యథా ॥' (స్వా. ప్ర. 8) సాగరమున బుద్బుద, తరంగాదిక

కల్పనమువలె, వీలో బ్రహ్మస్తంబ పర్యంత జీవకోటి కల్పితము, మొదలు గాగల వాక్యసమూహము తరంగ, ఫేన, బుద్బుద, జలవికారముల దృష్టాంతమునుగూడ గైకొని, బ్రహ్మసృష్టి సంబంధములగల కల్పిత, కార్యకారణత్వమును బ్రతిపాదించుచున్నది.

భ్రాంతిరూపములైన సర్ప, నీర, పురుషాదులు రజ్జు, మరుస్థల, స్థాణ్వాదులపై వివర్తములయినటుల 'ఇదం బ్రహ్మ వివర్తత్వాత్ బ్రహ్మాభిన్నం జగత్సదా । మృద్వివర్తః స్వయం కుంభో మృదభిన్నో యథా తథా॥' (మ. వా. ద. 108) ఎట్లు మృద్వికారమైన కుంభము అధిష్ఠాన మృత్తుకంటె అభిన్నమో, అటులే యీ జగత్తు బ్రహ్మవివర్తమగుటచే సదా బ్రహ్మాభిన్నముగనే యున్నది. 'జగత్సర్వం వివర్తం బ్రహ్మణస్త్వితి।' [మ. వా. ద 91] సర్వప్రపంచము బ్రహ్మముయొక్క మార్పు అనగా భ్రాంతిసిద్ధ రూపాంతరముగ నున్నదనియు, 'జగత్సర్వం సద్వివర్తం' [మ. వా. ద 126] 'ప్రతిలోమమిదం సర్వం' [ఉ. సా. 2. 18. 95] అను వాక్యసంచయము మృదాదికము నుండి ఘటాదులు కార్యకారణమునకు, వివర్తముగ అనగా భ్రాంతిరూపముగ జనించుటయే ప్రధానముగ గైకొనబడినట్లు, 'దీజాంకురవత్తాతపుత్రవద్బ్రహ్మణో జగత్' [మ. వా. ద. 90] 'నేదం జాతమితి బ్రూమో వయమద్వైతవాదినః । కిం తు బ్రూమో జగత్సర్వం వివర్తం బ్రహ్మణస్త్వితి॥' [మ. వా. ద. 91] ఈ విశ్వము దీజమునుండి అంకురమువలె, తండ్రినుండి పుత్రునివలె, బ్రహ్మమునుండి జనించినది అని అద్వైతవాదులమైన మేము వచించుటలేదు. కాని సర్వ లోకము, బ్రహ్మముయొక్క భ్రాంతిసిద్ధ రూపాంతరముగ చెప్పుచున్నాము,

అంతియగాక 'విచార్యమాణే సద్యుక్త్యా శ్రుతిస్మృత్యుపపత్తిభిః । సదేవేదం జగత్సర్వం సద్వివర్తం యతః స్వయం॥' (మ వా. ద. 126) విర్మల బుద్ధితోడను శ్రుతి, స్మృతి వాక్యములతోడను, అనుభవనీయ యుక్తులతోడను సమ్యగ్విచారణము గావింపగా, ఈ సర్వ జగత్తు స్వతంత్రముగా ఏ కారణ ముచే బ్రహ్మవివర్తమై యున్నదో, అందుచే నది బ్రహ్మమే యగుచున్న దని శంకరుడు ఘంటాపథముగా, పూర్వోక్త కార్యకారణవాదము కేవలము వివర్తమననే రూపొందింపబడియున్నట్లు స్పష్టపరచి, యీ ఉదాహరణ ములు కేవల సృష్టివాదమును బ్రతిపాదించుట లేదనియు, భానమగుచున్న ప్రపంచమునకు, బ్రహ్మేతర ప్రతిపత్తి లేదనిమాత్రము బోధించుచున్నవని వివరించి యున్నాడు. అనగా నట, సృష్టిప్రధానముగాక, బ్రహ్మైకత్వ దర్శనమే ముఖ్యముగా గ్రాహ్యము.

ఆ కారణముననే 'మృత్కార్యం సకలం ఘటాదిసతతం మృన్మాత్ర మేవాఖిత....' (వి. చూ. 251) మృద్వికారములైన ఘటాధికము సర్వదా, మృన్మాత్రమే యగుచున్నని అని స్పష్టపరుపబడియున్నది. బృహదారణ్యక భాష్యముగూడ (2. 1. 20 నీ ఉదాహరణములను, 'ఏకత్వప్రత్యయార్థ పరత్వాత్' బ్రహ్మైకత్వభావ ప్రతిపాదనార్థమే యని వివరించుచు, అగ్ని విస్ఫులింగాదికములుగాని, అంశాంశిసంబంధములుగాని 'ఏకత్వప్రత్య యార్హాః' అని నిశ్చయించి, 'తస్మాదుత్పత్త్యాది శ్రుతయః ఆత్మైకత్వ ప్రతిపాదనపరాః' అందుచే నుత్పత్తిని పచించు శ్రుతులు, ఆత్మైకత్వమును మాత్రమే బోధించును అని నిర్ణయించియున్నది. 'తస్మాదేకరూపైకత్వ ప్రత్యయ దార్ఢ్యాయైవ సర్వవేదాంతేషు ఉత్పత్తిస్థితిలయాదికల్పనా న

తత్ప్రత్యయకరణాయ' (బృ. భా. 2. 1. 20) కాన, సర్వవేదాంతములలో, సర్గముయొక్క సృష్టి, స్థితి, లయ, వాక్యములు, బ్రహ్మైకత్వభావ స్థిరత్వ మునకేగాని, సృష్టి సత్యత్వ ప్రతిపాదనార్థము గాదనియు, నందుచే బండితు లైనవారు యథార్థ బ్రహ్మత త్త్వమును గ్రహింప అంశాంశిభావసం ధ మునుగాని, కార్యకారణసంబంధమునుగాని, చూడకూడదని హెచ్చరించుచు, 'సర్వకల్పనాపనయనార్థసారపరత్వాత్సర్వోపనిషదాం' బ్రహ్మమునుగూర్చిన సర్వకల్పనముల నివారించుటకే, ఉపనిషత్తుల తాత్పర్యమని భాష్యప్రబోధ ముగ విదితము. మరియు, 'న హి సృష్ట్యాఖ్యాయికాదిపరిజ్ఞానాత్కించిత్ఫల మిష్యతే। ఏకాత్మ్యస్వరూపపరిజ్ఞానా త్తు అమృతత్వం ఫలం సర్వోపనిష త్ప్రసిద్ధం' (బ్ర. 4. 1) సృష్టికల్పనవిషయ జ్ఞానమువలన కొంచెమేని ఫలితము సున్న. బ్రహ్మైకత్వస్వరూప పరిజ్ఞానమువలననే అమృతత్వ ఫలసిద్ధి అని, సర్వోపనిషత్తులలో నిర్ధారింపబడియున్నదనియు భాష్య నిశ్చయము. కావున 'యావత్సమ్యగ్దర్శనేన హేతుఫలావేశో న నివర్తతే తీణః సంసారస్తావదాయతో దీర్ఘో భవతి' (మాం. భా. 4. 66) ఎంత కాలము యీ కార్యకారణభావ విశ్వాసము, సమ్యక్ జ్ఞానముచే నశింపదో, అంతవరకు మన జననమరణ పరంపరరూప సంసారము, దీర్ఘముగనే సాగుచుండును. అది నశించినచో కారణ అభావముచే సంసారనాశము గలుగుననియు భాష్య హెచ్చరిక. ఈ సృష్టిగాథ యంతయు, 'మదబుద్ధి ప్రతిపిపాదయిషయా' (మాం. భా 3 3) సమ్యగ్జ్ఞానవిషయమైన బ్రహ్మైకత్వమును గ్రహింపజాలని, మందప్రజ్ఞులకొరకై వ్యథమతః పచింపబడి, క్రమముగా కార్యకారణవిభిన్నత్వముద్వారా, అధిష్ఠాన అధ్యా రోపములలో, అధ్యారోపము భ్రాంతిసిద్ధమగుటయు, అధిష్ఠానము నిర్వికార

త్వాది లక్షణోపేతమై, త్రికాలాబాధ్యమై యొప్పారుటయు బోధించి, బ్రహ్మైకత్వమును బోధించుటకే ఉపనిషత్తులు ప్రయుక్తములని, భాష్య గ్రంథములు విశదీకరించి యున్నవి.

సృష్టివిధానము

కాని, దృష్టికి గోచరించు నీ సృష్టియొక్క అస్తిత్వవిజ్ఞానము గల వాడై, సృష్టివిధానబోధ అవసరమగుటచే శంకరుడు, ఉపనిషత్తులనుండియే ఆరంభణాదివాదానుకూల విషయసేకరణము గావించి, వానిని మందప్రజ్ఞుల యుపయోగార్థము వివరించెను వ్యావహారికమున మునిగి యున్నవారికి వ్యావహారిక దృష్టి బోధించి, క్రమగతముగ పారమార్థిక స్థితికి గొంపోయి, యంత పారమార్థికనత్యమై, సృష్టిమిథ్యాత్వము. జీవత్వభ్రాంతి, బ్రహ్మైకత్వముల బోధించుటయే శాస్త్రాభిప్రాయముగుఁచే, శంకరుడును అదే పథము నవలంబించుటయందెట్టి ఆశ్చర్యమును లేదు. అయినను, పరమ గమ్యము పారమార్థికమేగాని, వ్యావహారిక సృష్టిమాత్రముగాదని మరల హెచ్చరిక అవసరము.

లోకమున, నే వస్తు నిర్మాణమును పరిశీలించినను, దానికారూపము నొసంగుటకు, ముఖ్యముగా ఉపాదాన, నిమిత్త కారణములు వ్రస్ఫుటము. ఉపాదానమున వస్తుత్వమనియు, నిమిత్తమున చేతననహకారము అని గ్రాహ్యము. ఉపాదాన కారణము కార్యరూపమున అవినా

దానిసంబంధమున అభిన్నమై యొప్పారును. ఘటకార్యమున మృత్తిక ఉపాదాన కారణమై, ఘటవ్యాప్తముగ నుండునుగదా, మృద్వినా ఘటము లేమి అసంభవము. కాని నిమిత్తము, కార్యనిర్మాణమునకు బలవల కారణమై యున్నను, కార్యాంతర్గతముకాక, కార్యభిన్నముగ నుండును. ఘటకార్యమున నిమిత్తకారణమైన కులాలుడు ఘటభిన్నముగ నుండుట ప్రత్యక్షముగదా !

ఈ న్యాయమునానుసరించి ప్రకృతీశ్వరుల నుపాదాన, నిమిత్తకారణ ములుగ నిర్ణయించి, 'తే నామరూపే అవ్యాకృతే సతే వ్యాక్రియమాణే తస్మాత్ తేజసస్మా దాత్మన ఆకాశనామాకృతీ సంభృతే' (ఉ.సా 1.1 1వ) అత్మనుండి అవ్యాకృతము, దానినుండి ఆకాశము జనించెను. 'తమః ప్రధానప్రకృతి రష్టధాత్మనః । అభూత్యాకాశాదాకాశ మాకాశాద్వాయురుచ్యతే॥ (333) వాయోగ్ని స్తతై వాగ్నే రాపోఽద్భ్యః పృథివీక్రమాత్, శక్తే స్తమశ్ర ప్రధానత్వం తత్కార్యే జాడ్యదర్శనాత్॥' (స. వే. పి. సా. 338) ఆత్మలో నిది తమః ప్రధానమైన ప్రకృతినుండి ఆకాశము, అందుండి వాయువగ్ని జలము, పృథ్వీభూతములు క్రమముగా నుద్భవించెను. శక్తి తమః ప్రధానమై యుండ, తత్కార్యమున జడత్వము గోచరించెను, అను అనేకవచనములు, నిమిత్త ప్రధానమైన, మాయాశక్తియే, సృష్టికి అవ్యాకృత నామమున నుపాదాన కారణమగుచున్నట్లు విస్పష్టము. ఈ విషయ సమీక్ష, మాయా వివరణమున గాంచియున్నారము. సృష్టికి మూర్వము మాయాశక్తి అవ్యాకృత, అవ్యక్త, మూలాప్రకృతి, మొదలగు నామముల నుండి, అకారణ కారణమున సృష్టిక్రియకు కారణమై, జగదుత్పత్తికి ఉపాదాన కారణమై యున్నట్లు గ్రాహ్యము. ఈ సృష్టివిషయమున శంకరుడు, కపిలప్రోక్త

త్రిగుణవిధానమును, తజ్జనిత సృష్టిక్రమమును స్వీకరించి, దానిని ప్రమాణముగా గైకొనట్లు, 'గుణసంఖ్యానే కాపిలే శాస్త్రే తదపి గుణసంఖ్యానం శాస్త్రం గుణభోక్తృవిషయే ప్రమాణమేవ' (గీ భా 8. .9) ఇటగల గుణప్రస్తావన కాపిల సిద్ధాంతము నన్వయించును. గుణవిధానము, వాని భోక్తృవిషయమున, కాపిల సిద్ధాంతము ప్రామాణికమే యగునని, వాక్యము తెలుపుచున్నది. అందుచే ఆకాశాది పృథ్వీ పర్యంత భూతసృష్టియు, నందలి పంచీకరణ విధానము, దేహేంద్రియాదిక యుత్పత్తి మొదలగు యంశముల శంకరుడు, కపిల సాంఖ్యము ననుసరించినట్లు విదితము.

నిమిత్తకారణ నిర్ణయమున, అద్వైతసిద్ధాంతము పరబ్రహ్మమునే నిమిత్తోపాదనకారణముగ నిర్ణయించినను, ఉపాదానత్వమునకై అవ్యాకృత ప్రస్తావన గావించి, నిమిత్తముగ నీశ్వరునిగూడ ప్రత్యేకించుట గాంచ నగును ఈ ఈశ్వర ప్రకృతులకు రెండింటికి పరమకారణముగ బ్రహ్మ మొండుటయు స్పష్టము. అయినను స్థూలదృష్టికి, ప్రత్యేక సృష్టికర్త యవసరమని తోచుటచే, 'అనంతశక్తిసంపన్నో మాయోపాధిక ఈశ్వరః। ఈక్షెమాత్రేణ సృజతి విశ్వమేతచ్చరాచరం॥' (330) నిమిత్తమత్యుపాదానం స్వయమేవ భవన్ప్రభుః। చరాచరాత్మికం విశ్వం సృజతి...॥' (న వే. సి. సా. 332) మాయోపాధికుడై, అనంతశక్తియుక్తుడైన ఈశ్వరుడు, సంకల్పమాత్రమున చరాచరాత్మక విశ్వమునంతటిని సృజించెను. స్వయముగా నతడే నిమిత్తోపాదానకారణములై సృజించెను. నిమిత్తోపాదాన కారణద్వయము ఏకముగ నుండుటకు, సాలెపురుగు దృష్టాంతముదాహరింపబడియున్నది (న. వే సి సా. 334). పూర్వము

ప్రత్యేకముగ వచింపబడియున్న ప్రాగుత్పత్తిస్థితియైన నవ్యాకృతము, కాపిల ప్రధానమువలెగాక, నస్వతంత్రమై, పరమేశ్వరాధీనమైయొప్పారుటచే, పప్పనమేశ్వరుడే నిమిత్తోపాదాన కారణములుగ రూపింపబడియున్నది (బ్ర. సూ. భా. 1. 4. 1, 2 1. 22). అంతియగాక నీశ్వరుడు సృష్టి విధాయి, జీవ సంసారకారకుడగుటయేగాక, ఈశ్వరుడు జీవునుగ్రహించి, విజ్ఞానమునొసంగి, తత్ఫలితముగ మోక్షసిద్ధినిగూడ ప్రసాదించుచున్నాడు (బ్ర. సూ. భా. 2. 3 41). ఈ విధముగనున్న ఈశ్వర గుణములను అతనికి, జీవ సృష్టులకుగల సంబంధబాంధవ్యములను, పూర్వగ్రంథమునసే గాంచియున్నారము. ఈ సృష్టికార్యనిర్వహణమున సర్వజ్ఞత్వ, సర్వశక్తిత్వాది, అసంఖ్యాకలక్షణములు అతనికి అన్వయింపబడియున్నవి (బ్ర సూ. భా. 1. 1. 5, 1. 1. 2). బ్రహ్మేతరవస్తువు అభావమగుటచే "యస్మా ద్యస్మాత్ప్రభవతి యస్మింశ్చ ప్రలీయతే తత్తోస్యోపాదానం ప్రసిద్ధం" (బ్ర. సూ. భా. 1. 4. 26) దేనినుండి జనించి, ఎందు లయించునో అది ఉపాదానమగుటచే, నా బ్రహ్మమే సత్యమునకు సర్వోపాదానత్వము గాంచియున్నది. ఈ సృష్టికార్యమును ఈశ్వరుడు, ఉచ్ఛ్వాస నిశ్వాసనముల వలె సునాయాసముగ, (బృ. భా. 2. 4. 10) స్వాభావికముగ, కేవలము లీలామాత్రముగ (బ్ర సూ. భా. 2. 1. 33) గావించుచున్నట్లుగూడ స్పష్టము. కాని సృష్టికార్యము పూర్వోక్తచందము 'యథా రజ్జ్వాదిషు సర్పాదే ర్మిథ్యాతల్పితస్య' (గీ. భా. 13. 16) రజ్జ్వాదికమున సర్పాదు లుత్పత్తి యైనటులు, జరుగుచున్నట్లు వ్యక్తము. సత్యమారయుచో, నీ సృష్టి కార్యకలనమంతయు, 'ఆత్రాత్మావబోధ మాత్రస్య వివక్షితత్వాత్సర్వోయమర్థవాదః' ఆత్మతత్త్వగ్రహణార్థమే, అర్థవాదప్రసంగమువలె గావింపబడియున్నది.

కాన, 'మాయావివద్యా, మహామాయావీ దేవః సర్వజ్ఞః సర్వశక్తిః సర్వ మేతచ్చకార సుఖావబోధార్థవతిపత్యర్థం లోకవదాఖ్యాయికాది ప్రపంచం ఇతి యుక్తరః పక్షః' (ఐ. భా. 4 !) సర్వజ్ఞత్వ, సర్వశక్తిత్వాది లక్షణములుగల ఈశ్వరుడు, ఇంద్రజాలకునివలె మహామాయావియై. సులభ గ్రహణమునకై, అన్వయార్థము, కథలనువలె అనత్యకల్పనము గావించె ననుటయు సముచితమనియు భాష్యకారుడు. నిర్దుష్టముగ వచించెను.

సర్వము బ్రహ్మమే

అందుచే 'యదిదమేకమద్వైతం పరమార్థతః' (బృ. భా. 2.4.12) పరమార్థదృష్టికి నిదియంతయు నద్వైతమై, 'బ్రహ్మమాత్రం హి విశ్వం' నాధిష్ఠానాద్భిన్నతారోపితస్య' (వి. చూ. 238) అధిష్ఠానేతరముగ నారోపిత మభావమగుటచే సర్వవిశ్వము. బ్రహ్మమే యగుచున్నది. అనగా 'ఘట కుడ్యాదికం సర్వం మృత్తికామాత్రమేవ చ। తథా బ్రహ్మజగత్సర్వం ఇతి....।' (వే. దిం. 39) ఘటకుడ్యాదికము సర్వము మృత్తికయేయైనట్లు, సర్వజగత్తు బ్రహ్మమే యగుచున్నదనుటయందెట్టి సంశయములేదు (మ. వా ద. 88, వి. చూ. 230). అటులే 'సువర్ణాద్యాయ మానన్య సువర్ణత్వం చే శాశ్వతం' (అ అ. 61) సువర్ణవికారము అన్నియు సువర్ణముగ శాశ్వతముగ నుండునుగదా। కావున 'యత ఏవం తతో విశ్వం సర్వం బ్రహ్మైవకేవలం । విచార్యమాణే సద్యుక్తిశ్రుతిస్మృత్యుపపత్తిభిః॥'

(మ. వా. ద. 106) నద్యుక్తి శ్రుతి స్మృతి అనుభవములచే విచారించినచో, విశ్వము బ్రహ్మేతరముగాక యుండుటచే, నది బ్రహ్మమే యగుచున్నది. ఈ విషయములే, 'బ్రహ్మమయం సర్వం' (వే. డిం. 84) 'అఖిలం బ్రహ్మైవ' (మ.వా.ద. 66) 'సర్వప్రపంచోఽయం బ్రహ్మైవ' (అ.అ 45) మొదలగు ననేక వాక్యములు స్థిరపరచుచున్నవి. కాని ఈ వాక్యములు, బ్రహ్మమే ప్రపంచమయినట్లు వచించి, బ్రహ్మమునందు వికారిత్వము ఘటిల్లజేసెనని సంశయింప నవసరములేదు. ఆరోపిత లక్షణములు, అధిష్ఠానమును బాధింపనేరవుగదా: అధిష్ఠాన జ్ఞానమున ఆధ్యస్తమదృశ్యమయినట్లు, ఏవం పరమార్థావస్థాయాం సర్వవ్యవహారాభావం వదంతి వేదాంతాః' (బ్ర సూ. భా. 2. 1. 14) పరమార్థావస్థలో సర్వవ్యవహారము అభావముకాగా, కేవల బ్రహ్మమే చెల్లొందుట పర్యవసానమగుచున్నది. అందుచే భ్రాంతిరూప జగత్తులో మునిగి, దాని సత్యత్వము నారయనేరక, దాని బాహ్యలక్షణములచే నాకర్షింపబడుచు, దుఃఖములపాలుగాక, సర్వజగదాధారమై, అధిష్ఠానమై యొప్పు, పరబ్రహ్మము నారయ, శ్రుతి, యుక్తి, అనుభవములచే సమ్యగ్విచారశీలనము గావించి, జీవ జగత్తుల కేవల భ్రాంతి రూపములుగ గ్రహించి, సర్వాధిష్ఠానమైన నా బ్రహ్మమున నేకత్వస్థితి విరాజిల్లుటయే ముఖ్యకర్తవ్యముగా ముముక్షులోకము గ్రహించి, తదనుగుణ ప్రవర్తనమున విరాజిల్లెదరుగాక అని ఆశించెదము.

సాధన

'జన్మమృత్యుప్రవాహేషు పతితో నైవ శక్నుయాత్। ఇతి ఉద్ధర్తు మాత్మానం జ్ఞానాదన్యేన కేనచిద్॥' (ఉ. సా. 2. 15. 62) జనన మరణ ప్రవాహపతితుడగువానిని ఉద్ధరించుటకు, జ్ఞానముకంటె వేరు సాధనము లేదు. ముముక్షువు, జ్ఞానముచేతనే యీ ప్రవాహమునుండి దరిజేరును. 'న యోగేన న సాంఖ్యేన న కర్మణా నో న విద్యయా । బ్రహ్మైక్యత్వ బోధేన మోక్షః సిద్ధ్యతి నాన్యథా॥' (వి. చూ. 58) యోగాభ్యాసమువలన గాని, సాంఖ్యశాస్త్రరీతిగా ప్రకృతి పురుష వివేచనమూలమునగాని, యజ్ఞాది కర్మాచరణముచేగాని, తర్కమీమాంసాది శాస్త్రాధ్యయనమువలనగాని, పూర్వోక్త బంధవిముక్తిపూర్వకముగ బరమానందప్రాప్తిరూప మోక్షము సిద్ధింపదు. 'బ్రహ్మైక్యత్వ జ్ఞానమువలననే మోక్షప్రాప్తి యగును. ఇంతకంటె సాధనాంతరములేదు అవిద్యా కామకర్మాది పాశబంధం. విమోచితుం । కః శక్నుయాద్వినాత్మానం కల్పకోటిశతైరపి॥' (వి. చూ. 57) జన్మకారణములగు అవిద్యా, కామకర్మాది పాశములచే జనించు ప్రతి బంధము ఆత్మజ్ఞానమువలననే విమోచనము కావలెనుగాని, జ్ఞానోదయము కానిచో శతకోటి కల్పములకయినను బంధవిముక్తి కానేరదు. 'అభేద దర్శనం మోక్షః సంసారో భేదదర్శనః । సర్వవేదాంత సిద్ధాంతః ఇతి వేదాంత డిండిమః॥' (వే. డిం. 70) మొదలగు అసంఖ్యాక వాక్యములు, బంధమునన్న జీవవిమోచనార్థము సాధనవిధానమును బోధించియున్నవి. మాయాకల్పిత సర్పాదిక నివృత్తికి దండతాడనాదులుగాక, మదాంధకార నివృత్తియు, అధిష్ఠాన రజ్జుజ్ఞానప్రాప్తికి, దీపికాదికమవసరము అగుచున్నవి కదా। 'దశమస్య పరిజ్ఞానే నాయాసోఽస్తి యథాతథా । స్వస్య బ్రహ్మాత్మ

విజ్ఞానౌ ఇతివేదాంత డిండిమః' (వే. డిం. 74) దశమని గణించుటలో శ్రమలేనట్లు, తానే బ్రహ్మమని గ్రహించుటలో నాయాసము సుమంతయు లేదు అనురీతి సాధనాంతరములు శ్రమహేతువును, శ్రమసంకీర్ణములునై యొప్పారునుగాని, ఆత్మజ్ఞానము సులభసాధ్యమనియే శాస్త్రతాత్పర్యము. అట్టి సులభసాధ్య దశము జ్ఞానమునకై, సాధనేతరముల నాశ్రయించుటయు అజ్ఞానమే యగుచున్నది

పూర్వగ్రంథమున గాంచియున్నటుల, అనాదిమాయాప్రభావముచే జీవ, సర్గములేర్పడి, స్వాత్మవిభ్రాంతిచే 'మాయాకార్యాస్థిరోభూతో నైష ఆత్మానుభూయతే' (న. వే. సి. సా. 478) మాయాకార్యములైన, దారా పుత్రాదికమున నిరికి, ఆత్మానుభూతిని విస్మరించుట సర్వానుభవ సిద్ధమే. అంత 'స్వవాసనాప్రేరిత ఏవ వర్తతే సర్వోపి లోకః సకలక్రియాను సంసారబంధః ఖలు వాసనాకృతః....' (మ వా.ద. 278) సర్వప్రపంచము, స్వవాసనా ప్రేరితమై వర్తించును. సంసారబంధము వాసనామయము అను వచనమురీతి పూర్వపూర్వ కర్మ ఫలిత, పూర్వపూర్వవాసనా బద్ధమై, ప్రపంచప్రవృత్తి జనింప, నందు బద్ధమై, ఆత్మానందపీయూషపాన విస్మృతిచే బాహ్యవిషయ సుఖభ్రాంతి జనింప, దానికై యన్వేషించి తజ్జనిత ఆనందేతర సుఖదుఃఖ పరంపరాస్రవంతి మునింగి, జన్మమరణ పరంపరలో జీవుడు పడిపోవుచున్నాడు. అట్టివాని నుద్ధరించుమార్గము ఏమి? ఈ సంసారబంధము ఆత్మానాత్మవివేక శూన్యమై, కర్మవృద్ధి మూలమై, బహుదుఃఖ హేతువగుచు, గోటి కర్మలచేనైన నివృత్తికాక (మ వా ద. 24), 'యథా పరికృష్టం శైవాలం క్షణమాత్రం న తిష్ఠతి। ఆవృణోతి తథా మాయా ప్రాజ్ఞం వాపి బలాజ్జనం॥' (వి. చూ. 825) నీటిపై

దట్టముగ గ్రమ్మియుండు నామును దొలగింపగా, నది క్షణమాత్రమైనను వెలగియుండక మరల క్రమ్మునట్లు, స్వస్వరూపానుసంధానమునుండి, పర్మాజుఖుడైనవాడు పండితుడైనను, మాయ వానిని నావరించుచునే యుండును అనురీతి, అనాత్మజ్ఞుని మరల మరల సంసారపాశమున ముంచుచున్నది. ప్రపంచమున సుఖకారణములని భావింపబడుచున్న, 'ధనం భయనిబంధనం సతతదుఃఖసంవర్ధనం' (న. వే. సి. సా. 70) భయ నిబంధనమును, సదా దుఃఖసంవర్ధనమునునైన ధన పుత్ర కళత్రాదిక విషయముల, 'కా తవ కాంతా కస్తేపుత్రః' (చ. వం. 2) నీ భార్య ఎవరుః వారికి నీకు సంబంధమెద్ది ? అను విషయములు ముగిసి, వాని నన్వేషించి, 'భోగ్యదృష్టి సదా యన్య న తన్య బ్రహ్మదర్శనం' (మ. వా. ద. 210) ఎవనికి భోగ్యసృష్టియే యుండునో వానికి బ్రహ్మదర్శనముండజాలదుకాన. 'పునరపి జననం పునరపి మరణం' (చ. వం. 1. 8) పునఃపునఃజనన మరణ ప్రవాహమున గొట్టుకొనిపోవుచున్నాడు. విషయసంగమే జన్మ యగుచే (ప్ర. ఉ. ర. 64), 'సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం । నిర్మోహత్వే నిశ్చలత త్వం నిశ్చలతత్వే జీవన్ముక్తిః' (చ. పం. 3) అనురహస్యము నెరింగి, 'బాహ్యేనిత్య' (ఆత్మబోధ. 1) బాహ్యములనిత్యములని గ్రహించి, 'ఆత్మలాభాత్పరో నాన్యో లాభః కశ్చన విద్యతే' (ఉ. సా. 2. 17. 4) ఆత్మలాభముకంటె నన్యమెద్దియు లేదని అవగాహనమొనరించి, 'చిత్తస్య బాహ్యార్థ విమోక్షమేవ మోక్షం' (స్వ. వే. సి. సా. 183) చిత్తముయొక్క బాహ్యార్థ విషయ విమోక్షమే, మోక్ష మును, పరమార్థ సాధనా తత్త్వము నవలోకించి, బాహ్యార్థముల గల దోష ములు గాంచి, (స్వ. వే. సి. సా. 23) 'బంధశ్చ మోక్షో మనసైవ' (స్వ. వే.

సి. సా 358 బంధమోక్షములకు మనస్సే కారణముగాన, తన్నాశమే మోక్షమగుటచే [ప్ర. మ. మా, తత్కార్యసిద్ధికై, 'సత్యార్థీ గురుమాశ్ర యేత్' [ఉ. సా. 2 17 5 సత్యార్థియై సద్గురువు నాశ్రయింపవలెను. అంత 'స్థితో బ్రహ్మాత్మనా జీవో బ్రహ్మ జీవాత్మనా స్థితం । ఇతి సంపశ్య తాం ముక్తిః....' [వే. డిం. 14 జీవుడే బ్రహ్మము బ్రహ్మమే జీవుడు అని పరికించువారికే మోక్షమగుటచే, అట్టి సమ్యక్ జ్ఞాన ప్రాప్తికై, సద్గురు సన్నిధానమున సాధనముగావింప, సాధకుడుద్యుక్తు డగావలయు నని తాత్పర్యము. అందులకెట్టి సాధనలో ముముక్షువు నిమగ్నమై కావల యునో విచారించెదముగాక ।

కర్మమార్గము

కర్మాణి చిత్త శుద్ధ్యర్థం ఐకాగ్ర్యార్థముపాసనా । మోక్షార్థం బ్రహ్మ విజ్ఞానం ఇతి వేదాంత డిండిమః॥' [వే. డిం. 25 కర్మలు చిత్త శుద్ధి కొరకును, ఉపాసన ఏకాగ్రత్వమునకు- బ్రహ్మవిజ్ఞానము మోక్షార్థమగు మగుచున్నది, 'చిత్తస్య శుద్ధయే కర్మ న తు వస్తూపలబ్ధయే । వస్తు సిద్ధి ర్విచారేణ న కించిత్కర్మకోటిభిః ॥' [పి, చూ. 11 కర్మ చిత్త శుద్ధి కొరకేగాని వస్తు ప్రాప్యర్థముకాదు, వస్తు సిద్ధి విచారణముచేనగునుగాని కోటికర్మలచేనై న కానేరదు. 'కర్మణాం శుద్ధి సాధనత్వమేవావగమ్యతే । న మోక్ష సాధనత్వం' [స. సు, భా. 2.6 కర్మలచే శుద్ధిసాధన గలుగును గాని, మోక్షసాధనత్వముకాదు 'కర్మణాం విశుద్ధి హేతుత్వం' [బ్ర, భా,

4. 4 2 కర్మలచే విశుద్ధత్వము గలుగునను అసంఖ్యాక వచనములు, వర్ణాశ్రమోచిత సర్వకర్మ సమూహము చిత్తశుద్ధికారకమాత్రములేగాని పరమలక్ష్యమైన మోక్షసాధన యోగ్యములుగావని నిశ్చయించుచున్నవి, యదార్థముగ నందుచే, 'న కర్మణా న ప్రజయా ధనేనేతి స్వయం శ్రుతిః కర్మణో మోక్ష హేతుత్వం పాక్షీదేవ నిషేధతీ॥' (న. వే. సి, సా. 168) కర్మ సంతాన, ధనములచే మోక్షప్రాప్తి స్వయముగ లేదని శ్రుతి తాత్పర్యము. సాక్షాత్తుగ కర్మ ద్వారా మోక్షము నిషేధింపబడియున్నది. అవిద్యా జన్యమైన కర్మ, 'అవిరోధితయా కర్మ నావిద్యాం వినివర్తయేత్' (ఆత్మ బోధ 3) అవిద్యతో నవిరోధమగుటచే, నవిద్యను నివర్తింపనేరక, 'సంసార వర్ధకం కర్మ తన్నివృత్యై న కల్పతే। న హి పంకస్య పంకేన నివృత్తిరవలోక్యతే॥' (మ. వా. ద 27) సంసారవర్ధకమై తన్నివృత్తి నొందింపనేరదు. పంకమునకు పంకముతో నివృత్తి యుండజాలదు గదా, కావున 'న స్నానైరపి కీర్తనైరపి జపైర్నో కృచ్ఛ్రచాంద్రాయణైర్నో వాహ్యధ్వరయజ్ఞదాన నిగమైర్నో మంత్ర తంత్రైరపి॥ జ్ఞానా దేవ తు కైవల్యం' (న. వే, సి, సా 169, 170) స్నానములచేగాని, కీర్తనాదులచే, జపములచే, కృచ్ఛ్ర చాంద్రాయణాది కర్మలచేతను, యజ్ఞదానాగమములచే, మంత్రతంత్రములచేగాక, జ్ఞానముచేతనే కైవల్య సిద్ధి గలుగునని ముఖ్యార్థము,

ఆ విధముగా 'అజ్ఞానమూలకం కర్మ జ్ఞానం తూభయ నాశకం' (న. వే. సి. సా. 854) కర్మ అజ్ఞానమూలకమైనదై, జ్ఞానము, అజ్ఞాన కర్మ నాశకమైనదగుటచేతను, 'అపి కో ట్యజకల్పానాం కర్మణా ముక్తి

రిష్యతే' మ. వా. ద. 28) బ్రహ్మమొక్క- కోటికల్పములకైనను కర్మచే ముక్తి కలుగనేరదు. కావున 'న హి బాహ్యక్రియావాన్ అత్మక్రీడ ఆత్మరతిశ్చ భవితుం శక్తః' (ముం. భా. 3. 1. 4.) బాహ్యక్రియా సక్తుడు, ఆత్మక్రీడాసుఖములనొంద నశక్తుడను నమ్మకమున, 'త్యజేత్తస్మాత్క్రియాః సర్వాః సాధనైః సహ మోక్షవిత్' (ఉ. సా. 2. 18. 43) సాధనములతో సహ సర్వకర్మల మోక్షవిదుడు త్యజింపవలెను (ఉ. సా. 2. 15. 6). కర్మ ముముక్షులోకమునకు హేయభూతగనే యొప్పారును (ఉ. సా. 2. 1. 15). జ్ఞాన కర్మలకు ఈ విధముగ వైరుధ్యముండుటచే కేవల కర్మ కాకపోయినను జ్ఞాన, కర్మ సముచ్చయముగూడ అసాధ్యము, యుక్తి బాహ్యము. 'తస్మాత్.... ఈషన్మాత్రేణాపి శ్రౌతేన స్మార్తేన వా కర్మణాత్మజ్ఞానస్య సముచ్చయో న కేనచిద్దర్శయితుం శక్యః' (గీ భా. 2. 11) శ్రుతివలనగాని, స్మృతివలనగాని, తెలుపబడని, జ్ఞాన కర్మ సముచ్చయమును, గీతా శాస్త్రము బోధించుచున్నదని ఎవరును నిరూపింప జాలరు అను భాష్యములగల బహువచనములు కేవల కర్మయేగాక జ్ఞాన కర్మ సముచ్చయముగూడ దుర్లభముగా శంకర తాత్పర్యము.

అట్లు అయినచో, నిక కర్మకాండమొక్క- గతి ఏమిః ఇక మీమాంసాది వేదభాగము వ్యర్థమగునటయేనా యను సంశయము, పొడగట్టుట సహజమే. కాని శంకరుడు కర్మకు ఉచితస్థానమొసంగియున్నాడు 'సమాపయ్యక్రియాః సర్వాదారాగ్న్యాధానపూర్వికాః। బ్రహ్మవిద్యామథేదానీం వక్తుం వేదః ప్రచక్రమే॥' (ఉ. సా. 2. 1. 2) గృహస్థునకు అగ్న్యుపాసనాది విహితకర్మలను సంపూర్ణముగ బోధించి, సాధన చతుష్టయ సంపన్నుడగు నధికారికి, బ్రహ్మవిద్యను బోధించుచున్నది. అనగా

ఆరురుక్షువగు అభ్యాసకునకు కర్మ కర్తవ్యము. 'సంసారిణో హి కర్మాణి విధీయంతే' (ఉ. సా. 1. 1. 30) సంసారిణులైనవారికి కర్మ విధింపబడినది. ఆ భావమునే 'దేహాద్యై రవిశేషేణ దేహినో గ్రహణం నిజం। ప్రాణినాం తదవిద్యోత్థం తావత్కర్మవిధిర్భవేత్॥' (ఉ సా. 2. 1. 16) జీవునకు దేహేంద్రియ మనోబుద్ధులతో, తాదాత్మ్యాభిమానము అవివేక జన్యమగునజ్ఞానముచే, గలుగును దేహేంద్రియాత్మజ్ఞానముండునంతకాలము ప్రమాణమగు గర్మవిధి వ్యర్థము కానేరదనియు, 'మోక్షాధికారీ సంన్యాసీ గృహస్థః కిల కర్మణి' (న. వే. సి. సా. 180) సన్న్యాసి మోక్షాధికారియై యుండ, గృహస్థు కర్మాధికారి యనియు, నిశ్చయించి యున్నాడు. అటులే భాష్యగ్రంథములగూడ 'అతః కర్మాణ్యవిద్యావస్థాయా మేవ చోద్యంతే న విద్యావస్థాయాం' (గీ భా. 2. 69) నవిద్యావస్థలో నున్న వారికి కర్మలు విధింపబడెను. కాని జ్ఞానావస్థలోనున్నవారికి గానేరదు. అనగా 'ప్రాగ్జ్ఞాననిష్ఠాధి కార ప్రాప్తేః కర్మణ్యధికృతేన కూపతడాకాద్యర్థ స్థానీయ మపి కర్తవ్యం' (గీ. భా. 2. 46) కర్మాధికారియైనవాడు, జ్ఞానాధికారి యగుటకు పూర్వము, కూప, తటాక, నిర్మాణాది కర్మల నాచరించుట కర్తవ్యము అట్లు గావించుటయు 'ఈశ్వరార్పణబుద్ధ్యానుష్ఠీయమానః' (గీ భా.ఉ) ఈశ్వరార్పణబుద్ధితో స్వార్థత్యాగమొనరించి గావింపవలయునని ఆదర్శము 'అనిద్యాదిదోషవత ఏవ కర్మాణి విధీయంతే। నాద్వైతజ్ఞానవతః' (ఛాం. భా. ఉ) అవిద్యా దోషసంపర్కము గలవానికే, కర్మలు విధింపబడియున్నవిగాని, అద్వైతజ్ఞానికి గాదు. 'కేవలబ్రహ్మవిద్యారంభాచ్చ పూర్వం కర్మాణ్యుపన్యస్తాని' (తై. భా. 1. 11. 1) ప్రథమతః బ్రహ్మవిద్యారంభపూర్వము కర్మలు విధింపబడి

యున్నవి. అట్లు యజ్ఞాది వర్ణాశ్రమకర్మలు, 'విద్యోత్పత్తావపేక్షితవ్యాని' (బ్ర. సూ. భా. 3 4. 27) యథాశ్రుతముగా విద్యచే నుత్పత్తియందపేక్షింపబడుచున్నవి. మోక్షసాధనమైన సాక్షాత్తుగ, నుపయుక్తము కాకున్నను, కర్మలు, 'విద్యానహకారిణీ చేతి స్థితం' (బ్ర. సూ. భా. 3. 4. 35) విద్యాసాధనములగుచున్నవిఅనియు శంకరుడు తీర్మానించి. కర్మమార్గమును చిత్తశుద్ధి కారణముగ గ్రహించి, జ్ఞాన పూర్వస్థానము నొసంగి, వైదిక కర్మ వ్యర్థత్వశంకా నివారణము గావించియున్నాడు. అనగా జ్ఞానమార్గమునకు పూర్వము, కర్మాచరణము ముఖ్యమగుటయు, తదనంతరము కేవల జ్ఞానము మాత్రమే శరణ్యమగుటయు గ్రాహ్యము.

యోగమార్గము

పూర్వోక్త కర్మమార్గము వలెనే అందందు యోగము గూడ, శంకరవచనములచే ఖండింపబడియున్నది. బ్రహ్మసూత్ర భాష్యమున, యోగము సిద్ధాంతపరముగ, సాంఖ్యసిద్ధాంతముతో జేర్పబడి ఖండితమై యున్నదిగాని యోగమార్గము నిరసింపబడలేదు. అయినను అద్వైత మార్గమునకు సంపూర్ణాధికారియైనవానికి, యోగాదు నుపయుక్తములు, అనావశ్యకములు. అందుచేతనే, 'అర్థస్య నిశ్చయోదృష్టావిచారేణ హితోక్తితః న స్నానే న దానేన ప్రాణాయామశతేన వా॥' (వి. చూ. 18) సద్గురూపదిష్ట తత్త్వమస్యాది మహావాక్యార్థమును, విచారణ వలన నిశ్చయింపగ, అపరోక్షజ్ఞానము కలుగును. తీర్థముల గ్రుంకుటచేగాని, దానాది

కర్మలచే గాని, దీర్ఘకాల ప్రాణాయామాదులవలనగాని అపరోక్షజ్ఞానము కలుగదు అని వచనము. ఆమ్మలాభము గలిగినచో 'ప్రాణాయామః సాధితో వా తతః కిం' (అ. శ్రీ. ప్ర. 7) ప్రాణాయామమును సాధించి ఫలిత మేమిః కుంభకమువలన ప్రయోజనమేమిః అను ప్రశ్నము నుదయించినది. (అ శ్రీ ప్ర 8, 9) అనగా ఆత్మజ్ఞానపరునకు, యోగాదులప్రధానమనియే తాత్పర్యము.

కానిజ్ఞానార్హతలేనివానికి, 'నళినీదళగతసలిలంతరలం తద్వజ్జీవిత మతిశయ చపలం । విద్ధి వ్యాధ్యభిమానగ్రస్తం లోకం శోకహతం చ సమస్తం ॥' (ద్వా. వం. 1) పద్మపత్రోదకమువలె జీవితము అతి చంచలమై, వ్యాధి అభిమాన బద్ధమై, సమస్త లోకము శోకహతముగా నుండుటచే నట్టి పరిస్థితికి, 'శ్రుణష్వ నిద్వస్ మన ఏవ జీవో మనో హి విశ్వం మన ఏవ చేశః । మనో హి మాయా మన ఏవ బంధః మనో లయో ముక్తి రయం యధార్థః' (మ. వా. ద. 256) అని వివరింపబడిన మనస్సే కారణమగును. 'సర్వానర్థనిదానం మన ఏవ భవత్యముష్యపురుషస్య' (మ్మ వా ద 65) పురుషునకు మనస్సే సర్వానర్థములకు మూలకారణము. దానిచే సంసార బంధమునుండి ముక్తికొంకు, మనస్సు నిగ్రహింపబడవలెను అనురీతి, శోకకారణమై మనస్సుండుట గమనార్హము మరియు 'యత్రాన క్తిర్మనస్తత్ర తదా కారేణ తిష్ఠతి' (మ. వా. ద. 246) ఎచ్చట ఆనక్తి యుండునో అట చిత్తము, ఆ యాకారమునొంది యుండుచు విషయానక్తిచే విషయాకారములం బొంది, జీవునకు దుఃఖహేతువగుచున్నదగుటచే, 'చిత్త నిరోధ ఏవ సతతం కార్యః ప్రయత్నాన్మునేః' (వి, చూ. 369) మునులకు, చిత్త నిరోధమే సదా కర్తవ్యము. విషయసంపర్కము

[illegible] మనస్సు అశుద్ధమై దుఃఖహేతువగుటచే 'తన్మనః శోధనం కార్యం [illegible] ముముక్షుణా । విశుద్ధే సతి చైతస్మిన్ముక్తిః కరఫలాయతే ॥' (వి. చూ. 83) ముముక్షువు, మనస్సును శుదపరుపవలెను అది శుద్ధ మగునేని ముక్తికర తలామకమగును అది శుద్ధమగుటచే నది జయింపబడి 'బ్రహ్మానందసుఖప్రాప్తి హేతుర్మౌనం' [స సు భా 2 41] అనురీతి [illegible] దారితీయును. అట్టి శుద్ధీచిత్తము లేనిదై, అమనస్కమై, అద్వయం బ్రహ్మ కేవలం' [మ వా. ద. 251] కేవల బ్రహ్మమై విరా జిల్లును. అట్లు మనోజయము సామాన్యులకసాధ్యమనిపించునుగాని, 'ఉన్మే షశ్చ నిమేషశ్చ సుకరః స్యాద్యథా తథా । మనోజయోఽపి సుకరః పురుషస్యాఽత్మవేదిః ॥' మ, వా, ద, 248] ఆత్మవిదులకు, రెప్పపాటు [illegible] అతి సులభ సాధ్యము. కాన బాహ్యే విరుద్ధే మనసః ప్రసన్నతా మనః ప్రసాదే పరమాత్మ దర్శనం' [వి, చూ, 336] బాహ్య విషయ నిరోధ ముతో మనస్సు ప్రసన్నమై, పరమాత్మదర్శనమొసంగును. కావున, జ్ఞాన సముపార్జనమునకు, అర్హతకు మూలకారణమైన మనోజయము ముఖ్య మగుటచే శంకరుడు, యోగమును ముముక్షువులకు ప్రథమతః నియోగించి యున్నాడు.

అణిమాద్యైశ్వర్య ప్రాప్తి హేతువని స్మరింపబడుచున్న యోగ మును, గేవలము సాహాసమున నిరాకరింపదగదు. 'శ్రుతిశ్చ యోగమహా త్మ్యం ప్రఖ్యాపయతి' బ్ర. సూ. భా. 1. 3. 33) శ్రుతియు యోగమహి మను బ్రకటించియున్నదని శంకరుడువాకొని, 'ప్రాణాయామం ప్రత్యా హారం నిత్యానిత్య వివేకవిచార' (ద్వా. పం. 9) ములను విధించుచు, 'యోగస్య ప్రథమం ద్వారం వాఙ్నిరోధోఽపరిగ్రహః' (వి చూ. 368) యోగమునకు, వాఙ్నిరోధాపరిగ్రహములు ప్రథమద్వారములుగ వచించి,

'యోగతారావళి' 'సర్వవేదాంత సిద్ధాంతసారసంగ్రహా'ది గ్రంథముల శంకరుడు, యోగగత యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణ ధ్యాన సమాధుల వివరించియున్నాడు, అందుచే యోగసాధనగూడ జ్ఞానోత్పత్తికిఁబూర్వము, మనోనిగ్రహము కొరకుపయుక్తముగా, అద్వైతమార్గమున స్థానము దానికిగలదని వ్యక్తము. కాని అది, సాక్షాత్తు మోక్ష హేతువుమాత్రము కానేరదనియు విస్పష్టము

భక్తి మార్గము

కర్మ, యోగ మార్గములవలె, ఉపాసన యనబడు భక్తి మార్గము గూడ నద్వైతదృష్టికి నజ్ఞానభాజనమై, అఖండే సచ్చిదానందే నిర్వికల్పైక రూపిణి : స్థితేఽద్వితీయభావేఽస్మిన్ కథం పూజా విధీయతే॥' (ఆ. పూ. 1) నిర్వికల్పమును, ఏకస్వరూపమును, అద్వితీయమును, అఖండమునునగు సచ్చిదానందబ్రహ్మను పూజించుటెట్లు ? 'స్వమేవాకృత్రిమం దేవ మజ్ఞాత్వా ప్రతిమాం జడాఃఁ భజంతి దేవతాబుద్ధ్యా అహో అజ్ఞజనాజ్ఞతా ॥' (మ. వా. ద, 6 ఆత్మనే స్వభావసిద్ధమైన దేవతగా గ్రహింపనేరక మూఢులై, ప్రతిమల దేవతాబుద్ధి సేవించుచున్నారు. అజ్ఞానుల యజ్ఞాన మెంత ఆశ్చర్యకరము అని సంశయాశ్చర్యముల జనింపజేయును 'హిత్వాత్మానం సదానందమాత్మనఃఁ సుఖకామ్యయా ! యజంతి దేవాన్ యజ్ఞైర్వరహో అజ్ఞజనాజ్ఞతా,' (మ, వా, ద, 6 నర్వదా ఆనందస్వరూపమైన స్వస్వరూపమును వదలి, సుఖ కామ్యతచే దేవతలను యజ్ఞాదుల

ద్వారా పూజించుచున్నారుగదా ! అనియు అద్వైతి అచ్చరువొందును. 'రూపవర్ణాదికం సర్వం విహాయ పరమార్థవిత్' (ఆ. బో 40) పరమార్థ తత్త్వ విదుడు. రూపవర్ణాదికముల సర్వమును త్యజించి, 'దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవః సదా శివః ! త్యజే దజ్ఞాన నిర్మాల్యం సోఽహం భావేన పూజయేత్ ॥' (ఆ, పూ, 10) దేహమే దేవాలయము, జీవుడే సదాశివుడు. అజ్ఞాన నిర్మాల్యమును త్యజించి, సోహం భావార్చనము గావింపనగును అని విశ్వసించి, అట్లుగాక 'అన్యోఽసావహమన్యోఽస్మీత్యుపాస్తే యోఽన్య దేవతాం ! న స వేద నరో బ్రహ్మ స దేవానాం యథా పశుః' (బ్రి, అ, 6) ఉపాస్య దేవతకంటె తనను వేరుగా భావించి అన్యదేవతోపాసన మొనరించువాడు బ్రహ్మము నెరుంగక, దేవతలకు పశుతుల్యుడై యొప్పారును అనియు ఉపాసకునిగూర్చి చింతించును. మరియు నవిద్యావస్థయందు జీవుడు కార్యకరణ సంఘాత విషయమైన భ్రమస్వరూపము గలవాడై, అవిద్యా తిమిరాంధుడగుచునుండ, నతనికి బయటగా భావింపబడు ఈశ్వరుని అనుగ్రహమువలననే విజ్ఞానోత్పత్తి యు నంత మోక్షము సిద్ధించును, అనగా నీశ్వర విశ్వాసము, అజ్ఞాన జనితముగా గ్రహించుకొనును. అట్టి సమిష్టి రూపమైన యీశ్వరత్వము అజ్ఞానము (న వే సి సా 111) 'ఇత్యేవ ముపాసనాశ్రితో ధర్మః సాధకో యేనైవం క్షుద్రబ్రహ్మవిత్' (మాం, భా, 3, 1) అట్టి ఉపాసనాశ్రిత ధర్మమునాశ్రయించి, అసమగ్ర బ్రహ్మము నెరింగిన సాధకుడు క్షుద్ర బ్రహ్మవిదుడనబడునని యు, నుపాసనా విధానమును అద్వైతి ఖండించును. భగవన్నామ సంకీర్తనాదుల నజ్ఞాన సూచికములుగ జ్ఞాని త్రోసిపుచ్చును (న, వే. సి. సా. 161)

అయినను, అవిద్యావస్థలో నున్న సాధకునికి, ఈశ్వరాస్తిక్యభావము దృఢముగనుండి అతని అనుగ్రహార్థ ప్రవృత్తి యవనరమగుటచే (బ్ర. సూ. భా. 2. 3. 41) శివప్రసాదేనవినా న సిద్ధిః .... శివప్రసాదేనవినా న ముక్తిః (న. వే. సి సా. 279) శివానుగ్రహములేక సిద్ధిగాని, ముక్తి గాని లేదనియు 'శివప్రసాదాత్ సుఖబోధరూపం' (ప్ర. మా. మా. 27) అని వచించుటయేగాక, 'మోక్షవానినా ఈశ్వరానుగ్రహాత్సాస్యాత్' (వే డిం. 72) ఈశ్వరానుగ్రహవిశేషముననే, మోక్షవానయు జనించుననియు వచింపబడియున్నది. అందుచేతనే, 'దుర్లభం త్రయమేవైతద్దేవానుగ్రహ హేతుకం। మానుషత్వం ముముక్షుత్వం మహాపురుష సంశ్రయః॥' (వి. చూ. 3) మనుష్య దేహప్రాప్తియు, మోక్షేచ్ఛయు, మహాపురుష సేవయు, దుర్లభము. అవి దైవానుగ్రహమునమాత్రమే లభించును అనుచు, మనుష్యత్వముగూడ ఈశ్వరానుగ్రహ ప్రాప్తముగనే వాక్కొణింపబడి యున్నది. అట్లు ఉపాసనార్థము శాస్త్రము, ఈశ్వరదేవతాసీకమును గ్రహించి వట్లు (బ్ర. భా. 1. 3. 1) శంకర తాత్పర్యము. జ్ఞానస్థితికరుదేరనివానికి సర్వము, సంసారసాగర తరణముగూడ ఈశ్వరాకుగ్రహకారణముననే గలుగుననియు శంకరుడు, నొక్కి వక్కాణించియున్నాడు (వి.చూ.477) అట్టి ఈశ్వరుని కృపాసిద్ధికై యుఁయుక్తమైన సర్వేతర సాధనములలో, 'మోక్షకారణ సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ।' మోక్షమునొందించు మార్గములలో, భక్తి సర్వశ్రేష్ఠము అని వచించు, 'స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే॥' (వి. చూ. 32) స్వరూపానుసంధానమే భక్తియని దెలిపియున్నది. ఈ నిర్వచనము కేవలమద్వైత పరముగ నన్వయింపబడి

యున్నను, 'శ్రద్ధా భక్తిధ్యాన యోగాన్ముముక్షోర్ముక్తేర్హేతూన్వక్తి సాక్షాచ్ఛు
దేక్షిః॥' (వి. చూ. 48) స్వతఃప్రమాణమైన వేదము ముముక్షువుల
మోక్షప్రాప్తికి, నాలుగు మార్గముల బోధించుచున్నది అవియే, శ్రద్ధాభ
ధ్యాన యోగములు అనుచు, భక్తినిగూడ శంకరుడు ప్రధానముగ గ్రహిం
అనేక భక్తిగీతములగూడ, ననేక దేవతామూర్తుల సంబోధించి, వ్ర
యున్నాడు. ఆత్మజ్ఞానమునకు బూర్వసాధనములలో భక్తినే, ముఖ్యము
నరకు గ్రహించి, అనేక దేవతాప్రతిష్ఠల, నుపాసనావిధానముల నెలకొల్పి
సర్వముముక్షు లోకోపయుక్త విధానమున సమరసత్వమును బ్రకటిం
యున్నాడు.

'ఆసీన కర్మోపాసనం' (బ్ర. సూ. భా 4. 1. 8) ఉపాసనవ
గూరుచుండి గావింప హెచ్చరించుచు ఏకచిత్తమున నుపాసింప బోధించు
(ఛ. అ. 6), ఏదిక్కున, నేదేశమున, నేకాలమున, నేకాగ్రతా సౌకర్యవ
గలుగునో, దానిననుసరించి గావింప నుపదేశించుచు, (బ్ర. సూ. భా.
1. 11), 'ఉపాసనం నామ యథాశాస్త్రముపాస్యస్యార్థస్య మిషయీకరణే
సామీప్యముపగమ్య తైలధారావత్సమానప్రత్యయ 'ప్రవాహేణ దీర్ఘకాల
యదాసనం తదుపాసనమోచక్షతే' (గీ. భా. 12. 3) ఉపాసనమునగ
శాస్త్రానుసారముగ నుపాస్యమును సమీపించి, తైలధారవలె నా ఉపాస
మును భావమున చిరకాలము నిలిపి, ఆసీనమై యుండుట యని నిర్వచిం
నది. అట్లు నిరత నిష్ఠచే 'ధ్యానయోగేన మాసైకాద్ బ్రహ్మహత్యా
ప్యపోహతి। పంవత్సరం సదభ్యాసాత్ సిద్ధ్వష్టక మాప్నుయాత్॥' (2
యావజ్జీవం సదభ్యాసాత్ జీవన్ముక్తో భవేత్ యతిః॥' (బ్ర అ. 21) ధ్యా
యోగమును మాసము అభ్యసించిన బ్రహ్మత్యాది పాతకనాశమును, సం

త్సరాభ్యాసమున అణిమాదిక సిద్ధులు, యావజ్జీవ సమ్యక్సాధనచే జీవన్ముక్త స్థితియు గలుగుననియు, శంకర ప్రతిజ్ఞ. ఈ విధముగ నభ్యసించియే వ్యాసాదులు, దేవతా ప్రత్యక్షముల బొందియుండిరనియు నుదహరింపబడి యున్నది (బ్ర. సూ. భా. 1. 3 33).

ఈ విధముగ సగుణారాధనరూప ఉపాసన, భక్తిధ్యానములగూడ మందప్రజ్ఞులకై, ఆనగా బ్రహ్మజ్ఞానార్హత నింకను ఆర్జింపని సాధకకోటికై అద్వైతమార్గముపదేశించునట్లు శంకరయతి తీర్మానించియున్నాడు.

జ్ఞానమార్గము

సాధన చతుష్టయము

'తత్త్వావబోధస్తు విచార్యమాణే సమ్యక్ పదార్థే సముదేతి పుంసః। శ్రుతిస్మృతిన్యాయబలేన బుద్ధ్యా న స్నానమంత్రార్చనకీర్తనాద్యైః॥' (మ. వా. ద. 25) పురుషునకు తత్త్వజ్ఞానము, శ్రుతి స్మృతి న్యాయముల బలముచే, బ్రహ్మ విచారణము బాగుగా గావింప జనించును. కాని స్నాన జప సంకీర్తనాదులచేగాదని పూర్వముల్లేఖింపబడియున్నది. అనగా, విచారణమే తత్త్వావబోధకు కారణమగునుగాని సాధనానంతరమభావమని స్పష్టము. కాని, తద్విచారణా సానుకూల్యతకు ముందు సాధనచతుష్టయము అత్యవసరమగుటచే, 'సాధనచతుష్టయసంపన్నో అధికారీ' (అ. వి. 12) అనియు, 'సాధనచతుష్టయసంపత్తిర్యస్యాస్తి ధీమతః పుంసః। తస్యైవై

యున్నను, 'శ్రద్ధా భక్తిధ్యాన యోగాన్ముముక్షోర్ముక్తేర్హేతూన్వక్తి సాంప్రదాయిక్యాం శ్రుతిః' (వి. చూ. 48) స్వతఃప్రమాణమైన వేదము ముముక్షువులకు మోక్షప్రాప్తికి, నాలుగు మార్గముల బోధించుచున్నది అవియే, శ్రద్ధాభక్తి ధ్యాన యోగములు అనుచు, భక్తినిగూడ శంకరుడు ప్రధానముగ గ్రహించి, అనేక భక్తిగీతములగూడ, ననేక దేవతామూర్తుల సంబోధించి, వ్రాసి యున్నాడు. ఆత్మజ్ఞానమునకు పూర్వసాధనములలో భక్తినే, ముఖ్యముగ నతడు గ్రహించి, అనేక దేవతాప్రతిష్ఠల, నుపాసనావిధానముల నెలకొల్పి, సర్వమును లోకోపయుక్త విధానమున సమరసత్వమును ప్రతిపాదించి యున్నాడు.

'ఆసీన కర్మోపాసనం' (బ్ర. సూ. భా 4. 1. 8) ఉపాసనము కూర్చుండి గావింప హెచ్చరించుచు ఏకచిత్తమున నుపాసింప బోధించుచు (ప. అ. 6), ఏదిక్కున, నేదేశమున, నేకాలమున, నేకాగ్రతా సౌకర్యము గలుగునో, దానిననుసరించి గావింప నుపదేశించుచు, (బ్ర. సూ. భా. 4. 1. 11), 'ఉపాసనం నామ యథాశాస్త్రముపాస్యస్యార్థస్య విషయీకరణేన సామీప్యముపగమ్య తైలధారావత్సమానప్రత్యయ 'ప్రవాహేణ దీర్ఘకాలం యదాసనం తదుపాసనమాచక్షతే' (గీ. భా. 12. 3) ఉపాసనమునగా, శాస్త్రానుసారముగ ముఖ్యమును సమీపించి, తైలధారవలె నా ఉపాస్యమును భావమున చిరకాలము నిలిపి, ఆసీనమై యుండుట యని నిర్వచించినది. అట్టి నిరత నిష్ఠచే 'ధ్యానయోగేన మాసైకాద్ బ్రహ్మహత్యాం వ్యపోహతి। సంవత్సరం సదభ్యాసాత్ సిద్ధ్యష్టక మాప్నుయాత్॥' (21) యావజ్జీవం సదభ్యాసాత్ జీవన్ముక్తో భవేత్ యతిః॥' (బ్ర అ. 21) ధ్యాన యోగమును మాసము అభ్యసించిన బ్రహ్మహత్యాది పాతకనాశమును, సంవ

తత్వలసిద్ధిర్నాన్యస్య కించిదూనన్య॥' (న. వే. సి. సా. 12) ఏ పురుషునికి సాధనసంపత్తియుండునో, అతనికే తత్వలసిద్ధిగాని, యితరులకు కానేరదు అనియు, 'ఏకేకినో విరక్తస్య శమాదిగుణశాలినః। ముముక్షోరేవ హి బ్రహ్మజిజ్ఞాసాయోగ్యతామతా॥' (వి. చూ. 17) సారాసార విచక్షణుడు, వైరాగ్యసంపన్నుడు, శమాది షట్కసంపన్నుడు, ముముక్షువగువాడే బ్రహ్మోపదేశమునకర్హుడగును అని వచింపబడియున్నది. అనగా సుసూక్ష్మమైన బ్రహ్మమునుగూర్చి విచారింప, మేధావీ పురుషో విద్యానూహాపోహ విచక్షణః। అధికార్యాత్మవిద్యాయాముక్తలక్షణ లక్షితః॥' (వి. చూ. 10) ధారణాశక్తిగలిగి, శాస్త్రపఠనశీలుడై, తర్క వితర్క సమర్థత గల పురుషుడు, ఆత్మవిద్యోపదేశమునకధికారి అనుకీర్తి సల్లక్షణోపేతుడై యుండి, దేహేంద్రియానీక జయమును సాధించి, బ్రహ్మాత్మత్వోన్ముఖ చిత్తముగలవాడే అధికారి, అని నిర్ణయము.

'కోఽహం కథమిదం జాతం కో వా కర్తాఽస్య విద్యతే। ఉపాదానం కిమస్తీహ విచారః సోయమీదృశః॥' (ఆ. అ. 12) నేనెవడను ? ఈ ప్రపంచమెట్లు కలిగెను? దీనికి కర్త ఎవరు? దీనికి ఉపాదానకారణమేది ? అను లక్షణములతోనున్న విచారణము గావింపనేరక, 'కిమత్ర హేయం కనకం చ కాంతా' (ప్ర. మ. మా. 8) కాంతాకనకములే హేయములని గ్రహింపజాలక, 'కామ ఏవ యమః॥' (న. వే. సి. సా. 53) యమమైయున్న కామమును 'కామ ఏవ సర్వలోకశత్రుర్యన్నిమిత్తా సర్వానర్థ ప్రాప్తిః ప్రాణినాం॥' (గీ. భా. 3. 37) సర్వలోకశత్రువై, సర్వానర్థములప్రాప్తికి గలుగజేయుచు, శరీరము జీర్ణించుచున్నను జీర్ణింపని దానివలె ననుసరించుచుండుట (స. వే. సి. సా 60), అధికారి లక్షణమగుకాదు.

బాహ్యప్రపంచగత విషయములన్నియు అనర్థదాయకములే, యని గ్రహించు కొనుటకు, 'ఆత్మానాత్మ వివేకేన జ్ఞానం భవతి నిశ్చలం' (న. అ. 20) 'అత్మానాత్మ వివేకేన జ్ఞానం సిద్ధ్యతి నాన్యథా' (న. వే. సి. సా. 518) అనురీతి ఆత్మానాత్మవివేకమే, ఆత్మజ్ఞానమునకు ముఖ్యకారణమై యొప్పారు చున్నది. అందులకు స్థూలాద్యజ్ఞానపర్యంతం కార్యకారణలక్షణం । దృశ్యం సర్వమానాత్మేతి విజానీహి విచక్షణాః' (న. వే. సి. సా. 456) స్థూల భూతములనుండి అజ్ఞానమువరకు, కార్యకారణసంబంధమునగల నశ్వరదృశ్య ములు, అనాత్మయని సూక్ష్మబుద్ధితో గ్రహించి, సద్వివేకమున జింతించి నచో, నోత్పద్యతే వినా జ్ఞానం విచారేణాన్యసాధనైః' (అ. అ. 11) విచారణముచేగాక నితరోపాయములచే జ్ఞానముద్భవింపదనునట్లు,విచారణయే జ్ఞానసాధనము. దానికై 'యథార్థదర్శనం వస్తున్యనర్థస్యాపి చింతనం । సంకల్పస్యాపి కామస్య తద్వ ధోపాయ ఇష్యతే।' (న. వే. సి. సా. 69) వస్తుతత్వమునొక్క- యథార్థమును, దాని అనర్థలక్షణముల చింతనము, సంకల్పములయొక్క- కామనముల మార్గముగానెంచి, నిత్యానిత్య విచారణము గావింపవలెను, 'నిత్యమాత్మస్వరూపం హి దృశ్యం తద్విపరీతగం ।' (అ. అ. 5) ఆత్మయే నిత్యము, అన్యము అనిత్యము అని విచారించి, 'నిత్యానిత్యవివేకశ్చ దేహ క్షణికతామతిః' తద్విచారణముగ దేహాదికము క్షణికమని గ్రహించి, జ్ఞానార్హతకు నొక సోపానము నధిగమించును. 'బ్రహ్మసత్యం జగన్మిథ్యేత్యేవం రూపోవినిశ్చయః । సోయంనిత్యానిత్య వస్తువివేకః సముదాహృతః॥' (వి. చూ. 20) బ్రహ్మమే సత్యము, జగత్తు మిథ్య యను నిశ్చయజ్ఞానమే వివేక మనబడును.

ఆట్లు నిత్యానిత్యపరిశీలనము గావింప, అనిత్యపదార్థముపై హేయతత్వ ముదయించుట సహజము.'తద్వైరాగ్యం జిహాసా యా దర్శనశ్రవణాదిభిః। దేహాదిబ్రహ్మపర్యంతే హ్యనిత్యే భోగ్యవస్తుని॥' (వి. చూ 2.) దేహము నుండి బ్రహ్మదేవునివరకుగల సమస్తానిత్య భోగ్యవస్తువులయందు, దర్శన, శ్రవణ, ధ్యానములందిచ్ఛలేకుండుట వైరాగ్యము. 'బ్రహ్మాదిస్థావరాంతేషు వైరాగ్యం విషయేష్వను। యథైవ కాకవిష్ఠాయాం వైరాగ్యం తద్వి నిర్మలం (అ. అ. 4) బ్రహ్మనుండి స్థావరములవరకుగల సర్వవిషయములందు, కాకి మలమునందిచ్ఛలేనటు ఇచ్ఛలేకుండుటయే నిర్మల వైరాగ్యము. ఇట్లుదయించిన, 'వైరాగ్యస్య ఫలం బోధో బోధస్యోపరతిః ఫలం। స్వానందానుభవాచ్ఛాంతిరేవైషోపరతేః ఫలం॥' (వి. చూ. 420) ఫలము తత్త్వజ్ఞానము. దానిచే ఉపరతి గలుగును. తత్ఫలితముగ స్వస్వరూపానుభవముచే పరమశాంతియు గలుగుచున్నవి. ఈవిధముగ ఫలప్రదమైనది గనుకనే, 'వైరాగ్యబోధౌ పురుషస్య పక్షివత్ పక్షౌ విజానీహి విచక్షణత్వం। విముక్తి సౌధాగ్రతలాధిరోహణం తాభ్యాంవినా నాన్యతరేణ సిద్ధ్యతి॥' (వి. చూ. 378) పక్షికి పక్షద్వయమువలె, మోక్షసౌధాగ్రము నెక్కుటకు వైరాగ్య, జ్ఞానములు, పురుషునకు ముఖ్యములు. ఈ రెండింట నేది లోపించినను మోక్షము సిద్ధింపనేరదు. కాన వివేకముద్వారా అనాత్మ లక్షణముల గ్రహించి, దాని త్యజించుటయే వైరాగ్యమనబడినట్లు స్పష్టపడు

ఈవిధముగా నార్జింపబడిన వైరాగ్యమువలన, 'సదైవ వాసనా త్యాగః శమోయమితి శబ్దితః। నిగ్రహో బాహ్య వృత్తీనాం దమ ఇత్యభిధీయతే॥' (అ. అ. 6) సదా వాసనానిగ్రహము శమమనియు, బాహ్యా ప్రవృత్తి నిగ్రహము దమమనియు తెలుపబడిన శమదమాదికము(ది

యించును 'విరజ్య విషయవ్రాతో ద్రోషదృష్ట్యా ముహుర్ముహుః । స్వలక్ష్యే నియతావస్థా మనసః శమ ఉచ్యతే॥' (వి చూ. 22) విషయేభ్యః పరా వ ర్త్యస్థాపనం స్వస్వగోళకే । ఉభయేషామింద్రియాణాం స దమః పరికీ ర్తి తః' (వి. చూ. 23) జ్ఞానేంద్రియ, కర్మేంద్రియముల, దమ తమ వ్యాపార ముల బ్రవేశింపనీయక, బ్రహ్మమున నై క్యమొనరించుట దమమని నిర్వచనము. 'బాహ్యాలంబనం వృత్తేరేషోపరతిరుత్తమా' (వి. చూ. 24) చంచలమగు మనస్సును నిశ్చలముగజేసి, బాహ్యవిషయములనుండి మరలించి, బ్రహ్మలక్ష్యమునందుంచుట ఉపరతి యగును. అటులే, 'సహనం సర్వదుఃఖానామప్రతీకారపూర్వకం । చింతావిలాపరహితం సా తితిక్ష నిగద్యతే॥' (వి- చూ. 25) శీతోష్ణక్షుత్పిపాసాది ద్వంద్వములచే గలుగు దుఃఖములకోర్చుచు, ప్రతీకారభావములేక యుండుట తితిక్ష యన బడును. 'శాస్త్రస్య గురువాక్యస్య సత్యబుద్ధ్యావధారణా । సా శ్రద్ధా కథితా సద్భిర్యయా వస్తూపలభ్యతే॥' (వి. చూ. 26) శాస్త్ర, గురువాక్యములు సత్యములనెడు నిశ్చయబుద్ధితో నుండుట శ్రద్ధ యగును. 'సమ్యగాస్థాపనం బుద్ధేః శుద్ధే బ్రహ్మణి సర్వదా । తత్సమాధానమిత్యుక్తం' (వి. చూ. 27) బ్రహ్మమునందు ఏకాగ్రముగ, బుద్ధిని స్థాపించి యుండుట సమాధాన మగును. అట్లు వివేకవై రాగ్యముల యనంతరము, శమాది షట్కము అతి ముఖ్యస్థానమునాక్రమించి యున్నది. అందుచేతనే, 'మోక్షస్య కాంక్ష యది వైతవా స్తి త్యజాతి దూరాద్విషయాన్ విషం యథా । పీయూషవత్తో షదీయాక్షమార్జవప్రశాంతిదాంతీర్భజ నిత్యమాదరాత్॥' (వి. చూ. 84) సర్వానర్థమ ల దొలగించి, నిత్యసుఖమునుగూర్చు మోక్షేచ్ఛ గలదేని అనర్థ దాయకమునై న విషమునెట్లు త్యజించెదమో అటులే, భవబంధహేతువు

లగు దేహాది విషయములందాసక్తిని బూర్తిగ విడువుము. మరియు, సంతోషము, దయ క్షమ, ఆర్జనము, ప్రశాంతి, దాంతి యనువానిని, అమృతమువలె నత్యంతాదరమున భజింపుము అని ఆదేశింపబడి యున్నది.

ఇట్లు. సర్వసద్గుణ లక్షణోపేతుడైన సాధకుడు, 'అహంకారాది దేహాంతా న్బంధా నజ్ఞానకల్పితాన్ । స్వస్వరూపావబోధేన మోక్తుమిచ్ఛా ముముక్షుతా॥' (వి. చూ. 28) అజ్ఞాన కల్పిత, అహంకారాది దేహాంతము వరకుగల బంధములలో జిక్కి, అగ్నిచే గాల్పబడుచున్నవానివలె బరితపించుచు, సద్గురు బోధవలన నట్టి బంధమునుండి విముక్తినొంద గలిగెడి తీవ్రేచ్ఛ ముముక్షుత్వము నౌ నిర్వచింపబడినట్లు, మోక్షాసక్తికర్హుడగుచున్నాడు. ఇందులకు రజస్తమోగుణములను క్షీణింపజేసి శుద్ధసత్వమును పెంపొందింపజేయుట ముఖ్యము (సం. వే. సి. సా. 361). అట్టి విశుద్ధ చిత్తమునగల ముముక్షుత్వము సర్వసాధనలకు మూలకారణమై (స. వే. సి. సా. 227), చిత్తప్రసాదమునకు మార్గగామి యగును. సంసారబంధ నిర్ముక్తి నాకాంక్షించుట యను నా ముముక్షుత్వము, (అ. అ 9) 'జన్మభిః కోటిపర్యంతైర్నిర్వృత్తైః పుణ్యకర్మభిః' (మ. వా. ద. 13) కోటిజన్మల గావింపబడిన పుణ్యకర్మలచే శుద్ధాత్మ నొందినవారికే జనించును. అంత కష్టసాధ్యమైన ముముక్షుత్వముయొక్క అపేక్షలేక, ఆత్మజ్ఞానసిద్ధి ప్రాప్తిల వేరదు. కాన విది అవశ్యమవలంబనీయమని వేరుగ వచింప ననావశ్యము.

ఈవిధముగ, బ్రహ్మజిజ్ఞాసాశీలతకు, సాధన చతుష్టయ సంపత్తి అత్యంతావసరమై, సర్వసాధకులకు ముఖ్యానుష్ఠేయమై, తత్త్వజ్ఞానముతో బ్రథమమున నవినాభావసంబంధమున విరాజిల్లుచున్నదని గ్రాహ్యము. ఈ

విషయము, ఎల్లవేదాంత గ్రంథములతోపాటు, శంకరభాష్యము గూడ ప్రతిపాదించుచున్నదనుటకెట్టి సందియమును లేదు.

శ్రవణాదులు

అద్వైతసిద్ధి హేతుభూత సాధనమునుగూర్చి ప్రసంగించుచు, పూర్వము కర్మ, యోగ, భక్తిమార్గములు, అజ్ఞానదశలోమాత్రముపయుక్తమనియు, సాధన చతుష్టయ సంపత్తినార్జించి, 'తపోభిః క్షీణపాపానాం శాంతానాం వీతరాగిణాం। ముముక్షూణామపేక్షోయమాత్మబోధో విధీయతే॥' (అ. బో. 1) వివిధ తపోకార్యములచే పాపరహితులై, శాంత చిత్తులను నిష్కాములను అగు ముముక్షువుల నుద్దేశించియే, ఆత్మబోధయనునట్లు, 'విశుద్ధసత్వస్య తు నిష్కామస్యైవ ...విరక్తస్య ప్రత్యగాత్మవిషయా జిజ్ఞాసా ప్రవర్తతే' (కే. భా. ఉ.) విశుద్ధసత్త్వ బుద్ధులకు, నిష్కామచిత్తులకు, విరక్తులకు, ఆత్మజిజ్ఞాస తెలుపబడుచున్నది అనియు వచింపబడినరీతి, విరక్తులకే అద్వైతజ్ఞాన జిజ్ఞాసకు అర్హత గలుగునని స్పష్టము. అట్టివానికి, 'స్వల్పాపి దీపకణికా బహుళం నాశయేత్ తమః। స్వల్పోపి బోధో మహతీ మవిద్యాం శమయేత్ తథా॥' (స్వా. ప్ర. 50)

స్వల్పమై యుండియు దీపిక, విస్తారమైన చీకటిని దోలుచందము స్వల్ప బోధయే బహుళావిద్యనుగూడ. నశింపజేయగల్గును. ఆజ్ఞానమువలన. 'కర్మిణో వినివర్తంతే ఉపాసకాః, జ్ఞానినో న నివర్తంతే .... ॥' (వే. డిం. 1) కర్మపరులు, ఉపాసనాశీలురు పునః జన్మించెదరుగాని. జ్ఞాని జన్మింపడు అనుచందము పునరావృత్తి యుండదు 'అద్వైతవాదోన్మోక్షస్స్యాత్' (వే. డిం. 18) అద్వైతవాదమువలననే మోక్షము సిద్ధించును.

అట్టి ఆత్మజ్ఞానసిద్ధికి, 'వాక్యార్థశ్రుతిమాత్రేణ సమ్యక్ జ్ఞానం భవిష్యతి' (స. వే. సి. సా. 703) వాక్యార్థశ్రవణముచేతనే జ్ఞానము జనించు నా వాక్యరీతి మహావాక్యార్థ శ్రవణము సద్గురు సన్నిధానమున, నాచరింపవలెను. అట, లోకానువర్తనం త్యక్త్వా స్వాధ్యాసాపనయం కురు॥' (వి. చూ. 271) లోక, దేహ, శాస్త్రవాసనల త్యజించి, మిథ్యాజ్ఞాన ఆపనయనముద్వారమున. బ్రహ్మాత్మైకత్వజ్ఞానమును బొందుటకై (బ్ర. సూ. భా. 1. 1. 4), దశముగాథలో దశమ జ్ఞానమునకే నిరీక్షించుచు, సర్వేతరముల త్యజించురీతి (ఉ. సా. 2. 18. 174), నేకాగ్ర చిత్తమున, 'మోక్షేచ్ఛయా కృతం సమ్యక్పలతి శ్రవణాదికం' (మ. వా. ద. 21) తీవ్ర మోక్షేచ్ఛతో గావింపబడిన శ్రవణాదికము సమ్యక్ఫలితము నొసంగును. పూర్వముండిన, 'మిథ్యాజ్ఞానస్య విచ్ఛిత్తిః సమ్యక్ జ్ఞానేన సిద్ధ్యతి॥' (మ. వా. ద. 30) మిథ్యాజ్ఞానము, సమ్యగ్ జ్ఞానముచే నశించును. ఆ జ్ఞానము 'పదార్థస్య విచారేణైవ నాన్యథా' (మ. వా. ద. 30) యితర మార్గములగాక విచారణమువలననే గలుగును. అట్టి విచారణమువలననే

'అబ్రహ్మాత్వ భ్రమోచ్ఛిత్త్వాత్వహం బ్రహ్మేతి నిశ్చయః । జాయతే' (మ. వా. ద. 2) జీవుడు బ్రహ్మభిన్నమను భ్రమ తొలగి, 'అహం బ్రహ్మ' మను నిశ్చయము జనించును. జ్ఞానముచేతనే అజ్ఞాననాశము గలుగును. అదియు విచారమునసే గలుగును, (వి. చూ. 47). అట్లు జ్ఞానార్జనము గావింపకున్నచో, 'వదంతు శాస్త్రాణి యజంతు దేవాన్ కుర్వంతు కర్మాణి భజంతు దేవతాః । ఆత్మైకత్వబోధేన వినా విముక్తిర్న సిద్ధ్యతి బ్రహ్మశతాంతరేపి॥' (వి. చూ. 6) శాస్త్రముల పఠించినను, దేవతలకు యజ్ఞముల గావించినను, కర్మల నాచరించినను, దేవతల నారాధించినను, ఆత్మైకత్వబోధలేక ముక్తి శత బ్రహ్మకల్పములకైనను సిద్ధింపదు. కావున సమ్యగ్దర్శన నిష్ఠలేనిది, యేదియు సాధ్యము కాజాలదని ముఖ్యతాత్పర్యము.

అట్టి, సమ్యగ్జ్ఞాన ప్రాప్యార్థము, 'బ్రహ్మైవమాచార్యోపదేశ పరంపరయైవాధిగంతవ్యం న తర్కతః .. ' (కే భా. 1. 4) బ్రహ్మము తర్కమునచేగాక, ఆచార్యోపదేశమువలననే సాధ్యమగునుగాన, నా ఆదర్శ గురుసన్నిధానమున జేరి, శ్రవణ మననాదుల గావింపవలెను. 'శ్రవణాదిభి రుద్దీప్తజ్ఞానాగ్నిపరితాపితః । జీవః సర్వమలాన్ముక్తః స్వర్ణవత్ ద్యోతతే స్వయం॥' (ఆ బో. 66) శ్రవణాదికముచే ప్రదీప్తుడై, జ్ఞానాగ్నివలన సముజ్వలత నొంది, సర్వపాప విముక్తుడై, బంగారమువలె జీవుడు ప్రకాశించుటచే (బ్ర. సూ. భా. 3. 4. 51), అవశ్యావలంబనీయములు. శ్రవణ మనగా, 'షడ్విధలింగై రశేషవేదాంతానామద్వితీయవస్తునితాత్పర్యావధార

ణం' (ఆ. వి. 12) వేదాంతముల ప్రతిపాదితమైన, బ్రహ్మవస్తువును షట్లింగములద్వారా గ్రహించుట శ్రవణము నాబడును. అనగా, 'ఉపక్ర మోపసంహారాభ్యాసోఽపూర్వతా ఫలం । అర్థవాదోపపత్తీ చ లింగం తాత్పర్య నిర్ణయే॥' ఉపక్రమోపసంహారములు, అభ్యాసము, అపూర్వత్వము, ఫలము, అర్థవాదము ఉపపత్తి, యను ఆరు లింగములచే, నుపషడ్వాక్యే ములు తాత్పర్యనిర్ణయము గావించుట శ్రవణము ఆగును. అట్లు వినినదాని 'శ్రుతస్యార్థస్యోపపత్తిభిశ్చింతనం మననం' (ఆ వి. 16) అర్థమును, శ్రుత్య నుకూల యుక్తులచే, బలమార్చు చింతించుట మననమగును. మరల, 'విజాతీయ దేహాదిప్రత్యయరహితాద్విజాతీయవస్తు నజాతీయప్రత్యయ ప్రవాహో నిదిధ్యాసనం' (ఆ వి. 8) విజాతీయ విషయమును విడచి, నజాతీయమును అవిచ్ఛిన్నముగ ధ్యానించుట, నిదిధ్యాసనము అనబడును

ఈ విధముగా, 'తద్వద్బ్రహ్మవిదోవదేశమననధ్యానాదిభిర్నశ్యతే । మాయాకార్యతిరోహితం స్వమమలం తత్త్వం న దుర్యుక్తిభిః' (వి. చూ. 67) ఆత్మవస్తు లాభమునకై సద్గురూపదిష్టమార్గమున, ఆత్మానాత్మవివేక పూర్వకముగ, మనన నిదిధ్యాసనాదులచే, మాయా తత్కార్యములైన అహం కారాదులచే గప్పబడియున్న, నిర్మలాత్మతత్త్వమును గ్రహింపవలెను. కుతర్కములచే గానేరదు అను సౌచ్చరికను స్వీకరించి, 'శ్రుతేః శత గుణం విద్యాన్మననం మనసాదపి । నిదిధ్యాసనం లక్షగుణం తతో అనంతం నిష్కల్పం॥' (వి. చూ. 865) శ్రవణము ఉత్తమము. దానికంటె మననము నూరురెట్లధికము. మననముకంటె నిదిధ్యాసనము లక్షమడుంగులధికము.

దానికంటె నిర్వికల్పకసమాధి అనంత ఫలదము. అందుచే 'నిత్యాభ్యాసా దృతేప్రాప్తిర్నృణవేత్సచ్చిదాత్మనః । తస్మాద్బ్రహ్మ నిదిధ్యాసేజిజ్ఞాసుఃశ్రేయసే చిరం॥' (అ. అ. 101) నిత్యాభ్యానములేక, సచ్చిదానందమైన ఆత్మను బొందుటకుగాదు. కాన జిజ్ఞాసువు మోక్షముకారకు, నిత్యము బ్రహ్మనిదిధ్యాసనము గావింపవలయును.

కేవలము శ్రవణమాత్రముచే బ్రహ్మానుభూతి నొందు అర్జునకు, మనన నిదిధ్యాసనాదులపసరములేదు గాని ఆ ప్రజ్ఞలేనివానికవి అవసరము (బ్ర. సూ. భా. 4. 1. 2). 'తత్త్వమసి' అను మహావాక్యశ్రవణముచేతనే, జీవ బ్రహ్మాభిన్నజ్ఞానమనుభూతమగు నమర్జునకు శ్రవణమే చాలునుగాని, యితరులకు గాదు. అందుచే, సాధన చతుష్టయ సంపన్నుడై న అధికారి, గురు సన్నిధానమున, శ్రవణ మనన నిదిధ్యాసనములు గావింపవలసియే యుండును.

అయిన శ్రవణమనగా నేమిः 'నిత్యము క్తత్వవిజ్ఞానం వాక్యాద్భవది' (ఉ. సా. 2. 18. 100) నిత్యము క్తవిజ్ఞానము వాక్యమువలన గలుగును. 'తత్త్వం పదార్థౌ సువిచారణీయౌ సమ్యఙ్మహావాక్యగతౌ ముముక్షుణా । తయోర్వివేకోదయబోధవహ్నిఃసంసారబంధం ప్రవహత్యశేషం ॥' (మ వా. ద. 32) ముముక్షువులచే, మహావాక్యమునగల 'తత్' 'త్వం' పదములయొక్క అర్థము, చక్కగా విచారణీయము. వాని వివేకజ్ఞానము వలన జనించిన బ్రహ్మజ్ఞానాగ్నిచే, సంసారబంధము సంపూర్ణముగా దహింపబడును అనువచనమురీతి, తత్త్వమస్యాది మహావాక్య శ్రవణ,

మనన, నిదిధ్యాసనము, విధింపబడినదిగాని యితర విషయ శ్రవణముగాదని విర్ణయము.

మహావాక్యవిచారమును, వివేకచూడామణి, ఉపదేశసాహస్రి, స్వాత్మనిరూపణ, తత్త్వోపదేశ, సర్వవేదాంతసిద్ధాంత సారసంగ్రహాది గ్రంథముల, శంకరుడు వివరించియున్నాడు. 'తత్వమసి' అనువాక్యమున, సాధకునకు సన్నిహితమును, సులభ గ్రాహ్యమునైన 'శోధితే త్వం పదార్థే హి తత్త్వమస్యాది చింతనం।' (త. ఉ. 22) 'త్వం' పదార్థ శోధనమైనగాని వాక్యార్థము గలుగనేరదు. 'దేహేంద్రియాది ధర్మాన్ యః స్వాత్మన్యారోపయన్ మృషా । కర్తృత్వాద్యభిమానీ చ వాచ్యార్థస్త్వం పదస్య సః' (త. ఉ. 23) మిథ్యాభూతములగు శరీరేంద్రియధర్మముల, నాత్మయందు ఆరోపించుకొని, కర్తృత్వ భోక్తృత్వములయందభిమానము నెవడు వహించుచున్నాడో వాడే 'త్వం' పదమునకు వాచ్యార్థము. వాచ్యార్థమనగా ప్రస్ఫుటార్థము నాబడును. 'దేహేంద్రియాదిసాక్షీ యస్తేభ్యోభాతి విలక్షణః । స్వయంబోధస్వరూపత్వాల్లక్ష్యార్థస్త్వం పదస్య సః' (త. ఉ. 24) శరీరేంద్రియాదులకు సాక్షియు, తదన్యముగ బ్రకాశించువాడును స్వయంప్రకాశుడును ఆగువాడే 'త్వం' పద లక్ష్యార్థము. అట్లే 'వేదాంతవాక్యసంవేద్యం విశ్వాతీతాక్షరాద్వయం । విశుద్ధం యత్ స్వసంవేద్యం లక్ష్యార్థస్తత్పదస్య సః ॥' (త ఉ. 25) వేదాంతవేద్యుడును, విశ్వాతీతుడును, అనినాశియు, అద్వితీయుడును శుద్ధుడును, అగు స్వయంప్రకాశస్వరూపుడే అనగా నీశ్వరుడే, తత్పదమునకు లక్ష్యార్థము. ఈ విధముగ 'తత్' 'త్వం' పదములు జీవ బ్రహ్మైక్యము నుపదేశించుచున్నవి.

ఇట్లు అన్వయించుకొనుటకు ముఖ్యార్థమునగాక, లక్షణావృత్తిచే యీ పదద్వయమునకు ఏకత్వమేర్పడగలదు. లక్షణ త్రివిధము. 'వాచ్యార్థ మఖిలం త్యక్త్వా వృత్తిః స్యాత్ యా తదన్వితే ; గంగాయాం ఘోష ఇతివజ్జహతీ లక్షణా హి సా॥' (త. ఉ. 33) వాచ్యార్థమును వదలువృత్తి జహల్లక్షణ-ఎట్లనగ, గంగలో పల్లె యనుచోట, గంగను త్యజించి గంగా తీరమును గ్రహించుట యగును. మరల 'వాచ్యార్థమపరిత్యజ్య వృత్తిరన్యా ర్థకే తు యా । కథితే యమజహతీ శోణోఽయం ధావతీతి వత్ ॥' (త. ఉ. 36) వాచ్యార్థమును త్యజింపక అన్యార్థమును గ్రహించుట అజహల్లక్షణ. ఎరుపు పరుగిడుచున్నది: ఎరుపు శబ్దమును పరిత్యజించి, ఎర్రని గుర్రమును గ్రహించుట యగును. 'వాచ్యార్థస్యైక దేశం చ పరిత్యజ్యైక దేశకం । యా బోధయతి సా జ్ఞేయా తృతీయా భాగలక్షణా॥' (త. ఉ. 37) వాక్యార్థమునందలి ఒక భాగమును వదలి మరియొక భాగమును బోధించునదియే మూడవది యగు భాగ త్యాగలక్షణ అనగా జహదజహల్లక్షణము. 'సోయం విప్రః' అను వాక్యమున, ఆ యా కాలములకు గల విరుద్ధ ధర్మముల త్యజించి, బ్రాహ్మణ వ్యక్తినే గైకొనుట యగును. అట్లే 'తదైవ ప్రకృతే తత్త్వమసీత్యత్ర శ్రుతౌ శ్రుణు । ప్రత్యక్త్వాదీన్ పరిత్యజ్య జీవధర్మాం స్త్వమః పదాత్॥ సర్వజ్ఞత్వ పరోక్షాదీన్ పరిత్యజ్య తతః పదాత్ । శుద్ధం కూటస్థమద్వైతం బోధయ త్యాదరాత్ పరం॥' (త. ఉ. 40, 41) అట్లే 'తత్త్వ మసి' వాక్యమున, 'త్వం' పదవాచ్యుడగు జీవుని ధర్మములగు ప్రత్యక్ మొదలైన వానివదలి, 'తత్' పదవాచ్యుడైన ఈశ్వరుని సర్వజ్ఞత్వము, పరోక్షత్వాది ధర్మముల

మిమి. శ్రుతి, ఆదరమున శుద్ధమును, కూటస్థమును, అగు అద్వైత
మిమ్మలనే బోధించుచున్నది. ఈ విధముగా తత్త్వమసి మహావాక్యము జీవ
బ్రహ్మైక్యమును బోధించుచున్నది. ఈ రీతిగ, మహావాక్య శ్రవణా
మిలచే జీవబ్రహ్మైక్యమును 'అహం బ్రహ్మేతి వాక్యార్థబోధో యావద్దృఢీ
భవేత్ । శమాదిసహితస్తావదభ్యసేచ్ఛ్రవణాదికం॥' (వా. వృ 19)
దృఢపడినంతవరకు శమాది షట్కసంపత్తి నార్జించి, శ్రవణ మనన నిది
ధ్యాసనములు గావింపుమనియు ఆదేశము.

'త్వం' పదార్థ నిర్ణయమునకై, పంచకోశాదిక విచారము గావించి.
నేతి నేత్యాది దృష్టితో నవి ఆత్మేతరములని నిర్ణయించి, త్రోసివేసి,
'తత్' 'త్వం' పదైక్యత్వమును పొందవలయును.

పంచకోశ నిరాసము

'సదేరుపని పూర్వస్య క్విపి చోపనిషద్భవేత్ । మండీకరణభావాచ్చ గర్భాదేశ్చాకనా త్తధా॥' (ఉ. సా. 2. 1. 6) 'సద్' ధాతువునకు, శిథిలీకరణము ప్రాణము, నాశనము, అని అర్థతయము గలదు. ఉప+ని+సద్+క్విప్=ఉప, ని, అను ఉపసర్గలతోగూడిన సద్ధాతువుపైన 'క్విప్' అను ప్రత్యయమును చేర్చగ 'ఉపనిషత్' అను పదము ఏర్పడుచున్నది. నిత్య నిరంతర బ్రహ్మజ్ఞాననిష్ఠ గలవారికి, గర్భ, జన్మజరాదుఃఖమును బోగొట్టు ననియు. జిజ్ఞాసువునకు బ్రహ్మమును నిశ్చయముగ సాక్షాత్కరింపజేయు ననియు, తత్త్వవేత్తలకు గర్భవాసాది దుఃఖమును బోగొట్టును అనియు, త్రివిధాన్వయములు గలవని, శంకరునిచే దీర్ఘానింపబడియున్న ఉపనిషత్పంచయములో, ముఖ్యస్థానము నలంకరించియున్న బృహదారణ్యకమున గల 'ఏష నేతి నేత్యాత్మా।' (2. 3, 6) అను ప్రధానవాక్యము ననుసరించి, జ్ఞానమార్గ, జ్ఞానసిద్ధులు వ్యవహరించుచుంటిని, ప్రత్యక్షము. అదాని ననుసరించి శంకరుడును, 'సోఽధ్యాసో నేతి నేతీతి ప్రాప్తవ త్ప్రతిషిధ్యతే' (ఉ. సా 2. 18 21) శరీరములో నాత్మకు అధ్యాసము సత్యముగ దోచుట గాంచి, 'నేతి నేతి' అను విచారణముచే నది విచారింపబడుచున్నదనియు, నటులే 'అహం కర్తాఽఽత్మని న్యస్తం చైతన్యే కర్తృత్వాది యత్, నేతి నేతీతి తత్సర్వం సాహం కర్తా నిషిధ్యతే॥' (ఉ. సా. 2. 18. 25)

చిద్రూపమైన ఆత్మయందు, జీవునిచే ఏ కర్తృత్వాదికము ఆరోపింపబడినదో ఆ సర్వము ఇదికాదు ఇదికాదు అని, అహంకారముతోగూడ నిషేధింపబడును అనియు, 'నిషిధ్య నిఖిలోపాధీన్ నేతినేతీతి వాక్యతః॥' (ఆ. బో. 30) శరీరేంద్రియములు ఆత్మకాదు. అను నేతి నేతి శ్రుతివాక్యములు శరీరాది సర్వోపాధుల నిషేధ మొనరించుచున్నవి, అను వాక్యములద్వారము. 'నేతి నేతి' వాక్యద్వయ విధానము నాశ్రయించి, ఆత్మపై సధ్యస్తమై యున్న నిఖిలోపాధినిరాసము గావించుచున్నాడు.

అట్లు ఆత్మపై ఆధ్యస్తమై, ఆత్మలక్షణముల మరుగుపరచి, ఆత్మ తరగుణముల బైకి దోపింపజేయు (పూర్వోక్త విధానమున) ఆవరణ, విక్షేపరూప మాయాశక్తులలో, ఆవరణము సూక్ష్మవృత్తి 'అహం' రూపాత్మకమైయొప్ప, విక్షేపము మాత్రము స్థూలమై, 'మమ' రూపమై శరీర త్రయమై, కోశపంచకమై విరాజిల్లుచున్నది. తత్త్వమస్యాది మహావాక్య విచారణమునకు ఫలితాంశమైన 'దేహో నాహం అచేతనోఽయ మనిశం కుడ్యాదివన్నిశ్చితో, నాహం ప్రాణమయోఽపి వాధృతిధృతో వాయుర్యథా నిశ్చలః, సోఽహం నాఽపి మనోమయః కపిచలః కార్పణ్యదుష్టో న వా, బుద్ధిర్బుద్ధకువృత్తికేవ కుహనా నాజ్ఞానమంధంతమ॥' (ప్రౌ. అ. 8) కుడ్యాదికమువలె అచేతనమగు దేహమును నేగాను. అది స్పష్టము. కొలిమితిత్తివలె వాయుపూరితమైన ప్రాణమయకోశమునుగూడ నేగాను. కార్పణ్యదుష్టమగు మనోమయమునుగూడ నేను గాను. కుత్సితబుద్ధియైన విజ్ఞానమయకోశమునుగూడ కాను. అంధకారబంధురమైన ఆనందమయ మైనకూడ నేను కాను అను అపరోక్షజ్ఞానసిద్ధికై, 'దేహాదివంచకోశస్థా

యా సత్తాప్రతిభాసతే। సా సత్తాఽఽత్మా న సందేహః ఇతి వేదాంత డిండిమః॥' (వే. డిం. 50) అన్నమయాది పంచకోశముల గోచరించెడు సత్తారూపమే ఆత్మ, సందేహము లేదు అను వేదాంత డిండిమ నిశ్చయమును గ్రహించి, 'పంచానామపి కోశానాం మాయానర్థవ్యయోచితా। తత్సాక్షీ బ్రహ్మవిజ్ఞానం - - ॥' (వే. డిం. 79) అనుకీతి ప్రత్యక్షగోచరమైన యీ పంచకోశములు మాయ యనియు, అనర్థదాయకములై అనిత్యము లనియు, వీనికి బ్రహ్మము సాక్షి అనియు గ్రహించి, ఆ పంచకోశస్థమైన ఆత్మ తానే యనియు, కావున ఆ బ్రహ్మము 'అహం బ్రహ్మాస్మి' అను మహావాక్యార్థమున దానే అనియు విచారించుటకు, తైత్తిరీయక శ్రుతి ననుసరించి పంచకోశవిచారణమును, అంత వాని నిరాకృతియు శంకరుడు, తన భాష్యగ్రంథములమాత్రమేగాక ప్రకరణగ్రంథములగూడ, బలుతావుల గావించి, ఆవరణ విక్షేపరూప మాయానిరూపము నొనర్చి, సువిస్పష్ట ఆత్మాపరోక్షమును బ్రసాదించి యున్నాడు.

శంకర గ్రంథరత్న చూడామణియైన 'వివేకచూడామణి' యీ విచారణమును 160వ శ్లోకమునుండి 225 శ్లోకములవరకు వివరముగా గావించి యున్నది అందలి తాత్పర్యమును మాత్రము గ్రహించెదముగాక :

'కోశైరన్నమయాద్యైః పంచభిరాత్మా న సంవృతోభాతి। నిజశక్తి సముత్పన్నైః శైవలపటలైరివాంబు వాపిస్థం॥' (వి. చూ. 151) బావి యందు నీటివలన బెరిగిన నాచు, నీటి నెట్లు మాటువరుచునో అట్లు ఆత్మ శక్తియైన అవిద్యచే నుత్పన్నమైన అన్నమయాది పంచకోశములు, ఆత్మను

బూర్తిగ నాచ్ఛాదించుచుండుటచే నాత్మ ప్రకాశింపకున్నది. ఆ కూపస్థ శుద్ధ జలములకై, ఆ నాచును బ్రక్కకు దొలగింపవలసినట్లు, 'పంచానామపి కోశానామపవాదే విభాత్యయం శుద్ధః। నిత్యానందైకరసః ప్రత్యగ్రూపః పరం స్వయంజ్యోతిః॥' (వి. చూ. 158) ఆవిధముగ ఆత్మను మరుగుపరచుచున్న పంచకోశములను. అన్వయ వ్యతిరేకములచే నిషేధింపగా. నిత్యానందైక రసస్వరూపుడును, జన్మాదిరహితుడును, స్వయంప్రకాశ మానుడునునై, ప్రత్యగ్రూపుడై న పరశుద్ధాత్మ ప్రకాశించును. ఈవిధముగ 'దృశ్యపర్గాత్ ప్రత్యంచ మాత్మానం... వివిచ్య తత్ర ప్రవిలాప్య సర్వం తదాత్మనా తిష్ఠతి యః స ముక్తః॥' (వి. చూ. 155) దృశ్యనర్గమునందు సర్వనూత్రాత్మయై, త్రితయసంబంధరహితుడై కర్తృత్వాది ధర్మశూన్యుడై యుండు ఆత్మను, పంచకోశములనుండి వేరుపరచి, దృశ్యముల లయింపజేసి, ఎవడు స్వస్వరూపమున సుస్థిరుడగునో, వాడే ముక్తుడు.

'దేహోఽయమన్నభవనోఽన్నమయస్తు కోశశ్చాన్నేన జీవతి వినశ్యతి తద్విహీనః। త్వక్చర్మమాంస రుధిరాస్థి పురీషరాశిర్నాయం స్వయం భవితుమర్హతి నిత్యశుద్ధః॥' (వి. చూ. 156) ఈ స్థూలశరీరము, అన్నము వలన నుత్పన్నమై, అన్నమువలన జీవించుచు, అన్నములేనిచో నశించునది గాన అన్నమయకోశము నాబడును ఈ దేహము త్వక్చర్మమాంస రక్తాస్థి పురీష సముదాయముచే హేయమై నశ్వరమైనది. అట్టిదేహము నిత్యుడును శుద్ధుడును అగు ఆత్మ కాజాలదు. ఈ దేహము ఉత్పత్తికి బూర్వముగాని, మరణానంతరముగాని లేదు, అనుక్షణము వికారముజెందును. జడముకాన,

నని ఆత్మ ఎట్లగును ? (167). ఈ దేహము కరచరణాద్యవయవ సంయుక్తము. ఆత్మ నిరవయవము. శరీరము జడముగాన నియమ్యము. ఆత్మ నియంతకాన శరీరము ఆత్మ కాదుగదా (168). స్థూలమై, షడ్భావవికారమై గమనాదిక్రియోపేతమై, బాల్యాద్యవస్థల గలిగిన యీ దేహము, ఆత్మ ఎట్లగును ? (169) మలినమైన శరీరము నిర్మలాత్మయగునా ? (160). కావున 'దేహాత్మధరేవనృణామసిద్ధియాం జన్మాదిదుఃఖప్రభవస్య బీజం । యత స్తత స్త్వం జహి తాం ప్రయత్నాత్ త్యక్తే తు చిత్తే న పునర్భవాశా॥, (వి. చూ. 166) భ్రాంతిచే గలిగెడు దేహాత్మబుద్ధియే, నరులకు, జన్మమరణాది దుఃఖములకు బీజము కాన, శరీరాధ్యాసముగలవానికి భవసాగరమగ్నత గలుగుచునే యుండును. కావున, సర్వప్రయత్నములచే, దేహాత్మబుద్ధిని విడువుము. అట్లాచరించిన బునర్జన్మభయము ఎంతమాత్రము లేదు అని శంకరుడు, అన్నమయకోశమిమాంస గావించి, హెచ్చరించి యున్నాడు.

అటులే 'కర్మేంద్రియైః పంచభిరంచితోయం ప్రాణోభవేత్ప్రాణమయస్తుకోశః । యేనాత్మవానన్నమయోఽన్నపూర్ణః ప్రవర్తతేఽసౌ సకలక్రియాసు॥' (వి. చూ. 167). వాగాది పంచకర్మేంద్రియములతో గూడిన ప్రాణమే, ప్రాణమయ కోశము దీనిచే అన్నమయకోశము అన్నపూరితమై, అహంప్రతీతికి విషయమై, గమనాదిక్రియల బ్రవర్తించుచున్నది. కాన అన్నమయమువలె నిదియు నాత్మ కానేరదు. ప్రాణమయము వాయువికారముగదా ! కాన అనాత్మయే వాయువునకువలె ఆత్మకు గమనాగమనములు గలవా? ప్రాణమయము పరాధీనముకావుట ఎట్లును ఆత్మ కానేరదు. (168).

మరియు 'జ్ఞానేంద్రియాణి చ మనశ్చ మనోమయః స్యాత్ కోశో మమాహమితివ స్తువికల్ప హేతుః । సంజ్ఞాది భేదకలనాకలితో బలీయాం స్తత్పూర్వకోశమనుపూర్వ విజృంభతేయః॥' (169) శ్రోత్రాది, పంచ జ్ఞానేంద్రియములను మనస్సునుగూడి, మనోమయకోశమగును. మనస్సు ప్రధానమగుటచే నానామము గలిగెను. ఇది అహం మమాది వస్తుకల్పన మునకు హేతువగును. నామజాత్యాది భేదకల్పనమున బలీయమై ప్రాణ మయమును వ్యాపించి విజృంభించును. పంచేంద్రియ సహాయమున, విషయ వాసనలచే, బోషింపబడుచుండును. కాని మనస్సు అవిద్యగాన, పరిణమించి, సంసారరూపము నొందుచున్నది. కర్తృత్వ భోక్తృత్వాదులు దీనిచే నభివృద్ధి గాంచును. మనస్సులేయింప, నివి అదృశ్యముగదా : ఇదియే, జీవుని బంధ మోక్షములకు కారణము. వాయువుచే నరుదెంచిన మేఘములు, ఆ వాయువుచే దూరమగుట స్పష్టము. అటులే 'దేహాది సర్వవిషయే పరికల్పనా రాగం బధ్నాతి తేన పురుషం పశువద్గుణేన । వైరస్య మిత్ర విషవత్సు విధాయ పశ్చా దేనం విమోచయతి తన్మన ఏవ బంధాత్॥' (175) దేహాదిక సర్వవిషయములందును మనస్సు ననురాగమును గల్పించి, పశువును బంధించు త్రాటివలె జీవిని రాగపాశముచే గట్టి, మరల నా విషయములందు విషమువలె నిరసనమును గల్పించి, పురుషుని బంధమునుండి ఆ మనస్సే దొలగించుచున్నది కాన 'తస్మాన్మనః కారణమస్య జంతోర్బంధస్య మోక్షస్య చ' (176) జీవుని బంధమునకును, మోక్షమునకు, మనస్సే కారణము. బంధహేతువగు యీ మనస్సు 'అతః ప్రాహుర్మనోఽవిద్యాం పండితా స్తత్త్వదర్శినః' (182) కాన అవిద్య యని, తత్త్వదర్శకులైన అను

శవజ్ఞులు వాకొందురు. కావున 'మనోమయో నాపి శవేత్పరాత్మా' (185) మనోమయము గూడ పరమాత్మ గానేరదు. అది ఆద్యంతములు వృద్ధి క్షయములు గలిగి, ఆత్మకు దృశ్యమగుచున్నది. ఆత్మ అట్లు కాదుకదా ।

ఇక విజ్ఞానమయకోశమును పరిశీలింపగా, 'బుద్ధిర్బుద్ధీంద్రియైః సార్ధం న వృత్తిః కర్తృలక్షణః । విజ్ఞానమయకోశః స్యాత్పుంసః సంసారకారణం॥' (186) క్షణిక విజ్ఞానరూపమగు బుద్ధి, జ్ఞానేంద్రియ సహితముగను, వాని వృత్తులతోడను, కర్తృత్వాహంకారములతోడనుగూడి నిజ్ఞానమయకోశమగును. ఇదియే జీవుని కర్తృత్వాదికమునకు కారణము. వానిచే సుఖదుఃఖాదుల జీవునకొసంగును. ఈ విజ్ఞానమయమే జీవ స్వరూపము. దీనికి పశుపక్ష్యాది జన్మలు, పరలోక గమనాదులు, జాగ్రదాది యవస్థలుండి, సుఖదుఃఖములు గలుగుచుండును (189) ఇది పరాత్మకు సన్నిహితమగుటచే ప్రకాశమానమై, దేహేంద్రియాదుల ప్రకాశింపజేయుచు, వానితో దాదాత్మ్యభావమున వర్తించుచుండును. ఇది ఆత్మకుపాధి (90). అందుచేత 'అతో నాయంపరాత్మాస్యాద్విజ్ఞానమయ శబ్దభాక్ । వికారిత్వా జ్జడత్వాచ్చ పరిచ్ఛిన్నత్వహేతుతః । దృశ్యత్వాద్వ్యభిచారిత్వాన్నిత్యో నిత్య ఇష్యతే' (208) విజ్ఞానమయకోశము పరాత్మకాదు. ఇది వృద్ధిక్షయాది వికారములు గలిగి, జడమై పరిచ్ఛిన్నమై, దృశ్యమై, అనేక దేశస్థముగాన అనిత్యము. ఆయినచో నది పరాత్మ ఎట్లు అగును ।

పంచమమైన ఆనందమయకోశమో: 'ఆనందప్రతిబింబ చుంబిత తనుర్వ్యక్తిస్తమోజృంభితా । స్యాదానందమయః' (209) తమోగుణ

పరిణామమగు ఆనంద ప్రతిబింబయుక్త సూక్ష్మాంతఃకరణవృత్తి, ఆనంద మయకోశము అగును అది 'ప్రియాదిగుణకః' ప్రియ మోద ప్రమోదాది గుణభూయిష్టము 'ఇష్టాకారాభోదయః' ఇష్టవస్తు సంప్రాప్తమున బుట్టుదును. 'పుణ్యస్యానుభవే విభాతి' పుణ్యపురుషులకు పుణ్యఫలానుభవ రూపము. 'కృతినామానందరూపః స్వయం భూత్వా నందతి' అంతర్ముఖులకు స్వయముగ నానందరూపమై, ప్రసన్నుల చేయును. అయినను 'సైవాయమానందమయః పరాత్మా' (211) ఈ ఆనందమయకోశము గూడ ఆత్మకాదు. తమోగుణరూప ఉపాధి గలది గనుకను, అది ప్రకృతి పరిణామమగుటచేతను, సుకృతకర్మ ఫలానుభవముగలది యగుటచేతను, నానా విధ వికారములు గలది యగుటచేతను అది, ఆత్మ ఎట్లగును? ఆత్మ మీన కతీతమగదా!

ఈ విధముగ 'పంచానామపి కోశానాం నిషేధే యుక్తితః కృతే! తన్నిషేధావధిః సాక్షీ బోధరూపోఽవ శిష్యతే॥' (212) యుక్తి, శ్రుతులచే అన్నమయాదికోశ పంచకమును నిషేధింపగా, సర్వసాక్షియు బోధస్వరూపుడును అగు, పరమాత్మ శేషించును. ఆ పరమాత్మ 'స్వయం జ్యోతిః పంచకోశ విలక్షణః అవస్థాత్రయసాక్షీ సత్ నిర్వికారో నిరంజనః! సదానందః' (213) అగుటచే సర్వముముక్షువులచే నతడు, 'సాత్మత్వేనన స విజ్ఞేయః' (213) స్వాత్మ యనియే బండితులచే గ్రహింపబడవలెను. ఈ విధమున పంచకోశ నిరాసముతో స్థూల సూక్ష్మ కారణరూప శరీర త్రయముగూడ, నిరాకరింపబడుచున్నది.

ఎట్లనగా 'స్థూల స్త్వన్నమయో దేహస్సూక్ష్మ: స్యాద్వాసనామయ:। మూలాజ్ఞానం యత్తదేవ శరీరం కారణాభిధం॥' (మ. వా. ద. 284) అన్నమయముచే జనించి, దానిచే అభివృద్ధిగాంచు దేహము స్థూలశరీరము. వాసనామయమైనదీ సూక్ష్మశరీరము, మూలజ్ఞానము కారణదేహముగాన వాని నిరాసమనగా, వాని నాశనముగాక 'నాహం మమేదమిత్యాది ప్రత్యయ: పరబోధనాత్। యదాభవతి సూక్ష్మస్య తదా నాశ ఇతీష్యతాం॥' (మ.వా.ద. 289) నేను నాది అను సంకల్పములు, ఎప్పుడు స్వాభావికములుగ గలుగవో, పరులచే దెలుపబడినప్పుడుకూడ నియతముగ గలుగవో, అప్పుడు సూక్ష్మశరీరము నశించినట్లగును 'కారణస్యాపి సూక్ష్మస్య వినాశే సతి వర్షణ:' (మ. వా. ద 290) సూక్ష్మశరీర నాశ లక్షణము గ్రహింప, కారణశరీరముగూడ నశించెనని నిర్ణయము. అట్లు యీ దేహత్రయ నిరాసము గలుగకున్నచో 'మూఢో నానాయోనిషు జాయతే॥' (అద్వై.అ.44) నానాగర్భముల, నా అజ్ఞాని జనించుచుండును. కాక 'అవిద్యకం శరీరాది దృశ్యం బుద్బుదవత్ క్షరం' (ఆ. బో. 31) శరీరాది దృశ్యములు అవిద్యా కల్పితము లనియు, 'ఏతద్విలక్షణం విద్యాదహం బ్రహ్మేతి నిర్మలం' (ఆ. బో. 31) వీనికి విలక్షణమైనవాడను నేను, నిర్మల బ్రహ్మస్వరూపుడ ననియు, 'నాహం దేహో న మే దేహ: కేవలోహం సనాతన:' (బ్ర. అ. 28) అనియు, నారూఢ తన్మయుడై యుండువానికే బునరావృత్తిరహిత మైన కైవల్యము కరతలా మలకము. 'తస్మాద్దేహత్రయం సద్భిస్తత్తత్సా

ధనాష్టయా । విధ్వంస్య తాం ప్రయత్నేన నిర్మాణసుఖసిద్ధయే॥' (మ. వా. ద. 202) కాన, సత్పురుషులు, ఆయా సాధనముల నభ్యసించుటచే, స్థూలాది శరీరముల మూడింటి, మోక్షసుఖప్రాప్తికై ప్రయత్నముతో నశింపజేయుదురుగాక ।

అంత నీ శరీరత్రయముతో, సత్యబంధముగల జాగ్రదాది అవస్థా త్రయముగూడ నిరాసమొందింపబడి, 'స్వప్న నతోన్యథాఽబోధాద్దేహాత్మ త్వం తథైవ చ। ప్రత్యక్షాదేః ప్రమాణత్వం జాగ్రత్ స్యాదాత్మవేదనాత్॥' (ఉ. సా. 2 1 .5) ప్రబోధము కలుగువర్యంతము స్వప్నము సత్యమగు నట్లు ప్రబోధపర్యంతము దేహమే, యాత్మ యనుకొనుట సత్యమగును. అట్లు జ్ఞానము కలుగునంతవరకు ప్రత్యక్షాదికము ప్రమాణమగునుగాని, పిమ్మట కాదు అను దృఢజ్ఞానము గలుగును. అనగా స్వాప్నద్వైతవదేవ జాగ్రతమపి ద్వైతం మనోమాత్రకం మిథ్యేత్యేవ విహాయ సచ్చిదమలం స్వానైకరూపోస్మ్యహం ।' (ప్రౌ. అ. 9) స్వప్నమున ననుభవింపబడు ద్వైతమువలెనే, జాగ్రదనుభూత ద్వైతముగూడ మనఃకల్పనమే. కాన, దీని మిథ్యగా గ్రహించి, త్యజించి, సచ్చిదమల స్వరూపముననే నెలకొని యుండనగును. అట్టి స్థితి నున్నవాడు, 'నిర్ద్వైతస్య న హేయమన్యదపి వా నో వాప్యుపే యాంతరం శాంతోఽద్యాస్మి విముక్తతోయ విమలో మేఘో యథా నిర్మలః॥' (ప్రౌ. అ. 10) ఈ జ్ఞేయ సముదాయము నా స్వరూపమే యని ఎరిగి, వాయువులేని మహాసాగరమువలె ప్రౌఢుడనై, గంభీరుడనై యుందునను శ్లోకముక్తి, అతిప్రశాంత, గాంభీర్య మాధుర్యస్థితి తత్ జ్ఞాని

యుండును. అవును, స్వప్నపురుషుని సుఖదుఃఖాదులు, జాగ్రత్పురుషుని అంటనేరవుగదా! (అ. ఆ. 45). స్వప్నదృశ్యములు తత్కాలమున సత్యములై దోచి, జాగ్రత్తులో నసత్యములగునట్లు జాగ్రత్తులోని సర్వము తురీయమున నదృశ్యముగదా అట్లు, ఆవస్థాదులగూడ నతీతించుట గ్రమన్యాయమున నేర్పడును. దానికై తీవ్రయత్నము గూడ అత్యవసరమని మున్నే వక్కాణింపబడియున్నది.

ఈవిధముగ 'త్వం' పదార్థ శోధనమునకై శ్రవణానంతర మననము గావించి, 'బంధస్య హేతుర్మలినం రజోగుణో మోక్షస్య శుద్ధం విరజస్త మస్కం' (వి. చూ. 176) రజో గుణ సంపర్గముచే మనస్సు మలినమై, బంధహేతు వగుచున్నది. కాని రజస్తమములనుండి దూరమై, శుద్ధ సత్వ ప్రధానమగుచున్నదై, మోక్షకారణమగుచున్నదని ఎచింపబడునట్లు, పై శ్రవణ మననములచే జిత్తము శుద్ధమై, అనగ సత్వప్రధానమై 'ప్రకాశ రూపిణీం సత్వశక్తిం' (స వే.సి.సా.380) అనురీతి ప్రకాశస్వరూపమై, యతడొప్పారును. అట్టి సత్వభావము గలుగగా 'ప్రసాదస్తేన జాయతే। ప్రసన్నేసతి చిత్తేఽస్య ముక్తిః సిధ్యతి-' (స వే. సి. సా. 181) దానిచే ప్రసాదస్థితియు, నా ప్రసన్నత్వముచే ముక్తియు గలుగును అనురీతి, సాధకుని స్థితిలో నొక స్థిరత్వము, ఏర్పడుచున్నది. అట్టి శుద్ధ సత్వగుణ విభూషితమైన నిస్సంశయావస్థయే విదిధ్యాసనస్థితి యననగును. జ్ఞానమార్గా వలంబకుడు, యిట్లు శ్రవణ, మనన, నిదిధ్యాసనముల ద్వారమున, గుణ ద్వయము నతీతించి, మూడవదియైన సత్వమున గాలిడుటయేగాక, గ్రమ మున నీ త్రిగుణములును సత్వముతోసహా 'ప్రకృతిసంభవ' (స. అ. 30)

ములని గ్రహించి, ఈ మూడును మిథ్యయనియు, నటులే 'త్రయమేవం భవేన్మిథ్యా గుణత్రయనినిర్మితం' (ఆ. అ. 58) త్రిగుణనిర్మిత అవస్థా త్రయముగూడ మిథ్య యనియు, దానైన ఆత్మసర్వాతీతమనియు బరమార్థ మును గ్రహించి నిత్యానందస్థితి నుండును.

ఈవిధముగ, స్వస్వరూపసంధానమును గరతలామలకము నొనరించు జ్ఞానమార్గము. కర్మాది సర్వేతర మార్గముల గంటె సర్వోత్తమముగ నింతవరకు గ్రహించియున్నారము. అందుచే 'జాయత ఇతి జ్ఞానం' తెలియబడునది అను కర్మవ్యుత్పత్తి ననుసరించి స్వస్వరూప జ్ఞానసిద్ధికి 'జాయతేఽనేన జ్ఞానం' దీనిచే దెలియబడునో అను కరణవ్యుత్పత్తి ప్రకారము (ఉ. సా. 2. 18, 56), బాహ్యాకారభేదబుద్ధి నివృత్తి రూపజ్ఞాన మార్గము (గీ. భా 18 50) ముఖ్యము. ఈ మార్గమున, 'పండా ఆత్మ విషయాబుద్ధిర్యేషాం తే హి పండితాః॥' (గీ భా . 11) ఆత్మవిషయ జ్ఞానము గలిగిన పండితులుగా సాధకులు రూపొంద నవకాశమొసగు చున్నది. 'పదయోరైక్య బోధస్తు జ్ఞానవిజ్ఞానసంజ్ఞితం। ఆత్మానాత్మవివేకస్య జ్ఞానమాహుర్మనీషిణః॥' (న. అ. 47) తత్' 'త్వం' పదైక్యబోధమే జ్ఞానము, విజ్ఞానము. అనగా ఆత్మానాత్మవివేకజ్ఞానమే జ్ఞానము. జ్ఞాన మార్గము గమమ్యు, ఆత్మానాత్మవివేక ద్వారమున గలిగిన విరాగ శమాదిర ముముక్షుత్వముల యనంతర జీవ బ్రహ్మైక్యానుభూతియే యని, పూర్వము గాంచియున్నాము కావున 'ఉద్ధరే త్సంసారసాగరే నిమగ్నమాత్మనాత్మా నం' (గీ. భా. 6. 5) సంసార సాగరి మగ్నమైయున్న ఆత్మను ఆత్మచే

నుద్ధంచురీటకు 'ఆత్మైకవిజ్ఞానమే' (కఠ. భా. 2. 8) కారణముగాన, అజ్ఞాన ముచే 'అమృతత్వం ప్రాప్యతే (కే.న భా.2) 'అమృత త్వసిద్ధి గలుగును. కాపున, యీ జ్ఞానముచే 'సంసారబీజమజ్ఞానం కామకర్మ ప్రవృత్తికారణ ముశేషతో నివర్తతే' (కేన. భా. ఉ.) కామకర్మ ప్రవృత్తికారణమైన, సంసారబీజమైన, అజ్ఞానము పూర్తిగ నివర్తించును గాన, అది 'నిఃశేయ సహేతుత్వం' (గీ. భా. 18. 66) నిశ్శేయసకారణమై, యుండుటచే 'జ్ఞాన నిష్ఠా సుసంపాద్యం' (గీ. భా. 18. 50) జ్ఞాననిష్ఠను సంపాదింపవలెను. ఈ జ్ఞానమార్గముచేతమాత్రమే, న పునర్దేహ మాదధతే' (గీ భా. 13. 34) పునఃదేహప్రాప్తిరూప జననము గలుగదు. ఋద్ధికారణమైన సర్వేతర మార్గములకంటె 'బ్రహ్మజ్ఞానమత్కృష్టతమం' (గీ. భా. 9. 2) యీ బ్రహ్మజ్ఞానమే సర్వోత్కృష్టము. అది అనేక జన్మ సముపార్జిత సంచిత కర్మముగూడ నశింపజేయును. అందుచే 'కేవలాదేవ జ్ఞానాన్మోక్ష ఇత్యేషార్థో నిశ్చితో గీతాసు సర్వోపనిషత్సు చ' (గీ. భా. 3. 1) జ్ఞానయోగముచేత మాత్రమే మోక్షమని గీతాశాస్త్రమునందును, సర్వోపనిషత్తులందును నిశ్చ యింపబడినదని శంకర తీర్మానము. 'అజ్ఞానస్య నివృత్తిస్తు జ్ఞానేనైవ కర్మణా' (స. వే. సి. సా. 510) అజ్ఞాననివృత్తి కర్మచేగాక జ్ఞానముచేతమాత్రమే యగుననియు, 'మోహనివృత్తౌ జ్ఞానం సహాయం' (స్వా వి. 70) మోహరూప అవిద్యా నివృత్తి, జ్ఞానాపేక్షచేగదా అగునది, అది యితర మార్గముల నలభ్యము. కావు ననే 'అజ్ఞానసర్పదష్టస్య బ్రహ్మజ్ఞానౌషధం వినా । కిమువేదైశ్చ శాస్త్రైశ్చ కిము మంత్రైశ్చ కిమౌషధైః॥' (వి. చూ. 63) అజ్ఞాన సర్పగ్రస్తునికి బ్రహ్మజ్ఞానరూప

దివ్యౌషధముగాక ఇతరములు వ్యర్థము. వేదశాస్త్రములు, మంత్రజపాదులు ఔషధములు ఎందులకు ? అవి 'వాగ్వైఖరీ శబ్దఝరీ శాస్త్రవ్యాఖ్యాన కౌశలం । వైదుష్యం విదుషాం తద్వద్భుక్తయే న తు ముక్తయే ॥' (వి చూ. 60) వాక్చాతుర్యము, భాషా కౌశలము, వ్యాఖ్యాన పాటవము, పాండిత్యములు, భుక్తికొరకేగాని ముక్తికొరకుగాదు. అందుచే 'బ్రహ్మైవాహమిదం సర్వం ఇతి విజ్ఞానవహ్నినా । దగ్ధ్వాద్వైతవనం సమ్యగద్వితీయో భవేన్మునిః॥' (మ. వా. ద. 303) నేనే సమస్తమును ఆను జ్ఞానాగ్నిచే ద్వైతవనమును దహించి ముని, అద్వితీయుడు కావలయును. అందులకై సాక్షాన్మోక్షైక సాధనమైన (అ. బో. 2) సమ్యక్ జ్ఞానమును, భవమోక్ష కారణమైన బ్రహ్మాభిన్నత్వ విజ్ఞానమును (కే. అ. 3) ఆర్జింపయత్నింపవలయును. జ్ఞానాన్మోక్షో న కర్మభ్యః' (వే. డిం. 6) మోక్షము కర్మచేగాక జ్ఞానముచేతనే అనియు, 'యోగినో భోగినో వాఽపి త్యాగినో రాగిణోఽపి చ । జ్ఞానాన్మోక్షో న సందేహః ఇతి వేదాంతడిండిమః॥' (వే. డిం. 10) యోగికాని భోగికాని, త్యాగికాని విషయాను రాగికాని, జ్ఞానముచేత మోక్షము నొందుటలో సంశయము లేదనియు, శంకర ప్రతిజ్ఞ. అందుచే కర్మలతోగూడిన 'న వర్ణాశ్రమ సంకేతైః న కర్మోపాసనాదిభిః' (వే.డిం.11) వర్ణాశ్రమాచారములచేగాని, కర్మోపాసనములచేగాని, మోక్షము దుర్లభము గాన నవి వ్యర్థము. అందుచే 'న మతాభినివేశిత్వాత్ న భాషావేశమాత్రతః' (వే. డిం. 71) మాతావేశములచేగాని, భాషాభిమానముచేగాని ముక్తికలుగు ననుకొనుట వ్యర్థముగదా ! అందుచే రూఢిగ 'నాన్యోఽస్తి పంథా భవబంధముక్త్వైర్వినా స్వ తత్త్వాగమం

సుసూక్ష్మం' (కే. ఉ. 1) అత్యంత సూక్ష్మమగు ఆత్మజ్ఞానమునగాక సంసారబంధ ముక్తి నొసంగు ఉపాయము అన్యములేదు. ఇది 'జ్ఞానం ప్రత్యక్షసత్ఫలం' (వే. డిం. 10) ప్రత్యక్ష ఫలహేతువగుటచే, 'జ్ఞానమే వాభ్యసేత్తస్మాత్ ఇతి వేదాంత డిండిమః' (వే. డిం. 20) జ్ఞానమే అవలంబనీయమని వేదాంత భేరి మ్రోగించుమన్నది. ఆ డిండిమ నాదము, ముముక్షులోక కర్ణముల ప్రవేశించి, వారికి హృదయ పరిపక్వనము గావించుగాత :

సన్న్యాసము

ఈ విధముగ, జ్ఞానమార్గావలంబనమునకేగాక మోక్షప్రాప్తికి, 'న చ సంన్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి' (స. వే. సి. సా. 48) సన్న్యసింపనిచో సిద్ధిని బొందజాలరు అని శంకర విశ్వాసము, నిశ్చయము. సన్న్యాస తాత్పర్య, అవసర, అధికారములనుగూర్చియు, మరియు నింక అనేక వివరములతో, సన్న్యాసమును పూర్వము. సమీక్షించి గ్రహించి యున్నారము. శంకర భగవత్పాదాచార్యులు, సన్న్యాసమున నతి విశ్వాసముంచి యుండుటచేతనే చిరప్రాయంబున, ఏకపుత్రుడై యుండియు, మాతృదేవితో గూడిన ప్రపంచమును వర్జించి, సన్న్యసించి యున్నాడు.

కాలాంతరమునగూడ నా సన్న్యాస విశ్వాసముతోడ శిష్యులకు సన్న్యాసదీక్ష నొసంగి, పీఠ చతుష్టయమును నెలకొల్పి, ఒక విశిష్ట సన్న్యాస సంప్రదాయమును, బౌద్ధము తర్వాత స్థాపించి యుండుటయు గాంచియున్నాము. 'న్యాస కర్మసంన్యాసేనైవ జ్ఞాననిష్ఠాకార్యా ఇతి సిద్ధం' (గీ. భా. 18. 66) న్యాస కర్మ సన్న్యాసము చేతనే జ్ఞాననిష్ఠా కార్యము సీకనుష్ఠేయముగ సిద్ధమనియు, అదియే గీతాశాస్త్ర తాత్పర్యమనియు (గీ. భా. 2. 21), అంతియగాక 'అతో న గార్హస్థ్య ఏవాకుర్వత ఆసనముత్పన్నవిద్యస్య' (బ్ర. భా. ఉ) కర్మాతీతమైనజ్ఞాని గార్హస్థ్యమును నిర్వర్తింపనేరడుగాన, 'అవిదుషాపి ముముక్షుణా పారివ్రాజ్యం కర్తవ్యమేవ' (బ్ర. భా. ఉ.) ముముక్షువు అను వాడు అవిద్వాంసుడైయున్నను, సన్న్యాసము అవసరమగునని శంకర నిశ్చయము.

ఈ విషయ నిర్ధారణము పూర్వమే వచింపబడి, తీర్మానింపబడి యున్న, శ్రుతి స్మృతి తాత్పర్యము, ననుసరించుటయు విస్పష్టము. 'ఏతం వై తమాత్మానం విదిత్వా బ్రాహ్మణాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి' (బృ. 3. 5) ఈ ఆత్మజ్ఞానమును బొంది బ్రాహ్మణులు, పుత్ర విత్త లోకేషణములు త్యజించి, పరివ్రాజకులగుదురు అను శ్రుతివాక్యమునకు, భాష్య రచనమున, 'తస్మాత్పూర్వే బ్రాహ్మణా బ్రహ్మవిదో వ్యుత్థాయ కర్మభ్యః, కర్మసాధనేభ్యశ్చ యజ్ఞోపవీతాదిభ్యః పరమహంస పారివ్రాజ్యం ప్రతిపద్య భిక్షాచర్యం చరంతి' పూర్వము బ్రహ్మవిదులైన బ్రాహ్మణులు, కర్మలను, తదుపకరణములైన యజ్ఞోపవీతాదులను త్యజించి పరమహంస పరివ్రాజకులై, భిక్ష

నాదికవృత్తినుంచురనెడు ఆనాదికాల గత సన్న్యాస సంప్రదాయ కథనమును స్మరించుచు. 'జ్ఞానమాత్రే యద్యపి సర్వాశ్రమిణా మధికారః తథాపి సంన్యాస నిషేవ బ్రహ్మవిద్యా మోక్షసాధనం' (ముం. భా. ఉ.) జ్ఞాన సముపార్జన సర్వాశ్రమస్థులకు అధికారమున్నను ముక్తికారణమైన బ్రహ్మజ్ఞానమునకు సన్న్యాసికే అధికారమను వాక్యము ననుసరించియు, 'తస్మా దిదం త్యక్తసర్వ బాహ్యైషణై రసిన్యశరణైః పరిమహంస పరివ్రాజకైః అత్యాశ్రమిభిర్వేదాంతవిజ్ఞానపరై రేవ వేదనీయం పూజ్యతమైః' (ఛాం భా. 8. 1ఎ. 1) అందుచేత పరమహంసలును బాహ్యవిషయముల సంపూర్తిగ విసర్జించినవారును, బ్రహ్మేతరశరణము లేనివారును, అత్యాశ్రమములును, వేదాంత విజ్ఞానపరులును, పూజ్యులును అగు సన్న్యాసులకే, ఆత్మైకత్వజ్ఞానము గలుగునని శంకర తీర్మానము.

నీర క్షీర విభాగమును హంసమాత్రమే చేయగలుగునట్లు ఆత్మానాత్మ విభాగమును జేయగలవాడై పరమహంస యగుచున్నాడు (అ. అ. 77). శ్రుతులలోగూడ, 'ప్రవృత్తిశ్చ నివృత్తిశ్చ ద్వే ఏతే శ్రుతిగోచరే' (20:) ప్రవృత్తి నివృత్తులను రెండు మార్గములు గలవు అందు' ప్రవృత్యా బధ్యతే జంతుర్నివృత్యాతు నిముచ్యతే' జీవుల, ప్రవృత్తి బంధించును. నివృత్తి ముక్తినొసంగునుగాన, 'నివృత్తిః కర్మసంన్యాసః కర్తవ్యో మోక్ష కాంక్షిభిః' (స. వే. సి. సా. 202) కర్మసన్న్యాస రూపమైన నివృత్తి,

మోక్షాపేక్షగలవారికి గర్తవ్యము. అందుచే వివేకులగువారు, ప్రథమతః నీవిక్షై యత్నింపవలెను (స. వే. సి. సా. 61). 'త్యక్త్వా బాహ్యమిదం మనోనిలయనం తుచ్ఛం మృషేతి స్వయం' 'మ. వా. ద. 214) మనో నిలయమై, భ్రాంతిసిద్ధమైన యీ బాహ్యప్రపంచమును త్యజించి, 'జగ ద్భావం పరిత్యజ్య బ్రహ్మమాత్రత్వభావనా' (మ. వా. ద. 300) జగద్భావ మును బోనాడి బ్రహ్మభావమును అవలంబింపకున్నచో, 'త్యక్త్వాత్మానం సదానందం విషయాన్ యస్తు సేవతే' (మ. వా ద 207) సదానందమైన ఆత్మను వదలి, విషయముల సేవించుట అనగా. 'యస్సాన్వాత్మసుఖ ముత్సృజ్యాసుఖం బాహ్యమపేక్షతే॥' (మ.వా.ద.208) ఆత్మసుఖం బును వీడి, బాహ్యసుఖమును గోరుటయు, 'కరస్థం పాయసం త్యక్త్వా న మూఢో లేఢి కూర్పరం' (మ. వా. ద. 208) చేతనున్న పాయసమును పడవి, మోచేతిని నాకుచున్నట్లు అగుటయేగాక, 'పిపాసార్థం సుధాం త్యక్త్వా గరళం పాతు మిచ్ఛతి' (మ. వా. ద. 207) దాహశాంతికై అమృతమును పడవి, విషము గ్రహింపగోరుటవంటిదై, స్వాత్మహానికరముగ నుండునని శంకరుని హెచ్చరిక. అందుచే 'సంన్యస్య సర్వకర్మాణి భవబంధవిముక్తయే' (వి. చూ. 10) సంసారబంధ విముక్తిగోరు ధీరుడు, సర్వకర్మలను త్యజించవలెను అని శంకర ప్రబోధ. 'జ్ఞానం సంన్యాసలక్షణం' (గీ భా. 4) అనిగదా ఆర్యోక్తి ।

ఈ విధముగ పండితులై, వేదాంతార్థతత్పరులై, విగతదోషులైన సన్న్యాసులకే, ఆత్మానుభూతి శక్యముగాన (మాం. భా. 2. 35), అట్లు

'మోక్షైకసక్త్యావిషయేషురాగం నిర్మూల్య సంన్యస్య చ సర్వకర్మ' (వి చూ. 184) మోక్షైక కాంక్షచే విషయములద్రోసి, సర్వకర్మ పరిత్యాగము గావించిన పారివ్రాజిక సంస్థితుల నులేఖించుచు శ్రుతిప్రోక్త కుటీచక, బహూదక హంస, పరమహంస సన్న్యాసములగూర్చి, శంకరుడు వివరించి యున్నాడు (బ్ర సూ. భా. 3. 4 48).

శంకరాభిప్రాయమున సన్న్యాస నియమములు ఎట్లున్నవోగూడ నాకించుక చూచెదముకాక: 'త్యజాభిమానం కులగోత్రనామరూపాశ్రమే ష్వార్ద్రశవాశ్రితేషు । లింగస్య ధర్మానపి కర్తృతాదీం స్త్యక్త్వా భవాఖండ సుఖస్వరూపః॥' (వి. చూ. 288) జీవచ్ఛవమగు నీ శరీరము నాశ్రయించు కొనియుండు కుల గోత్ర, నామ రూపములను, ఆశ్రమాధిక అహం, మమాది, అభిమానమును త్యజింపుము. కర్తృత్వాది లింగశరీర ధర్మముల గూడ వీడి అఖండానందైకస్వరూపడవై యుండుము జాతికులాశ్రమ విధుల త్యజింపుము (వి. చూ. 37, ఉ. సా. 2. 15 8) మొదలగు, అనంఖ్యాకవాక్యముల ద్వారమున సన్న్యాసపూర్వమగు జాతి కుల ఆశ్రమ విధులను, ఆచారములను త్యజింపవలయునని శంకరుడు, నిశ్చయిక. గావించియుండుట స్పష్టము ఈ విధముగ స్వాశ్రమవర్ణధర్మపరిత్యాగమున సన్న్యాసికి, ప్రత్యవాయము గలుగదా అని శంకించుకొని, శంకరుడు, 'పరివ్రాజకస్య తు సర్వకర్మ సంన్యాసాత్ । ప్రత్యవాయో న సంభవతి, ప్రపరివ్రాజకునకు సర్వకర్మ సన్న్యాసమువలన గర్మానుష్ఠాన నిమిత్తమైన ప్రత్యవాయము సంభవింపదు అని వచించి, 'అనుష్ఠాననిమిత్తః శమదమాది స్తుతదీయో ధర్మో బ్రహ్మసంస్థితాయా ఉపోద్బలకో న విరోధః' (బ్ర.సూ.

ధా. 3. 4. 20) అతనికి విహితమైన ధర్మమగు శమాదికము బ్రహ్మాత్మైక్యజ్ఞానోత్పత్తికి ఉపయుక్తమేగాని విరోధికాదు కాన, అతనికి శమాదులే ఆశ్రమధర్మములని నిర్ణయించి యున్నాడు మహావాక్య దర్పణమున, సన్న్యాసవిధులను ప్రస్తావించి, కర్మాదులు మోక్షహేతువులుగాకుంట వాని నిషేధించి (224), 'సన్న్యస్య శ్రవణం కుర్యాత్' (225) అను స్మృతివాక్యము నాధారముగ గాని 'పిప్పలే శ్రవణం భిక్షోర్మోక్ష మాత్మైక కాంక్షిణః' (225) ముక్తినిమాత్రమపేక్షించు సర్వకర్మ పరిత్యాగికిమాత్రమే, శ్రవణము విధింపబడినది. కాన 'అయమేవ యతేర్ధర్మః కర్తవ్యో మోక్షకాంక్షిణః। నైష స్నానం నాపి జపో న పూజాపి న కీర్తనం॥' (226) మోక్షకాంక్షగల యతికి కర్తవ్యము ఏదనగ, స్నానముగాదు, జపము గాదు, పూజాదికర్మల విధులు కాదు. కీర్తనముగూడ కాదు. వేదాంత శ్రవణమొక్కటే, 'యత్నేన్న కార్యంకర్మ కించన' (228) యతికి కర్మ జేయదగినదికాదు. ఆ శ్రవణమొక్కటేమాత్రమే బ్రహ్మాత్మైక్యబోధకు కారణము (229), కాన 'తత ఆలస్య ముత్సృజ్య శతధాపి సహస్రధా। కర్తవ్యం శ్రవణం భిక్షోర్నిత్యం బ్రహ్మవిదుర్బుధాః॥' (231) మోక్షేచ్ఛగల సన్న్యాసి యాలసింపక, బ్రహ్మనిష్ఠుడైన గురుపునాశ్రయించి, జీవబ్రహ్మైక్య జ్ఞానము దృఢమగునంతవఱకు నూరుమారులైనను, వేయిమారులైనను, వేదాంతవాక్య శ్రవణము గావింపవలెనుగాని, వర్ణాశ్రమాచారవిధులు అవిద్యాహేతువులుగాన పరిత్యాజ్యములని బోధింపబడియున్నది. కావున 'కిము వక్తవ్యం బ్రహ్మచర్యాదేవ సన్న్యస్య యావజ్జీవం యో బ్రహ్మజ్ఞోవావతిష్ఠతే స బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి' (గీ. భా. 2. 72) బ్రహ్మచర్యమునుండియే సన్న్యసించి,

యావజ్జీవము బ్రహ్మనిష్ఠలో నున్నవాడు, బ్రహ్మనిర్వాణమును బొందునని వేరుగ జెప్పవలయునా ?

ఈవిధముగ, జీవబ్రహ్మైక్య సాధన మార్గములలో, జ్ఞానమార్గ మత్కృష్టమై, తదవలంబనమునకు సర్వాశ్రమములలో సన్న్యాసము ఆత్యవనరముగ నుండుటయు, అందు మరల సంచిత, ఆవిద్యాజనిత, వర్ణాశ్రమాచార కర్మకలాపము ఆభావమై, కేవల మహావాక్య శ్రవణ మనన నిదిధ్యాసనమే ధర్మమై ఆ సాధనాబలమువనే బ్రహ్మనిర్వాణము సాధ్యమును పరమ తాత్పర్యమును శంకర జగద్గురువు, శ్రుతియుక్తి తాత్ప ర్యముల ననునరించియే, తీర్మానించి యుండుట నిస్సందేహము. అందుచే సర్వ ముముక్షుకోటికి, అదియే విధి యగుటచే, పరమకర్తవ్యము, ధర్మమునై చెల్లొందుచున్నది. దాని నెల్లరవలంబించి తరించెదరుగాక !

— —

అద్వైతసిద్ధి – సిద్ధుడు

'యస్య ప్రసాదాదహమేవ విష్ణుర్మయ్యేవ సర్వంపరికల్పితంచ । ఇత్థం విజానామి సదాత్మరూపం తస్యాంఘ్రియుగ్మం ప్రణతోస్మి నిత్యం॥' (అద్వై. అ. 2) నేనే విష్ణువును. విష్ణుస్వరూపుడనగు నాయందే విశ్వ మంతయును పరికల్పితము అను జ్ఞానము, ఎవని కృపచే లభ్యమో, మరియు నెవ్వడు నిత్యాత్మ స్వరూపుడో, అతని పాదపద్మములకు నిత్యము నమస్కా-

రించుచున్నాను. అట్టి శుద్ధాద్వైతస్థితిని అనగా, 'సర్వేషు భూతేష్వవలోక్య చాత్మం, సర్వాణిభూతాన్యపి చాత్మని స్వే। స్వమేన సర్వం సమపేక్ష్య పశ్చాత్, సర్వాత్మనా స్థితి యస్య ముక్తః॥' (మ. వా. ద. 219) సర్వేతరవస్తువుల ఆత్మయందును, ఆత్మను సర్వభూతములందును అవలోకించి, పిదప సర్వమును స్వాత్మగనే గ్రహించి, సర్వాత్మస్థితిలో నెవడుండునో వాడు ముక్తుడు అనుచందము, 'నిత్యం సదానందరసానుభూతి మభిన్నవృత్యాత్మని కుర్వతాంసతాం। ఇంద్రస్య లోకేన కిమబ్జయోనేః కిం వా హరేః కిం ను శివస్య సాక్షాత్' (మ. వా. ద. 44) అభేదవృత్తి ఆత్మానుభూత ఆనందరసమును సదా గ్రోలు సత్పురుషులకు, ఇంద్రలోకముతో నేమిప్రయోజనము? బ్రహ్మలోకముతో నేమిలాభము? విష్ణులోకముతో నేమిప్రయోజనము? సాక్షాత్ శివుని కైలాసముతోగూడ నేమి ప్రయోజనము అని, స్తుతింపబడిన బ్రహ్మైక్యానంద స్థితిని, 'సమాధీయతేఽస్మిన్నితి వా సమాధిః' (మాం. భా. 3. 37) అత్మయందు మనస్సు కేంద్రీకరించునుగాన సమాధి యనుకీతి సమాధియని యనబడును. 'నిర్వికారతయా వృత్యా బ్రహ్మాకార తయా పునః। వృత్తివిస్మరణం సమ్యక్ సమాధిర్ జ్ఞానసంజ్ఞికః॥' (అ అ. 124) నిర్వికారవృత్తిచేత. మరల బ్రహ్మాకారత్వముగా పూర్తి ధ్యేయాకారవృత్తి శూన్యముగా నుంటుట, జ్ఞానమనెడు సమాధి యగును అని సమాధి నిర్వచనము, వివరణము. అది చిత్తవిభ్రమముగాక 'తత్రైవ బ్రహ్మణి సదా చిత్తవిశ్రాంతి రిష్యతే॥' (ని. మా. పూ. 28) బ్రహ్మమున చిత్తము, సదా విశ్రాంతి నుండు స్థితియనియు వివరణము. అట్టి సమాధినిష్ఠనికే సుఖమనియు

(వ. ఉ. ర. 4), నెందుచేతనన, 'స్వాత్మాన్యారోపితాశేషాభాసవస్తునిరా సతః। స్వయమేవ పరంబ్రహ్మ పూర్ణమద్వయ మక్రియం॥' (వి.చూ 398) స్వాత్మయందారోపింపబడిన మిథ్యావస్తునిరాకృతిచే, బరిపూర్ణమును అద్వితీ యమును అక్రియమును అగు బరబ్రహ్మము తానై యుండునుగదా ; అందుచేత, 'ఉపేక్ష్య నామరూపే ద్వే సచ్చిదానందతత్పరః । సమాధిం సర్వదా కుర్యాత్ - -' (వా. సు 22) నామ రూపముల రెంటిని త్యజించి, సచ్చిదానంద తత్పరుడగుచు, సర్వకాలముల సమాధినభ్యసింపవలెను. అనగా, 'తచ్చింతనం తత్కథనమన్యోన్యం తత్ప్రబోధనం । ఏతదేక పరత్వం చ బ్రహ్మాభ్యాసం విదుర్బుధాః॥' (ల. వా. వృ. 7) ఆత్మ బ్రహ్మైక్యమునుగూర్చి సర్వదా చింతించుట, పలుకుట, ప్రబోధించుట, అందే తన్మయమగుటయే బ్రహ్మాభ్యాసమని పండితులు వాకొందురు. అట్టి స్థితికై 'సమాధిషట్కం కుర్వీత సర్వథాప్రయతో యతః' (స వే. సి సా. 900) యతులు యీ సమాధిషట్కమును, సదా చేయుచుండవలయునని శంకరాదేశము. కాన, 'అతశ్చిత్తం సమాధే హి ప్రత్యగ్రూపే పరాత్మనిః' (వి. చూ 408) ప్రత్యగాత్మయైన పరాత్మలో, చిత్తమును నిలుపుము అని చూడామణి బోధ. ఆ స్థితి 'వృత్తివిస్మరణం సమ్యక్' (స.వే.సి.సా.921) అని యనబడుటచే, 'సంకల్పమున్మూలయ సావధానః' (యో. తా. 19) సావధానుడవై సంకల్పముల నిర్మూలింపుము. కాన 'పశ్యన్నుదాసీన తయా ప్రపంచం' (యో. తా. 19) ప్రపంచమును ఉదాసీన వృత్తితో గాంచు చుండుము అని, ఆ జాగ్రత ముఖ్యముగ హెచ్చరిక జేయబడినది. ఎందు చేతననగా 'అతీవసూక్ష్మం పరమాత్మత త్త్వం' (వి. చూ. 361) ; రమాత్మ

[illegible] అతిసూక్ష్మము. కావున స్థూలదృష్టికి దాని అనుభూతి దుర్లభము. [illegible] గ్రహించి, 'సమాధినాత్యంతసుసూక్ష్మవృత్త్యా జ్ఞాతవ్యమార్యైరతిశుద్ధబుద్ధిః' [వి. చూ. 61] సమాధివలన నుత్పన్నమైన అత్యంత సూక్ష్మవృత్తివలన, మిక్కిలి నిర్మల బుద్ధిగల మహనీయులకుమాత్రమే సాధ్యము. [illegible] కాలము అవిద్యమానమైన విషయాది విభేదకల్పనమున ప్రపీణమై [illegible], సంసృతి కారణమైన, 'మనః నిగృహ్య సర్వైః సహాత్మని [illegible] రమస్వాత్మసుఖేన నిత్యం' (మ. వా. ద. 202) మనస్సు [illegible] యింద్రియములతోనూ సహ నిగ్రహించి, ఆత్మసుఖమున [illegible] [illegible]నని మహావాక్యోపదేశము.

కాని 'సమాధౌ క్రియమాణే తు విఘ్నా అయాంతి పైబలాత్, అనుసంధానరాహిత్యమాలసం భోగలాలస్యం॥ (12) లయస్తమస్సు [illegible] రసాస్వాదశ్చ శూన్యతా। ఏవం యద్విఘ్న బాహుళ్యం త్యాజ్యం బ్రహ్మవిదాశన్తైః॥' (అ. అ. 128) సమాధి నభ్యసించువేళ విఘ్నము [illegible] అనేకములు గలుగును. అనుసంధాన రాహిత్యము, ఆలస్యము, భోగేచ్ఛ, నిద్ర తమస్సు, విషయగోచరము, కించిన్మాత్రానందస్మృతి, శూన్యత్వము [illegible] మొదలగు విఘ్నబాహుళ్యముల, బ్రహ్మవేత్తలు క్రమముగా ద్యజింతు [illegible]. వానినట్లు జయించి, తన్మయత్వమున నున్నవానికి, 'యస్య చిత్తం నిర్విషయం హృదయం యస్య శీతలం। తస్య మిత్రం జగత్సర్వం తస్య ముక్తిః కరస్థితాః॥' (స. వే సి. సా. 371) నిర్విషయ చిత్తము ఎవనికి గలదో, ప్రశాంత హృదయము ఎవనిదో, అతనికి సర్వజగత్తు మిత్రులే. అతనికి ముక్తి కరతలామలకమగును. అతడు అద్వితీయుడు, అచంచలుడు.

సమాధి స్వరూపము

పూర్వము, 'సమాదిషట్కం కుర్వీత' (స. వే. సి. సా 900) సమాధి షట్కము సభ్యసింపుము అని తెలుపబడియున్నది. అందుచే, సమాధిరూపములు షడ్విధములవి విదితము. ప్రథమతః, 'సవికల్పో నిర్వికల్పశ్చ సమాధిర్ద్వివిధోహ్యది' (వా. సు. 8) 'సవికల్పో నిర్వికల్ప ఇతి ద్వేధానిగద్యతే సమాధిః' (స వే. సి సా 819) అనుకీతి సమాధి, సవికల్ప నిర్వికల్పాత్మకముగ ద్వివిధము అందు 'దృశ్య శబ్దానువేధేన సవికల్పం పునర్ద్విధా' (వా. సు. 23) సవికల్పము, దృశ్యానువిద్ధము శబ్దానువిద్ధము అనుచందము మరల రెండు విధములు. ఈ రీతిగ దృశ్య, శబ్దానువిద్ధములు నిర్వికల్పము జేరి, సమాధులు మువ్విధములై నవి. అవి బాహ్యాంతర భేదమున ద్వివిధమై, మొత్తమునకు షడ్విధములుగ రూపొంది యున్నవి.

వానిలో 'కామాద్యాశ్చిత్తగాదృశ్యాస్తత్ సాక్షిత్వేన చేతనం। ధ్యాయేత్ దృశ్యానుసిద్ధోఽయం సమాధిః సవికల్పకః॥' (వా. సు. 24) కామాదులు మనోధర్మములు. అవి దృశ్యములు. వాని నట్లు భావించి, యీ దృశ్యములకు సాక్షియైన ఆత్మను చైతన్యయుక్తముగ ధ్యానించుటచే నేర్పడు సమాధి, దృశ్యానువిద్ధ సవికల్పకసమాధి యని యందురు. 'కామాది ప్రత్యయైర్దృశ్యైః సంసర్గో యత్ర దృశ్యతే। (830) 'సోఽయం దృశ్యానువిద్ధః స్యాత్సమాధిః సవికల్పకః' (స వే. సి. సా. 841) కామాది ప్రత్యయములకును, దృశ్యములకును ఎచట సంసర్గము గోచరమో, అది దృశ్యానువిద్ధమనియు తాత్పర్యము. ఇక శబ్దానువిద్ధమన,

... అతిసూక్ష్మము. కావున స్థూలదృష్టికి దాని అనుభూతి దుర్లభము. ... గ్రహింప, 'సమాధినాత్యంతసుసూక్ష్మవృత్త్యా జ్ఞాతవ్యమార్యైశ్శుద్ధబుద్ధిభిః' (వి. చూ. 61) సమాధివలన నుత్పన్నమైన అత్యంత సూక్ష్మ వృత్తివలన, చక్కటి నిర్మల బుద్ధిగల మహనీయులకుమాత్రమే సాధ్యము. ... కాలము అవిద్యమానమైన విషయాది విభేదకల్పనమున ప్రవృత్తమై యున్న, సంసృతి కారణమైన, 'మనః నిగృహ్య సర్వైః సహాత్మని ... రమస్వాత్మసుఖేన నిత్యం' (మ. వా. ద. 202) మనస్సును ... సమస్త యింద్రియములతోనూ సహ నిగ్రహించి, ఆత్మసుఖమును ... వింపవలెనని మహావాక్యోపదేశము.

కాని 'సమాధౌ క్రియమాణే తు విఘ్నా అయాంతి వై బలాత్, అనుసంధానరాహిత్యమాలస్యం భోగలాలస్యం॥ (12) లయ స్తమశ్చ విక్షేపో రసాస్వాదశ్చ శూన్యతా। ఏవం యద్విఘ్న బాహుళ్యం త్యాజ్యం ... బ్రహ్మవిదా శనైః॥' (అ. అ. 128) సమాధి నభ్యసించు వేళ విఘ్నములు అనేకములు గలుగును. అనుసంధాన రాహిత్యము, ఆలస్యము, భోగేచ్ఛ, నిద్ర తమస్సు, విషయగోచరము, కించిన్మాత్రానందస్మృతి, శూన్యత్వము మొదలగు విఘ్నబాహుళ్యముల, బ్రహ్మవేత్తలు క్రమముగా ... వలెను. వానినట్లు జయించి, తన్మయత్వమున నున్నవానికి, 'యస్య చిత్తం నిర్విషయం హృదయం యస్య శీతలం। తస్య మిత్రం జగత్సర్వం తస్య ముక్తిః కరస్థితా॥' (స. వే సి. సా. 371) నిర్విషయ చిత్తము ఎవనికి గలదో, ప్రశాంత హృదయము ఎవనిదో, అతనికి సర్వజగత్తు మిత్రులే. అతనికి ముక్తి కరతలామలకమగును. అతడు అద్వితీయుడై, ఆచంచలుడు.

తత్వము అటిసూక్ష్మము. కావున స్థూలదృష్టికి దాని అనుభూతి దుర్లభము. దాని గ్రహింప, 'సమాధినాత్యంతసూక్ష్మవృత్త్యా జ్ఞాతవ్యమార్యైరతీవశుద్ధ బుద్ధిభిః' (వి. చూ. 61) సమాధివలన నుత్పన్నమైన అత్యంత సూక్ష్మ వృత్తివలన, మిక్కిలి నిర్మల బుద్ధిగల మహనీయులకుమాత్రమే సాధ్యము. ఇంతకాలము అవిద్యమానమైన విషయాది విభేదకల్పనమున ప్రపీణమై యున్న, సంస్కృతి కారణమైన, 'మనః నిగృహ్య నర్వాః సహాత్మని స్వస్మిన్ రమస్వాత్మసుఖేన నిత్యం' (మ. వా. ద. 202) మనస్సును. సమస్త యింద్రియములతోనూ సహ నిగ్రహించి, ఆత్మసుఖమున నానందింపవలెనని మహావాక్యోపదేశము.

కాని 'సమాధౌ క్రియమాణే తు విఘ్నా అయాంతి వై బలాత్, అనుసంధానరాహిత్యమాలస్యం భోగలాలస్యం॥ (12) లయ స్తమశ్చ విక్షేపో రసాస్వాదశ్చ శూన్యతా। ఏవం యద్విఘ్న బాహుళ్యా త్యాజ్యం బ్రహ్మవిదాశన్తైః॥' (అ. అ. 128) సమాధి నభ్యసించుచేళ విఘ్నము లనేకములు గలుగును. అనుసంధాన రాహిత్యము, ఆలస్యము, భోగేచ్ఛ, నిద్ర తమస్సు, విషయగోచరము, కించిన్మాత్రానందస్మృతి, శూన్యత్వము మొదలగు విఘ్నబాహుళ్యములు. బ్రహ్మవేత్తలు క్రమముగా ద్యజింప వలెను. వానినట్లు జయించి, తన్మయత్వమున నున్నవానికి, 'యస్య చిత్తం నిర్విషయం హృదయం యస్య శీతలం। తస్య మిత్రం జగత్సర్వం తస్య ముక్తిః కరస్థితాః॥' (న. వే సి. సా. 371) నిర్విషయ చిత్తము ఎవనికి గలదో, ప్రశాంత హృదయము ఎవనిదో, అతనికి సర్వజగత్తు మిత్రులే. అతనికి ముక్తి కరతలామలకమగును. అతడు అద్వితీయుడు, అచంచలుడు.

———

సమాధి స్వరూపము

పూర్వము, 'సమాధిషట్కం కుర్వీత' (స. వే. సి. సా 900) సమాధి షట్కము నభ్యసింపుము అని తెలుపబడియున్నది. అందుచే, సమాధిరూపములు షడ్విధములని విదితము. ప్రథమతః, 'సవికల్పో నిర్వికల్పశ్చ సమాధిర్ద్వివిధోహ్యాది' (వా. సు. 3) 'సవికల్పో నిర్వికల్ప ఇతి ద్వేధానిగద్యతే సమాధిః' (స వే. సి సా 819) అనురీతి సమాధి, సవికల్ప నిర్వికల్పాత్మకముగ ద్వివిధము అందు 'దృశ్య శబ్దానువేధేన సవికల్పం పునర్ద్విధా' (వా. సు. 23) సవికల్పము, దృశ్యానువిద్ధము శబ్దానువిద్ధము అనుచందము మరల రెండు విధములు. ఈ రీతిగ దృశ్య, శబ్దానువిద్ధములు నిర్వికల్పము జేరి, సమాధులు ముప్విధములై నవి. అవి బాహ్యాంతర భేదమున ద్వివిధమై, మొత్తమునకు షడ్విధములుగ రూపొంది యున్నవి.

వానిలో 'కామాద్యాశ్చిత్తగాదృశ్యాస్తత్ సాక్షిత్వేన చేతనం। ధ్యాయేత్ దృశ్యానువిద్ధోఽయం సమాధిః సవికల్పకః॥' (వా. సు. 24) కామాదులు మనోధర్మములు. అవి దృశ్యములు. వాని నట్లు భావించి, యీ దృశ్యములకు సాక్షియైన ఆత్మను చైతన్యయుక్తముగ ధ్యానించుటచే నేర్పడు సమాధి, దృశ్యానువిద్ధ సవికల్పకసమాధి యని యందురు. 'కామాది ప్రత్యయైర్దృశ్యైః సంసర్గో యత్ర దృశ్యతే। (880) 'సోఽయం దృశ్యానువిద్ధః స్యాత్సమాధిః సవికల్పకః' (స వే. సి. సా. 841) కామాది ప్రత్యయములకును, దృశ్యములకును ఎచట సంసర్గము గోచరమో, అది దృశ్యానువిద్ధమనియు తాత్పర్యము. ఇక శబ్దానువిద్ధమన,

'అసంగః సచ్చిదానందః స్వప్రభోద్వైత వర్జితః। అస్మీతి శబ్దవిద్ధోఽయం సమాధిః సవికల్పకః॥' (వా. సు. 22) అసంగుడును, సచ్చిదానందుడును, స్వప్రకాశుడును, ద్వైతవర్జితుడును అగు, ప్రత్యగాత్మయే నేను అని, విరంతర ధ్యానము నావించుటచే గలుగు సవికల్ప సమాధినే, శబ్దానువిద్ధమని అందురు. ఇది దృశ్యానువిద్ధానంతర స్థితి. ఈ రెండును బాహ్య సవికల్పక రూపకములు 'హృదీవ బాహ్యదేశేఽపి యస్మిన్ కస్మింశ్చ వస్తుని సమాధిర్యాదృ సన్మాత్రాన్నామరూపపృథక్ కృతిః॥' (వా. సు. 27) హృదయమున, జిత్తమును దాని ధర్మములను, దృశ్యముగ నెంచి, వీని సాక్షిగ ఆత్మను ధ్యానించినట్లు బాహ్యమున గూడ సూర్యాది వస్తువుల సన్మాత్రమునుండి నామరూపముల వేరొనర్చి, వాని సన్మాత్రముగ భావించి, దేనిచే ఏకత్వదృష్టి లభించునో అదియే దృశ్యానువిద్ధము. అఖండైకరసస్వరూపమై, సర్వభేదవివర్జితమై యొప్పు సచ్చిదానందమును, అవిచ్ఛిన్నముగ చింతించుటచేగలుగు సమాధి శబ్దానువిద్ధము (వా. సు. 28). 'స్వానుభూతిరసావేశాద్దృశ్యశబ్దావుపేక్ష్య తు। నిర్వికల్పః సమాధిః స్యాన్నిర్వాతస్థితిదీపవత్॥' (వా. సు. 26) స్వానుభూతి రసావేశమున ఏకత్వము నొంది, దృశ్యములగు కామాదులను, అసంగత్వాది శబ్దముల నుండియు చిత్తము విడివడి, నిర్వాత, నిష్కంపక దీపికవలె వెలయు స్థితి, నిర్వికల్పము అగును. అనగా, 'స్తబ్ధీభావో రసాస్వాదవత్ తృతీయః' (వా. సు. 29) బ్రహ్మరసాస్వాదనమున వెలికి గోచరించు నిశ్చలత్వమే తృతీయమైన నిర్వికల్పము.

తనకంటె వన్యములుగ దోచు సమస్త చరాచర దృశ్యములు తన యందే జనించినట్లును, అందుచే నా పరబ్రహ్మము తానే యని గాంచుట,

బాహ్యాదృశ్యానువిద్ధము నాబడును. బాహ్యమున గోచరించు సర్వ నామములు తా గానని, తద్విలక్షణమైన పరబ్రహ్మవస్తువు తానని యోచించుట, బాహ్య శబ్దానువిద్ధ సవికల్పకము. కామాదివృత్తులు తా గానని నిగ్రహించి, వీనికి విలక్షణమైన బ్రహ్మము తానే యని భావించుట అంతర్దృశ్యానువిద్ధ సవికల్పసమాధి యగుచుండ, కామ క్రోధాది సర్వాంతరముల నామములు తా గానని త్యజించి సర్వ విలక్షణమైన బ్రహ్మము తానుగా నూహించుట అంతరశబ్దాను విద్ధమగును పై జతుర్విధ సవికల్పసమాధులలో సుస్థిరత గడించి, బాహ్యాభ్యంతరమున శ్వేతరమును గాంచక, నేకత్వము నుండుట బాహ్యనిర్వికల్పసమాధి అసలు వృత్తియేలేక, అఖండ పరిపూర్ణ సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపము తానే అయి యుండుట, అంతరనిర్వికల్పసమాధి యని షడ్సమాధుల వివరణము.

సవికల్ప సమాధిని దీర్ఘ కాలము, విరంతరము సంస్కార పూర్వకము గావింప నిర్వికల్పము సిద్ధించును (స వే. సి. సా. 874) లచట 'దృశ్యస్యాపి చ సాక్షిత్వాత్సములేఖనమాత్మని। నివర్తక మనోవస్థా నిర్వికల్ప ఇతీర్యతే॥' (స. వే సి. సా. 869) దృశ్యములకు గల సాక్షిత్వమునుగూడ, ఆత్మకు నివర్తింపగల మనోఽవస్థ నిర్వికల్పముగా నిర్వచనము- అనగా 'నిర్వికల్పం పరంబ్రహ్మ యత్తస్మిన్నేవ నిష్ఠితాः॥' (స. వే. సి. సా. 877) పరంబ్రహ్మమున సుప్రతిష్ఠితము గావుటయే నిర్వికల్పముగా వివరణము. అచట 'జ్ఞాత్రాదిభావమత్యుజ్య జ్ఞేయమాత్రస్థితిర్దృఢా। మనసో నిర్వికల్పः స్యాత్॥' (స. వే. సి. సా 829) జ్ఞాత్రాది త్రిపుటి లేక, జ్ఞేయమైన పరబ్రహ్మమున చిత్తము స్థిరమైయుండుటయే, నిర్వికల్పము అనియు వివరణము. అచ్చట బ్రహ్మానందరసావేశమున,

ఆత్మకో వృత్తులు లయించి, ఏకావస్థ నుండుననియు వేదాంతసార సంగ్రహము. 'అజ్ఞానహృదయగ్రంథేర్నిశ్శేషనిలయస్తదా । సమాధి ర్నాఽవికల్పేన యదాద్వైతాత్మదర్శనం॥' (వి. చూ. 864) అజ్ఞానగ్రంథులు విశ్లేషముగ వీడిపోవగ, అప్పుడు నిర్వికల్పసమాధిలో అద్వితీయాత్మ, స్వయంప్రకాశమై స్ఫురించును. అచటనిక స్వపరభావములులేక "స్ఫుటం బ్రహ్మతత్వ మవగమ్యతే ధ్రువం' (వి. చూ. 866) స్ఫుటముగ, నిశ్చయముగ, బ్రహ్మతత్వము స్ఫురించును. అందుచే 'స్వతోఽద్వయానంద రసానుభావకః' (వి. చూ. 868) స్వయముగ అద్వయానందరసానుభూతి సిద్ధించును. ఈ యనుభవసిద్ధి యనంతరము, 'న హ్యసి విశ్వం పరతత్వ బోధాత్పరాత్మని బ్రహ్మణి నిర్వికల్పే' (వి. చూ 405) నిర్వికల్పసచ్చిదానంద పరమాత్మయందు, ప్రపంచభ్రాంతి ఎప్పటికిని గనీలుగదు.

ఈ విధముగ వివరింపబడియున్న, అద్వైతానుభూతియగు నిర్వికల్పము ననుభవింపగోరువాడు, 'ఏతైః సమాధిభిః షడ్భిర్నయేత్ కాలం విరంతరం, (వా. సు. 29) ఈ ఆరు విధములగు సమాధిసుఖము నాస్వాదించుచు, కాలము గడుపుచుండవలెను. అభ్యాసము స్థిరమైనచో, 'దేహాభిమానే గలితే విజ్ఞాతే పరమాత్మని । యత్ర యత్ర మనో యాతి తత్ర తత్ర సమాధయః॥' (వా. సు. 30) దేహాభిమానము తొలగి బ్రహ్మజ్ఞానము సిద్ధింప, మనసు ఎటకు వెడలినను అట నేదో యొక సమాధిస్థితిలో నుండును. దీనినే నిత్యసమాధి యనియు నందురు. అనగా నిట జగత్వము, శారీరక అవశత్వములులేక నిత్యాద్వైతసమాధిలో, నిర్విశేషమున, జ్ఞాని యుండునని యర్థము.

బ్రహ్మజ్ఞాని

'స్వయం బ్రహ్మ స్వయం విష్ణుః స్వయమింద్రః స్వయం శివః। స్వయం విశ్వమిదం సర్వం స్వస్మాదన్యన్న కించన ॥' (వి. చూ. 389) బ్రహ్మజ్ఞానప్రాప్తి బిమ్మట, బ్రహ్మ విష్ణు ఇంద్ర శివాది దేవులును సర్వ ప్రపంచముగూడ స్వస్వరూపమేయై అన్యము కొంచెమేనియుండదని సంస్తుతింపబడిన బ్రహ్మవిదుడు, 'ఆభిమానా భావాత్ చ సమ్యగ్దర్శనః' (బ్ర. సూ. భా 2. 3. 48) వ్యష్టిరూపమైన అభిమానలేమిచే సమ్యగ్దర్శనుడై, రాగద్వేషములదృశ్యముకాగా, (బ్ర. సూ. భా. 1. 3. 2) ద్వైత వివర్జితుడై (మాం. భా. 1 7. 18), తూష్ణీభూతుడై, 'విషయసుఖేష్వ సంగతయా శాంతః' (వి. స. భా. 75) విషయ సుఖసంబంధములేమిచే, శాంతుడై యుండును. అపుడు పరమోపశాంతుడై, 'న ఖిద్యతే నో విషీదతి ప్రమోదతే న సజ్జతే నాపి విరజ్యతే చ। స్వస్మిన్సదా క్రీడతి నందతి స్వయం విరంతరానందరసేన తృప్తః॥' (వి. చూ. 537) శబ్దాది విషయములచే, ఖేదమోదముల జెందడు. ఎందును ఆసక్తి విరక్తుల నుండడు. సదా ఆత్మారాముడై, ఆనందరసతృప్తి విహరించుచుండును. కాన తనకి ఇష్టానిష్టార్థములుండవు గాన, 'న హృష్యతి న శోచతి' (మ. వా. ద. 212) అంత, 'బంధమోక్షాది సర్వవ్యవహారపరిసమాప్తి' (బ్ర. సూ. భా. 1. 2. 6) ఏర్పడి, జ్ఞానముచే బూర్వాజ్ఞానవినాశమున 'జ్ఞానా జ్ఞానే పరిత్యజ్య జ్ఞానమేవావశిష్యతే' (న. ఆ. 6) జ్ఞానాజ్ఞానములు రెండును పరిత్యజింపబడి, బ్రహ్మమొక్కటియే శేషించును. మానుష మహిష శ్వన సూకరాదిక సర్వజీవరాసులలో, బరిమాత్మనే దర్శించుచు, (ప్ర. సు. 132). ముఖ్యాభూతమైన 'ద్వైతాద్వైతవివర్జతే సమరసే'

(ప్రో. అ 1) ద్వైతాద్వైతములులేక సమరసమున, అద్వయానంద మున 'మౌనం పరం సమ్మతం' (ప్రో. అ. 1) మౌనమే సమ్మతమని, ఆచంచలుడై యొప్పారును.

యస్మిన్ సర్వాణి భూతాని హాత్మత్వేన విజానతః। న వై తస్య విజేస్మోహో న చ శోకోఒద్వితీయతః॥' (అ. అ. 64) ఎందు నరుల భూతములనాత్మగ గాంచుచున్నాడో, ఆ స్థితిలో వికవానికి శోకమోహాము లెచ్చటి అది అద్వితీయస్థితి. ఇక నతనికి భయాదులెచ్చటి (ఉ. సా. 2. 17. 43). అందుచే 'విశేషజనితదుఃఖనివృత్తి' (వి. చూ. 348) డొందివాడై, ఏకం చ సర్వమాత్మానమీక్షతే జ్ఞానచక్షుషా' (అ బో. 47) జ్ఞానవేత్రముల సర్వమును ఏకాత్మగ దర్శించుచు, సమ్యగ్విజ్ఞానమున, 'గచ్ఛం స్తిష్ఠన్నవిశన్ శయనో వాన్యథాపి వా। యథేచ్ఛయా వసేద్విద్వాన్ ఆత్మారామః సదా మునిః॥'(వి.చూ.620)నడచునప్పుడు, కూర్చుండునప్పుడు విశ్రమించు వేళ, శయనించు సమయమున సర్వక్రియా సమయములి నతడాత్మారాముడై, స్వేచ్ఛతో వర్తించును. నిరంతరాభ్యాన వశమున మక్వమైన యీ ముని 'బ్రహ్మానందసుఖంన క్యానతి బ్రహ్మణి తిష్ఠతి' (మ. వా. ద. 268) బ్రహ్మానంద సుఖాన క్తితో, బ్రహ్మమునందే తిష్ఠుడై యుండును. అందుచే, 'స్వాత్మానంద భావే పరితుష్టైమంతః, మితాంతనర్వేంద్రియవృత్తిమంతః। అహర్నిశం బ్రహ్మసుఖీ రమంతః కౌపీనవంతః ఖలు భాగ్యవంతః॥' (కౌ. పం. శ్లో) ఆత్మానంద పరితృప్తు లును, జితేంద్రియులును, అహర్నిశము బ్రహ్మానందమున గ్రీడించు వారును, కౌపీనధారులును అగు వ్యక్తులే మహాభాగ్యవంతులు అని, శంకరుడు స్తుతించియున్నాడు.

అట్టివాడు యోగ, యోగనియోజిత చిత్తుడై. బాలోన్మత్తులవలె ఆనందించుచుండును (ద్వా. పం. 4). జడునివలె లోకమున జరించును (మాం. భా. 1 36). ఉన్మత్తవద్బాలవదప్యయత్నాన్నిర్వర్త్య దేహస్థితి మాత్మనిష్ఠః। స దేహగాహానుగతాత్మవృత్తిరేకాత్మనా తిష్ఠతి యః స ముక్తః॥' (మ. వా. ద. 217) ఎవడు అత్మనిష్ఠుడై ఉన్మత్తునివలెను, బాలునివలెను, అప్రయత్నముగ శారీరకధర్మముల గావించుచు, సర్వ సాక్షియై, ఏకాత్మభావముతోనుండునో అట్టి మహాత్ముడు, జీవన్ముక్తుడు అనియు ప్రసిద్ధము.

'జ్ఞానోత్పత్తేరూర్ధ్వం చ బ్రహ్మవిదః కర్మాభావం' (ఛాం. భా. 9. 14. 2) జ్ఞానోత్పత్తి అనంతరము బ్రహ్మవిదునికి, ఏ కర్మయు లేకుండుటచే, 'న స్నాన మంత్రార్చనకీర్తనాది వా, న తీర్థసేవాది చ కర్మభిక్షోః। యుక్తం యతోఽనాత్మమతి ప్రవర్ధకం హ్యనాత్మశాస్త్రే రితి మప్యశేషః॥' (మ. వా. ద. 223) ఎందుచే, భేదబుద్ధిగలవారికే వచింపబడిన కర్మకాండాదులందుపదేశింపబడిన ర్వము, అనాత్మబుద్ధిని వృద్ధిచేయుచున్నదో అందుచే, భిక్షువైన ఆ జ్ఞాకి స్నాన మంత్ర అర్చన కీర్తన మొదలైన కర్మ తగదు. అనగా నుండదు. 'కిం కరోమి క్వ గచ్ఛామి కిం గృహ్ణామి త్యజామి కిం। ఆత్మనా పూరితం సర్వం మహా కల్పాంబునా యథా॥' (ఆ. పూ. 13) మహా ప్రళయజలములోలె సర్వము ఆత్మతో నిండియున్నది. ఏ మొనర్తును? ఎందేగుదును? దేని గ్రహింతును? దేని ద్యజింతును? అను దృఢజ్ఞానమున నుండుటచే, 'కథం వర్ణాశ్రమీ భవేత్' (బ్ర. అ. 4) వర్ణాశ్రమాచారశీలుడెట్లు కాగలడు? 'విక్షేపో నాస్తి తస్మాన్మే న సమాధిస్తతో మమ।' (ఉ. సా. 2. 13 14) నాకు

విశేషముగాని, సమాధిగానిలేక ఏకముగ నున్నాడనను ప్రజ్ఞలో, వీతడుండి పోవును. విశేష, సమాధులు మనో వికారములేగదా!

అట్టి ఆత్మజ్ఞుడు, ఆత్మానందమాధుర్యము నెరుంగని బ్రహ్మేం ద్రాదులగూర్చి చింతించును. అనగా నతని స్థితి, దేవతల ఆనందముకంటె నమూల్యము అని వివరించుచు 'ఈశ్వరత్వే కిం తస్య బ్రహ్మేంద్రత్వేన వా పునః' (ఉ. సా. 2. 14. 28) ఆట్టివానికి బ్రహ్మత్వ, ఇంద్రత్వ, ఈశ్వరత్వముల నేమిప్రయోజనము అని ప్రశ్నింపబడినది. ఆత్మానంద మగ్నులకు, 'ఇంద్రస్య లోకేన కిమబ్జయోనేః.' (మ. వా. ద. 244) ఇంద్ర బ్రహ్మ విష్ణు శివలోకములవలన ఏమి ప్రయోజనము అనియు, అతనితో బోల్పబడుటకు 'కో బ్రహ్మ కో ను విష్ణుర్వా కా తల్లోకసుఖ ప్రదా' (మ. వా. ద. 245) బ్రహ్మ ఎవడుః విష్ణువెవడుః వారి లోకముల గల, సుఖముయొక్క ప్రసిద్ధియు నెంతః అట్లు సంపూర్ణానందైకశీలుని, 'దేవైరపి తస్య బ్రహ్మప్రాప్తిం ప్రతివిధ్నో న శక్యతే కర్తుం। ఆత్మా హ్యేషా న భవతి' (ముం. భా. 3. 2. 6) ఆ యా దేవతల ఆత్మయే యితడగుటచే దేవతలైనను, అతని బ్రహ్మప్రాప్తికి విఘ్నములు కలుగ జేయజాలరుగదా। అతడు, 'ఉపాధిస్థోపి తద్ధర్మైర్నిర్లిప్తో వ్యోమవన్మునిః। సర్వవిన్మూఢవత్ తిష్ఠేదనక్తో వాయువచ్చరేత్॥' (అ. బో. 52) ఉపాధినున్నను దాని ధర్మముల కతీతుడై, వాయువువలె నిర్లిప్తుడై, సర్వ విదుడు మూఢునివలె, యథేష్ట జరించుచుండును.

జీవన్ముక్తుడు

పై విధముగ, 'బ్రహ్మసత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నా పరః। జీవన్ముక్తస్తు తద్విద్వాన్ ఇతి వేదాంత డిండిమః॥' (వే దిం. 66) బ్రహ్మమే సత్యము, జగత్తు మిథ్య అనియు, జీవుడు బ్రహ్మమే అనియు, నెరిగినవాడే, జీవన్ముక్తుడని నిర్వచనము. అనగా 'శ్రుత్యా యుక్త్యా స్వానుభూత్యా జ్ఞాత్వా సాధ్వాత్మ్యమాత్మనః' (వి. చూ. 283) శ్రుతి, యుక్తి, స్వానుభవముల, సర్వాత్మభావమునుబొంది, 'సర్వోపదర్శనేనైవ స్వస్థః ప్రశాంతః కృతకృత్యో భవతి' (కఠ భా. 3. 14) స్వస్వరూపదర్శనమున స్వస్థుడై, ప్రశాంతుడై, కృతకృత్యుడై, 'యోగియై' (బృ భా. 3 5. 1), యుండును. కృతకృత్యుడనగా, 'వీతశోకో భవతి సర్వస్మాచ్ఛోకసాగరా ద్విప్రముచ్యతే' (ముం. భా. 3 1 2) వీతశోకుడై, సర్వశోక సాగరము నుండి; విమోచనము నొందినవాడని తాత్పర్యము. బ్రహ్మవేత్త తా ననెడి జ్ఞానమునుండిగూడ విముక్తి నొందినవాడే ఆత్మజ్ఞుడనియు (ఉ. సా 2. 2. 13), 'అంతర్బహిశ్చ స్వం స్థిరజంగమేషు జ్ఞానాత్మనాధారతయా ఖలోక్య। త్యక్తాఖిలోపాధిరఖండరూపః పూర్ణాత్మనా యః స్థితి ఏష ముక్తః॥' (వి. చూ. 3 9) స్థావర జంగమరూప సమస్త వస్తు నముదాయమునెక్కి బాహ్యాంతరముల వ్యాపించి సర్వాధారమై, జ్ఞానరూపమున నాయై యున్నట్లు గాంచుచు, సకలోపాధులను విసర్జించి, అఖండపరిపూర్ణ స్వరూపమును బొంది, యే పురుషుడు నుస్థితుడై యుండునో, యాతడే ముక్తుడు. దేహాశ్రయమైన అహంకార మమకార వివర్జితుడై, దేహాత్మ్యాన రహితుడై, బ్రహ్మాత్మభావమున నున్నవాడు ముక్తుడు (మ. వా. ద.

జీవన్ముక్తుడు

పై విధముగ, 'బ్రహ్మసత్యం జగన్మిథ్యా జీవో బ్రహ్మైవ నా పరః। జీవన్ముక్తస్తు తద్విద్వాన్ ఇతి వేదాంత డిండిమః॥' (వే డిం. 66) బ్రహ్మమే సత్యము, జగత్తు మిథ్య అనియు, జీవుడు బ్రహ్మమే అనియు, నెరిగినవాడే, జీవన్ముక్తుడని నిర్వచనము. అనగా 'శ్రుత్యా యుక్త్యా స్వానుభూత్యా జ్ఞాత్వా సార్వాత్మ్యమాత్మనః' (వి. చూ. 283) శ్రుతి, యుక్తి, స్వానుభవముల, సర్వాత్మభావమునుబొంది, 'సర్వదూషదర్శనేనైవ స్వస్థః ప్రశాంతః కృతకృత్యో భవతి' (కఠ భా. 3. 14) స్వస్వరూపదర్శనమున స్వస్థుడై, ప్రశాంతుడై, కృతకృత్యుడై, 'యోగియై' (బృ భా. 3 5. 1). యుండును. కృతకృత్యుడనగా, 'వీతశోకో భవతి సర్వస్మాచ్ఛోకసాగరా ద్విప్రముచ్యతే' (ముం. భా. 3 1 2) వీతశోకుడై, సర్వశోక సాగరము నుండి, విమోచనము నొందినవాడని తాత్పర్యము. బ్రహ్మమే తత్తా ననెడి జ్ఞానమునుండిగూడ విముక్తి నొందినవాడే ఆత్మజ్ఞుడనియు (ఉ. సా 2. 12. 13), 'అంతర్బహిశ్చ స్వం స్థిరజంగమేషు జ్ఞానాత్మనాధారతయా విలోక్య। త్యక్తాఖిలోపాధిరఖండరూపః పూర్ణాత్మనా యః స్థితి ఏష ముక్తః॥' (వి. చూ. 3 9) స్థావర జంగమరూప సమస్త వస్తు సముదాయములయొక్క బాహ్యాంతరముల వ్యాపించి సర్వాధారమై, జ్ఞానరూపమున దానైయున్నట్లు గాంచుచు, సకలోపాధులను విసర్జించి, అఖండపరిపూర్ణ స్వరూపమును బొంది, యే పురుషుడు నుస్థితుడై యుండునో, యాతడే ముక్తుడు. దేహాశ్రయమైన అహంకార మమకార వివర్జితుడై, దేహాత్మ ధ్యాన రహితుడై, బ్రహ్మాత్మభావమున నున్నవాడు ముక్తుడు (మ. వా. ద.

215). గుణములఁ గతీఁచి, జీవత్వమునుగూడ నతిక్రమించి, మాయోపాధి నిరాసము నొనర్చినవాడు 'జీవన్నేవ విముక్తః' (గీ. భా. 14- 20) జీవించియు ముక్తుడు. అనాత్మవిషయములైన కామ అవిద్యాలక్షణమైన మృత్యువును అతీతించినవాడు విద్వాంసుడై, 'జీవన్నో వా మృతో భవతి' (బృ. భా. 4 4 8) జీవించియుండియు అమృతుడే యగుచున్నాడు. అట్టి 'జీవతోఽపి విదుషోఽశరీరత్వం' (బ్ర. సూ భా. 1. 1 4) విద్వాంసుడు, జీవించియు అశరీరుడే యని భావము.

'జీవతా యత్తు కర్తవ్యం జీవం స్తన్న కరోతి యః॥' (మ. వా. ద. 263) ఎవడు జీవించియు, గర్తవ్యముగ దేనని చేయడో, 'యోఽహం తాం మమతాం దేహే దేహధర్మే పరిగ్రహేన కుర్యాత్' (మ. వా. ద. 264) నేను నాది, భావముల దేహధర్మములందును భార్యాసుతాదులందును చేయడో, కేవలౌదాసీన్యమున నెవడుండునో (మ. వా. ద. 265, 269, 270), 'అతీతాననుసంధానం భవిష్యదవిచారణం। ఔదాసీన్యమపి ప్రాప్తే జీవన్ముక్తస్య లక్షణం॥' (మ. వా. ద. 271) గతచిన విషయ విస్మరణము, భవిష్యద్విషయవిచారణశూన్యత, ప్రాప్తముల నౌదాసీన్యము గలిగి ఎవడుండునో, వాడే జీవన్ముక్తుడు. అవి అతని లక్షణములు. గుణదోష విశిష్టమైన యీ లోకమున, 'సర్వత్ర సమదర్శిత్వం జీవన్ముక్తస్య లక్షణం' (మ వా. ద. 272) సర్వత్ర సమదర్శిత్వము, 'ఇష్టానిష్టార్థ సంప్రాప్తౌ సమదర్శితయాత్మనిః ఉభయత్రావికారిత్వం జీవన్ముక్తస్య లక్షణం॥' (మ. వా. ద. 273) ఇష్టానిష్టవస్తుప్రాప్తియందు

సమత్వముగలిగి, ఆవికారియై యుండుట జీవన్ముక్తుని లక్షణము. ఆట్లు, 'సర్వవాసనాప్రక్షయో మోక్షః జీవన్ముక్తిరిష్యతే' (వి. చూ. 318) వాసనలు క్షయింపగా, జీవన్ముక్తి యందురు. 'తత్' 'త్వం' పదార్థశోధనముచే, దృఢముగ నాత్మజ్ఞానము గలిగి స్థిరప్రజ్ఞ గలిగియుండుటయే జీవన్ముక్తి యనబడును (వి. చూ. 428). అట్లు ఆత్మజ్ఞానమున 'ప్రపంచో విస్మృత ప్రాయః సజీవన్ముక్త ఇష్యతే' (వి. చూ. 429) ఏది ప్రపంచ స్మృతి లేకుండయుండునో అది జీవన్ముక్తి అనబడును. బ్రహ్మ సర్గములకు భేదముగాంచక, ప్రజ్ఞతో నున్నవాడే జీవన్ముక్తుడు (వి. చూ. 440). 'సాధుభిః పూజ్యమానేఽస్మిన్నింద్యమానే ఽపి దుర్జనైః। సమభావో భవేద్యస్య స జీవన్ముక్త లక్షణం॥' (వి. చూ. 441) సజ్జనులచే బూజింపబడినను, దుర్జనులచే నిందింపబడినను, ఆత్మభావమున సమదృష్టి నున్నవాడే జీవన్ముక్తుడు. 'చిదాత్మాహం పరాత్మాహం నిర్గుణోఽహం పరాత్పరః। ఆత్మమాత్రేణ యస్తిష్ఠేత్స జీవన్ముక్త ఉచ్యతే॥ (975) దేహ త్రయాతిరిక్తోహం శుద్ధ చైతన్యమన్మ్యహం। బ్రహ్మోహమస్మీతి యస్యాంతః స జీవన్ముక్త ఉచ్యతే॥ (976) అహం బ్రహ్మాస్మ్యహం బ్రహ్మేతి నిశ్చయః। చిదహం చిదహం చేతి స జీవన్ముక్త ఉచ్యతే॥' (977) అనియు, వేదాంతసార సంగ్రహము జీవన్ముక్తస్థితిని వివరించియున్నది.

ప్రారబ్ధము

'యథా చ వర్తమానా బ్రహ్మవిదః ప్రారబ్ధభోగక్షయే కైవల్యమనుభవంతి' (బ్ర. సూ. భా. 3. 3. 32) ఎట్లు నెటి బ్రహ్మవిదులు ప్రారబ్ధక్షయమున కైవల్యమును బొందుచున్నారో అను వాక్యమునను 'జ్ఞానోదయాత్పురారబ్ధం కర్మ జ్ఞానాన్న నశ్యతి' (వి. చూ 45) జ్ఞానోత్పన్నమునకు బూర్వమారంభింపబడిన కర్మము, జ్ఞానముచే నశింపదు. 'ప్రారబ్ధం బలవత్తరం ఖలు విదాం భోగేన తస్య క్షయః' (వి. చూ. 451) ప్రారబ్ధము బలవత్తరమైన, విద్వాంసునికైన అనుభవింపక తప్పదు 'వ్యక్తిమ్పాశవశగః ప్రాజ్ఞోఽన్యో వా జనో ధ్రువం' (వే. డిం. 89) జ్ఞానియు, అజ్ఞానియు, ప్రారబ్ధమునకు లోబడియే యున్నారనియు, 'ప్రారబ్ధానుభవాన్మోక్షః' (వే. డిం. 28) మొదలగు వాక్యములు, బ్రహ్మజ్ఞానియు ప్రారబ్ధమునకు లొంగవలయునని శంకర తాత్పర్యముగ దోచును. సంచితాగామి కర్మలు జ్ఞానాగ్ని దగ్ధములయినను, యీ ప్రారబ్ధమొ మాత్రము వదలదనియు దోచును (వి. చూ. 48, 449). ఈ భావమే ఉపదేశసాహస్రియందును (2. 4. 3-5) గానబడును. ఈ ప్రారబ్ధము అజ్ఞానికి బాధాకరముగ నున్నను, జ్ఞానికి మాత్రము బాధారూపముగాదు (వి. చూ. 444)

కాని యీ విషయమును శంకరగ్రంథముల దరచి చూచుచో, భగవత్పాదుల తాత్పర్యమిదికాదని తెలియగలదు. 'భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః। క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' (వా. సు. 31) 'బ్రహ్మసాక్షాత్కారమున హృదయ గ్రంథులు

సడలిపోవును. అఖిల సంశయములు దొలగిపోవును. సర్వ కర్మములు గూడ నశించి పోవును అని వాక్యము. 'ప్రారబ్ధమఖిలం భుంజన్ నోద్వేగం కర్తుమర్హసి' (89) ప్రారబ్ధము ననుభవించుచు, జిత్తక్షోభ మును బొందకుండుమని అవరోక్షానుభూతి బోధించి, 'ఉత్పన్నేప్యాత్మ విజ్ఞానే ప్రారబ్ధం నైవ ముంచతి। ఇతియచ్ఛ్రూయతే శాస్త్రే తన్ని రా క్రియతేఽధునా॥' (90) ఆత్మజ్ఞానముదయించినను ప్రారబ్ధమునుండి విముక్తి లేదని, శాస్త్రముచే దెలుపబడిన విషయము, నిరాకృతమగుచున్నది అని ప్రారంభించి, 'తత్ప్రజ్ఞానోదయాదూర్ధ్వం ప్రారబ్ధం నైవ విద్యతే॥' (91) జ్ఞానోదయము తర్వాత దేహాదులు అనత్తగుటచే ప్రారబ్ధము లేదు అని తెలిపి, మేలుకొనిన పిమ్మట స్వప్నము గలదా? అని ప్రశ్నించినది. ఆత్మజ్ఞానికి జన్మాంతరమెచ్చట? (92). స్వప్నదేహమువలె నీ ఆవిద్యా దేహము కల్పితముగదా। ఈ దేహమునకు జన్మయే లేకపోగా నిక దీనికి ప్రారబ్ధమెచ్చట? (93). ప్రపంచమే అజ్ఞానజన్యముగాన జ్ఞానోదయమున నది జ్ఞాని కభావమై దోప, నిక తద్గత ప్రారబ్ధమునకవకాశమేది? (96). పూర్వోక్త 'క్షీయంతే చాస్య కర్మాణి' అను శ్లోకమున, సర్వ కర్మ వినాశము గోచరించుచుండ నిక ప్రారబ్ధమునకు స్థానము గలదా। (98). కాని 'ఉచ్యతేఽజ్ఞైర్పలాచ్చైతత్' (99) అవివేకబలమున నజ్ఞానులచే నీ ప్రారబ్ధమున్నటుల వాకొనబడుచున్నది. అందుచే అజ్ఞానిజనబోధార్థం ప్రారబ్ధం వక్తి వై శ్రుతిః' (97) అజ్ఞానులకు బోధించుటకొరకే శ్రుతి, ప్రారబ్ధమును బోధించియున్నదని శంకరుడు, అవరోక్షానుభూతిలో ఘంటా పథముగా దీర్మానించియున్నాడు. అటులే ప్రసిద్ధమైన వివేకమాడామణి గ్రంథమునగూడ,'ఉపాధి తదాత్మ్యనిహీనకేవలబ్రహ్మాత్మనైవాత్మని తిష్ఠతో

మనే॥ ప్రారబ్ధసద్భావకథా న ముక్తాస్వప్నార్థసంబంధకథేవ జాగ్రతః॥' (463) దేహోపాధులతో తాదాత్మ్యభావమున నుండక, నిద్రనుండి మేలొ్కనినవానికి స్వప్నదృష్టార్థ సంబంధము లేనియటుల ప్రారబ్ధకర్మ సంబంధము గూడలేదని స్పష్టపరచినది దానిని వివరించుచు, 'ప్రారబ్ధం సిధ్యతి తదా యదాదేహాత్మనా స్థితః। దేహాత్మభావో నైవేష్టః ప్రారబ్ధం త్యజ్యతామతః॥ తిరస్కృతి ప్రారబ్ధకల్పనా భాంతిరేవ హి' (461) ఎంతకాలము దేహాత్మభావముండునో అంతవరకు ప్రారబ్ధముండును. ఆరూఢునకు దేహభ్రాంతి లేనిచో ప్రారబ్ధము లేదు శరీరమునకు ఈ ప్రారబ్ధకల్పనము భ్రాంతియే యగును. మరియు, జ్ఞానేనాజ్ఞానకార్యస్య సమూలస్య లయో యది। తిష్ఠత్యయం కథం దేహ ఇతి శంకావతో జడాన్। సమాధాతుం బాహ్యదృష్ట్యా ప్రారబ్ధం వదతి శ్రుతిః॥ (463) న తు దేహాదిసత్యత్వబోధనాయ ప్రవర్తతాం। యతః శ్రుతేరభిప్రాయః పరమార్థైకగోచరః॥' (464) జ్ఞానము, అజ్ఞానమును తత్కార్యమును నిర్మూలించునేని, అజ్ఞానకార్యమగు ఈ దేహమెట్లు నిలచియుండును? అని శంకించెడు జడమతుల సమాధాన పరచుటకై శ్రుతి బాహ్యదృష్టితో ప్రారబ్ధము గలదని పలికినదేగాని దేహాదికము సత్యమే అని పండితులకు బోధించుటకు శ్రుతి ప్రవర్తింప లేదని, చూడామణి ముఖమున శంకరభగవత్పాదుడు, ప్రారబ్ధవిషయ సందేహమును బూర్తిగ నిర్మూలించియున్నాడనుట స్పష్టము. అందుచే జ్ఞాని ఎన్నటికిని ప్రారబ్ధబద్ధుడు కాడనియు దాని నతీతించియే యుండుననియు, గాని చూపరకుమాత్రము ప్రారబ్ధబద్ధుడుగ గోచరించుననియు బరమ తాత్పర్యము.

ఉత్క్రమణము

'న చ బ్రహ్మవిదః సర్వగత బ్రహ్మాత్మభూతస్య ప్రక్షీణకామకర్మణ ఉత్క్రాంతిర్గతిర్వోపపద్యతే నిమిత్త భావాత్' (బ్ర. సూ. భా. 4. 2. 18) నిమిత్తాభావముచే సర్వగత బ్రహ్మాత్మభూతుడు, క్షీణకామకర్ముడు నగు బ్రహ్మవిదునకు, గతిగాని యుత్క్రాంతిగాని యుపపన్నము గాదు. అవగా పూర్వము వచింపబడిన విధమున, సర్వకామవిదూరుడై, ఆత్మజ్ఞానియై, సంతత బ్రహ్మైక్యానుభూతినున్న బ్రహ్మవిదునకు, అవసరము లేకుండుటచే శరీరపాతమున, శరీరమునుండి యత్క్రమణముగాని, లోకాంతర గమనము గాని అభావము. అతనికి పునర్జన్మలేక అమృతత్వము సిద్ధించుటచేనుత్క్రమణ ము లేదు అనియు (బ్ర. సూ. భా. 4. 21) వచించియున్నది. అందుచే నతనికి శరీరపాతమున ముక్తియే లభించును (బ్ర. సూ భా 4 1. 14). ఈ విషయము బృహదారణ్యక భాష్యమునగూడ బ్రస్తావింపబడి 'తస్యైవ కామయమానస్య కర్మాభావే గమన కారణాభావాత్ప్రాణావాగాదయో నోత్క్రామంతి' (4. 4. 6) ఆ అకామవంతునకు కర్మములేమియు, గమన కారణశూన్యతయు నుండుటచే ప్రాణ వాగాదికములు ఉత్క్రమించవు అనియు వచింపబడియున్నది. ముక్తునికి, 'న క్వచిద్గమనమితి వాక్యార్థః' (బృ. భా. 3. 2. 11) కొంచమేని గమనోత్క్రమణాదులుండవని వాక్యార్థము.

అట్టి ముక్తులు, 'ఏవం బ్రహ్మవిదో బ్రహ్మధామ ప్రవిశంతి' (ము. భా.3.2.6) బ్రహ్మధామమునే ప్రవేశింతురు. ఆతని, 'ఇంద్రియాణి భూతాని చ పరబ్రహ్మవిద స్తస్మిన్నేవ పరస్మిన్నాత్మని ప్రలీయంతే' బ్ర. సూ. భా. 4. 2. 15) ఇంద్రియములు, భూతములును, పరుడగు

ఆత్మయందే లయించుచున్నవి. బ్రహ్మలయమునకై అవి ఎక్కడికో గమనింపవు. సర్వవ్యాప్తమైయున్న బ్రహ్మతత్త్వమున, 'తస్మాదిహైవసన్ బ్రహ్మాప్యేతి' (బృ. భా. 4. 4. 6) శరీర పతనమునకు బూర్వమే అతడు బ్రహ్మమున లయించును. అనగా 'స సర్వమభవత్' (బృ. భా. 2. 5. 15) అతడు సర్వస్వరూపుడై యుండును. 'ఉపాధినాశాద్బ్రహ్మైవ సద్బ్రహ్మాప్యేతి నిర్ద్వయం (వి. చూ. 555) ఉపాధియగు శరీరము నశింపగ నతడు, బ్రహ్మమునందు లయించునని, అసంఖ్యాక వాక్యములు వాకొనుచున్నవి.

బ్రహ్మలయము

జీవుడెట్లు ఆత్మలయము నొందునని సందేహించి 'విలక్షణం యథా ధ్వాంతం రీయతే భానుతేజసి' (565) విలక్షణమైన చీకటి, భానుతేజమున లయించునట్లు 'ఘటే సష్టేయథా వ్యోమ వ్యోమైన భవతి స్ఫుటం' (566) కుండ నష్టముకాగా తదాకాశము మహాకాశమున లయించునట్లు, 'తథైవోపాధివిలయే బ్రహ్మైవ బ్రహ్మవిత్స్వయం' (566) ఉపాధి నశింప బ్రహ్మవేత్త స్వయముగ బ్రహ్మమే యగును. అంతియగాక 'క్షీరం క్షీరే యథా క్షిప్తం తైలం తైలే జలం జలే।' (567) పాలు పాలయందు, నూనె నూనెయందు, నీరు నీటియందు, ఎట్లు లయించునో అట్లు అభిన్నముగ బ్రహ్మవిదుడైక్యమును బ్రహ్మమునందగునని వివేక చూడామణి వివరణము. 'సైంధవస్యఘనో యద్వజ్జలయోగాజ్జలం భవేత్

(అద్వైసి. అ. 52) ఉప్పుగడ్డ జలమున నెట్లు లయించి జలమే యగు చున్నదో (స్వా. ప్ర 26) అనియుఁ 'తేజస్తేజసి వా యథా' (ఆ బో. 5) కాంతి కాంతిలో లయించినట్లు అని, అనేక ఉదాహరణముల ద్వారమున బ్రహ్మవిద్బ్రహ్మైక్యమును గ్రంథములు వివరించియున్నవి.

— —

బ్రహ్మైక్యము

'అజోఽహం చామరోఽమృత్యురజరోఽభయ ఏవచ। సర్వజ్ఞః సర్వదృక్ శుద్ధ ఇతి బుద్ధో న జాయతే॥' (ఉ. సా 2. 17. 59) అజము, అమరము, అమృతము, అజరము, అభయము అయి, సర్వజ్ఞము సర్వదృక్ శుద్ధమునైన బ్రహ్మమునే యని గ్రహించిన జ్ఞానికి జన్మాదులభావము. అట్టి స్థితిలో శోకమోహములు శూన్యముగాన, 'న హి కర్మ జన్మ వా' (ఉ. సా. 2. 10. 12) కర్మజన్మలు రెండును లేవు. 'హానోపాదానవివర్జిత మైన బ్రహ్మమును గ్రహించినవాడు, మరల జనింపడు (ఉ. సా 15.6) 'బ్రహ్మభూతస్తు సంసృత్యై విద్యాన్నావ ర్తతే పునః' (వి. చూ. 226) బ్రహ్మమున లయించిన విద్వాంసుడు, మరల జననము నొందడు బ్రహ్మ లయము నొందినవాడు మరల పుట్టడు (హ. స్తో. 29) 'నశ్యత్సంస్కార జాతో న సకిల పునరావ ర్తతే యశ్చ ముక్తః' (శ. శ్లో 70) సంస్కార ములు నశించి ఎవడు మరల జనింపడో, వాడే ముక్తుడని శతశ్లోకి నొక్కి-

వక్కాణించినది. అందుచే బ్రహ్మజ్ఞాని, శరీరానంతరము విదేహకైవల్యము
నొందినవాడై, సాక్షాద్బ్రహ్మముతో నేకమై యెప్పారుటచే, బ్రహ్మమువ
లెఁ జనన మరణ రూప ఆగమాపాయినములు లేవో, అట్లే తదభిన్నత్వ
మువ మన్న బ్రహ్మవిదునకుగూడ జన్మాదులు శూన్యము. పూర్వ దృష్టాం
తముల నెట్లు, జలములో జలము లయింప, లయించిన జలమును వేరు
చేయ సాధనమసాధ్యమో అటులే బ్రహ్మజ్ఞాని యిక బ్రహ్మమునుండి
అభిన్నత్వమును బొందును.

ముక్తి

ఇంతదనుక, అద్వైత తాత్పర్యమున బ్రహ్మజ్ఞానియొక్క న దేహా
విదేహస్థితుల నవలోకించియున్నారము. అయిన నిక, అద్వైతమోక్షము
ఎట్లుండును అను విషయము గ్రహింపవలసియున్నది. బ్రహ్మవిమని శరీర
పాతావంతరస్థితినిగూర్చిన మీమాంసయందే యీ విషయము సూచితమై
యున్నది. కావి ఆవిషయమింకకొంచెము వివరముగ జూచెదముగాక :

'ముక్తిర్నో శతకోటిజన్మసుకృతై : పుణ్యైర్వినాలభ్యతే' వి చూ. 2-
మారుకోట్ల జన్మములందు జేసిన పుణ్యపరిపాక హేతువుచేగాని, మోక్షము
పిడింపదు. అనేక జన్మనమునార్జిత పుణ్యపాపరూప కర్మవాసనాబలముచే,
పునఃపునఃజన్మపరంపరల బొందుచు, గర్మనభివృద్ధినొందించుకొనుచుండు
జీవుడు, యీ అవిద్యాబంధమును ఛేదించి, బ్రహ్మైక్యత్వ పరిపూర్ణత్వమును

గడింప గష్టసాధ్యమగుటచే, నట్లు వచింపబడియున్నది. అనంఖ్యాక జన్మ పరంపరాగత అజ్ఞానజనిత వ్యక్తిత్వమును బోనాడి, 'యథా నద్యో గంగాద్యాః స్యందమానా గచ్ఛంత్యం.... తథా అవిద్యాకృత నామరూపాద్విముక్తః సన్ విద్వాన్.. ' (ముం. భా. 3. 2 8) గంగాదిక నదులు ప్రవహించి, తమ నామరూపముల ద్యజించి సముద్రమున లయించునట్లు విద్వాంసుడు, అవిద్యాకృత నామరూపములనుండి విముక్తుడై బ్రహ్మమునందు లీన మగును అను చందము, బ్రహ్మైక్యము నొందినగాని ముక్తి అని అనబడదు. ఆ బ్రహ్మము సర్వగతము. అందు లయించుటయే మోక్షము (తై. భా. 1. 11). విజ్ఞానమయుడైన ఆత్మ, సర్వోపాధి అపనయనమున 'పరేఽవ్యయే ఽనంతేఽక్షయే బ్రహ్మణ్యాకాశకల్పేఽజేఽజరేఽమృతేఽభయేఽపూర్వేఽనపరేఽనంతరేఽబాహ్యేఽద్వయే శివే శాంతే సర్వే ఏకీభవంతి' (ముం. భా. 3. 2. 7) పరమై, అవ్యయమై, అనంతమై, అక్షయమై, సర్వగతమై అజమై, అజరమై, అమృతమై, అభయమై, అపూర్వమనపరమనంతరమబాహ్యమద్వయమై, శివంకరమై, శాంతమై, సర్వమైయున్న బ్రహ్మములో నేకమగును. అచట, 'అవిభక్త ఏవ పరేణాత్మనా ముక్తోఽవతిష్ఠతే' (బ్ర. సూ. భా. 4. 4. 4.) ముక్తుడు, పరాత్మతో నవిభక్తముగ నుండును. ముక్తుడు పరమాత్మైకత్వమున, పరమాత్మ ధర్మములనబడు ఆనంతర అబాహ్యమును, కృత్స్నమును అయి (బృ భా. 2. 5 15), 'యల్లాభాన్నాపరో లాభో యత్ సుఖాన్నాపరం సుఖం। యత్ జ్ఞానాన్నాపరం జ్ఞానం తద్ బ్రహ్మేత్యవధారయేత్ ॥ (ఆ. బో. 65) దేని కొందుటకంటె ను త్తమలాభమభావమో, ఏసుఖముకంటె శ్రేష్ఠసుఖము లేదో, ఎద్దాని జ్ఞానముకంటె మించి జ్ఞానము గానమో అదియే బ్రహ్మమని

గ్రహింపుము. 'యద్దృష్ట్వా నా పరం దృశ్యం యద్భూత్వా న పునర్భవః। యత్ జ్ఞాత్వా నాపరం జ్ఞేయం తద్ బ్రహ్మేత్యవధారయేత్' (ఆ. బో. 56) దేనిగాంచిన నిక దృశ్యమే ఆదృశ్యమో, ఏది అయిసచో నిక పునర్జన్మ లేదో, దేని నెరింగిన నిక జ్ఞేయమే శూన్యమో, అదియే బ్రహ్మముగా గ్రహింపుమని నిర్వచింపబడిన 'బ్రహ్మధామ ప్రవిశంతి' (ముం. భా. 3. 2. 5) బ్రహ్మమున బ్రహ్మవిదుడు లయించును.

ఇంతకాలము, అనాదికాలమునుండి అంటిపెట్టుకొని, ప్రవృత్తి కర్మ రూపమున నుండిన 'అవిద్యాస్తమయః' (ప్ర.ఉ మా. 66) అవిద్య అస్త మించును. ఆ యవిద్యాంశములు 'నామమాత్రావశేషః ప్రదీపనిర్వాణవత్' (బృ. భా. ఉ. 3 3) ఆరిన దీపికవలె, నామమాత్రావశిష్టమగును అనగా సమసిపోవును అంత, 'తథా ముక్తస్యావస్థాయామప్యవిద్యాధ్వాంతం విదాత్ర ప్రదీపేన విధూయాత్మైవకేవలో నిర్వృత్తస్సుఖీ భవతి' (బ్ర. సూ. భా. 2. 3. 40) ముక్తస్థితిలో విద్యాతేజముచే నవిద్యాంధము సమయగా, ఆత్మవలె కేవలుడై నిర్వృత్తినుఖమున ముక్తుడుండును. అనగా మోక్ష స్థితిలో, 'అఖిల విరమాత్కేవలీభవ ఆస్తే' (శ. శ్లో. 72) సర్వము విరమించుటచే, కేవలత్వముండునని తాత్పర్యము. కైవల్యమనగా 'అపాస్తి భేదకల్పనా' (ప్రౌ. అ. 8) భేదకల్పనము లేకుండుట యనియు నిర్వచింప బడియున్నది. అనగా నది 'బ్రహ్మైవ హి' (బ్ర. సూ. భా. 3. 4. 52) బ్రహ్మమే అనియు 'అశరీరత్వం మోక్షస్య' (బ్ర. సూ. భా. 1. . 4) అశరీరత్వమే మోక్షమనియు, వచింపబడినది. 'స్వాత్మన్యవస్థానం మోక్ష ఇతి' (తై. భా. 1. 1) స్వాత్మేతరస్థితిగాక, స్వాత్మయందే యుండుట మోక్షమని చెలుపుచు 'ఆత్మైవైకః కేవలో నిత్య ముక్త ఇతి' (బృ. భా.

3. 5. 1) ఆత్మ మాత్రమే ఏకమై, కేవలమై, నిత్యముక్తమై యుండుటచే నా స్వాత్మయందు లయించి, 'స్వరూపావస్థానమేవ మోక్షపదం' (న. సు. భా. 4) స్వస్వరూపమున నుండుటయే ముక్తి అని వక్కాణింపబడి యున్నది. అచట విషయవిషయి సంబంధజనిత సుఖముగాక, 'అభిన్నః స్వాభావిక ఆనందః పరమాత్మైవ॥' (తై. భా. 2 8) స్వాభావికమును, అభిన్నమును, ఆనందమును అగు పరమాత్మగను నుండును. ద్వైతవివర్జిత స్థితిలో నిక భయమెచ్చటఁ నందుచే నది, 'సదాఽభయం' (ఉ.సా. 2. 16. 17) అభయమునై, అమృతమై (బృ. భా. ఉ. 3) యుండును. ఇంతగ వివరించి తెలిపియున్నను, ముక్తస్థితి అగ్రాహ్యముగనే యుండుట స్పష్టము. అవాఙ్మానస గోచరమైన బ్రహ్మస్థితియే ఆది యగుటచే, నదియు సకల త్రిపుటీరహితమై, అత్యంతప్రమాతీతమై యుండుటయు, సహజము. అందుచే, అనేకజన్మసంసర్గమున, నానందలేశమునైనను అనుభవింపక, నతి దూరయానము గావించి, విశ్రాంతిగాంచని జీవులెల్లరు, 'విజ్ఞాతవ్య మతః సమ్యగ్బ్రహ్మాభిన్నత్వమాత్మనః (వి. చూ. 226) బ్రహ్మాభిన్నత్వ జ్ఞానప్రాప్తికై, పూర్తిగ బ్రయత్నింపవలెను అని శంకరుని ఉద్బోధ. ఈ మహోపదేశసారమును గ్రహించి, అనుసరించెదరుగాక అని ఆకాంక్ష.

పరమార్థము

'వేదాంతైకసద్వయం సమ్యక్ నిర్ణీతం వస్తుతో నయాత్। అద్వైత మేవ సత్యం త్వం విద్ధి ద్వైత మసత్ సదా' (త. ఉ. 60) ఉపదిష్టంలో బ్రహ్మవస్తువు, యుక్తియుక్తముగ నిర్ణీతమై యున్నది-వర్యా అద్వైత బ్రహ్మమును సత్యముగను ద్వైతమును అనిత్యముగను, నీవు గ్రహింపుము. 'సుఖరూపం చిదద్వైతం' (త. ఉ 49) చిదంశమైన అద్వైతమే సుఖరూపము. ఈ బ్రహ్మైక్యత్వ విజ్ఞానము, 'సమ్యగ్ జ్ఞానం శ్రుతేర్మతం' (వి. చూ. 204) సమ్యగ్ జ్ఞానము. అది శ్రుతి సమ్మతము సుమా। ఆది సమ్యగ్ వివేకముననే సిద్ధించును. 'సర్వోప నిషదాం వర్యాద్వైక్యప్రతిపాదకత్వం' (మాం. భా. 1 8) సర్వోపనిషత్తులయు సర్వాద్వైకత్వమునే ప్రతిపాదించుట స్పష్టముగ చూచియున్నారము. కేవలము శ్రుతి ప్రమాణము మాత్రమేగాక, 'శాస్త్రోపపత్తిభ్యా మవధారితత్వాత్ అద్వయాత్మదర్శనం సమ్యగ్దర్శనం' (మాం. భా-శ. 17) అద్వయాత్మజ్ఞానమునే, శ్రుతియుక్తులు తీర్మానించును. అదియే యథార్థ జ్ఞానము. మరియు 'శ్రుతేః స్మృతేశ్చాపి తత్త్వం పర్యాలోచ్య వ్యయుక్తిభిః। బ్రహ్మాత్మనో నైవ భేద మిషత్సహ్యంతి సూరయః॥' (మ. వా. ద. 188) శ్రుతి, స్మృతి యుక్తులచే తత్త్వమును విమర్శించి, బ్రహ్మాత్మలకు కొంచెమేని విభేదమును విదులు గాంచరుగాన, 'యత్ప్రమాణం వేదాంతాగురవోఽనుభవస్థా। బ్రహ్మైవాహం న సంసారీ నచాహం బ్రహ్మణాః పృథక్॥' (బ్ర. అ. 27) ఈ విషయమున సర్వవేదాంతములును, గురువాక్యములును, అనుభవమూగూడ ప్రమాణములగుచున్నవి.

నేను బ్రహ్మ స్వరూపుడను, సంసారిని కాదు, బ్రహ్మోత్తరమును దుకా ఆను అసంఖ్యాక వచనములు శ్రుతి యుక్తి అనుభవసమ్మతమగుటయే గాక, విద్వదనుభవరూపమనియు దీర్మానించుచున్నవి.

అవగా మోక్షస్య జ్ఞానహేతుత్వాన్న తదన్యదపేక్షతే' (ఉ. సా. 21.15) మోక్షమునకు జ్ఞానమే కారణమగుటచే, అన్యము నపేక్షింప రాదనియు, 'అద్వైత మేకవస్తు ప్రతిపాదయతి ప్రసిద్ధం' (స్వా ని. 50) అద్వైత సిద్ధాంతము ఏకమైన బ్రహ్మమునే ప్రతిపాదించుట ప్రసిద్ధము గాన, 'స్వల్పమప్యంతరం కృత్వా జీవాత్మపరమాత్మనోః।' యోఽవ తిష్ఠతి మూఢాత్మా భయం తస్యాభిభాషితం॥' (అ ఆ. 52) కొంచెమేని భేదమును జీవ బ్రహ్మములకు, ఏ మూఢాత్ముడు గాంచుచున్నాడో, వాడు సంసారభయమున నుండును. అందుచే నీ, 'పరమార్థత త్వం అమహాభిరపండితై ర్వేదాంత బహిర్ముఖై ర్ధురల్పప్రజ్ఞైః అనవగాహ్యం॥' (మాం. భా. 4. 95) పరమార్థము అల్పజ్ఞులును, వేదాంతదూరులు, క్షుద్రబుద్ధులును అగువారికి అగ్రాహ్యము. కాని 'అజే సామ్యే పరమార్థత త్వే ఏవమేవెతి యే కించిత్ స్వార్థిదయోపి సునిశ్చితా భవిష్యంతి చేత్ తే ఏవ హి లోకే మహాజ్ఞానా నిరతిశయ త త్వవిషయజ్ఞాన॥' (మాం. భా. 4. 95) స్త్రీలు మొదలగు వారైనను, కొలదిమందియే యీ పరమార్థతత్వముగూర్చి దృఢత్వముగలవారై, అది అజము అభిన్నములని విశ్వసించి, నిరతిశయ త త్వజ్ఞానమును గలిగియుందురని శంకరుడు, అద్వైత త త్వగ్రహణ దుస్సాధ్యత్వమును బ్రకటించియున్నాడు.

శుద్ధాద్వైకజ్ఞానతత్పరునకు, సర్వ ద్వైతదృష్టి లేకుండుటచే 'న హి ప్రపంచో నహి భూతజాతం న చేంద్రియం ప్రాణగతో న దేహః । న బుద్ధి చిత్తం న మనో న కర్తా బ్రహ్మైవ సత్యం పరమార్థరూపం॥' (స్వా. ప్ర. 17) ప్రపంచము లేదు, భూతములు లేవు, ఇంద్రియ ప్రాణ దేహములు శూన్యము. మనో బుద్ధి చిత్త అహంకారములభావములు. పరమార్థరూపమైన బ్రహ్మముమాత్రము సత్యముగ గ్రహించి. 'నిక్షేపో నాస్తి తస్మాన్మే న సమాధిస్తతో మమ' (ఉ. సా 2. 13. 14) నిక్షేప సమాధులు మనోవికారములు మాత్రమగుటచే నాకు నిక్షేపమునులేదు, సమాధియు లేదు. 'న మేఽస్తి కల్పిన్న చ సోఽస్మి కస్యచిద్యతోఽద్వయోఽహం న హి చాస్తి కల్పితం। ఆకల్పితశ్చాస్మి పురాప్రసిద్ధితో వికల్పనాయాద్వయమేవ కల్పితం॥' (ఉ. సా. 2. 19 12) నే నద్వయుడను కాన ద్వితీయుడు లేడు. కల్పిత జగత్తు వాస్తవము కాదు. సంకల్పములకు బూర్వప్రసిద్ధుడనగుటచే నేను అకల్పితుడను అను సత్యమునారసి. ఆత్మస్థితి నుండనగును అందుచే నిక, 'న నిరోధో న చోత్పత్తి ర్న బంధో న చ సాధకః । న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషా పరమార్థతా॥' (వి.చూ. 575) ఆత్మకు ఉత్పత్తియు లేదు. బంధమును లేదు, నిరోధము లేదు. సాధకుడు ముముక్షువు, ముక్తుడు అనుటయు బుద్ధి కల్పితమేగాని వాస్తవములు కావు. ఇదియే పరమార్థము అని, శ్రీ శంకర భగవత్పాదాచార్యుడు, తన వివేకచూడామణి గ్రంథమును, యీ పరమార్థ బోధతో ముగించియున్నాడు. అంతకు మించిన సత్యము లేదని నిశ్చయము.

సమాప్తి వచనము

ఇంతటితో, శ్రీ శంకరభగవత్పాదునిచే విరివిగ నుల్లేఖింపబడి, దేశవ్యాప్తముగ ప్రసరింపజేయబడిన అద్వైతసుధ, కేవలము వేదసాగర మథన జనితమనియు, గాన నది వేదపరమ తాత్పర్యమనియు స్పష్టమగు చున్నది. అది పూర్వోక్తచందము, ఆ వేదజనిత స్రవంతి, క్రమన్యాయ మున నసంఖ్యాక బ్రహ్మవేత్తల హృదయప్రవేశమున నధికతర మాధుర్య మును అస్వాదించి, సర్వపరిమితుల నధిగమించి గాంగావాహినివోలె నపారమై, నారాయణ నమారంభితమై, వ్యాసశుకుల ఖనీతుల గావించి, గౌడపాద సంస్పర్శచే మహోదధియై, శంకరహస్త పవిత్ర స్పర్శా మహా త్మ్యమున విశ్వవ్యాప్తి నొందియుండుట గాంచనగును. అప్రధానవిషయముల నెట్టి అవాంతర విభేదములు గోచరించినను, పరమతత్పర్యమున శ్రుతులకును, వ్యాసాదులకును, గౌడపాదాచార్యునికిని, శంకరభగవత్పాదునికి నెట్టిభిన్నత్వము గానబడదుఅనుటకు శ్రుతి, గౌడ శంకరులచే బరమార్థముగ బర్యవసానముగ స్వీకరింపబడిన, 'న నిరోధో న చోత్పత్తిర్న బంధో న చ సాధకః। న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషాపరమార్థతా॥' (త్రిపురతాపిని, అవధూత, ఆత్మ, మాం.కా 2.32. వి.చూ. 675) అను శ్లోకప్రమాణములు అత్యంత ప్రబలము. సిద్ధాంతమున భేదములేదు గాన, నా సిద్ధాంత తాత్పర్యమైన నా అద్వైతస్థితి నార్జింప నుపదిశ్యమైన సాధనాదివిధానములగూడ, దారతమ్యము గానరాదు. అందుచే వేదప్రోక్త ఆశ్రమ చతుష్టయములో, దురీయమైన సన్న్యాసాశ్రమమే యీ అద్వైతసిద్ధికుపాయముగ నేర్పడుటయు నిస్సందేహము కావున, శ్రీ శంకర ప్రతిపాదిత అద్వైత సిద్ధాంతము,

సంపూర్ణ శ్రుతి స్మృతి యుక్తి అనుభవసమ్మతమై, అనాది పరంపరాగత పరమసిద్ధాంతమేగాని, శంకర కపోలకల్పితము ముమ్మాటికి గానేరదని సిద్ధాంతము.

ప్రస్తుతము, మనము సమీక్షించియున్న శంకరాద్వైత వాదము, పారమార్థికముగ నీ జీవ బ్రహ్మ విభేదమును, బాహ్యమున స్థూలముగ భోగ్యముగ దోచుచున్న యీ ప్రకృతిరూప సృష్టిని, కేవలము మిథ్యారూపముగ విశ్వసించుట గాననగును. అందుచే, నీ అద్వైతము అలౌకికమై, మానసికమై, సంఘదూరమై, నిష్ప్రయోజనమై, యుండుననుభవము పలుపురకేర్పడుట సహజము. కాని సిద్ధాంతమెప్పుడును పారమార్థిక పర్యవసానమును ప్రథమతః బోధించుననియు, నంత తత్సిద్ధికై సాధనోపాయములు నుపదేశించుననియు గమనింపవలయును. అనగా లోకదృష్టిలోనుండి, అద్వైతానుభూతినొందనివారెల్లరు పారమార్థికసత్యమును బొందనివారగుటచే, వారు ఉత్తీర్ణత నొందుటకు, వారికై సంబోధింపబడిన శాస్త్రములు, కేవల పారమార్థికస్థితినే బోధింపక, క్రిందిస్థితినున్నవారి యుపయోగార్థము, ఆసంఖ్యాక సాధనోపాయముల బోధించియున్నవి. అందుచే బోధించు శాస్త్రము, స్థూలదృష్టులనుండువారి స్థితికి దిగినట్లుండును. అదియే, వ్యావహారిక సత్యమందు, ఆటులే సుతీక్ష్ణ అద్వైతసిద్ధాంత ఆచార్యుడైన శంకరుడును శాస్త్రమురీతి, పారమార్థికసత్యమునుండి క్రిందికి దిగి, తన జీవితమున గల ఉద్యమముల ద్వారమున, గ్రంథ ప్రబోధముల ద్వారమున, ఆమ్నాయమూర్ధముల బోధించుట గమనార్హము ఆస్థితిలో అజ్ఞలోకమున కై పాధారణ ముముక్షువులంగీకరించు సర్వవిషయముల దా గూడ సమ్మతించి, ఆస్థితినుండి వారు తీర్ణత నొందు ఉపాయముల బ్రతిపాదించియున్నాడు. కాన, తన రచనములలో ప్రతిమ, ప్రతీక ఉపాసనావిధానముల ననేకము

బోధించుటయేగాక, మఠముల దేవతార్చనాదుల నెలకొల్పి దేవాలయముల గూడ నిర్మించినట్లు చరితాకథనము. వానినైన సక్రమలీల ననుష్ఠించుటకు సాధన చతుష్టయము నర్హతగ నుంచియుండుటయు ముఖ్యము. అందుచే నద్వైతగమ్యమును సాధించు ముముక్షువులు, సంఘమునకెట్టి సంఘవిరుద్ధ ప్రవృత్తులుగాక, సామాన్య ముముక్షువులవలెనే రూపొందియుందురుగాని, వ్యతిరేకముగ నుండుటయు దుర్లభము. అంతియగాక, నీ సువిశాల హృదయుడు, కేవలము సర్వమిథ్యావాదమును చరమస్థితిగ బోధించి యున్నను, నాడు సుప్రఖ్యాతముగనున్న షణ్మతములగూడ సమర్థించి, యుద్ధరించి, బోధించియుండుటచేత, ఏ ఆచార్యునకి లభింపని 'షణ్మతా చార్య' అను ప్రసిద్ధికూడ శంకరునకు ప్రాప్తించెను. ఉపాసనావిధానములో, నాడు ముఖ్యముగ అవలంబింపబడుచుండిన శైవ, శాక్త, వైష్ణవ, సౌర, గాణాపత్యముల సమన్వయింప పంచాయతన పూజావిధానమును నెలకొల్పి, ఆదర్శమూర్తిగ రూపొందుటయు గణనీయము. కాన క్రమన్యాయమున, ప్రథమతః సర్వఙగత్తును సత్యమని యెంచి, దాని నుపయోగించుకొని, నత్రవర్తనమున పరిశుద్ధత నార్జించి, ఉపాసనారంగమున మునిగి, సూక్ష్మచిత్తము నార్జించి, అంత నధికారియై, గురుకృపాసిద్ధిచే అద్వైతాను భవసంధానమున మునిగి, అంత సర్వమిథ్యాదృష్టితో సంపూర్ణ బ్రహ్మాను భూతిలో మగ్నతనుండుటయే శంకర తాత్పర్యము. కాన, శంకరాద్వైతము అనుటతోడనే, మాయావాదము స్ఫురించి, భీతావహము నొంద నిట నెట్టి అవకాశములేదని వ్యక్తము. సిద్ధాంతమున బోధింపబడినను సర్వ మాయావాదము, ప్రాథమిక స్థితులలో భావరూపమునమాత్రమే యుండ గలదుగాని, ఆచరణయోగ్యము కానేరదు. అది కేవల బ్రహ్మానంద మగ్ననికే అనుష్ఠేయము అని, సాధకలోకము ముఖ్యముగ గ్రహించెదరు గాక !

కావున నీ పరమార్థరూపమైన, అనాదిగతమైన, శంకరాభిమాన పాత్రమైన, అద్వైత రససింధుపునుజేరి, అందు సుస్నాతులై, తన్మయులై, తల్లియమునొంది సంపూర్ణ బ్రహ్మైక్యసిద్ధిని గాంచెదరుగాక అని ఆశించుచున్నాము.

యస్త్వం పృచ్ఛసి మాం కోహం
బ్రహ్మైవాసి న సంశయః (వా. వృ. 8)
నేను ఎవడను ? అని నన్ను అడుగు.
నీవే బ్రహ్మమవు సందేహము లేదు.

ఓం తత్ సత్